ఆంధ్రము మా
భాషము

వావిళ్ల. రామస్వామి శాస్త్రులు
అండ్ సన్స్,
చెన్నపురి.

294.5923
SRE

విషయసూచిక.

శాంతిపర్వము - ప్రథమాశ్వాసము.

విషయము.		పుట.
మహర్షులు పాండవులం జూడవచ్చుట	...	1
నారదుండు ధర్మరాజునకుఁ గర్ణునిచరితంబు సెప్పుట	...	3
ధర్మరాజు స్త్రీలకు రహస్యరక్షణంబు లేకుండ శపియించుట	...	6
అర్జునుఁడు ధర్మజున కుచితవచనంబుల మనస్తాపోపశమనంబు సేయుట	...	7
నకులుఁడు ధర్మజునకు మనస్తాపోపశమంబు సేయుట	...	9
ద్రౌపది ధర్మజునకు హితవచనంబుల మనస్తాపోపశమంబు సేయుట	...	11
జనకున కతనిసతితో నైనసంవాదం బర్జునుఁడు ధర్మజునికిఁ జెప్పుట	...	14
దేవస్థానుం డనుముని ధర్మజునకు హితోపదేశంబు సేయుట	...	15
పారాశర్యుఁడు సుద్యుమ్నచరితంబు ధర్మజునకుఁ జెప్పుట	...	17
లిఖితుండు సుద్యుమ్నునిచేత నిక్రృత్తకరుం డగుట	...	18
పారాశర్యుఁడు ధర్మజునకు సేనజిత్తువాక్యంబు లుపన్యసించుట	...	20
జనకున కశ్మకుండు చెప్పినసీతి వ్యాసుఁడు ధర్మజునకుఁ జెప్పుట	...	22
ధర్మరాజునకుఁ గృష్ణుఁడు షోడశరాజులచరిత్రంబులు సెప్పుట	...	24
శ్రీకృష్ణుఁడు ధర్మజునకుం బర్వతనారదులవృత్తాంతంబు సెప్పుట	...	27
మృచ్చులచేఁ జచ్చిన సువర్ణష్ఠీవి నారదువలనఁ బునర్జీవితుఁ డగుట	...	30
కృష్ణద్వైపాయనుఁడు ధర్మజునకు ధర్మాధర్మంబు లెఱిఁగించుట	...	32
వ్యాసుఁడు ధర్మజునకుఁ బ్రాయశ్చిత్తవిశేషంబు లెఱిఁగించుట	...	33
కృష్ణద్వైపాయనుఁడు ధర్మజునకు నపాత్రపురుషుల నెఱిఁగించుట	...	35
ధర్మరాజు సపరివారంబుగాఁ గరినగరంబు ప్రవేశించుట	...	38
చార్వాకుం డనురాక్షసుఁడు బ్రాహ్మణనిగ్రహంబునఁ జచ్చుట	...	39
ధర్మరాజు పట్టాభిషేకమహోత్సవము	...	41
ధర్మజుఁడు శ్రీకృష్ణు నుచితవచనంబుల స్తుతించుట	...	44

ద్వితీయాశ్వాసము.

ధర్మనందనునిప్రవర్తనము	...	46
ధ్యానాసక్తుఁ డైన శ్రీకృష్ణునిం గని ధర్మజుఁడు సంభాషించుట	...	,,
భీష్ముఁడు శ్రీకృష్ణుని భక్తియుక్తుం డై స్తుతియించుట	...	48
శ్రీకృష్ణుఁడు ధర్మజునకుఁ బరశురామునిచరిత్రంబు సెప్పుట	...	52

విషయము.		పుట.
పరశురాముఁడు గార్తవీర్యార్జునునిఁ జంపుట	...	54
భూదేవి గశ్యపునితోఁ బరశురాముని చేఁ జావనిరాజులఁ జెప్పుట	...	55
కృష్ణుఁడు ధర్మజునకు ధర్మము లుపదేశింప భీష్మ నియమించుట	...	57
ధర్మరాజు కృష్ణాదులతోడ భీష్మపాలకిం బోవుట	...	60
భీష్ముఁడు ధర్మరాజును సప్రేమంబుగా గారవించుట	...	62
భీష్ముఁడు ధర్మజునకు విప్రులలో దండార్హుల నిరూపించుట	...	64
భీష్ముఁడు ధర్మజునకు దండనీతిజన్మప్రకారం బెఱిఁగించుట	...	66
వైన్యుం డనురాజుచరిత్రంబు భీష్ముఁడు ధర్మజునకుం జెప్పుట	...	68
భీష్ముఁడు ధర్మజునకు వర్ణాశ్రమధర్మంబు లెఱిఁగించుట	...	69
రాష్ట్రజనుల కర్మాధర్మంబులు భీష్ముఁడు ధర్మజునకుఁ జెలుపుట	...	72
బృహస్పతి వసుమనుం డనురాజునకుం జెప్పినరాజధర్మప్రకారము	...	73
వాయుదేవుఁడు పురూరవునకుఁ జెప్పినరాజధర్మప్రకారము	...	77
కుబేరునకు ముచుకుందునకుఁ గలిగినసంవాదము	...	78
కేకయరాజరాక్షససంవాదప్రకారము	...	80
కాలకవృక్షీయక్షేమదర్శిసంవాదప్రకారము	...	82
బండారంబు వృద్ధిసేయు తెఱంగు భీష్ముఁడు ధర్మజునకుం జెప్పుట	...	84
మాంధాతృన కుతథ్యుఁడు సెప్పినహితవాక్యములప్రకారము	...	85
వసుమనుం డనురాజునకు వామదేవుండు సెప్పినధర్మప్రకారము	...	86
ధర్మజునకు భీష్ముండు సమరంబున పాడి చెల్పుట	...	87
ఇంద్రాంబరీష సంవాదప్రకారము	...	88
సమరానివర్తనంబువలనిఫలము	...	90

తృతీయాశ్వాసము.

కాలనిరూపణాదు లగురణోపాయంబులప్రకారము	...	91
ధర్మజునకు భీష్ముఁడు శకునాపశకునములు చెలుపుట	...	92
రాజు పగఱయెడ నుండవలయువిధము	...	93
కాలకవృక్షీయమహాముని క్షేమదర్శికిఁ జెప్పినహితవాక్యములు	...	,,
ధర్మజునకు భీష్ముఁడు గణజనులం బాలించుప్రకారంబు సెప్పుట	...	95
ధర్మజునకు భీష్ముఁడు ధర్మసూక్ష్మత తెఱం గెఱిఁగించుట	...	,,
పాపనిస్తరణప్రకారము	...	96
వ్యాఘ్రిగోమాయుసంవాదము	...	,,
భీష్ముఁడు ధర్మజునకు సహాయసంపన్నత్వం బావశ్యకం బగుట సెప్పుట	...	99
సముద్రసరిత్సంవాదము	...	,,
కుర్కురనీచత్వముం జెలుపునట్టి యితిహాసము	...	100

విషయము.		పుట.
భీష్ముఁడు ధర్మజునకు దండనీతిప్రభావం బెఱింగించుట	...	101
వసుహోముఁడు మాంధాతృనకుఁ జెప్పినదండోత్పత్తిప్రకారము	...	102
భీష్ముఁడు ధర్మజునకు ధర్మార్థకామంబులతెఱం గెఱింగించుట	...	103
,, ,, సుమిత్రుఁడనురాజుచరిత్రంబు సెప్పుట	...	106
భీష్ముఁడు ధర్మజునకుఁ గాపవ్యోపాఖ్యానము సెప్పుట	...	108
,, ధర్మజునకు దీర్ఘదర్శిమొదలగు మత్స్యములతెఱం గెఱింగించుట	...	109
పలితరోమశు లనుమూషికమార్జాలంబుల సంవాదప్రకారము	...	110
బ్రహ్మదత్తునితోఁ బూజని యనుశకుని కైనసంవాదప్రకారము	...	113
కణికుఁడు శత్రుంజయున కుపదేశించినహితవచనములప్రకారము	...	115
విశ్వామిత్ర చండాలసంవాదము	...	116
భీష్ముఁడు ధర్మజునకు శరణాగతరక్షణసుకృతం బెఱింగించుట	...	118
కపోతంబు దనశరీరమును బోయ కాహారంబుగా నిచ్చుట	...	120
భీష్ముఁడు ధర్మజునకు గృధ్రజంబుకోపాఖ్యానము సెప్పుట	...	123
,, ,, పవనశాల్మలీతరుసంవాదంబు సెప్పుట	...	125
,, ,, దమంబుప్రభావం బెఱింగించుట	...	127
,, ,, తపంబువిధము సెప్పుట	...	,,
,, ,, సత్యస్వరూపాదులు సెప్పుట	...	,,
,, ,, అరిషడ్వర్గాదులు దెలుపుట	...	,,
భీష్ముఁడు నకులునకు ఖడ్గప్రభావంబుతెఱం గెఱింగించుట	...	130
ధర్మజునితో విదురాదులు ధర్మార్థకామంబులతారతమ్యంబు సెప్పుట	...	131
నాడీజంఘునిచరిత్రము	...	132
నాడీజంఘుఁడు దుష్టబ్రాహ్మణుచే మృతుండై మరల జీవించుట	...	135

చతుర్థాశ్వాసము.

భీష్ముఁడు ధర్మజునకు సరోత్తమం బగుధర్మంబు సెప్పుట	...	138
మేధావి యనుబ్రాహ్మణకుమారుఁడు తనతండ్రితోఁ జేసినసంవాదము	...	140
మంకి యనుబ్రాహ్మణునిచరిత్రము	...	141
అజగరచరిత్రవ్రతము	...	142
పృథివ్యాదిభూతోత్పత్తిక్రమము	...	144
భృగుమహాముని భరద్వాజునకుం జెప్పినవర్ణాశ్రమాచారక్రమము	...	146
భీష్ముఁడు ధర్మజునకు నాచారవిధి యెఱింగించుట	...	148
ధర్మజునకు భీష్ముఁడు యోగప్రకారంబు సెప్పుట	...	149
యమకాలమృత్యుభూసురేక్ష్వాకులసంవాదము	...	,,
కౌశికునకు నిక్ష్వాకుమహారాజునకు నయినసంవాదము	...	150

విషయము.		పుటం
కాశికేక్ష్వాకులు బ్రహ్మపదప్రాప్తు లగుట	...	153
మను బృహస్పతిసంవాదము	...	,,
బృహస్పతి మనువున కుపదేశించిన మాయాప్రకారము	...	155
భీష్ముఁడు ధర్మజునకు విష్ణుమంత్రప్రభావంబు తెఱం గెఱిఁగించుట	...	156
అధ్యాత్మవిద్యాప్రకారము	...	160
కాలచక్రప్రభావము	...	162
స్వప్నాద్యవస్థలతెఱఁగు	...	165
పంచశిఖుం డనువిప్రుండు జనకునకుఁ దత్త్వోపదేశంబు సేయుట	...	166
ఇంద్ర ప్రహ్లాదసంవాదప్రకారము	...	168
ఇంద్ర బలిచక్రవర్తిసంవాదప్రకారము	...	170
ఇంద్రనముచిసంవాదప్రకారము	...	172
ఇంద్ర బలిసంవాదప్రకారము	...	,,
పంచమాశ్వాసము.		
శ్రీశుకసంవాదప్రకారము	...	176
దేవల జైగీషవ్యసంవాదప్రకారము	...	177
ఉగ్రసేన శ్రీకృష్ణసంవాదప్రకారము	...	178
వ్యాసుఁడు శుకునకుఁ జెప్పినకాలావయవనిరూపణము	...	179
చతుర్యుగసంవత్సరపరిమితిప్రకారము	...	,,
దానగుణంబు సర్వవర్ణసామాన్యంబుగా నిరూపించుట	...	182
వ్యాసుఁడు శుకున కుపదేశించినపరబ్రహ్మప్రాప్తిసాధనప్రకారము	...	184
బ్రహ్మచర్యంబు బ్రహ్మవిద్యాప్రాప్తికి ముఖ్యకారణం బని చెప్పుట	...	186
వ్యాసుఁడు శుకున కుపదేశించిన యంతర్యాగప్రకారము	...	188
ఇంద్రియనిగ్రహం బుత్తమధర్మంబుగ నిరూపించుట	...	190
భీష్ముఁడు ధర్మరాజునకు మృత్యుదేవత తెఱం గెఱిఁగించుట	...	192
జాజలి తులాధారులసంవాదప్రకారము	...	195
తులాధారుఁడు జాజలికిం జెప్పినబ్రహ్మగీతలు	...	197
చిరకారి యనుమునికుమారునిచరిత్రము	...	198
కపిలగోసంవాదప్రకారము	...	200
కపిలుఁడు స్యూమరశ్మికి వేదంబులు ముఖ్యప్రమాణంబులుగాఁ జెప్పుట	...	203
కుండధారుం డనుదేవానుచరునివృత్తాంతము	...	204
నారదప్రవర్తితం బగునితిహాసము	...	205
భీష్ముఁడు ధర్మజునకు ముక్తిమార్గము చెల్పుట	...	206
జనకరాజ మాండవ్యమహామునులసంవాదప్రకారము	...	207

విషయము.		పుట.
పితాపుత్రసంవాదము	...	208
హారీతుండు విద్వజ్జనుల కుపదేశించిన తత్త్వప్రకారము	...	209
వృత్రగీత	...	210
ఇంద్రవృత్రాసురులయుద్ధప్రకారము	...	211
దక్షమఖధ్వంసంబునప్పుడు శివునివలన జ్వరం బుద్భవించినప్రకారము	...	213
శాస్త్రతత్త్వం బెఱుంగనివాఁడు చేయవలసిన విధము	...	214
అరిష్టనేమి యనుముని సగరున కుపదేశించినధర్మప్రకారము	...	215
శుక్రనామంబు భార్గవునకుం గలిగినవిధము	...	216
జనకునకుఁ బరాశరముని యుపదేశించినధర్మప్రకారము	...	,,
జనకునకుఁ బరాశరముని వివరించినహింసాహింసలప్రకారము	...	219
హంసగీత	...	221
యోగతంత్రప్రకారము	...	223
సాంఖ్యస్వరూపనిరూపణము	...	225
ఆత్మ పరమపదంబుఁ బ్రాపించెడుప్రకారము	...	227

షష్ఠాశ్వాసము.

భీష్ముని ధర్మజుండు ప్రశంసించి యక్షరక్షరంబుల నడుగుట	...	230
వసిష్ఠజనకరాజసంవాదప్రకారము	...	231
వసిష్ఠుఁడు జనకున కక్షరక్షరతత్త్వంబులతెఱం గెఱిఁగించుట	...	232
విద్యావిద్యలప్రకారనిరూపణము	...	234
యాజ్ఞవల్క్య జనకరాజసంవాదప్రకారము	...	237
అధ్యాత్మాధిభూతాధిదైవతప్రకారము	...	238
యాజ్ఞవల్క్యుఁడు జనకునితో మరణసూచకంబులఁ జెప్పుట	...	241
విశ్వావసునకు యాజ్ఞవల్క్యుఁడుపదేశించినతత్త్వప్రకారము	...	242
జనక సులభాసంవాదము	...	245
జనకునిప్రశ్నంబులకు సులభ ప్రత్యుత్తరంబు లిచ్చుట	...	246
వేదవ్యాసుఁడు శుకున కుపదేశించినవైరాగ్యప్రకారము	...	249
శుకునిజన్మప్రకారము	...	251
జనకుఁడు శుకున కుపదేశించిన మోక్షధర్మప్రకారము	...	254
శుకుఁడు హిమవంతంబున నున్న వ్యాసునియొద్దకు వచ్చుట	...	255
నారదుఁడు శుకున కుపదేశించినతత్త్వప్రకారము	...	258
వ్యాముఁడు వెనుకొన శుకుఁడు యోగమార్గంబున నదృశ్యం డగుట	...	259
నారద నారాయణసంవాదము	...	261
ఏకతద్వితత్రితులు బృహస్పతికి విష్ణుదేవుమహిమ సెప్పుట	...	263

విషయము.		పుట.
శ్వేతద్వీపవాసి యగునారాయణుండు నారదున కుపదేశించినతత్త్వము	...	264
విష్ణుఁడదృశ్యరూపంబున బ్రహ్మాదిదేవతల కుపదేశించినహితప్రకారము	...	267
భగవన్నామనిర్వచనప్రకారము	...	269
శివకేశవుల పరస్పరకోపప్రసాదములవిధము	...	271
నరనారాయణనారదసల్లాపప్రకారము	...	272
హయగ్రీవదేవమాహాత్మ్యాభివర్ణనము	...	274
వైశంపాయనుఁడు జనమేజయున కేకాంతికధర్మ మెఱిఁగించుట	...	275
వేదవ్యాసునకు నారాయణనందనత్వంబు గలిగినప్రకారము	...	277
ఇంద్రునకు నారదుఁడు సెప్పినభృగునామకవిప్రునిచరిత్రము	...	279
భృగుం డనువిప్రుండు పద్ముం డనుసర్పరాజుం గనవచ్చుట	...	281
పద్ముఁ డనుసర్పరాజు భృగుఁ డనువిప్రుం గానవచ్చుట	...	283
ఊంఛవృత్తిమహిమము	...	284

భక్తిరసశతకసంపుటము-౧.

భక్తిరసశతక మొదటిసంపుటములో భక్తిరసోద్బోధకములగు ఈక్రింది శతకములను చేర్చి ముద్రింపించితిమి. శతకములన్నియు నిర్దుష్టముగ మనోహరముగ ముద్రింపఁబడి విపులములగు పీఠికలతో నలరారుచున్నవి. 1 వృషాధిపశతకము, 2 చెన్నమల్లుసీసములు, 3 సర్వేశ్వర, 4 ఒంటిమిట్ట రఘువీర, 5 దేవకీనందన, 6 నారాయణ, 7 దాశరథి, 8 సింహాద్రినారసింహ, 9 కృష్ణ, 10 మాతృ, 11 ఉన్నవ రాజగోపాల, 12 మానసబోధ, 13 చిత్తబోధ, 14 ఆంధ్రనాయక, 15 ప్రసన్న రాఘవ, 16 రామతారక, 17 రామరాఘవ, 18 రామప్రభు, 19 భద్రాద్రిరామ, 20 మారుతిశతకము. వెల రూ. 2 0

భక్తిరసశతకసంపుటము-౨.

ఇందు 1 సూర్యనారాయణశతకము, 2 రాజలింగ, 3 రఘుకులతిలక, 4 మహిషాసురమర్దని, 5 ఉద్దండరాయ, 6, గొట్టుముక్కుల రాజగోపాల, 7 దక్షిణాపతి, 8 జ్ఞానప్రసూనాంబికా, 9 ముకుంద, 10 శివ, 11 రమాధీశ్వర, 12 భక్త చింతామణి, 13 సీతాపతి, 14 మహిజామనోహర, 15 పార్థసారథి, 16 రాజశేఖర, 17 రంగేశ్వర, 18 మాధవ, 19 కామేశ్వరీ, 20 విశ్వనాథశతకము. రూ. 2 0

భక్తిరసశతకసంపుటము-౩.

ఇందు 1 నారాయణశతకము (పోతనకవి), 2 కాళహస్తీశ్వర, 3 రమణీ మనోహర, 4 భద్రాద్రిరామ (వేదాంతము), 5 యాదవగిరీంద్ర, 6 నృకేసరి, 7 నరసింహ, 8 భద్రాద్రి, 9 వసుదేవనందన, 10 వీరనారాయణ, 11 సదానందయోగి, 12 శివముకుంద, 13 రామరామ, 14 సంపగిమన్న, 15 శ్రీకృష్ణ, 16 లక్ష్మీ, 17 రంగశాయి, 18 కాళహస్తి, 19 ముకుందరాఘవ, 20 సర్వలోకేశ్వరశతకము.
వెల రూ. 2 0

నీతిశతకసంపుటము. - ౧

ఇందు 1 సుమతిశతకము, 2 భాస్కర, 3 వేంకటేశ, 4 గువ్వలచెన్న, 5 చంద్రశేఖర, 6 వేమనపద్యములు, 7 శరభాంకలింగ, 8 కుమార, 9 కుమారీ, 10 కోలంక శ్రీమదనగోపాల, 11 నీతి, 12 జగన్నాయక, 13 కుక్కుటేశ్వర, 14 రామలింగేశ, 15 నమశ్శివాయ, 16 బాలనీతి, 17 రామచంద్ర, 18 కృష్ణనీతి, 19 మానినీ, 20 రఘురామసుబోధయశతకము. వెల రూ. 2 0

ఈశతకసంపుటములు చిన్నసైజులో పెద్దక్షరములతో ముద్రింపఁబడి ముద్దులుగులుకు చక్కని కాలికోబైండుతో నలరారుచున్నవి.

ఆంధ్ర వాఙ్మయచరిత్రసంగ్రహము.

ఆంధ్రులకెల్లరకు నవశ్యముగ పఠనీయమైన అమూల్య గ్రంథము—వాఙ్మయప్రపంచమును, కనులకుకన్పడునట్లు చేయుసూర్యాతపము—దేశచరిత్రము, కవులజీవితములు, తత్తత్కాల కవితాఘణితులు, సంక్లిష్టసమస్యలు అనేకగ్రంథ విమర్శనములు, నొక్కచోట సమకూర్పబడి, యెవరేది కోరిన దానినంతయు స్పష్టము చేయు చింతామణి—ఈ యపూర్వగ్రంథప్రాశస్త్యము నాంధ్రపాఠకులు గ్రహించి, సాహిత్యపట్టభద్రు లగుదురు గాక!—ఇంతకుఁబూర్వ మిట్టిగ్రంథము పుట్టియుండ లేదనియే దీనిమేలిమిఁ దెలుపుచున్నది. ప్రతి 1-కి రూ. 1-8-0.

వసుచరిత్రము, సటీక.

ఇదివరకు ముద్రితమైన వ్యాఖ్యానమును సంస్కరింపించి అనేక నూతనాశయముల ఈక్రొత్త కూర్పున చేర్చినారము. ప్రతి 1-కి రూ. 4-0-0

వేమన పద్యములు

తాత్పర్యసహితము.

ఆబాలగోపాలము తెలియునట్లు తేట తెల్లపు భాషలో తాత్పర్యముతో మంచికాగితములమీఁద మరల ముద్రించి ప్రకటించినారము చక్కనిక్రొత్తకూర్పు
ప్రతి 1-కి రూ. 1-4-0

బ్రహ్మసూత్రములు

శారీరమీమాంస, తెనుఁగువచనము.

పురుషార్థములలో పరమపురుషార్థము మోక్షము. దానిని ప్రతిపాదించునవి ఉపనిషత్తులు. ఇవి గూఢార్థము లైనందున వాని తాత్పర్యములను నిర్ణయించుటకు శ్రీవేదవ్యాసులు బ్రహ్మసూత్రములను రచించిరి. దానికి శ్రీశంకరాచార్యులు సంస్కృతమున భాష్యమునుజేసిరి. కాని అందఱికిఁ దెలియుట దుర్లభమనిమృదు మధురశైలిలో "బ్రహ్మసూత్రార్థచంద్రిక" అనుపేర నొక తెనుఁగు వ్యాఖ్యానమును రచింపించి ప్రకటించినాము. ఇందు మొదట పరార్థబోధకమగు ఉపోద్ఘాతమును, అధ్యాయములతుద అధ్యాయతాత్పర్యసంగ్రహమును గ్రంథాంతమునందు "వ్యాసునిమతము అద్వైతమే" అను ఒక గొప్పవ్యాసమును గలవు. వేయేల ! ఇంతవరకు ఇట్టిగ్రంథము ప్రకటింపబడలేదని సూచించిన పండితులకుఁ దెలియగలదు. 2 సంపుటములుగల ప్రతి రూ. 12-0-0

వావిళ్ల. రామిస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

శ్రీ

గణేశశారదాగురుభ్యోనమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము, ప్రథమాశ్వాసము.



సంక్రామణనిపుణవి
లాసకటాక్షా నివృత్తిలంపటచిత్తో
ల్లాసనదక్షా వేద
వ్యాసవచోవిభవలక్ష హరిహరనాథా. 1

మహర్షులు పాండవులం జూడ వచ్చుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు సకలబంధుమిత్రజనం బులకు నుదకకర్మం బాచరించి పాండవులు గంగాతీరంబున నశుచిత్వం బపన యించుటకయి యొక్కసమస్థలంబునం బటకుటీరసంవిధానంబు సేయించి ధృత రాష్ట్రవిదురసర్వభరతభార్యాసమేతంబుగా నచ్చట మాసమాత్రంబునిలిచి రట్టి యెడం గృష్ణద్వైపాయన నారద దేవల దేవస్థాణు కణ్వులు మొదలుగాఁ గల మునీంద్ర లనేకులు శిష్యవర్గసహితంబుగా ధర్మనందనుసందర్శనంబునకుం జను దెంచిన నజ్జననాథుండు ప్రత్యుత్థానప్రణామపాద్యాసనాకలనంబులను దత్కా లోచితార్చనంబులను నమ్మహాత్ములం బ్రీతులం గావించి కృష్ణనిజానుజయుక్తం బుగా వారల నుపాసించి యుండ వారలు బహువిధంబు లగుప్రియవచనంబుల నక్కురువంశసత్తము సంభావింప నారదుండమ్మహనీయద్విజులం గలయం గనుం గొని యక్కాంతేయాగ్రజుతోడం దాను గుశలప్రశ్నంబు లగుమాట లాడం గలవాఁడగుట వారి కెఱింగించి యమ్మహీపతి యాననం బాలోకించి. 2

శా. గోవిందుం డనిశంబు శోభన మెదం గోరంగఁ బార్థుండు [1]ద
ర్పావేశోజ్జ్వలబాహుసారమహనీయస్ఫూర్తి శోభిల్ల గాం
డీవోల్లాసవిభాసి యై సమరపాండిత్యంబు వాటింప సం
భావింపఁ జగ మెల్ల రాజ్య మిటు లొప్పం [2]గొంచె రాజోత్తమా. 3

చ. భువనభయంకరంబు లగు పోరులఁ దమ్ములతోడఁ గూడ నీ

---

1 దర్పావేశంబున బాహు...స్ఫూర్తి సంశోభిగాం. 2 గొంచె.

వు వెడలఁబాటు లెస్స యలవుం జలమ్ము వెలయించుచోట ధ
ర్మ్మవున కొకింతయుం దొలఁగఁ ద్రొక్కమి యెంతయు మేలు దీనఁ గౌ
రవకులముఖ్య యుమ్మలిక గ్రాఁచితె చిత్తము ప్రీతిఁ బొందెనే. 4

వ. అనిన విని యజ్జనవిభుం డమ్మునివిభున కిట్లనియె. 5

సీ. కృష్ణుండు మామిాఁదఁ గృపసేయుటయు బ్రాహ్మణానుగ్రహంబున ననిలపుత్ర
పార్థులపటుబాహుబలమున మేదిని యంతయుఁ జేకుఱు నట్టి దయ్యె
నైనను నతిఘోర మగునఖిలజ్ఞాతివధ మొనరించుటవలన నధిక
గుణుని సౌభద్రునిఁ గులభూషణంబుఁ బొంచాలతనూజపంచకముఁ గోలు

తే. పోకఁజేసియు గెల్పు గెల్పుగ మదీయ, బుద్ధి గైకొన దయ్యెడు సిద్ధముఖ్య
యదియుఁగాక వేఱొక్కఁడుమదిఁ గలంచు, చున్న యదిదానినేర్పడవిన్న వింతు. 6

చ. ఘనభుజవిక్రమోన్నతుఁడు గౌరవకోటికిఁ బట్టుగొమ్మ మ
మ్మునిమొనఁ దూలపుచ్చినమహాత్ముఁడు గర్ణుఁడు గొంతితొల్తచూ
లని యుదకప్రదానసమయంబున నాయమచేత వింటి నా
తని కుదకంబు లిచ్చుటకుఁ దా మముఁ బంచుట గోరి చెప్పినన్. 7

వ. అప్పుడు దొడంగి యంతరంగఁబు నిప్పులం [1]బొరఁటినట్లయ్యెడి నక్కొంతీమహా
దేవి దాను దివాకరువరంబున నప్పురుషవరుం బడసి పాఱవైచుటయుం బిదప
నతండు థార్తరాష్ట్రులపాల దొరయై యుండ మాకును వారికిం గలహాంబు
వుట్టిన నది మాన్పించుటకై యకొక్కఁడుకుకడకుం జని యేకాంతంబునం బుట్టు
వు దెలుపుటయు లో నయినతద్విషయవార్త లనుదినంబునుం జెప్పు చుండు. 8

సీ. ఆయమ దనపుత్రుఁ డవుట యెఱింగించి తమ్ములలోనికి రమ్ము నీవు
నావుడు నాతండు నాకుఁ గృతఘ్నత వాటిల్లదే కురుపతిఁ దొఱఁగి
వచ్చిన నదిగాక వాసవితోడికయ్యంబున కితఁ డోడె ననరె యతఁడు
బెరయ నొండెను నన్ను బెరసియొండెను నేవు రింతియకాని నీవెపుడు నీకుఁ

ఆ. దనయు లాప్తులనకు మనియె నద్దేవి ద,క్కనుజులెల్ల వారి కభయ మొసఁగు
మనిన నట్లకాక యని మమ్ము నలువురఁ, బట్టిఁ గాని తెగఁడ ప్రాణములకు. 9

ఆ. తొల్లితాన దాఁచెఁ దల్లి పదంపడి, యతఁడు నెప్పవలవ దనఁగ దాఁచె
నిట్లు గాన యెఱుఁగ [2]మేవురమును నతం, డిట్టిఁ డగుట దాన నింత పుట్టె. 10

క. ఆతఁడు దుర్యోధనునకుఁ, బ్రీతిగ జూదంబునాఁడు పెక్కాఁడెను ధ
ర్మేతరములు వానికి మ,చ్చేతో గతి కోపభరము నెందక యుండున్. 11

ఆ. అతనిమేను కుంతియట్టులకైవడి, యరయ నేను జూచి యాత్మ నెద్ది
కారణంబొ యిట్లు గా ననుచుండుదు, నేమి సేయువాఁడ నింకఁ జెపుమ. 12

క. కౌరవులు నేయునవమతి, కారణముగఁ గోప మెత్తుఁ గర్ణునిపదనాం

---

1 బొరపినట్లయ్యెడి; బొరటినట్లయ్యెడి. 2 మే మేవురము నతం.

భోరుహానుం గనుఁగొనశమ, మార్క నావశము గాక యంతన బుద్ధిన్. 13

ఉ. గాండివి నొవ్వఁ బల్క [1]తిటు గర్ణునిఁ జంపక వచ్చి తేని త
మ్ముండవు గావు నాకు నని మూర్ఖత సోదరఘాతి నైన క
ష్టుండ మనంబునం [2]బెఱుగుశోకము నెట్లు సహింతుఁ దప్పె నా
తండును నేము నైన విబుధప్రకరంబును మాకు నడ్డమే. 14

వ. అని పలికి మునీంద్రా యమ్మాత్తాండనందనురథచక్రంబు భూమిం గ్రుంగుటకుం
గారణం బెద్ది దాని నవ్వీరుండు పరశురామునిచేత శప్తుం డయిన తెఱంగును
నెఱింగింప వలయు భువనంబులవర్తనంబులు నీకుం దేటపడనియవి లేవు గావున
ని న్నడిగెద నని ప్రార్థించుటయు నవ్విధం బంతయు వివరించెద విను మని
యమ్మహీపతి కమ్మహాత్ముం డి ట్లనియె. 15

నారదుండు ధర్మరాజునకుఁ గర్ణునిచరితంబు సెప్పుట.

సీ. మునిదత్త మగుమంత్రమున గొంతి కన్నియనాఁడు వేడుక దిననాథుఁ దనకుఁ
బ్రత్యక్షముగఁ జేసి పడయుటఁ దా సిగ్గు పెంపున సుతు వెలయింప దయ్యెఁ
గన్యాత్వవికలత గా కుండ నాసూర్యవరము గల్గుటఁజేసి వంశవర్య
యై పొల్చె దేవరహస్య మిత్తెఱఁ గిట్లు పాఱు వైవఁగఁ బడ్డపట్టి సూతుఁ
తే. డెత్తికొనిపోయె సూతజుం డితఁ డనంగఁ, బెరిఁగి కర్ణుండు నీనేర్పు భీములావు
నరునివిలుబల్మి యతనికి హరికిఁగలుగు, చెలిమిగని తద్ధవగఁబొందుఁజిత్తమెరియ.

క. నకులసహదేవనయశా, స్త్రకళావేదిత్వమునకు జను లనురాగా
ధికు లై మిమ్ముం గొనియా, టకు నాతఁడు మనసు [3]చేడ్వఁడం జింతిల్లున్. 17

వ. అది తదీయస్వభావం బట్లుం గాక దైవఘటనంబు నట్టిద యమ్మాత్సర్యంబున
నక్కర్ణుండు మీయెడ నీసు గలవాఁ డయి దుర్యోధనుం గూడికొనియెఁ బదం
పడి ధనంజయుధనుర్విద్యాతిశయం బుపలక్షించి కుంభసంభవుపాలికిం జని
యేకాంతంబునం దనకు బ్రహ్మాస్త్రంబు సాంగోపాంగంబుగా నుపదేశింపవ
లయు నని యడిగి యేను సమరంబున సవ్యసాచికి సమానుండ నగుటఁ గోరి
వచ్చితి నీవు సర్వశిష్యసమాదరుండవు భవత్ప్రసాదంబునం గృతాస్త్రుండ
నయి వెలయ వలదే యనవుడు నద్దిననాథనందనునకు నగ్గురుం డి ట్లనియె. 18

తే. వ్రతసమన్వితభూసురవర్యుఁ డొండె, నిరుపమానతపఃపుణ్యనృపతి యొండెఁ
గాని యన్యులు బ్రహ్మాస్త్రదానమునకుఁ, బాత్రములు గారు నీకు నీఁబాడిగాదు.

వ. అనుటయు నట్లకాక యని నిజమందిరంబునకుం జని మఱునాఁడు గదలి
మహేంద్రమహీధరంబున కరిగి పరశురాముని గాంచి వినయంబునం బ్రణ
మిల్లి యేను బ్రాహ్మణుండ భృగువంశజాతుండ నస్త్రవిద్యాపేక్ష ని న్నాశ్రయిం
పవచ్చితి ననిన నమ్మునివరుండు ప్రీతుం డై కర్ణుం బరిగ్రహించి పరిశ్రమంబు

1 తిట; యిట. 2 బరఁగు. 3 గీడ్వడం.

సేయించు చుండె నట్టియెడ నాశ్రమపరిసరంబున నొక్కచోఁ దనయంతన లాఘవాభ్యాసంబు సేయు చుండ నొక్కమహాద్విజునిహోమధేనువువత్సం బడ్డంబు వాఁతి బాణగోచరం బై మృతిం బొందినం గని యవ్విప్రుండు గోపంబున శాపం బిచ్చిన దానం దేరు ధరణిం గ్రుంగె జామదగ్న్యుండు శపించిన లెఱుంగునుం జెప్పెద నవ్వీరుం డతనికి భక్తుం డై పరిశ్రమం బాచరింప నతండు బ్రహ్మాస్త్రంబు లోనుగా ననేకాస్త్రంబు లొసంగెఁ బదంపడి యొక్కనాఁడు. 20

తే. కర్ణునుత్సంగమున మస్తకంబుఁ జేర్చి, గురుఁడు నిద్రింప విక్రతాతిఘోరరూప మళకమనియెడునొకకీట మద్దినేంద్ర,తనయుక్రీఁదొడఁ దొలిచెసత్వరముగాఁగ.

వ. అతండును గురునకు నిద్రాభంగం బగుట కోర్వక ధైర్యంబునం గీటక్రుత్యం బున కోర్చి యచలుం డై యుండె నెత్తు రొండొండ పరఁగి పరశురాముశరీ రంబుఁ జోఁకిన నమ్మహాత్ముండు మేల్కని రక్తం బెక్కడి దని యడిగినఁ దొడ యొత్తి కీటంబుం జూపి యిది దొలుఁచు చుండ మీనిదుర సెడుటకుం జాలక కదల కుండితి ననియె నమ్మునిగనుంగొనిన నక్కీటంబు. 22

క. మృతిఁ బొంది రాక్షసుం డై, ఖతలంబుననుండి పలుకుఁ గరుణాకర నీ కతమున దారుణశాప, ప్రతిహతి వాటిల్లె నిపుడు ప్రకృతి వడసితిన్. 23

వ. గ్రస్తుం డనుపేరం బరఁగునొక్కరక్కసుండ భృగుపత్ని నపహరించి తదీయ శాపంబునం గీటంబ నై యుండి భవదీయవిలోకనామృతనేకంబున సుఖి నైతి నని చెప్పి నమస్కరించి నిజేచ్ఛం జనియె రాముండు రాధేయుధైర్యంబు మనంబున నిరూపించి యతనితోడ. 24

క. ఈతాల్మి లేదు బ్రాహ్మణ, జాతికి నీ వెవ్వఁడవు నిజం బనవుడు నే సూతజుఁడ ననియె వెఱచుచు, నాతం డామునివరేణ్యుఁ డతికుపితుండై. 25

వ. నీవు బ్రాహ్మణుండ వని కపటంబున మత్పరిగ్రహంబు వడసితి తత్ఫలం బనుభ వింపు మని యస్త్రవిభవంబు [1]వికలంబుకా శపియించెఁ గర్ణుండునుం జేయు నది లేక వగచుచు వచ్చి దుర్యోధనుం గాంచి. 96

ఆ. అధిప పరశురాము నాశ్రయించితిఁ గృతా, స్త్రుండ నైతి నన్ను భండనమున మారొక్కనంగ లేరు మగ లిజ్జగంబున, ననుడు నతఁడు ప్రముదితాత్ముఁడయ్యె.

వ. ఇవి మీయన్న వోయినపోకు లిట్లు దుర్యోధనునకుననుంగై యుండంగలింగపతి యగుచిత్రాంగదుండు శుభాంగి యనునిజపుత్రికి స్వయంవరమహోత్సవంబు సేయించువాఁ డై చాటించిన శిశుపాలుండును నీలుండును జరాసంధుండును రుక్మియు లోనుగా రాజు లనేకులు తదీయరాజధాని యగు రాజపురంబునకుం జనిరి దుర్యోధనుండును దోహలంబున సముచిత చతురంగబలసమేతుండును గల్పితరథారూఢుండును గర్ణసహాయుండును నై యరిగె నట్లు గూడిన భూప

---

1 విఫలంబుగాఁ.

తులకుం దగుసంవిధానంబు లాచరించి. 28

సీ. కాళింగుఁ డాత్మీయకన్యాస్వయంవరకార్యంబు నడప నక్కన్యసఖులు
దాదులు [1]పేర్వేర ధరణీపతులఁ జూపి చెప్పంగఁ జూచుచుఁ జేతఁ బుష్ప
మాలిక యొప్పఁ దన్మధ్యవీథికి నల్ల నడచుచోఁ గురుపతిఁ గడచి పోయె
నతఁ డల్లి యచ్చపలాక్షిఁ బోనీ కాఁగి పట్టి రథంబుపై బెట్టుఁ [2]బనిచి

ఆ. యేఁగుచున్న రాజు లెల్ల సంక్షోభించి, కూడుకొని యుదగ్రఘోరభంగిఁ
దాఁకి రవ్విభుండుఁ దలఁకక బలశౌర్య, ములు పొగడ్త కెక్కఁ బోరె నధిప. 29

వ. అట్టియెడ. 30

శా. భల్లంబుల్ పరఁగించి యుగ్రముగ భూపాలోత్తమాంగంబులఁ
ద్రొల్లం జేయుచుఁ జిత్రలాఘవము నాటోపంబు దర్పంబు రా
జిల్లం గుంభిఘటారథవ్రజహయశ్రేణీపదాతిప్రతా
నోల్లాసంబుల రూపుమాపుచు నవార్యం డయ్యెఁ గర్ణుం డనిన్. 31

వ. ఇవ్విధంబున విక్రమించునవ్వీరవర్యునిశౌర్యబాహువీర్యంబులకు భయంబుఁ
గొని హతశేషు లయినభూపతులు పఱచినం బ్రీత్యుం డగుచు నక్కఱకుమా
రుండు గన్యారత్నంబుఁ గొని కరినగరంబున కరుగుదెంచె నప్పగ మనంబునఁ
బెట్టికొని పదంపడి జరాసంధుం డక్కమలబంధుపుత్రు నెక్కటిపోరికింబిలిచినం
బోయి. 32

సీ. ఎక్కటెక్కటిపోరి యిద్ధదివ్యాస్త్రసంచయవంతుఁ డగుజరాసంధుబాణ
ధనురాదివివిధసాధనములు దనచేతఁ దనయస్త్రశస్త్రసంతాన మెల్ల
నాతనిచే మడియంగ రథంబులు డిగ్గి పెంపారెడు నగ్గలికల
నాతండుఁ దాను బాహాసంగరమునకుఁ జొచ్చి పెనంగఁగ నొచ్చి యతని

ఆ. యంగసంధి వికల మగుటయుఁ బోరు సా, లించి యతఁడు గారవించి తనకు
మహితవిభవ మైనమాలినీనగర మి, ధికతేజ మెసఁగ నరుగుదెంచె. 33

వ. ఈరెం డవదానంబులు నీవును గొంత యెఱుంగు దిట్లు ప్రసిద్ధబలపరాక్రముం
డైనకర్ణునుదీర్ణత్వంబు సెఱుచుటకు నై కవచకుండలంబులు భిక్షించి పుచ్చు
కొని నాకలోకపతి నీకు హితం బాచరించె దానంజేసి ధనంజయుం డతనిం
దెగటార్పం జాలె నని చెప్పి వెండియు. 34

చ. వినుము నరేంద్ర విప్రుఁ డలివెఁ జమదగ్నిసుతుండు శాపమి
చ్చె నమరభర్త వంచనముసేసె వరం బని కోరి కుంతి మా
న్చె నలుక భీష్ముఁ డర్ధరథుఁ జేసి యడంచెఁ గలంచె మద్రరా
జనుచిత మాడి శౌరి విధి యయ్యె నరుం [3]డనిఁ జంపెఁ గర్ణునిన్. 35

వ. అట్లుం గాక. 36

క. హరసురపతియమవరుణులుఁ, గురుకృపులును దివ్యబాణకోటు లొసఁగుటఁ

---

1. వేర్వే ఱు. 2 బనిచె, నెఱిఁగియున్న; బనుచు, నెఱిఁగి యచటి. 3 డటఁ; డటు.

నయశ్శ్రీ కర్ణతేజ, స్సున్నిరణము నార్పంగఁ జాలెఁ జువ్వె నృపాలా. 37

వ. అనిన విని శోకవ్యాకులుండై యన్నగపతి గన్నీ రొలుక నిట్టూర్పు నిగిడించి నం దత్సమీపంబున నున్న కుంతి గనుంగొని యడ లుడుపుటకై యతనితో నిట్లనియె. 38

చ. జననముఁ [1]దెల్పి యేఁ బిలువ సత్యము సుస్థిర కుంతిభాషణం
బని తనుజత్వజాతకృప నంబుజమిత్రుఁడు వల్కె నేమిటి
గొనకొన నేరఁ డయ్యె నినుఁ గూడ సుయోధనుఁ బట్టి యట్టిక
ర్ణునకయి నీకు నేటికి మనోవ్యథఁ బొందఁగ నిట్లు పుత్రకా. 39

వ. అనుటయు నవ్వచనంబులు దనకు నసహ్యంబు లైనం గటకటంబడి యద్దేవి నాలోకించి భవదీయమంత్రకార్యగోపనంబునం గాదె యింత పుట్టె నని పలికి యంత నిలువక. 40

ధర్మరాజు స్త్రీలకు రహస్యరక్షణంబు లేకుండ శపియించుట.

తే. అంగనాజనస్థులకు రహస్యరక్ష, ణంబునందలిశక్తి మనంబులందుఁ
గలుగ కుండెడు మెల్లలోకముల నని శ,పించె నాధర్మదేవతాప్రియసుతుండు.

వ. ఇట్లు మహాతేజోధనుం డగునజ్జననాథుం డట్లు శపియించి కుంతిచేసినకర్ణగో పనంబు ప్రసంగంబు గా నంతరంబు గృతపడిన గార్యంబులదెస నిగుడం దనక తంబున మృతిఁ బొందిన యుభయపక్షబంధుమిత్రకోటులం దలంచి యుస్థలిం చి విశేషించి కర్ణచావునకుఁ దూర వగచి విహ్వలించి వివ్వచ్చునాననం బా లోకించి యిట్లనియె. 42

క. మన కేటిరాజ్య మొండొక, జనపదమున కేఁగి భైక్షచర్యావిధి జీ
వనము నడపికొని యుండుద, మనఘా యట్లయిన సుఖుల మవుదుము సుస్థి. 44

వ. అని వెండియు.

సీ. జ్ఞాతుల నందఱుఁ జంపితి మది యాత్మవధము కాదే రాజవర్తనంబుఁ
గాల్పు మహింస నిక్కము దాల్మి మత్సరవర్జన మిది వనవాసజనుల
కాగమవిహితంబు లఁట యింత యొప్పనే వనమున వసియింప వలయు వింఁట
యసుఖదం బైనరాజ్యమిషంబునకుఁ గుక్కలభంగిఁ దమలోనఁ గాటులాడి

తే. కులము నెల్లను బొలియింపఁగుత్సితంపు,బ్రదుకువచ్చెనె యనువగపాలువడఁగఁ
బ్రమద మొసఁగదు త్రైలోక్యరాజ్యమైనఁ,గానయేనొల్లమహిమారక్తకొనుండు.

మ. ధృతరాష్ట్రుండు దనూజుకీడు సమబుద్ధిం జూడ కన్నీ చుఁడే
గతిఁ జన్నంజన నిచ్చెఁ గాని మగుడంగాఁ దివ్వఁ డయ్యెఁ [2]నిరా
కృతశీలుం డగునాసుయోధనుఁడు సంక్షీణంబు సేసెంగులం
బతనిం జంపఁగఁ గోప మాఱె మది శోకాక్రాంత మయ్యెం దుదిన్. 46

---

1 జెప్పి యేఁ బెలుప. 2 నిరాకృతిశీలుం.

వ. ఆదుర్జనుండు గర్జం బెఱుంగక దుర్మానంబు వాటించిన నైరించి తొలంగనైతి రాజ్యపరిగ్రహపరత్వంబు మచ్చిత్తంబునం గలిమింజేసి కిల్బిషం బత్యంతంబు నాచరింపవలసెఁ బరిగ్రహదోషంబు పరిగ్రహత్యాగంబునం గాని పోదు పరిగ్రహత్యాగశీలుండు జన్మమరణదుఃఖంబులం బొరయండని శ్రుతులుసెప్పెడు నొకనికి సకలధర్మంబులు ననుష్ఠింప శక్యం బగునే యపరిగ్రహం బొక్కటన శుద్ధుండ నయ్యెద మీరు భూమిపాలనపరిగ్రహతత్పరత్వంబున వర్ణాశ్రమరక్షణంబు సేయుం డేసు గాననంబునకుం జని మునిజనసంకాశంబున సుఖినైయుండెద ననిన విని యింద్రాంశసంజనితత్వకలితతేజోధనుం డగునర్జనుండు దన యూహ్మలత్వంబున నవాక్యంబులు దుస్సహంబు లైనం బదరి దరస్మితంబునఁ దద్వికారంబుఁ గప్పి యప్పుడమిఱేని కిట్లనియె. 47

అర్జునుఁడు ధర్మజున కుచితవచనంబుల మనస్తాపోపశమంబు సేయుట.

క. ఓహో యిట్టివి గలవే, బాహాదర్పమునఁ బరులఁ బరిమార్చి తుదిన్
మాహాత్మ్యం బెడలఁగ భిక్షాహారత నొందఁ దలఁప నగునె నరేంద్రా. 48

సీ. ధర్మపథంబున ధరణి నేకుఁడీనఁ బాలింపక సత్త్వంబు పెంపు మాలి
విడుచుట యొప్పునే విను మిట్టు లైనము న్నేల భూపాలుర నెల్లఁ జంపి
తడలిరాజ్యము దక్కి యడవికిఁ జనిన [1]జే లందురు గాక మే లండ్రె జనులు
కిల్బిషశంక గల్గిన నశ్వమేధాదిపుణ్యకర్మంబులఁ బోదె వంశ

ఆ. ధర్మ మెడలఁ గృషణకర్మంబుఁ గోరి తర్థంబు సువ్వె సకలధర్మకారి
యొడమి లేనివాఁడ నడపీనుఁ గనునహు, మో క్తి వినమె దాని నూఁదవలదె.

క. సరిగానెన్నుదు రార్యులు, దరిద్రునిం బతితునిం [2]గృతఘ్నుని జడునిన్
దొరకొను ధర్మముఁ గామముఁ, బరనుగతియు నర్థమునన పౌరవముఖ్యా. 50

క. కలిమియ చుట్టలఁ జేర్చుం, గలిమియ చెలులను ఘటించుఁ గలిమియ శౌర్యో
జ్జ్వలుఁ డనిపించుం గలిమియ, పలువురు సద్బుద్ధి యనఁగఁ బరఁగం జేయున్.

క. ఏవానిబంధుమిత్రులు, జీవధనంబులును డప్పిఁ జెందును గృశునిం
గా వాని నెన్నఁగాఁ దగుఁ, గేవలతనుకార్శ్యయుతుఁడు గృశుఁడె నరేంద్రా.

వ. కావున నర్థోపార్జనంబును బంధుమిత్ర పరితోషణంబును భూపతులకుం బరమపురుషార్థం బదియునుం గాక. 53

తే. జ్ఞాతినాశనమునఁ గాదె సకలదేవ, తలుప్రవర్ధ న మొందుట ధనము లడిచి
పాడిచియొప్పనివారిచేఁబుచ్చికొనక, యడఁగియుండఁగజేరునేయంద్రు బుధులు.

వ. వేదంబులు నిట్లు సెప్పుఁ బృథివి బలుపునం గైకొని పార్థివు లర్థంబు లుపార్జించి పర్జన్యాదు లగునాపిత్యుల నధ్వరక్రియాజాతంబునం బ్రీతులం జేసి యుత్తమలోకంబులు వడయుదు రిత్తెరువువట్టి దిలీప నృగ నహుషాంబరీషమాంధాతలు

---

1 బే లండ్రు గాకేల మే లండ్రు. 2 గృతప్రజ్ఞులకున్.

నడచుట వినమె తత్పదవి నీ కొదవి యున్నయది తదీయప్రకారంబున బహుళ
దక్షిణవిధానంబుగాఁ బ్రభూతం బైనయజ్ఞంబు నేయవై తేనిఁ జూవె సకిల్బి
షుండ వగుట యశ్వమేధంబు నేసినరాజు లెల్ల నవభృథంబునం బరిపూతాత్ము
లగుదు రని పలికిన నయ్యజాతశత్రుండు. 55

క. వెడవెడ యప్పలుకులు చెవి, నిడి కొండొకనేపు చింత యెసకంబునపా
ల్పడి యూర కుండి చిత్తం, [1]బడలునఁ జిక్కఁబడ నిట్టు లను నర్జునుతోన్. 56

క. నేమఱుఁదెరు వొక్కటి గల, దే మెచ్చితి దాని నడుగు మెయ్యది యని సు
త్రామసుత యడుగ కున్నను, నేమి వినుము చెప్పెదను మునీంద్రుల కెక్కన్. 57

సీ. సారహీనము లగుసంసారసుఖములు విడిచి యేకాకినై యడవి కేఁగి
తాపసవాక్యామృతములు వీనులఁ గ్రోలి చెలిమి వేర్వాటును చిరమరలకుఁ
జొరకనిందాస్తుతుల్ సరిగాఁ గొనుచుఁ గత్తినొకడువ్రేసినను వేఱొక్కరుండు
చందనం బలఁదిన డెంద మయ్యిరువురయెడ సమంబుగ మూఁగ జడుఁ డనంగ

తే. మెలఁగి తగువేళఁ బర్ణశాలలకు నరిగి, యొత్తగా భిక్ష యెవ్వార లెట్టులేమి
యిడినఁ గైకొని నాలుగే నెడలమాత్రఁ,గన్న దానఁదృప్తుండనై యున్న మేలు. 58

క. అటు గాక కర్మగతిలం, పటుఁడ నగుదు నేని నల్పఫలభాగితమై
నట యిట దిరుగుచు మోక్షుని, కటవృత్తికి బాహిరుండఁ గానె కుమారా. 59

వ. కావున నాకు దొరకొన్న విమల[2]ప్రజ్ఞామృతం బనుభవింపక తక్కుదునే యిది
శాశ్వతపదప్రదం బనిన విని యనిలతనయుండతని కిట్లనియె. 60

క. శ్రుతినిహితకర్మజాత, స్థితియోగ్యుఁడ వైననీకుఁ జేయఁగ వశమే
యతిలోకజ్ఞానసమ, న్వితయతిజనకృత్య మటు వివేకింపు మెదన్. 61

చ. అడలున రాజధర్మములయందు జనించె నసూయ నీకు ని
ప్పుడు మును నిస్పృహుండ వయి పోవఁగఁ గన్నఁ గులంబువారు ని
ప్పుడమినృపాలురక్ బ్రతికి పోదురు నెమ్మది నట్టు లైననే
ముడుగుదు మస్త్రజీవనసముద్ధతిఁ జొత్తుము భైక్షవృత్తికిన్. 62

క. వాఁడి యగునలుక లోకము, పోడిమి సెడఁ గయ్య మట్లు పొడిచి వనటవై
నే డింక నడవికిం జను, వాఁడం గా కనినఁ బుడమివారలు నగరే. 63

సీ. పనివడి త్రవ్వి కూపమునందు నుదకంబు పానంబు సేయనివానిభంగి
యున్నతతరు వెక్కి జున్ను నేకుఱఁ గొని తేనియ యాననివానిభంగి
యాఁకొని యొడఁగూర్చి యన్నంబు తళియకు వచ్చినఁ గుడువనివానిభంగి
తమకించి యొకభంగిఁ దనవశంబుగఁ జేసి మానినిఁ గవయనివానిభంగి

ఆ. గాడె కురువరేణ్య ఘువశ క్తిశౌర్యసం, పన్ను లైనపగఅ భండనమున
నోర్చి పూజ్యరాజ్య మొల్లక యడవికి, నేఁగు టీవయొఱుఁగు దిత్తెఱింగు. 64

---

1 బడలడి, బడవడి. 2 జ్ఞానామృతం.

క. నీ వడవి కరుగ నొడఁబడి, నీవెనుకన వచ్చునపుడు నిందింతురు మ
మ్మీ వెట్టు లితని మాన్పం, గా వలఁతులు గార యని జగజ్జను లధిపా. 65

క. భోగములఁ బాపి నిందా, భాగులఁగాఁ జేసి యడవిపా ల్వఱిచెదవే
నీగారవంపుఁదమ్ముల, సాగరవృతధరణిఁ గలుగు జనములు వగవన్. 66

వ. అని పెండియు. 67

క. కేవలనిష్కర్మత మో, హావహ మగునేని గిరులు నవనీజములుఁ
భూవర ముక్తిం బడయం, గా వలవదె యడవి నునికి కైవల్యదమే. 68

క. ఫలములయెడ బ్రహ్మార్పణ, కలనపరుం డగుచుఁ గార్యకర్మము నడపఁ
వలయుం [1]దత్త్వజ్ఞానము, దలకొనినం గర్మశమము దా నై కలుగున్. 69

వ. కావునం గర్మహీనత్వం బపవర్గకరంబు గా దనవుడు నర్జునుండు ధర్మనందను
నుద్దేశించి దేవా యొక్కయితిహాసంబు గల దవధరింపు మని యి ట్లనియె. 70

సీ. కొందఱు బ్రాహ్మణుల్ గొందుక లాత్మకులోచితాచారంబు లుడిగి కాన
లకుఁ జన్న వజ్రి వారికిఁ గృప చేసి పతత్త్రిరూపమునఁ దత్పార్శ్వమునకు
నరిగి మీకై కొన్న తెరు వొప్ప దనవుడు విని వా రఖిలమార్గవేది యద్భు
తాస్పద మీపక్షి యని దాని కభిముఖు లై సత్పథం బెద్ది యనఘు చెపుమ

తే. యనిన [2]నలుగాలివానగోవును నశేష,శబ్దములమంత్రమునులోహజాతిఁగాంచ
నమును [3]మనుజుల విప్రుండు సమధికత్వ,భాజనములండ్రు వేదప్రపంచవిదులు. 71

వ. ఇ ట్లుత్తముం డైనవిప్రుం డుత్తమమంత్రోపాశ్రితంబు లగు విహితకర్మంబులు
నడపుట రత్న కాంచనసాంగత్యంబునుంబోలె సంస్తుత్యం బై యుండు నాలస్యం
బునఁ గ్రోధంబున శోకంబునఁ దదనుష్ఠానంబు విడుచుట పాతకం బజ్ఞాను లగు
నర్థహీనులు నన్నాన్యసకాలవివేకంబు లేక వేగిరపడి యుభయభ్రష్టు లగుదురు
గృహస్థధర్మంబున వర్తించి యతిథి దేవ పితృసంతృప్తిసేయుచు శిష్టాన్నభోజ
నపరులగు పుణ్యులకుం బుణ్యలోకంబు లఱచేతిలోనివి గావె బ్రహ్మార్పితం
బయినసత్కర్మకలాపంబు మహానందంబుఁ జేయు ననుటయు. 72

క. విని వారు దెలిసి మరలం, జనిరి గృహస్థత్వధర్మసదనుష్ఠానం
బునకు నటు లగుట నేలుము, జనవల్లభ పుడమి నడపుజన్నము లెలమిన్. 73

వ. అని చెప్పె నప్పుడు నకులుం డన్నరనాథున కిట్లనియె. 74

నకులుఁడు ధర్మజునకు మనస్తాపోపశమంబు సేయుట.

సీ. దేవతల్ వేదవిధిప్రవర్తకులు బ్రాహ్మణులును వారలయట్ల శ్రుతుల
కింకరు లై కాదె కిల్బిషంబులఁ బాసి వారిచందమున శాశ్వతవిభూతి
నొందుట యజ్ఞాదు లుడుగుట సంపరిత్యాగమే పాడిమై నర్థముల ను
పార్జించి దేవతాబ్రాహ్మణపూజగా నిడుచుఁ దత్ఫలకోటి విడుపు గాక

---

1 దత్త్వమ్మానము. 2 నలుకాలిలోన. 3 జనులందు.

ఆ. క్రోధశోకహర్షకోటుల గృహమ్ముతో, విడిచి యోగ [1]మూఁది వృక్షమూల
వాసనిరతి నుండు [2]వాఁ డొకసంపరి, త్యాగినృపుల కది సమర్హ మగునె. 75
క. తక్కినమూఁ డాశ్రమములు, నొక్కఁ డెస గృహస్థధర్మ మొకఁ డెసఁ దులయం
దెక్కింప వానితో న, య్యొక్కఁ టి సరిదూఁగె నందు రుర్వీశ బుధుల్. 76
వ. కావున గృహస్థధర్మంబ యాచరణీయం బట్లు గాక. 77
క. జత్తనంబున నర్థము సం,చితముగఁ గావించి క్రతువిశేషంబుల దే
వతలం దృప్తులఁ జేయమి, యతికిల్బిషకారి యందు రాగమవేదుల్. 78
చ. వినుము తమోమయం బయినవిశ్వముఁ దా వెలిఁగించు నీశ్వరుం
డన నొకరుండు వర్ణతతి నాశ్రమకోటిని వాఁడు గాదె చే
సె నిఖిలకర్మయోగసవిశేషత గల్గుటయుం దదీయక
ల్పనమ తదాజ్ఞకుం దొలఁగఁ బాడియె శోకము గారణంబుగన్. 79
వ. హింస దోషంబు గలుగు ననుశేంకకుం బని లే దవధరింపుము. 80
క. పరుల వధింపక యెవ్వఁడు, ధర యేలెం జెప్పుమ పూర్వధరణీశులలోఁ
బ్రాశయయ పాపము నుగతిక, యరిగిరి వారివు నట్లు యగు టొప్పు నృపా. 81
క. రక్షింప్రజ గోరు నిజయో,గక్షేమార్థముగ జనసుఖస్థితి నడపఁ
దక్షుఁ డగుఁ గాఁ జు నడప ము,పేక్షించినఁ బాప మొందదే కురుముఖ్యా. 82
తే. గోపులను ఘోటకంబులఁ గుంజరముల
దాసులను బ్రీతి ని మ్మెల్లధాన్యములను
గ్రామముల మందిరముల నిష్కములు వేడ్క
నొసఁగు తత్తత్సుపాత్రత్వయుక్తవిధుల. 83
వ. వీని నన్నింటి రిత్త వో విడిచి పోయెద ననుటి నీయట్టిమహానుభావునకుం
దగునే యని పలికినం దదనంతరంబ సహదేవుం డమ్మహీపతి కిట్లనియె. 84
సీ. [3]వెలివెలి వస్తువుల్ విడిచెఁ బో నగుఁ గాక గర్హ్యతం గాదె శరీరయాత్ర
నడపువాఁ డది మోక్షణంబు గా నేరదు శారీరసౌఖ్యసంసక్తి వదలి
బాహ్యపదార్థముల్ పాటించి నిజవంశధర్మముల్ వదలక తగఁ జరింపు
మమత బంధంబు నిర్మమత మోక్షంబును జేయు నింతయొఁకింగి చేసి రధిప.
తే. రాజ్య మెలమి మన్వాదులరణ్యమునకు,నరిగినీవందువలయు ద్రవ్యములమీఁదఁ
జేయవలదె మమత్వంబు వేయు నేల, యదియు సంసారచక్రవాహకముగాదె.
తే. నీవ చుట్టంబుఁ బక్కంబు నీవ చెలియ, నీవ తల్లియుఁ దండ్రియు నీవ గురువు
నీవ దైవంబుఁ గావున నావిపాద,భాషణంబులు సైరింపు భరతముఖ్య. 86
క. తథ్యము లైనను దలఁప న,తథ్యము లైనను సభక్తితాత్పర్యము వై
తథ్యంబుఁ బొరయకుండఁగఁ, బథ్యంబుగఁ గొనుము నాదుపలుకులు కరుణన్.

---

1 మొంది. 2 వాఁడొకో. 3 వెడవెడవస్తువుల్ వీటిఁబో...గాక శరీరయాత్ర.

వ. అనియె నిట్లు దమ్ము లందఱును బోధించుపలుకులు విని ధర్మనందనుం డూరక
యుండె నతనియెడ సవిశేషబహుమానయు నతనిచేత సంతతోపలాలితయు
ధర్మాధర్మనిదర్శనశీలయునగు పాంచాలిభద్రగజప్రతిమానులైనయప్పవమాన
తనయధనంజయనకులసహదేవులమధ్యంబున యూథపతివో లెసున్న యన్న రేం
ద్రు నల్లనచేరి యేసును నాయెఱింగినంత నెప్పెద ననియనుజ్ఞఁగొని యవ్విభు
వదనంబున నిజవిశాలలోచనరోచులు పరఁగ వినయం బొనరంబున నతిశయిల్ల.

ద్రౌపది ధర్మజునకు హితవచనంబుల మనస్తాపోపశమంబు సేయుట.

సీ. శోకాగ్ని దనికిన [1]సొగయునీతమ్ముల నుపపన్న వాక్యామృతోపయు క్తిఁ
దేర్పుము గానలం ద్రిమ్మరునాఁడు వీరాయాసములఁ బడు టవధరించి
సమయకాలము సన్నఁజనిసుయోధనుఁజంపి భోగంబులను బహుత్యాగములను
యాగంబులను సవిస్తారముల్ సలుపుద మని యూఱడింపవే యరిగణంబుఁ

తే. ద్రుంచిరాజ్యంబు[2]నేకొంటితో అఁగిపోదుఁ,గాకయనియిప్పుడుడికింపనీకుఁడగునె
ధర్మమును సత్యమును నుచితంబునిన్నుఁ,గడవనెఱిఁగెడువారలుగలరెయధిప. 90

వ. అని ముట్ట నాడి మఱియును.

క. వేదమన సగుట ధర్మువు, గాదు నరేంద్రునకు జగము గావం బ్రోవం
గాదె నృపు లోకపాలాం,శోదితుఁ గాఁ జేసెఁ బద్మయోని చతురతన్. 91

క. నరరూపంబునఁ [3]బరఁగెడు, పరదేవతగాక నృపుఁడు బాలుఁడయిన న
ప్పురుషునెడ నేమి వొ మ్మని, తిరిగినదుర్మతులఁ బొందఁడే కీడధిపా. 92

ఉ. నేరక చేర నొక్కనిన నీఱుగఁ జేయుఁ గృశానుఁ డిద్ధధా
త్రీరమణాగ్ని గాల్చు నతితీవ్రత వంశము నెల్లనిట్లుగాఁ
గౌరవకోటి దర్పమునఁ గానక నిన్నుఁ బరాభవించి దు
ర్వారభవత్ప్రకోపశిఖిఁ గ్రాఁగె మదిన్ వగ పేల దీనికిన్. 93

సీ. నృపునందు విధి దండనీతి ప్రతిష్ఠించెఁ గావున నపరాధగతి యెఱింగి
దండించునృపతికి రెండులోకంబులుఁ జేకుఱు దోషంబు సేయ నుదుట
నచ్చొత్తి వెడలంగ నడుచు విప్రుని నైన భూవరుం డిది మెచ్చు దేవకోటి
సభ కేకవస్త్ర రజస్వల యనక నఁ దల వట్టి యీడ్చినతప్పుఁ దనదు

తే. తొడలు సూపినతప్పును దుష్టకష్ట, తరవచనములఁ బలికినతప్పు [4]ననుజు
నందు దుర్యోధనునియందు ననుఁగునందుఁ, గాంచి దండించి తిట్టెది కల్మషంబె. 94

క. గరదుని గృహదాహకు మం,త్రరహస్యవిభేది వధవిధాయిఁ బరసతీ
హరు బంధుఘాతిఁ బరధన, హరణపరునిఁ జంపి పుణ్యుఁడగు నృపుఁ డనఘా. 95

క. దండార్హులైనవారల, దండింపక యున్నఁ జువ్వె థా త్రీవిభు నా
ఖండలసన్నిభుఁడైనఁ బ్ర,చండపుఁగిల్బిషము వొందు జగతీనాథా. 96

---

1 సొగియు. 2 నేలొని. 3 బరికెడు. 4 గర్ణు...ననుజునందు.

క. వేదలకును సాధులకును, వేదములకుఁ దాపసులకు వే యేల సమ
స్తాదిత్యులకును దండమ, కాదె బ్రదుకుఁ జేయు రాజు గావింపంగన్. 97
వ. కావున. 98
ఆ. ఉచితదండవృత్తి నుర్వీప్రజాభిర, క్షణము నోపి చేత గాక రాజ
వంశజునకు ధర్మ వా భూసురార్హ్యంబు, లైనశమదమాదు లాత్మ నిడుట. 99
వ. అని యంత నిలుపక చనవు మెఱిసి మేలంపుఁజందంబున. 100
ఉ. వైదికధర్మచారి జనవత్సల నీమదిఁ బట్టుకొన్నయు
న్మాదము హీనమానవుమనంబునఁ బుట్టినవెట్టివోలె న
స్యాదుల, దీర్చు టొప్పదు నిజానుజవర్గముమీఁదఁ గల్గున
త్యాదరసాంద్రసారకరుణామృత మానఁగ నిమ్ము [1]నెమ్మదిన్. 101
వ. అని పలికి యిట్లనియె. 102
క. నాయట్లు వడినయంగన, లేయెడలం గలరె యిట్టియేనును ధర్మా
పాయము నీ కగు ననువెఱిఁ, బాయనగృహధర్మ [2]వృత్తిఁ బౌరవముఖ్యా. 103
వ. అని వెండియు. 104
క. కౌరవులు దమదురితమునఁ, [3]దా రెరిసిరి కల్మషంబు దానఁ గలదె భూ
భారము వహింపు బహుయ, జ్ఞారంభణ మాచరింపు మఖిలహితముగన్. 104
క. సురగురుఁడును శుక్రుండును, బరిపాటిగ దండనీతిఁ బలికిరి దానం
బరిణతుఁడవు నీ వనుజులు, పరికరముగ నడపు ధర్మభాసుర దానిన్. 106
వ. అనినం బొంచాలితో మఱుమాట లాడక యున్న యన్న రేంద్రునకు నింద్ర
నందనుం డిట్లనియె. 107
సీ. నఁటుఁ డై భూపతి దండనీతి నయింప కున్న సన్యాస్యులు నుత్పథప్ర
వర్తను లగుదురు వావిరి ననోన్య ధనధాన్యపశు భూమి దారహరణ
మాచరింతురు జను లప్పాప మవ్విభు నొందు దండము హింసయుఁగఁ దలంప
వలదు దుర్వృత్తుల వధియించురుద్రుని గోవిందు వాసవు గుహునిఁ జూడు
తే. మా మహాత్ములు దక్కు నున్మార్గచరుల, దండితులఁజేత వినమె యధర్మమడఁగు
ధర్మ మెసఁగుదండమునఁనర్థంబుగామ, మునుపదూష్యంబు లైసిద్ధిఁ బొందునధిప.
వ. దండంబున సకలజనశ్రీరక్షణంబు సేయం బూనినభూనాథునకు యేల మోగ్య
హింసకుం దొలంగ నెట్టివారికి పశంబు గా దవధరింపుము. 109
ఉ. కాయలఁ బండ్లఁ నీళులను గల్గవె సూక్ష్మపుజంతువుల్ మునుల్
నేయరె హింస [4]వాని నుపజీవితఁ ద్రవ్వరె కందమూలముల్
నీయెడఁ జూడు ప్రాణములు నిల్వఁగ నేర వహింస నేరికిఁ
వేయును నేల భక్ష్యముగ వేధ విధింపఁడె ప్రాణిఁ ప్రాణికిన్. 110

1 బుద్ధికిఁ. 2 యుక్తిఁ. 3 దార చెడిరి. 4 వాని కుపజీవిత; వారు నుపజీవిగ.

క. వినుఁ బశుహింసాకృతయా, గనిరూఢుని ధర్మపరునిఁ గా వేదంబుల్
గొనియాడెడు సముచితహిం, సన మరయ నహింస గాన జగతీనాథా. 111
క. అరివీరుల ఘోరం బగు, దురమున వధియించు కీల దోసం బయ్యెఁ
ధరణీశ పాండుపాలిత, ధరావలయ మాసపడుట దగదే నీకున్. 112
క. ఇల నీకైకొన్న తెఱఁగు, దలఁపఁగ ధర్మంబొ కాదొ ద్వైవం బెఱుఁగుఁ
వలవనిచింత యుడిగి ధృతి, దలకొని పాలింపు యజ్ఞదక్షుఁడ వగుచున్. 113
క. అని పలుకుపార్థపలుకులు, విని పలుకక యున్నమనుజవిభుదెసఁ గోపిం
చినతనమది వెడఁ గుడుపుచు, ననిలసుతుం డిట్టు లనియె నాతనితోడన్. 114
ఉ. నీవు సమస్తధర్మపరినిశ్చయవేదివి నీచరిత్రమే
మే వసుధేశ వంకయని మెచ్చక చక్కఁగఁ జేయువార మే
[1]నీవచనప్రపంచముల కింకఁ జొరం జొర నంచు నుండియున్
వావిరిఁ జెప్పఁగా వలసె వాలినదుగ్ధము దాల్మిఁ గ్రాఁచినన్. 115
వ. అవధరింపుము. 116
క. ఒడఁగూడినసామ్రాజ్యము, నడలున దిగఁద్రావి చనిన నఖిలజనులు నిఁ
గడుఁబేదమనసువాఁ డని, చెడ నాడుదు రనిన మము నిసీ యనుటరుదే. 117
మ. కపటద్యూతమునం బరాభవము రాఁగా సూన్యతం బూఁది భూ
మిప మమ్ముం జులుకంగఁ జేసి నినుఁ బేర్మిం బాపికొంచున్ దురం
తపుదుగ్ధంబుల కోర్చి పోయి తది యుద్ధక్రీడ నప్పాపక
ర్మపుజాతిం దెగటారఁ జేయఁగఁ బ్రకీర్తిం బయ్యె లోకంబులన్. 118
వ. దుర్జయు లగువిరోధుల నిర్జించి యుపార్జించినపృథివీప్రముఖపదార్థంబులు నిర
ర్థకంబులు సేసి వనంబునకుం జనుచులుకఁదనం బేమిటం బాపికొనువాఁడ
నట్లుం గాక. 119
సీ. ఆసభలోఁ బడి నట్టిబన్నంబును నడఫులఁ దిరిగెడునప్పుడు దుష్ట
దైత్యులచేత సైంధవునిచే [2]నొఅపులఁ బడ్డవిషాదంబుఁ బరమదైన్య
మునకోర్చి కొలిచి మాత్సర్యనిపాల నున్నదుగ్ధంబును ద్రోహులఁ గనుపుగొట్టి
వెలువరించెద నని తలఁచి కృష్ణునినిశ్చయం బూఁది ధర్మంబ యగుటఁ దెలిసి
తే. రణ మొనర్చితి నిను ధార్తరాష్ట్రు లొండె, నీవు వారల నొండెను జావఁజూడ
వలయు టప్పు డెఱుంగవే వసుమతీశ, యిప్పుడడలుట నింద్యంబయింతనిజను.
క. పను లేము సేయఁగా దు,ర్జనులం జెఱుచుచును సాధుజనుల మనుచుచుఁ
జననాథ మహాయజ్ఞము, లొనర్చుచును వెలయు కురుకులోత్తంసమ వై. 121
వ. అనిన విని ధర్మతనయుం డి ట్లనియె. 122
చ. మదమును రాగముఁ భయము మానము లోభ నగుకిల్బిషంబులఁ

---

1 యీవచనప్రపంచమున కింకఁ. 2 నొరుపులఁ.

హృదయముఁ జొన్ని భూజసుల నేలుట మే లని పల్కి దార్థి కా
స్పద మని రాజ్య లామిషము పైతగు లిమ్మహి యెల్ల నేలినం
దుది నరకం బొకండ నృపతుల్ సుఖులే యుపశాంతి యొప్పదే. 123

తే. కామభోగముల్ మేలనఁ గాదు వాని,నిడిచిచూడుముపొందెడువిపులసుఖము
కాయ లాకులు నీళ్లను గాలి యసుభ,మించి యున్న మునీంద్రులు వెట్టివారె.

క. దుర్మతు లామిషగత మగు, కర్మము వాటించి బంధకలితు లగుదు ర
య్యూర్మి గడచి సువిచారులు, నిర్మమతను ముక్తివడయ నేర్తురు వత్సా. 135

వ. జనకునివచనంబులు వినమే వాని నేనుం జెప్పెద నాకర్ణింపుము. 126

ఆ. ఒకటిదెసను దృష్ట యొలయదు గావున, నేనియర్థములును లేమి లేదు
కాలఁ జొచ్చె మిథిల గాలదు నాకు నం, దొక్కఁడైన నంత నిక్కువంబు. 127

క. అని పలుకుజనకుఁ దెగడిరె, జను లుల్లను శాంతిఁ బొంది సంసారం బొ
ల్లనివాఁడు నింద కర్హుం, డని పలుకుట నీక యొప్పు నధికవిచారా. 128

తే. వినుము ప్రజ్ఞాధిరూఢుఁ డై వనట దక్కి, సంస్కృతిక్లేశపరుల భూస్థలిఁ జరించు
వారినచలంబుమైనున్న వాఁడు సూచు,నట్లుచూచుట సూవె నేర్పమలహృదయ.

జనకున కతనిసతితో సైనసంవాదం బర్జునుఁడు ధర్మజునికిఁ జెప్పుట.

వ. అని పలికి మఱి పలుక కున్న యప్పుడమి యేనికిం గవ్వడి యి ట్లనియె. 130

క. జననాథ నీవు సెప్పిన, జనకనృపాలునకు నతివిశదమానస యా
తనిభార్యకు నీక్రియ న,య్యెను సంవాదంబు దాని నేర్పడ వినుమా. 131

వ. అమ్మహీపతి పూజ్యరాజ్యంబు [1]విడిచి భిక్షావృత్తికి వెడలఁ జూచినం దదీయ
భార్య యతని కి ట్లనియె. 132

సీ. పుడమి యేలుట డిగ్గవిడిచి భిక్షార్థి వై పోయిన నతిథిసంపూజనంబు
దేవతర్పణపితృదేవతర్పణములుఁ గలుగునే కాషాయములు ధరించి
ముండుఁ డైనతఁ డన్నమునకు గృహంబుల కరుగక యున్నె గృహస్థుఁ డెల్ల
వారికి నన్నంబు గారుణ్యమునఁ బెట్టు నన్నదానము నేఁత యధికధర్మ
ఆ. మనుట వినమె పెట్టు నతనిఁ జేయొడ్డెడు,వానిఁ దలఁప నందు వరుఁడు పెట్టు
వాఁడ యగుట నిక్కువం బింత సూడక, యిట్లు దీనన్యవృత్తి [2]కేఁగఁ దలఁతె.

క. త్రైవిద్య లగుమహాత్ములు, నీవలనన బ్రదుకఁ దలఁప నిష్క్రియతనెయ్యె
నీ విందఱఁ జెఱిచెద విది, దేవా ధర్మంబు గాదు దీని నుడుగవే. 134

తే. అధిప మీ[3]తల్లియుల్లంబు నడలువెల్లి, ముంచి సతి శోకసంతాపమూర్ఛఁజేసి
వంశవిహితధర్మంబుల వదలి వెడలి, పోయి యేగతిఁ బోయెదవో యెఱుంగ.

క. చలిపందిరిచందంబున, ఫలభరితం బైనతరువుభంగిఁ ప్రజలడ
ప్పులు దీర్వ నమరి యుండెడు, నలఘుచరిత్రునకు లఘుత యగునే కోరన్.

---

1 నొల్లక భిక్షావృత్తి వెడలం. 2 నేఁగఁ దలఁతె. 3 తల్లిదండ్రుల.

వ. ఇది ధర్మవిరోధంబు దీన మోక్షంబు గలుగు ననుట నాకుం జూడ సందియం
బని చెప్పె ననవుడు నయ్యజాతశత్రుండు పురుహూతపుత్రున కిట్లనియె. 137

వ. శ్రుతివాక్యంబులు కర్మనిష్ఠ [1]వినుతించుఁ నిష్క్రియత్వంబు స
ద్గతిఁ గావించుట యూఁది చెప్పు నిటు చిత్తప్రక్రియఁ రెండుఁ [2]బో
ధితములో వానిని వింటి [3]మన్నకలుచఁ దీపించునేతత్త్వసం
గతబోధంబు సుకర్మతం గలుగు నాకం బాత్తవీరవ్రతా. 138

తే. తత్త్వబోధంబు గలుగునతండు నన్నుఁ, దెగడనేరండు నీవు భ్రాతృత్వసౌహృ
దమునఁగర్మంబువిడుచుటధర్మవనిన, పలుకుప్రియము [4]జగన్మాన్యపథమునగసుట.

సీ. వడముడియును నీవు వాయువాసవులశక్తులు ధరియించిన దుర్జయులరు
హరికరుణాతిశయమునఁ దత్తేజంబు వినాయండుఁ దగ సంక్రమించి యుండు
మీరు సంగరశాస్త్రసారపారగులరు గాక తత్త్వజ్ఞానఘనమతులరె
యనఁటికంబమునట్లు యనిరి నిస్సారత సంసారమనఁగ నిస్సంప్రబుద్ధు

తే. లది ప్రసిద్ధము వినుతృష్ణ యడఁచి కర్మ,వృత్తి విడిచి నిశాలంబచిత్తుఁ డైన
యాతఁడో సుఖి దోషదుఃఖాకరంబు, లగుధనంబులు గోరెడునతఁడో చెపుమ.

ఉ. ఆదటఁ బూర్వశాస్త్రములయర్థము లారఁగఁ గ్రోలి తత్త్వసం
వేదసుధారసంబునచవిం జిరసౌఖ్యముఁ బొంద నేర కి
మ్మేదిని నెందునుం దిరిగి మే లనికర్మమ చెల్లఁ జెప్పుచుం
గా దని శాంతి యొప్పనిదిగాఁ జెడ నాడుదు రల్పబోధనుల్. 141

క. విమలజ్ఞానులు శమమును, దమమును వ్యాగంబు శాశ్వతప్రచురానం
దమునకు మూలము లండ్రు ని,జముగాఁ గైకొందు రవి ప్రసన్నవివేకుల్. 142

వ. అనిన విని దేవస్థానుం డమ్మానవపతి కిట్లనియె. 143

దేవస్థానుం డనుమునిధర్మజునకు హితోపదేశంబు సేయుట.

సీ. ధనము లుత్కృష్టంబు లనుధనంజయుమాట పాటిగాఁ గొనుము సోపానభంగి
నున్నది మార్గంబు యోగసమారోహణమునకు దానన నడచి కాక
పడి సుర్కి పడ నీకు వచ్చునే ధనసంగ్రహంబు భోగార్థకృతంబు దుష్ట
మగుటయుఁ గలదు యజ్ఞార్థకృతం బైన నదియ నిచ్చెన బ్రహ్మపదము నొంప

తే. యజ్ఞ పరిశిష్టధనభోగ మాత్మకలఁక, యుడుపు నమ్మెయి శమదమయుక్తిగలుగు
శమము దమమును దత్త్వవిజ్ఞానదములు, గాన దక్షిణాధికయజ్ఞ కర్తవగుము.

చ. హరుఁడును సర్వమేధ మనుయాగమునం బ్రచురప్రకాశతం
బొరయఁగ వేడ్కఁ జేసె విధిపూర్వదిగీశముఖామరుల్ మహా
ధ్వరములఁ గాదె పేర్కొనుట ధాత్రి సధర్మత నేలి యజ్ఞత
త్పరత వెలుంగరే నృపులు పార్థివముఖ్య మరుత్తముఖ్యులున్. 145

---

1 వినిపించుఁ. 2 బోధితములో. 3 మన్నఁ గలఁచుఁ. 4 జగన్మాన్యపదము నగుట.

వ. వినుము దివస్పతి యడుగ బృహస్పతి సన్మార్గనిర్దేశకుండై చెప్పినమార్గంబు. 146

ఉ. కామముఁ గ్రోధముఁ మనసుఁ గాడఁగఁ బాఱుట మాన్పి యింద్రియ
స్తోమవిమార్గవర్తనము ద్రుంచుచు నెవ్వగ లేక రక్షణం
బేమఱి కెవ్వరిం జెనకి యించుక నొంపక లోక మేలఁగా
నామహితాత్ము సర్వమహిమాతిశయంబును జెందు వాసవా. 147

వ. అనినయె మఱియు నాకర్ణింపుము. 148

ఉ. కర్మము మేలు [1]నావిగతకర్మము మేలన రెండు నొప్పునే
కర్మఫలంబు నర్పితముఁ గాఁ దగ నీశ్వరునందుఁ జేత స
ద్ధర్మము గా కనంగ వివిధం బగుధర్మపథంబులోన మేల్
ధార్మికవర్య యేర్పఱుపఁ దా వశమే వగ బుద్ధి గుందఁగన్. 149

ఉ. కాపున సిద్ధ్యసిద్ధుల వికారముఁ బొందక ద్రోహ మెయ్యెడ
నావిరిఁ జేయ కేలు భువనంబు భవత్కులధర్మ [2]రక్షి వై
భూవరు లిట్లు సేసి తుదిఁ బుత్రుల గద్దియలందు నిల్పి కా
డే వనవాసు లైరి దృఢదీప్తనిరంజనబోధసంపదన్. 150

వ. అనిన విని నిర్విణ్ణమానసుం డై యున్న యన్నకు నర్జునుం డిట్లనియె. 151

సీ. క్షత్రియధర్మనిష్ఠాపగ్వతంబున సమరంబు నేసితి శస్త్రనిహతిఁ
బూతాత్ము లై రిపుల్ వోయిరి సద్గతి కమ్మెయి రాచకర్మ మ్మెనర్చు
విప్రున్కైనను సుప్రశస్తం బది రౌద్రం బగుట బాలురకును దెల్ల
మైనను నిట్లుండు నారోప్తి నృపనీతి దురితంబు సేయునే యొరుఁడు వెట్టఁ

ఆ. గుడువ నృపతిమాత్రకునకును గా దన్నఁ, గౌరవాన్వయాగ్రగణ్యుఁ డైన
నీకుఁ దగునె విడువ శోకంబు వజ్రస,న్నిభము గాదె నృపుల నెమ్మనంబు. 152

వ. అట్లుం గాక. 153

ఉ. నైరివధంబు నీకును నవశ్యముఁ జేయక పోవరాని వై
వైరులకుఁ భవత్సమరవాంఛన సద్గతి కేఁగఁ బాలి వై
చేరె విధాతృసంఘటనఁ జింతకుఁ గారణ మేమిధర్మవి
స్తారవిదుండ వీ వకట ధైర్యసమగ్రుఁడ వై వెలుంగవే. 154

వ. రాజధర్మోపాత్తం బై భవదాయత్తం బైనపూజ్యసామ్రాజ్యంబుఁ బరిపాలిం
చుచుఁ బుణ్యక్రియానుష్ఠానపరుండ వగు మని పలికిన మఱుమాట పలుక
కున్న యన్న కేంద్రునకు మునీంద్రవర్యుండగు పారాశర్యం డిట్లనియె. 155

సీ. అర్జునుపలుకు సత్యంబు సమీచీన మార్యజనంబు గృహస్థధర్మ
ముత్తమం బని చెప్పు నుర్వీశు పశుపక్షు లాదిగా జీవుల కాశ్రయంబు
నృపులకు నది దక్కఁ దపమును దమమును బ్రహ్మచర్యమును ధర్మములు గావు

---

1 నాగను నకర్మము. అ. ప్ర. 2 రక్షకై.

ధనములఁ దనియుట యని కోహటించుట ప్రజల రక్షింపమి రాజకోటి
ఆ. కరయఁ బాతకంబు లండ్రు నీ వక్కట, వేదచోదనా ప్రవీణ మయిన
మనసు నేల యి ట్లమార్గవృత్తికిఁ జొర, నిచ్చె దోపి ధరణి యేలు మనఘ.
క. వీ వార్యబోధితుండవు, గావే వర్ణాశ్రమప్రకారములు వినం
గా వలయునె ధర్మంబులు, భూవరునకు దండనీతిఁ బోలం గలవే. 157
వ. సుద్యుమ్నుం డనుధరణీశుండు దండనీతిన కాదె యపవర్గంబు వడసె ననుటయు
నజాతశత్రుం డాసుద్యుమ్ను వృత్తాంతంబు విన వలతు నాన తిమ్మనిన నమ్మహీ
పతి కమ్మునిపతి యి ట్లనియె. 158

పారాశర్యుండు సుద్యుమ్ను చరితంబు ధర్మజునకుఁ జెప్పుట.

క. విను శంఖుండును లిఖితుం, డన నిరువురు విప్రవర్య లన్నయుఁ దమ్ముం
డును గలరు బాహుదాతీ, రనివాసులు ధర్మతత్పరమనోవృత్తుల్. 159
సీ. వారియాశ్రమముల భూరిపుష్పఫలాభివృద్ధి నొప్పారెడివివిధభూరు
హంబులు గల వొకయప్పుడు శంఖుండు గృహమ్మున లేకుండ ననుజుఁ డచటి
కరిగి యం దొకప్రాన నారఁ బండినపండ్లు గని వేడ్కఁ దాఁ గోసికొని తినుగ
నయ్యన్న యేతెంచి యనుజ యీఫలము లెక్కడియవి చెప్పనాపుడును వార్చి
తే. ప్రణతుఁ డై యిచ్చుటివ యని పలికె లిఖితుఁ
డాతఁ డనుమతి లేక కోయంగఁ దగునె
మ్రుచ్చిమియ కాదె యిది పాప మచ్చుపడియె
నృపతిచే దండితుండ వై నీఁగికొనుము. 160
వ. రయంబున రాజసన్నిధికిం జని భవత్కర్మం బుపన్యసించి దండించుట వేడుమని
పలికినం దెలిసి యట్లకాక యని లిఖితుండు సుద్యుమ్నుఁ గానం బోయి నగరి
వాకిట నిలిచినం బ్రతిహారు లమ్మహాత్ము నరుగుదెంచుట యమ్మహీపతికెఱిఁగించిన
వతండు సంభ్రమంబున సామాత్యుం డై యాసంశితవ్రతుం డున్నయెడకుం జని
వినయంబు సేసి మీర లిచ్చటికి[1] వేంచేసినప్రయోజనం బేమి యానతిండు మీ
చెప్పినట్ల చేసెద ననిన విన్నవించిన నావిప్రవర్యుం డాతని కి ట్లనియె. 161
ఆ. చెప్పినట్ల యేను జేసెద ననియెడం, బడినవాఁడ వింకఁ బలుకు దిరుగఁ
గామి మజుప కుండఁ గా నీకు వలయుఁ జు, మ్మయ్య దండధారకాగ్రగణ్య. 162
వ. అని యూఁది పలికి మద్గురునియనుమతి లేక తదీయతరుఫలంబులు గోసికొని
యుపయోగించితి నది మ్రుచ్చిమి మ్రుచ్చుల దండించుతెఱంగున దండించి
నన్ను గతకల్మషుం జేయుము రాజదండితునకు యమదండంబు లే దని పెద్దలు
సెప్పుదురు నిన్నును దండధారణవై కల్యకిల్బిషంబు వొరయ కుండవలయు నని

1 విజయంచేయుటకుం బ్రయో.

తేటపడనాడిన నమ్మాటలకు మనంబున విషాదంబు నొంది యమ్మేదినీవరుండు
భూసురవరుం బ్రార్థించి. 163

ఆ. అనఘచరిత యిట్లు నను నియోగించుట
యుడుగు మని యమాత్యయుతము గాఁగ
భక్తి మెఱసి యెన్ని భంగులఁ జెప్పిన
నియ్యకొనక యున్న నెట్ట కేని. 164

లిఖితుండు సుద్యుమ్ను నిచేత నిక్కృత్తకరుం డగుట.

వ. నిశ్చయించి సనుచిత దండనీతి ప్రవర్తనశీలుం డగునన్న రపాలుం డమ్మహాద్విజునిం
గరయుగచ్ఛేదనంబున దండితుం జేసిన నతం డతని దీవించి మగిడి చని శంఖు
నిం గని నిక్కృత్తంబు లైనహస్తంబులు సూపి సమ్యగనుభూతదండితుండ
నైతి ననిన నాతండు ప్రీతుం డై. 165

తే. ధర్మమార్గ ముల్లంఘింపఁ దగదు గాన
వలసె నిష్కృతి కుల మెల్ల వెలసె నీక
తమున సురమునిపితృతర్పణములు సేయు
మరిగి బాహుదాపుణ్యతోయముల ననఘ. 166

వ. వినుము. 167

తే. కల్లు ద్రావుట గురుపత్ని గవయుటయును
విప్రుఁ జంపుట బ్రహ్మస్వవిషయ మైన
మ్రుచ్చిలుటయును నివి గలక్రూరజనులఁ
బ్రీతిఁ బొందుటయును మహాపాతకములు. 168

వ. ఇమ్మహాపాతకంబు లేనింటిలోన నెద్ది సేసిన నేజాతివాఁడును దండనీయుండ
విశేషించి తస్కరుండు శారీరదండయోగ్యుండు రాజదండితులు సుకృతవంతుల
భంగిఁ బుణ్యలోకప్రాప్తు లగుదురు నీ వమ్మహారాజుచేత దండింపంబడుటం
బుణ్యాత్ముండవును వంశోద్ధరణసమర్థుండవు నైతివి సంతోషింపుము పొ మ్మనినం
బోయి లిఖితుండు. 169

తే. బాహుదానదియం దవగాహనంబు, సేయఁ బ్రభవించె నాతనిచేతు లపుడు
విస్మయం బంది యతఁడు వేవేగ వచ్చె, నన్నపాలికి మగుడఁ బ్రహర్ష మెసఁగ. 170

వ. వచ్చి యరుణకమలంబులం బెగడుతనకరంబులంజూపిన నతండు దీనికి నచ్చెరు
వడ నేల యిది మదీయతపోవిభవంబున దైవకృతం బైనవిశేషంబు నీవు శుచి
వగుట దైవంబున కెక్కి సుద్యుమ్నుండును నీపుణ్యానుష్ఠానంబున నిజపితృవర్గ
సహితంబుగా నిర్మలాత్ముం డయ్యె ననియె నట్లగుటం జేసి. 171

చ. జనసుత నీవునుం దగఁ బ్రజాపరిరక్షణ మాచరింపు నీ
యనుజునిమాట వేదవచనార్థనిరూఢము రాజనీతి దం

డనమునఁ గాని [1]యొండున నొడంబడ దెన్నఁడు నార్యకోటియం
దును వగ దక్కు మేలు మిలఁ దుష్టిగఁ జేయుము మేటిజన్నముల్. 172
వ. అని చెప్పి మఱియు ని ట్లనియె. 173
సీ. అడవుల మీ రున్న యపుడు నీతమ్ములు వివిధమనోరథావేశకలిత
హృదయులై యుండుదు రదయత వీరి నుపేక్షింప కిల యేలి యెల్లభోగ
ములకును భాజనంబులఁ గా నొనర్పుము తురగమేధాదిక్రతుప్రయు క్తిఁ
బరఁగుము వీరలు జహ్నుయజ్ఞములు సేయువా రటమీఁద నిర్ద్వంద్వవృత్తి
తే. వెడ లెదవు గాక విను మేము వెళ్లివార, మే మహీశ్వర నీవుది మేలు గంటి
మతిథి సుర పితృవిషయమునప్ప [2]చిక్కు, గలిగియుండంగ నది నీకుఁ గాదుగాని
ఆ. న్యాయశాస్త్రవేది వై యింగితాకార, చేష్ట లెఱిఁగి జనుల శిష్టదుష్ట
తావిశేష మరసి దండనీతి యొనర్చు, పతికి నెల్ల మేలుఁ బడయ వచ్చు. 175
క. అరి యాఱవపాలు గొనుచుఁ, గరుణ గలిగి ప్రజలఁ దండ్రిగతి మధ్యస్థా
చరణంబునఁ బాలించుట, పరమపదముఁ జేర్చు విడుచు భయసంశయముల్.
ఆ. ఇవ్విధంబు గాక క్రొవ్వి కామక్రోధ,కలితచిత్తవృత్తిఁ దొలఁగ నడచు
పతికి నగుఁ జతుర్థభాగంబు ప్రజనేయు, పాపములఁ గులప్రదీపచరిత. 177
చ. క్రమమున నైన శాత్రవుల [3]గ్రమ్మన నైనను జావఁ జేత ధ
ర్మము విను పాపకర్మ లగురాజులతోఁ దగ సంధి సేతఁ దో
షము విభుఁ డుర్వి [4]యమ్ముకొని సంగరముం దొలఁగింపఁ గూడునే
సమరజితావనీభరణశాలితఁ బోలునె యొండుధర్మముల్. 178
వ. కావున. 179
క. పో రుడుగను సమకూరద, కొరవపతి యపుడు సంధి గావింపక హిం
సారుచి నైతి ననుట యవి, చారత నృపవంశకలితజని యగునీకున్. 180
శా. భూవిస్తారము నాక్రమించి ప్రజలం బ్రోవంగ దండింపనుం
గావఁ నేర్చి మఖక్రియల్ నడపి సంగ్రామాగ్ని కాజ్యాహుతుల్
గా వైరిక్షతజంబు ప్రేల్చి తనుషంగక్షేపకుండై హయ
గ్రీవుం డుత్తమసిద్ధిఁ బొందె రణముల్ [5]గీడే నృపశ్రేణికిన్. 181
వ. సంగరంబునం జంపుటయుం జచ్చుటయును బ్రజాపరిపాలనంబును దగినతెఱం
గున దండించుటయును నుత్తమక్షత్రధర్మంబులు గావున హింసాశంక విడిచి
యాన్వీక్షకీత్రయీవార్తా దండ నీతు లనురాజవిద్యలయందును బ్రవీణు లగు
సహాయులతోడంగూడి సర్వవ్యవహారంబులు నిర్వహింపనిర్వాణం బనతిదూరం
బగుఁ గలంక దక్కు మని పలికె సకలలోకగ్రాహ్యవచనుం డగునమ్మహాముని
యిట్లు సెప్పం దెలివొందక యున్నధర్మనందనుంగనుంగొని పురందరనందనుం

---

1 ముండన మొడంబడ. 2 త్రిక్కు. 3 గ్రందున నైనను. 4 యెూమిలొని. 5 గ్రీడల్.

డుల్లంబునం గోపంబు గదుర మొగంబునం దోఁపనీక యుండె నప్పాండవాగ్ర
జుం డత్తపోధనవర్యవదనంబునం జూడ్కి నిలిపి నిభృతంబుగా నిట్లనియె.
క. పతులు మృతు లైనఁ బొగిలెడు, సతులవిలాపములు శోకసంతాపం బు
త్థితనుగఁ జేయఁగ నే వసు, మతి 1యేలినకలుచఁ గలఁక మానునె బుద్ధిన్.
వ. అనుటయు నమ్మునివరుం డతని కిట్లనియె. 184
సీ. దుఃఖంబుఁ బొమ్మని త్రోవ సుఖంబు రమ్మని తెచ్చిపోన వశమయ్య వానిఁ
దొలుబొమ్మనందలిదుష్కృతంబును సుకృతంబు హేతువులుగఁ దగిలిచేయుఁ
బురుషునికాలంబు దిరములు గా వవి పోరిఁ బోరి వచ్చుచుఁ బోవుచుండు
ననర్థముల్ దుర్బుద్ధి కైనను సిద్ధించు నగుకాలమున నార్య లయ్యుఁ గాని
ఆ. కాల మవిఘటింపఁ గా నేర రనిలవ,ర్షాతపేందుయచులు నధిప కాల
కల్పితములు మంత్రశిలౌషధంబులు, మేలు నేత కాలకీలితంబు. 185
క. కమలంబులుఁ దొవలు వికా, సముఁ బొందుట లతలుఁ దరులు సకుసుమఫలభా
వముఁ బొందుట పక్షులును మృ,గములును2మదకలములగుట కాలకలితముల్.
వ. మఱియు జననమరణంబులును హానివృద్ధులును లోనుగా సకలంబును గాలాధీ
నంబ కావున నీకు శోకింపం బనిలేదు తొల్లి నేనజిత్తునుమానవపతిశోకార్తుండై
యుండి తనలోనన తెలిసి సజ్జనసన్నిధి నుపన్యసించినవాక్యంబు లాకర్ణింపుము.
అ॥ పారాశర్యుఁడు ధర్మజునకు నేనజిత్తువాక్యంబు నుపన్యసించుట. ॥
సీ. తారు గొందఱకు బాధకు లయి నడచుట పరులచే బాధలఁ బడుట గలుగు
నివి కాలభావ్యంబు లెఱుక గల్గిన నొరుఁ బఱతెచితి నొరునిచేఁ బడితి ననుచుఁ
బురుషుండు ప్రియశోకమునఁ బొంచఁ డర్థదారాపత్యబాంధవహాని కాత్మ
గుందంగ నడలుట మందబుద్ధిత్వంబు వగఁ గీడు మానునే వలవ దడల
తే. శోకభయకారణంబులు లోకమున న
నేకములు దానఁ దలసూపు శోకములకు
భయములకు బుద్ధి నెడ యీఁడు పండితుండు
మూఢుఁ డవి త్రోవ నేరండు మునుఁగు వగల. 188
క. వినుఁడీ సుఖమును దుఃఖము, ననిత్యములు గాన వానియాగమకాలం
బున నుదయమును శోకము మొగ, కొనమియ చు మ్ముఱవు శాంతిగోరుజనులకున్.
తే. మూఢతమబుద్ధు లగువారుఁ బ్రౌఢతమవి, వేకులును సుఖు లట్టులుగాకకొంత
ప్రజ్ఞ గలవార లైనయప్రతిభులైన,జనులు దుఃఖార్తులగుట నిస్సంశయంబు
వ. అనియొనా నేనజిత్తుండుదా త్తవివేకనిరూఢుండతనివచనంబులువిద్వదాదరణీయం
బు లిందలియర్థంబులు నీచి త్తంబుననలవరింపుము వగయుజ్జగింపుమనివెండియు.
తే. వర్ణముల నాశ్రమంబులవలను మెఱసి, యరసి చక్కనితెరువున నరుగఁ జేసి

1 యేనఁ గలఁచుకలఁక. 2 మదయుతము లగుట.

ధరణి పాలింపు సముచితదండధరణ, మాచరింపుము నీ కిది యర్హావృత్తి. 192

క. దివికిం జనినను నెవ్వని, వివిధగుణము లఖిలజనులు వినుతింతురు వాఁ
డవనీశ్వర సత్పురుషుం, డవు నని కయికొండ్రు బుద్ధి నార్యజనంబుల్. 193

వ. కావున సకలజనప్రియహితం బగుపృథ్వీపరిరక్షణంబు నీకుఁ గులధర్మం బై
కర్తవ్యం బగుట యుఱవు గాదె యనిన యమ్మునీంద్రునకు నమ్మనుజేంద్రుం
డి ట్లనియె. 194

తే. మఱవ వచ్చునె నా కభిమన్యుద్రోహ, దేయులను గర్ణ మత్స్యభూనాయకుండు
ద్రుపదనృపతియుధృష్టకేతుండుమాన, సమునబొయుదు రేయెట్లుశాంతిఁగలుగు. 195

సీ. తొడలపై నర్మిలి నిడికొని న న్నుపలాలించు చుండు బాల్యమున నట్టి
భీష్మునిఁ జంపితి బీభత్సుభల్లముల్ దనువు సెక్కఁగ నాతఁడు శిఖండిఁ
జూచుచు నుండుటఁ జూచితి నదియుల్ల మలమటఁ బెట్టిడి నట్లుఁ గాక
యాభంగి నున్నప్పు డాతఁ డాద్రుపదజు నేయమి దలఁచిన నెరియు మనసు
తే. పరశురాముని నోర్చినబల్లిదుండు, కాశిరాజకన్యకలకుఁ గాఁగఁ బుడమి
నరపతులనెల్ల గెలిచినబిరుదు [1]గలన, నాఱడియ పడు టూహింపనడలుగదుసు. 196

ఆ. అల్పకాలభోగ్య మైనరాజ్యమునకుఁ, గా ననల్పకీర్తి ఘనుని జరఠ
సింహకల్పు వంశశేఖరజన్ముఁ ద్రుం, చితి మనంబు వగలఁ జివుక కున్నె. 197

మ. జనసంపూజ్యపదారవిందుఁ డగునాచార్యుండు శోకించి నం
దనుచొ ప్పారయ వేఁడి పెద్దయు ననుం దా నమ్మి యర్థింపఁ జా
వనివానిం గరిచావు బుద్ధి నిడి యశ్వత్థామ సచ్చెఁ నిజం
బని యే బొంకితి మేదినీభరణ మర్హాంబే గురుద్రోహికిన్. 198

ఆ. రాజ్యలాభలోభరతుఁడ నై కడుఁ బాప, మైనబొంకుమాట లాడి గురునిఁ
గూల్ప [2]నేర్చినట్టిక్రూరాత్ముఁ డేగతిఁ, బోవువాఁడు సెపుమ బుధవరేణ్య. 199

క. భ్రాత మహాత్ముఁడు గర్ణుం, డాతనిఁ జంపించి యేలునవనీరాజ్యం
బాతురత నేయుఁ గాక సు, ఖాతిశయము మతికి నొసఁగు నయ్య మునీంద్రా. 200

చ. కడిఁదిమగండు కుంభజుఁడు గానఁగ [3]నొడ్డినమంటవోలె నుం
డెడిమొనఁ జూచి చూచి యిది డెప్పర మన్వగ లేక పంచితిం
గొడుకుఁ జొరంగ నత్తెఱఁగుక్రూరత నై ప సుభద్రయట్లుఁ గ
వ్వడిక్రియ నేర్తురే యొరులు వల్లభుఁ డేలగు [4]నట్టిఁ డుర్వికిన్. 201

చ. [5]నడలడిఁ బొందఁగాఁ దగనియట్టిది ద్రోవది మేరుకల్పులం
గొడుకుల నేపురక్ష జమఁడు గొన్న నలందురఁ జూడ నేర్తునే
పుడమి గిరీంద్ర పంచకము [6]పొల్సినఁ బా డఱితినట్టు లున్నయ
ప్పుడఁతుక యెట్టు లోర్చు గృహభారము నెమ్మది నిర్వహింపఁగన్. 202

---

1 మగఁడు, నాఱడియపోక నూహింప. 2 నోర్చినట్టి. 3 నొట్టినమంట. 4 కట్టిఁ డుర్వికిన్. 5 అడజడి. 6 పోయినఁ.

క. [1]ప్రాయోపవేశమున ని, క్కాయంబు దొఱంగుతలఁపు గదిరెడి సంతా
పాయత్తచిత్తు నకటక,టా యని పో నిండు నను దృఢవ్రతయుక్తిన్. 203

వ. అని పలికి బంధుమరణశోకవ్యాకులుం డయి యున్న యన్నరనాథవరేణ్యతో
నమ్మునినాథవరేణ్యం డి ట్లనియె. 204

ఆ. ఇ ట్లనంగఁ దగునె యిమ్మెయి [2]నడల నీ, యట్టిధైర్యఘనున కగునె యనఘు
బుద్ధి సెప్ప వలసెఁ బునరుక్తభాషలఁ, జెవులు మదియుఁ గూడఁ జేర్చి వినుము.

తే. పొదలుఁదఱుఁగుటకై పొడ[3]వొదవుఁబడుట,కై కడుం జేరుఁబాయుటకై జనించుఁ
బొలియుటకునై సుఖంబులఁబొందుదుగిఖ, మొందుటకునై పదార్థము లెందునధిప.

ఉ. మిత్రుల [4]చెద్దులక సుఖము మేకొను నంటయుఁ జెందు దుగిఖముల్
శత్రులచెద్దు నంటయును సన్మతి దా ధనమూల మంటయుక
గోత్రవరేణ్య భోగములకుక ధనముల్ గరణంబు లంటయుం
జిత్రచరిత్రుఁ డైనవిధిచేష్ట యొఱంగిన నీటిమ్రా లగున్. 207

వ. కావున నెవ్వగ నొందం బనిలేదు. 208

ఆ. ధాత నిన్ను నేమిధర్మంబు నడపుట, కై సృజించె దాని నాచరించి
యుండు నీవు నీక యొడయుండవే ధాత్ర[5]నోదితప్రవర్తనుఁడవు గాక. 209

వ. అని పలికి యప్పారాశర్యుండు వెండియు ని ట్లను విదేహరా జగుజనకుండు
వివేకపరిపాకంబు నొందక ము న్నొకసమయంబున బంధువియోగంబు వా
టిల్లి విషాదంబు నొంది గృహంబు దొఱంగి వెడలువాఁ డయ్య నట్టియెడ
నతనిపాలికి నశ్వకుం డనువిప్రవర్యుండు వచ్చిన నవ్వసుమతీపతి సముచితప్ర
కారంబునం బూజితుం జేసి. 210

జనకున కశ్వకుండు సెప్పినసేతి వ్యాసుఁడు ధర్మజునకుఁ జెప్పుట.

తే. అర్థములు బంధువులుఁ గల్గినపుడు తదివ్,యోగమైనట్టియెడను మర్త్యునకు నెద్ది
తలఁపుమైనున్న మదవిషాదంబు లడర,కుండుఁజెప్పవె యదికృపాయుక్తి ననఘ.

వ. అని యడిగిన నాతం డి ట్లనియె. 212

సీ. దుగిఖంబు సుఖమును దోడివ సంసారమునకుఁ దద్వశగతిఁ బోవునరుని
యాత్మ నంబుదము గా డ్పఁహరించినవిధంబున నవి నెఱుచు నేపున సుఖైక
భాగియు దుగిఖైకభాగియు లేమి లోకంబునం దెలియంగఁ గనుట మందు
వానికి విను జర రా నీక త్రోవంగఁ జావక యుండ వశంబె జలధి

తే. వలయవేష్టితక్షితి నేలువాని కైన, నధిప యెద్ది వాటిల్లిన ననుభవించు
నపుడు ప్రాప్తవ్య మిది యని యంతరంగ, విభ్రమము లేక యునికి వివేకసరణి.

క. నరవరసరసాన్నంబులుఁ, బరిమళసద్వస్తువులును బరమశయనవి
ష్టరములుఁ గాలాధీనత, నరుఁ బొందుం బాయు వాని నమ్మియ యుటున్.

---

1 ప్రాయోపవేశనంబునఁ, గాయంబు. 2 నడవ. 3 వెదుగుఁ. 4 చేఁతలక. 5 చోదితప్రవర్తిజుఁడవు.

చ. వల నధికంబుగాఁ గలుగువైద్యులు శాస్త్రము లభ్యసించి మం
దుల నొడఁగూర్చ నేర్చి తనుదోషము లారయుబుద్ధి గల్గి యా
ర్తులకుఁ జికిత్స నేసెదరు రోగము వాయమి లేదె వారు రో
గు లగుట గాన మెట్లు ప్రతికూలవిధిఁ నరునేర్పు ద్రోచునే. 215

సీ. సద్వంశజన్మంబు సౌందర్యమును బలంబును సుభగతయును భోగములును
భవితవ్యతానురూపంబులు వేద లై పెంచుట కలయంగఁ బెల్లు పుట్టు
దురు బ్రజ లెంతయు సిరి గలవారు గోరంగఁ బుట్టరు దరిద్రపుజనంబు
లాఁకటం దిని తాలు నఱిగించుకొందురు భోజ్యసంపన్నులు భోజనంబుఁ

తే. బూర్ణముగఁజేయఁజాలరు భూపవర్య, వెలఁది జూదంబు పానంబు వేఁటయతిని
[1]ష్టేనితములు గాదఁగ దనిచెప్ప వినుచు, వలను గలవారచెడుదురు వానివలన. 216

వ. అట్టివి దైవకృతంబులు గావున నిష్టానిష్టప్రాప్తులకుం గారణంబులు గనికొనలేవు
బాంధవలాభంబును దద్వియోగంబును వఱదం గాష్ఠంబులు సంగతంబులై
పదంపడి పాసినచందంబు. 217

తే. మాతృపితృదారపుత్రక భ్రాతృశతస, హస్రకంబులు సంసృతి ననుభవింపఁ
బడియెనిందులో నెవ్వరికడలువాఁడు,నరుఁడనిత్యతయూహించుటరయనుఱవు.

క. జననజరామరణగ్రా, హనిబిడకాలాబ్ధిమగ్న మని జగము నెఱిం
గినవాఁడు ధర్మవర్తన, మున నుండుఁ జింత దక్కి భూపవరేణ్యా. 219

క. తనయొడ లెర వని ననుమను, జనకును బంధుతతి సతమె శోకించిన వ
చ్చునె చచ్చినజంతువు నె,మ్మన మధికము నొచ్చుఁ గాక మహితవివేకా. 220

ఉ. కావున నెవ్వగల్ విడువు గైకొను మాత్మకులార్థాకర్మసం
సేవనతత్పరత్వము విశిష్టజనంబులసంగతి భవ
ద్భావము కల్మషంబు దెగఁ బాచి [2]శుచిత్వముఁ బొందు లోకసం
భావితకీర్తి వయ్యెదు నృపాలక నాపలు కూఁదు[3]పాటిగాన్. 221

వ. అనుటయుం దెలిసి జనకుం డమ్మునిం నామంత్రితుం జేసి నిజకర్మతంత్రనిర్వహణం
బునకై గృహంబున నిలిచె నీవు నట్ల యుమ్మలికం బుజ్జగింపు ముత్తమశ్లోత్ర
సరణిసాధితం బైనభూవలయంబుఁ బాలింపుము తక్కటితలంపులు దక్కుమని
పలికిన విని పలుక కున్నయగ్రజుం జూచి సవ్యసాచి జనార్దనుతో నిట్లనియె.222

క. బహుబంధుమరణశోక, ప్రహతవివేక మయి ధర్మరాజునకు మనో
మహిమ వికల మయ్యెం బర, మహితవచోవృత్తిఁ దేర్పు మహితవిచారా. 223

వ. అనిన నచ్యుతుండు పాండవాగ్రజుఁ జేరం జని యభివందనం బాచరించి యతని
కరంబు వట్టికొని వదనంబు విరిదమ్మిచందంబు నొంద మధురాక్షరవిన్యాసంబుగా
ని ట్లనియె. 224

---

1 షిద్ధనుబుగాన దగ వని. 2 సుఖిత్వముఁ. 3 పాఁడిగాక్.

మ. పురుషవ్యాఘ్ర మనంబు గుంద వగలం బొందంగ నీకేల సం
గరకేళిఁ భవదీయబంధు లతిలోకంబైన[1]పెం పొప్పఁ బో
యిరి నాకంబున కట్లు గాక కల గాఁదే రాజవృత్తంబు దా
నరయఁ రాజుల యేల యేజనులు [2]నిత్యాయుష్యులే సెప్పుమా. 225

వ. అని పలికి వెండియు. 226

తే. తొల్లి సృంజయుఁ డనుమహీవల్లభుండు, పుత్రశోకాతురత్వంబుఁబొందియున్న
నుపశమంబుగఁ బ్రాక్తననృపులఁ జెప్పి, తెలిపె నిమ్మాని యంతకుబలిమి కలిమి. 227

వ. అని యెఱింగించి నారదుం జూపి యిమ్మహాత్ముం డట్లు మరుత్తసుహోత్రాదులగు
రాజులపరమోత్కృష్టకర్మంబులును నట్టివారికిం గాలవశత్వంబునం బొంద కుం
డరామియుం దెలియ నుపన్యసించినవాక్యంబు లభిమన్యు మరణశోకవ్యాకు
లుండ పగునీకుం దాపోపశమంబుగాఁ గృపాతిశయంబునం బరిపాటి వీరలు
సెప్పిరని పారాశర్యమునీశ్వరు నిర్దేశించి వీరివచనంబుల యేనునుంజెప్పెద నా
కర్ణింపు మని యిట్లనియె. 228

ధర్మరాజునకుఁ గృష్ణుఁడు పూజ్యరాజులచరిత్రంబులు సెప్పుట.

సీ. సంవర్తుఁ డనుమహాసంయమి దేవతాగురుతోడియాసున నరుగుదెంచి
పు·నియుప్రవ్రష్టయై నడపంగ హిమాచలపాదంబునందు శక్ర
వరుణప్రభృతు లైనసురలు మహామునీంద్రులును సహాయు లై మెలఁగుచుండ
శాలాప్రముఖభవ్యసాధనమ్ములు గనకమయంబులుగ వస్త్రకాంచనాజ్య
ఆ. దధిపయఃఫలాన్నతర్పణద్రవ్యస, మృద్ధి సకలజనులు మెచ్చఁ బెక్కు
లధ్వరములు నేసె నట్టిమరుత్తుండు, నిత్యపదవి నుండ నేర్చెనయ్య. 229

సీ. సన్మార్గమున రాజ్యసంపద నొంది భూసురపూజ లొనరించి సుప్రతముల
బృందారకులఁ బ్రీతిఁ బొందింపఁ దన కర్థిఁ బర్జన్యుఁ డేఁటేట బసిఁడివాన
కనకమయము లైనకర్కటఝషనక్రకూర్మచయముతోడఁ గురియుచుండ
నయ్యర్థమెల్ల ధనార్థుల కిచ్చుచుఁ గురుజాంగలంబునఁ బరమనిష్ఠ
ఆ. నశ్వమేధముఖము లైనరాజార్హాయ, జ్ఞములు పెక్కు నేసి సకలజనులు
పొగడు నట్టిపాట నెగడె సుహోత్రుఁడ,విభుఁడు దెగియె ననుట వినమెయధిప.
సీ. కాంచనాలంకారకాంతంబు లై రూఢి కెక్కినగజములు పెక్కువేలు
జవసత్త్వరూపాదిసకలగుణములఁ బెం పెసఁగినహయము లనేకలక్ష
[3]లమలినసువర్ణమయము లగుకొమ్ములం గొమరారుపశువులు గోటి లూర్జి
తాంగకవిలసదజావికంబులు గణనాతీతములు గన్య లప్రమేయ
ఆ. లఖిలరత్నవిరచితాభరణంబు ల,నల్పములు మహీసురావళులకు
నిచ్చి చేసెఁ గ్రతువు లెన్ని యేనియు నంగుఁ, డతఁడు నన్యలోకగతుఁడుగాఁడె.

---

1 తెం పొప్పఁ. 2 నిత్యాయుర్ధనుల్. 3 లమలసువర్ణమయము లగు.

సీ. పడుదీవులయందుఁ గ్రీడాగతులఁ దనరథము చరింప నరాతు లనఁగ
వినియు నెఱుంగక విభవ మార్జించుచోఁ బ్రజల నొప్పింపనిపరమపుణ్య
కర్మంబునకు మెచ్చి గారవంబునఁ దన కక్షయధనము ఫాలాక్షుఁ డొసఁగ
నశ్వమేధములు జాహ్నవిపొంత శిష్టజనాకీర్ణములుగఁ బెక్కాఁచరించెఁ
ఆ. దారకములు వృష్టిధారలు లెక్కింప, వచ్చుఁగాని యతని యిచ్చుగోవు
లెన్నఁ గొలఁది గాదు సన్నుతిపాత్రమా, శిబికి నుర్వినునికి నెల్లె నెట్లు. 232

సీ. యావనంబునఁ దప మాచరింపఁగఁ దండ్రిపంపున నరిగిన పెంపుకలిమి
సేతువు జలధిఁ బ్రఖ్యాతంబుగా నొనర్చినమ ర్త్యలోక[1]పావనవిభూతి
త్రైలోక్యకంటకు దశముఖు బంధుయు క్తంబుగాఁ జంపిన కలితనమ్ము
బాలురమరణంబు వాటిల్లకుండంగఁ జేసిన యత్యంతచిత్రమహిమ
ఆ. గలిగి యశ్వమేధములు మున్ను గా ననే, కాధ్వరము లొనర్చి యఖిలజనులఁ
దల్లివోలె నరసి దశరథరాముండు, గాలవశత నొందెఁ గా దె యధిప. 233

సీ. పూర్వవంశ్యులఁ గావఁ బూని వియద్గంగ నవని భాగీరథి యనఁగఁ బఱపి
శక్రుండు మెచ్చుఁ బరాక్రమంబునఁ జేర్చి యప్రతిహతముగ నశ్వమేధ
యాగంబు లొనరించు నప్పుడు వేయువే లరదంబులందుఁ గన్యల నలంకృ
తలఁ జేసి యునిచి రథంబు రథంబున కిభములు నూఱు నూ [2]ఱేసి యేనుఁ
తే. గేనుఁగునకుగుజ్జములు వేయేసిపాటి, హయముహయమునకట్లగోచయమమర్చి
భూరిభూరియుతంబుగ భూసురులకు, నొసఁగినట్టిభగీరథుం డున్న వాఁడె. 234

సీ. అర్థి విశ్వావసుం డాదిగాఁ గలుగుగంధర్వులు హృద్యవాదన మొనర్ప
నప్సరోనికురుంబనూటలుఁ బాటలు నై వినోదింపంగ నమరగణము
బహువిధాలంకారభంగుల [3]విన్నాణపులు సూప దివ్యమునులు నుతింప
మనుజలోకం బెల్లఁ గనకాన్నవస్త్రభూషణదానములఁ దృప్తి సనఁగ నశ్వ
ఆ. మేధసమితిఁ జేసి మెప్పించె నింద్రుని, శతతమాధ్వరమున నతఁడు హయము
నాసపడిన నిచ్చె నాదిలీపునిఁ జూపు, మా ధరిత్రి నిపుడు మనుజనాథ. 235

సీ. జనన మాదిగఁ బాకశాసనుకరమునఁ బ్రభవించునేయును బాలుఁ ద్రావి
ద్వాదశదినము లాతఁడు గారవింపఁగ వర్ధిల్లి పండ్రెండువత్సరముల
ప్రాయ మై రాజ్యసంప్రాప్తికి నేతెంచి యరుఁ[4]నియుదయంబు నస్తమయము
నగుపట్లుపాలిమేర లైనమహాక్షేత్ర మంతయు నొక్కఁడ యనుభవించె
ఆ. నన్నపర్వతముల నాజ్యనదుల విప్ర, భోజనము లొసర్చి రాజసూయ
ములును నశ్వమేధములుఁ జేసె మాంధాతృఁ,డింద నిలిచెనే నరేంద్రముఖ్య.
సీ. అనిమిషాసురయుద్ధమున నసురావలి సమయించి వర్ణాశ్రమముల నేర్ప
రించి భూమి యలంకరించి యగ్నిష్టోమహయమేధవాజపేయాతిరాత్ర

---

1 పాలన. 2 ఱేర్చి...వేయేసి వాపి 3 విన్నాణములు.

పౌండరీకము లనఁ బరఁగినయధ్వరంబు లనేకములు నేసి భూసురులకు.
నఖిలభూములఁ గల యర్థంబు లెల్లను దన కని యేమియు ననుప కిచ్చె
ఆ. శుక్ర నల్లుఁ డనఁగ శోభిల్లి తనయందు, ధర్మతత్త్వ మూర్జితముగ నియమ
నిష్ఠుఁ డై యయాతి నెగడె శాశ్వతుఁ డయ్యె, నే నృపాల యమ్మహీశ్వరుండు.
సీ. ఓర్వక పెక్కండ్రు రుర్వీశు లొక్కటఁ బై నెత్తి వచ్చిన భండనమున
వారి హేతిచ్ఛత్ర వాహనధ్వజములు నఱికిన నడునడ నడిఁకి వార
లభయంబు వేఁడిన నందఱఁ గృపఁ గాచి యేచి యాపెన్నేల యెల్లఁ దాన
కొని యధ్వరములు[1] పెక్కొనరించి వేడుకఁ బాయసంబులునపూపములు మోద
ఆ. కములు లోనుగాఁగఁ గలవంటకముల ను, ర్వీసురావళులకుఁ బ్రీతిఁ జేసి
దక్షిణలుగ మణివితానంబు లిచ్చిన, యంబరీషుఁ డేమి యయ్యెఁ జెపుమ. 238
సీ. లక్షభార్యల నుపలాలించి యొక్కొక్కవెలఁదికి వేవురు వేవు రాత్మ
జులు గాఁగఁబడికోటులలఘుమూర్తులఁగాంచెవారునుదోర్బలోజ్జ్వలులునార్య
చరితులు నై వేర్చి తురగమేధంబు లందఱు బహుదక్షిణోదాత్తభంగిఁ
జేయుచుఁ దనపంపు సేసి వర్తింపంగఁ దానును విశ్రుతాధ్వరము లొప్పఁ
తే. బెంపుసొంపును సువ్రతసంపదయును
నిర్మలశ్రద్ధయును గర్మనిపుణతయును
నెఱయ శశిబిందుఁ డొనరించి నెగడె నతఁడు
వడయఁ జాలెనె యెన్నఁడుఁ జెడనియొడలు. 239
సీ. అధికతపంబున నగ్ని నారాధించి ప్రత్యక్ష మగుటయు బ్రహ్మచర్య
వృత్తంబుదమమును వేదవిత్త్వమునహింసయుఁబాత్రదానంబుశమము వగము
గాఁ గోరికొని వేదికాస్థలి మణికనకాత్మిక యై ముప్పదాఱు యోజ
నములడైర్ఘ్యము నంత కమరువిస్తారంబుఁ గలుగంగ నొనరించి క్రతువు నేసి
తే. విప్రవితతికి [2]దాని నతిప్రియమున
నిచ్చుఁ దనపేర గయ నుతి కెక్కవటము
పొగడు వడయంగఁ బుణ్యుఁ డై నెగడె గయుఁడు
భూవరోత్తమ యతఁ డెందుఁ బోయెఁ జెపుమ. 240
సీ ఇరువదివేవురు పరిణతపాచకు లభ్యాగతులకును నతిథులకును
బాటించి క్రొత్తగాఁ బవలును రేయును వలయునన్నము లిడ వెలసె పశువు
లర్థి నుత్తమగతి కై తార చనుదేర [3]విశసించు చమరులు వేడ్కతోడఁ
బొడసూపి కడుపారఁ గుడువ హవిర్భాగములు వెట్టు చివ్విధంబున మహోద్భ
తే. తముగ నొనరించె సత్క్రియాగముతదుత్స,వంబు గొనియాడ వచ్చినవార లెల్లఁ
బ్రచురపుణ్యాత్ముఁడననొప్పె రంతిదేవుఁ, డవ్విభునకునువలసె లోకాంతరంబు.

---

1 పెక్కొనర్చి. 2 దాన మతిప్రియమున. 3 విశసించు నమ...వెట్టు నివ్విధం.

సీ. శరభసింహోత్యుగ్రసత్త్వచయంబుల నేడిక లె ట్లట్ల యొక్కి యాడి
కట్టుచు విడుచుచుఁ గణాశ్వాశ్రమంబున దమియింపఁగా సర్వదమననామ
మిడియె నమ్మునిపదంపడి మహారాజ్యపదస్థుఁ డై కాళిందితటమునందు
భాగీరథీతీరభాగంబునను సరస్వతిసమీపమునను వాజిమేధ

తే. రాజసూయాదివివిధాధ్వరము లొనర్చి, కనకనిర్మితకరితురంగమరథంబు
లసదృశప్రీతి విప్రుల కొసఁగె భరతుఁ, డన్న రేంద్రచంద్రుండును జన్న వాఁడ.

సీ. మిట్టుఁ బల్లంబు నై మెలఁగంగఁ, దనరథప్రముఖవాహనములఁ బఱుపఁ నసువు
గా కున్న మేదినిఁ గని సమస్థలియుగ వెరపున నొనరించి విశ్రుతముగఁ
దనపేరఁ బృథివి నాఁ జనఁ జేసి గోరూప మైనయిపృసుమతి నమరనగముఁ
బనిచి యోషధులునుబహుగత్నములుఁ బిదికించి[1]జనంబుఁబోషించెఁ బృథుఁడు

తే. నేసె నానాధ్వరము లవి నెప్ప నేల, సకలధాత్రి బ్రాహ్మణులకు సాత్కరించె
నమ్మహానుభావునకును నతులయశము, కాక సుస్థిర మయ్యునే కాయ మనఘ.

సీ. బ్రహ్మవిద్వేషంబుఁ బరికించి కోపించి యవిజేయుఁ డైనసహస్రబాహుఁ
బరిమార్చి నృపతులఁ దర మిడి తునుమాడె నిరువదియొక్క[2]మా ఱెల్లచోట
నందఱయే లెఁపనన్ని భూములుఁ దాన యే లె ధర్మోజ్జ్వలపాలనమున
రాజ్యయోగ్యములు ధరామరార్హంబులు నగునధ్వరములు పెక్కాచరించెఁ

ఆ. గశ్యపునకు నిచ్చి కాశ్యపి యనుపేరఁ, జనఁగఁ జేసె నుర్వి జామదగ్న్య
[3]వినమె యామహాత్ముఁడును ససంతోషవి, భ్రాంతి గలిగెనేని బ్రదుక లేఁడు.

వ. అని చెప్పినయప్పుండరీకాక్షునితోఁ బాండవాగ్రజుండు సృంజయుసుతుండైన
సువర్ణష్ఠీవిజన్మంబును వాఁడు మృతుం డయినవిధంబును వినినది యయినను
సువ్యక్తంబుగా విన వలతుం జెప్పవే యనిన నతం డతని కిట్లను నీకు నాఁడు
కృష్ణద్వైపాయనుం డక్కుమారువృత్తాంతంబు నారదునధీనం బగుటంజేసి
తదావ్యవహారంబు నెప్పెఁ బర్వతునిం జెప్పండు గాని పర్వతుండును సహకారి
యత్తెఱుం గాకర్ణింపుము. 245

శ్రీకృష్ణుఁడు ధర్మజునకుఁ బర్వతనారదులవృత్తాంతంబు సెప్పుట.

సీ. అధిప నారదుచెలియలికొడు కపర్వతుం డిద్దఱును మహీమండలమునఁ
ద్రిమ్మరువేడుక దివినుండి యొక్కటఁ జనుదెంచి తమలోన సమయ మధిక
నిష్ఠమైఁ జేసిరి నిజచిత్తవృత్తు లొండొరులకు దాఁపక యుండువార
మటుగాక దాఁప శాపార్హత వాటిల్లఁ గలయది యని యిట్లు గలయఁ బలికి

తే. యుచితవర్తనమునసుండియొక్కనాఁడు, సృంజయునిఁగాంచియతఁడువిశిష్టభక్తి
నర్చనముసేసినను భవదాలయమున, ననఘ వసియింతుమే కొన్ని దినములనిరి.

వ. అని పలికిన నాపృథ్వీపతి ప్రియం బంది సుకుమారి యనుపేరం బరఁగిననిజ

---

1 జగమ్ము. 2 మాటెల్ల. 3 వినవె యామహాత్ముఁడును బరితోషవి, భ్రాంతి.

నందన రావించి యక్కన్నియ మీకుం బరిచర్యసేయ సమాధానంబున నుండు డని యన్నెలంతతో నీవు దేవోపచారంబుల వీరి నారాధింపుమని నియోగించి వలయువస్తువులు సమగ్రంబులుగా సమకట్టినం బ్రీతు లై యమ్ము నులు సుఖం బున్న సమయంబున. 247

సీ. అల్లఁదనంబునయనువు మైకొనఁ జూచు నడపు కాంతికి వింతతొడవు గాఁగ
వెడవెడ [1]నూఁగారి వింతయై యేర్పడు డేరనివళులలో నారు నిగుడ
నిట్టలు ద్రోచుచు నెలపులకలమేర లెల్లను [2]బిగి యొక్క యేర్పడంగఁ
దెలుపును గప్పును వెలయంగ మెఱుఁగెక్కుతారకంబులఁ గల్కితనముదొడరఁ

ఆ. జరణములును నడుమును జన్నులుఁ గన్నులు, జవ్వనంబుచెన్ను నివ్వటిల్లు
చునికిఁ దెలుప సృంజయునిపుత్రి మెలఁగువి,థంబు నారదునకుఁ దగు లొనర్చె. 248

క. నారదుఁడు మదనబాణా, సారము ధనుఁ బొదువ ధైర్యసార మెడలి దు
ర్వారమనోవ్యథ వంతం, గూరి క్రమంబునఁ గృశాంగకుం డయ్యె నృపా. 249

ప. అట్లు కామబారిం బడి నలంగియుఁ దనతో సుగ్గడింప సిగ్గువడి. 250

చ. వెనుఁబడుచిత్తవృత్తియును వెల్వోలఁబాఁతెడునానసంబు నై
యనిశముఁ గుందుమామఁ గని యల్లుఁ డితం డిటు లేల వంతఁ బొం
దెనొ యనుచింత నొంది తనదివ్యమతిం బరికించి కాంచి కూ
డునె సమయంబు దప్పఁగఁ గడుం గుటిలాత్ముఁడ వైతి నాయెడన్. 251

ఆ. రాచకూఁతుమీఁద రాగంబు పుట్టుట, నాకుఁ జెప్పవైతి నీకు శాప
మిత్తు నమ్మృగాక్షి నీవు వరింపక, నిలువలేవు మరుఁడు బలియుఁ డగుట. 252

వ. పాణిగ్రహణా[3]నంతరంబ వానరవదనుండ వగు మనవుఁడు నారదుండు నీకు నాక
లోకంబునకుం జనుట లే కుండెడు మని ప్రతిశాపం బిచ్చినం బర్వతుం డచ్చో
టు వాసిపోయి భూజనంబులు పూజింపఁ బ్రవర్తిల్లుచుండె. 253

శా. శాపప్రాప్తికి నోర్చి తా నడిగి యాచంద్రాస్య నన్నారదుం
డాపృథ్వీపతి యీఁ బ్రియంబున వివాహం బయ్యె నమ్మాత్రలో
భూపా యమ్మని వానరాననతమై బో ల్పేద నక్కాంత త
ద్రూపప్రాప్తి విరక్త గాక తగఁ బ్రీతుం జేయు చుండెం బతిన్. 254

వ. ఇట్లు పతివ్రతయై సుకుమారి నారదు నారాధించుచుండెఁ బదంపడి యొక్కనాఁ
డెమేనియుం బనికి వనంబునకు నారదుండు వోయినయెడం బర్వతుండు డబ్బ
టుగాంచి నమస్కరించి నాకిచ్చినశాపంబు మరల్పవే యనుటయు నారదుండు
నీవుగావె మున్ను శపించినవాఁడవు ముందర మరల్పందగు నని పలికిన నతం
డట్లు కాక యనియె నివ్విధంబున నొడంబడియిరువురునొండొరువులశాపంబులు
మరల్చి రయ్యల్లుండును మామతోడన వచ్చి మందిరప్రవేశంబు నేయుసమయం

---

1 నూఁగారు...యేర్పడు టారనివళులతో; యేర్పడఁ దారనివళులతో. 2 జిగి. 3 నంతరంబున.

బున నా రాజనందన నిజపురుషుం జూచి పరపురుషుండ కాఁ దలంచి మఱి
చూడక మాఱుమొగంబు వెట్టికొని పోవుటయు. 255

ఆ. నగుచుఁ బర్వతుండు నాతి నీపతి యగు, విశ్వసింపు మని సవిస్తరముగ
శాపములును మోక్షసంవిధానములును, జెప్పి తేర్చె దానిచిత్తవృత్తి. 256

వ. ఇట్లు నారదుండును బర్వతుండును బరస్పరప్రియకారు లైరి కారవోత్తమా
నీయడిగినసువర్ణష్ఠీవివృత్తాంతంబు నిమ్మునివరుండు దేటపడం జెప్పెడు నని
సృంజయపుత్రచరిత్రకథనంబు నారదుకృత్యంబుఁగాఁ బలుకుచు నతనిం జూపిన
నాతం డిప్పుడు శౌరి చెప్పినంతయు నిట్టిద యక్కుఁమారుతెఱంగుఁ జెప్పెద
నాకర్ణింపు మని యప్పాండవాగ్రజున కభిముఖుం డై యిట్లనియె. 257

సీ. అవ్విధంబున నేను నల్లుండు సంప్రీతి సృంజయుపాల వసింపఁ గొన్ని
సంవత్సరంబులు సనినఁ దదాశ్రితబ్రాహ్మణోత్తములసంప్రార్థనంబు
గలుగంగ మాకును గమనేచ్ఛ పుట్టంగ నారాజునకు నుపకార మొకటి
సేయఁ దలంచి యే మాయనసన్నిధి కరిగి కోరుము వర మంటి మనిన

ఆ. నతఁడు మీరు ప్రీతు[1]లయినకంటెను నొండు, గలవె వరము లనిన గారవించి
యనిమిషులను మిగులు తనయునిఁ బడయంగ,వలచియుండు దట్టివానిఁగనుము.

వ. అంటి మట్టిగొడ నింద్రతేజోరక్షణాయత్తచిత్తుండగు నప్పర్వతుం డప్పుడమి తేని
తోవిను మక్కుఁమారుండు దీర్ఘాయురుపేతుండు గాకుండు ననియె దానికి నమ్మా
నవపతియుమ్మలించి యమ్మహాత్మునాననంబునం జూడ్కినిలిపి యిట్లేల యుష్మదను
గ్రహం బనూనంబుగా వలవ దే యని ప్రార్థించిన నమ్మాట కమ్ముని మఱుమాట
వలుక కున్న నే నన్నరనాథుపైఁ గలుగుకరుణావిశేషంబున. 259

తే. వలదు శంకింప నింద్రునివలనఁ బుట్టు,నెడరు వొందకయుండంగఁ గొడుకు నోపి
నంత గావుము గావఁగ నైనచావు, నపుడు నన్నుఁ దలంపు మే నది మరల్తు.

వ. అక్కుఁమారుండు నిజనిష్ఠీవనాదులు సువర్ణమయంబు లగుటంజేసి సువర్ణష్ఠీవి
యనం బరఁగుఁ బ్రమోదంబునం బొందుము. 261

క. అని యాఁబడిల్లఁ బలికిన, విని యాతఁడు సంతసంబువెల్లిం దేలెం
జని యే మిప్పితవర్తన, మున నుండితి మవ్విభుండు పుత్రునిఁ గాంచెన్. 262

వ. వాఁడును మలమూత్రలాలాశ్రుస్వేదంబులు గనకమయంబు లయి తొరుఁగం
బెరుఁగు చుండె నాసమయంబున [2]వేచి వెంగలు లగు మ్రుచ్చు లబ్బాలుం
బట్టి నోరం జీర దుఱిగి యడివికిం గొనిపోయి యొడలు జల్లించి పసిండి గానక
పీనుంగు వైచి పోయిరి సృంజయుండును దనకొడుకు నింద్రుం డపహరించె
ననుతలంపున శోకార్తి నొంది పలవించుచు నన్నుం దలంచినం బోయి నీకుం
బుండరీకాక్షుం డిప్పుడు సెప్పినయాదిరాజవిషయంబు లగు శోకోపశమనవచ

1 లయినంతకంటెను, గలవె. 2 నెడరువేచి.

నంబులు సెప్పి యంకిలి దేర్చి యవిచారు లగుతస్కరు లాశిశువులం జంపుట యొఱింగించి. 263

క. మ్రుచ్చులమూఢత్వమునం, జచ్చి నరకవాసమునకుఁ జనినతనయు నేఁ
దెచ్చి మగుడంగ వే నీ, కిచ్చెద వగ పుడుగు మింక నేనియు నధిపా. 264

వ. అని చెప్పి యేనును. 265

మ్రుచ్చులచేఁ జచ్చినసువర్ణష్ఠీవి నారదువలనఁ బునర్జీవితుఁ డగుట.

క. భూపమున నమ్మెయికిఁ దగు, దీవన యిచ్చుటయు నరుగుదెంచె సువర్ణ
ష్ఠీవి గడు నద్భుతమ్ముగ, నావిభుఁడుఁ బ్రమోదసంభృతాత్ముం డయ్యెన్. 266

తే. అతని వీడ్కొని సంప్రీతినరుగుచుండి, యింద్రుచేత గాదిదివినుమిక్కుమారుఁ
జంప నింద్రుండు వేచురక్షణము మఱవ,వలదు నీ వని చెప్పితి వసుమతీశ. 267

వ. ఏనుబోయినకొండొకకాలంబునకు నాఖండలుం డక్కుమారుండుదన్ను మిగులు
నని శంకించి చంపింపం దలంచి నన్నుం బర్వతునిం దలంచి పుయిలోడి బృహా
స్పతితో విచారించిన నతం డతనిభయం బుడిపె నతండును దివ్యం బగుట
సబుద్ధికం బైనవజ్రంబు నాలోకించి నీవు శార్దూలరూపంబున సృంజయసుతుం
డగుసువర్ణష్ఠీవిం జంపు మనుటయు నప్పని పూని యది సనుసమయంబున. 268

సీ. సృంజయుం డుజ్జ్వలశ్రీసముల్లాసప్రహర్ష మొప్పంగఁ బ్రియాంగనలును
దానుఁ గుమారయుక్తముగ భాగీరథీతీరకాంతారప్రదేశనిత్య
వసనేచ్ఛమెయి నుండి కుసుమాపచయముఖబహువిధకేళితత్పరత నొంది
యొండుదలంపు లేకుండ నద్దంభోళి వంచన నయ్యెడఁ బొంచి నిలిచి

తే. తెఱపిగాంచిశార్దూలమైయుటకివార, ణేంద్రసమయానునమ్మానవేంద్రతనయు
ప్రచ్ఛియంతర్హితంబయ్యెఁజచ్చెవాఁడు,దావి[1]యాక్రోశమున యార్తనాదమెసఁ

క. విని సృంజయుండును బ్రియా, జనములు వే పాటుదెంచి చచ్చినబాలుం [గ.
గని బహువులశోకపూరం, బున మునిఁగిరి విప్రలాపములు పెల్లెసఁగన్. 270

ఆ. అట్టియవసరమున నమ్మహీపతి నన్నుఁ, దలఁచె నప్పు డేను బలవిరోధి
మదివిరోధ ముడిపి మసలక వచ్చి య,బ్బాలుప్రాణ మెత్తి ప్రమదమెసఁగ. 271

వ. ఉచితసల్లాపంబుల నించుకసేపు నిలిచి యన్నరపతి యనుమతి నేయ నరిగితి సు
వర్ణష్ఠీవియుం దండ్రికి సంతసం బెసంగు తెఱంగునం బ్రవర్తిల్లి యతనిపిమ్మటం
బృథ్వీభారంబు పూని శిష్టానుగ్రహదుష్టనిగ్రహంబులు నడపుచు జన్నంబులుసే
యుచు శతాధికసహస్రవర్షంబులు రాజ్యంబు నేసె నని చెప్పి నారదుండు
వెండియు. 272

చ. హరియుఁ బరాశరాత్మజుఁడు నాదరణాతిశయంబునఁ బవి
స్తరత నుపన్యసించినవచఃప్రకరంబు మహార్థగాఢ మి
ప్పరమహితోపదేశములు పాటిగఁ బట్టి [2]వసుంధరాధురా

---

1 యాక్రోశనార్తనాదంబు సెలఁగ. 2 మహావసుంధరా.

ధరణ మొనర్పు మయ్యెడు సుదాత్తయశంబును ధర్మవృద్ధియున్. 273

వ. అనిన నజాతశత్రుం డూరకున్నఁ బరాశరపుత్రుండు పరమకరుణావిధేయచిత్తుం డై యతని నుద్దేశించి. 274

సీ. క్షత్త్రియులకుఁ బ్రజాసంరక్షఁ గడచిన ధర్మంబు గలుగునే దానివలన
వేదసంచోదితవిప్రకర్మంబులు లెస్స లయ్యెడు నవి లేక యున్నఁ
జెడియెడు లె స్సైనఁ జెడినను రాజున కగుఁ బుణ్యపాపంబు లగ్గలములు
గాన [1]జనాభిరక్షణ మొనరింపుము నావుడు నన్నరనాథుఁ డిట్లు

తే. మీరు సెప్పంగ నురియాటమేలే రాజ్య, కాంక్షమిగిలియేఁజంపంగఁగానియట్టి
వారిఁ బలుపురఁ జంపినక్రూరతావి, శేష మాత్మ దహించుటఁ జేసి కాక. 275

వ. అనిన విని యమ్మునిపతి యమ్మహీపతి కి ట్లనియె. 276

చ. మనుజులు సేయ నెవ్వరు సమస్తము నీశ్వరునాజ్ఞఁ జెల్లెడు
న్వినుము కుఠారపాణి ధరణీరుహముల్ నఱుకంగఁ బాప మెం
దునొకొ కుఠారముఁ జనులు దోసముఁ బొందరు కర్త యీశ్వరుం
డనియెడినిశ్చయంబు దృఢ మై మది నిల్చినఁ జాలు భూవరా. 277

వ. కర్మఫలం బీశ్వరునియధీన తదర్పణబుద్ధిసహితంబుగాఁ బ్రబుద్ధులు వేదచోదితకర్మంబు లనుష్ఠింతురు. 278

తే. ఒప్ప కున్నను నాత్మకులోక్తకర్మ, మూర్ధ్వగతిఁ జేర్చుఁ బరకర్మ మొప్పెనేని
నార్యజనములు గిల్బిష మంద్రు దానిఁ, గాన నడపుము నిజవంశకర్మ మధిప. 279

క. అరివధము పాప మని మది, మెరమెర గలిగినను దగినమెయిఁ జేయుము భూ
వర ప్రాయశ్చిత్తము గృహ, [2]ధుర యుడుగుట మేలె కీడుతోఁ జన నగునే. 280

వ. అనుటయుఁ గౌంతేయాగ్రజుండు సాత్యవతేయునాననం బాలోకించి పుత్రులుం బౌత్రులు నన్నలుం దమ్ములు జనకులుం దాతలు మామలు గురువులు సంబంధులు సఖులు నల్లురు బావలు మఱందులు మఱేయుఁ బవిత్రులగు ధాత్రీపతులు నాచేతమడిసిరి తదీయస్త్రీజనంబులు పతి సుత సోదర పితృమరణశోకసంతాపాతిశయంబునం బలవించి పలవించి ప్రాణంబులు విడుతురు గావున దాని సూక్ష్మంబుగా విచారించిన వనితావధపాతకంబునుం బాటిల్లు నెయ్యది కడగా నిష్కల్మషుండ నగుదు ననుఁ [3]వెగడున మునింగినమనంబు మహీభరణంబున కెట్లు సొచ్చు నుగ్రం బైనతపంబునం దనుపు దొఱఁగుటదక్క నొండుపాయంబు నాకుం జూడ లే కున్న యది యనినవిని యమ్మునీశ్వరుండు విజబుద్ధి నిపుణతఁబుగా నిరూపించి యన్నరపతి కి ట్లనియె. 281

సీ. విడువు ముమ్మలికంబు వినుము నీచెప్పిన యంగఱు భూములఁ గాసఁబడియుఁ
బెంపును దేజంబుఁ బేరును గోరియు నీసున సమరంబు సేసి చచ్చి

---

1. బ్రజాభిరక్షణ. 2 ధుర ముడుగుట...జా నగునే. 3 వెడంగున.

V.R. MEDIA LIBRARY
V.R.I.P.R.I.
Acc. No.

రాపని కిల్బిషం బగునె నీ కట్లును గాక వారల నెట్టి కర్మగతులు
మృతులఁ గావించెనో మతి నెఱుంగుదె వాని నెఱుఁగుఁగాలుఁడు చావనేరికెద్ది
తే. తతి యతం డప్పు డెగటార్చు దాని నీవు, నేసినాఁడవుగా మదిఁ జింత సొనిపి
యుడుకు టొకవేట్టి దీనిపై నొల్లగృహము, విడుతుఁగాకను టిది పెద్దవెట్టియధిప.
క. నేర్పరి పెక్కువిధంబుల, నార్పఁగ బొమ్మలు గడంగి యాడెడుచందం
బేర్పడఁ గాన్పము కాలస, మర్పితకార్యకరు లైనమానవులదెసన్. 283
వ. నీకుం బాపంబునకుం బని లేదు పని గా కుండుంగాక. 284
క. [1]ఇచ్చుకృపకల్మి యెప్పుడె, చచ్చిననరపతులయేలు జనపదములు నీ
విచ్చెదవు గాక మనమునఁ, బొచ్చెము లేక తగ వారిపుత్త్రుల కధిపా. 285
ఆ. కొడుకు లేనిచోటఁ గూఁతుఁ ప్రతిష్ఠింపు, దానఁజేసి వారితల్లు లధిక
హర్ష మొందుదురు ప్రియంబును నీ కగుఁ, బుణ్యసుఁనుయశంబుఁబొందునిన్ను. 286
మ. అనుమానింపకు తోడఁబుట్టువులు గారా తున్మి తూఁటాడె నెం
దును గ్రొన్నెత్తురు లేఱు లై పఱువ నింద్రుం డుగ్రతఁ దైత్యులఁ
మును లవ్వీరు భజింపరే క్రతువు లామోదంబుతో నమ్మహా
త్మునిఁ జేయింపరె యూర్ధ్వలోక మది గాదో యేలఁడో నాకమున్. 287
శా. నీవుఁ ధర్మవిరోధు లైనజనతానిందాస్పదత్వంబులం బుణ్యమా
ర్గావష్టంభము దేజరిల్ల నృపవంశాచార మొప్పారఁ దో
డ్తె వీరానుజు లుల్లసిల్లఁగ మహోగ్రాజిం దెగం జూచి తా
దేవాధీశుఁడపోలె శిష్టపరిషత్పేవ్యుండ వై తాపనిన్. 288
ఆ. వలయునేని యధిప వాసవుచాడ్పునఁ, గ్రతుపరుండ వగుము రాజధర్మ
కలిత వైనపుడమిఁ గైకొమ్ము తొలిదొలి, యశ్వమేధయాగ మాచరింపు. 289
వ. అనిన విని యంకిలి దేటినడెందంబుతో ధర్మనందనుం డెట్టికర్మంబులు పాపం
బు లేపాపంబున కెద్ది ప్రాయశ్చిత్తంబు మునీంద్రా యెఱిఁగింపవే యనుటయు
నతనికి నమ్మహాత్ముం డిట్లనియె. 290

కృష్ణద్వైపాయనుఁడు ధర్మజనకు ధర్మాధర్మంబు లెఱిఁగించుట.

ఆ. ఆగమోక్తకర్మ మాచరింపమియు ని,షిద్ధ మైనదానిఁ జేయుటయును
బ్రాజ్ఞజనులు ధరణిపాలవరేణ్య చె,ప్పుదురు పాపములుగ బోధ్యతతికి. 291
వ. ఇది కల్మషసామాన్యనిర్దేశంబు విశేషంబు వినుము. 292
సీ. ఆదిత్యనుదయా[2]స్తమయకాలములనిద్రఁ బొందుటయును బాత్రభూతుఁడింటి
కరుగుదెంచినఁ బూజ యాచరింపమియును బరదారగమనంబు గురుల కెదురు
సేఁతయు గ్రామంబు సెఱుచుటయును వేదవిక్రయంబును రసవిక్రయంబు
భృత్యఁ బ్రోవమియు నసతోన్యపచారంబు గహనదాహమునన్యకర్మకృతియుఁ

1 ఇచ్చఁ గృపకల్మి. 2 మగుకాలముల.

తే. దనదుకర్మంబు విడుచుటయును వృథాప
శుప్రహరణంబు మేదినీసురులకలిమిఁ
గొనుటయును శరణార్థిఁ జేకొనమి విప్ర
వధయుఁ బాపంబు లందురు బుధజనములు. 293

వ. పాపంబులుంబోలె నుండియు దూష్యంబులు గానివానింజెప్పెద నాకర్ణింపుము.

క. దురమునఁ గైదువుఁ గొని తనుఁ, బొరిగొన నేతెంచునట్టిపురుషుని వేదాం
తరహస్యవేది నయినను, బొరిగొనినను [1]గిల్బిషంబు వొందదు వత్సా. 295

క. ధరణీసురవిత్తము నప, హరింపఁగాఁ గని వధించు నతఁడు దురితముం
బొరయఁ డొకయించుకయు ననిన, నరేంద్ర చెప్పుదురు ధర్మనానార్థవిదుల్.

క. జీవితసంశయవేళను, భూవర యొం డన్న పానములు దొరకమిఁ గల్
ద్రావినఁ గల్లగు బొబ్బుఁగక, త్రావిన నద్దురిత మధికధర్మమునఁ జెడున్. 297

క. గురుసంరక్షణమునకును, బరమాపద యైనయెడను బ్రాహ్మణధనముల్
విరహితనులు గాఁ బెఱచోఁ, జొరఁగా నగు మ్రుచ్చిమికి వసుమతీనాథా.

తే. ప్రాణహాని దప్పించుచోఁ బరిణయంబు,నందు గురుజనకార్యార్థమయ్య నంగ
నాజనముతోడిసంభాషణమున సర్వ,ధనముఁజెడియెడునెడబొంకఁజనున్నృపాల.

క. కలలోనఁ జరమధాతు, స్ఖలనను గలిగినను బ్రహ్మచర్యము నెడ దు
జ్జ్వలవహ్ని నేయి వేల్చినఁ, బొలఁగుం గిల్బిషము దురితదూరచరిత్రా. 300

ఆ. అన్న పతితుఁ డైన నటుగాక సన్న్యసి, యయ్యనేని తమ్ముఁ డాతఁ డుండ
దారసంగ్రహంబుఁ దాఁ జేసి పాపంబుఁ,బొరయఁడండ్రు బుధులు కురువరేణ్య.

తే. అడవి గోవులకై కాల్చుటధ్వరమునఁ, బశువుఁ[2]జంపుట దాన మపాత్రభూతుఁ
డగు బొబ్బుంగక యిచ్చుట దగనిబంటుఁ, బ్రోవకుండుట గీడులు గావు వత్స.

వ. తపంబుల దానంబుల మఱియును దగినపుణ్యకర్మంబులను బాపంబులు పరిహీ
ణంబు లగుననునివిసామాన్యవచనంబులు ప్రాయశ్చిత్తవిశేషంబు లెఱింగించెద.

వ్యాసుఁడు ధర్మజునకుఁ బ్రాయశ్చిత్తవిశేషంబు లెఱిఁగించుట.

సీ. వినుము కర్మము దెల్పుచును గపాలంబున నెత్తికభైక్షాన్న మేకకాల
మశనంబు గొనుచు ఖట్వాంగచిహ్నము బ్రహ్మచర్యంబునై యధశ్శయన మాచ
రించుచు నిట్లు పండ్రెండువర్షంబులు వ్రతవృత్తి నడపంగ బ్రహ్మహత్య
కిల్బిషంబు దొఱంగుఁ గృచ్ఛ్రములఁ నడపిననాఱుసంవత్సరముల నడఁగుమూఁడు

తే. హాయనంబులు నడపఁ జాంద్రాయణములఁ, బోవు నిష్ఠానిరతి మాసభోజియైన
నబ్దమునఁ బాయు నటుగాక యశ్వమేధ, యాజి యగునేని వలదు భిక్షాదులధిప.

క. అవనీశ యశ్వమేధము, నవభృథమున నీరఁ గ్రుంకి యన్యుఁడు శుద్ధుం
డవుఁ బాపుఁ డైనఁ దత్క్ర, తు విశేషము లోకపూజితం బగు టరుదే. 305

---

1 పాతకంబు. 2 జంపుటయును దానపాత్ర.

తే. పుష్పగోలకు యొండెఁ గాంభోజవాజి,శతక మొండెను భూసురతతికి నొసఁగఁ
బాయు [1]బ్రాహ్మణార్థాహవప్రాణహాని, యైన నొండెను జెడు బ్రహ్మహత్యకీడు.

సీ. కల్లుద్రావినపాతకం బది యగ్నివర్ణము గాఁగఁ గాఁచి పానంబు సేయఁ
గను మూసి యుఱుకంగననలంబుఁజొర మహాప్రస్థాన మాచరింపంగఁ బాయు
నట్లును గాక బృహస్పతిసవన మన్కొనితు వొనరించిన నతివిశిష్ట
భూమిదానమునను బోవు [2]నక్కొ డ్డురుతల్పగుం డనలప్రతప్త మైన
ఆ. యాయసాంగనాంగ మాలింగనము నేసి, యైనఁ గోసి కరమునందు మేహ
నము ధరించి యంబరముఁ జూచు చరిగియే,నియును జచ్చి యఘుమఁనిస్తరించు.

క. గురుతల్పగుండు రణమున, గురునకు నై చచ్చియేని కురువర ధరణీ
సురులకు సర్వధనము భ, క్తి రతి నొసఁగి యేని పాతకిత్వముఁ దొఱఁగున్.308

క. ధరణీసురస్వర్ణము నప, హరించినతఁ డంతకనక మట్టిద వినయో
త్తరుఁ డై మగుడఁగ నిచ్చినఁ, బరిహృత మగుఁ గల్మషంబు పౌరవముఖ్యా.

క. అన్నతోపచారకలనం, బునఁ బుట్టినపాతకంబు వోవుం దా నె
వ్వని నపచరించెఁ దగ నా, తనిఁ బ్రీతుం జేయ ధర్మతత్త్వప్రవణా. 310

క. గురువునకు మాఱు వల్కుటఁ, బొరసినకల్మషము పాసిపోవు నతనికిం
బరితోషముగా వినయపు, వెరవున నుపహార మిచ్చి వినతుం డయినన్. 311

క. పరదారగమనదోషము, పరిహృత మగు నొక్కయేఁడు పరమనియతుఁ డై
చరియించినఁ గృచ్ఛ్రంబులు, గురుకులజలనిధిశశాంక గుణమణినికరా. 312

ఆ. వావి గానియట్టివనితఁ బొందినపాప, మాఱునెలలఁ బాయు నార్ద్రవస్త్ర
ధరణభస్మశయనపరతఁ బాంటిచుచు, నియతి నుండె నేని నృపవరేణ్య. 313

క. పరపురుషసంగమంబునఁ, బరిహృత యై యున్నయట్టిభామిని శుద్ధిం
బొరయు రజస్వల యై కం, చరయఁగ భస్మమునశుద్ధ మైనవిధమునన్. 314

ఆ. నఱకఁ దగనిమ్రానుఁ నఱికినఁ దిర్యగ్వ, ధంబుఁ జేసినను నఘుంబుఁ బాచి
కొనునయుండు మూఁడుదినములు దనచేత, పలుకుచును సమీరభక్షుఁ డయిన.

వ. అని చెప్పి వెండియు. 316

క. మితభోజి యై వివిక్త, క్షితి సావిత్రీజపంబు నేయునది యహ
స్థితియు నిశాసీనత్వము, మతి నేమఱ కట్టు లైన మానుఁ నఘుంబుల్. 317

తే. పుణ్యకర్మముల్ నేయుచు భూసురులకు, వివిధధనములు ప్రీతితోవినయమొప్ప
నొసఁగు చుండెడువారు పూర్వోపచితము, లైనకిల్బిషములఁబాతురవనినాథ.

క. విను మాస్తికతాశ్రద్ధా, వినయంబులు గలుగువారు వీనికి నెల్లన్
జననాథ యర్హ్యా లవి లే,నినరులు పాపములఁ దొలఁగ నేర్తురె యెట్లున్. 319

వ. ఆస్తికతాశ్రద్ధావినయంబులు నీకు సహజంబులుగావే కావునఁ బ్రాయశ్చిత్తంబు

---

1 బ్రాహ్మణారము నిజప్రాణ. 2 బాపము గురు.

లల్పంబు లైనను బాపంబులం బాపనోపుఁ బాపంబో యని శంకించుకర్మం
బునుభారతయోధవధంబ కాదె యది యాత్మరక్షణంబునకై చేయుటం జేసియు
నుత్తమక్షత్రధర్మం బగుట నిరూపింపం [1]బాపత్వంబుం బొరయకున్న యది
యట్లుంగాక భవదంతఃకరణంబున జనియించినకరుణయుం బశ్చాత్తాపంబును
నిన్నుం బరిశుద్ధునిం జేసె నీవు ప్రాణబాధకంబు లగుతపశ్చరణంబులకుం జొరం
జూడకుము కురుకులచూడామణిత్వంబునకు మూలం బయినమహీపాలనం
బాచరింపు మనిన నబ్బాదరాయణుతో నమ్మేదినీరమణుం డపేయంబులు
నభోజ్యంబులు నెయ్యవి యపాత్రభూతపురుషు లెట్టివారు మహాపురుషా యెఱిం
గింపవే యని యడిగిన నతం డిట్లనియె. 320

క. తురగియు నుష్ట్రియు ఖరియును, గురిసినదుగ్ధములు నింద్యకోటిగణితముల్
ధరణీసురాదిజను ల,ప్పారవునఁ బోయిన నఘుంబుఁ బొందుదు రధిపా. 321

సీ. మానుషీక్షీరంబు నీనినపదినాళ్లలోనిధేనువులపాలును నపేయ
ములు ప్రేతవిషయాన్నమునుసూతకాన్నంబుఁదలవరియన్నంబుఁగులటయన్న
మును వనితోపజీవనశీలునన్నంబు నాడెడు పాడెడునట్టివాని
యన్నంబు జూదరియన్నంబు సూనరియన్నంబు బహిష్కృతనతనియన్న

ఆ. మును నిజాగ్రజునకు మును పెండ్లియాడిన,పురుషునన్నమును నభోజ్య మంద్రు
వందియన్న మధికనిందాస్పదంబు ప,ర్యుషితశుష్కములను నుడుగ వలయు.

క. వినుసురతోఁ గూడఁగఁ దె,చ్చినయట్టిది యొద్దియును భుజింప రభోజ్య
త్వనిరూపణనిపుణత గల, మనుజోత్తము లఖిలలోకమాన్యచరిత్రా. 323

క. పులగముఁ బాయస మట్టులుఁ, బలలము నర్చనకుఁగాక పక్వము లయినం
గలుగు నభోజ్యత్వము వి, చ్చలవిడి వంటకము సేసి చనదు భుజింపన్. 324

వ. అని వెండియు. 325

తే. అతిథిపితృదేవతాపూజలాచరించి, కాని గృహమేధులకు భోజ్యమైనఁ గుడువఁ
దగదు యజ్ఞశిష్టం బమృతంబు గాఁగ, నార్యజనములు సెప్పుదు రధిపవర్య.

క. ఆలును బిడ్డలు బంధులు, నై లీలఁ జరించుచును గృహస్థుఁడు దత్త
ల్లోలత్వరహితచిత్తత, మేలుగ నలవఱుప వలయు మీఁ దెఱిఁగి నృపా. 327

కృష్ణద్వైపాయనుఁడు ధర్మజునకు నపాత్రపురుషుల నెఱిఁగించుట.

వ. అని యిట్లు చెప్పి యపాత్రభూతపురుషుల నాకర్ణింపు మని పలికి. 328

సీ. పాడియు నాడియు బ్రదుకువారలఁ బరిహాసకు దుర్జను సంగహీను
మత్తుని మ్రుచ్చు నున్మత్తు నపుంసకు జెనఁటిమాటలఁ దేల్చుమనుజుఁ గులము
చాలమి వేదంబు చదువమి నిజవృత్తి హీని దుర్వృత్తి గలట్టివాని
దానపాత్రంబులు గా నియ్యకొనరు పెద్దలు దీనుఁడును విపద్బాధితుండు

1 బాపంబు బొరయ.

తే. నీగి కర్ష్మాలు దయపేర్మి నిచ్చుచోట, [1]నైన నవగుణ మెక్కు-డై కానఁబడిన
నిందితాత్ముల కిచ్చుట నిష్ఫలంబు, పాత్రనిశ్చయ మిట్టిది పారవేంద్ర. 329

క. శిల చేవమ్రాను దెప్పగ, జలనిధిఁ గడవ దొరఁకొనినచా డ్పగుఁ బాత్రం
బులు గానియెడల దానం, బులఁ బాపము నిస్తరింప బుద్ధిఁ దలఁచినన్. 330

ఆ. పునుకఁ గుక్క-తి త్తిఁ బోసినపాలు నీ, ళ్లధికనిందఁ బొరయు నట్లు దుష్ట
మై యపాత్రవిషయ మగునీగివృథవోవు, నిచ్చుచోటఁ బాత్ర మెఱుఁగవలయు.

తే. షండునకు బిడ్డ నిచ్చినచంద మొందు, బూదిలో నేయి[2]వేల్చుటఁ బోలు నోటి
కడవనీళ్లులు వెట్టినకరణి యగు న,పాత్రజనులకుఁ బెట్టుట పారవేంద్ర. 332

క. దానవిధి యరయ నసమా,చీనం బగునేని కీడు నేయుం గురుథా
త్రీనాథ మఱియుఁ బాత్రం, బైనను గొన్నతని కిచ్చునతనికి నెట్లున్. 333

క. కావున విను పాత్రము మే, లై విహితాచరణసౌమ్య మగుదానము థా
త్రీవర దాత్రీదాతలఁ, దా వెలయించు భువనదిత్వితయరంజకతన్. 334

వ. అని చెప్పి యేను నీకు బుద్ధులు సెప్పం జొచ్చి సంక్షేపరూపంబునం గీడుమే లెఱిం
గించితి నిప్పలుకులు పాటిగాఁ గొని విహితానుష్ఠానపరుండ వగు మనుటయు
నమ్మనుజపతి యమ్మునిపతితో మహాత్మా భవదనుగృహీతంబులై నయివాక్యం
బులు హర్షంబు నావహించె నెప్పాట ధర్మం బగుమార్గం బవలంబించి రాజ్య
తంత్రంబు నడపి యశుభంబునం దొడరక జయింతు నట్టితెఱంగు గలుగం
గృపసేసి రాజధర్మంబులుం దక్కు-నుం గలుగువర్ణాశ్రమధర్మంబులు నాపద్ధర్మం
బులును లోనుగా నెఱుంగం దగుధర్మంబు లెల్ల నెఱిఁగింపవే నాకుం జూడ రా
జ్యంబును ధర్మచర్యయును బరస్పరవిరుద్ధంబు లయిన ట్లున్నవి గావున నివ్విధం
బున విన్నవింప వలసెనని చెప్పుటయు నత్తాపసో త్తముండు ప్రీతచిత్తుండై యతం
డు విన నారదుతోడ నీభూపతి భీష్మపాలికిం బోవలయు సయ్యార్యవర్యచేత
సకలధర్మంబులు వినువాఁ డగుట యర్హప్రకారం బనవుడు నారదుం డిది లెస్స
యని పలికి నప్పరాశరపుత్రుం డయ్యజాతశత్రున కిట్లనియె. 335

ఆ. కురుపితామహుండు గురుబుద్ధి నింద్రాదు, లకును మాననీయుఁ డకుటిలాత్మ
కుండు పరశురాముకోదండవిద్యాది, సుగుణములకు నెల్లఁ జొచ్చినిల్లు. 336

క. సురతటినీపుణ్యతమో,దరమున జన్మించినాఁ డుదాత్తవ్రత త
త్పరుఁ డతని కెల్లధర్మము, గరస్థలామలకసన్నికాశం బధిపా. 337

క. చ్యవనుఁడు మార్కం-డేయుం,డు వసిష్ఠుఁడు లోనుగాఁ బటుప్రాజ్ఞులు గా
రవమున వినిపింపఁగఁ దెలి,య వినియె ధర్మప్రపంచ మతఁ డఖిలంబున్. 338

తే. శాంతమానసుఁడై నయశాంతనవుఁడు, విస్మయావహచరితుండు వినుమువలసి
నపుడువిడుచుటకై ప్రాణమూఁగినాఁడు, గా దెయొరులంతవా రెందుఁగల రెనరులు.

---

1 గాక యపగుణ. 2 వేల్చిన పోల్కి.

చ. అతనికి నీపయిం గరుణ యగ్గల మట్లగుటం గురుక్షమా
పతివర పొమ్ము నీ వతనిపాలికి నాతఁడు నిన్ను సంప్రభో
[1]ధితుఁడుగఁ జేయు ధర్మములు దేటపడంగ నుపన్యసించు మా
మత మిది దీనఁ గీర్తియు సమంచితధర్మముఁ బెంపు నొందెడున్. 340

వ. అయ్యత్తమోత్తమునకు నూర్ధ్వలోకగమనంబునకు సమయంబాసన్నంబగుచు వచ్చెం దడయ కట్లు సేయు మనిన విని యవ్వసుమతీపతి మునీంద్రా బహు బంధువధపాతకం బొచరించి యస్మానసనీయాత్మునెదిరి కెట్లువోదు నట్లుం గాక యకృత్రిమసమరశీలి యగునగ్గుణశాలిం గృత్రిమసమరంబునం గూల్చి క్రమ్మఱ నమ్మహాత్ముమొగంబు సూచి నాకు ధర్మంబు లుపదేశింపవే యని యడుగనేర్తునే యనుటయు నజ్జననాథునకు జనార్దనుం డిట్లనియె. 341

తే. ఇంతనిర్బంధ మేటికి నిమ్మునీంద్ర, పనుపు సేయుదుగాక యిప్పాట నెల్ల
పెనుపులకుఁబాత్రమయ్యెదు వనటతోడ, నెద్దియును నేలపురమునకేఁగుమిపుడు. 313

వ. మరల గాంగేయుకడకు వత్తు వది మేలు లెమ్మని పలికి వెండియు. 313

తే. తమ్ములును విప్రవరులును ధరణిఁ గల్గు, బహువిధంబుల ప్రజలును బార్థివేంద్ర
చాతకప్రకరములు పర్జన్యఁ గోరు, నట్లు నినుఁ [2]గోరు టతిక్రమ నాదరించి. 344

వ. ఈసర్వజనంబులమనోరథంబులు సఫలంబులు సేయు మని ప్రార్థించె నివ్విధంబు నం గృష్ణ కృష్ణద్వైపాయన నారదదేవలదేవస్థాణువిష్ణులులోనుగాఁ బెక్కండ్రు పెక్కుదెఱంగులఁజెప్పినవాక్యంబులఁజిత్తంబుకలంకదేటి కాంతేయాగ్రజుండు రాజ్యభారనిర్వహణోత్సాహం బంకురింప శిశిరాపగమనసమయకమలంబు ననుకరించునాననంబుతో నప్పారాశర్యప్రముఖమునివరులకుం బ్రదక్షిణంబును బ్రణామంబును నాచరించి వారలవలన వసుమతీవహానానుజ్ఞయు వివిధాశీర్వాదంబులుం బడసి వెలింగె వారును నిజస్థానంబులకుం జనిరి తదనంతరంబ. 345

సీ. దేవభూదేవపూజావిశేషము లాచరించి యక్కురుకులశ్రేష్ఠుఁ డుర్వి
నెడనెడ బ్రుంగుడువడి యున్న రాజులు సనుదెంచి కనునవసరము వేచి
యునికి కృష్ణునిచేత విని పూసి తొడికట్టి కొలువిచ్చి మణిహేమకుంజరాశ్వ
కాంతాదు లగుతగుకానికల్ గైకొని యాన్యపాలురకుఁ బ్రియం బొనర్చి

తే. యమునకుండుండు వారును దముగమియుఁ
దక్కుఁ గలబంధుమిత్రులు ధౌమ్యముఖ్య
సూరిజనములు [3]బలయంగఁ దారకముల
మధ్యమునఁ బొల్చుచంద్రునిమాడ్కిఁ బొలిచె. 346

వ. మఱునాఁడు [4]కల్యంబునం గాలోచితకృత్యంబు లాచరించి ధవళాంశుకలేపనమాల్యవస్త్రాభరణంబుల నలంకృతుం డై. 347

---

1 ధితునిఁగఁ. 2 గోరుదురుకృపనాదరించి.3 బెరయంగఁ. 4 కాల్యకరణీయంబులు నిర్వర్తించిధవళాం.

క. నవ మగురథమున షోడశ, ధవళహారులఁ బూన్పఁ బనిచి ధరణిపుఁడు విధుం
డవిరళసుధారథం బె,క్కువిధము దోఁపంగ నెక్కెఁ గురువంశనిధీ. 348

శా.సారథ్యంబు వహింప భీముఁడు సితచ్ఛత్త్రంబు గాండీవి నె
ల్వారం బట్టఁగఁ జామరల్ గవ లిడఁ హారిప్రభం బయ్యె న
త్తే రం దేవురు నగ్నిపంచకము వేదిం బొల్చున ట్లొప్పి రం
భోరాశిధ్వనివోలెఁ దూర్యనికరంబుల్ మ్రోసె నొక్కుమ్మడిన్. 349

ధర్మరాజు సపరివారంబుగాఁ గరినగరంబు ప్రవేశించుట.

వ. ఇట్లు నితాంతకాంతప్రకారుం డై పాండవాగ్రజుండు పాండురాజాగ్రజు నతని
దేవిం బ్రభూతాందోళికారూఢులం జేసిపురస్కరించుకొని శైబ్యసుగ్రీవమేఘ
పుష్పవలాహకంబు లనువాహంబులు బూనినరథంబున సాత్యకిసహితుండయి
వెలుంగువెన్ననిం బితాందిదెసం బెట్టికొని యతనికెలన మనోజవంబు లగు
హయంబులంబూన్చినయవదాతస్యందనంబున యుయుత్సుం డరుగుదేర నుచిత
వాహనారూఢుం డై విదురుండు కుంతీప్రముఖకురుస్త్రీజనంబుల నందలంబుల
నిడికొని వెనుక నడవ నరేంద్రులు నానాముఖంబులం దమతమసేనలతోడం
గూడఁ గొలిచి చనుదెంచు చుండం జనునప్పుడు. 350

క. ద్విరదంబుల నరదంబులఁ, దురగంబులఁ గాల్బలములఁ దూర్యంబుల [1]సి
గిరులక్ గొడుగులఁ బడగల, బరిస్ఫురిత మయ్యె నతనిపయనంబు గడున్. 351

వ. మఱియును. 352

క. పండిజనులుఁ [2]బారకులుం, గ్రందుకొనం బొగడఁ జదువఁగా మాగధు లా
నందముగఁ బాడ సుచితపు, గుందత్వము గమనమునకు మహిమ యొనర్పన్.

వ. అన్నరనాథుండు నడచి నాగనగరంబును ప్రవేశించె నంతకు మున్న యందలిజనం
బులు [3]గలువడఁగలను దోరణంబులను క్రముక కదళీస్తంభ పూర్ణకుంభస్థాప
నంబులను గస్తూరికలయంపులను గర్పూరమ్రుగ్గులను బుష్పోపహారంబులను
బ్రాలంబమూలికలను నొప్పుమిగులనప్పురం బలంకరించి యాబాలవృద్ధంబుగాఁ
బరమాంబరానులేపనమాల్యభూషణంబులం బొలిచి బహుళప్రమదంబున స
మదంబు లగుసంచారంబులం జారుత్వవిశేషంబుల వహించి రక్కురురాజో త్త
ముండు రాజమార్గంబు దఱిసి చనుసమయంబున. 354

తే. హర్మ్యములనుండి పణ్యపుణ్యాంగనాని, కరము లక్షితయుతమా క్తికములసేస
[4]లలుకఁ గల్పలతానిచయములు పుష్ప,వృష్టి పెల్లుగఁ గురిసినవిధముదోఁచె.

వ. అట్టియెడఁ జూడం బజు తెంచినపౌరజానపదజనంబులు. 356

సీ. దిగ్విజయంబునం దేజస్వి యయ్యు నజాతశత్రుం డనఁ జను నితండె
రాజసూయమహాధ్వరము నేసి విప్రులఁ గనకరత్నాదులఁ దనిపె నితఁడె

---

1 సీవిడులం. 2 బరాకులు. 3 కలువడములను. 4 లొలుకఁ గల్పలతాచయంబులు సుపుష్ప.

నిత్యవ్రతంబుగా సత్యంబు పాలించు నిష్ఠ యస్ఖలితగా నెఱపె నితఁడె
ధర్మైకనిరతుఁ డీతం డొక్కరుఁడచువ్వెయని పల్కుటకుఁ బాత్రమయ్యెనితఁడె
తే. బలముఁదగవునుధర్మంబు వెలయఁ బగఱ, ననవశేషంబుగాఁ దెగటార్చెనితఁడె
యనఁగ మఱియును వివిధకీర్తనలహర్ష, వచనముల నుల్లసిల్లురవంబు మిగిలె.
క. లావులు వెరవులుఁ దాల్మలుఁ, జేవలు నస్ఖలితములుగఁ జెల్లుపనులు నా
నావిధములఁ బేరొక్కనుచుం, బావని నరుఁ గవలఁ బొగడుపటురవ మెసఁగెన్.
క. వ్రతచర్యయు భాగ్యంబును, ధృతియు మతియు నరయ ద్రౌపదికి నెన యగుభూ
పతివల్లభా[1]జనము లీ, క్షితిఁ గలరే యనురవంబు సెలఁగెం గలయన్. 359
వ. ఇట్లు పెల్లయినమ్రోఁతను దరంగితంబు లైననెరవుల పెంపునఁ బురంబు చంద్రో
దయఘూర్ణమానం బైనమహార్ణవంబు ననుకరించె నాధర్మరాజు రాజమందిర
ద్వారంబు సేరంజనియె నప్పుడు బహువిధంబు లగుశోభనద్రవ్యంబులు గరంబు
లం గొని భవ్యభూసురులును బుణ్యాంగనలును నెదురొక్కఁ వాని నెల్లంగై
కొనుచుం బ్రవేశించి యతం డేనుంగుమొగసాల నరవంబు డిగ్గి ధౌమ్యధృతరా
ష్ట్రపురస్సరంబుగా నభ్యంతరనివాసంబుసొచ్చి గృహదేవతలం బూజించి మఱుఁడ
బహిరంగణభూమికివచ్చి [2]నగరదేవతాపూజలు సేయింపం దగువారలం బనిచి
బ్రాహ్మణసంఘంబులం గానిపించుకొని కనకంబులును గోవులు మొదలైన వివిధ
వస్తువులు నొసంగె నప్పు డాశీర్వాదనాదంబులను శంఖభేరీప్రముఖమంగళ
తూర్యరవంబులను రోదసి పిక్కటిల్లెఁ దదనంతరంబు నిశ్శబ్దం బై యున్నసకల
జనంబులును నజ్జనపాలునాననం బాలోకించుచుండి రట్టియెడ దుర్యోధన
సఖుం డైనచార్వాకుండనునొక్కరక్కసుండు విప్రాకారంబుగైకొని త్రిదండివే
షం బలవడ నయ్యవనీదేవతాకోటిలో నిల్చి యన్నరనాథున కిట్లనియె. 360

చార్వాకుం డనురాక్షసుఁడు బ్రాహ్మణనిగ్రహంబునఁ జచ్చుట.

చ. వినుము నరేంద్ర సర్వ మగువిప్రజనంబును గూడి నన్నుఁ బం
చినవిధ మీతఁ డేటిపతి నేసినపాపము పెద్ద చంపుచో
జనకుఁడు భ్రాత పుత్రుఁ డనుశంక యొకించుక లేదు సద్గురుం
డనియెడికొంకు బుద్ధి నిసుమంతయుఁ బుట్టదు వీనిఁ గాల్పనే. 361
వ. అను మని రనిపలికి వెండియు. 362
ఆ. ఇట్లు శిష్టజనము లేవగింపఁగఁ జేయు, రాజ్య మేల బంధురాజినెల్లఁ
బొలియఁ జేసి [3]యెట్టి భోగంబు లనుభవిం, చెదవు కల్మషంబు చిక్కె నీకు.
వ. అనిన విని యవ్విప్ర లత్యంతవ్యథితాంతఃకరణు లగుచు నొండొరులమొగం
బులు సూచి యిట్లు వుట్టం బని యేమి యనువచనంబులతోఁ దిరుగుడువడిరి
ధర్మనందనుండు లజ్జావనతవదనుం డై యూరకుండి వారలవలను గనుంగొని

1 జనం బీ,క్షితిఁ గలదే. 2 నగరంబున దేవతాపూజనంబులు సేయింపం. 3 తెట్టి.

కేలు మొగిచి ఫాలభాగంబునఁ గదియించి యి ట్లనియె. 364

తే. మ్రొక్కి వేఁడెద ననుమీరుధిక్కరింప, కాదరింపుఁడుమునిసమూహానుమతుఁడ
నై వినిశ్చయపరికలితాంతరంగ, వర్తనముతోడ నిచటికి వచ్చినాఁడ. 365

వ. అనవుడు భయసంభ్రమభరితు లగుచు నాభూసురులు దేవా యీవాక్యంబులు మాపలనం బుట్టినవి గా విది యేమియో కాని నీ వుత్తమక్షత్రధర్మంబున సముపార్జించి [1]న యుజ్జ్వలశ్రీ సుస్థిరతం బొందెడు మని యతనికి నాశ్వాసం బొనర్చి యమ్మాయాభిక్షువు నాలోకించి పరమబోధంబున నప్పురుషాధము నెఱింగి యమ్మహీపతితో వీఁడు దుర్యోధనసఖుం డగురాక్షసుండు సన్న్యాసి వేషంబున నేతెంచి యతనికి హితం బాచరించువాఁడై యీదుర్వచనంబు లాడె నీకుక్క మొఱిఁగినయంతన పాలమున్నీరుంబోనినీకుం గలంగ నేల ధర్మాత్ము లగుతమ్ములు పనుపు సేయం బూజ్యం బగుసామ్రాజ్యంబు వహింపు మని యాదరించి. 366

క. ఆరాక్షసుఁ గనుఁగొని కో,పారంజితనేత్ర లగుచు నవ్విప్రులు హుం
కారముఖరు లగుటయు నతి, ఘోరాకృతితోడ వాఁడు గూలెం బుడమిన్.

తే. బ్రహ్మతేజోనిహతి నిట్లు పడి మహోశ
నిప్రహతిపాతితోర్వీజనిభత నొంది
యున్నయద్దానవునిఁ జూచి యన్న రేంద్రుఁ
డెలమిసొంపు వహించెఁ దమ్ములును దానుఁ. 368

వ. ఇట్లు ప్రీతుం డై యజాతశత్రుం డవ్విప్రసమూహంబునకు సవిశేషార్చనం బొనర్చి వీడుకొలిపె నప్పు డచ్యుతుండు బ్రాహ్మణస్తుతిసేసి యజ్ఞనపతితో నిట్లనుఁ గృతయుగంబునం జారాక్షుం డనుదైత్యుండు తపం బొనరించి పద్మభవుండు ప్రత్యక్షుం బయిన నఖిలభూతంబులవలనను నభయంబు వేఁడిన నద్దేవుండు భూదేవతల [2]కనిష్టంబు లైనపనులు సేయకుండువాఁడవు చేసితేని యదియ నీకుఁ దుదియనిపలికి యవ్వరంబొసంగె నట్లు లబ్ధవరుండై వాఁడు గర్వించి గీర్వాణుల బాధింపం దొడంగిన వారు విరించిం గాంచి యారక్కసుండు సేయుబాధలు నెప్పిన నమ్మహాత్ముం డేను మున్న యెఱింగి యొనర్చినవాఁడ దుర్యోధనుం డను రాజునకు నెచ్చెలి యై యచ్చపలుండు తత్కార్యంబాచరింపం జొచ్చి మహీసురులకు మనోవ్యథాకరం బగుకర్మంబు సేయు నప్పని కారణంబుగా వారలకోపంబునం [3]గూలం గలవాఁ డని పలికె నద్దానవుండు నేఁ డిట వచ్చి తనదుర్విన యంబున బ్రహ్మదండనిహతుం డై పడి యున్నాఁ డని చెప్పి యప్పీనుంగు వెడల వైచి యాభూపాలు నుద్దేశించి వెండియు. 369

ఆ. మాఱుకొన్నవారి నీఱు సేయుము ప్రజ, నరసి మనుపు ధరణిసురులఁ బ్రోవు

---

1 సముజ్జ్వలశ్రీసుస్థిరతంబొందెదవనియభ్రనికినాశీర్వాదంబులొనర్చి. 2 కరిష్టంబులైన. 3 గూలునని.

మఖిలబంధుజనుల నాశ్రితులను సుఖ, వృత్తి నునుపు పెంపు వెలయ నధిప.

వ. రాజ్యాభిషేకశోభనం బనుభవింపు మని పలికి [1]యాభిషేచనికద్రవ్యాసయనం బునకుం దగువారిం బనిచి బయలిపెద్దకూటంబున నమ్మహీపతికి మహోన్నత హేమమయసింహాసనంబు వెట్టించి వలయువారల కెల్ల సముచితసమంచిత పీఠంబులు పచరింపఁ గవ్వడి నియోగించిన నప్పాండవాగ్రజుం డుల్లంబుకలంక యెల్ల డిగ్గఁద్రావి యిచ్చం దెలి వొంది చెలు వొందునిజపీఠంబునం బూర్వాభి ముఖుం డై కూర్చుండె నతనికట్టదురం గనత్కాంచనాసనంబున సాత్యకిసమే తంబుగా శౌరియు వలపటను దాఁటను [2]మణిపీఠంబుల వడముడియుఁ గవ్వడి యును వెనుకం గనకాయతకుబ్జాసనంబులం గవల నిరుపక్కంబుల సునిచికొని కుంతీమహాదేవియు దామోదరుదక్షిణదిక్కున [3]నర్చిస్సముజ్జ్వలంబగునాసనం బున ధృతరష్ట్రుండును దదీయప్రాక్పశ్చిమదేశంబునం బ్రస్ఫురితపీఠంబుల విదురుం డును ధౌమ్యుండును ధృతరష్ట్రునిపిఱుంద నర్హపీఠంబుల గాంధారీయుయు త్సుసంజయులునుం గుఱ్చుండి రాసమయంబున నంబుజాక్షుండు గృపావిశేషం బునఁ గృపాచార్యం దగుతెఱంగున నయ్యజాతశత్రుం గానిపించి యోగ్యాస నంబున ధౌమ్యసమీపంబున నతని నునిచె నంత నప్పుడమిఱేఁడు సితకుసు మాక్షత కాంచన రజత రత్నగర్భస్పర్శనం బాచరించెఁ దదనంతరంబ. 371

సీ. విద్వత్సమూహంబు వివిధదేశాధీశసంఘంబుఁ గార్యవిచారపరులు
నర్థార్జనాదికృత్యంబులవారలు బహుపరిచర్యలఁ బరఁగుజనులు
వైశ్యప్రముఖపౌరవర్గంబులును ముఖ్యహాలికాదిజానపదావలులును
వైణికగాయక వాంశికాదివినోదకరులును వారసుందరులు లోను

ఆ. గాఁగఁ దగినవారు గాంచి యవ్విభునిస,త్కారములఁ బ్రమోదితంబులగుచు
భావములు దలిర్ప సేవించియుండ న, క్కొలువు సాల నొప్పెఁ గురువరేణ్య.

ధర్మరాజు పట్టాభిషేకమహోత్సవము.

వ. అంతనాభిషేచనికద్రవ్యసంచయంబు సన్నిహితంబగుటయు మాధవానుమతుం డై ధౌమ్యుండు ప్రాగుదక్ప్లవనం బైనవేదికాతలం బలంకరించి యందు జాత రూపనవరత్నఖచితంబును దృఢపాదంబు నగుభద్రపీఠంబు ప్రతిష్ఠించి శార్దూల చర్మాస్తరణశోభితంబు సేసి యర్చించి కాంచనదామజుష్టం బగునుత్కృష్టఘన శంఖంబు సమంచితస్థండిలంబున నిలిపి పూజించి దానును దానిచుట్టును బార్థి వంబులు హైమంబులు రాజతంబులు రత్నమయంబులు నగుకుంభంబు లొనర్చి వానను గాంగంబు లగుజలంబులు నించి యన్నింటికి రత్నమంగళతరుత్వక్పల్లవ కుసుమంబులను బంచగవ్యంబులను సమంత్రకముగా సంస్కారంబు నిర్వర్తించి.

---

1 యభిషేచనాసెకద్రవ్యాయతసంభారంబులు సమకట్టింపం దగువారిం. 2 మణిమయాసనం బులు. 3 నమర్చినసముజ్జ్వల సమున్న తాసనంబున.

సీ వీర్యవంతము లగువివిధమంత్రంబులతోఁ గూఁడ సద్ద్విజస్తోమపరివృ
తునిఁ జేసికొని రాజుఁ దోడ్కొని యేఁగి యావినుతపీఠంబున నునిచి శోభ
నాలంకరణమున నభిరామ యైనపాంచాలిఁ దదావ్యపార్శ్వమున [1]సహాస
మాసీనఁ గావించి యగ్నిముఖము సేసికొని హోమతంత్రవర్తన మొనర్చె

తే. నంత నూర్జితశుభవేళ యగుడు శంఖ, చక్రధరుఁ డాసమర్చిత శంఖ మెత్తి
పృథివి కధిపతి వగుమని ప్రీతి నాపృ, థాసుతుని నభిషిక్తునిఁ జేసె నధిప. 374

వ. అప్పుడు చిత్తం బుత్తమప్రకారంబై యాంబికేయుండు ప్రసన్నవదనుండగుచుం
బ్రతిష్ఠితంబు లయినకలశంబులలో నుజ్జ్వలం బగునొక్కటి ధౌమ్యం డంది
యానెత్తి యాభూపోత్తము నభిషేకించె మఱియుం బ్రభూతాత్ము లగురాజు
లును బ్రకృతులలోనం దగువారును దదభిషేకశోభనం బాచరించిరి శంఖానక
దుందుభిప్రభృతిమంగళతూర్యంబులు గంభీరనాదంబులం జెలంగె నివ్విధం
బున సుహృజ్జనహృదయంబు లానందింప ధర్మనందనుండు సామ్రాజ్యపదస్థుం
డై భూసురదీనానాథప్రముఖపాత్రంబులకు వివిధబహుధనంబు లొసంగె నట్టి
యెడ విద్యావిశిష్టబ్రాహ్మణాదిపురుషసత్తము లక్కురుసత్తమున కభిముఖు లై
దేవాదైవమానుషంబులకలిమినతిమానుషంబగునీవిజయంబును వసుధాధిపత్య
సంప్రాప్తియు నింత యెప్పునే యనిన విని వారలతో నవ్వసుంధరావల్లభుండు.

సీ. కలిగె లే కుండె [2]ని ట్లలఘుగుణంబులు వాక్రుచ్చి మీయంతవార లిట్లు
గొనియాడఁ బొండునందనులు ధనాఢ్యుల యని పల్కి- యంబికాతనయుఁజూపి
తండ్రియు గురువును దైవంబు నీతఁడ మాకు మీరెల్ల నీమనుజవిభుని
పనుపు సేయుటయు నీతనికిఁ బ్రియంబు గావించుటయును మమ్ము వేనవేల

తే. విధులఁ బ్రీతులఁజేఁత యుర్వీజనములుఁ, బౌరులును మీరలునుదొంటిభంగిఁదప్ప
కిమ్మహారాజునెడ వినయమ్ముతోడ, నడచుచుంటయ యెంతయునాకుఁ బ్రియము.

క. జ్ఞాతివధ మట్లు సేసియు, నీతనిఁ గొల్చుటకుఁ గాఁగ నీగృహధర్మో
పేతత్వముఁ బొరసితి [3]భూ, భూతికి మనకు విభుఁ డీప్రభువ మఱవకుఁడీ. 377

వ. అని చెప్పి నిజేచ్ఛ వర్తించి సుఖం బుండువారుగా వినయంబుతో ధృతరాష్ట్ర
గాంధారుల నగరిలోని కనిచి పౌరులను జానపదులను బోవం బనిచి సగౌర
వంబుగాఁ గృపాచార్య నిజనివాసంబున కరుంగ వీడ్కొలిపి యువరాజపదం
బున భీమసేను నిలిపి కర్తవ్యవిచారంబునకుఁ దదీయనిశ్చయంబునకును సంధివి
గ్రహాదిపాడ్గుణ్యచింతనంబునకును విదురునిం బ్రియవచనపూర్వకంబుగా ని
యోగించి వలయుపనులు వెనుక ముంద రరసి యెఱిఁగించుటకును నాయవ్య
యంబు లెఱిఁగించుటకును సంజయుంజొనిపి సేనలకొలందులను గనుంగొనుటకు
భృత్యులకు జీవితంబులువెట్టుటకుఁ గర్మకలాపంబులు సేయించుటకు నకులునాజ్ఞా

---

1 సహాసుఖాసీనఁ. 2 నిట్టలపుగుణం. 3 నీ,భూతికి.

పించి దర్పితుల మర్దించుటకుఁ బరచక్రంబు లాక్రమించుటకు నర్జును నిర్దేశించి బ్రాహ్మణకార్యంబులకు శ్రౌతస్మార్తకృత్యసమనుష్ఠానంబునకు ధౌమ్యుం జాలించి సహదేవుంజూచి నీవు మదీయగోపనపరుండవై సర్వావస్థలయందును మత్సమీపంబున నిల్చునది యని పలికి మఱియుం గరణీయంబు లగునధికారంబుల నెల్లను [1]గల్పించి వారలమీఁదన పెట్టి యుయుత్సుం గనుంగొని విదుర సంజయుల నాలోకించి మీర లనుదినంబును నవధానంబు గలిగి రాచవారియోగక్షేమంబు లే నె ట్లట్ల నిర్వహింపవలయుఁ బురజనంబులభూజనంబులకర్జంబులు రాచవారి కెఱిఁగించి పంచినట్లు నడపం గలవార లని యప్పగించి యభ్యంతర మందిరంబునకు విజయంచేయు మని కుంతీదేవినిం బాంచాలీసహితంబుగాఁ బుచ్చి. 378

తే. ప్రేమసంప్రీతివినయమిశ్రితవిలోక,నంబు గృష్ణునిముఖకమలంబునందు
మాసరం బగువికసనమధువునకు మ,ధువ్రతం బయి నిగుడ నాసువ్రతుండు. 379

వ. అమ్మహాత్ముని సాత్యకిసహితంబుగా వీడుపట్టున కనుప ననుజన్ముల ననిచి యుచిత వర్తనంబున నుండి పదంపడి భండనంబునం జచ్చినవారిం జిత్తంబున నిరూపించి తోడంగి. 380

తే. బ్రాహ్మణానుజ్ఞతోఁ గూడ బంధుజనుల, కందఱకు వేఱు వేఱ మహావిభూతి
వెలయునంచితశ్రాద్ధక్రియలుసభక్తి,కముగ రత్న హేమాదిదానములు మెఱయ. 381

వ. అనుష్ఠించి ద్రోణాచార్య ద్రుపదతద్బంధువిరాటతదీయజ్ఞాతులకును బ్రత్యేకంబ కర్ణాభిమన్యుప్రభృతుల కెట్లట్ల సర్వదక్షిణాసామగ్రి వెలయం బరలోకక్రియలు నిర్వర్తింపం జేసి దుర్యోధనాదులకు నంతకంటె విభవం బెసంగ ధృతరాష్ట్రం డ్రౌర్ధ్వదైహికవిధు లాచరించునట్లుగా నొనర్చి తా నెఱిఁగినవార లెల్ల లగ్గు సేయుటకుఁ దగుబంధులు లేనివసుంధరాధిపుల నెల్ల నుద్దేశించి యంచితదానం బులతోఁ జేయ ధౌమ్యం బనిచె మఱియును. 382

క. [2]చలివందిరులును సత్త్రం,బులుఁ బెట్టించెను దటాకములు దేవగృహా
స్థులుఁ గల్పించెను బంధుజ,నులకు సుగతి యగుటకై వినుతభంగి నృపా. 383

క. లోకమునఁ గలుగుభూసుర, లోకమునకు నెల్ల గోవులుం బసిఁడియు నా
నాకల్పంబులు బంధుల, కై కోటివిధముల నిచ్చె నతులితభక్తిన్. 384

వ. ఇట్లు సకలబాంధవసుహృజ్జనంబులకుం బారలౌకిక్రియలు నేసి యనృణత్వం బున వెలింగి జగంబులచేతం బొగడు పడసి కృతకృత్యతం బొందె నివ్విధంబున బ్రాప్తసామ్రాజ్యం డయిన పాండవాగ్రజుం డొక్కసమయోచితావసరంబున గోవిందున కభిముఖుం డయి వినయంబునం గేలు మొగిచి. 385

---

1 గలాపించి వీరలు వీరలని వారివారిమీఁదను (వారలమీఁదన) పెట్టియుండక యుయుత్సునిం గనుంగొని నీవును నిర్వహింపు మని పనిచి. 2 సలివిందిళ్లులు; సలిపాఁవిరులు.

ధర్మజుఁడు శ్రీకృష్ణు నుచితవచనంబుల స్తుతియించుట.

తే. అమల భవదీయసుప్రసాదమునఁజేసి పితృపితామహక్రమయోగ్యపీఠ మైన
వినుతసామ్రాజ్యమున కేను విభుఁడనై కృ, తార్థతానందపూర్ణుండనైతిఁగృష్ణ.
వ. అని మఱియును. 387

క. ఖేవలు మఱఁదులు ననుచును, నీవు కృపాతిశయ మెలఁగ నెమ్మది మమ్ముం
గావను బ్రోవను దలఁచి ర,మావర కలిపికొని తిరిగి [1]మన్నించుటలన్. 388

వ. తేఁకువ లేక మెలంగితిమి గాక భవదీయమహానుభావం బున్నరీ తెఱుంగను
ధగం గొనియాడను నే మెంతటివార మని పలికి వెండియు. 389

క. ఆదిమపురుషుఁడ వగుటను, వేదంబులు సెప్పు నవియు వెఱచుఁ బలుకఁ [2]గా
నీదృక్పథికారుఁ డని దా,మోదర నీపెం పెఱుంగ నొరుల కలవియే. 390

క. దురితములఁ జెఱుప శుభములఁ, బెరిఁగింపం జాలునట్టిపేళ్లులు నీకుం
బురుషోత్తమ కడుఁ బెక్కవి, పరమార్థద్యోతకములు భావింపంగన్. 391

తే. ప్రయతు లగుసద్ద్విజులు వానిఁ బరమభ క్తి
యుక్తి నెపుడుఁ బఠించుచు భుక్తిముక్తి
దాయి వగునిన్ను సతతంబుఁ దలఁచుచును న
మస్కృతులు సేసి యవ్యయమహిమఁ గంద్రు. 392

వ. అని విష్ణు విశ్వాత్మజిష్ణు శర్వహంస దామోదర శంభుప్రముఖంబు లగుప్రభూత
నామంబులం బ్రస్తుతించినఁ బ్రీతుం డై పుష్కరాక్షుండు పుష్కలం బైనవా
గ్విశేషంబున నాధర్మనందను నభినందించెఁ దదనంతరంబ కొల్చి యున్నజనం
బులనిజనివాసంబులకుం బోవం బనిచి యక్కురుసత్తముండు దమ్ములనాలోకించి.

మ. అటవీదేశములందు బాఢబహులాయాసంబులం గంది దు
ర్ఘటమత్స్యశ్వరునేపఁ గుంది బహుసంగ్రామంబులకుం విదిగ్వి
ప్పటునానాస్త్రమహోగ్రశస్త్రచయనిర్భగ్నాంగతం బొంది యు
త్కటదుస్సహఖంబుల మీర లొందితి రభేద్యస్థైర్య లై నాకుఁగాన్. 394

వ. నన్నుం గృతకృత్యుని జేసితిరి కృష్ణప్రసాదలబ్ధం బయినయీజయశోభనంబు
నిజేచ్ఛాకలితసుఖావాప్తిలీల ననుభవించుచు నాత్మప్రియప్రకారంబులవర్తిం
చుచు నవధానంబుతో రాజ్యాంగసప్తకం బరయుం డని చెప్పి యాంబికేయు
ననుజ్ఞతోడ.

సీ. బహురత్న మయఘనప్రాసాదమండపదాసదాసీజనోద్భాసితంబుఁ
దత్తుల్యవైభవతదధికధనధాన్యముఖవస్తుసంచయసుఖకరంబుఁ
గిన్నరవల్లభగృహసమానత్వమహావిభూతిస్ఫురణాంచితంబు
సర్వసంపత్పూర్ణచారువామాక్షీప్రచారసంశోభితస్థలచయంబు

---

1 మరగించుటలన్. 2 నేతాదృక్పథికారుఁ డని.

తే. నైనవాని రాజుని ల్లనిలజునకు, దుస్ననేనుమందిరము పార్థునకు వరుస
తోడ దుర్మర్షణునియును దుర్ముఖునియు, నిండ్లు గవలకు సంప్రీతి నిచ్చె నృపతి.

వ. మఱియు విదురయుయుత్సుసంజయ ధౌమ్యులవదనంబు లాలోకించి మీమీ నికేతనంబులు మీరలు గైకొనుండని నియోగించి పెద్దనగరిలోన ధృతరాష్ట్రుండు మున్నుపన్నుగా వసియించుహర్మ్యంబున నజ్జనపతి (ల్ల) నునిచె నిప్విధంబున గృహంబులు విభజించి యిచ్చి కృష్ణసాత్యకుల సవ్యసాచిసదనంబున నిల్పి నట్లుగా నిర్దేశించి యందఱుం బోవం బనిచి యభ్యంతరమందిరంబున కరిగె నాభీమసేనాదు లమ్మహానీయవాసంబులు నేకొని యందుఁ బ్రభూతాన్నపానాద్యనుభవంబుల సుఖించియుండ నవ్విభుండు నిజేచ్ఛ విహరించె నని యిట్లు ధర్మపుత్రుచరిత్రంబు సెప్పిన విని యబ్బంగిం బ్రౌఢసామ్రాజ్యంబై పాండవాగ్రజుండుపదంపడి యెత్తెరంగున వర్తించె సకలజగద్గురుం డగుకృష్ణుండు మఱి యెట్లుండె నెఱింగింపు మనుటయు. 397

శా. భక్తాంభోరుహబాలసూర్యదనుజప్రధ్వంసనాచార్య సు
వ్యక్తావ్యక్తనిజప్రకార సదయవ్యాపార దాంతిక్షమా
సక్తస్వీకృత నిత్యవేదపరిషత్సంస్తుత్య మాయావిని
ర్ముక్తద్యోతన తార్క్ష్యశాక్వరమహామూర్తిస్ఫురత్కీర్తనా. 398

క. భవదుపనిఖభరనిరాస, [1] ప్రవీణనానాభిధాన పారాశర్య
స్తవనీయగుణనిధాన [2]స, మవబోధనిరంతరావిదాత్మాధీనా. 399

మాలిని. ప్రకృతిపురుషయోగీ భక్తతాత్పర్యరాగీ
సకృపహృదయపద్మా శాంతచిత్తైకసద్మా
వికృతిరహితమూర్తీ విశ్వభూతప్రవర్తీ
సుకృతఫలమయాత్మా సుస్థిరానందవర్ష్మీ. 400

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజితిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందుఁ బ్రథమాశ్వాసము. 401

1 ప్రవణప్రగుణాభిధాన. 2 సమవబోధ నిరంశతావిధాత్మాధీనా(నిరంతరాచ్యుతాత్మాధీనా);

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము, ద్వితీయాశ్వాసము.



శుచితా[1]ధృతికరణక
లాశౌండకటాక్షలీల లౌల్య రహితలో
లా శక్తిత్రయసమయు
క్తాశోభితరూపహేల హరిహరనాథా. 1

ధర్మనందనునిప్రవర్తనము.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు సమధిగతసామ్రా
జ్యుండై ధర్మనందనుండు దేజోవిశేషంబున మహోజ్జ్వలత్వంబునొంది మహీ
సురుల నాశ్రితజనంబుల నర్థులం గృతార్థులం గావించి ధృతరాష్ట్రగాంధారీ
విదురులకు రాజ్యంబు సమర్పించి మీర లింతటికి నొడయుల రేసు మీపనిచిన
పని సేసి పెట్టినయట్లు గుడిచి యుండంగలవాఁడ ననిపలికి నిత్యంబును వారల
యనుమతిగొని భవ్యమార్గంబునం ప్రజలంబాలించుచు వారికిం బూర్వప్రకా
రంబుకంటె నతిశయిల్ల నెల్లవర్తనంబులు సంప్రీతిం జెల్లించుచు విపత్తులైన
సతుల సుమ్మలికంబు వొరయ కుండం గరుణ నరయుచుఁ గృప యుయుత్సుసం
జయులకుం గౌరవామాత్యులకు మన్ననలు సలుపుచుఁ గుంతీదేవికి శుశ్రూ
ష యాచరించుచుఁ బాంచాలికి సౌమనస్యం బాపాదించుచు ధౌమ్యనకు
సగౌరవంబుగా సకలసంపదలు నొసంగి తన్ముఖంబున దేవపితృపూజనంబులు
నతిథితర్పణంబులు వైదేశికవిప్రార్చనంబులు దీనానాథపోషణంబులుం బరమ
సంతోషంబుతో నడపుచుం గృష్ణు నారాధించుచు సమస్తపౌరజనపదకోటుల
మనంబులం ప్రమోదంబు పరిపూర్ణం బగునట్లుగా నివ్విధంబునఁ బ్రవర్తిల్లు
చుండి యొక్కనాఁడు రేపకడ కృష్ణునియున్న సుందరంబునకుం బోయి. 2

ధ్యానాసక్తుఁడైనశ్రీకృష్ణునిం గని ధర్మజుఁడు సంభాషించుట.

సీ. మణిహేమపర్యంకమహితోపవేశ[2]ను సురుచిరాభరణవిస్ఫురితగాత్రుఁ
గౌస్తుభరత్నవికాసివక్షస్థలుఁ బీతకౌశేయ[3]సంవీతమూర్తి

---

1 ధృతి...శాంతకటాక్షలీల...యుక్తాశోభితరూపహేల. 2 సంసురుచిరాభరణ. 3 పంపిహిత్ర.

మేరుతటీగతమేఘసంకాశు నక్షత్రగణావృతగగనసదృశు
నూతనోదితరవిద్యోతితోదయగిరినిభు రుక్మబద్ధేంద్రనీలతుల్యు

ఆ. నమ్మురారిఁ గని కృతాంజలి యై భక్తిఁ, జిత్తవృత్తి గరము జొత్తిలంగ
నంత కంత కాననాంబుజ మలరంగ, నిట్టు లనియెఁ దియ్య మెసక మెసఁగ. 3

తే. కడపితే రాత్రి సులభసౌఖ్యంబుగా మ,నంబు గాఢప్రసన్న మే యంబుజాక్ష.
వైవి యగునీదుబుద్ధికతపునఁ గాఁడె, ధర్మగతిఁ బ్రాభవంబుఁ బొందంగఁగంటి.

వ. త్రిభువనవ్యాప్తవిక్రముండ వగునీకటాక్షంబునకలిమిం గాదే జగత్త్రయసంభా
వనీయుండ నై వెలింగితి ననుచుం జేరంబోయి. 5

క. తనయుచితాలాపమునకు, మనుజేశ్వర మాధవుండు మఱుమాట యొకం
డును బలుకక భవ్యార్థ,నినూఢత నున్నయప్పుడు నరపతి యతనిన్. 6

వ. నిరూపించి యి ట్లనియె. 7

సీ. పంచాత్మకం బైనపవనంబు నిగృహీత మైనది భవదింద్రియములు మనము
నం దాఁగఁబడ్డవి యవియును నదియును బుద్ధియం దొదిఁగించి శుద్ధ మైన
నాలవత్తెరువున లోలతారహితముల్ గాఁగ నిన్నియును సంకలితములుగ
నంచితక్షేత్రజ్ఞునందుఁ గూర్చినవాఁడ వీపరమధ్యాన మేమికతన

తే. నొలసెనొకొ లోకమునకు నొండొక్కవింత, లేకనెమ్మదియున్నది [1]యేకరంబు
విస్మయముఁ బొందె నామది వినఁగ నర్హ, మేని వినిపింపవే నాకు నిత్తెఱంగు.

వ. అని యిట్లు ధర్మనందనుండు నివాతనిశ్చలదీపప్రకారంబున నున్నయప్పరమపు
రుషుం బ్రార్థించి మఱియును. 9

తే. క్షరము నక్షరమును నీవ కర్తయును వి,కర్తయును నీవ యూహ్యంతగతులునీవ
యొక్కఁ డై వెలిఁగెడు పురుషోత్తమాభి, ధానవాచ్య వినమ్రవాత్సల్యకల్య.

వ. ప్రసన్నుండ వగుము నాడెందంబు సందియంబు వాయంజేయవేయని విన్నవిం
చినం బాంచజన్యధరుండు బుద్ధియు మనంబు నింద్రియంబులును గోచరత్వసం
ప్రాప్తంబులు గావించి కొంచెపునగవున నెమ్మొగం బొప్ప నప్పుడమితోని నా
లోకించి యిట్లనియె. 11

సీ. గంగ యెవ్వనిఁ దనగర్భంబునం [2]దతిశ్లాఘాసమేత యై సంభరించె
భార్గవుం డెవ్వనిఁ బరమశిష్యుఁడు గాఁగఁ బడసి గురుత్వ మెక్కుడుగ నెగడె
నా రామునఁ డెవ్వనితో రాసి యిరువది మూఁడుదినములకు వాఁడి దఱిఁగెఁ
గాశీశుకన్యలు గారణంబుగఁ బోరి యెవ్వని కోడి రనేకనృపులు

తే. వేదములు నాలుగును ధనుర్వేదమును మ
హాస్త్రములుఁ జెంది యెవ్వనియందు వెలిఁగె
నట్టిభీష్ముండు నన్నిప్పు డాత్మఁ దలఁచు

---

1 ఏకతంబు. 2 దిడి శ్లాఘా... శిష్యునిఁ గాఁగ ...డెవనితోఁ బోరాడి యిరువది

చునికిఁ దద్గత మయ్యె నామనము నధిప. 12

క. అనఁబడు శమించుచాడ్పున, [1]ననఘు యతం డుపరమోన్ముఖాత్ముం డై తా
నను దలఁచె నింద్రియంబులు, మనమునఁ దగ నిగ్రహించి మహితసమాధిన్.

క. శరతల్పగతుం డతఁ డే, శరణంబుగ నాశ్రయించి సద్భావవ్యా
ప్తిరతుం డగుటను విను త,త్పరత నతనియందు నాదుభావం బెలసెన్. 14

వ ఇది మదీయధ్యానంబు తెఱుం గమ్మహాత్ముండు వసిష్ఠశిష్యుండు భూతభవిష్యద్వ
ర్తమానవేది సర్వవిద్యాధారభూతుం డాతం డస్తమించిన ధాత్రి యస్తమితసు
ధాగభస్తి యగురాత్రియుంబోలె నగు సకలజ్ఞానంబులు ననాశ్రయంబు లై
పోనుంగుపడుం గావున నీ వతని పాలికిం బోయి నీయడుగం దలంచినయఖిలధ
ర్మంబులు నడిగి చెప్పించుకొని నిశ్శేషనిరస్తసంశయుండవు గా వలయు నని
యానతిచ్చిన నమ్మానవపతి గద్గదకంఠుం డగుచు నావైకుంఠున కిట్లనియె. 15

ఉ. శంతనుసూనుగౌరవము సర్వము మున్నును వింటి విప్రు ల
త్యంతము వేడ్కఁ జెప్ప నతఁ డట్టిఁడ యాతని నీవు మున్నుగా
నెంతయు భక్తిఁ గాంచుటకు నేమదిఁ గోరెద నమ్మహాత్ముఁడున్
సంతస మందు నీ దయినసన్నిధిఁ గాంచిన భక్తవత్సలా. 16

వ. ఉత్తరాయణంబు వేచికొనియున్న యన్నరోత్తముండు బ్రహ్మమయనిధి యయిన
నీసందర్శనంబుగోరు నామీఁదియనుగ్రహంబునను నతనియెడం గలుగుపరిగ్ర
హంబునను దేవా నీవిట్లు సేయవలయు ననుటయు నద్దేవకీనందనుండు సమీప
గతుం డగుసాత్యకిం గనుంగొని రథంబు సమకట్టు మని దారుకునకుం జెప్పుము
భీమార్జున నకుల సహదేవులను గృపయుయుత్సు సంజయులను రావింపు మని
న నతం డట్ల చేసె దారుకుండునుం దేరాయితంబు గావించె. 17

క. అది రత్నరుచులఁ జెల్లున, నుదితార్కునిఁ బోలి వెలుఁగు చుండెను జవసం
పదుదీర్ణసత్త్వసారా, స్పదసుగ్రీవాదిరథ్య సంశోభితమై. 18

వ ఆసమయంబున నక్కడం బారాశర్య నారద దేవల దేవస్థాను వాత్స్యదేవరాత
ప్రభృతిపరమమునీంద్రపరివేష్టనంబు గలిగి గాంగేయుండు గ్రహగణపరివృతుం
డైనచంద్రుండునుంబోలెఁ దల్పీభూతశాతశరశతంబులచేత శోభిల్లి సందర్శ
నీయగభస్తివితానుం డగునస్తమయసమయభానుం గ్రేణిచేయుచుఁ గృష్ణుం
జిత్తంబున నిరతిశయనిష్ఠ నిలిపికొని యుండి చేతులు మొగిడ్చి సుపుష్టస్వరం
బున నిట్లని స్తుతియించె. 19

భీష్ముఁడు శ్రీకృష్ణుని భక్తియుక్తుం డై స్తుతించుట.

సీ. శుచియును హంసుండు శుచిషత్తుఁ బరమేష్ఠియును నగుభవ్యుఁ గొలుతు

1, ననఘా యాతఁడు పరోన్ముఖాత్ముండై.

మునులును సురలు నెవ్వనియున్న రూ పెఱుం
గరు సర్వవిదుని నప్పురుషుఁ గొలుతు
శ్రుతులు నెప్పుఁగ మహామతులు దుస్తిఖౌషధం
బుగ నెఱిఁగెడుపుణ్యమూ ర్తిఁ గొలుతు
లోపంబు లెల్లఁ గల్గుట నిల్చు [1]టొదుఁగుట
తనయంద యగుమహా త్తరునిఁ గొలుతుఁ
తే. బఱి రత్నచయంబుఁ బుష్పవ్రజంబుఁ, బంజరము త్రాడునార యుపాశ్రయముగ
నుండుచాడ్పున విశ్వంబు నుండుటకు సు,ఖాస్పదంబగుపుండరీకాక్షుఁగొలుతు.
ఆ. హరి సహస్రశీర్షుఁ బరము సహస్రాక్షుఁ, వేదమయు సహస్రపాదు నలఁతు
లైనవారికంటె నలఁతి పెద్దలకును, జాలఁ బెద్ద యగుదయాళుఁ గొలుతు. 21
క. అమృతమయు బుగ్యజుస్సా, మములయుపనిషద్వచస్సమాజములకు వా
చ్య మయినపురుషోత్తము ని,క్కము రూపగువాని భక్తిగమ్యుఁ దలంతున్. 22
ఆ. అరణి నగ్ని యొడముకరణి దేవకియందు, విప్రకర్మయజ్ఞ వేదగుప్తి
కై జనించె నెవ్వఁ డవ్వసుదేవనం, దను భజింతు నేకతానిరూఢి. 23
తే. ఒకఁడు పండ్రెండు మూర్తులై యుండునట్లు,గా హిరణ్యవర్ణం బగుగర్భ మదితి
దాల్చియె వ్వానిఁ గనియె ద్వైత్యఘ్ను నట్టి, దేవసూర్యాత్మకునిఁ బ్రణుతింతువిష్ణు.
క. సురపిత్రకోట్లుం బూర్వ, పరపక్షదినముల నమృతపానప్రీతిం
బొరయం జేయుచు వెలిఁగెడు, హరి సోమాత్మకునిఁ గొల్తు నాత్రేశ్వరునిన్. 25
తే. విశ్వసృజు లనుమునులచే వితత మగుస, హస్రవత్సరకలితమహాధ్వరమునఁ
గశ్యపబ్రహ్మ యెవ్వానిఁ గనియెఁ గనక, పటుఁ దార్క్ష్యాత్మఁ దలఁతునప్పద్మనాభు.
క. సువ్యక్తక్షేత్రంబున, నవ్యక్తాకృతినిరూఢి నాసీనుం డై
భవ్యత [2]నుండెడు క్షేత్రా, త్మవ్యపదిష్టుఁ బ్రణుతింతు దామోదరునిన్. 27
క. ప్రకృతివికృతు లనుపోడశ, వికారముల బెరసి ప్రకృతివికృతిత్వము లొం
దక యుండఁ గాంతు రెవ్వని, సకలమునులుఁ దలఁతు నట్టిసాంఖ్యాత్మహరిన్.
క. అంతశ్చరమాయతములు, శాంతములుగఁ జేసి యనలసత్వము శమముక్
దాంతియుఁ గలజనములు గను, నంతర్వాతుఁ గొలుతు జలశయను యోగాత్మున్.
క. [3]ఉపరమమును బ్రాపించిన, యపుణ్యపుణ్యములు గలుగునతిశాంతులు భ
వ్యపుగతిఁ బొందెడునానం, దపురూపుని విష్ణుఁ దలఁచెదను మోక్షాత్మున్ 30
తే. చరణనాభిశీర్షంబులు ధరయు నంత, రిక్షమును దివమును జగచ్ఛ్రోత్రఘ్రి
దిశలు దృఙ్ముఖశ్రోత్రముల్ దీప్తు లెమ్మ,హాంగునకు నట్టిహరిని లోకాత్ముఁదలఁతు.
క. భూతముల మ్రింగి లోక, వ్రాతము జలమయముఁ జేసి వశ్యాత్మత ని

---

1 టడఁగుట. 2 నొందెడు. 3 ఆపరభవముఁ బ్రాపించిన, నపుణ్యపుణ్యములు దలఁగు నతి శాంతులు.

ద్రాతిశయంబున బాలుం, డై తేలెడువానిఁ దలఁతు హరి మాయాత్మున్. 32

తే. అంబుదంబులు గేశంబులందు నదులు, సర్వతనుసంధులందును జలధు లుదర
దేశమునయందు నున్నట్టిదేవదేవుఁ, గొలుతుఁ దోయాత్మ దేవకికొడుకుఁగృష్ణు.

తే. వదన బాహూరుపదము లెవ్వాఁడు విప్ర, రాజవైశ్యశూద్రులకు సంప్రభవదేశ
ములుగ వెలుఁగొందునమ్మహామూర్తి విభవ, దీప్తు వర్ణాత్మకునిఁ బ్రణుతింతు విష్ణు.

క. మాసత్ర్వయనాబ్దమయో, ద్భాసితరూపుఁ డయి సృష్టిఁ బ్రళయంబుఁ దగం
జేసి పాలు పారుశౌరి ను, పాసింతును యోగిభోగ్యబలుఁ గాలాత్మున్. 35

క. మునిదివిజాదికలోకము, లనంతుఁ డన జగతి కెల్ల నాధారం బై
పెను పొందెఁ శేషాత్ముని, వినుతింతుఁ విష్ణుభక్తివిభవవిధాయిన్. 36

క. ఆదిత్యమరుద్వసురు, ద్రాదిదివిజగణము లెల్ల నవయవరూపో
ద్భాదకలితు లెవ్వానికి, నాదేవుని సంస్తుతింతు హరి దేవాత్మున్. 37

క. సర్వమునందును దానుఁ, సర్వముఁ దనయందు నుండు సంచారంబుఁ
సర్వమునకుఁ దనవలనన, సర్వాత్మకు నట్టివృష్ణిసత్తముఁ దలఁతున్. 38

క. మీ నయి తా నతలగతం, బై ననిగమచయమునుఁ దెచ్చి యజునకు నొసఁగం
గా నేర్చినసుమనస్సు, [1]మ్లానితవిగ్రహు భజింతు మత్స్యాత్మ హరిన్. 39

క. అమృతమథనమున మంథన, గము లీలోద్ధరణ కేలిఁ గైకొని సురసం
ఘమునకుఁ బ్రియమొనరించిన, యమేయుఁ గూర్మాత్మనంబుజాక్షుం గొలుతున్.

క. వారాహరూపమునఁ బెం, పారినతనదంష్ట్ర నొకట నవని సగిరికాం
తారంబుగ నెత్తినయా, శౌరిం గ్రోడాత్మఁ దలఁతు సమ్యగ్భక్తిన్. 41

ఆ. నారసింహవపురుదారభావమునొంది, ఘను హిరణ్యకశిపు [2]ఖరనఖముల
ప్రచ్చి దీప్తమూర్తి వఱలునృసింహాత్మ, నాత్మభవుని భక్తినాశ్రయింతు. 42

క. వామనరూపంబున ను, ద్దామబలుఁ బలి నడంచి త్రైలోక్యాతి
క్రామితఁ జేర్చినయద్భుత, ధామున్ గ్రాంతాత్మఁ దలఁతు దామోదరునిన్. 43

ఆ. పరశురాముఁ డనఁగ భవ్యుండు జమదగ్ని, కుద్భవించి యిరువదొక్కమాఱు
మనుజపతుల నెల్లఁ దునిమినక్రోధాత్మ, నధికభక్తి శార్ఙి నాశ్రయింతు. 44

క. క్షత్రాత్మఁ గొలుతు దశరథ, పుత్రుఁ శ్రీరాముఁ డనఁగఁ బొలిచినదేవున్
శత్రుభయదు రావణు నొక, మాత్రం దునుమాడినట్టిమధుసూదనునిన్. 45

క. హలముసలధరునిఁ గరుణా, నిలయహృదయు రాము రౌహిణేయు సితాంగున్
జలదనిభాంబరుఁని శుచిం, దలఁతును గోవిందు శౌర్యధను భోగాత్మున్. 46

మ. యదువంశంబున వాసుదేవుఁ డనఁ గ్రీడార్థంబు జన్మించి దు
ర్మదదైత్యావలిఁ గూల్చిపార్థనకు సారథ్యంబు త్రైలోక్యస
మ్మద మారంగ నొనర్చి దేవమునిసమ్మానోద్ధృతిఁ భూభరం

---

1 మ్లాననతత్పరు. 1 గరనఖముల. 3 నీశుం. 4 సమ్మానోద్ధతిఁ.

బు దొలంగించినచక్రి నంబురుహానాభుం గొల్తుఁ గృష్ణాత్మునిన్. 47

క. కలకాలచలితధర్మము, నిలుపం గలయట్టివిష్ణునిం గలాఁ కృత్తుం
దలఁతుఁ దురగవాహను మ్లేచ్ఛుల నెల్లం గీటడంచు శుభచారిత్రున్. 48

ఆ. క్షరము లైనభూతసంఘుంబులం దెల్ల, నక్షరస్వరూపుఁ డై వెలుంగు
సకలబుద్ధివృత్తి సాక్షి సాక్షాత్తు న,స్పందబోధఘను ముకుందుఁ దలఁతు. 49

సీ. పరమేశ పుణ్య సుబ్రహ్మణ్య భక్తవత్సల మహాదేవ [1]విశ్వప్రకాశ
కరణ హృషీకేశ వరద నారాయణ రాజీవనయన హిరణ్యనాభ
యఖిలలోకనమస్కృతాంఘ్రిసరోరుహ యజ్ఞాంగ యచ్యుత యమృతరూప
నీకు మ్రొక్కెదఁ గరుణింపవే యతసీకుసుమవర్ణపీతాంబరము ధరించి

ఆ. యున్న నిన్ను నెవ్వ రుల్లంబులందుఁ ద,లంతు రట్టివారలకు భయంబు
గలుగ దెందు నేమికార్యంబులం దెల్ల, వినుతమంగళాయతనమ వగుట. 50

క. మంగళము విష్ణు డేవుఁడు, మంగళ మెమ్మేఁ దలంప మధురిపుఁ డుదయ
స్మంగళ మంభోజాక్షుఁడు, మంగళ మఖిలము విహంగమధ్వజుఁ డరయన్. 51

క. నారాయణపరములు నిజ, మారయ బ్రహ్మంబుఁ బరము నంచితసత్త్వ
ధారతపంబులుఁ గావున, నారాయణపరత వీని నాల్గిటి నిచ్చున్. 52

తే. విష్ణుమయమగ్ని హవియునువిష్ణుమయము,విష్ణుమయముసర్వంబును విశదబుద్ధి
నిట్లగుటఁ గందుఁ గావున నించుకేనిఁ, గల్మషము నాకు లేకున్కి గానవచ్చు.

క. శరణాగతుండ భక్తుఁడఁ, బరమపదవి గోరెదను శుభంబుగ నన్నుం
బరికించి యేది మే ల,య్యురపు దొరకొనంగఁ దలఁపవే కమలాక్షా. 54

తే. తపమునకు విద్యకును జనుస్థాన మైన, జననరహితుని యజ్ఞాత్మ శౌరి వాఙ్మ
యాధ్వరార్చితుఁ జేసితి నాజనార్ద,నుండు మద్భజనమునఁ బ్రీతుండు గాత. 55

క. అని యిట్లతులస్తోత్రం, బున హరిఁ బూజించి గంగపుత్రుఁడు మదిలో
న నమస్కృష్ణాయ యనుచు, [2]వినతశిరస్కుఁడయి మ్రొక్కె విశ్రుతభక్తిన్. 57

వ. అని పలికె నని చెప్పి వైశంపాయనుం డిట్లనియె. 57

క. స్తవరాజం బనఁగ ముని, స్తవనీయం బైనయీవ్యపాకపిభవ్య
స్తవనామృతార్ణవము సం, స్తవనంబున నిచ్చు సుగతి జగతీనాథా. 58

క. వినుఁ జనమేజయభూవర, యనుత్తమం బయినయిమ్మహాస్తవము పఠిం
చిన వినినను వ్రాసిన శ్రీ,యును నాయువుఁ బెంపుఁ బేరు నొసఁగు జనులకున్. 60

వ. అని చెప్పి వైశంపాయనుండు వెండియు నిట్లనియె. 60

తే. అట్లు హరిఁ బ్రస్తుతించి శాంతాత్మవృత్తి,నూర కున్న శాంతనవుని భూరితేజు
నమ్ముకుందునిఁ గీర్తించి రచట నున్న, పరమమునులు గద్గదికతోఁ గురువరేణ్య. 62

వ. అంత నిక్కడ.

---

1 విశ్వప్రకార, శరణు. 2 వినుతించుచు నలరి మ్రొక్కె.

ఉ. ఆదివజాపగాతనయు నంచితభ క్తికిఁ బ్రీతిఁ బొంది దా
మోదయఁ డప్పు డన్నరవరో త్తముచి త్తమునందు సర్వలో
కాదృతదివ్యబోధమహిమాతిశయం బుదయింపఁ జేయుచుం
దా దయతోడ నెజ్జ డిగి ధర్మజుమోమునఁ జూడ్కి పర్వఁగన్. 63

వ. భీష్మపాలికిం బోదము ర మ్మని పలికి కృతపరికరబద్ధుం డై వెడలి రథం బెక్కి సా
త్యకిం దనపిఱందివలనం బెట్టికొనియె ధర్మనందనధనంజయు లొక్కతేరును
మారుతినకులసహదేవు లొక్కయరదంబును గృపయుయుత్సుసంజయు లొక్క
స్యందనంబును; నెక్కి తదీయంబు లగునేమినినాదంబులు దిక్కులం బిక్కటిల్ల
నుచితపరివారపరివృతు లై నడచి ర ట్లరిగి యస్థికేశబహులంబును బహుదీప్త
[1]కుంభఖండనరకపాలపాళీనిబిడంబును నై ప్రేతపత్యనుభూతోజ్ఝితం బైన
యూపానభూభాగంబు ననుకరించుకురుక్షేత్రంబు దటీయుసమయంబున న
య్యంబుజాక్షుండు పాండవాగ్రజుతోడ. 64

తే. దూరమున నైదుమడువులుదోఁచుచున్న, యవినరేశ్వరమునువీనియందుఁగాదె
పరశురాముండు నేసెఁ దర్పణమునృపుల, రక్తమున భూరితరపితృభక్తివెలయ.

మ. ఖ్యాతి నెందుం జరియించి భూపతుల నిశ్శేషంబుగా నేకవిం
శతివారంబులు ద్రుంచి యాతఁడు దుర్దాంతత్వముం బొందె సు
ప్రతుఁడై నావుడు నమ్మహీశుఁ డతఁ డీక్రౌర్యంబు సేయంగ నే
ల తొడంగెఁ నృపు లెట్లు గల్గి రిలయెల్లం గైకొనం గ్రమ్మఱన్. 66

వ. అనుటయు నచ్యుతుండు సప్పరశురాముజన్మప్రపంచంబునుఁదదీయక్రోధకారణం
బును నృపలోకమారణంబును భూపాలవంశపునస్సంభవప్రకారంబునుమునుల
వలన వినినచొప్పునం జెప్పెద నని యజ్జనపతి కి ట్లనియె. 67

శ్రీకృష్ణుఁడు ధర్మజునకుఁ బరశురాముని చరిత్రంబు సెప్పుట.

సీ. కలఁడు జహ్నుం డనఁగాఁ దొల్లియొకమహీపతియజహ్నుండుదత్సుతుఁడు వాని
కుదయించెఁ బల్లవుం డుర్వీశ యాతనికొడుకు తపోనిష్ఠఁ గుశికుఁ డింద్రు
మెచ్చించి జగములమేటి నాఁ దగుపుత్త్రు వేఁడిన దాన నవ్విభున కుద్భ
వమ్మయి కౌశికుఁ డిమ్మహి గాధినామమ్మునఁ బరఁగె నమ్మనుజవిభుఁడు

తే. సత్యవతి యగుతనకన్య సంప్రమోద, మున ఋచీకున కిచ్చె నమ్మని సుకర్మ
నిరతి సంతానవాంఛమైఁ జరుయుగంబుఁ, దనకుమామకున్నై కల్పితముగఁ జేసి.

వ. ఆభృగునందనుం డచ్చరువులు నిజభార్యముందట నిడి క్షత్త్రియాజేయుం
డును క్షత్త్రియసూదనుండును నగుక్షత్త్రియోత్తముం డిచ్చరువున జన్మించు
దీని మీతల్లికి నిమ్ము తపోధృతిశమంబుల నుత్కృష్టుం డగుద్విజశ్రేష్ఠుండు దీని
వలనం బుట్టు నిది నీవుపయోగింపు మని వాని నేర్పరించి భవజ్జననీజనకు లిప్పుడ

---

1 కుంభతురగాంగరథావయవనవరత్నకనకమయభూషణగణఖండ.

వచ్చెద రని చెప్పి నదీస్నానార్థి యయి యరిగెం దదనంతరంబ తదాశ్రమం
బునకుం దీర్థయాత్రాపరుం డయి గాధి గృహిణీసహితంబుగాఁజను దెంచిన సత్య
వతియు నిజభర్తగావించిన చరుద్వయంబు మాతకుం జూపి తత్ప్రభావభేదం
బుపన్యసించినం బ్రీత యై యద్దేవి పరమపావనస్నానంబాచరించి చరువుపయో
గించునప్పు డజ్ఞానంబునం దనచరువు కూఁతునకిచ్చి కూఁతుచరువు దానుపయో
గించె నయ్యవతియుం దలంపులేమి నాలేమయిచ్చినభంగినకుడిచె నంత భార్గవుం
డు వచ్చి పత్నిం జూచి దివ్యబోధంబున నెఱింగి క్షత్రియాంతకరంబగు గర్భం
బుధరియించినదాన వనవుడు నత్తరుణియుఁ దత్పాదంబులకుం బ్రణతయై మీరి
ట్లాన తీఁ దగునె యని వడవడ వడంకుచుఁ గేలుమొగిచి నిలిచిన నత్తపోధనుం
డత్తెఱవతో నత్తెఱంగు నాతలంపున వచ్చినది గాదు భవన్మాతృబుద్ధిహానిం జేసి
చరువ్యత్యాసంబున నయ్యె నీకుఁ గ్రూరకర్ముండును మహాబలుండును నగు
పుత్రుం డుద్భవించు నాయమకు బ్రహ్మభూతుండును దపోధనుండును నగువాఁ
డుదయించు నేను దపంబున విశ్వబ్రహ్మంబు నచ్చరువున నావహించినవాఁడ
నని పలుకుటయు. 69

క. అమ్మున్ముగ్ధ యతని కిట్లను, నిమ్మూఁడుజగములు మీర లితరంబులుగాఁ
[1]గ్రమ్మనఁ జేయఁగఁ జాలుదు, రెమ్మెయి నైనఁ గృప సేయరే నామీఁదన్. 70

వ. క్రూరుం డగుకొడుకుం గనుట కోర్వననుటయు ననుగ్రహాతిశయంబున నమ్మహా
ముని యవ్విశేషంబు నాపుత్రునకు లే కుండెడుఁ బౌత్రునియం దావహిల్లెడు
నీ కెట్లు ప్రియం బట్లకాఁ గలయది యనియె నట్ల యత్తన్వి తపోనిరతుండును
దాంతుండును శాంతుండును నైనజమదగ్నిం గనియె బ్రహ్మర్షిసదృశుం డగు
విశ్వామిత్రుని గాధిపత్ని గాంచె. 71

క. జమదగ్ని సర్వవిద్యా, సమేతుఁడు నుదారగుణుఁడుఁ జాపాగమవే
దిమతియు నగురాముని గాం,చె మహీపతిహాననశీలు శిఖినిభమూర్తిన్. 72

వ. అక్కాలంబునందు హైహయవంశవరుండు. 73

ఉ. దుర్జయవిక్రమోజ్జ్వలుఁడు దోషవివర్జితబుద్ధి కార్తవీ
ర్యార్జునుఁ డేడుదీవులు న యాన్వితశూరత నేలు చుండు ధ
ర్మార్జనలోలబుద్ధియు మహాస్త్రబలంబు సహస్రబాహుతా
సూర్యార్జనమున్ వెలుంగఁగ నృపుల్ దనయాజ్ఞఁ దలక్ వహింపఁగన్. 74

క. ఆరాజు నగ్నిదేవుఁడు, గారవమున నడుగ నతఁడు గడుఁ బెంపున నా
హారముగ నిచ్చె గిరినగ, రారణ్యగ్రామఖర్వటాదు లతనికిన్. 75

వ. ఇచ్చిన నగ్నిదేవుం డాహారంబుగాఁ [2]గొనుతరువాత మిత్రావరుణనందనునాశ్ర
మకాననం బతండు లేనిసమయంబున [3]సమసిన నమ్మహాత్ముం డెఱింగి వచ్చి

---

1 గ్రమ్మఱఁ. 2 గొనుతఱి మిత్రా. 3 సమయించిన.

యాసర్వభక్షకునకు రక్షణం బొచరించుచు వర్తించు కార్తవీర్యునిం గని కనలి నీవు మదీయతపోవనంబు పరిహరింపక గహనసామాన్యబుద్ధిం గాల్చితి నీ బాహులు రాముండు నఱకువాఁడని శాపంబిచ్చె సహస్రబాహుండును దానికి విషాదంబునొంది యధికతాత్పర్యంబుతో ధర్మకార్యంబుల నడపు చుండె. 76

క. శాపము గారణముగ నా,భూపతి కవినీతు లైనపుత్రులు సబలా
టోపాత్తులు పలువురు సిం,హోపములు జనించి ధాత్రి నుద్భటవృత్తిన్. 77

వ. ఎందునుం జరియించువా రొక్కనాఁడు జమదగ్నియాశ్రమంబునకుం బోయి యతండునుం జామదగ్న్యుండును నయ్యెడ లేకుండ హోమధేనువును వత్సం బునుం దమమందిరంబునకుం గొని వచ్చి రిట్లు దెచ్చుట సహస్రబాహుం డెఱుంగండు. 78

క. అట రాముఁ డెఱిఁగి పరమో,ద్భట మగుకోపమునఁ జాపపరశుముఖమహో
త్కటశస్త్రాస్త్రంబులతోఁ, బటుగతి వచ్చెను సహస్ర బాహునిమీఁదన్. 79

పరశురాముఁడు గార్తవీర్యార్జునిఁ జంపుట.

ఆ. వచ్చి ముట్టి కయ్య మిచ్చిన నవ్విభు, నొంచి బాహువనముఁ జంచదుగ్ర
పరశుఘోరధారపాల్ నేసి పోయి ని,జేచ్ఛ నుండె మేదినీశవర్య. 80

చ. అతఁడు సమిత్కుశాభిహరణార్థము గానకు నేఁగి యుండఁగా
నతికుపితాత్ము లై కడఁగి యర్జునసూనులు వోయి ముట్టి త
త్పితృశిరముఁ వేసం దునిమి ప్రీతిమెయిం జనుదెంచి రమ్మహో
ద్ధతుఁ డట వచ్చి వారిచరితం బెఱిఁగెం దమతల్లి నెప్పుఁగన్. 81

వ. అ ల్లెఱింగి. 82

శా. రాముం డుద్ధతరోషపావకశిఖాప్రస్ఫీతుఁ డై తుగ్రుద్ధ
భూమీశాలిఁ గుఠారధార నని విస్ఫూర్జద్ధతిఁ హైహయ
స్తోమం బాదిగఁ జొచ్చి రాజకులముం దున్మాడి చేసెఁ సము
ద్దామక్రీడను రౌద్ర మొప్ప నిల రక్తస్యందసంసిక్తఁ గన్. 83

వ. ఇట్లు సేసి పరమకృపావిష్టహృదయుం డై తపోవనంబునకుం జనియెఁ బదం పడి బహువత్సరంబులు సనిన విశ్వామిత్రపౌత్రుం డైనపరావసువసురాజు దు ర్వినీతుం డై గర్వోద్రేకంబునం బరశురాము నధిక్షేపించి రాజులకు వెఱచి డాఁగి యున్నవాఁడ వని విశిష్టజనసన్నిధిం బలికి బాలవృద్ధభావంబున నుపే క్షితు లై యతనిచేత ముస్సు చావక యున్నప్రతర్దనాదుల నుగ్గడించి. 84

ఆ. నృపులు గారె వారు నీవు మిథ్యాప్రతి, జ్ఞాభిమాని వనుఁడు నతఁడు మగుడ
రోష మెత్తి కడఁగి క్రూరత నాబాల, వృద్ధముగ నరేంద్రవితతి నఱకె. 85

వ. గర్భంబులనున్న యర్భకులను మఱియు వివిధప్రకారంబులఁబోరం దప్పి పోయి పుడమి యేలురాజులం గాలాంతరంబుల వెదకి వెదకి వధియించె నిట్లేరువడిరయి

క్రమాలు నేల నిఃక్షత్రంబుఁ గావించి యశ్వమేధయాగంబు సేసి దక్షిణగా
నీక్షితి యంతయుం గశ్యపున కిచ్చుఁ బదంపడి యమ్మునిం యాజామదగ్న్యతో
ని ట్లనియె. 86

తే. అశ్వమేధయాగంబున నవనియెల్ల, నాకు దక్షిణగా నిచ్చినాఁడ వింక
నాధిపత్యంబు నీకు లే దరుగు దక్షి,ణాబ్ధిపారదేశమునకు ననఘచరిత. 87

వ. అని పలికి యెండేని నేమేనియుండెఱంగున శేషించిన[1] రాజపించంబునకుని శ్మేష
త్వంబు వాటిల్ల కుండం బరిహరించుబుద్ధిం బలికిన నప్పురుషసింహుండు నట్లకా
క యని పోవ నతనివలనివెఱపున నవ్వలనిసముద్రుండు శూర్పాకారప్రదేశంబు
చెరయం గొంతదేశం బతనికి విహారస్థానంబుగావించె నివ్విధంబునం గశ్యపము
నీంద్రుండు పరిగ్రహించి భూమి భూసురప్రకరంబుల కిచ్చి తపోవనంబున కరిగె
భూమియు నతనిపేరఁ గాశ్యపి యన నెగడెఁ గొండొకకాలంబునకు వైశ్యశూ
ద్రప్రముఖులు దర్పితు లై వివిధప్రకారంబుల విప్రదారధనధాన్యాదు లపహా
రింపం దొడంగిరి. 88

సీ. పదపడి విప్రులు పథను దప్పి వధంబు మద్యపానంబు సన్మార్గవర్తు
లైనసాధులధన మపహరించుటయును మొదలు గాఁగ నకృత్యములకుఁజొచ్చి
రధ్వరాదికసత్క్రియల్ ప్రవర్తింపక తెక్కలి బంది యేదిక్కులందుఁ
దఱు చయ్యె నిమ్మెయి ధర్మంబు సెడి యధర్మంబు వర్తించి యరాజకత్వ
ఆ. దోషజాత మైన దురితబాహుళ్యంబు, గుతిల పెట్ట భూమి యతలమునకుఁ
బోవ నెఱిఁగి కశ్యపుఁడు నిజోరువు నెఱి, గ్రుచ్చి దాపు గాఁగ నిచ్చి యెత్తె.
వ. అది కారణంబుగా ధరణి యుర్వి యనం బ్రసిద్ధి వహించె నయ్యుద్ధరణసమ
యంబునం గాశ్యపి గశ్యపునివేఁడుకొని యుత్తమక్షత్రియులు దండనీతిప్రయో
గంబునంజేసి ధర్మంబు రక్షించి తన్ను సురక్షితం జేయువారు గావరంబు వడ
యుటకై యమ్మహామునితో ని ట్లనియె. 90

భూదేవి గశ్యపునితోఁ బరశురాముని చేఁ జావనిరాజుల జెప్పుట.

క. నాయం దచట నచట రా,మాయతబాహావిభూతి కగపడనిఘనుల్
ధీయుక్తులు గల రన్నర, నాయకులను వినుము పనుపు ననురక్షింపన్. 91

వ. అనిపలికి యద్దేవి దనసురక్షితత్వంబున హైహయులు గొందఱు చావునకుం ద
ప్పుటయుఁ బౌరవాన్వయప్రభవుం డగువిదూరథసుతుండుఋక్షపర్వతంబున
ఋక్షంబులచేత రక్షితుండగుటయు సౌదాసవంశజనితుం డొక్కరుండు పరా
శరసంయమివరునధ్వరకాలంబునం జేరినఁ గారుణ్యాతిశయంబున నమ్మహాత్ముండు
వానిశూద్రప్రవర్తనంబున సర్వకర్మంబులుఁ జేయించుకొని రక్షింప సర్వకర్మం
డనంబరఁగుటయు శిబిమనుమఁడు గోపతియనువాఁడు వనంబున గోవులురక్షిం

1 రాచపీఁచంబునకు; రాజవంశంబునకు.

చిన బ్రవికియునికియుం బ్రతర్దనపుత్రుండు వత్సాభిధానుండు వత్సంబులుగోష్ఠం
బున రక్షణం బాచరింప సంచరించుటయు దివిరథతనయుం డగుదధివాహను
కొడు కంగుండనువాఁడు గంగాకూలంబున గౌతమమునీంద్రునిరక్షఁజేసి నిర్భ
యుండై వర్తిల్లుటయు [1]బృహద్రథకులజాతుండుఁభూరినామధేయుండు గృధ్ర
కూటశై లంబున గోలాంగూలంబులు రక్షించుటవలనఁ గలిగి యుండుటయు
మరుత్తసంతానసంభవులు చతుర్వర్ష వయస్కులగువారు మువ్వురుసముద్రం
డు రక్షకుండై పెనుపం దత్తీరంబునం బెరుఁగుటయుం జెప్పి వా రుత్తమక్షత్రి
యులు వారలు సమ్యక్పరిపాలనంబున నన్నరయువారు గా ననుగ్రహించిన
నచలిత నై యుండెద. 92

క. వారలపెద్దలు నాకై, పోరఁ బరశురాముచేతఁ బొలిసిరి నాకున్
వారి నధిపతులఁ జేయుట, గోరం దగుఁ గాన యిట్లు గోరితి ననఘా. 93

తే. అనిన విని వారి రావించి యమ్మునీంద్రుఁడంతఁ బుత్రుజూచి యాధిపత్యమునకిమ్ము
హాభుజులు దగువారని యవనిఁదగిన, యట్లు విభజించి యభిషేకమాచరించె.

క. ఆనృపులవంశముల నా,నానృపతులు పుట్టి రిట్లు నరవర నృపసం
తానములు పెక్కు గలిగి మ,హీనాథత్వమున వ్రాలె నెందును గలయున్. 95

క. అప్పరసునఁ బెరిఁగినసృపు, లిప్పుడు భారతరణోపహృతు లై పలువుర్
గుప్పలు గొనఁ బడి రనికిం, దప్పినవాఁ డొకఁ డొకండ ధర నంతంతన్. 96

వ. నీ వడిగినపూర్వవృత్తాంతంబు చిత్తాయత్తంబుగా నెఱింగించితి ననవుడు ధర్మ
నందనుండు గోవిందునితోడఁ బరశురాముఁ డింతటివాఁ డగునే కోపంబును
విక్రమాటోపంబును జిత్రంబుగా ధాత్రి నిఃక్షత్రంబునేసెనని పలికి వెండియు,

తే. ధరణియును ఋక్షములుఁ బరాశరుఁడు గోస
మూహములు వత్సములు గౌతముండుఁ గపులుఁ
దోయధియు నింతపుణ్యంబు సేయునే జ
నంబుభాగ్యంబు నభివర్ణనమున కెక్కె. 88

వ. అని యిట్లు సల్లాపంబులు సేయుచు మాధవధర్మజు లరిగి యోఘవతీరంబున
శరతల్పగతుండై గాంగేయుం డున్నెడ కనతిదూరంబున రథావతరణంబుసేసిన
భీమసేనప్రముఖులుం గృపాదులు నరదంబులు డిగ్గి రి ట్లందఱు నంతరంగంబు
లేకాగ్రంబులు సేసికొని చేరంజని సాత్యవతేయప్రభృతిమునీంద్రులకుం బ్రణ
మిల్లి మఱి భీష్మునిగాంచి రట్లు సముచితప్రకారంబునంగనియతనిం బరివేష్టించి
యాసీనులై రప్పుడచ్యుతుం డమ్మహాత్మునాలోకించియిట్లనుచు నతనితోడ.

సీ. నీకు మునోవ్వలె నవ్యాకుల మై యున్న యదియె చిత్తంబు దేహంబుపీడ
ఘనము మనగపీడకంబె నందురు బుధు లొకములక్కా యొడలిలో నున్న నలఁత
సేయు నెమ్మెయి బహుసాయకకీలిత మైనయంగంబునొ వ్వడుగ నేల

---

1 బృహద్రథనామధేయుండు భూరిభూతిపరిష్కృతుండై.

యిట్లు లుండియు నించు కేనియు దుగిఖంబు బొరయమి పిత్రవరస్మార్థిగాదె
ఆ. దేవతలకు నైన నీ వుపదేశింతు, కలిమి లేములకు వికారమొంద
కుండ [1]బోధవృద్ధు లొరులు నిఁ దేర్పంగ, వలవ కునికి నిజ మవార్యతేజ.
క. భూతంబులసంసరణము, భూతభవద్భావికార్యములు గర్భసము
ద్యోతనభంగియు నీయఱ, చేతివి కావె కురువంశశేఖరజన్మా. 101
వ. అని వెండియు. 102
ఉ. రాజకు రాగహీనుఁ డకు రాజితసుందరమూర్తి యట్టి వి
భ్రాజితసంపదున్నతివిభాసితవర్తనుఁ డట్టి కామినీ
రాజిమనోజ్ఞభంగి చతురత్వధనుం డకు బ్రహ్మచర్యదీ
క్షాజితమన్మథుండు నకు జన్మము లిట్టివి యొందుఁ గల్గునే. 103
క. సురలును నసురులు యక్షులు, నురగులు గంధర్వులును మహోద్ధతిఁ బ్రై
సురవడి వచ్చిన నొకఁడవ, పరాజితులఁ జేయు దుగ్రబాహాస్ఫురణన్. 104
చ. దమమును సత్యముం దపము దానము వేదములందుఁ జూపవే
దమునను గల్గునైపుణియు ధర్మవిధిజ్ఞతయుఁ విరోధిభూ
రమణవిమర్దనక్రమవిరాజితశౌర్యము నీకుఁబోలె నై
జము లగువాఁడు వేఱొకఁడు శంతనునందన పుట్టఁ డెన్నఁడున్. 105
క. వేయేల సంభవించునె, సాయకతల్పముననుండి చావఁగ నొల్లక
నాయిచ్చఁగాక యనునరుఁ, డేయుగమునఁ జూడ వినఁగ నెచ్చట నైనన్. 106
తే. వసువులందును బెద్దవు వాసవాది, సురుల మిగులుదు గుణముల ధరణిసుతులు
నెప్పవిందు నీమహిమ నాచిత్తమునను, గందు ననుపమతేజ గంగాతనూజ. 107
వ. అని పలికి పాండవాగ్రజుం జూపి. 108

కృష్ణుఁడు ధర్మజునకు ధర్మము లుపదేశింప భీష్మునియమించుట.

ఉ. నీవు తపోవిశేషమహనీయతఁ జేసి జగంబు లన్నియుఁ
భావమునం గనుంగొని నృపాలమహోత్తర చాలు దీతఁ డ
శ్యావిలచిత్తుఁ డయ్యె సుహృదాప్తమృతిఁ [2]దురటిల్లు నెవ్వగం
బోవఁగఁ ద్రోవు నీ దయిన పుణ్యతమస్ఫుటవాక్యపద్ధతిన్. 109
వ. నాలుగువర్ణంబులకును నాలుగాశ్రమంబులకు నిట్టిట్టివి యర్హంబు లని నాలుగు
వేదంబులం జెప్పినధర్మంబులు నీకు విదితంబులు ప్రవృత్తినివృత్తులును సాంఖ్య
యోగంబులును బురాణేతిహాసంబులు ధర్మశాస్త్రంబులు నవగతంబులు సర్వ
సంశయచ్ఛేదనదక్షుండ వీ వీక్షితిపతి నాదరింపుము శోకమోహగ్రస్తం బగుజ
నంబు నిస్తరింపం జేయుటగదా మిముబోఁటులబుద్ధివిస్తారంబునకు ఫలం బనిన
విని మొగం బించుకయెత్తి కృతాంజలియై గాంగేయుండు గోవిందున కిట్లనియె.

---

1 బోధవృత్తు...నిన్నేర్పంగ. 2 దురపిల్లు.

క. కర్తయును భర్తయును సం, హర్తయు జగములకు నీవ యాశ్రితజనఘూ
ర్తినిరాసనిపుణసం, కీర్తన యోగీశ్వరేశ కృష్ణ వరేణ్యా. 111

వ. అని మఱియు ననేకప్రకారములం బ్రశంసించి నాకు మే లెయ్యది దానిని నీదివ్య
చిత్తంబునం దలంపు మనవుడు నద్దేవుం డి ట్లనియె. 112

తే. అచలభక్తి నిత్యంబు నాయందు నీకుఁ, గలిమిఁ జేసి నీయంతరంగమున నాదు
దివ్యరూపంబు [1]నొలయించితిం బ్రమోద, భాజనం బైతి భీష్మతపస్స్వరూప. 114

వ. మేలు వేఱ తలంప నేల యని వెండియు. 115

క. భక్తియు నార్జవమును సం, యుక్తము లై యున్నయట్టి యుల్లంబున నా
సక్తి నిలుతు నిం దొకఁడు వి,యుక్తంబైనను వసింప నుర్వీనాథా. 115

తే. అనఘు యినుఁ డింక నేఁబదియాఱుదివస
ములకుఁ దా నుత్తరాయణమునఁ జరింపఁ
దొడఁగు నీ వప్పు డేహంబు విడిచి యేఁగు
దపునరావృత్తిపదమున [2]కభినుతముగ. 116

వ. వీరె వసువులు వినూనంబులతో నంతరిక్షంబున నంతర్హితు లై నీరాక ప్రతీ
క్షించి యున్న వా రది యట్లుండె నీవు సన్ననీలోకంబున నెఱుకపొనుంగుపడుం
గావున వీరెల్ల సకలధర్మవివేకలబ్ధికి నయి యరుగుదెంచి పరివేష్టించి యున్న వా
రని తత్కాలసమాగతయోగ్యజనంబులం జూపి ధర్మపుత్రునుపలక్షించిశోకోప
హతబహుశ్రుతుం డగునితండు దెలి వొందునట్లుగాధర్మార్థసమాధియుక్తంబు
లగు నుక్తివిశేషంబుల ననుగ్రహింపవలయు ననుటయు నద్దేవకీనందనునకు దేవ
వ్రతుం డి ట్లనియె. 117

క. శివ నారాయణ యచ్యుత, భవదీయము లైనమధురభాషణములు నా
చెవు లానిన నమృతరస, ప్లవనంబునఁబోలెఁ బ్రమదభరితుఁడ నైతిన్. 118

తే. వాగ్విభుఁడ వైననీవచోవైభవంబు, లో సమస్తంబు నుండుట లోకనాథ
నీదుసన్నిధిఁ బలుకంగ నేర రాదు, పద్మభవునకు నే నెట్లు పలుకువాఁడ 119

వ. విషానలసదృశంబు లగుశరంబులు సేయువేదనంజేసి యంగంబులు నంతరంగం
బు నవశంబులై యున్నయవి ప్రతిసంభాషణక్షమలేదు దౌర్బల్యంబున నెలుం
గును నాలుకయుం బ్రస్ఖటవర్తనంబులు గా వే నెవ్విధంబున భాషింప నుత్న
హింతుఁ బ్రతిభాషాశక్తిలేమిసహించి నాడెసం బ్రసన్నుండ వగుము ధర్మపు
త్రున కెయ్యది హితం బది నీవ చెప్పుము నీ వుండ నేనుజెప్పుట గురుం డుండ
శిష్యుండు సెప్పిన విధంబు గాదె యనిన విని భక్తార్తిహరుం డైనహరి యతని
తో ని ట్లనియె. 120

క. కురువంశధురంధరుఁ డగు, [3]పరమార్థజ్ఞునకు వినయఘణితిం దగు ని
ర్భరశరవేదన సెప్పితి, వరములు మూఁడిత్తుఁ గొనుము వసుధాధీశా. 121

---

1 నెలయించితిం. 2 కభిమతముగ; కభిముఖముగ. 3 పరమార్థజ్ఞానవినయఘణితిం దగ ని.

క. శరములవలనను మూర్ఛం, బొరయక యొక్కింతడప్పిఁ బొరయక నొప్పిం
బొరయక యవిద్ధగాత్రుని, కరణి సుఖాత్ముఁడవు గమ్ము కౌరవనాథా. 122

ఆ. అనఘ నీరువట్టు నాఁకలియును నెడ్డి
బొరయ కుండునట్టి భూరిశ క్తి
నీకుఁ గలుగ నేను నెమ్మనంబునఁ దలం
చితిఁ దదీయపీడఁ జెంద కుండు. 123

క. విను సకలభూతములవ, ర్తనములు గనునపుడు బుద్ధి దవులఁబడక యెం
దును బరఁగి దివ్యబోధం, బున నలవడునట్టిపెంపుఁ బొందు మనిందా్య. 124

వ. మత్ప్రసాదంబున నీదృశప్రభావనిరూఢుండ వయి నెగడు మని పల్కుటయుం బారాశర్యాదిపరమార్య లప్పద్మనాభుం బ్రశంసించిరి దివంబున దేవదుందుభులు మొరసె మురారిభీష్మధర్మజులమోఁదం గుసుమవర్షంబు గురిసె నప్పరోగణగానంబు వీతెంచె నచ్చటియందఱు నాశ్చర్యప్రమోదభరితహృదయు లైరి తదనంతరంబ యంబుజాప్తుం డపరగిరిశిఖరం బలంకరించె నప్పు డమ్మును లచ్యుతగాంగేయ కౌంతేయాగ్రజుల నామంత్రితులం జేసి గమనోన్ముఖు లగుటయు నమ్మాధవయుధిష్ఠిరులును సాత్యకియును భీమార్జునయమళులును గృపయుయుత్సుసంజయులును వారలకుం బ్రణమిల్లిరి వారలును రేపు వచ్చెద మని నిజస్థానంబులకు జనిరి కృష్ణాదులును దేవవ్రతున కభిముఖు లగుచు నట్ల పలికి వలగొని యరిగియరదంబు లెక్కిరి వారిపిఱుంద మున్ను వచ్చినవారణరథతురగపదాతులు బలసి కొల్చి పోవం బురంబునకు వారు వోపుసమయంబున. 125

చ. దినమున నెల్ల నుష్ణకరదీప్తులు పర్వి రసంబుఁ బీల్వ వం
దినసకలౌషధిప్రవితతిం దెలి వొందఁగఁ జేయు నేర్పుగ
ల్గినతనరశ్మిజాలమున లీలఁ జకోరములఁ బ్రమోదపఁ జే
య నుదయ మై వెలింగె నమృతాంశుఁడు సేనకుఁ దన్పు సేయుచున్. 126

వ. ఇ ట్లుదయించిన సుధామరీచి లోచనప్రీతి యాచరింపం బెంపు సుభగంబుగా శౌరిప్రముఖులు పురప్రవేశంబు సేసి నిజనివాసంబుల నుచితవర్తనంబుల నా రాత్రి గడపిరి ప్రభాతం బగుటయు. 127

తే. మంజుపాఠకరవమును మధురమూగ, ధస్వనంబును వినుచు మాధవుఁడు మేలు
కాంచి తత్కాలసముచితకర్మజాత, మాచరించి భూసురులకు నర్చ లిచ్చి. 128

వ. మంగళప్రకారంబున నలంకరించి నిజాకృతి యాదర్శంబునందుఁదర్శించి యప్పుడు సన్నిహితుం డైనసాత్యకివదనం బవలోకించి భీష్మపాలికిం బోవుటకుం బాండవాగ్రజుం డాయితం బగుట యెఱింగి మనవెలువడు చునికి యెఱింగింపు మని పనిచె నంతకు మున్న యక్కురుపుంగవుండుఁ బుణ్యసంకీర్తనాశీర్వాదంబులను భద్రగానసాధంబులను వీనులు వికసిల్ల మేలుకాంచి సమయకృత్యంబు లను

ష్ఠించియుండ నాకృష్ణానుజుం డతనిం గని గాంగేయుకడ కరుగుటకై రథంబు
సన్నద్ధంబు సేయించి నీరజనాభుఁడు నీరాక వార్చి యున్న వాఁడని చెప్పుటయు
నమ్మనుజపతి పార్శ్వగతుం డగుపార్థుం గనుంగొని మనయరదంబు సంఘటిం
పుము నేఁడు మొదలుగా నయ్యెడకు సైనికుల రానీకు మంతగపరివారంబు వ
చ్చు టుడుపుము శాంతనవుండు సందడింబడ నర్హుండుగాఁడు విశేషించి పరమ
గుహ్యార్థంబు లగువాక్యంబులు మనకు ననుగ్రహింపం గలవాఁడు గావున
నిస్సమ్మర్దంబుగా నుపాసింప వలయు ననిపలికియొక్కింత విచారించి తగురాజు
లంగొందఱుం బేరుకొనిధృతరాష్ట్రవిభుండును వారును వచ్చువారు వారింబలు
వం బంపు మనవుడుఁ బిలిపించి యతండు. 129

ధర్మరాజు కృష్ణాదులతోడ భీష్మపాలికిం బోవుట.

క. అరదము వన్నిన నాభూ,వరుఁ డతఁడును దాను నెక్కి వడముడి వేఱో
క్కరథమునఁ బిన్నతమ్ముల, నిరువురఁ గలపికొని యొలమి నేతేరంగన్. 130

క. వినుము మహాభూతము లే,నును సమధికరూపమున వినుతభంగిఁ దగం
జనుతెఱఁగు దోఁప నెలమిం, జనియెను వసుదేవసుతుని సదనంబునకున్. 131

వ. రథగమనరవంబునం గృపయుయుత్సుసంజయులుం గూడుకొని రంత. 132

క. దారుకుఁడు వన్ని తెచ్చిన, తేరను వెలువడియె వాసుదేవుండును న
త్తేరులు నాలుగు నేమిక, లారవ మెసఁగంగ బెరసి యరిగె నరేంద్రా. 133

క. జనమేజయనృప యంతకు, మును నారదముఖ్యు లైనమునివర్యులు శాం
తనవునిపాలికి వచ్చిరి, వనజభవునికడకు సురలు వచ్చువిధమునన్. 131

వ. అట్లు సంయమివరపరిషత్పరివృతుం డైయున్నయద్దేవవ్రతునికడ నేర నరిగి
శౌరిప్రముఖులు రథంబులు డిగ్గి. 135

ఆ. తత్సమీపమునకు ధర్మనందనపుర,స్సరత నరిగి తొలుత సకలమునులఁ
బ్రణతిఁ దెలచి కదిసి బలసి యుపాసించి, రన్నదీతనూజు నధికభక్తి. 136

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 137

మ. శరతల్పంబునఁ బొల్చుభీష్మకడకున్ సంప్రీతి నక్కారవే
శ్వరుఁడుం దమ్ములుఁ గృష్ణుఁడుం జని మునివ్రాతంబుతోఁ గూడ న
ప్పరమోదాత్తునిచుట్టు నున్నయెడ నెబ్భంగిం బ్రవర్తించె వి
స్తరమాధుర్యమనోజ్ఞసత్కథలు విస్పష్టంబుగాఁ జెప్పవే. 138

వ. అని యడిగిన నమ్మహీవిభునకు వైశంపాయనుం డిట్లనియె మున్ను ధర్మపుత్రుం
డు రావించిన ధృతరాష్ట్రుండును రాజులు నతనిపజ్జ నరిగి వారును గాంగేయు
నుచితప్రకారంబునం గాంచి కొల్చి యుండి రట్టియెడ నారదుండు ధర్మపుత్రా
దుల నమ్మేదినీపతులం గలయం గనుంగొని. 139

క. శంతనునందనుఁ డపరది,గంతప్రాప్తరవియట్టిఁ డయ్యె నితఁడు లో

కాంతరగతుఁ డగుటకు ము, న్నంతఃకరణముల సంశయము వాయంగన్. 140

వ. సకలధర్మప్రకారంబు నడిగి తెలిసికొం డనినఁ బ్రశ్నపాటవంబు లేమి నందఱు నొండొరుపుల మొగంబులు సూచు చుండఁ బాండవాగ్రజుండు పుండరీకా క్షుని కిట్లనియె. 141

తే. నీవు దక్కంగ మందాకినీతనూజు, తోడిసల్లాపములకు 1నుక్తులు ముకుంద
కలరె యొందును ధర్మవేదులకు నెల్ల, గురుఁడ వీవ సంభాషణపరుఁడ వగుము.

వ. అనుటయు నచ్యుతుండు భీష్మున కత్యాసన్నుం డై శారీరమానసకుశలప్రశ్నం బుఁ జేసిన నతండు. 143

ఉ. దేవ భవత్ప్రసాదమునఁ దీఱె శరీరమునొప్పి డప్పి మ
ద్భావము నింద్రియంబులును బాటవసంపద నొందె వేదవి
ద్యావిభవంబు నాకుఁ బరతత్త్వపరిస్ఫుటబోధయుక్త మై
భావిత మయ్యె నాత్మఁ బరిపక్వదయాకరచిత్త మాధవా. 144

వ. దేవర దివ్యచిత్తంబున నన్నుం దలంచినదానం జేసి బృంహితుండ నయ్యను గొండుకప్రాయంబువాఁడునుం బోలె నయితిఁ జెప్పవలయువాని నెల్లం జెప్పె దఁ బాండవశుభకరం బైనదాని నీవేల చెప్పవు నీతలం పేమి సెప్పవే యని నఁ గృష్ణుండు గాంగేయున కిట్లనియె. 145

తే. అనఘ శ్రేయస్సునకు యశంబునకు నేను, మూలకందంబ వినుచంద్రముండుశీత
కిరణుఁడనుమాటవిస్మయకర మెచెపుమ, యశముపార్జింపఁ గ్రొత్తపెంపగునెనాకు.

క. పరమ మగుయశము నీకును, ధరణిం గలిగింపఁ బూని తాత్పర్యమునం
బురుషవర నాదుబుద్ధి, స్ఫురణను నీమనమునందుఁ జొనిపితి నెనయన్. 147

తే. ధరణియెందాఁక నుండుసుస్థిరతనీదు, కీర్తియందాఁక నక్షయస్ఫూర్తిఁ దాల్చి
నడవఁగలయదినీవు సెప్పెడిసువాక్య, ములును వేదతుల్యంబులై వెలయుచుండు.

క. ధర్మజునకు నీచెప్పెడు, ధర్మస్థితివాక్యసమితి తాత్పర్యముతో
నిర్మలులై కొనియాడెడు, ధార్మికులకు నుభయజగదు[2]దాత్తత కలుగున్. 149

వ. కావున నిట్లు సేసితి భవదీయధర్మవేదిత్వంబును సవిశేషప్రకారంబుగా నీమను మలు ధర్మజభీమార్జుననకులసహదేవులు భద్రభాజనంబులుగా నీయున్నమహీ పతులు విని కృతార్థజన్ములు గా నఖిలధర్మప్రకారబోధకంబు లగు వాక్యంబు లుసెప్పు మనుటయు శాంతనవుం డట్లు చేసెద నని పలికి యాదరభరితుం డయి యిట్లనియె. 150

సీ. ఎవ్వఁడు పుట్టిన నెల్లమునీంద్రులు నత్యంత సంప్రమోదాత్ము లైరి
పరమధార్మికు లైనభరతులయందును నెవ్వరు నెవ్వని నెనయ లేరు
సత్యంబు దాంతియు శౌచంబు శాంతియు నలవడి యెవ్వనియందు వెలయుఁ

---

1 శక్తులు. 2 దాత్తగతు లగుట.

బా త్ర దానాధ్వరబంధురతాదిధర్మంబు లెవ్వానికిఁ బ్రియంబు లెపుడుఁ
తే. గామమున నైన విపులార్థకారణమున, నైన భయమున నైనను నపథవర్త
నంబునకుఁజొరఁడెవ్వాఁడుననున్న నేమి,యడుగఁదలఁచెనాధర్మజుండడుగుఁగాక.
వ. అనుటయు నతనితో నచ్యుతుండు. 152
చ. గురులను బంధుమిత్రులను గ్రూరశరంబులఁ గూల్చె నుగ్రతఁ
నరుల ననేకకోటుల రణంబునఁ దాఁ దెగటార్చెఁ గాన యి
క్కురుపతి నీసమక్షమునకుం గదియం బయిలోడెడుం గృపా
విరహితకార్యకర్మఠుఁడు వీఁడని యాడుదొ యఁతలంపునన్. 153
వ. అనిన విని వాసుదేవునకు దేవవ్రతుం డి ట్లనియె. 154
సీ. విప్రుల కధ్యయనప్రదానాధ్వరాద్యము లగుకర్మము లట్ల రాజు
లకు సంగరము తండ్రులను బుత్రపౌత్రుల గురులనైనను బాపపరులఁ బోరఁ
జంపుట ధర్మంబు సమయంబు విడిచి లోభంబున నన్యాయపథమునందు
వర్తించువారి నెవ్వరి నాహవంబునఁ బొరివుచ్చుఁ గలిగినఁ బుణ్యకృతియ
ఆ. యట్లుఁగాక శోణితాంబుపూరముఁ గేశ, శైవలంబుఁ గాఁగ సమరభూమి
నక్కజపునదీచయం బొనర్చినరాజు, ధర్మవిదుఁ డనంగఁ దగు ముకుంద. 155

భీష్ముఁడు ధర్మరాజును సప్రేమంబుగా గారవించుట.

చ. అన విని ధర్మసూనుఁడు కృతాంజలి యై తగ భీష్ము డాయ న
ల్లన చని కేలఁ బాదకమలంబు లమర్చి శిరంబు సోఁక పం
దన మొనరించినం బిలిచి తా నభినందితుఁ జేసి మస్తకం
బునఁ గడు నర్మిలిం దనదుమో మిడి మూర్కొని సాదరంబుగన్. 156
వ. భీష్ముం డాభీమాగ్రజుం గూర్చుండం బనిచి శంకింపక నన్నేమియైన నడుగు
మనిన నమ్మహీపతి మాధవునకుం బ్రణమిల్లి పారాశర్యప్రభృతిమునివర్యులకు
నభివాదనం బాచరించి సర్వకారవులయనుమతి వడసి యప్పితామహుని కభి
ముఖుండై నమస్కరించి యి ట్లనియె. 157
చ. అరయఁగ రాజధర్మము సమాశ్రయ మైనడపుం ద్రివర్గముఁ
గురుతరమోక్షధర్మమునకుం దలఁపం దనప్రాప యూఁత భూ
వర వినుఁ ఘోటకంబునకు వాగెయు దంతికి నంకుశంబు నే
కరణి నివారకంబులు జగంబుల కట్టుల తాను నెమ్మెయిన్. 158
క. వ్యాకులతఁ బొంది రూపఱు, లోకస్థితి తొంటిరాజలోకముచేనం
గీకృత మగుధర్మ మనం,గీకృత మగునేని వీతకిల్బిషచరితా. 159
క. తరణి వొడిచి తమము సెఱుచు, కరణిని లోకమునఁ గలుగుకల్మష మెల్లఁ
ధరణిపతి ధర్మ[1] మాత్మ,స్ఫురణంబునఁ జెఱుచు విమలబోధనచరితా. 160

---

1 మార్గ,స్ఫురణంబునఁ...బోధచరిత్రా.

ఆ. అనఘ నీదుబుద్ధి యతిలోక [1]మగుటయుఁ దెలిసికొనఁగ నాకు వలయునట్టి
ధర్మకోటి నీవ తగఁజెప్ప వినవల,యుటయుఁ జెప్పె నంబుజోదరుండు. 161
ఆ. ధర్మవిదులు రాజు ధర్మస్వరూపుఁగాఁ, జెప్ప విందుఁ దద్విశేషవృత్తి
భరముగాఁ దలంతు నరవర చెప్పవే, మున్ను రాజధర్మములతెఱంగు. 162
చ. అనుటయు నాపగేయుఁడు మహత్త్వసమంచిత మైనధర్మము
న్వినుతవిధాతృభావమహ[2]నీయుఁడు గృష్ణుని వేదమూర్తి నాఁ
జనుధరణీసురావలిఁ బ్రసక్తిఁ దలంచి నమస్కరించి య
జ్జనపతివక్త్ర మాదరరసప్లుతదృష్టిని జూచి యిట్లనున్. 163
క. నృపధర్మము లన్నియు నీ, కుపదేశించెద విసంశయోక్తుల మతియుక్
విపులఫలవంత మగుధ,ర్మపథంబును [3]నడిగినెడఁ గరము వివరింతున్. 164
వ. అవహితమతి వై యాకర్ణింపుము. 165
ఆ. మేలు దనకుఁ గోరు మేదినీశుఁడు మున్ను, దేవతలకు భూమిదేవతలకుఁ
బూజ యాచరించునోజయత్నముఁ జేయ, వలయు రెండుఁ గార్యఫలకరములు.
మ. విను ముద్యోగము రెంటియందుఁ బర మూర్వీనాథ యుద్యోగవం
తునకుఁ దైవము దోడ్పడంగ ఫలసిద్ధుల్ సేకుఱుఁ మానుషం
బున కొక్కొక్కెడసిద్ధి దప్పిన వగల్ వొందంగ రా నీక య
ప్పని దైవోపహతంబుఁగాఁ గనుట భూపాలార్హవృత్తం బగున్. 167
క. దాంతియు [4]విజితాత్మత్వము, శాంతియు శీలంబుఁ గలుగు జగతీశుఁడ శ్రీ
మంతుండు యశస్వియు నై, యెంతయు సౌఖ్యంబు నొందు నిభపురనాథా.
తే. ప్రకృతు లేడింటి నెఱి నడపంగ వలయు, దాని కార్జవసత్యముల్ దావలములు
దండనీతివిధాన మంతటికి రక్ష, యర్థా మగుమెల్పుతోఁ జేయ నది వెలుంగు.
వ. అదియును బుద్ధిమంతులు బ్రాహ్మణులవలనం బ్రయోగింప రయ్యర్థంబునకు
మనువాక్యంబులు గల వాకర్ణింపుము. 170
ఆ. ఇనుము ఱాత నీర ననలంబు విప్రుల వలన రాజు లుద్భవంబుఁ బొందు
టిది నిజంబు తత్సమిద్ధతేజము లెందుఁ, జెల్లుఁ బుట్టినెడలఁ జేటు నొందు. 171
క. శిలఁద్రెంపఁబోయి యినుమును, జలములు గొని కాల్పఁ గడఁగి చని యనలంబుం
బొలియును రాజును విప్రుల, కలిగి చెఱుపఁ, బోయి తానయనయంబుఁజెడున్.
శా. ఈవాక్యంబులు రెండుఁ జిత్తమున నీ వెల్లప్పుడుఁ నిల్పి భూ
దేవశ్రేణియెడం గృపాన్వితుఁడ వై దీప్తార్హదండంబు స
ద్భావం బొప్పఁగ నొండెడఁ నడపు శాంతక్షాసురోదారజి
హ్వావిశ్రాంతము బ్రహ్మ మట్లగుట దైవం బండ్రు విప్రుల్ బుధుల్. 173
వ. విప్రుని దండించునెడలునుం గలవు శుక్రుండును జెప్పినవాఁడు వినుము. 174

---

1 యగుటయుఁ. 2 నీయనిఁ గృష్ణుని. 3 నడుగు నెడఁ. 4 ఁబ్రియవాదిత్వము.

భీష్ముఁడు ధర్మజునకు విప్రులలో దండార్హుల నిరూపించుట.

క. శాంతుఁడు గా కని నాయుధ,వంతుం డై కవియువిప్ర వసుధేశుఁడు వే
దాంతి నయిన హింసించుట, యెంతయు ధర్మంబు శ్రుతులు ని ట్లని చెప్పున్.
క. గురుతల్పగు [1]భ్రూణహనుఁ, నరేంద్రవిద్వేషి బ్రాహ్మణఘ్నునిఁ బెలుచఁ
ధరణి వెడల నడువవలయు, శరీరనిగ్రహము సేయఁ జన దెయ్యెడలఁ. 176
వ. దుర్గంబు లనేకవిధంబులు గలవు వానియందు నరదుర్గంబు వరిష్ఠంబు గావున
వర్ణంబులు నాలిగింటిమీఁదను మేదినీశ్వరుండు దయ గలుగ వలయుఁ గేవల
క్షమావంతుం డగుటకు సాదుశేనుంగుచందం బై యుండు నివ్విషయంబున
బృహస్పతివచనంబులు గలవు తదీయార్థంబులు వివరించెద. 177
సీ. మేదినీపతి యతిమృదు వైన మావంతుఁ డేనుంగు నెట్లట్ల యెక్కి యాడఁ
జూచుఁ దేకువ సెడి నీచపుఁబ్రజ క్రూరుఁ డగునేని లోకంబు బెగడు గుడుచుఁ
గాన వసంతంబుభానునిచాడ్పునఁ దగియెడుపాటితో ధరణిప్రజల
నుచితవర్తనముల నొండించునది యిది రాజధర్మములకు రాజు సుమ్ము
ఆ. కౌగవేంద్ర యదియుఁ గాక దండము పరీ,క్షావిశుద్ధిపూర్వకముగ వలయుఁ
దనతలంపువెంటఁ దమకించి ప్రజకు నొ, ప్పుగఁ జరించుటయును దగదు పతికి.
క. విను గర్భిణి ప్రజబ్రదుకున, కనురూపము లైనయట్టి యాహారంబుల్
గొనుగతిఁ బతి ధరణీప్రజ, మనికికిఁ దగ నడచునది తమకి గా కెపుడున్. 179
మ పరిహాసంబునఁ జేలి భృత్యులయెడం బ్రహ్లాదముం బొందుభూ
వరునాజ్ఞం జన రీగి మెచ్చురు పనిఁ వంచింతు రెగ్గాడఁ జొ
త్తురు కౌతూహలవేషభూషణములం దుల్యత్వముం బొంది [2]యే
తురు వా రెల్లపదంబు వేఁడుదురు సింతుర్ భూమి మాఓొడ్డులన్. 180
వ. కావున భృత్యులయెడ నత్యంతహర్షంబునం దేలి తేకువ సెడఁ జరింపవలదు
సప్తాంగంబులయెడ విరోధం బాచరించువాని నెవ్వని నైనను విడువవలయు నని
చెప్పి వెండియు. 181
క. అవలేపంబునఁ గర్త,వ్యవివేకము లేక వలసినట్టుల యెవ్వం
డవినీతి సేయు ధరణీ,ధవుఁడు విడువవలయుఁ దన కతఁడు గురుఁ డైనన్. 182
వ. అని మరుత్తుం డను మహారాజునకు బృహస్పతి యెడంబడం బలికె నట్లగుట
గురుండు మిత్రుండు పుత్రుం డని మన్నింపవలవదు తప్పు గలిగిన ధరణీపతులకు
దండింపవలయు సగరుండు దనకొడుకు నసమంజసునిం బౌరబాలబాధకుండు
గాఁ దెలిసియు నుద్దాలకముని నిజతనయు శ్వేతకేతుని విప్రులయెడ మిథ్యోపచా
రకుం డని యెటేంగియుఁ బరిత్యజించి రన వినమె యిట్టిచరితంబుల రాజు [3]ప్రజా
రంజకుండు గావలయు నిక్కంబును జక్కటియును గలిగి జనులచిత్తంబులు

---

1 భ్రూణహనిక్. 2 హెత్తురు...గొందుర్ భూమి మాఓొడ్డుటన్. 3 ప్రజారక్షకుండు.

నొప్పింపక పెట్టవలయు నట్టివి దతితోన పెట్టుచు సైరణ గలిగి వర్తిల్లు భూ
వల్లభుం డభివృద్ధి నొంది యతిశయిల్లు. 183

క. తనకీడు వైదికపువ, ర్తనములఁ గొని యడఁప వలయు దానిం గడవఁ
జనపతికి మేలు గలదే, వినుము చతుర్వర్గపరత విహిత [1]మతనికిన్. 184

ఆ. సకలవర్ణధర్మసంకరరక్షయు, సంధివిగ్రహాదిషడ్గుణములు
నలయ కరయుటయును నర్థసమ్యగుపార్జ,నమును నృపతి యెఱుఁడు నడపవలయు.

క. పొనరిచి యాడెడుమాటలఁ, గొనఁ దలఁపక దుర్వినీతకోటిధనంబుల్
దన కెక్కినట్టితప్పులఁ, గొని సుజనుల కీగి నృపతి గుణమండ్రు బుధుల్. 186

క. కడు నమ్మి యునికియును నె,క్కుడునమ్మమియును సుశీల కుశలత గాదె
య్యెడ నైనను బుద్ధి సొనిపి, తడవి కనికొనంగ వలయుఁ దగవుఁ దగమియున్.

క. ధన మపహరించుటయ తన, కనిశముఁ బని గాఁగ బ్రదుకు నతిలుబ్ధునకుఁ
విను శత్రులచే నౌటకు, మును దనప్రజచేన చేటు మూఁడు నరేంద్రా. 188

ఆ. ధర్మరతులు నర్థనిర్మాణచతురులు, లౌల్యరహితులును నలంఘితాజ్ఞు
లును సునీతినిపుణులును గులజులు నగు, పరిజనములఁ బెనుపు పతికి హితము.

చ. కపటము లేక వైభవము గప్పక యొండొరుమీఁద రాజువై
నపరిమితప్రియం బెసఁగ నల్లక యుండు ముదంబుఁ బొంది యే
నృపువిషయంబునం బ్రజ వినిర్మలవృత్తతఁ బుత్రు భంగి నా
నృపు నృపుఁ డండ్రు గా కితరునిం దగువా రెద నియ్యకొందురే. 190

క. ధనదారాదికముల నె,వ్వనిక్రిని రక్షించికొనఁగ వసమే రక్షా
ఘనుఁ డగుపతి గల్గినఁ గా, కనఁడే శుక్రుండు సుమతు లభినందింపన్. 191

క. [2]అనధీయానుం డితఁ డనఁ, జనుబుత్విజునట్లు చూవె సంరక్షాకా
ల్పనహీనుఁ డైనన్నృపుఁ డని, మనుపు పలికెఁ గాదె బుద్ధిమంతులు మెచ్చున్. 192

వ. మఱియు బృహస్పతి మహేంద్ర భరద్వాజప్రముఖు లగురాజధర్మానుశాసకులు
రాజత్వమూలకారణంబు ప్రజాసంరక్షణ యనిరి గావున నెత్తెఱంగునన్నైనను
లోకరక్షణంబు రాజున కవశ్యకర్తవ్యంబు. 193

తే. సంతతోత్సాహవంతుఁ డై శత్రుకోటి, నార్జవంబున నైన నానార్జవమున
నైనఁ జెఱుపఁ వలయు నత్యల్పుఁడైనఁ, బగతుఁ డగ్నివిషంబులపగిది నొంచు.

క. వినుఁ నృప రాజ్యమిషమునుం, గొనఁ [3]బలుపురచేతఁ బ్రాణగొడ్డుం బై యు
న్నను ధీరుఁ డేమఱుమి నది, దనకును దక్కించుకొను బుధస్తుత్యముగన్. 195

వ. అని చెప్పి భీష్ముం డేను రాజధర్మప్రకారంబు సంక్షేపరూపంబున నెఱింగించితి
నీకు సందేహంబు గలయట్టిది యెయ్యది యడుగు మనిన ధర్మనందనుం డమ్మ

---

1 యతనికిన్. 2 అనధీతాధ్యయనుం డనఁ. 3 బలుపురు వేవఁ; బలుపురు వేచిఁ.

హాత్మునితో నరుణగభ స్థి య స్తగిరి నే రెడు నేఁటికిం బనివినియెద రేపువచ్చి య
డిగెద ననుచుం దత్పాదంబులకుం బ్రణతుం డై వీడ్కొనియెఁ బద్మనాభప్రము
ఖులును వీడ్కొనిరి వార లందఱును మునులకు నభివాదనంబు లాచరించిరి ము
నులు నిజస్థానంబుల కరుగం దారును దృషద్వతి యనుమహానదిం గృతసంధ్యా
వందను లై చని కరిపురప్రవేశంబు సేసి సుఖవృత్తి నారాత్రి గడపి కల్యంబునం
గాలోచితకృత్యంబు లాచరించి భీష్మపాలికిం బోయి యంతకు మున్న వచ్చియు
న్న మునిలోకంబునకు నమస్కరించి సవినయంబును సకుశలప్రశ్నంబునుంగా న
గ్గాంగేయునిం గదిసి బలసి కూర్చుండి రాసమయంబునఁ బాండవాగ్రజుండు
ప్రాంజలి యై యతని కిట్లనియె. 196

సీ. రాజనామమునకు భాజనం బై మహాద్భుతచరిత్రుం డగుపురుషుఁ డొకఁడు
గలిమికి మూఁబంబు ఘనవిశేషము గల్గ నోపుఁ గౌరవకులదీపజనన
యది యెఱిఁగింపవేయవయవంబులుఁ బ్రాణమానసంబులు జన్మమరణములు శ
రీరయాత్రలు నెల్లవారికి నె ట్లట్ల కాని [1]విభేదంబు గాన మిట్టి

ఆ. రాజొకండు [2]శూరతేజస్వి బుద్ధిమ
జ్జనుల నెట్లు దనవశంబు సేయ
నిలువఁ జెఱుప నెల్లయిలయును నేల యై
వనిభుఁ డగుచు మ్రొక్కుఁగొనఁగఁ జాలె. 197

భీష్ముఁడు ధర్మజునకు దండనీతిజన్మప్రకారం బెఱింగించుట.

వ. అదియును వినవలతు ననియడిగిన నమ్మనుజపతి కమ్మహాత్ముం డిట్లనియె. 198

క. విను తొల్లి కృతయుగంబున, మనుజులయెడ దండనీతిమంతుం డై రా
జన నొకఁడు గలిగి యరయుట, మనుజేశ్వర లేదు ధర్మమత మంద్రు తగన్. 199

క. ఒండొరులకు రక్షకు లై, యుండుదు రట్లుండ వైన్య మొదవిన లోభం
బొండొండ పెరిఁగి ధర్మము, ఖండిత మై మొదలుకొని రకార్యంబులకున్. 200

క. క్రమమునఁ గామము రాగము, దమమనముల నొదవఁగా మదం బెక్కిన వి
భ్రమ మొందుచు విచ్చులవిడి, విమార్గచరితముల వేదవిధ్వంసకు లై. 201

క. మనుజులు ధర్మముఁ బొడవడఁ,చిన వేదముఁ గర్మములును జెడుటకు భయమం
దినయింద్రాదులు గమలా, సనుఁ గానఁగ మునులుఁ దారు జనిరి నరేంద్రా. 202

వ. చని యద్దేవునిం గని మనుజలోకంబున వేదంబులు ధర్మంబులుం బొడ వడంగిన
నధ్వరరాహిత్యంబున నేమును దుర్బలుల మై భయం బంది వచ్చితిమి రక్షింపు
మని యవ్విబుధులు విన్నవించిన విరించి దానికిం బ్రతివిధానంబు సేసెడ మీరు
వెఱవ వల దని పలికి స్వామ్యమాత్యరాష్ట్రదుర్గకోశసుహృద్బలంబులు నాసీ
సూకీ త్రయీవార్తాదండనీతులును నరిమిత్రోదాసీనాదికద్వాదశరాజమండలం

1 విశేషంబు. 2 భూరితేజస్సి్వ.

బును సంధివిగ్రహ యా నాసన ద్వైధీభావ సమాశ్రయంబులును మొదలు గా వలయువానికిం బ్రబోధకంబు లగునానావయవంబులుం గలిగి ధర్మార్థకా మమోక్షంబులకు సాధకంబు లయి యుండునట్లుగా నూఱువే లధ్యాయంబుల నఖిలలోకహితం బగునీతిశాస్త్రంబు రచియించి యిది లోకచరిత్రనిర్మలీకర ణంబునకుంగారణం బగునని యనుగ్రహించె నాలోకపితామహులలాటంబున ననాదినిధనుండును విశ్వజగత్కర్తయు సర్వభూతాత్ముండును సనాతనుండును నగువిరూపాక్షుండు విశాలాక్షుం డనునామంబున నావిర్భవించి యాగ్రంథం [1]బధిగమించి దాని నభ్యసించుటకు మర్త్యుల కాయుర్బ్బద్ధులు సాల వని యుమ్మ లించి యమ్మహనీయతంత్రంబు సంక్షేపరూపంబునం బదివే లధ్యాయంబుల వైశాలాక్షం బన నిర్మించె. 203

ఆ. హరునివలనఁ బడసి యాశాస్త్ర మమరేంద్రుఁ
డయిదువేలు నేసె నమరగురుఁడు
దేటపడ నొనర్చెఁ ద్రిసహస్రకాధ్యాయ
రూపసమ్మితముగ భూపవర్య. 204

వ. దాని శుక్రుండు సహస్రాధ్యాయపరిమితంబుఁ గావించె మఱియు మనుష్యులశక్తి యెఱింగి మునులు క్రమంబున సంక్షిప్తరూపంబులుగా గ్రంథంబులు గావించి రిది నీతిశాస్త్రప్రవర్తనప్రకారం బట్లు సుర లమ్మేలు వడసి విశ్వలోకేశ్వరుం డగు విష్ణుపాలికిం జని తగం గని కార్యంబు విన్నవించి నీతిశాస్త్రసముద్భవం బెఱింగించి దీని నధిగమింపను దదీయాచారంబు నడపను శక్తుం డగువాని నొ క్కరుని నిర్దేశింప వలయు ననియభ్యర్థించిన నద్దేవుండు నిజతేజోమయుండు గా నొక్కమానసపుత్త్రు నిర్మించి విరజుం డనుపే రిడియె నతండు భూమికిం బ్రభువుగా నొల్లకుండెఁ దత్సుతుండు కర్దముండు ననపేక్షితరాజ్యండై తపం బున కరిగెఁ దదీయపుత్త్రుం డనంగుండు దండనీతి నయించి భూప్రజలం బాలిం చె నతనికొడుకు నీథి యనువాఁ డమ్మహారాజ్యంబున కభిషిక్తుండై యింద్రియ వశత్వంబు నొంది మృత్యుపుత్రి సునీథ యనుకామినిం గమనీయాకార నతిమ నోహరగుణవిభాసినిం బరిణయం [2]బైన దానియందు వేనుండు గలిగి మా తామహాదోషంబునంజేసి రాగద్వేషంబులం బ్రజకు విరుద్ధుం డయ్యె నట్లగు టయు మహామునులు గూడి యేతెంచి మంత్రపూతంబు లగుకుశసంచయంబు ల నతనిం బ్రశమితుం జేసి తద్దక్షిణోరుతలంబు మథించిన. 205

క. వినుకాలినకొఱవితెఱం, గున నల్లఁదనంబు [3]మిగులుకుఱుచయొడలు నె
ఱ్ఱనికన్నులు నై యశుచి,త్వనిరూఢుం డొకఁడు పుట్టె ధర్మతనూజా. 206

---

1 బధికరించి. 2 బై దానియం దాసక్తుం డయ్యె నయ్యత్యాసక్తిఁజేసి రాగ. 3 మిగులఁ గుఱుచ.

వైన్యం డనురాజుచరిత్రంబు భీష్ముఁడు ధర్మజునకుం జెప్పుట.

వ. వానిం జూచి యాఁబుషులు నిషీద యని పలికి వర్జించుటంజేసి తత్సంతానజా
తులు నిషాదు లనం బరఁగి వింధ్యాదిగిరివనప్రదేశంబులఁ గ్రూరత్వంబున
వర్తిల్లి రమ్మునులు మఱియు నారాజుదక్షిణబాహువు మథించిన నుజ్జ్వలత్కవ
చశరశరాసనభాసమానుండును వేదవేదాంగధనుర్వేదపారగుండును నగుపర
మాకారవంతుం డుదయించె సకలదండనీతియు నప్పురుషు నాశ్రయించె నతం
డమ్మహాత్ముల కభిముఖుండును బ్రాంజలియు నై వినయంబున. 207

తే. వినుఁడు ధర్మార్థతత్త్వప్రవీణ యగుచు, సూక్ష్మదర్శిని యైనది సుకృతులార
నాదుబుద్ధి మీ కెప్పని నడప వలయు, [1]దీనఁ గొనినన్నుఁ బనుపరే దాని కనిన. 208

వ. వారునుం దత్సమయసమాగతు లయినవిబుధులును నవ్వైన్యాభిధాను నభి
నందించి. 209

సీ. మానలోభములఁ గామక్రోధములఁ [2]బాసి సర్వజంతువులకు సముఁడ వగుచు
నియతధర్మము నీవు నిశ్శంక నడపుము ప్రియము నప్రియము నుపేక్షఁగూర్పు
దండనీత్యాశ్రయధర్మంబు నాపని దీనిఁ జేయుదు సావధానవృత్తి
రక్షింతు శ్రుతుల వర్ణముల సంకరములు సేయ నీ నదండ్యులు ధరణిదివిజు

తే. లరయువాఁడ నే భూప్రజ నని ప్రతిజ్ఞ
ఁనునుమహోన్నతపద మెక్కు మనుడు నాతఁ
డవనిసురులు సహాయత్వ మాచరించి
రేని న ట్లగుఁ గా కనియెం గుమార. 210

వ. అనిన విని వారలు ప్రీతచిత్తు లై యతనికి మహీసురులు సహాయత్వం బాచరిం
చువారుగా ననుమతి సేసి రయ్యవసరంబున వాత్సల్యంబున సకలదివ్యపరివృతు
లై వచ్చి విష్ణువిధాతలు నమ్మునీశ్వరులును నక్కుమారు నఖిలధరణీసామ్రాజ్య
భిషేకంబు నిర్వర్తించి రవ్విభునకు శుక్రుండు పురోహితుండును వాలఖిల్యుల
యందు సారస్వత్యగణం బమాత్యులును గర్గుండు సాంవత్సరికుండు నై నడచిరి
మున్ను మహి విషమ యగుటయు నమ్మనుజపతి సమమూర్తి గావించుటయు
విందుము కరచరణాద్యవయవంబులతో నవనియు సాగరంబులును మహాగిరు
లును నగ్గురుప్రభావుని భజియించె. 211

క. సురపతి విభవము మేరువు, హిరణ్యమును గిన్న రేశుఁ డీడితసంప
ద్గురుతయు నొసఁగిరి రభకరి, తురగభటావళులు బలఁపుతో నొడఁగూడెన్.

వ. ఇట్లు మహనీయప్రభుత్వపదస్థుం డై యమ్మహాత్ముండు శాస్త్రోక్తమార్గంబున
దండనీతిపరిపాలనంబు ధర్మతాత్పర్యసమాచీనంబుగా నాచరించె. 213

క. ఉరగాదులవలనిభయమున్, బొరయక యొండొరులతోడఁ బొసఁగి రుజలుఁ జి

---

1 దీనిఁ గొని నన్నుఁ బనుపుఁ డెద్దానికైన. వ. అనిన వారునుం.... 2 బాచి.

త్తరుజలు లేక యతనితఱి, ధరణీప్రజ సస్యసంపదయుఁ గల్గి మనున్. 214
తే. బ్రాహ్మణక్షత త్రాణతత్పరతఁ జేసి, క్షత్త్రియాభిధానంబు రంజిలము నెల్ల
ప్రజకుఁ జేయుటకతమున రాజనామ, మును బ్రవర్తిల్లె నాన్మపాలునకు నధిప.
వ. తత్సంతతిజాతు లెల్లను దత్కల్పులై రాజత్వంబు వహించి దండనీతి పాలించిరి రాజని యొకండు గలిగినతెఱంగును రాజ్యస్థాపనంబును రాజు మిగిలి వర్తింపం దక్కినజనంబులకు రాకుండుటయు విష్ణువిహితంబులు విష్ణుండు రాజుల నిజతే జోంశంబులం బ్రవేశించి యుండు నట్లగుటం జేసి దైవనిభుం డగుచు రాజెల్ల వారిచేతను మ్రొక్కుఁ గొనం జాలుఁ దద్రక్షణంబును నాచరించు నొక్కని వశంబున లోకం బంతయు వర్తిల్లుటకు దేవసంబంధకలితం బయినగుణంబు వెలిగా నొండు కారణంబు గలదే యాకర్ణింపుము. 216
మ. హరిఫాలంబునఁ బుట్టి ధర్మమున కాలైయర్థ మన్పుత్రకు
సిరి గాంచెఁ దగ వారు మువ్వురను సుస్థేమోన్నతి సంశ్రయిం
తురు భూపాలకు నాతఁ డన్యజనతాతులోద్భవుం డెట్లు ని
ర్జరలోకార్హసమగ్రపుణ్యవితతిప్రాప్తుండు గా కారయన్. 217
వ. దివంబుననుండి దండనీతి నయించుటకువచ్చి వాసుదేవమహాత్మ్యభావితుం డైన మహానుభావుండు గావున వర్ణంబులు నాశ్రమంబులుం దదాచారప్రవర్తనంబు లైనవేదపురాణేతిహాసంబులును రాజున కధీనంబులు తదీయమాహాత్మ్యంబున నతనియందు సౌందర్యశౌర్యచాతుర్యాదిగుణంబులు గలుగ జనంబులు దలం తురు తదాజ్ఞకు లోనై వర్తింతు రిది రాజులు దేవసము లైనతెఱంగు మఱి యు నడుగవలయువాని నడుగు మనిన నయ్యాపగానందనునకుం బ్రణమిల్లి యప్పాండునందనుం డిట్లనియె. 218
తే. అనఘ నాలుగువర్ణము లాశ్రమములు, నెన్నిగల వెవ్విధంబుల నన్నిటికిని
వర్తనమ్ములు వేర్వేఱ వానిఁ దెలుపు, విశ్వరాజధర్మములను విస్తరింపు. 219

భీష్ముఁడు ధర్మజునకు వర్ణాశ్రమధర్మంబు లెఱింగించుట.

వ. అని యడిగిన నాదేవవ్రతుం డన్నరదేవోత్తమున కిట్లనియె. 220
క. కోపంబు లేమి సత్యా, లాపము నిజదారపరవిలాసము శుచితా
గోపన మద్రోహం బవ,నీపాలక సర్వవర్ణనియతగుణంబుల్. 221
ఆ. బ్రాహ్మణునకు దమము పరమధర్మం బవ,శ్యంబుఁ గృత్య మధ్యయనము దాన
సర్వకర్మములును శాసితంబులు వాని, నడప వలయు నిష్ఠ యొడప కతఁడు. 222
ఉ. కానిపథంబునం జనక కారుణికత్వము గల్గి శాంతిమ్మఁ
దా [1]నడవంగ విప్రున కుదాత్తధనం బొడఁగూడె నేని సం
తానముఁ [2]గూర్వ నర్హులకు ధర్మనిరూఢతఁ బంచి పెట్ట దు

1 నడపంగ. 2 గూర్వ కర్హు...బంచిపెట్టి.

స్థానవిదూరుఁ డై పరఁగఁ బ్రహ్లుఁడు కౌరవవంశదీపకా. 223

చ. యజనము దానకర్మమును నధ్యయనంబును దస్యుహింసయుం
బ్రజ కనురాగ మొందఁ బరిపాలన సేతయు సంగరంబున
న్వీజితనిభీతిమై నురవణించుటయుఁ నృపధర్మముల్ గురు
వ్రజతిలకాయమాన సమరంబు సుధర్మపు వీనిలోపలన్. 224

తే. అధ్యయనదానయజ్ఞంబులధిప వైశ్యు,నకునుగృత్యముల్ శుద్ధార్జనమునధనము
సంచితవ్యంబు పసుల రక్షించువాఁ డ,తండు వానికి నిది మహాధర్మ మనఘ.

క. ఈమూఁడువర్ణములకును, దామంచిగఁ బనులు సేత ధర్మపు కురుధా
త్రీమహి ళేశ్వర శూద్రున, కామెయి జీవనము వాని కజుఁడు విధించెన్. 226

క. ధనధాన్యంబులు గూర్చుట, జనపతి యనుమతము లేక చన దతనికి దా
ననిరూఢి శ్రద్ధ గలిగినఁ, జను నది సుపవిత్ర యగుట జగతీనాథా. 227

తే. అధిప త్రైవర్ణికులకును యజ్ఞవిధుల, శ్రద్ధ గలిమికి మిగులు ధర్మంబు లేదు
యజ్ఞమునకంటె నధికమైనదియుఁ గలదె, యజ్ఞకర్తయ చూవె సర్వాధికుండు. 229

వ. ఆశ్రమధర్మంబు లాకర్ణింపుము.

మ. గురుశుశ్రూషయు నాగమాధ్యయనముఁ గోష్ఠినిరాసంబుఁ ద
త్పరతఁ [1]మేఁక దొడయంగఁ దాఁ జొరమియుఁ భైక్షాశనత్వంబు ష
డ్వారకర్మంబులయందు రాగభరగాఢద్వేషముల్ లేక యె
వ్వరితోడం బగ గాక యున్కియును భవ్యబ్రహ్మచర్యోక్తముల్. 230

మ. నిజదారైకపరత్వముం గరుణయుఁ నిక్కంబునుం దాల్మియుఁ
సుజనాసంగము దేవపిత్రతిథిసంశుద్ధార్చనల్ హావ్యభు
గ్భజనంబుఁ సకలాశ్రమస్థులను శక్యప్రక్రియం బ్రోపుఁ బం
కజగర్భుండు గృహాస్థధర్మములు గాఁ గల్పించె నుర్వీశ్వరా. 231

శా. తానుఁ భార్యయు నేఁగుఁ జేరడవికిం దా నొక్కఁ డైనం జనుఁ
మానాహంకృతు లూడ్చు నింద్రియములఁ మర్దించు నచ్చో జడల్
పూనుం దాపసశాస్త్రములు సదువుఁ జల్పుఁ గోష్ఠిం తజ్జ్ఞులన్
వానప్రస్థవిధాప్రవిష్టుఁడు ప్రజావాత్సల్య [2]నిష్ణాతతన్. 232

శా. ఎచ్చోనైనను నిల్చు నాఁకటికి నేమేనిం గొనుఁ రాత్రియై
నచ్చోనెమ్మి శయించు నగ్నిపరిచర్యం బాసి వర్తించుఁ దా
నిచ్చుం గోరఁ డొకండు నింద్రియజయం బేపారుభోగంబులఁ
మెచ్చుఁ [3]మ్రొక్కును నొల్ల కుండు యతి పేర్మిఁ నిర్మలుం డై నృపా. 233

క. ఈనాలు గాశ్రమములకుఁ, బూని చొరం దగినవాఁడు భూదేవుఁడు రా

---

1 బొం దొరయంగఁ. 2 నిష్ఠాత్తకా. 3 స్రుక్కును లేక యుండు.

జైనను వీనను వైశ్యుం, డేనియు వర్తించు శుద్ధహృదయతకల్మిన్. 234

తే. సుమతిఁ ద్రైవర్ణికులకు శుశ్రూషసేసి, యాప్తసంతానుఁ డయ్యు నిలాధినాథు
ననుమతంబున శూద్రున కాశ్రమాంత,రంబుపగుఁ గాదుయతిగాఁగ రాజముఖ్య.

క. నిజధర్మవర్తి యగు స, ద్విజుఁ డగుఁ [1]బాత్రంబు దానవిధిమఖముల క
ట్ల జనేశ్వర నృపముఖులకు, నిజవిత్తను లీయ మాననీయత గలుగున్. 236

తే. వర్ణములు నాశ్రమంబులు వసుమతీశుఁ,డుక్తపథమున నడపించి యుభయలోక
సిద్ధి గనుఁదప్పఁ ద్రొక్కనిశిష్టజనులు, గలనరేంద్రున కింద్రుండుఁ డలఁపసరియె.

వ. అదియునుం గాక. 238

సీ. ఏనుంగు [2]హజ్జలో నెల్లసత్త్వంబుల హజ్జలు నడఁగినయట్లుపోలె
రాజితక్షత్రధర్మమునకు లోనయి సర్వధర్మంబులుఁ జను మఖనులు
వేదంబులును శుభవృత్తంబులును దండనీతి మాసినఁ జెడు భూతలంబు
సంస్కారరహిత మై చాల హీనతఁ బొందు, నట్లైనఁ బ్రజకుఁ జే టావహిల్లు

తే. రాజు లరసిన నెమ్మది బ్రదుకుఁ గాన, రాజు సరోత్తమముఁడు ధర్మరాజియందు
రాజధర్మంబ యెక్కుడు రా జనంగ, ధర్మదేవత యన వేఱె ధర్మతనయ. 239

వ. ఆకర్ణింపుము. 240

తే. తొల్లిమాంధాతృఁడనుమహీవల్లభుండు, విష్ణుసందర్శనము సేయ వేఁడియొకమ
హాధ్వరమునిష్ఠమైఁ జేయనమరవిభుఁడు, సన్నిహితుఁడయ్యెఁ బ్రీతినజ్జనవిభునకు.

వ. అ ట్లింద్రుఁడు ప్రత్యక్షుం బగుటయు. 242

క. అన్నరపాలుఁడు దానుక, జన్నమునకు వచ్చినట్టిజగతీశులు భ
క్తి న్నమ్రు లైరి దేహము, లు న్నేలయు ముదము మనములుం గలయంగన్.

వ. అట్లు దండప్రణామంబులు నేసి లేచి చేతులు మొగిచి నిలిచిన సురేంద్రుఁ
డన్నరేంద్రునితో ని ట్లనియె. 244

ఆ. విష్ణుఁ జూడ నీవు వేడుక పడితి నా, కైన నజున కైన నరిది విష్ణు
దర్శనంబు నీదు తలఁ పెద్ది యెఱిఁగింపు, మది యొనర్చెదను మహానుభావ. 245

క. అనవుడు సాంసారికవ, ర్తన ముడుపుము భక్తిచరణతత్పరత మనం
బున దృఢముగ నొందింపుము, నను [3]జరితార్థునిఁగఁ జేయునాపుడు నగుచున్.

మ. ధరణీశా నృపధర్మముత్తమము సద్ధర్మంబులం దెల్ల నే
తెరువుక రాజరయంగఁ గాదె తగ సిద్ధిం బొందుఁ గామంబుఁ గ్రో
ధరయంబుక మగిడించి దండము సమత్వవ్యాప్తిఁ జెల్లించుచుక
ధరఁ బాలించినరాజు వొందుగతిఁ బొందఁ శక్యమే యేరికిన్. 247

వ. అని పలికి పురందరుం డందఱు రాజులం గలయం గనుంగొని. 248

---

1 బ్రాహ్మండు; బాత్రుండు. 2 సంజలా...యజ్ఞలు నడఁగిన, 3 జరితార్థుఁడుగఁ.

తే. లోకపాలాత్ములరు మీరు మీకు భైక్షు, చరణ మర్పా మె ప్రజఁ బ్రోపుసమరము క్త
దేహు లగుటయు నమ్మేలు దెచ్చుసంశ, యంబు పలవదు మీపద మధికతరము. 250

వ. అని చెప్పి దేవేం ద్రుండు దివంబునకుం జనియె.

చ. అది యొకఁ డేల వేదములయందుఁ బురాణములం బ్రసిద్ధకో
విదులు బహుప్రదేశముల వేమఱుఁ గాంచి మనుష్య లెల్ల భూ
మిదయితుకంటెఁ దక్కువ యమేయసుధర్మము లీడు గావు ని
ర్మదకృతదండనీతి కనరా మన మెల్ల వినంగ నెప్పుడున్. 251

ఉ. కావునఁ గామరోషములఁ గ్రాఁచుచు నాశ్రమకోటిఁ గాచుచుఁ
భూవలయప్రజఁ సమతఁ బ్రోచుచు రాజ్యము నేత మేలు భి
క్షావిధిలోను గాఁ గలుగు సారపుధర్మములఁ ఘటించు మేల్
వావిరి నప్రయత్నమున వానికి వచ్చు నృపాల యెమ్మెయిన్. 252

చ. అతిథుల దీనకోటుల ధనార్థిత లేనియతిప్రజంబు స
మ్మతిఁ బరికింపు హర్షమదమానవిషాదములం జొరంగ నీ
క తొలఁగఁ ద్రోవు నాయెడలు గావక భూప్రజఁ గాతు నన్వినీ
శ్చితదృఢబుద్ధి గల్గు మిది సేయు సమస్తసుధర్మసిద్ధులన్. 253

వ. అనిన విని యజాతశత్రుండు మహాపురుషా వర్ణాశ్రమవిధంబులుం దద్రక్షణం
బుపాయంబును దాన వచ్చుపెంపును నెఱిఁగించితి రాష్ట్రజనంబు లెయ్యది యా
చరించి సుఖు లగుదు రెఱిఁగింపవే యని యడిగిన నమ్మహీకాంతునకు శాంత
నపుం డి ట్లనియె. 254

రాష్ట్రిజనుల కర్మధర్మంబులు భీష్ముఁడు ధర్మజునకుఁ దెలుపుట.

సీ. రాజు నుత్తమగుణభాగ్జిష్ణు నభిషిక్తుఁ గావించుకొని యెల్ల కార్యములును
దస్మఖంబునఁ జెల్లఁ దద్దయు సుఖ ముండఁ బడయుదు రొకఁడు భూపాలనంబు
నేత లేకున్న దుశ్చేష్టితు లై జను లన్యోన్యదారధనాపహరణ
మాచరింతురు మీలయట్టుల బలవంతు లల్పులఁ దమకు నాహారసులుగఁ
తే. గొంద్రు భూపతి లేకున్నమంద్రెజనము,లధిపకృషి సేయుటయును జేహారమాడు
టయునుగోరక్షు గావించుటయును మొదలు,గాఁగ బ్రదికెడు తెరువులుగాసిగావె. 256

వ. వినుము.

సీ. జనులొక్కతఱిఁదొల్లి సమయంబుదమలోనఁ జేసిక్రూరతయుమ్రుచ్చిమియఁబుంకు
నై ఁపక యట్టిదుర్జను నందఱును గూడి శాసించువారుగాఁ జాలి తమకు
నధిపతియుఁగ నొరు నాసపడక యుండి నడవడి బహుకారణములఁ జిక్కు
వడిన విషణ్ణులై బ్రహ్మగానఁగఁ బోయి మాకు రక్షకుఁడుగ మహీపుఁడొకఁడు
తే. వలయు రూపింపుమాతనిఁ గొలిచిబ్రదుకు,వారమనుటయు నజుఁడునువారివలని

కరుణమనువునిరూపించెనరు లసత్య,[2]చరితు లనిపాలనమునకుఁజోరఁడయతఁడు.

వ. చొర కున్న నజ్జనంబు లమ్మహాత్మునితో నీకుం బుయిలోడ నేల ప్రజలచేతఁ బశువులయందును బసిండిని నేఁబది యగునంశంబును ధాన్యంబున దశమభాగంబును భండారంబుగాఁ బుచ్చికొని శస్త్రోపజీవుల నెల్ల నీవారిం జేసికొని బలవంతుండ వై దుష్టనిగ్రహశిష్టప్రతిపాలనం బాచరింపు మేమందఱము ననుసరించి నీపనుపు చేయం గలవార మధర్మవర్తనులు నీచేతంజెడువారు ధర్మవర్తనులు నేసినధర్మంబున నాఱవపాలు నిన్నుం జేరం గలయదిగా నొడంబడితి మింద్రుండు దేవతల రక్షించుమాడ్కి మమ్ము రక్షించుకొని సుఖంబుండు మనుటయు.

క. అతఁ డొడఁబడి యత్తెఱఁగున, నతిబలవంతుఁ డయి నీతి నంచిత మగుసు
ద్ధతవిక్రమమునఁ దగ నీ, క్షితిఁ బాలించె సుఖు లై రశేషజనములున్. 259

ఉ. కావున మేలు సేయఁదె జగజ్జనకోటికి రాజునాజ్ఞమ్మేఁ
బోవుట యాతనిం దగినపూజలఁ దృప్తునిఁ జేత దేవసం
భావనఁ [4]గొ ల్వతం డొకటఁ బాడి దొఱంగిన నైఁచు టిట్లు సం
భావితుఁ జేయఁగా నతనిపం పొనరింతురు మ్రొక్కి శత్రులున్. 260

క: తనవారు పెద్ద సేయని, మనుజేశు నరాతిజనులు మదిని సరకుగాఁ
గొన రది భూప్రజ కొప్పదు, వినుకావునఁ బతికిఁ బ్రజలు వెఱచుటయొప్పున్.

తే. వాహనాసనశయ్యానివాసములును, భోజ్యగంధమాల్యాంబరభూషణములు
గుప్తియునునరపతికినెక్కుడుగవలయు,ను[3]తలంపుతోమనుటభూజనులగుణము.

చ. అతఁడును మందహాససహితాలపనంబును సత్యభాషణ
వ్రతమును సంవిభాగనిరవద్యతయుఁ [4]సమభావముం గృత
జ్ఞతయు జితేంద్రియత్వముఁ బ్రసాద[4]ఫలంబును గల్గి భూమికిం
బితృసముఁ డై విరోధిజనభీషణసారత నొప్పఁ బెం పగున్. 663

వ. అనుటయుం గౌంతేయాగ్రజుండు మనుష్యుల కెల్ల రా జధిపతియును దైవం
బునుం గా విప్రులు సెప్పి రట్లగుట యేమిటనో యని యుండుదు నది మీ
వలనం బ్రస్ఫుటంబు గా వింటి నని పలికిన గాంగేయుం డింకనుం జెప్పెదఁ
దొల్లి వసుమనుం డనుమానవేంద్రుఁడు నీవపోలె వితర్కించి బృహస్పతి నడిగిన
నతం డతనికిఁ జెప్పినభంగి యాకర్ణింపు మని యిట్లనియె. 264

బృహస్పతి వసుమనుం డనురాజునకుం జెప్పిన రాజధర్మప్రకారము.

తే. లోకములు లోకధర్మంబులును నృపాల, రాజమూలములుల్ రాజవిరహితమైన
పుడమి జనులకు నింకినమడువులోని, జలచరంబులు పడుపాటు సంభవిల్లు. 265

క. తరణిశశాంకులతేజ, స్స్ఫురణము లే కున్నయట్లు భూజనములు ని

---

1 నిరతులని...జోరఁ డవఁడు. 2 గొల్వ నాఁత డొకపాడి. 3 తలంపునఁ బ్రజలకు మనుట గుణము. 4 గుణంబును.

ర్భరదురితతఁ జేడ్పడుదురు, నరపాలకవిహితపాలనము లేకున్నన్. 266

క. తనధన మిది యని యూఱడి, మనఁ బరిణయ మాది యైనమహితోత్సవముల్
గొనియాడ నెవ్వరికి వ,చ్చునె జనపాలుం;పు లేనిచో నిర్భయతన్. 267

తే. విభుఁడు లేకున్న జనములుసభయహృదయు, లగుచుహాహానినాదంబులడరఁదల్ల
డిల్లుదురు రాజులేమియ యెల్లవారు, లేమి కల్మియ కల్మి దుర్లేపరహిత. 268

క. యాగములును భోగములును, ద్యాగములునుబహువిధములధర్మములు మహా
భాగా నరపతిరఁ, యోగంబునఁ జెల్లుఁ బ్రజకు నుల్లాసముగన్. 269

క. ఒకరునికి నలిగి యాతని, సకలహిరణ్యంబు రత్న సంచయమును బు
చ్చుకొనుం దనవలచినవా,నికి నిచ్చు ధనేశుఁ డంద్రు నృపు నట్టితఱిన్. 270

తే. చారచక్షుఁ డై కను నెల్లజగము నపుడు
సూర్యుఁ డంద్రు నరేంద్రు నకార్యకరులఁ
దనుము నయ్యెడ జనుఁడు నాఁ జను నతండు
దేవతాత్మకుఁ డగుట సందియమె యధిప. 271

క. విను నృప సమ్రాట్టు విరా,ట్టనియెడుశబ్దములఁ బొగడు నాగమములు నె
ట్టన భూపాలకునని న,తనిఁ దగ నర్చింప కుండఁ దగునె యొకులకున్. 272

క. నియతిమెయి నెవ్వఁ డింద్రియ, జయమును భ_క్తియును జి_త్తసారము దృఢసం
1శ్రయతయుఁ గలిగికొలుచున్నృపు, నయసంపన్నుఁడుగఁజేయునధిపతియతనిన్. 273

క. రాజునకుఁ బ్రజ శరీరము, రాజు ప్రజకు నాత్మ గాన రాజుం బ్రజయున్
రాజో_త్తమ యనోన్యవి,రాజితు లై యుండవలయు రక్షార్చనలన్. 274

వ. అని యిట్లు బృహస్పతి యుపదేశించినం గౌసల్యపతి యగునవ్వసుమనుండు ప్ర
యత్నంబునం బ్రజాపాలనం బాచరించె నని చెప్పుటయు ధర్మనందనుండు
రాజు జనపదపరిపాలనంబును శత్రువధంబును మొదలైన కృత్యంబులు నడపు
తెఱం గెఱిఁగింపవే యనుటయు భీష్ముం డి ట్లనియె. 275

క. తనుఁ దాన తొలుత గెలువఁ, మనుజపతికి వలయుఁ బిదప మార్తర గెలువఁ
మనమునఁ దలంచునదియును, దను గెలువనిపతికి గెలువఁ దరమే పగఱన్. 276

ఆ. వినుము తన్ను గెలుచుటన వేఱొకండె పం,చేంద్రియములఁ 2దూలనీకకొలఁది
నాఁగుటయ జితేంద్రియత్వంబు గలరాజు, రిపులఁ జెఱుపఁజాలు నృపవరేణ్య.

క. ఆరామాకికనిజసం, చారస్థలములకు దేశసంధులకుఁ బురీ
ద్వారములకు నగరికిని ధ,కారమణుఁ డొనర్ప వలయు రక్షలు నియతిన్. 278

తే. అరులకడ నిజభూమియం దనుజతనుజ, బాంధవామాత్యమిత్రులపాల వేష
ధరుల వేగులఁగాఁ బెట్ట ధరణిపునకు,వలయునొండొరునెఱుఁగనివారిఁగాఁగ.

క. తను హీనుం డని యెఱుఁగక, మును ప్రబలునితోడ శీఘ్రమున సంధానం

---

1 శ్రయముఁ గలిగి కొలుచుం గృప, నయసంపన్నునిఁగ. 2 బాఅనీక,

బొనరింప వలయు నతనికి, ధనం బొసఁగియ్యెనఁ బతికిఁ దగుఁ నిలఁ గావన్. 280

క. మత్తుఁ బ్రమత్తుని విషయా, యత్తుని దుర్బలునిఁ జూచి యట్టిపగతుపై
నెత్తునది శిఖివిషాదుల, నుత్తల పెట్టునది యతనియుర్వీ గడంకన్. 281

ఆ. కయ్యమునకు వలదు కాల్దివ్వ నధిప సా, మమున భేదమునను మార్తుమనము
మెత్తఁ జేసి [1]చెఱుచు మెయినడిఁ దప్పించు, కొనుతెఱుం గెఱింగికొనుట మేలు.

చ. జనకుఁడుఁబోలె నర్థిలిఁ బ్రజం బరికించుచు షష్ఠభాగముం
గొనునది వారిచేత నఁడఁ గోటివిధంబుల నాప్తదఱులం
గని వనగోకులాకరనగప్రముఖార్థకరంబు లారయం
బనుచుచు నన్నిటఁ ధరణిపాలుఁడు గన్నిడి యున్నఁ బెం పగున్. 283

సీ. కోట యేమఱి కెడ్డుఁ బాటించి గడ్డియు ఖాణంబుఁ గొల్చును గట్టియలును
నేయునూనియయును నాయుధమ్ములు నౌషధములునాభీలయంత్రములుఁగూప
ములు లోనుగా నందు వలయువాని సమగ్రములుగ సంపాదించి భూరిధైర్య
శౌర్యాదిగుణముల నడిసన్నయాప్తయోధులఁ బెల్లమర్చుట యలఘునీతి

ఆ. పగతుఁ డలిగి నడచుపథమునఁ దృణకాష్ఠ,ములును ధాన్యతోయములును లేక
యుండఁ జేసి మిత్రమండలేశుల నెత్తి, యరుగుదేరఁ బనుచునది విభుండు. 284

వ. మఱియు రాజునకు రక్షింపవలయునది స్వామ్యమాత్యజనపదకోశసైన్యమిత్ర
దుర్గంబు లనురాజ్యాంగసప్తకంబు గన్నిడి యరయవలయునది సంధివిగ్రహ
యానాసనద్వైధీభావసమాశ్రయంబు లనుషాడ్గుణ్యంబు నడపవలయునది
ధర్మార్థకామంబు లనువర్గత్రితయంబు పాటింపవలయునది మంత్రప్రభుత్వో
త్సాహంబులనుశక్తిత్రయంబు నిజవశవర్తిం జేయవలయునదిసత్త్వరజస్తమంబు
లనుగుణత్రికంబు విశేషించి ధర్మసేవ సంతతంబు నాచరింపవలయునది ప్రమా
దంబున నర్థకామంబులు హీనంబు లైనను ధర్మనిష్ఠంజేసి ధరణీపరిపాలనంబు
సుస్థిరం బై చెల్లు నాంగిరసభార్గవాదు లగుపెద్ద లిట్లని చెప్పిరి త్వక్చక్షుశ్శ్రో
త్రజిహ్వాఘ్రాణంబు లనుబుద్ధీంద్రియంబులును వాక్పాణిపాదపాయూపస్థంబు
లనుకర్మేంద్రియంబులును మనంబునుం గూడ నేకాదశసంఖ్యం బైనయింద్రి
యజాతంబు జయించి కామజంబు లగునక్షమృగయాస్త్రీపానార్థదూషణంబు
లును గ్రోధజంబు లగువాక్పారుష్యదండపారుష్యంబులును నైనసప్తవ్యస
నంబులం దగులక యజ్ఞాధ్యయనదానతత్పరుం డగుచు దుర్మంత్రులకుటిలవా
క్యంబులకు లోను గాక నయవిక్రమక్రమజ్ఞులైనయమాత్యులతో దైవమాను
షచింతనంబు సేయుచు దేవబ్రాహ్మణప్రణామతర్పణరక్షణంబులం జేసి యశుభ
నిరాసనంబును శుభాస్థానంబును నొనర్చుఁ బ్రజలం బాలించుభూపతి
యుభయలోకసిద్ధులం బొందు. 285

---

1 చెఱిచి.

తే. అనిన విని ప్రీతి ధర్మనందనుఁడు రాజు, దండనీతియు ననఁగ నుదాత్తయుక్త
వస్తువులు రెండు నార్యప్రశస్తకార్య, సిద్ధి గావించు [1]తరములు సెప్పు మనఘ.
వ. అని యడిగిన నప్పుడమితేనికి సరిత్సూనుం డి ట్లనియె. 287
క. భూరమణుఁడు గాలమునకుఁ, గారణ మె ట్లన్న ధర్మగతి పూర్ణత నొ
ప్పారంగ దండనీతిస,మారంభము నడపుఁ గృతయు[2]గాగతి నధిపా. 288
వ. అందు. 289
క. ధర్మంబు వెరుఁగు వైదిక, కర్మఫలము లెసఁగు బుధునికాయము ప్రజకుఁ
శర్మం బొనర్చు నాయుపు, పేర్మిఁ బొరయు [3]దునక పెద్ద పృథివి ఫలించున్. 290
తే. రాజు మూఁడుభాగముల ధర్మంబునడపుఁ, ద్రేత నమ్మెయినది ప్రజాప్రీతిసలుపు
ద్వాపరంబున నర్థంబ యోపి చెల్లఁ, జేయు నక్కాల మమ్మాత్రఁ జెందుమేలు.
క. నరపతి ధర్మోపేక్షా, పరుఁ డగుఁ గలియుగమునందుఁ బాయును ధర్మ
స్ఫురణ మధర్మం బెందును, బరఁగును వర్ణాశ్రమములపథములు దప్పున్. 292
వ. కాలప్రభావం బిట్టిద యైనను. 293
ఆ. విభునిసకలధర్మవృత్తి నత్తఱి కృత,యుగముఁ బోలు ధర్మయుక్తిమాత్ర
లరయ విభుల కెట్టు లయ్యె [4]నయ్యెతఱు,లవులయుగములట్ల యగు నృపాల.
వ. అనుటయు నెట్టివాఁ డైన విభునిశుభంబులు వొందు ననుటయు ధర్మనంద
నునకు మందాకినీనందనుం డి ట్లనియె. 295
మ. అరయుం దప్పు కృతం బెఱుంగు మదలోభావేశముల్ లేవ ము
ష్కరుఁ డాత్మస్తుతి లేదు సేయునియతిం గార్యంబు లీగుల్ ఘన
స్థిరముల్ శూరుఁడు గర్వి గాఁ డశఠుఁ డస్త్రీలోలుఁ డక్రోధనుం
డరి [5]నొవ్వం గొనఁ డన్నొగడ్తఁ గనురా జత్యంతదీప్తం డగున్. 296
వ. అని చెప్పి వెండియు.
ఆ. సాంగవేద వేది యగుపురోహితుఁ డెప్డు, నగర మెలఁగవలయుఁ దగవుఁ గృపయుఁ
జక్కటియును గలుగు సచివునప్పనములు,నరులు నరయఁబనుచునది విభుండు.
క. పరుసఁదనము మెయి నరిగొనఁ,జొరఁదగ దది పొదుఁగుగోయుచొప్పగు వినుపా
ల్గురియించుకొనఁ దలంచిన, నరయ వలదె గోవుఁ బ్రజయు నట్టిద యధిపా.
ఆ. కోరి తోఁటవాఁడు కుసుమఫలంబులు, గోయునట్లు రాజు గొనఁగ వలయు
[6]నప్పనములు నటకి యంగారములు సేయు, భంగి యైన భూమి పాడు గాదె.
క. దయఁ బ్రజ రక్షించుటకు నె,నయె తపములు నధ్వరములు నరవర దానా
జయమును లక్ష్మియునుం గీ,ర్తియు సుగతియుఁ గలుగు వసుమతీనాథునకున్.

---

1 తెఱఁగులు. 2 గాకృతి. 3 దున్నకయును బృథివి. 4 నట్టితెఱంగు. 5 నొవ్వంగఁ గొనం డనం బరఁగురా. 6 నవ్వనంబు నటకి.

వాయుదేవుఁడు పురూరవునకుఁ జెప్పినరాజధర్మప్రకారము.

వ. విశేషించి పురోహితుం బాటింప వలయు వినుము తొల్లి యైలుం డగుపురూ
రవుండు వసుధ విప్రక్షత్త్రియులం దెవ్వానిధనం బై యుండు నని వాయు
దేవు నడిగిన నమ్మహాత్ముండు చతుర్ముఖునిముఖబాహూరుపాదంబులు బ్రాహ్మణ
క్షత్త్రియవైశ్యశూద్రులకుఁ బ్రభవస్థానంబు లగుట సెప్పి యి ట్లుత్కృష్టప్రభ
వుండై సర్వవర్ణంబులకు నీశ్వరుం డగుబ్రాహ్మణుం డీపృథివీధనధాన్యాదిసమ స్త
వస్తువులునుం దా ననుభవింపను నొడ్లకు నొసంగను [1]నుక్తుం డగుట దండనీతి
ధారణంబునకు క్షత్త్రియుం జొనిపె బ్రాహ్మణశాంతిపరత్వంబున క్షత్త్రియాధిప
త్యప్రాప్తి పతిలేమి నంగన దేవరనిం బ్రతిగ్రహించిన ట్లున్నది యిది భూమి తెఱం
గిట్లగుటంజేసి నిజధర్మక్షీప్తుండును విధ్వాంసుండును శాంతుండును నగుపురో
హితునకు సర్వసంపదలును సమర్పించి జనపతి శుశ్రూషాపరుండును సహంకార
రహితుండును నై దండనీతి నయించి యుభయలోకంబులనుం బెంపువహించు.

క. రసగంధాద్యనుభవములు, పొసఁగవు భీత మగుచిత్తమున భయముం బా
ప సమర్థఁడు గావున నృపుఁ, డసమానప్రభుతఁ బొందె నవనీనాథా. 303

క. అని వాయుదేవుఁ డి ట్లన,జనపతి బోధించె ననుడు శాంతనవున క
మ్మనుజపతి యిట్టు లను నే, పనులఁ బురోహితుఁడు మాన్యభావము నొందున్.

వ. అనిన నాధర్మతనయుతో నద్దేవవ్రతుండు పురోహితవిషయంబులుగా శుక్రుం
డు సెప్పినవాక్యంబులు గల వుపన్యసించెద నాకర్ణింపు మని యి ట్లనియె. 305

తే. అమరగరుడగంధర్వవిద్యాధరాది, దివ్యులకు నధ్వరంబులఁ దృప్తి సేసి
పరమశుభములఁబొందుభూవరుఁడుదాని, కెల్లమూలంబుదగుపురోహితునిబుద్ధి.

క. రక్షఃపిశాచ[2]గుహ్యక, యక్షాదులు బాధ వెట్టు నవనీనాథుఁ
దక్షపురోహితమంత్రసు, రక్షాసంస్కారవిధివిరహితుం డైనన్. 307

క. వివిధోత్పాతంబులకుఁ, నవళులలోఁ దోఁచుకీడునకుఁ దోడ్తో శాం
తివిధానంబున నిరసన, మవును బురోహితునిచేత ననవద్యముగన్. 308

వ. ఈవాక్యంబులం దాత్పర్యంబు గలుగుము బృహస్పతియును శాంతికంబును
బౌష్టికంబును శత్రునాశంబునుమంత్రాధ్యపురోహితసాధ్యంబు లనియెం గావున
నీవును సంభావితపురోహితుండ వగుము. 309

క. పరిశుద్ధి లేనికుత్సిత, పురోహితులు నీచదశలఁ బొందుదురు మహీ
వర యల్పమె శుద్ధుం డై, పురోహితత్వంబు నేఁత భూపతినగరన్. 910

క. ఆరోగ్యము గలయుత్తముఁ, బౌరోహిత్యంబు నడమఁ బనుచునది ధరి
త్రీరమణుఁ డతఁడు దాను స, మారంభము లెల్ల నేకమతిఁ గనుఁ గొప్పున్.

క. బ్రహ్మక్షత్త్రము లొంది య, జిహ్మము లై కృత్యములు విశిష్టతనడపఁగా.

---

1 యుక్తుండు దండ. 2 జృంభక.

బ్రహ్మాదులు హర్షింతురు, బ్రాహ్మణముఖవర్ణసమిత ప్రమదముఁ బొందున్. 312

వ. ఈయర్థంబునం ద్వైలకశ్యపసంవాదం బనునితిహాసంబు గలదు విను మైలుండు గశ్యపుని బ్రహ్మక్షత్త్రిప్రకారం బడిగిన నమ్మనుజపతికి నమ్మునీంద్రుం డి ట్లనియె.

ఆ. క్షత్త్రిమునకుఁ బుట్టఁ గాఁ బట్టు బ్రహ్మంబు, బ్రాహ్మణునకు యోని రాజు గాన
యుభయవర్ధనంబు నొండొంటి విడువమి, వెలుఁగు రెండు మాయు విడిచెనేని.

క. తమలోనఁ బొందు గలవి, ప్రమహీశులఁ బ్రజయుఁ బొదువుఁ బ్రజచే మాన్య
త్వము వడయఁగ నేరదు భే,దము గలిగిన నలఁతు రొలసి దస్యులు ప్రజలన్.

తే. అట్టిదశఁ బుట్టు రుద్రునియలుకి దాన, సకలమునకు వినాశంబు సంభవిల్లుఁ
గాన యెల్లవిధంబులఁ గలసి యుండ,వలయు నృపుఁడుఁ బురోధయు వసుమతీశ.

క. వినుము విశేషించి జనన, జనితోస్మతి విప్రుఁ డతని జనపతి వినయం
బున నడప వలయు దానను,మనుగడ యిరువురకుఁ బ్రజకు మహనీయ మగున్.

కుబేరునకు ముచుకుందునకుఁ గలిగినసంవాదము.

వ. అని చెప్పి 1పురోహితునివిశేషంబు ముచుకుందుం డనురాజునకు వైశ్రవణున
కుం గలిగినసంవాదంబునం బ్రకటం బయ్యె నత్తెఱం గెఱింగించెద. 318

మ. విను మారాజు సమస్తదిగ్విజయమున్ విస్ఫూర్తిమైఁ జేసి తాఁ
దనలా వారయుబుద్ధి వైశ్రవణుమీఁదం బోవ నాతండు ద్వై
త్యనికాయంబులఁ బంచినం దెరువునం దత్సైన్యముల్ రాజుమూఁ
క నతిక్షుభ్యము గాఁగఁ జేయుటయు స్రుక్కం బడ్డచిత్తంబుతోన్. 319

క. నృపతి పురోహితు దూతీనఁ, దపముల మంత్రముల దేవతాపూజల వీ
ర్యపటుత్వ మతనిసేనకు, నపరిమితము సేసె నమ్మహాత్ముం డధిపా. 320

ఆ. బ్రహ్మక్షత్త్రిఁ బేర్చి రాజన్యము ద్వైత్య, సేన బడలువడఁగఁ జేయ నాతఁ
డతిరయమున ముట్టి నలకఁ గుబేరుండు, ననికి వెడలె నిజబలాన్వితముగ. 321

వ. వెడలి సమరంబు సేయుసమయంబునం గిన్న రేశ్వరుం డన్న రేశ్వరు నాలోకించి.

శా. దక్షుం డై తిటు బ్రహ్మక్షత్త్రిన భవద్బాహావిలాసం బమి
త్రక్షోభం బొసరించెనే యనుడు నాతం డిట్లు నీ వంటి బ్ర
హ్మక్షత్త్రింబుల కేక యోనిజననం బవ్యోధ[2]గల్పించె యో
గక్షేమాకలనంబు సంగతము లే కావింప బంపండొకో. 323

వ. అనుటయు ధనదుండు సాంత్వనస్వరంబున. 324

ఉ. నాకును నీకు నేటికి రణం బొనరింపఁగ నేను బంప నీ
వేకముఖంబుగా ధరణి యేలును నావుడు నవ్వి యవ్విభుం
డీకుపతిత్వ మెల్ల నొరునీగి మహత్త్వకరంబె విద్విష
ద్భీకరమద్భుజార్జితమ పెం పొనరంగ భుజింతు దిక్పతీ. 325

---

1 పురోహిత విషయంబు. 2 గల్పించి.

వ. అనిన విని పౌలస్త్యుండు నీ వధికుండ వట్లు సేయు మని గారవించి ముచుకుం
దుండు ముదితుం డై చని సకలోర్వీయు నిర్వక్రవిక్రమంబున నేలె నని చెప్పిన
విని యజాతశత్రుండు రాజధర్మంబులయం దైశ్వర్యప్రీతిపుణ్యలోకంబులు నిర
తిశయంబుగాఁ జేయం జాలునది యెయ్యది యని యడిగిన. 326

ఆ. అతని కిట్టు లనియె నమరతరంగిణీ, సూనుఁ డధికభీతు లైనసజ్జ
నులకు నభయమొసఁగి యలఘుసౌఖ్యాత్ములఁ, జేత యెంతయును విశిష్టమధిప. 327

వ. అని వెండియు. 328

క. విను పర్జన్యుఁడు భూతము, లను బండినప్రాను పశువులను బ్రోచువిధం
బును నీవు బంధువుల స, జ్జనయుతముగఁ బ్రోవు మది ప్రశస్తం బనఘా. 329

వ. అనిన విని ధర్మనందనుండు విప్రప్రభృతులకు నిజధర్మవర్తనంబుల జీవనంబులు
నడవక తక్కిన నెట్లని యడిఁగిన బితామహుం డతనితో నాపద [1]దనికిన నితర
జాతివృత్తంబు గర్హితంబు గా ద ట్లయినను నాయుధోపజీవనాదిక్షత్రధర్మం
బులం జేసి బ్రాహ్మణ్యంబు [2]వట్రపడి బ్రాహ్మణులు క్షత్రసము లగుదురు వాణి
జ్యప్రముఖవైశ్యక్రియ లాచరించి వైశ్యసము లగుదురు నిత్యానుష్ఠానంబులు
లోనుగాఁ గలయవి డిగవిడిచి దనలోభతాత్పర్యంబున [3]శూద్రప్రాయులై
చరించి శూద్రసము లగుదురు దక్కినజాతులవా రందఱుఁ దమతమతారత
మ్యంబులతో నిట్ల నిజజాతివిహీనులగుదు రట్టివారు జాత్యుత్తమకృత్యంబులకుఁ
బాత్రంబులుగారు భూకాంతుం డింతయు నెఱింగి యర్హప్రకారంబులం బ్రజ
నడపి రక్షించినం బ్రజాకృతం బగుధర్మంబునందుఁ జతుర్థాంశంబునకు నుక్తుం
డగుఁ బ్రజలఁ బాతకంబులం బొరయ కుండ నరయంజాలక [4]దండ్యదండన
రహితుం డైనమహీవిభుని వారలచేసినపాతకంబుల నాలవపాలు వొందుఁగొం
దురు బుధు లంతయుం బొందు నని చెప్పుదు రనుటయు నమ్మనుజనాథుండు. 330

ఆ. వినుము వివిధసుఖము లనుభవింపఁగ రాజ్య, విభవయుక్తిఁ దిరుగ వేడ్క లేదు
నాకు ధర్మరక్షణముమీఁదిభరముఁ ద, ల్లోపభయము మనములోనఁ బెద్ద. 331

వ. కావున. 332

చ. అనఘు యనేకదోష మగునట్టిమహీవహనంబు నొల్ల దం
డనపరుషత్వ మేటికి దృఢప్రశమంబున నేను గానకుం
జనియెద నన్న భీష్ముఁ డిది జాడ్యము గాక నృపాలధర్మమే
మనుజువ రేణ్య నీమనముమార్దవ మగ్గల మిట్టు లొప్పునే. 333

వ. ని న్నొత్తి చెప్పుటకుఁ బాండువిచిత్రవీర్యశంతను లున్న వారే నాబుద్ధి వినుము.

ఆ. ఈఁగ కాలియంతయేనియు వీసర, పోవ కుండ ధర్మమునన నడచి

---

1 గలిగిన. 2 పట్టువడి; వల్దపడి 3 సేవావృత్తినడచిన శూద్ర. 4 దండ్యులయెడ దండనీతి రహితుం డైనమహీవిభుని.

రయ్య తొంటిరాజు [1]లక్రోధకామప్ర,యు క్తదండధరణ మొప్పుఁగాక. 335
క. దానాధ్యయనయజనముల, తో నుర్వీజనులఁ గావఁ దొడఁగుట పతికిం
దా నజకల్పితధర్మము, దీనివిడుపు నరకమునకు దెరువగు నధిపా. 336
క. కావున వర్ణాశ్రమముల, నేవిధమున నైన నడపు లెడలక యుండం
గావంగ నోపునృపతికి, లే వలజ ళ్లుభయలోకలీలలయందున్. 337
వ. ఇ ట్లగుటం దెలుపునటి యొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము. 338

కేకయరాజరాక్షససంవాదప్రకారము.

క. పరమనియతిమైఁ గేకయ, నరపతి యధ్యయనవిధి యొనర్పఁగ నటవీ
పరిసరమున కేగినయెడ, ధరణీశ్వర పట్టి నొక్క దానవుఁ డతనిన్. 339
వ. పట్టినఁ బ్రబలుం డగునద్దనుజునిం ద్రోచిపోవం జాలక యమ్మహీపాలుండువాని
కి ట్లనియె. 340
సీ. మ్రుచ్చిమియును అంకు నెచ్చోటనైన నా భూమిలోపల లేదు భూమిసురులు
వేదాధ్యయనయజ్ఞవిధిదానతత్పరుల్ రాజులు బ్రాహ్మణారాధనంబు
జన్నముల్ నేతయు సమరానివర్తనవ్రతమును గలరు గోరక్షణాది
వార్తావినీతులై వైశ్యులు నడపుదు రమ్మూఁడుజాతుల కధికభక్తి
తే. తోడ శుశ్రూషసేసి శూద్రులు చరింతు, రేమిరంధ్రంబు గాంచి నీవిట్లు వెరవు
మాలి పట్టి తత్ప్రతిక్రియ లీల నన్నుఁ, దలఁప నిది నీకుఁ బథ్యమే దానవేంద్ర.
చ. అనుటయు నమ్మహాదనుజుఁ డాతని కిట్లను నట్టివానిఁ గా
నినుఁ గని వర్ణరక్షణము నిర్మలచిత్తతఁ జేయురాజు కీ
డునఁ బడ కున్కి దెల్పఁగఁ గడుం బ్రియ మై చను దెంచితిఁ మహీ
జనపరిరక్షణ యస్ఖలితసౌమ్యత నిట్ల యొనర్పు భూవరా. 342
వ. అని పలికి సఖ్యంబు సేసి చనియె నని చెప్పినం గౌంతేయాగ్రజుండు సంతో
షించి జీవనాభావంబైనచో క్షత్రియకర్మానుష్ఠానంబునకు నశక్తుం డగువిప్రుం
డెట్లు బ్రదుకువాఁ డని యడిగిన భీష్ముం డి ట్లనియె. 343
చ. మనఁ జను నుప్పు నువ్వులును మాంసము గోవు వృషంబుఁ గూడుఁ గ
ల్లును ఘృతతైలమాక్షికములుఁ ధృతకేసర మైనజంతువుఁ
ధన మధికంబుగాఁ బడయుదానికినేనియు విక్రయింపఁ గా
దనుమతి యూఁది వైశ్యకృతి నైనను విప్రున కాపదాగతిన్. 344
వ. అనిన విని ధర్మతనయుండు యజ్ఞంబు లెట్లయిన సమీచీనంబు లగు నని
యడిగిన ననిమిషనదీనందనుం డతని కి ట్లనియె. 345
ఆ. శ్రద్ధ వలయు మిథ్య చనదు వేదంబులఁ, బరిభవింపఁ దగదు భవ్యయజ్ఞ
కర్త కెపుడు నదియుఁ గాక దక్షిణలు మం,త్రార్థపోషకంబు లందు రధిప.346

---

1 లక్రోధకామత్వ, యుక్త...మొప్పెఁ,

క. ఈగతి యెఱిఁగి చేసిన, యాగము సోమాప్తుఁ జేయు నప్పురుషునిఁ ద
దో్యగ మొనర్చు మహాసుఖ, మొాగము సోమాదిరాజ్య యుక్తము శ్రుతులన్.
ఆ. అధ్వరంబుకంటె నధికంబు దపము ద,పం బనంగ మేనిప్రస్నఁదనము
నివురఁ జేత గాదహింసయు సత్యవా,క్యంబు దమము దయయుఁగానియదయ.
వ. అనిన. 349

చ. ప్రియమున ధర్మనందనుఁడు భీష్మునితో నృపుఁ డెట్టిభంగివా
నియెడఁ గరంబు నమ్మఁ దగు నిక్కపుమిత్త్రుఁడు లేనిభర్తకుఁ
నయగతి సెల్ల నేర దనిన విని యి ట్లను నాతఁ డేక బు
ద్ధియుతుఁడ వై విన వలయుఁ దెల్లముగా నెఱిఁగింతు భూవరా. 350
క. నమ్మమి మృత్యువు పెద్దయు, నమ్ముట యపమృత్యు వగుట నరపతి [1] నమ్మో
నమ్మక పని గొనునది ని,త్యమ్మును సూక్ష్మమతిఁ దాను నరయఁగ వలయున్.351
తే. తనకుమేలొనరించు నాతండుమిత్త్రుఁ, డతఁడునడపంగనెల్లకార్యములుశుభము
నొందునేమిటనేమఱకునికితోడ, నృపుఁడు మిత్త్రుపైఁగార్యముల్ నిలుపవలయు.
ఉ. మన్ననకుఁ మదింప కవమానము వచ్చిన స్రుక్క కొక్కభం
గి న్నెఱిఁ గార్యముల్ విగత కిల్బిషుఁ డై తగఁ జేయునట్టిమి
త్త్ర న్నరనాయకుండు దనరూపు[2]గ నగ్గల మైనశ్రియు న
త్యున్నతియుఁ ఘటించు మహిమోజ్జ్వలుఁ జేత సుఖావహం బగున్. 353
క. వినుమట్టి మంత్రి గామం, బునఁ గ్రోధంబునను లోభమున భయమునఁ గా
ర్యనిరూపణంబు వదలక, వినీతుఁ డై నడచు టధికవిభవముఁ జేయున్. 354
వ. అని చెప్పి వెండియు. 355
క. అన్నలుఁ దమ్ములు గలుగుట, యున్నతుఁ [3] జేయు నృపు నెంతయొఱపిళ్లయినఁ
మన్ననయు నీగియును సం, పన్నంబులు గాఁగ వారిఁ బాటింపు టురున్. 356
వ. అది యెట్లంటేని. 357
క. బలఁగము గలభూపాలుఁడు, గెలనిమహీశ్వరులబుద్ధికిని ద్రేఁ గగుచుఁ
బలియుఁ డగు లేనివానిం, జులుకంగాఁ జూతు రెట్టిశూరుం డైనన్. 358
క. ఎక్కవతక్కవమాటలు, నుక్కివములు బంది గీడు లొందించుటలుం
బెక్క దనయన్నదమ్ముల, దిక్కున నన్నియును సైఁపఁ దేజము సేయున్. 359
క. లోపల [4]రాఁజుచుఁ బొగయుచుఁ, బాపంబులు దలఁతు రోపి బలిమియు వెఱపుం
జూపక తక్కరు కెలనికి, నేపాటను వారి నడపు టెంతయు నొప్పున్. 360
తే. చాలుదురు వారు నృపతికి మేలు సేయఁ, గీడొనర్పంగఁ గావునఁ గిల్బిషములఁ
బొరయకుండంగ వారలనరసికొనుచుఁ, బొదివి నడపుట కార్యంబు భూవిభునకు.

---

1 'మిత్త్ర, నమ్మి పనులు గొనునది' అని పెక్కుప్రతులు. 2 న కగ్గలమైన 3 గాఁజేయు నెంతయును నృపతిందా...బాటించు టగా. 4 రాయుచుఁ బొగులుచుఁ...వెరవుం,

వ. అనుటయు ధర్మజుండు ధనార్జనం బేమిటం బ్రస్ఫుటం బై నడచు నని యడిగిన నతనికి భీష్ముం డి ట్లనియె. 362

కాలకవృక్షీయశ్యేమదర్శిసంవాదప్రకారము.

క. ఆయతికాఁడు వలయు నర, నాయకునకు వాని కెల్లనరులుం జేటుం
జేయఁ దలంతురు దా నవ, ధాయకుఁ డై కావ వలయు ధరణిప్రుఁ డతనిన్.

వ. ఈయర్థంబున నితిహాసంబు గల దాకర్ణింపుము కాలకవృక్షీయనామధేయుం డగునొక్కముని శ్యేమదర్శియనియెడు కోసలభూవిభునిభూమికిం బంజరస్థంబుఁ జేసికొని యొక్కకాకంబుఁ దెచ్చి యిప్పక్షి తై ర్వికాల్యవేదియని యెల్లజనంబుల కుం జెప్పుచుం దిరిగి క్రమంబున రాజుం గని యతనికక్కాకంబుఁ జూపి నీయం దర్థార్జనాదినృపకార్యంబులవలన నేమఱుట గలదు దానం బుట్టినసేగియెల్లనిప్పు లుఁగు సెప్పి నీకుం దప్పినమ్రుచ్చులం బట్టింపఁ జాలు ననుపలుకు వలికి యమ్మ హీవరునాదరంబు వడసి వీడుఁబట్టున కరిగిన.

క. ఆరాత్రి యవ్విభునియధి, కారులు సంపి రొకభంగిఁ గాకము మఱునాఁ
డారాజున కవ్విప్రుఁడు, గోరి రహస్యంబుఁ జేసికొని యెఱిఁగించెన్. 365

వ. అట్లు నియోగులకపటోపాయంబునం గాకి మృతం బగుట సాభిజ్ఞానంబుగా నె ఱిఁగించి తన పేరు సెప్పి యేను మీతండ్రిసఖుండ నతనిపిమ్మట నిచ్చట నిలువ నొల్లక వనంబున కరిగి తపంబునేయుచుండి నీమీఁదియధికస్నేహంబునంజేసి నీ దగు యోగక్షేమంబు లరయ వేఁడివచ్చి యీరాత్రంబునం బురంబునను వర్తిం చుచు భవదీయరాజ్యలక్ష్మి మధురభంగి యయ్యెను నధము లగునానియుక్తుల వలనం జోరజనసంవృతం బైనకావేరియుంబోలె నుపయోగ్యగాకునికియెఱిఁగి నీ కెఱిఁగించుట కై మిథ్యాభివర్ణితం బైనకాకంబునెపం బిడి చొచ్చితి దుర్మ తు లైనద్రోహులు దానిం జంపుటకతంబున లోనం గీడు గలుగుట నీకుం గొంత గాన నయ్యెఁ గను గలిగి యరసిన నింకనుం జేటపడియెడు నాయా ప్తియును గార్యవివేకంబుకలిమియు నమ్మి మదీయోపదేశంబు నాదరింపు మిప్పుడు నన్నాదరింపక విడిచినవాఁడ వగుము వంచకు లైన యధికారపురుషు లకు నేర్పువైఁ గ్రమంబునఁ బరస్పరవిరోధంబుఁ గలిగించి సంప్రీతి సెఱిచి నీవ లసిన ట్లొకనొకని దండింపు మని వారలం బేరు గ్రుచ్చి యుపదేశించిన. 366

క. ఆరాజు నట్ల చేసి మ,హారాజ్యస్థితికి నెల్ల నవ్విప్రు మహో
దారగుణు మంత్రిఁ గాఁ గొని, సారధనప్రీతిసుఖయశంబులు వడసెన్. 367

వ. అనిన విని కౌంతేయాగ్రజుండు మంత్రి యెట్టివాఁడు గావలయు నెఱిఁగింపు మనుటయు గాంగేయుం డతని కి ట్లనియె. 368

సీ. జ్ఞానపరుఁడుఁ బౌరజానపదా ప్తుండుఁ గార్యజ్ఞుఁడును ధైర్యశౌర్యఘనుఁడు
నక్రూరుఁడును విశుద్ధాత్ముండుఁ బతియెడ భక్త్యనురాగసంభ్రమము లెసఁగ

సమసుఖదుఃఖుఁ డై చెమరు నెత్తురుగాఁగఁ దలఁచుచు[1]నరయక తప్పుమీఁదఁ
బెట్టిన నలుకమైఁ దిట్టినఁ గలఁక దా నొందక తేర్చుచోఁ బొందు నెడఁక
తే. మెలఁగువాఁడును నిజరంధ్రములకు మాటు
సేయఁ బరరంధ్రములు గని చిక్కువఱుపఁ
జాలునిపుణుండు నై[2]నవిశాలబుద్ధి
గావలయు మంత్రిముఖ్యుండు గౌరవేంద్ర. 369

వ. అని చెప్పి. 370

క. మృదుమధురవాక్యముల నిం, పొదవెడుచినునవ్వుతోడ నుర్వీశుఁడు స
మ్మదము సచివులకుఁ బ్రజలకుఁ, నొదనింపఁగ వలయు నది మహోన్నతిఁ జేయున్.

తే. ఈగియును ప్రియవచనసంయోగమునన, కాని జనులకు సంతోషకారి గాదు
పుచ్చికొనునప్పుపల్కులపొందుకలిమి, యెదిరిమదిఁ గందనీదింతయెఱుఁగుమధిప.

వ. అనుటయు ధర్మతనయుండు జనంబులవివాదం బుడుపునప్పుడు పుడమి యేఁడు
దూఱునుం బాపంబును బొరయ కుండు తెఱంగు దెలుపవే యనిన దేవవ్రతుం
డి ట్లనియె. 373

సీ. వ్యవహారశుద్ధి సర్వప్రజాప్రియకారి యదియ భూపతికి ధర్మాతిశయముఁ
గీర్తియుఁ జేయు నక్షీణసత్యులు ధర్మపరులును నైనభూసురులు నీవుఁ
ద్రాసులుంబోనిచిత్తంబులతోడుతఁ బ్రజవివాదము లెడఁ బక్షముడిగి
విని ధనవాంఛమై ధనికులదెస వ్రాలి తిర్పక ధర్మంబు తెరువు దప్పఁ

ఆ. కుండఁ బాడిఁ దీర్చి దండింపఁ దగునెడ, ననుగుణంపుదండ మాచరింపు
మెఱుగఁ బలికితేని నుండదు ప్రజ డేగఁ, గనినపులుఁగుపిండుకరణిఁ జెదరు.

వ. దండించుట దానును. 375

క. నఱికుట యర్థముఁ గొనుటయుఁ, జెఱ నునుచుట కట్టి యడిచి చేడ్పాటొందం
బఱచుట మొదలుగఁ గలపలు, దెఱఁగులఁ దగవుమెయి నడచు ధీరవిచారా.

వ. అని చెప్పి భీష్ముండు వెండియు నిట్లనియె. 377

క. తనకడకు వచ్చి మొగ మో,డనివాఁ డగుదూత వల్కుటకుఁ గోపింపం
జనదు జననాథునకు దూ,తునిఁ జంపిన నరక మగుట ధ్రువ మని ర్హార్యుల్.

తే. కులము శీలంబు హితవాక్యములును నేర్పుఁ,గార్యవాదిత్వసద్వచోగౌరవంబుఁ
దలఁపుగలుగుట దూతయలఘుగుణము,లండ్రు దూతకునియ్యెడునార్యజనులు.

క. మొన [3]దీర్చువెరపు యంత్రము, లనేకము లొనర్చునేర్పు నాయుధములవి
స్మనువును [4]బోటులకర్జం, బును సేనాపతికి నైజములు గావలయున్. 380

క. తనయుల నైనను నమ్మిన, జనపతి సిరి గోలుపోవుఁ జతురతమై న
మ్మినవాఁడపోలె నమ్మక, యునికి సకలజనులయెడల నుర వై యుండున్. 381

---

1 నలయక. 2 సువిశాలబుద్ధి. 3 లేర్చు. 4 బోటును గర్జంబును.

తే. అనినవినిపాండవాగ్రజుండనఘపురము,భంగిగొల్లినమేలు సెప్పంగవలయు
ననుడు నమ్మహీవిభునకు ననిమిషాప,గాతనూభవుఁడిట్లనుఁ బ్రీతితోడ. 382

సీ. పరపు లోఁతును గలపరిఖతోఁ బొడవును ఘనమును నగుకోట గలిగి తగిన
వాకిళ్లు బలుపుఁగావలి నొప్ప రమ్యగృహవ్రాతములు గొమరారువీథు
లందంబు లగు మేటియంగళ్ల నెల్లవస్తువులును శోభిల్ల సుజనబహుళ
మై ధాన్యములును ఘృతాదిరసద్రవ్యములును నానాయంత్రములును బహువి
ఆ. ధాయుధములు బిరుదు లగుయోధులును బండి
తులు విలాసినులును దూతముఖ్య
పరిజనములు నెఱయఁ బరమోత్సవంబులు
మెఱయఁ బురము చెలువు మిగుల వలయు. 383

ఆ. అట్టిపురవరంబునందు రత్నస్వర్ణ, ముఖము లగుపదార్థములకు బంధు
తతికిఁ బతి సురక్షితస్థితి [1]సేయునాఁ, డధిప వినుము భూమి యరయు తెఱఁగు.
వ. అని పలికి మఱియు. 385

క. స్థలముఖ్యము లయ్యెడుపే, ర్కలయూళ్లుల నెల్ల వెరపు గలిగినవిశ్వా
సులఁ బ్రభుత యిచ్చి భూపతి, నిలుపవలయు వర్ణరక్షణీయత వెలయన్. 386

క. చోరులచేఁ జెడ కుండం, గ్రూరులచేఁ జావ కుండఁ గువలయజనులఁ
జారులచేఁ బడకుండ ధ,రారమణుఁడు నేర్పు గలిగి రక్షింపఁ దగున్. 387

క. అవు జేహారముఁ గృషియు, న్నవరణలును బసులసొంపునన యట్లగుటఁ
భువిఁ బసులు గలుగుకాఁపుల, నవనీశుఁడు గన్నప్రజలయట్లరయఁ దగున్.

క. అరి మిగులఁ గొనుట గ్రేపులఁ, బొరిమాలం బిదికినట్ల భూవర కదుపుఁ
వెరపునఁ బెనిచినయట్లగు, నరపతి ప్రజచేత నప్పనము దగఁ గొనినన్. 389

బండారంబు వృద్ధిసేయుతెఱంగు భీష్ముఁడు ధర్మ్మజునకుం జెప్పుట.

వ. అనిన విని పాండవాగ్రజుండు బండారంబు గలిగించువెర వెట్టిది తెలుపు మని
యడిగిన నాపగాతనయుం డతనికిట్లనియె. 390

క. విను కర్షకులును వణిజులు, ననఘా గోరక్షకులు ధరాధీశునకుఁ
ధన మొడఁగూడెడుచోటుల, ననేకవిధములకు నెల్ల నాదస్థలముల్. 391

తే. ధనములకు ధాన్యములకు నుత్పత్తితలము
లయినవాని కించుకయును హాని గాక
యుండఁ దనకును బండార మొదవఁ దగు ను
పార్జనము సేయ వలయు భూపాలకుండు. 392

క. పులి గూనలఁ దినుచందము, గలిగిన నంతటన నిలుచుఁగాక ధనంబుల్

---

1 సేయువాఁ.

గలుగునె మీఁదం గావున, జలగ దిగిచినట్లు గొనఁగ జను నిల సొమ్ముల్. 393

క. అరయుటఁ బ్రజవర్ధింపఁగ, నరి [1]యేఁటఁ గ్రమప్రవృద్ధ మానట్టులుగా
నరపతికిఁ గొనఁగ వచ్చు, న్వైరవులఁ బెంపఁగఁ జాల నెఱయు ధనంబుల్. 394

క. దమియింపఁ దగినవారల, సమయమున దమించి వారిసంపదలు మహీ
రమణుండు దనదుబండా, రముగా సమకూర్చు జనము రాగిల్లంగన్. 395

క. ఆపనికిఁ గీడు రోయుచు, భూపాలుఁడు ధనము గలుగుపురుషులసిరిఁ దా
జూపోపక గొనఁదగదు ద, యాపరుఁ డై పెంప వలయు నఖిలజననులన్. 396

క. ప్రభువుల నుపచారంబుల, విభుఁ డనురాగిల్లఁ జేసి [2]వెడగొనుఁ గాఁపుల్
సభయులు గా కుండ ధనం, బుభయజగత్సిద్ధి [3]పొందఁ బనుర్వీనాథా. 397

క. ఆయతి కిమ్మెయిఁ గలుగును, పాయంబులు ధర్మమార్గఫలితంబులు గాఁ
జేయుటయ మేలు నృపతికి, మాయాకృతినిపుణుఁ డగుట మతి గాదు సుమీ.

క. ధనము సవరించినఁ బ్రయో, జన మేమి యపాత్రములకుఁ జల్లి చెఱుచునే
ని నరేంద్రముఖ్య వ్యయములు, వినుఁ రక్షీయ సిరికిఁ బాత్రవిషయములైనన్.

వ. ఈభంగి యైనం గోశమిత్రరాష్ట్ర బలంబులు వృద్ధిఁ బొందు నీ విట్టితెఱంగునాఁడ
వై ప్రజల రక్షింపుము రణంబుల కలయక విరోధుల వధింపుము మఖంబు
లొనరింపుము దరిద్రులైనధరణీసురాదిసాధుల నరసి కుటుంబరక్షణంబు
సేయుము మాంధాతృనకు నాంగిరసుం డగునుతథ్యుండు సెప్పినహితవాక్యంబు
లుపన్యసించెద నాకర్ణింపుము. 400

మాంధాతృన కుతథ్యుఁడు సెప్పినహితవాక్యముల ప్రకారము.

తే. భూతవృద్ధులు ధనలాభములును గలుగు, ధర్మమునను రాజనువాఁడు ధర్మరక్షి
కై జనించెను గావున నతఁ డరోష, కాముఁడై ధర్మనిరతుండు గాఁగ వలయు.

క. వినుఁ ధర్మమునకు బ్రాహ్మణ, జనము జననదేశ మగుట జనపతి భక్తిం
గొనియాడి యసూయావ, ర్జనుఁ డై తగు విప్రకోటి సంభావింపన్. 402

చ. అనిమిషులుఁ విభీతు లగునట్టిపదంబునఁ బేర్చి ముఁ విరో
చనతనయుండు భూమిసురజాతిసువృత్తి కసూయ చేసి నె
ట్టన సిరిఁ బాయఁడే బలి దృఢం బగుభక్తివిశేష మూఁదఁ గా
ననఘు యతండు దాఁ బిదప నవ్యయసౌఖ్యవిభూతి నొందఁడే. 403

ఆ. ధర్మమునకు సిరికిఁ దగ జనించినయది, దర్వ మనిమిషులు సుదాత్తమునులు
నైన నగ్గుణమున నూనినఁ జెడుదురు, దాని గెలువ వలయు ధరణిపునకు. 404

ము. పరనారీగమనాదిదోషములు భూపాలుండు సేయంగఁ ద
ద్ధరకుఁ వర్షము లేక యుండుఁ బ్రజకుఁ దైన్యంబు వాటిల్లుఁ బె
క్కురుజల్ పైకొను నెందునుం గలయ నుక్కుం దేజముం దక్కును

---

1 యేఁటేఁటఁ బ్రవృద్ధ. 2 వెడగొనుఁ; వెదకుం. 3 ఁబొందు.

ద్ధురసైన్యంబుల శత్రు లొత్తుదురు బంధుశ్రేణికిం జేటగున్. 405

క. కాని చెయిదములు సేయక, నూనపుధర్మమున నడుచునుర్వీశుఁడు సం
తానము బంధులుఁ బ్రజయును, దానును సేనలును శుభము దలకొనఁ బేర్చున్.

వ. అని యిట్లు సెప్పినవాక్యంబులం దెలివొందిధర్మతత్పరుండై మాంధాతృండు మహా
విభూతిం బొంది నెగడె నీవును నట్ల నెగడు మనిన ధర్మతనయుండు ధర్మంబున
నెగడ దొరకొనుట యెట్టిభంగిం గలుగునని యడుగుటయు నతనితో నక్కుఱ
పితామహుండు దొల్లి కాసల్యుం డగువసుమనుండను రాజువామదేవమహాముని
నిట్ల యడిగిననతండతనికి నుపదేశించినతెఱం గెఱిఁగించెద వినుమని యిట్లనియె.

వసుమనుం డనురాజునకు వామదేవుండు సెప్పినధర్మప్రకారము.

ఆ. అర్థసిద్ధికంటె నరయనెక్కుఁడు ధర్మ, సిద్ధి దాన సకలసిద్ధులును బ్ర
శస్తభంగిఁ జేరు శాశ్వతకీర్తియు, సంభవించుఁ గలుగు సద్గతియును. 408

క. ధనమునకై ధర్మముడిసె, ననాదరము సేసెనేని నాన్యపతికి న
ద్ధనమును జెడు దుర్యశమున్, బనుగొనుఁ దుది దుర్గతియును బొటిలు ననఘా.

క. లాభంబు ధర్మనుఖ్యము, గా భరపడి మార్గశుద్ధి గనుఁగొని కైకో
ల్డా భూవరునకు నిహపర, శోభనములు సేఁత చెప్పు శ్రుతివాక్యంబుల్. 410

క. ధర్మప్రవృత్తి యయ్యును, ధర్మము నా కింతకంటెఁ దత్తద్విధులం
బేర్మిం బొరయవలయు ననుఁ, థార్మికతాతృష్ణ నత్యుదాత్తుఁడు వొందున్. 411

వ. అని తనవచనంబులం దెలివొందినవసుమనుం డనురాజుతో వామదేవుండు రా
జ్యతంత్రంబునకెల్ల నాధారభూతంబు లగుసామభేదదానదండంబులం బ్రయో
గించుతెఱం గెఱిఁగించెద నాకర్ణింపు మని యిట్లనియె. 412

క. మూలబలము సంతుష్టం, బై లాలిత మగుచు నున్న యప్పు[1]డసదుఁజో
టాలోకించి నడవ భూ, పాలకునకు దండ మతిశుభం బొనరించున్. 413

చ. సమరము సాహసం బధికసంపద లమ్మెయిఁ దెచ్చికోలు ప
థ్యమె రిపు లేల కల్గుదు రహంకృతి పెంపును నుత్కటంపుఁగో
పము మగిడింపఁ జాలునరపాలున కట్లగుటఁ హితంబు సా
మము దనయంతవాఁ డయినమానవనాథునెడఁ మహీశ్వరా. 414

క. తనభటులు గలఁగినప్పుడు, ధన మిచ్చి విరోధి నల్పతరు నైనను శాం
తునిఁ జేయవలయు దానము, సన యధికునిఁ దేర్చు టురవు నరపతి కెపుడున్.

తే. ఆయుపాయముల్ మూఁటికి ననువు గాని,యట్టిపగతునియెడ భేద మాచరింప
వలయురంధ్రముల్ దగవేదు[2]వలనుగలిగి,తత్పరత్రఁ జేయఁజాలుసాధకులఁ బనిచి.

వ. శుక్రమతంబునం బరిచయోపాయం బైనయుపేక్ష వర్తిల్లు దానిం బ్రయోగించు
భంగియుం జెప్పెద. 417

---

1 డసుదుఁజో. 2 వైపు.

మ. కలహాంబుల్ దమలోనఁ జేసిన నుపేక్షానైపుణం బొప్ప శ
త్రులఁ జూడం దగు భూతదానవులపోరుం జూచివ చ్చెమ్మెయి
స్నులు ముంటం దగఁ బుచ్చుభంగి గలుగు న్భానాథ కీ డైనమం
త్రులయేప్రు విభుఁ డిట్ల మాపునది నేర్పుం బెంపుఁ బొల్పారఁగన్. 418

వ. అని యత్తెఱంగున వామదేవుండు సెప్పినహితవచనంబులు వాటించి కోసల
పతి భాసమానం డయ్యె నీవును నట్ల వ ర్తిల్లి వెలయు మనినఁ బాండవాగ్రజుం
డు సమరంబున శత్రుల జయించునప్పటిపాడి యె ట్లుండు ననుటయు భీష్ము
డతని కి ట్లనియె. 419

ధర్మజునకు భీష్ముండు సమరంబునపాడి చెల్పుట.

సీ. పగవాఁడు బలములఁ బన్ని త్రోచినఁ దాను సబలుండై యొంటిమై సంగరంబు
గోరిన నమ్మెయి గొనకొని మాయ లొనర్చిన మాయలఁ బేర్చి గెలుపు
గొనునది వెన్నిచ్చినను బ్రమాదంబునం బడినను గ్గెదువు భగ్న మైన
శరణన్న మ్రొక్కినఁ దురగాళి యెడలిన నొరుతోడఁ బోరుచు నున్న నెట్టి
ఆ. పగతు నైనఁ జంపఁ దగ దధర్మంబున, జంపుకంటె ధర్మసమరకేలిఁ
జావు మేలు రాజు శయ్యఁ జచ్చుట గొఱ, గాదు గాన యోడఁ గాదు పోర.
క. విను చిల్ల యిడినయాయుధ, మును విషలి ప్త మగుశస్త్రమును నెట్టియమి
త్రునిపైనైనఁ బ్రయోగిం, చినసరపతి నరకమున వసించు నృపాలా. 421
క. తనకుం దోడ్పడి యని నొ,చ్చినవానిం గాంచి కడఁగి చేష్టింపక యు
న్నసరేంద్రుఁ బొందుపాపం, బునకుఁ గొలఁది గలదె భరతపుంగవ తలఁపన్.
వ. అని చెప్పి వెండియు. 423
చ. అరిపయిఁ బోయి వానిపుర మగ్గలికం జెఱుపంగఁ దద్ధరం
బరఁగుప్రజం జలంబుమెయి బాధలఁ బెట్టు టధర్మ మట్టిని
ష్ఠురత యొనర్చు టప్పటికి జూడఁగ మానఁగ రాదయేని భూ
సురగృహదేవగేహములచూఱ నవశ్యము మాన్చు టొప్పగున్. 424
వ. అనిన విని యజాతశత్రుండు రాజధర్మంబుకంటెం బాపకర్మంబు లేదు పొ మ్మని
పలికి యిట్లేని రాజున కెట్లును నధోగతి వాటిల్లుఁ గదే యనుటయు నాపగా
తనయుం డి ట్లనియె. 425
క. శరణాగతుఁ గాచియు నని, సరిపోటుల బడ్డఁ దెచ్చి యరసియు ధరణీ
సురులం బ్రోచియు నానా, ధ్వరములు నేసియును రాజు దలుఁగు దురితముల్.
క. అన విని యమ్మనుజేశ్వరుఁ, డని ననివర్తు లయి శౌర్య మభినుతి కెక్కం
దనువుఁ దొఱఁగినవారికి, ననఘా యెబ్భంగిలోక మగు నని యడిగెన్. 427
వ. అడుగుటయు నమ్మహీకాంతునితో శాంతనవుండు శక్రాంబరీషసంవాదంబు
చెప్పెద దాన నీయడిగినయది దేటపడు నని యి ట్లనియె. 428

ఇంద్రాంబరీషసంవాదప్రకారము.

సీ. అంబరీషుండు నానాధ్వరంబులు నేసి కడచని వాసవుకడకు నేఁగి
యచట నుజ్జ్వలవిమానారూఢుఁడును మనోహరిసంక్రీడనోదారచరితుఁ
డునునై వెలిఁగెడుతనదుబంటు సుదేవుఁ డనువానిఁజూచి యయ్యనిమిషేంద్రు
తోడ మదీయభృత్యుఁడు వీఁడు క్రతుముఖ్యకర్మముల్ నేయఁ డెక్కాఁరణమున
తే. నసఘునాకంబుఁ గడుఁ బేర్చియునికి గలిగె,ననుడునాజిష్ణుఁ డిమ్మహాత్మునితెఱంగు
నెప్పఁ జిట్టలు వినఁగ వాంఛించితేని, వినుముచెప్పెద నని యిట్టులనియెఁ బ్రీతి. 430

వ. శతశృంగుం డనియెడు దానవునితనూజులు సదముండును విదముండును దముం
డును ననియెడువారలు.

ఖా.బాహాగర్వము సూపఁ గోరి పటుదర్పం బొప్ప నుగ్రాహవో
ద్యాహం బూర్జితభంగిగా భయదఘూోషస్ఫీతనానావిధ
వ్యూహంబుల్ ధరణీప్రకంపనము లై యుద్దామసత్వాంగస
న్నాహత్వంబునఁ బేర్చి తోడ నడవ స్సంరంభశుంభద్గతిన్. 431

ఉ. మంచిమగండ వైననినుమార్కొనువా రయి దాడివెట్టి యొ
క్కించుకశంక లేక ప్రజ యెల్లను బెగ్గిల ముట్టి యర్థముల్
గొంచు ధరిత్రి గైకొనుటకుం గన లగ్గల మొంది యీతనిం
బంచితి సైన్యయుక్తముగఁ బార్థివ యిట్లని పల్కి తత్తఱిన్. 432

మ. పసగల వే చని దోర్బలంబున రణప్రావీణ్యముం జూపి నీ
వసురానీకముఁ ద్రుంచి భూప్రజలకున్ హర్షంబు గావించి రా
క సుమీ రాక జయంబు లేక ప్రజదుగ్ఖం బొందఁగా రాక నీ
యసువర్ణంబులపోక గా నెఱుఁగు పె క్కాడంగ నిం కేటికిన్. 433

మహాస్రగ్ధర. అనీనక సంగ్రామకేళీవ్యసనరసికుఁడై యట్ల కా కంచు నిఁ వీ
డొక్కొని యీతం డేఁగి తా నపు డసుజతతియాటోపమున్ గూఢచారుం
డసుదృష్టిం జూచి తాని ట్లను మనమున సైన్యంబుచే లేల శత్రుం
గొన నీ నేలా పురారిం గొలుతు నతనికిం గోసి యిత్తున్ శిరంబున్. 434

మ. అని నిశ్చాయకుఁడై రణం బుడిగి సైన్యంబంతయుం గ్రమ్మఱం
జనఁగాఁ జేసి పరేతభూమికి దృఢోత్సాహంబునం బోయి శం
భునిఁ జిత్తంబున నిల్పి వాలును గళంబుం గూర్చినన్ సత్కృపా
ఘనుఁ డద్దేవుఁడు ముందటన్ నిలిచి ఖడ్గంబుం దొలంగించుచున్. 435

మ. చనునే సాహస మిట్లు సేయ నిది గర్జంబే కతం బేమి యి
ప్పని కన్నం గని చక్కఁ జాఁగి ధరయున్ ఫాలంబునుం బొంద వం
దనముం జేసి యితండు నీపలుకులున్ దై తేయులం దాఁక నొ
ల్లనివాఁ డైనతెఱంగుఁ జెప్పి శివునుల్లం బార్ద్రితం బొందఁగన్. 436

ఉ. ఆపరమేశ్వరుం డితని కప్పుడు దివ్యరథోత్తమంబునుం
జాపము నస్త్రకోటియుఁ బ్రసన్నత నిచ్చి రణంబునందు నీ
యేపున కోర్వ దేవతల కేనియు దైత్యుల కేని రాదు పో
మ్మేపగఁ దేని గెల్వుము మహిం జరణం బిడ కుండు మాజిలోన్. 437

మ. అని వీడ్కొల్పిన నీతఁ డుబ్బు మదిఁ బొంగారంగఁ దే రెక్కి వే
చని దైత్యధ్వజినీప్రతాపమహిమోత్సాహంబులం జీరికిం
గొన కు గ్రోధ్దతిఁ దాఁకి పీనుఁగుల పెంగుప్పల్ గొనం జేసె న
[1]య్యనిఁ బై ద్రోచిన నిద్దఱం దునిమె దైత్యాధీశులఁ ద్రేల్మిడిన్. 438

వ. ఇవ్విధంబున సదమిండును దమిండునుం బడినం గని కోపోద్దీపితుం డై. 439

స్రగ్ధర. వీరోదారోగ్రలీలఁ విదమిఁడు సమరోర్వీ బలోల్లాస మొప్పం
జేరెఁ బాహాసముల్లాసితఘనరుచిరాసిప్రభాభాసురుం డై
యారణ్యోనాథుపైఁ బేరలుక మఱపుఁ జేయంగ నీతండు డిగ్గెం
దే రుదగ్రక్షుద్రదీప్తుల్ దెసల నిగుడ దైతేయవీరుల్ చలింపన్. 440

వ. ఇట్లు విధాతృవశంబునఁ బాదచారి యై. 441

మ. దనుజుం దాఁకి కృపాణఖేలనము చిత్రంబై వెలుం గొందఁ ద
త్తనుసంఛేదన కేలి సల్ప నతఁడుం దన్నుం బటుప్రస్ఫుర
ద్ఘనకాక్షేయకధారఁ జీరఁ బడియెం దా నాతనిం గూల్చెఁ ద
క్కినదైత్యావలి విచ్చె నల్లడఁ బరిక్షీణోద్యమత్వంబునన్. 442

వ. ఇట్లు నిశ్శేషంబుగాఁ బరవీరులం బరిమార్చిన నీరాజ్యంబు పూజ్యంబై వెలసె
భూప్రజయుం బ్రమోదంబు నొందె ని త్తెఱంగున నీసుదేవుండు సుకృతవంతుం
డై యింతటిపదంబున కర్హుం డయ్యె నేయజ్ఞంబులును సంగ్రామయజ్ఞంబునకు
సదృశంబులు గావు వినుము వీరమస్తకరాశివేదికగాఁ గృపాణబాణాదిసాధనం
బులు నమిత్స్రిక్స్రివంబులుగా శోణితం బాజ్యంబుగా మాంసంబు పురోడా
శంబుగా వీరవ్రతదీక్షితుండు సమారాధ్వరంబుసలిపిరుధిరజలపూరయు మస్తిష్క
కర్దమయుఁ గేశశ్మై వాలయు[2]నాంత్రఫేనయు భేరిమండూకయు హేతిమీనయు
గజకళేబరపులినయు నగునమరపుణ్యనదినవభృథస్నానంబుసేసి మదీయలోకం
బున సుశ్లోకుండై నిత్యస్థితి నత్యుదాత్తపదవిం బ్రవర్తిల్లుఁబుణ్యతముండగుటకుం
దనువు దొఱఁగ వలయు నని లేదు తెగువతోడియనివర్తనగతియ చాలు నిట్టిది
రణాచరణప్రభావం బేనును బ్రబలదై తేయవ్రాత[3]శాతనసుకృతంబునం గాదె
యీదేవేంద్రత్వంబు నొందితి నని పలికిన నంబరీషుండు సమరశూరులసమధిక
పుణ్యత్వంబు దెలిసి సంభావించె నని చెప్పి దేవవ్రతుండు వెండియు. 443

---

1 య్యని పైఁ దోఁచిన యిద్దఱు 2 నాతపత్ర ఫేనయు. 3 శాసనసుకృతంబునం.

సమరానివర్తనంబువలనిఫలము.

క. జనకుఁడు ప్రతర్దనునకుం, దనకును రణ మైనయపుడు తనయోధులకుఁ
వినుఁ నాకంబును నరకముఁ, గనుఁగొనుఁ డని చూపి చెప్పెఁ గౌరవముఖ్యా.

తే. పుణ్యతమము భోగాస్పదంబును మనోహ
రాంగనాజనబహులంబు నైనయది ర
ణంబు బిరుదులై చేసిన నరులనెలవు
[1]దూరఁ బందలచో టిది దుగిఖమయము. 445

వ. అని తనమాహాత్మ్యంబునం జూప నోపినయుభయస్థలంబులుం జూపం జూచి యేచి యవ్వీరులు దెంపు వొంపిరివోవం దఱియ నుఱికివైరుల జయించిరి సమరంబు తెగువ దీప్తలక్ష్మిం గరం బొనర్చుఁ బుణ్యతమలోకంబు లిచ్చుంగావున శూరం డధికపుణ్యోదారుం డని యిట్లు దేవవ్రతుండు ధర్మసూనునకు సమరానివర్తనజనవిశేషం బెఱింగించె నని చెప్పిన విని యటమీఁద వారలసంప్రశ్నోత్తరంబుల ప్రవర్తిల్లినవిధంబులు వినుపింపు మనుటయు. 446

మ. పరమాయుఃపరమార్థసిద్ధిపరమప్రావీణ్యసంపాదనా
దరసంభావితభక్తలోక నిగమాంతస్థితహార్ద్యగ్రసం
చరణప్రౌఢమయూర చిత్రమహిమా సర్వాత్మవిజ్ఞానసం
పరిపాకప్రకటాకృతీ శమదమోదాభ్యావహితస్వీకృతీ. 447

క. యనునియమాదభ్యస్తాంగ, క్రమాభ్యసననిర్మథితవికారసుచేతఁ
కమలామోదమయాత్మా, [2]సమతా రాహిత్యశస్య సర్వనమస్యా. 448

మాలిని. సమధికనిరవద్యస్వైరనిత్యప్రభుత్వా
విమలమహిమ హేలావిర్భవత్సర్వసత్వా
నమదమలినచిత్తోన్నత్యదీవ్యన్మహత్వా
దమమహితతపస్సద్భావసంవేద్యతత్వా. 449

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజితిక్కనసోమయాజిప్రణీతం బైన శ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందు ద్వితీయాశ్వాసము.

---

1 దురముపందల, 2 సమానరాహిత్య...సమస్యా.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము, తృతీయాశ్వాసము.

ధుర్యకరణ సమ్య
గ్బోధాత్మవిహరణ దివిజపూజ్యచరణ యా
రాధకభరణ నిరాధి
వ్యాధికరణ సౌమ్యకిరణ హరిహరనాథా. 1

కాలనిరూపణాదు లగురణోపాయంబుల ప్రకారము.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కి ట్లనియె నిట్లు శూరులు పుణ్యతమ పురుషు లని విని కుంతీనందనాగ్రజుండు గంగానందనుతోఁ గాలనిరూపణాదు లగురణోపాయంబు లెఱిఁగింపు మనుటయు నతండు భరితాదరుం డై. 2

సీ. వానయు సీతును వర్జించి మండువేసవి గాక మున్న సస్యములపంట
లొదవెడుతఱి నెత్తునది శత్రుపయిఁ బూరి గట్టియల్ నీళ్లులుఁ గలుగు తెరువు
గాఁ జూచి నడచుట గర్జంబు సిడములుఁ గంకటంబులును బల్కలును విండ్లు
మొద లగునాయుధంబులు రథగజహయంబులసవరణలు నపూర్వభంగి

తే. నొప్పి యరిభీకరంబులై యుండవలయు, శంఖకాహళపటహనిస్వాణముఖము
లైనతూర్యముల్ మంచివి యైన లెస్స, యధిప విడిదల సమతల మగుట మేలు.

క. చరులఁ బనిచి యరుల తెఱం, గరయుచు వా రెదురు నడచునట్టి దయిన దె
ప్పరపుం దెరువున డప్పిం, బొరసినయొడ విడియుచోటఁ బొడుచు టురవగున్. 4

ఆ. నిదుర పోవుచోట నీరు దవ్వై వడఁ, బడినయొడను [1]గూడు దడసి సొలసి
నపుడుఁ జెదరి యున్న యవసరమునఁ బగ, వారిఁ బొడిచి చెఱుపవలయు నధిప.

సీ. చెట్టును తొయ్యును మిట్టయుఁ బల్లంబుఁ గలిగినచోటు గాల్బలమునేల
వినుము నీళ్లును రెంపియును లేక సమవిశాలము నైనచోటు గుఱ్ఱములనేల
కమ్మి గ్రుంగక [2]గదుగదుప రొంపులు గలుగమి నొప్పుచోటు రథములనేల
గొడనెడ వ్రాఁకులు మడువులుఁ గలచోటుకురునాథ యెఱుఁగుము కరులనేల

ఆ. యేబలంబు దనకు నెక్కుడు గలిగె న,బ్బలమునేల పోరుగలను గాఁగ

---

1 జాల...పొలసి. 2 గదగదప; కడకడవ.

నినుఁడు సీతు గాలి వెనుకగా మొన నడ,పించి పొడువ సంభవించుజయము.6

చ పలకలవార లగ్రమునఁ బన్నఁగ విండులవారిఘోటకం
బులఁ గరులక్ రథంబులను భూవర వెన్వోనుకం గ్రమంబునక్
నీలిపినఁ గూడి నిల్చినయనీకమునం గడుమించి యోధులం
గలయఁగ నెందు నయ్యయిప్రకారమువారల నిల్ప బ ల్పగున్. 7

ఆ. బంటు లుత్సహించి పగఱ పోయిరి పోయి, రంచుఁ గడఁగి బొబ్బ లార్పు లెసఁగ
నతిరయమున నడరునట్లుగ దొర సము,ద్ధతి యొనర్పవలయుఁ దాఁకుదలల. 8

వ. అనుటయుఁ గౌంతేయాగ్రజుండు శాంతనవునితో బం ట్లెట్టివారు గావలయు
నని యడిగిన నతం డిట్లనియె. 9

తే. ఏనుఁ గేనుంగుఁ బేర్చిన ట్లెసకమెసఁగు,నంగములసొంపుఁ బులికిని సింగమునకు
బుట్టినట్టియుగ్రతయును గట్టిమెఱయ, వలనుఁగలయోధవీరులు వలయు ననికి.

వ. దేశవిశేషంబు లాకర్ణింపుము గాంధారసింధుసౌవీరులు కశారంబులసబళంబులం
బరిశ్రమంబు గలిగి బలశౌర్యసమగ్రులై సర్వసమరంబులకుఁ జాలి యుండుదు
రాశీనరు లెల్లకైదువులకు నేర్చి సత్త్వవంతు లై యుండుదురు ప్రాచ్య లేనిక
కయ్యంబునకు నేర్తురు కపటయోధు లై యుండుదురు యవనులుఁ గాంభోజులు
ను మథురచుట్లదేశంబులవారును గుట్టుపుబవరంబులకు నలవడి యుండుదురు
ఘూర్జరులు బ్రద్దపరుల నడిదంబులం బరిణతు లై యుండుదురు మాళవులు
రథంబులు మొదలైనచతురంగబలంబులసంగరంబుల జతురులై యొక్కఁడో
క్కఁండ పెక్కఁండ్రకైన నోర్చియుండుదురు గొందఱఁగొందఱ నిర్దేశించితి మఱి
యు ననేకదేశంబులవారు వివిధప్రకారంబుల నుండుదు రయ్యె తెఱంగు లెఱిఁగి
పెనంగించి జయంబు గొనునది యనిన ధర్మనందనుండు జయించు సైన్యంబులం
దోఁచులక్షణంబులు వినవలతు ననవుడు భీష్ముఁ డతని కిట్లనియె. 11

ధర్మజునకు భీష్ముఁడు శకునాపశకునములు దెలుపుట.

క. సైనికులమనము లుత్సా, హానూనము లగుచు నుండు హాయఘోషణముల్
వీనులకును సొగియించు గ,జానీకము లుబ్బు విజయ మగుసైన్యమునన్. 12

క. మృగములుఁ బక్షులు ననులో, మగతిం జరియించు వెనుక మందానిలుఁ డిం
పుగ వచ్చి మెలఁగుఁ గడుమే, లగుమాటలు వొడము గెలుచునట్టిబలమునన్.

క. [1]వెలడునెడఁ దెలివితో న,గ్నులు వలపల సుడియు శిఖలఁ గొమరగుఁదూర్యం
బులు గంభీరధ్వనులం, జెలఁగును జయము గొనునట్టిసేనఁ గుమారా. 14

క. అని చెప్పి మఱియు నతఁ డి, ట్లను ముట్టినపగఱసొంపు నడఁచుట యొప్పుఁ
బిను కయ్యమునకుఁ గాల్దగ్గి, వ్వినఁ బాటిలు దురిత మెట్టివిభునకు నైనన్. 15

క. చెఱుపునడు మవిసినను బెను, వెఱ మెకములు సెదరినను వివేకనిధీ యు

---

1 వెలలు నెడ...శిఖలు గొమరుగ.

క్కటి బహుళసైన్య మటినుటఁ, బటుచిన నాఁగంగ రాదు బలియుర కైనన్.
క. విను కొంద ఱైనఁ గడుఁదెం, పున మారొక్కని కడిమి మీఱి పొంగి యడరినఁ
మొన యెంతయైన విఱుగుం, జనునే కయ్యంబు [1]వొడువ శక్తులకైనన్. 17
క. ఱుమ మే లగు నైన నతి, ఱుమ దైన్యముఁ దెచ్చు నెదురు గర్వించిన గ
య్యము వొడిచి గెలిచి యరిశే,షమునెడ సదయఱుమావిశదుఁ డగు టొప్పున్.

రాజు పగఱయెడ నుండవలయువిధము.

వ. అనిన నప్పాండవో త్తముండు పుడమి యేఁడు పగఱయెడ నెట్టివాఁడు గావలయు ననవుడు నాభూపతితో భీష్ముండు బృహస్పతి దివస్పతి కెఱిఁగించిన తెఱం గుప దేశించెద నని యి ట్లనియె. 19
చ. విను మరిఁ జంపనుం జెఱుప వేచుట లేస్న ప్రతాపభాషణం
బున వెడ నుల్లికుట్టులను బొంకుల వానిఁ గలంగఁ జేసి రేఁ
చినఁ దనపూఁపు దప్పు నఱి సేయనిచందము నమ్మి యున్న చా
డ్పును మెఱయంగఁ బల్కుచుఁ గడుఁ మది నమ్మక యుండఁగాఁ దగున్. 20
చ. అరిపయి వీఁక నెత్తి చనునప్పుడుఁ దేనియ లుట్టునట్లుగా
నరపతి వానివారలు వినం బ్రియమాడుట మేలు పఱిఁ దాఁ
దిరముగఁ [2]జేయఁగా మృగము తేఁకువ వాపను వేఁటకాఁడు త
త్స్వరములు సూసి కాదె తుదిఁ జంపఁ దెగుం దనబారిఁ బాఱినన్. 21
ఉ. వేమఱు శత్రునిం బరిభవించుట రిత్తకు రిత్తవైరముం
దా మదిఁ బెట్టికోలు సుఖతంత్రము గాదు సుసంధికాలముఁ
సీమ దగంగ [3]రూ పడఁగఁ జేయుటయుఁ వల దగ్గ మైన వాఁ
డే మెయి నైన వధ్యుఁ డను నిట్టి వినిశ్చయ మాత్మఁ గల్గుటన్. 22
క. కాలవిపర్యయమున నర,పాలుఁడు దా మ్రొక్కయైనఁ బగతుఁ గలసి త
చ్ఛీల మెఱిఁగి తటి యైనం, గాలునిపురి కనుచునది సుకరముగ వానిన్. 23
క. అనదతనంబును బెడిదపుఁ, దనమును లే కుండిఁ బరఁగి దరి యొత్తెడునే
ఱునుబోలె నొత్త వలయును, మనుజేంద్రుఁడు మార్తురం గ్రమంబున నధిపా.
క. పెక్కండ్రతోడ నీరస, మొక్కతటిన కొనక తటిఁగియున్న పగతుతో
[4]ను కాఁడి బంధుభావముఁ, దక్కటిపగఱయెడ వలయుఁ దా నెఱపంగన్. 25

కాలకవృక్షీయమహాముని క్షేమదర్శికిఁ జెప్పినహితవాక్యములు.

వ. అనిన శంతనుపుత్రుతో నజాతశత్రుండు నిజపరివారదోషంబున నైనను బరుల చేతనేనియు సంపదనెడుట నాపదం బొరసినధరణీశుండు నెవ్వగ నెవ్విధంబునం బాపికొను నెఱిఁగింపు మనుటయుఁ దొల్లి కోసలపతియైన క్షేమదర్శి విదేహపతి

---

1 వొడు పశక్తులకైనన్. 2 జేరఁగా. 3 రూపడక...నేనవధ్యుఁడగు; నైన వంధ్యుఁడగు ...మాత్మఁ గల్గినన్. 4 నుక్కారి.

చేత భూమి గోల్పోయి వగం బొంది మున్ను దనకు మం త్రియై యుండి తాను రాజ్యంబు సేయుచుండం బరమశాంతినొంది వనంబునకుంజనిన కాలకవృత్తీయు నాశ్రయించి యిట్ల యడిగిన నమ్మనుజపతికి నమ్మునిపతి సెప్పినవాక్యంబులు సెప్పెద విను మని యక్కు-రుపితామహుం డిట్లనియె. 26

తే. అర్థవంతుఁ డై భోగంబు లనుభవించు, చున్న యప్పుడ యిది యిట్టులుండ నేర
దస్థిరమ తాను లోనుగానని యెఱుంగు,నతఁడు వగఁబొందఁ డేదియెట్లైన నధిప.

క. కానియటు లుండి నెఱిఁబడు, నైనతెఱఁగు దోఁచి మాయ మగు నిబ్భంగిన్
మానసమున కుబ్బ వగయుఁ, దేనోపుం బనులు బుధుఁడు దేలఁడు రెంటన్.

క. జననీజనకులును సుహృ,జ్జనులును దెగునపుడు గావఁ జనమి దెలియ దే
ధనములు వారలకంటెనె, మనుజేశ్వర వగపు వాని మగిడించునొకో. 29

క. గతమునకును వగవ కనా, గతమునకును నోరు దెఱచి కడుఁ గోరక దీ
నతఁ బొందక దైవం జే, గతిఁ బుచ్చిన దానఁ బోఁదుగా కనవలయున్. 30

క. వెరవును లావును గలిగిన, పురుషులు లే రెట్లు లోకమున నెవ్వరికిన్
సిరి శాశ్వతంబె యని వగఁ, బొరయఁడు ధీరుండు గలిమిపోకకు నధిపా. 31

క. సారపు 1సిరిచేటు నరుఁడు, గోరకయే వచ్చునట్లు కోరక యుండన్
శ్రీరంక గలుగు దైవము, కారుణ్యము గలిగెనేని గాఢవివేకా. 32

క. సిరివిడుచును బురుషుని విను,పురుషుఁడు సిరిదొరఁగునిది యపూర్వమె ఫలమూ
లరతుం డై వాఙ్నియతిం, బొరసి యునికి యట్టిచోటఁ బురుషున కమరున్.33

క. కలఁగిన పెద్దమడుపు విను, తెలివిఁ బొరయునెట్లు దాన ధీరుం డట్ల
గ్గలము లయినదురితంబుల, గలఁగియుఁ బనయంతఁ దేఱు గౌరవ మొప్పన్.

వ. అని చెప్పి యిది యుపశమనప్రకారంబు నీతి యెఱింగించెద నాకర్ణింపు మనుట యు నమ్మునివరుతో నమ్మనుజవరుండు మహాత్మా నిన్నుఁ జేరి యేను దురితంబులం దొలంగ వలదె యూన తి మ్మనిన నతం డతని కిట్లనియె. 35

సీ. తద్దయు శాంతుఁ డై తక్కువ కోర్చి శత్రుని గని యొడఁగూడి మనఁగవలయు
2మన్నె రాజులభూమి మర్దించి సైన్య మల్లన కూర్చి వైరిపైఁ జనఁగవలయుఁ
బ్రబలునిఁ జేరి యారాధించి యాతనిసేన తోడుగ నరిఁ జెఱుపవలయు
విషమున మాంత్రికవిధిఁ బంపుపోటున నలయక రిపుఁ దెగటార్పవలయుఁ

తే. బొంచి భేదం బొనర్చి కలంచియేని, నంగనలఁ గొని వారిమాయలఁ దగిల్చి
యైన మఱియును బహువిధోపాయములను, దెగువడింపక పగతుసాధింపవలయు.

వ. అని చెప్పె ననిచెప్పి గాంగేయుండు వెండియుం జెప్పు నాకౌసల్యం డథర్మో పాయవిధాయకంబు లగునుపాయంబులకుం జొరం జాల ననిన నమ్మునితద్విరోధి

---

1 సిరిచెడు నరుఁడుం, గోరిననే వచ్చు. 2 నన్యరాజులభూమి నర్థించి.

యగువిదేహావిభు రావించి యేకాంతంబున నా క్షేమదర్శిం బేర్కొని నీ పతని రాజ్యంబు గొనియున్న వాఁడ వన్నరపతి యొండుమ్మెఁ గార్యంబు సూచుట యొప్పదు సంధి సేయు మని వెరవుకలిమి నొడంబఱిచి యిరువురకును సంధి యొనర్చి నెయ్యంబు వాటించి వీడుకొల్పినఁ గొసల్యం దోడ్కొని చని యత నికిఁ దనకూఁతు నిచ్చి కరితురగాదివివిధపదార్థంబు లొసంగి విదేహజనవల్లభుం డవ్వసుమతీవల్లభుని నిజపురంబున కనిచి పుచ్చె రాజులకు జయాపజయంబు లసు భావ్యంబులు మదవిషాదంబు లనాదరణీయంబు లనవుడు ధర్మనందనుండు పరి జనంబులయందు గణంబు లై యున్న వారిం బరిపాలించు సమ్యక్ప్రకారంబు సెప్పు మనుటయు నమ్మహీకాంతునకు శాంతనవుం డి ట్లనియె. 37

ధర్మజునకు భీష్ముండు గణజనులం బాలించుప్రకారంబు సెప్పుట.

క. విను మర్థార్జకులను గా, ర్యనిపుణమానసులు నాయుథాజీవులుఁ ద
క్కునుగలపనులజనులుఁ గల, రనఘా యొక్కింక్లేవార లైనజనంబుల్. 38

క. వారు గదా గణములు పతి, వారలలోఁ గలసి మెలగువడువున నయ్యె
వారి తెఱుఁ గెఱుఁగ వలయును, వారికి నెమ్మి గలిగించు వల నొదవుటకున్. 39

సీ. కుల మొక్కఁడైనఁ దేఁకువ లేక బుద్ధియు శౌర్యంబుఁ బెంపును సరకుగొనక
యెట్టివారలతోడ నెవ్వరైనను మత్సరంబు గల్గుదురు గణంబుజనులు
దాన నంతర్భేద మైన శత్రులు వాపి కొండ్రు గొందఱు నది గ్రొచ్చు రాజ్య
మూలంబుఁ గావున మున్ను భూపాలుండు వారి నందఱఁ దగువచనరచన

తే. నీగి మన్ననఁ గలఁగంగ నీక పొదివి
యధికముగ గణముఖ్యుల నాదరించి
పనులు గొనునది తమలోనఁ బాయ కుండఁ
[1] బ్రోవు లెడలిన రాజ్యంబు పొలుపు దప్పు. 40

క. ఎక్కార్యములను గణజను, లొక్కటి యై మెలఁగు చున్న నుర్వీశునకుఁ
మిక్కిలి సిరి యగుఁ గావునఁ, దగ [2]నొనియరయంగవలయుఁ దగగణవిధముల్.

ధర్మజునకు భీష్ముండు ధర్మసూక్ష్మతఁ దెఱం గెఱింగించుట.

వ. అనుటయు ధర్మజుండు ధర్మంబులు బహు[3]శాఖలు గలిగి యుండు నన్నియు ననుష్ఠింప వచ్చునే యెయ్యది యాచరించి పురుషుం డైహికాముష్మికసుఖం బులం బొందు ననిన మందాకినీనందనుం డతని కి ట్లనియె. 42

సీ. విను తల్లియును దండ్రియును గురుండును సేవనీయులు సద్భక్తి నిత్యనిరతి
వారలఁ గొలుచుచు వా రెద్ది సెప్పిన నది యాచరించుట యధికధర్మ
మాగమత్రయమును నగ్నిత్రయంబు లోకత్రయంబును దేవతాత్రయంబు
ననువస్తువులు వార లందును జనని గౌరవమున నెక్కుడు రాజవర్య

---

1 బ్రోలు వెడలిన. 2 దక్క 3 ముఖంబులు.

తే. యీ జగంబునదివమునంబూజవడయు, మాతృభక్తుండు పితృభ క్తిమానసుండు
నట్ల యవ్యయానందసంప్రాపణంబు, గురుపదాబ్జసమా రాధకుండుఁ గాంచు. 43
వ. అనవుడు నజాతశత్రుండు గంగాపుత్రునితో సత్యానృతంబులు జగంబులం
బరఁగి యుండుఁ బురుషుండు వానియెడ నెబ్బంగివాఁ డై ధర్మపరుం డగు నని
యడిగిన నమ్మహీపతి కమ్మహాత్ముం డి ట్లనియె. 44

సీ. సత్యంబు వలుకుట సర్వధర్మములకు మిక్కిలి యనృతంబు మేటిపాత
కము తద్విశేషంబు గలదు చెప్పెద నొరునర్థంబుఁ బ్రాణంబు నపహరింపఁ
జూచుపాతకులతో సూనృతం బాడుట పాపంబు బొంకులు వలికి యట్టి
వారి హింసించుట వరధర్మమిది యొక్కఁడేల భూతములకు హితము సేయు
తే. బొంకు లెల్లను ధర్మసుల్ భూతబాధ
కంబు లగునిక్కములు పాతకములు వినుము
భూతములదుష్టశిష్టత్వములు వివేక
సూక్ష్మతా వేద్యములు వానిఁ జూడవలయు. 45

పాపనిస్తరణప్రకారము.

వ. అనినం గౌంతేయాగ్రజుం డెట్టివారు దురితంబులు నిస్తరింప నేర్తు రని యడి
గిన సురనదీసూనుం డి ట్లనియె. 46

సీ. వర్ణాశ్రమాచారవంతులు నవిషయాసక్తులుఁ బ్రతికారశక్తు లయ్యుఁ
[1]దిట్టాడు వడి నైఁచు ధీరు లుదారులు నతిథిపూజకులు నధ్వయనరతులు
నగ్నిహోత్రపరులు నాజిఁ బిఱిందికి నడుగు వెట్టక తెగి నడచువారు
సత్యవాదులు సాధుజనపోషకులు సర్వదేవతాసములు నై భావ మెందు
తే. నిలిచె నమ్మూర్తిభక్తిమెఁ గొలుచువారు,దురిత[2]దుర్గముల్ నిస్తరింతురుపురాణ
పురుషుఁ డవిచింత్యుఁ డచలుండు పుండరీక, లోచనుండు సద్భక్తులఁ గాచునధిప.
క. విను మగ్గోవిందుఁడు సఖుఁ, డును బంధుఁడుఁ గార్యకర్తయుఁడు నై నిన్నుం
గొనియాడు చుండ దురితం, బనుపేరును గలదె నీకు ననఘచరిత్రా. 48
ఆ. ఇంద్రుఁ డజుఁడు విష్ణుఁ డెవ్వాని వైదిక, స్తోత్రములఁ బ్రసాదితునిఁ గఁ జేసి
యెలమిఁగొలుతు రమ్మహేశ్వరుఁగొలుచువా, [3]రెందునెపుడుఁగీడునొందరధిప.
క. విను మివ్వాక్యము లెవ్వఁడు, గొనియాడుఁ బఠించు విప్రకోటికిఁ జెప్పున్
జననాథ వాఁడు దురితం, బనుదుర్గము నిస్తరించు నక్లేశమునన్. 50
వ. అనిన విని ధర్మనందనుండు. 51

వ్యా ఘ్ర గో మా యు స ం వా ద ము.

క. సౌమ్యు లసౌమ్యులభంగి న,సౌమ్యులు సౌమ్యులవిధమున జనవర చిత్తా
గమ్యతఁ దోఁతురు వారిని, సమ్యఙ్నిశ్చయతఁ గాంచుచందము సెపుమా. 52

---

1 దిట్టులువడి, దిట్టాటవడి. 2 వర్గముల్. 3 రెందు నిందు.

వ. అనుటయు నాపగాతనయుం డేతత్పరియోజనం బైనవ్యాఘ్రగోమాయు సంవాదం బనునితిహాసంబు గల దాకర్ణింపు మని యిట్లనియె. 53

ఆ. పురిక యనఁగఁ బరఁగుపురిఁ బౌరికుం డను, నృపతిక్రూరకర్మనిష్ఠఁ బరఁగు
నవ్విభుండు సచ్చి యధిప గోమాయు వై, పుట్టఁ బు ట్టిఱుంగు బుద్ధితోడ. 54

వ. ఇబ్భంగిం బుట్టినయానక్క మహితవ్రతశీలం బయి మాంసంబు దినక హింస
సేయక వనంబునం బతితఫలంబులుఁ బత్త్రంబులు నాహారంబులుగా వర్తించు
చుండఁ దోడినక్క లిది యేటివ్రతంబు మాఁసం బేము దెచ్చి యిచ్చెద ముప
యోగించి సుఖి వై యుండు మనిప్రార్థించిన నమ్మెయికిం జొరక దృఢనిశ్చయం
బై యుండె నంత నొక్కనాఁడు మృగంబుల కెల్ల ముఖ్యం బైనశార్దూలం
బత్తెఱుం గెఱింగి వచ్చి యగ్గోమాయువుతో ని ట్లనియె. 55

క. నిను సౌమ్యుఁడ వని యెఱిఁగితి, ననఘా ననుఁ జెంది నిలిచి యతులసుఖము లం
దిన మేలు నన్నుఁ గ్రూరం, డను[1]లోకం బిదియు నుడుప నగు నీశిక్షన్. 56

వ. నాతోడిబాంధవంబు సేయు మనిన నగ్గోమాయు వి ట్లనియె. 57

క. నీ వాశ్రయణీయుండవు, గావే విను భోగపరము గా కున్నది మ
ద్భావం బటు గావున నా, కీవచనము లింపు సేయ విద్ధగుణాఢ్యా. 58

వ. అది యట్లుండె భోగంబులు గా కున్న నేమి నీకుం గార్యాకార్యంబులు నాయె
ఱిఁగినతెఱిఁగున నుపదేశించుచు మైత్రివాటించి యునికి గర్వాణీయంబై భవ
దీయమూలభృత్య లసూయ సేసి భేదింతురు దాన నొప్పమి వచ్చు నీవు వార
లు గలంచినఁ గలంగ కుండుటకును నాబుద్ధి పాటించుటకును సమయంబు సేసి
నన్ను మన్నించికొని యుండు మట్లైన నీకడ వర్తించి యుండెద ననుటయు నా
వ్యాఘ్రం బాభంగి నడపం గలయది యై. 59

ఆ. సంతసంబుతోడ సమయంబు సేసిన, నెలమిఁ బొంది నక్క పులికి బుద్ధి
సెప్పికొనుచుఁ దగ వసించెఁ దదీయని, కేతనమునఁ బులియుఁ బ్రీతి సలిపె. 60

వ. కొండొకకాలంబునకు నమ్మృగరాజు మన్నించువిధంబును నగ్గోమాయువు ద
దీయహితాహితంబు లరసి బుద్ధిసాచివ్యంబు సేయుతెఱంగును జూచి చూపోప
క యప్పులిమూలభృత్యులు దమలోనం గూడికొని యొక్కనాఁడు. 61

క. పులి నమలెడుమాంసము వెర, వలవడఁ దా మపహరించి యానక్కకు ని
మ్ముల నిల్వఁ గావించిన, నిలయంబున గొందిఁ బెట్టి నేర్పారంగన్. 62

వ. ఉన్నంత [2]భక్ష్యపదార్థపరిరక్షణంబును దాన చేయునది గావున నగ్గోమాయు
వప్పనికిం జొచ్చి మాంసంబు గానక యెవ్వరేని మ్రుచ్చిలి కొనుటగా నెఱిఁగి
నది యై శార్దూలంబున కెఱిఁగించిన నామ్రుచ్చిమి యప్పులి యరయం దొడఁం
గిన నెప్పటికపటభృత్యులు గపటోపాయంబు వన్ని. 63

---

1 లోకమునింద యుడుపు. 2 భక్షణపదార్థ.

క. నెమకుపరిహార మమ్మాం,సము గను తెఱఁగును ఘటింప శార్దూలముచి
త్తము నక్క-వలన విరస,త్వము నొందిన నెఱఁగి భృత్యతతి యి ట్లనియెన్. 64
ఆ. నక్క- కేటి వ్రతము స్రుక్క-క యిమ్మాంస, మపహరించినపుడ య బ్బెనేని
నేమి యైనఁ జేయు నిది పాపశీలంబు, గపటధర్మకంచుకంబు సువ్వో. 65
క. తా నఁటి మాంసముఁ దిన దఁటు, యీనక్క-యు బేలువెట్టి నిన్నాళ్లును నీ
యీన మఱుమాట వలుకం, గా నోడితి మిదియ నడపఁ గార్యములయెడన్.
క. అనుటయు మృగపతి మనమునఁ, [1]గన లడరిన నక్క-ఁ బట్టఁ గాఁ బంచి వధిం
పను బుచ్చె బాని సంతయు, విని యప్పులితల్లి గరము వెసఁ జనుదెంచెన్. 67
వ. చనుదెంచి యావ్యాఘ్రువరునితో ని ట్లనియె 68
క. [2]ఇట్టివి కృత్రిమములు గల, వట్టిదె యీనక్క- బేలవై తివి భృత్యుల్
వుట్టినకోలెను గుటిలత, లెట్టట్టివి సేయ రకట యెఱుక గలఁగెనే. 69
తే. బుద్ధిమంతునివలన దుర్బుద్ధు లధికు,వలన హీనులు రూపసివలనఁ [3]గొనటి
వారసూయలుసేయుదు రిరసమున,నింత యెఱుఁగంగవలవదే యీవు గొడుక.
క. ధర్మ మధర్మముభంగి న,ధర్మము ధర్మంబుమాడ్కిఁ దనయా తోఁచుఁ
నిర్మలమతి నరయ వలయు, ధార్మికతన కోరువాఁడు దన కేర్పడఁగన్. 71
క. విను మీగోమాయువు వ,చ్చినయంతటనుండి మనకుఁ జేసినహితముల్
గనికొన వలవదె యీతర,మున వాఁ డిటు సేయఁ డనుసమూహయు వలదే.
క. హితుఁ డగుమంత్రిం గుటిలుల, యతికపటోపాయములకు నగపడి చెఱుఁక
మతిఁ దలఁతురె పతి సుపరీ,క్షితంబు గావింప కొకటి సేయం దగునే. 73
చ. అనవుడు నక్క- రాఁ బనిచి యప్పులి గౌఁగిటఁ జేర్చి బాష్పము
ల్గనుఁగవఁ [4]గ్రమ్మనుం బలుకులం దగఁ బెద్దయు గారవించిన
న్వినుము మృగేంద్ర మున్నటుల నీవు సభక్తి నను వీఁడు మంచివాఁ
డని కొనియాడి యిప్డు దెగటార్చితి పెంపును నాదుమానసమున్. 74
వ. అని పలికి యగ్గోమాయువు వెండియు. 75
క. నను నీవు పదస్థునిఁగా, ననఘా చేయంగఁ దలఁచినప్పుడ నీభృ
త్యనికాయనుకఱప్పులఁ బడ, కునికియు నాబుద్ధి వినుటయును మఱువమికిన్. 76
వ. బాస సేయవే యట్లుంగాక. 77
ఆ. ఎఱుఁగి యైన నెఱుఁగ కేనియు నొక్క-ని, భంగపెట్టి పిదప సంగతుఁడుగఁ
జేసికొనుట మేలె సిరి గలవారికి, నట్టినిలుపు వాని కగునె హితము. 78
క. అని పాసి యరణ్యమునకుఁ, జని యనశనదీక్ష నొంది సద్భావఖ్యా
తి నెఱయఁ బరమస్థానం, బున కగ్గోమాయు వరిగెఁ బురుషవరేణ్యా. 79
వ. ఈకథ పూర్వాపరవాక్యంబులయందలితాత్పర్యంబు నిరూపించి. 80

---

1 గనలు గదిరి. 2 ఇట్టియకృత్యంబులు. 3 జెనఁటి. 4 గ్రమ్మఁ బల్కు-లఁ దగం గడుఁబెద్దయు.

క. వావిరిమాటలఁ దేలక, భావంబునఁ గీడు మేలుఁ బరికించి యస
ద్భావుని సద్భావుని నవ, నీవర [1]యేర్పఱుప నెఱుఁగ నేరఁగ వలయున్. 81

భీష్ముఁడు ధర్మజునకు సహాయసంపన్నత్వం బావశ్యకం బగుట నెప్పుట.

వ. అనిన విని సంతోషించి కౌంతేయాగ్రజుం డేమిభంగివర్తనంబున భూపాలుం డు సుఖియై యుండు ననుటయు నన్నరపతికిం గురుపితామహుం డిట్లనియె.82

సీ. ఆలస్యమును నసహాయత్వమును నొప్ప వవి లేనిపతి సుఖియై చరించు
విను తొల్లియొకయుష్ట్ర మనితరసాధ్యతపంబు సేయఁగ మెచ్చి బ్రహ్మ వచ్చి
యర్థించినది యేమి యనిన నాలోష్ట్రంబుఁ గొప్ప నామెఁడ శతయోజనప్ర
మాణం బగుట కోర్కి వాణీశ నాపుడు నట్లగుం గాకని యతఁడు ననియె.
తే. నడియు వరగర్వమున సహాయంబు నొల్ల
[2]కలసభావంబుతోఁ నుండి వలచి యొక్క
నాఁడు దనయట్లు సాఁచి కాననములోన
దీనుకొని మేయఁగాఁ బెను వాన వచ్చె. 83

క. వచ్చినఁ దనమెఁడ సాఁగిన, యచ్చటిగుహలోన సుత్తమాంగం బిడి తా
నిచ్చమెయి నిదురపోవఁగ, విచ్చలవిడి నొక్కనక్క వెలఁదియుఁ దానున్. 84

వ. ఆగుహ సొచ్చెం జొచ్చి యాఁకటిపెల్లున నాలుం దానును నొక్కటినా లోష్ట్రి
నుఁగుకుత్తుక కబళించి నెత్తురుం గండలు నొండొండ స్రింగందొడంగిన నది
మేలుకని మెఁడ [3]పారల్చునంతకు నానక్కలు నరంబులు ద్రెవ్వంగఁజిన నెఱి
దప్పి యయుష్ట్రంబు నిర్గతప్రాణం బయ్యె నట్టిచందంబు గాక నీ వనాలస్యం
డవును సహాయసంపన్నుండవును నై నెగడు మనిన నజ్జగతీశుం డతనితో
శత్రుం డధికుం డైన నల్పబలుం డగురా జేయోజ నాపద నిస్తరించు ననవు
డు నతండు సముద్రసరిత్సంవాదం బాకర్ణింపుము దాన నీయడిగినయర్థంబు
డేట పడియెడు నని పలికి యిట్లనియె. 85

సముద్రసరిత్సంవాదము.

తే. ఉదధి సుఖగోష్ఠి నున్నప్డు నదులతోడ, మీతటంబులతరువులు మీరు వొంగి
తఱిమి పాఱినఁ గూలు వేతసము లేల, పెఱికిపో వవి మీకేమి ప్రియమొనర్చె.
వ. వాని నున్మూలింప మీకు శక్యంబు గాఁనింజేసియో వానికిం జేటు వాటిల్ల దిది
యేమి యనిపుడు గంగ యిట్లనియె. 87

క. బిగు వెడలక నిలిచి పడుఁ, నగములు వేతసచయంబు నమ్రంబై పె
ల్లగుమావేగము గడపి యె, [4]నఁగుఁ బూర్వస్థితిన బ్రదుకు సమకూరంగన్.
వ. అనియె నా[5]ప్రబ్బలిచెట్లతెఱంగు కనికొని. 89

---

1 నివేర్పరింప. 2 దలస ..నుండు నొలసి...వంగికొని. 3 మరలె. 4 సగొనుఁ బురాస్థితిన.
5 పలివెచెట్లు; పరిచచెట్లు.

ఆ. అరినృపాలుపెంపు నాత్మీయశక్తియు, నెఱిఁగి మూర్ఖవృత్తి నెదురుపడక
యుచితవృత్తి నతని యుద్ధతి మేవడిఁ, గడపి హీనబలుఁడు సెడక నిలుచు. 90

వ. అనినవిని యుధిష్ఠిరుండుదగుపదంబులకుఁ గులవంతు లగుపరిజనులు దొరకొనకున్న నరనాథుండేమి సేయంగలవాఁడని యడిగిన నప్పుడమి తేనికి భీష్ముండిట్లనియె.

పరుక్కరనీచత్వము చెలుపునట్టియితిహాసము.

సీ. వినుమొక్కయితిహాస మనుపమంబగుతపంబునఁ జేర్చువాఁడొక్కమునివరేణ్యు
నాశ్రంబునఁ దద్దయావిశేషంబున నఖిలజంతువులును నచట నచట
వసియించి సుఖముండువానిలో నొక్కకుక్కర మెప్డు భక్తిమెఁ గెలిచి తిరుగు
నమ్ముని మెలఁగిన యచట నెల్లను దాను వర్తింప నొకదువ్వి వైర మెత్తి
తే. కఱవ వచ్చిన నమ్మునికడకుఁ బాఱు, తెంచె నాకుక్క నాతఁడు దీవ్రరూప
మైనదువ్విఁగాఁ జేసిననదిగడంగి, కవియ భయమందిసాఁతెమున్కవియుదువ్వి. 91

సీ. అట్లు బెబ్బులి వచ్చి యడరిన బెబ్బులిఁ గాఁ జేసి గెలిపించెఁ గరుణ మెఱయ
నొకమత్తకరిఁ జూచి యోటమై నొదిఁగిన నుద్ధతకరిఁజేసి యొసఁగె జయము
సింహంబుదెస భీతిఁజెంది పార్తించిన ఘనసింహముఁగఁ జేసి గర్వ మిచ్చె
శరభంబుఁగాటికిఁ జకిత మైన నుదగ్ర శరభంబుఁ జేసి యుత్సాహిఁ జేసె
తే. నిట్లు దివసక్రమంబున నెక్కుడైన,సత్త్వముంగఁజేయఁగాఁ గుక్క శరభభావ
మండితం బయి తిరుగుచు నుండి పూర్వ,వాసనానీచ మగుమనోవర్తనమున. 94

వ. ఇట్లని విచారించె.

చ. నసుఁ గని యొండుసత్త్వము మనంబున బెగ్గిలి పాఱునప్పు డి
మ్మునివరుఁ డిట్లుపోలెఁ గృప మొక్కల మై శరభంబు గాఁగఁ జే
యునొ తగ దాని నట్లయిన నుగ్ధతి నాకుఁ జరింప లేదు గా
వున నితనిక్ వధింతు వెరవుక్ బలముక్ సరి నుల్లసిల్లఁగన్. 95

తే. అనువిచారంబు దివ్యబోధాఢ్యుఁ డైన
యమ్మునీశ్వరుఁ డెఱిఁగి యీయాయధమజాతి
యున్నతస్థితి యెఱుఁగునే మున్నపోలెఁ
గుక్కయయి యుండుఁ గా కన్నఁ గుక్క యయ్యె. 96

వ. కావునం గులహీనులు మాననీయులు గా రట్లుం గాక విశేషం బాకర్ణింపుము.

చ. కుల మనిపట్టి చిత్తమునఁ గూరినకీ డరయంగ లేక య
గ్గలపువిభూతి దుష్టునకుఁ గల్గఁగఁ జేయుట గర్జ మెట్లు భృ
త్యులమది యున్నరూ పరసి యుత్తమమధ్యమహీనరూపమా
త్రలకుఁ దగంగ నయ్యయిపదంబుల నిల్పుట నీతి భర్తకున్. 98

క. శౌర్యము సత్యంబును స, త్కార్యజ్ఞానమును భక్తి తాత్పర్యము గాం
భీర్యముఁ గలిగినఁ గురుకుల, వర్య కులంజేల సిరికి వాఁడుక్కుఁ డగున్. 99

క. ఇది సిద్ధాంతం బన రా, దుదితయశా యెట్టు లైన నున్నతవంశ్యా
విదితగుణుం డగుపురుషు, న్వేదకి నిలుపవలయు నూనసీయపదమునన్. 100
వ. అది యె ట్లంచేని. 101
ఉ. ఒక్కటి యేను జెప్పెద మహోగ్రపుఁగేసరి కైనఁ దోడుగా
నుక్కును లావునుం గలుగు నుజ్జ్వలపత్త్వచయంబుఁ గొన్నఁ గా
కెక్కుడుకృత్యమువల్ నడప నె ట్లగు నిట్టివి చాలు నంచుఁ దా
గుక్కలఁ గూర్చి చేయఁ దనకుం దలఁపుల్ దలకూడ నేర్చునే. 102
చ. వలనుఁ గులంబు లేనిపరివారము గోటియు నేల నేర్పు న
గ్గలికయు [1]భక్తిపెంపు మదిఁ గల్గి సుహృజ్జనమిశ్ర మాబలం
బిలువడి గల్గినేని నిల యెల్లను నేలఁగఁజాలు [2]వేయుర
జ్ఞులు వినురాజు నేర్పరియు శూరుఁడుఁ గావలయుం జుమీ నృపా. 103
వ. అని చెప్పి వెండియు. 104
సీ. వినుము మయూరంబువిధమున బహుచిత్రభంగులఁ బ్రజయంతరంగ మాత్మ
వశముసేయుచు మృదువాక్యముల్ వలుకుచు మంత్రంబునెడఁ దనమాటవెనల
కునికి శరత్సమయోచితక్రియచాడ్పు గాఁగ ధర్మంబు శిఖాప్రకార
మొంది తనర్ప సముల్లాసిపఱు చై యానంబు గైకొంచు నధికతరస
తే. మున్నతత్వంబు సంశ్రయయోగ్యమగుటఁ, గాంచుచునుదటివచ్చినఁ గారుకాల
మేచు తెఱఁగున సేచుచు నీచకుటిల, గతులఁ దనుముచు నెగడుట పతికి నీతి
క. కిరణములభంగిఁ జతురపుఁ, బరిజనముల నెందుఁ జొనిపి పరకృత్యంబుల్
నిరతంబును గనుఁగొనుచును, ధరణికరణి వెలుఁగు టొప్పు ధరణీశునకున్.
తే. అలుక గూరిమి ఫలదంబు లగుచు నుండఁ
గృత్యములఁ దా నెఱుంగుచు నిత్యవిధుల
నాయములును వ్యయంబులు నరసి కోశ
సంపదలు గాంచి యునికి రాజన్యగుణము. 107
వ. అనిన విని యుధిష్ఠిరుండు రాజులకుదండంబు [3]సర్వసాధారణంబుతదీయస్వరూ
పంబు విన వలతుం జెప్పు మనిన నన్నరదేవునకు దేవవ్రతుం డి ట్లనియె. 108
ఆ భీష్ముఁడు ధర్మజునకు దండనీతిప్రభావం బెఱుంగించుట.
సీ. అసితోత్పలచ్ఛాయమై దంష్ట్రికాచతుష్టయమును భుజచతుష్టయము జిహ్వా
కలు రెండుఁ బాదాష్టకంబును శంకుకర్ణములును బహునయనములుఁ గల్గి
యూర్ధ్వరోమంబులు నుగ్రాపణాస్యంబుఁ గపిలజటాజూలకంబు నొప్ప
నసి గదా శక్తి శరాసన ముసల చక్ర ప్రాసశర తోమర త్రిశూల
తే పరశునుఖసాధనంబులఁ బాపజనులఁ, దరతరంబ సంచ్ఛేదనతాడనాదు

---

1 నొప్ప భక్తి. 2 వేయిరాజులు; వేయు నాజులు. 3 సర్వసాధనంబు.

లైనవివిధప్రహృతులనేపడచుచునుజ,రించుదండంబునుజనులుప్రియమునొంద.
సీ. పరఁ డసంగుఁడు ధర్మపాలుండు ధర్ముండు విజయుండు శాస్త్రంబువిశసనుండు
గ్రహ మఱుఁడు ప్రజాగరము దురాసదుఁ డసి సత్యగుండు నిత్యగుఁడుశా స్త్ర
ప్రాగ్వచనుండు శస్త్రంబు బ్రహ్మము తీక్ష్ణవర్ముండు మనువు శివంకరుండు
కౌమారిసుతుఁడు శ్రీగర్భుండు వ్యవహారతంత్రంబు సంగు ప్తమంత్ర మనఁగఁ
తే. బరఁగుపేళుల నొప్పి యధ్వరమయాత్ముఁ, డైనవిష్ణుండు దండ మై యావహిల్లు
శ్రీసరస్వతి యనునివి శిష్టదండ, నీతినామాంతరంబులు నృపవరేణ్య. 110

వ. ధర్మాధర్మంబులు సుఖదుఃఖంబులు నయానయంబులు నర్థానర్థంబులు బలాబ
లంబులుఁ బ్రమాదాప్రమాదంబులు మొదలైనసకలావస్థలును దండంబున
సమ్యగసమ్యక్ప్రకారంబులం గలుగుం గావున సమ్యక్ప్రకారంబుచేత దండం
బున రక్షింపం బడినప్రజ రాజు నభివృద్ధి నొందించు న ట్లగుట దండంబు రాజు
నకుం బరాయణంబు. 111

క. సత్యప్రకారధర్మము, నిత్యానుష్ఠేయ మది సునీత మగుచు నా
దిత్యపతిఁ బ్రీతుఁ జేయఁగ, నత్యున్నతి నెసఁగు నాతఁ డన్నప్రదుఁ డై. 112

వ. దానంజేసి దండంబు ప్రసన్నంబై వెలుంగుఁ దదీయాభిధానంబు మఱియునుం
గల దాకర్ణింపుము. 113

ఆ. పురుషుఁ డీశ్వరుండు భూతాత్మకుండు జీ,వుండు ప్రాణుఁ డక్షయుండు స త్త్వ
మనఁగ నేడుపేరు లప్పమంబు ప్రజాప,తి యనఁ బరఁగు దండదేవు పేరు. 114

వసుహోముఁడు మాంధాతృనకుఁ జెప్పినదండోత్పత్తిప్రకారము.

వ. దండంబు సాక్షాద్దేవుం డ ట్లగుటఁ దెలిపెడునది యొక్కయితిహాసంబు గల
దంగ దేశాధీశుండు వసుహోముండనురాజు హిమశైలంబునమున్జపృష్ఠంబనం
బ్రసిద్ధం బగుశృంగంబునకు దేవీసహితంబుగాఁ జని యందు వసియించి ముని
గణపూజితం బగువృత్తంబున నుదాత్తుం డయి యుండ నమ్మహీపతికడకు
మాంధాతృండు సనుదెంచి సవినయంబుగాఁ బ్రణమిల్లిన నబ్భూవల్లభునకు
నతం డర్ఘ్యపాద్యాదు లగునుపచారంబు లాచరించి వచ్చినపనియేమి యనియ
డిగిన నప్పుడమిఱేఁడు సవిస్తరంబుగా దండప్రకారంబువినుటకై నిన్నాశ్రయిం
పవచ్చితి ననవుడు నమ్మహాత్ముం డతని కి ట్లనియె. 115

సీ. అజుఁ డధ్వరంబు సేయంగఁ దలంచి ఋత్విజు నాత్మసదృశుని వెవకి యెందుఁ
గానక తా నొక్కగర్భంబు ధరియించి వేయేండ్లకును దుమ్మి వెలువరించె
ఋతసంభవతఁ జేసి ఋతుఁ డనుపేరిటఁ బరఁగెడునాప్రజాపతియు ఋత్వి
జుండుగఁ గ్రతు వొనర్చునుండ నంతర్హితంబయ్యె వలచుచందమున నడచు
ఆ. నట్టిదగుట దండ మధిప కార్యాకార్య, తంత్రభేద మెఱఁగి దానఁజేసి
మహిఁ గలంగెఁ గడునమర్యాద వర్తించెఁ, గమలజుండు విష్ణుకడకుఁ జనియె. 116

క. చని సంప్రార్థించి యతనిఁ, గొని రుద్రునిఁ గాంచి నీసఖుం డీతఁడు వ
చ్చినకార్యము గృపతోడను, విను మని దండంబు తెఱఁగు వినిపించెఁ దగన్.

వ. అట్లు లోకరక్షకుం డగుపుండరీకాక్షు దండగొని దండాభావంబున జగంబు గలంగు టెఱింగించిన నవ్వారించిపలుకులు మనస్కరించి మహాదేవుండు నిజ ప్రభావంబు దండంబుగాఁ గల్పించి దండనీతి కాశ్రయుం డై పరఁగుచుండె.

సీ. వినుము ఋగ్వేదాది వేదముల్ నాలుగుఁ గల్పాది లైనయంగంబు లాఱు
బెరసి విద్యలు పది పేర్చుపురాణంబు లనియును నొకవిద్య యధిప ధర్మ
విదులు సెప్పెడుశాస్త్రవితతి యంతయు నొకవిద్య సర్వన్యాయవిస్తరంబు
నొకటి మీమాంస దా నొక్కటి యిట్టులు వివరింపఁ బదునాల్గు విద్యలయ్యె
తే. వైద్యకోదండగాంధర్వవిద్య లర్థ, శాస్త్ర మగునీతివిద్య తత్సహితవృత్తి
వెలయఁగాఁ బదునెనిమిది విద్య లభవుఁ, డేర్పరించె జగత్త్రయహితముపాంచు.

వ. ఇట్లు సమకట్టి దండంబును దండనీతిప్రపంచంబు లయినయవ్విద్యలను విష్ణువశ గతంబులు సేసె నాసర్వేశ్వరుం డత్తమ్మిచూలికిఁ దుమ్ము ఘటించి యీభంగిం బ్రజాపతి ప్రసవంబు గావించె దండనీతి సమగ్రరూపయై చెల్లె నెల్లజగంబులుం బ్రియం బందె నరవిందభవునియాగంబును సుప్రయోగంబై నడచె విష్ణుండు దండనీతిశాస్త్రంబు సకలంబు నాంగిరసున కిచ్చె నాంగిరసుం డింద్రమరీచులకు మరీచి భృగునకు భృగుం డనేకమునులకు నిచ్చె నీక్రమంబున నది జగంబులం బరఁగె దండంబుజాగరణంబున లోకంబు మర్యాదామహితంబై వర్తిల్లఁగపర్వి శంకరుండు రుద్రుండు భవుండు స్థాణుం డుమాపతి యనుపేళ్లం బరగునద్దండదే వుని నతులధర్మంబున నయించుభూపాలుం డై హికాముష్మికసిద్ధులం బొందు.

క. అని వసుహోనుఁడు సెప్పిన, విని మాంధాతృండు దండవిభవజ్ఞుం డై
యనఘు మహీపరిపాలన, మొనరించెను నీతి దండయుక్తి వెలయఁగన్. 121

క. ఈయాఖ్యానము విని భూ, నాయకుఁ డెవ్వం డిలాజనంబుల నతుల
న్యాయంబునఁ బాలించుఁ జి, రాయుస్థిరపుణ్యభాగి యగు నతఁడు నృపా. 122

భీష్ముఁడు ధర్మరాజునకు ధర్మార్థకామంబులతెఱం గెఱిఁగించుట.

వ. అనినవిని ధర్మనందనుండు ధర్మార్థకామంబులనడవడి యెట్లయిన మేలై చెల్లు ననియడిగిన భీష్ముం డిట్లనుఁ దొల్లియాంగరిష్ఠుం డనునరవరుండు కామందకనామునిం
డై నమునిని నిట్లని యడుగ నతం డతనికిఁ జెప్పినభంగిం జెప్పెద నాకర్ణింపుము.

చ. అనయముఁ జేర్చుకామమున నర్థము ధర్మముఁ గ్రాఁగుఁ గామతం
త్రనిరతుఁ డైనవాఁడు సుపథప్రతిపన్నుఁడు గాఁడు దుష్టదం
డన మొనరింపఁ గట్టిపతి డాయరు సాధులు నార్యులుఁ సుహృ
జ్జనులును దానఁ జేటు నగుఁ జావును బాటిలు నెల్లభంగులన్. 124

ఉ. కావున ధర్మసిద్ధికి ముఖం బగునర్థమునందు నిష్ఠమై

నేవిధి నైనఫర్మరతి యెక్కుడుగా మదిఁ జొన్పు టొప్పుఁ గా
మావిలబుద్ధిగాక యుచితాగతసౌఖ్యము లాచరించుచున్
భూవిభుఁ డెప్డు భూమిసతిఁ బొంది రమింప మహోన్నతుం డగున్. 125

క. అన విని ధర్మతనూజుఁడు, జనమ్ము శీలమ్ము నధికసంస్తుత్యముగాఁ
గొనియాఁడు దత్స్వరూపం, బనఘా విపరింపవే దయారతి నాకున్. 126

వ. అనుటయు నాపగాతనయుండు విను మని యతని కి ట్లనియె. 127

క. ము న్నింద్రప్రస్థంబున, నున్నతిమెయి ననుజతనుజయు క్తంబుగ నీ
వున్న తెఱఁగు దుర్యోధను, కన్నులు గమరింప నతఁడు గడు వగనొందెన్. 128

వ. భవదీయసభయొప్పునకును రాజసూయంబుచెల్లినయుల్లాసంబునకునునట్లసహ్య
పడి ధృతరాష్ట్రునితో భవన్నృహంబున నిచ్చలుం బడివేవురు భూసురులు పసిండి
పల్లెరంబులం బాయసాహారంబులు గొనుట మొదలు గాఁగ లక్ష్మిపెం పుగ్గ
డించి తనవగపుదోఁపం బలికిన నతం డతని కిట్లను మధురాన్నపానమణిభూషణ
వరవాహనాదులంజేసి యుజ్జ్వలం బైయున్నది గాక నీయైశ్వర్యం బసదే పాండ
వాగ్రజుం డెక్కుడు మెఱసి యునికిం గలదు వినుము చెప్పెద. 129

ఆ. శీలవంతు లైన సిరిఁ బొందుదురు ధర్మ, తనయునింటిసిరికి నెన యనంగ
నెక్కుడనఁగ లక్ష్మి యెసకం బెసఁగ నీవు, శీల మలవరింపు చిత్తమునను. 130

వ. మాంధాత్రుండు నాభాగుండు మొద లయినమేదినీపతులు శీలంబునం గాదె
యీలోకంబునం బెంపు వడసి రివ్విషయంబునకు నొక్కయితిహాసంబు గల
దాకర్ణింపుము. 131

క. దనుజవిభుఁడు ప్రహ్లాదుం, డనిమిషపతి రాజ్యలక్ష్మి యతులితశీలం
బునఁ గొని త్రిలోక్యంబును, దనకు వశగతంబు నేసె ధర్మం బలరన్. 132

క. దానికి రోసి బృహస్పతి,తో నమరేంద్రుండు మేలు దొరకొనువిధ మె
ట్లో నావుడు భార్గవునిం, గానఁగఁ జను మతఁడు నెప్పుఁ గరుణాన్వితుఁ డై. 133

క. అని గురుఁడు వంప నింద్రుఁడు, సని భార్గవుఁ గాంచి మేలు సమకూరు తెఱుం
గనఘా యుపదేశింపవె, యనినం బ్రహ్లాదుఁ జెందు మతఁ డెఱిఁగించున్. 134

ఆ. అతని నాశ్రయించి యవ్వార విప్పించి,కొనిన మేలువొందు ననియె భార్గ
వుండు వజ్రి బ్రాహ్మణుం డయి ప్రహ్లాదుఁ, జేరి శిష్యవిధులు సేయుచుండె. 135

వ. అంత నద్దానవేంద్రుండు ప్రసన్నుండై భూసురాకృతి యయినసురపతితో సం
భాషించిన నతండు నీకుఁ ద్రైలోక్యరాజ్యంబు సంప్రాప్తం బైనకారణం బేమి
యెఱింగింపవే యనుటయు. 136

ఆ. దనుజనాథుఁడిట్టులను రాజ ననుగర్వ, మున ధరామరులకు మనసు గందఁ
జేయ నెపుడు నే నసూయాదు లమ్మహా,త్ములకు ధనము లిత్తు నెలమితోడ. 137

వ. వారలు మెచ్చునట్టిశీలంబునం బ్రవర్తిల్లు దానంజేసి మహోన్నతుండ నైతి.

క. అనవుడు నీశీలము నా, కనఘూ దయ నొసఁగవే మహోత్ములఁ దగఁ జెం
దినవారు బ్రదుక వలదే, యని దీనత దోఁప ననిమిషాధిపుఁ డరిగెన్. 139

క. విని ప్రహ్లాదుఁడు గృప దన, మనమునఁ గదురంగ విప్రమాత్రుఁడు గాఁ డీ
తనిభంగిఁ జూడ ననువెఱి,పును బుట్టఁగ నిచ్చె శీలముం బెం పెసఁగన్. 140

తే. పడసి యింద్రుండు శీలసంపన్నుఁ డగుచుఁ
జనియెఁ దదనంతరంబ యధనుజనరుని
తనువునం దుండి తేజిష్ఠతనువిలాసుఁ
డైనపురుషుండు వెడలిన నతఁడు సూచి. 141

వ. నీ వెవ్వండ వన నప్పురుషుం డేను శీలంబ నీ విచ్చిన యవ్విప్రుపాల వసియింపం
జనియెద ననిచెప్పి పోయెం దదనంతరంబ క్రమంబునం దేజోమయరూపంబులు
నిజదేహంబుననుండి నిర్గమింప నద్దానవేశ్వరుం డడుగుచు. 142

క. ఉత్తమధర్మము సత్యము, వృత్తంబు బలంబు నగుట వినఁబడె బడిఁ ద
చ్చిత్తము విషాద మంద మ,హత్తరమూర్తి యొకవారిజానన వెడలెన్. 143

క. వెడలిన నీ వెవ్వత వని, యడిగిన నాతనికి నిట్టు లను దీనత న
ప్పుడఁతి సిరి నేను బల మె,క్కడకు నరుగు నందుఁ బోవఁ గడఁగి వెడలితిన్.

చ. అనిన భయంబు నొంది యతఁ డాసతితోఁ బరమేశ్వరీ మహా
వినయమతిన్ దనుం గొలిచె విప్రవరుం డతఁ డెవ్వఁ డన్న న
వ్వనిత సురాధినాథుఁడు భవద్ఘనరాజ్యవిభూతి యంతయుం
గొనుటకు నిన్నుఁ జెందె నిటు గోల్పడి తీవును నీదుశీలమున్. 145

వ. వినుము చెప్పెద శీలంబున ధర్మంబు వెలయు ధర్మంబున సత్యంబు దొరకొను
సత్యంబున వృత్తంబు సొప్పడు వృత్తంబున బలంబు వాటిల్లు బలంబున నేను
గలుగుదుం గావున సమస్తంబునకు మూలంబు శీలం బని చెప్పి సిరి పురందరు
పాలికి ధర్మాదులతోడఁ గూడం జనియె ననుటయు దుర్యోధనుండు శీలం
బెట్టి దనిన ధృతరాష్ట్రుం డతని కిట్లనియె. 146

క. బలసి మనోవాక్కాయం, బుల ద్రోహాభావ మఖిలభూతములయెడం
గలిమి విను శీల మది మే, లొలయించును దాన నుల్ల మూన్పుము పుత్రా.

క. పరహితము సిగ్గుపాటుం, బొరయక యుండంగ నెదిరి బోధించుటయున్
నరసముదయంబు వొగడెడు, చరితము శీలమున కంగసంపద వత్సా. 148

క. అనియె ననిచెప్పి భీష్ముం, డను ధర్మజుతోడ నీకు నది నైజము యే
నను బోధించితి శీలము, మనమ్మునం దిరము సేయు మనుజాధీశా. 149

వ. అనిన విని యజ్జనపతి భీష్మునితో నాశ యనునది యనంత యై యుండు నది
నిరర్థకయైన నయ్యెడుదుఃఖం బధికం బది దుర్యోధనుం బేర్చి కలసియుండం
జూచితి నమ్మహాత్ముండు దేఱక మదీయాశఁ గుంఠితంబుఁ జేసి నన్ను దుర్బుద్ధిం

గావించె నది విషాదంబు సేయు నాశ నడంచుట యరిది గదే యనుటయు
నాశాదోషనిరాసకం బైనయొక్కయితిహాసంబు గలదు వినుమని యక్కరు
స త్తముం డిట్లనియె. 150

భీష్ముఁడు ధర్మజునకు సుమిత్రుఁ డనురాజుచరిత్రంబు సెప్పుట.

సీ. హైహాయుండు సుమిత్రుఁ డనురాజు వేటవోయినచోటఁ దనచేత నేటువడిన
మృగ మమ్ముతోఁ బాఱఁదగిలె వెన్వెంటన యదియును నొకమరి యగ్గమయ్య
నొకమరి ద వ్వియ్య నొకమరి దృష్టి కగోచరం బయ్యును ఖురపదంబు
లరసి పాఱిన నింతనంతఁ దోఁచియు నాశఁ బెనుచుచుఁ జని మహావనముసొచ్చె
ఆ. నవ్విభుండు డస్సి యచ్చట నొకమును, పల్లె కేఁగి మునులు ఫలజలములఁ
దృప్తుఁ జేయ డప్పి దేఱి యున్నెడ బుష, భ్ఖ్యుఁ డైనతపసి యతనితోడ.
క. వనమున నెక్కటి నీ వే, పనికై చనుదెంచి తేల పరమవిషాదం
బునఁ బొందె దనిన నాతం, డను నొకమృగ మమ్ముతోడ నరుగఁగ వెనుకన్.
క. ఆసాసల వచ్చితి నను, గాసిం బెట్టి యది యడవిఁ గలసెను మృగయా
వ్యాసక్తుఁడు వగచుం దన, యేసినమృగ మనఘ తప్పి యేఁగుటకుఁ గడున్.
వ. అశ యింత 1దుర్నివార యగునే యనిన నమ్మునీపతి యమ్మనుజపతి కిట్లనియె.
క. వినుతీర్థయాత్ర సని యే, నను త్తమం బైనబదరికాశ్రమమున నొ
క్కనిఁ గాంచితిఁ గృశగాత్రునిఁ, దనుఁ డనుపేరింటివానిఁ దాపసవర్యున్. 155
క. కని భ క్తిం బ్రణమిల్లుడు, మని యాతిథ్యం బొనర్ప మోదంబున నా
తనిపాల ధర్మఫణితులు, విను చుండఁగ నొక్కధరణివిభుఁ డేతెంచెన్. 156
వ. విషాదవివర్ణం డగుచు 2సపరివారంబును సదారంబునుగాఁ జనుదెంచి యజ్జన
పతి మునిపతిం గాంచిన నతం డతిథిపూజాసత్కారంబులు నేసి యాగమనకా
రణం బడిగిన నన్నరనాథుండు. 157
చ. తనయుఁ డొకండు వాఁడు గుణధాముఁడు క్రీడనవాంఛ సాంద్రకా
ననమున కేఁగి కాడుపడినం దడవం జనుదెంచి యెందుఁ గా
నన మదియాశ ద్రిప్పికొనినక వెగ డందుచు వచ్చినాఁడ న
న్న నతఁడు వల్క కుండె వదనం బొకయించుక వాంచి చింతతోన్. 158
క. చింతించుననతనితో భూ, కాంతుం డిట్లనియె మఱియు గాఢతరాశా
క్రాంతత దుర్లభఫల యగు, టింత యసహ్య మగునయ్య యెఱఁద మునీంద్రా.
వ. అనుటయు నత్తాపసో త్తముం డమ్మహీపతియాననం బాలోకించి. 160
క. ఏనరుఁడు మానసము ధృతి, నూన నుచితవృ త్తి నుండు నుదిలగొనక యెం
దైనను నెయ్యదియేనియు, వానికి దుర్లభము లేదు వసుధాధీశా. 161
క. అర్థాదు లగుఫలంబులు, ప్రార్థించినచోట సిద్ధు వఱుపక తగ న

1 దుర్నివారం బగునే. 2 సపరివారంబుగాఁ జనుదెంచి.

య్యర్థి సులభార్థుఁ జేయుక్క, తార్థుఁడు దుర్లభుఁడు దలఁప నఖిలజగములన్.
వ. అని పలికి పూర్వాచారస్మారకత్వంబున ని ట్లనియె. 163
క. వినుము గుణవంతుఁ డొకరుఁడు, ధనవంతుం డైనయొక్కధరణీనాథుం
దనకూడుసీర్కై కాం, చన మడిగి తదీయబాలిశత్వముపేర్మిన్. 164
క. విహతాశుం డై లజ్జా, మహితం బగునాశ దొఱఁగుమదితో సకల
స్పృహయును నెవ్వనియందును, వహింపనని యతులమైనవ్రతనుం బూనెన్.
వ. అని చెప్పి యప్పార్థివుం దొల్లి తాను ధన మర్థించి యఫలితప్రయత్నుం డై
తత్కాలజనితవై రాగ్యంబునం దపస్వి యగుట దేటపఱిచి వెండియు. 166
చ. ఒడఁబడి యీనివానియెడ నుల్లమునందుఁ గృతఘ్నుతం గడుం
జెడు గగుదుర్వినీతునెడఁ జిత్తము కోర్కికిఁ బట్టు నేసి లే
వడి యగునీచకాంతయెడ వారక యాసలు సాఁగు నిట్లు పె
క్కెడలను బాఱునాసగమి యెల్లఁ దొఱంగుము సౌఖ్యమొందెడున్. 167
వ. అని యాసపజ్జం బోవమి సుఖకరం బగుటం దెలిపి యవీర్యద్యమ్మునకుం గరు
ణించి యతనికొడుకు భూరిద్యమ్నుం దనతపోమహిమ నాకర్షించి వీడుకొలిపె
నని చెప్పి ఋషభుండు సుమిత్రునిచిత్తంబు మృగయాశాయత్తంబు గాకుం
డునట్లుగా బోధించెఁ బాండవాగ్రజా నీవును నివ్వాక్యంబు లాదరించి సుస్థి
రుండవై నిరాశత్వంబున సంతాపంబు దక్కి సుఖివి గమ్మని పలికిన భీష్మునితో
నబ్భూపతి భవదీయవచనామృతాస్వాదనంబున మనంబు దృప్తి సన దింకను
ధర్మప్రకారంబులు వివరింపు మనిన నతం డతని కి ట్లనియె. 168
క. తనభూమిఁ బరులభూమిని, ధనము లుపార్జింప వలయు ధరణీశునకుఁ
ధనములు మూలము రాజ్యం, బునకును మూల మగుధర్మమునకు నరేంద్రా.
క. అది బెట్టిదంపువెరవున, మృదుభూతోపాయమునను మెయికొనద ప్రజం
బొదువ వలయు నాజ్ఞాసం, పద 1గలసాకతముతోడఁ బతి యవహితుఁ డై. 170
క. విను బండారము పెరుఁగని, జనపతికి బలంబు మిత్రసంపదయును గ
ల్గునె బలమిత్రవిహీనున, కొనరునె రాజ్యంబు విభవ మున్నత మగునే. 171
ఉ. కావున నర్థసంపదలు గల్గియ యింతకు మూల మైన ను
ర్వీవరుఁ డాత్మశక్తి కతిరిక్తము లైనసముద్యమంబులం
బా వలియం దలంచి సముదగ్రతఁ గైకొను టొప్ప దవ్విధం
బావిభుతొంటికల్మికిని హాని యొనర్చు హరించుఁ బ్రాణముల్. 172
క. తనకొలఁది నుపాయంబులు, వొనరిచి ధనవంతుఁ డగుట భూపగుణము ని
ర్ధనుని నిజప్రజయును గై,కొనదు విరోధులును సరకు గొనరు కుమారా. 173
క. తెరువాటున ముచ్చిమి ను,ద్ధురు లగుక్రూరులకు మూఁక దోరం బగున

1 గలస్వాగతముతోడఁ.

వ్వైరవరిదొరల బలంబుగ, ధరణీశుఁడు గూర్చుకొనుట దైన్యము దెచ్చున్.
క. అన్యాయంబునఁ బొదలిన, సైన్యముచే సమరజయము సమకూర దనూ
నన్యాయపరులు గాంతురు, మాన్యత్వము దస్యులైన మనుజాధీశా. 175
వ. ఇట్లగుటకు నుదాహరణం బగునొక్కయితిహాసంబు గల దాకర్ణింపుము. 176

భీష్ముఁడు ధర్మజునకుఁ గాపవ్యోపాఖ్యానము సెప్పుట.

సీ. అవనీశ పారియాత్రాచలంబున నుండు నొకబోయ ధర్మసంయుక్తబుద్ధి
వింట నేర్పరి మృగవితతిప్రకారజ్ఞుఁ డారణ్యదేశసంచారశాలి
తల్లికిఁ దండ్రికిఁ దద్దయు భక్తుఁ డై ఫలమూలమధుమాంసములును మేలి
కూడుగూరలు [1]దొరకొల్పి వారికిఁ దృప్తి యావహించుచు శయనాసనాదు
తే. లగుపదార్థముల్ హృద్యంబులుగ నొనర్చి
వలయునాహారములు మునివరుల కిచ్చుఁ
బగఱఁ దోఁచినఁ బరిమార్చు భండనమున
నొకఁడ వేపుర నైన మహోగ్రగతుల. 177
క. కాపవ్యుం డనుపేరను, దీపించినయతనిభూరితేజము గని ర
హీపరుఁడు వలయు మన కని, యాపొలమునఁ గల్గుదస్యులందఱు ఁదమలోన్.
ఆ. అతనిఁ దమకు నెల్ల నాధిపత్యము సేయు, వానిఁగా వరించువారు గాఁగ
నిశ్చయించి కూడి నెమ్మిమైఁ జనుదెంచి, కాంచి యిట్టు లనిరి గారవమున. 179
క. బలవిక్రమసంపన్నుఁడ, వలఘుచరిత్రుఁడవు మమ్ము నందఱఁ బ్రభు వై
తలకొని రక్షింపుము నీ, వలచినపని గొనుము పుత్రవర్గముఁ బోలెన్. 180
వ. అనిన విని యతండు వారల కిట్లనియె. 181
సీ. శిశుజనమునిజనస్త్రీజనంబులఁ జంపఁ గా దెట్టివాఁడైనఁ గడఁగి మీఁదఁ
గవియక పొడుచుట కల్మషం బంగనఁ జెఱుపట్టఁ దగదు విశేష మొకఁడు
వినుఁ[2] డెల్లసత్త్వంబులను బెంటిఁ జంపుట పాపంబు గోవుల బ్రాహ్మణులను
సంకటపెట్టంగఁ జనదు తదీయహితము గోరి పూని యుద్ధంబు సేఁత
తే. యధికపుణ్యంబు సస్యక్రియావిఘాత
మాచరించుట గడుదోష మవనిప్రజకు
బాధ గావించి కుడిచి శవంబు దొలుచు
ప్రేవ్వుగతి నది వొలియంగఁ బొలియు నతఁడు. 182
వ. అని చెప్పి మీర లీధర్మాధర్మంబు లెఱింగి నాపంచినతెఱంగున బ్రదికెదరేని
మీకు ముఖ్యుండ నయి సఖ్యంబు సౌఖ్యంబుఁ బెనుప మీయోగక్షేమంబు
లరసెద ననియె దానికి వార లందఱుఁ బ్రీతిం బొంది యాతని [3]వశంబునవర్తిం
చి వర్థిల్లి రిట్లు కాపవ్యుండు సాధులకుహితంబగునట్లుగాదస్యులం బాపంబులకుం

1 సమకొల్పి. 2 డెట్టిసత్త్వజాతినిబెంటిఁ. 3 వచనంబున.

బాపి తానును వారును నిహాపరసిద్ధులం బ్రశస్తి వహించె. 183

క. కాపవ్యోపాఖ్యానము, పాపహరము దీనిశ్రవణపఠనము లటవీ
వ్యాపారక్షేమంకర, రూపము లగు దస్యుమృగవిరోధము లడఁచున్. 184

భీష్ముఁడు ధర్మజునకు దీర్ఘదర్శి మొద లగుమత్స్యముల తెఱం గెఱిఁగించుట.

వ. అని చెప్పి భీష్ముండు వెండియు నిట్లను దీర్ఘదర్శియుఁ బ్రాప్తకాలజ్ఞుండును దీర్ఘసూత్రుండును ననుమత్స్యంబులు మూఁడు జలచరబహుళం బగునొక్కయేటి మడుఁవునఁ దమలోనం బొందుగలిగి యుండునవి వేసవి సొచ్చిన దీర్ఘదర్శి దక్కటి రెంటినిం గూడం బిలిచి. 185

క. మడు వింకఁగఁ బాఱెడు నీ, రెడత్రెవ్విన నొండుసోటి కేఁగఁగ రా దె
ప్పుడు నింకనినీళ్లులు గల, మడుఁవునకుం బోవ వలదె మన కిట్టిదొడన్. 186

తే. అనినఁ బ్రాప్తకాలజ్ఞుఁ డిట్లనియె నేది,ప్రాప్తమయ్యినకార్యంబుభంగి నెఱిఁగి
యప్పటికిఁ దగునట్లు నేయంగవలయు, మానితోపాయవృత్తి నేమఱుట లేక. 188

వ. అనిన నయ్యిరుదెఱంగులపలుకులు విని దీర్ఘసూత్రుం డిట్లనియె. 188

క. జడనిధిచందంబున ని,మ్మడు వొప్పఁగ నిప్పు డేమి [1]మాఁడెనె యిమ్మై
నడిచిపడ రిత్తనెవ్వగ, లుడుగుఁడు మతి చూచికొంద మొయ్యన తటితోన్.

క. అనుటయు నిది కర్జము గా, దని పల్కుచు దీర్ఘదర్శి యంబుస్రోతో
జనితాభయ మగుపథమునఁ, జని చొచ్చెం బెద్దమడుఁవు సమ్మదలీలన్. 190

వ. తక్కినరెండును నంద నిలిచె నిట్లు నిలిచిన యమ్మత్స్యద్వయంబునకు భయంబు జనియింపం గతిపయదివసంబులకు. 191

క. పాఱెడునీ రెడత్రెవ్వఁగ, దాఱు బెడిద మైనయెండ దనుకఁగ నివురం
బాఱె మడు వంత వేడుక, కాఱులు జాలరులు సొచ్చి క్రందుకొనంగన్. 192

క. వెరవున నూఁతల నెత్తెలఁ, గరముల మత్స్యములఁ బట్టి కడుసంతసముం
బొరయుచుఁ ద్రాళ్లం గ్రువ్వఁగ, గర మూహించి మదిఁ బ్రాప్త[2]కాలజ్ఞుండున్.

క. ఇం దొకత్రాడు గఱచి యే, నొందం గాఁ గ్రుచ్చినట్ల యుండెద వీ రి
క్రందుకొనుట మానంగ న, మందత నది యెడల విడిచి మడుఁవు దటికెదన్.

క. అని యొకగుదిమీలనడుమ, నెనయంగాఁ దూటి కఱచి యిరుదొడలఁ ద్రా
డొనరంగఁ బట్టుకొని క్రు,చ్చినచందము దోఁప మూర్ఛఁ జెందినభంగిన్. 195

వ. ఉన్నంత వేఁట దీటి యగ్గుడి గలయతండు. 196

క. తెలినీట రొంపి వోవం, [3]దొలుచునెడం ద్రాడు విడిచి దురితంబునకుం
దొలఁగి పొరదప్పి యం దొక, జలచర మున్నయెడ కేఁగె సంభ్రాంతగతిన్.

క. ముట్టఁబడి దీర్ఘసూత్రుం, డి ట్టట్టరుగఁగ నుపాయ మేది యొకనిచేఁ

---

1 మాడిననిమ్మై, నడిచిపడియెదరు నెవ్వగ; మాలెను నిమ్మై, నడిచిపడ రిత్తనెవ్వఁగ. 2 కాలజ్ఞుఁ డనున్. 3 దొలఁచునెడం.

బట్టువడెఁ దనదుడెందము, పట్టు 1వదలి చకితవికలభావేంద్రియుఁ డై. 198

క. విను డౌదవ్వులఁ గార్యము, గనికొని వలయుపని మున్న కావింపఁగ నే
రనిజడుఁడు దీర్ఘసూత్రుం, డనునమ్మత్స్యంబుభంగి నాపద నొందున్. 199

తే. అప్పటికిఁ దోఁచినట్టులు దప్పకుండ, ననువుతో ధృతి గల్గి కార్యంబు నడపు
నతఁడు ప్రాప్తకాలజ్ఞాఖ్య నట్లపోలెఁ, బరమసంశయ మయ్యెడు బ్రదుకుగాంచు.

క. ధుర్యత ననాగతము లగు, కార్యము లూహించి పని తగం జేయునయా
చార్యుఁడు సౌఖ్యముఁ బొరయును, నార్యస్థితి దీర్ఘదర్శి యనుమీనుక్రియన్.

పలితరోమశు లనుమూషికమార్జాలంబుల సంవాదప్రకారము.

వ. అనిన విని ధర్మనందనుండు పెక్కండ్రు పగఱకు నగ్గమై హీనబలుం డైన నర
పతి యెప్పరుసున నాపద నిస్తరించువాఁ డనియడిగిన నప్పుడమిఱేనితో భీష్ముం
డు మార్జాలమూషికసంవాదం బనునితిహాసంబు గల దది నీదగు ప్రశ్నంబునకు
సదుత్తరం బగు వినుమని యిట్లనియె. 202

సీ. అడవిలో నొకమట్టియడుగున లాఁగలఁ బలితుండు నానొక్కయెలుక యుండు
నమ్మహీజముమీఁద ననిశంబు రోమశుం డనుపిల్లి వసియించు నాసమీప
మున సంజకడ నిత్యమును మృగంబులకురు లొడ్డి వేకువ వచ్చి యొక్కమాలఁ
డగపడ్డవానిఁ గొం చరుగు నొకప్పు డాహారంబునకుఁ బిల్లి యచటఁ దిరుగఁ

తే. బోయి యురిఁ బడి యుండంగఁ బొంచి చూచి
భయము దక్కి యచ్చోటన పలితుఁ డెరకుఁ
గ్రుమ్మరఁగఁ జంద్రకుం డను గూబపులుఁగు
2హాలికుఁ డను ముంగియు నింత నంతఁ దోఁచె. 203

వ. ఎరలకై వచ్చి యిట్లు దోఁచిన నయ్యెలుక యూరెంటిబారికిం దప్పి పోవ రామి
దలంచి బెగ్గలించియు ధైర్యంబుకలిమిం గార్యం బూహించి యప్పిల్లిం
గొండొక సేరం జనుచు దానితో నిట్లనియె. 204

క. ఉరిద్రెవ్వఁ గొఱకి యిప్పుడ, వెర వారఁగ నీకు నేను విడుగర సేయం
దొరకొనుట నీదుభాగ్యం, బరిత్వము దొఱంగి మైత్రి యలవఱుపు మదిన్.

క. ముంగికి గూబకు నగపడి, యంగంబులు వడఁకుచున్న యవి నా కివ్వే
సంగతి గలిగిన నీయు,త్సంగంబుననుండి భయము దక్కుఁదు నేనున్. 206

చ. అనవుడుఁ బిల్లి యిట్టు లను నార్తశరణ్యుఁడ వయ్యు దిట్టినీ
కనఘు హితంబు సేయ వల దయ్య జగత్పతి సాక్షి గాఁగ ని
ప్పని దగఁ బూనితిఁ వెఱపుఁ బాచి ననుం గదియంగ రమ్ము వ
చ్చిన నకులంబు గూబయును జేరఁగ నేరవు నాకు నోడుటన్. 207

ఆ. అనిన నట్ల యగుట నాత్మ నెఱిఁగియ, కాదె సంధి యైన నాదుబ్రదుకు

---

1 గదల జనితవికల. 2 హరితుఁ డనియెడు ముంగియు నంత.

నీదువిడుగరయును నిజమగు టూహించి, నిన్నుఁ జెండె బుద్ధినిశ్చయంబు. 208

క. అని పలికి పిల్లి పొదిగిట, ననయము నిశ్శంకవృత్తి నయ్యెలుక వసిం
చినఁ జూచి యయ్యెలూకం, బును నకులము నచటు వాసిపోయె నిజేచ్ఛన్.

క. నకులము నులూకమును బో,కకు సంతస మంది యుండి గ్రక్కున నమ్మూ
షిక మయ్యరిచేరులు గొఱు, కక యలసత నల్ల నల్లఁ గఱచుచు నుండెన్.

వ. అమ్మెయిఁ బలితుం గొనకొని యయ్యరిం గొఱుక కుండుట యెఱింగి రోమ
శుం డి ట్లనియె. 211

క. తగునే యిట్లు కృతార్థుఁడ, వగునీ కురి గొఱుక కిట్టు లాలస్యము సేఁ
త గటా కృతఘ్నతకు నెల, వగు టొప్పునె కొఱుకు కడఁక నద్రోహుఁడ వై.

చ. అనుటయు నెల్క- యిట్టు లను నాశ్రితరక్షణశీలు నిన్నుఁ గీ
డునఁ [1]బొరయింతునే యిది కడుంజెడుగుందన మేను భీతి నూ
నినమదితోడ నమ్మిన నెట్టన యియ్యరిఁ ద్రెంప [2]నయ్యెడ-
మనమున నెగ్గుగాఁ గొనకు మాలనిఁ గాంచినయప్డ త్రెంచెదన్. 213

క. ఉరిఁ బాసి యేమి దలఁతో, యరిత్వమున వినుము ప్రబలుఁడైనయతనితో
వెరవున సంధి యొనర్చియుఁ, గరంబు నమ్మియ నీతిగాఁ గొండ్రు బుధుల్.

ఉ. మాలనిరాక చూచి భయమర్దిత మైనమనంబుతోడ న
క్కాలమునందు నీకుఁ జనఁగా వలయున్ వెస మ్రానిపైకి నా
యాలయముం జొరన్ సమయ మప్పుడ నాకును గానయత్తతి
న్నే లొనరింతు నమ్మి మిది నిక్కము గర్జము నీ నెఱుంగవే. 215

క. అనవుడు న ట్లిల తలఁప, వినుము భవత్ప్రాణరక్ష వెసఁ జేసితి నే
నను నీవును నమ్మెయి, నను నాపదఁ బాప వలదె నమ్మి రయమునన్. 216

ఆ. అనినఁ బిల్లి కిట్టులను నెల్క- వేగిర, పడకు ముచితకాలభావ్య మైన
యత్నవిధిగదా సమగ్రఫలత్వంబు, నొందు నొండు దలఁప కూరకుండు. 217

వ. అని యి ట్లప్పలితుండును రోమశుండును నొండొరులతో మాటలాడు చుండ
వేకువ యయ్యె నట్టియెడ.

క. తనతోఁ గొందఱు గుక్క-లఁ, గొని యే తేరంగఁ గేలఁ గ్రూరకృపాణం
బును భీకరభంగి గ వెసఁ, జనుదెంచెఁ మాలఁ డధికసంరంభమునన్. 219

ఆ. పరిఘనామముఁ డైన పాపాత్ముఁ గని భయ, మడరఁ బిల్లి యిట్టు లనియె నింక
నేమి సేయువాఁడ నిదె వచ్చె జముదూత, వోలె సత్వరమున మాలవాఁడు.

క. అనిన విని యోఁడ కోడకు, మనుచుం దెగఁ గొఱికె వేగ మయ్యరిఁ బలితుం
డనయముఁ జకితాత్ముం డై, చనియెఁ రోమశుఁడు నవనిజమునకై వెసన్. 221

చ. ఎలుకయు [3]బొక్క-లోపలికి నేఁగి ముదంబునఁ బొంచి చూడ సం

---

1 బొరయంగ నిత్తునె కడుం. 2 నియ్యెడన్. 3 బ్రొక్క-.

కులముగ నేఁగుదెంచి పరిషుం డురి ను గ్గగు బెల్లఁ జూచి ని
ష్ఫలతకుఁ జి త్త మెంతయు విషాదము వొందఁగఁ బోయెఁ బిల్లి య
య్యెలుకకు ని ట్లనుం జెవికి నిం పగురీతి నుదా త్తభంగిగన్. 222

ఆ. మేలు నేసి తగినమిత్రునిఁ బడసి త, త్సుచరితముల వచ్చు సుఖము లనుభ
వింపఁ జూచు టుడిగి వేర్పడి యుండుట, యరయ నీతివిదుల తెరువుగాదు.

చ. అనఘ భయంబు నొందు టిది యారయ [1]బేలతనంబు నెమ్మిమై
మును ననుఁ నమ్మి చెంది భయమోక్షణముం గని నాకుఁ జాల మే
లొనరఁగఁ జేసి తీవు దుది నుల్లమునం దగ విశ్వసింప కి
ట్లునికి సుఖంబె నాదుసిరి [2]కుత్తుఁడ వయ్యెదు రమ్ము ప్రీతితోన్. 224

క. బలవంతు లైనచుట్టం,బులు నేనును నీకు మేలు వొనరింపఁగ ని
మ్ముల మనుట యొప్పదే ననుఁ,గలసి మెలఁగు విడువు శంకఁ గనుమభిమతముల్.

వ. అనిన విని యప్పలితుండు రోమశునితో నీపలుకు లుచితంబులు నామాటలు
విను మని యి ట్లనియె. 226

చ. అరులను మిత్రులం దెలియ నారయు నెంతయు సూక్ష్మకృత్య మ
వ్వీర వతిదుర్లభం బరులు వీ రన నుండియు మిత్ర భావముం
బొరయుటయుక్త సుహృజ్జనులపోలికి గల్గియు శత్రుతాగుణ
స్ఫురణ మొకప్డు సూపుటయుఁ జూతుము గాదె ధరిత్రి నెల్లెడన్. 227

వ. కావున నిన్నుఁ బెద్ద గదియుట గర్జంబు గాదు నీవును మద్వశగతిం బొందుటఁ
జూచి తేనియు నేమఱుం జన దె ట్లంటేని. 228

క. బలవద్రిపులు ప్రయోజన, ములకై లోఁబడుట గల్గుఁ బొలములు నేనుం
గులు దీమంబులపజ్జఁ ద,గిలి నెట్టన పట్టువడిన క్రియఁ జతురమతీ. 229

చ. అరియెడ మిత్ర భావ మొకయప్పుడు కార్యముపొంచెఁ గల్గిన
న్వీరవునఁ బాముఁ బట్టునెడ నిక్కను నమ్మక దానివాతికిం
గరము వొలంగఁ జేయునరుకర్జము వట్టి చరించు టొప్పదే
పొరుగున నుండి నీకు హితముం దగఁ జేసెద నెప్డు పంచినన్. 230

మ. విను నీ కామిష మేను నీయెడఁ గడుఁ విశ్వాసముం బూని చే
రిన నీచి త్త మొకప్డు డుద్గతవికారీభూత మై దుర్వినో
దనహింసా రుచి నొందు నీసుతసుహృద్బంధువ్రజం జేని ముఁ
నను గన్నఁ సహాయింప దాత్మఁ గరుణ న్మన్నింపు మి ట్లుండెదన్. 231

వ. అని యంత నిలువక. 232

క. [4]బలుపుటురిఁ జిక్కి పేరాఁ, కలితో రే యెల్ల నున్నకతమున నీకుం
జలిది వలసి పిలిచెద విటు, వలయునె నీపల్కు నమ్మి వత్తునె చేరన్. 233

---

1 బేలుఁదనంబు. 2 కుక్తుఁడ. 3 రతి. 4 బలితపుటురిఁ బడి పేరాఁ.

ఆ. అనుడు నిట్లు దలఁప నగునె మత్ప్రాణర, క్షకుఁడ వైననిన్ను శత్రుఁ గాఁగ
దలఁతునే కృతజ్ఞతయుఁ బౌరుషంబును, గలుగ నేను వెఱువ వలవ దనఘ.
వ. అనిన రోమశునకుఁ బలితుం డి ట్లనియె. 235
క. నీవలన నేను బ్రదికితి, నీవును నాకతన మాలనికి నగపడ వై
తీవిధమునఁ గల్గుసుహృ, ద్భావమ చాలు నినుఁ జేరఁ దగ దిటమీఁదన్. 236
వ. ఇవ్విధంబునకు శుక్రవాక్యంబులుం గల వాకర్ణింపుము. 237
క. బలవంతుఁ డైనశత్రుని, వలనఁ బ్రయోజనము గలిగి వలను కలిమిఁ దాఁ
గలసియు నది గడచనఁగాఁ, దొలఁగ వలయు నమ్మెనేనిఁ దుదిఁ గీ డొలయున్.
ఆ. నమ్మఁ దగనివారి నమ్మకయున్నది, తగినవారి నైనఁ దద్ద నమ్మి
యుండఁ దగదు తన్ను నొరులు నమ్మెడునట్ల, యుండి యొరుల నమ్మకునికి నీతి.
వ. ఇట్టిద బ్రదుకుఁ దెరు వగుటంజేసి. 240
క. నినుబోంట్లను నమ్మక యే,నును బ్రతికెద ననఘ నీవునుం గని చండా
లునియట్టివారిమాయలు, నినుఁ బొందక యుండ బ్రదుకు నెఱిఁ బొమ్మింకన్.
క. అనిన విని సిగ్గువడి తన, చనుచోటికిఁ జనియెఁ బిల్లి సమ్మతిఁ బలితుం
డును వేఱొకతగులాఁగకుఁ, జని సముచితవర్తనమున సౌఖ్యముఁ బొందెన్.
క. బలుపగఱవలనియాపద, దలుఁగుటకును రిపునిహీనతరు [1]నైనఁ దనుం
గలపికొని బ్రదుకుటకు ని,య్యెలుకయుఁ బిల్లియును వెరవు లెఱిఁగించెఁ దగన్.
వ. అనిన విని కౌంతేయాగ్రజుండు శాంతనవునితో నెవ్వరియెడ విశ్వసింప కున్నం
జిత్తంబునకు విశ్రామంబుగల్గదు విశ్వసించిన దుఃఖంబులు దొడరునట్లగుటంజేసి
విశ్వసించుటయు విశ్వసింపక యుండుటయు ననుచెంటిలోననుం బరమకర్తవ్యం
బెయ్యదియో నిశ్చయింప నేర ననుటయు నమ్మహీపతి కమ్మహాత్ముం డి ట్లనియె
నీయర్థంబు దేటపఱుచునట్టియితిహాసంబు సెప్పెద నాకర్ణింపుము. 244

బ్రహ్మదత్తునితోఁ బూజని యనుశకుని కైనసంవాదప్రకారము.

సీ. బ్రహ్మదత్తుం డనఁ బరఁగిననరపతి నగరఁ బూజని యనునామ మొప్పఁ
జతురభాషిణి యొక్క- [2]శారిక వర్తించు నది పిల్లఁ బెట్టి యింపారుపండ్లు
దెచ్చి యర్మిలి దాని కిచ్చుచో మే లేఱి యధిపుపుత్రున కిచ్చు నందుఁ గొన్ని
వాఁడును మచ్చిక వచ్చి యప్పిల్లతోఁ జర్లాట మాడుచు సంచరించు
ఆ. నొక్క-నాఁడు దాది యొద్ద లేకుండ న,ద్ధారకుండు పిల్లతల [3]నొగిల్చి
చంపె దానితల్లి సనుదెంచి కని మది, నిట్టు లనియెఁ శోక మెసక మెసఁగ. 245
తే అకట కూడి మెలంగి యే మొకటియైన, నర్థి నిదియును దానును ననుభవించుఁ
బట్టి యాడుచు నుండు నిప్పాపజాతి, పడుచు సంపునే యిటు దీని మిడుకమిడుక.

1 నెనయఁ. 2 శకుని వర్తిలుచుండు. 3 నగల్చి.

అ. రాచకొడుకు గాఁడె రాచవారికి నేటి
పరిచయంబు వేగ కరుణ విడుచు
హితవు మఱచు రాజు లెందు నమ్మికకుఁ బా
త్రములె సమదమతులు క్రౌర్యరతులు. 247

వ. అని నిందించి. 248

క. ఈపగ దీర్చెద నంచుం, గోపంబున రాజుకొడుకు గుడ్డులు రెండుం
బోపడు నట్లుగ గోళ్గొ, వే పెఱికి రయమున గగనవీథికి నెగసెన్. 249

వ. ఎగసి యచ్చోట నిలిచి బ్రహ్మదత్తుండు విన ని ట్లనియె. 250

క. చేసె నఘము దత్ఫలముం, జేసేతం గుడిచెఁ గాని శిశువునెడఁ నా
చేసినక్రౌర్యము లే దే, జేసితి మా యొండు గీడు సెందదు నన్నున్. 251

చ అనవుడు బ్రహ్మదత్తుఁ డది యట్టిద నీదెసఁ గీడు లేదు నీ
చనుటకు నామనం బతివిషాదము బొందెడుఁ దొంటియట్ల [1]నె
మ్మిన నిలు మన్నఁ బూజని శమించునె యొండొరుచేతఁ బడ్డయా
పెనుఁబగ నొంచి మాటపస జెల్పడి క్రమ్మఱఁ జేరు టొప్పునే. 252

వ. అనిన విని యతండు. 253

క. చేసినదానికి మాఱుగఁ, జేసినఁ బగ యంతతోడఁ జెడుఁ గాక గుణుల్
[2]డాసిన నమ్మేలు విడిచి, దోసముఁ బట్టుదురె యెట్టితుచ్ఛులుఁ జతురా. 254

వ. అనిన నతనికి [3]శారిక యి ట్లనియె. 255

క. నెయ్యము సెడినను మాటల, తియ్యఁదనము వట్టి పగ మదిఁ మఱచినఁ జా
వయ్యం జే టయ్యఁ గలఁక, యయ్యె నొకటి మూఁడుఁ గాక యది మేలగునే. 256

ఆ. వినుము నేల [4]దోఁచికొనినను దాయాదు, లైన మాటమాట కేని నాఁడు
వారియెడను గీడు వారక చేసినఁ, బగ జనించు నిట్లు భంగు లైదు. 257

ఆ. పగయుఁ గల్గెనేని పాయునె గూఢ మై, మ్రాన నగ్ని యున్నమాడ్కి నుండుఁ
గాన నమ్మి [5]బేల కాలాంతరంబున, నైనఁ జెడును సందియంబు వలదు. 258

క. జననీజనకసహోదర, తనూభవుల సఖుల నమ్మఁ దగ దనినను నె
మ్మనమునఁ బగ గలవాఁడఁ, జనునే నమ్మంగ విడువు చతురవచనముల్. 259

వ. అనుటయు బ్రహ్మదత్తుం డి ట్లనియె. 260

క. కాలవశంబునఁ గీడు, న్నేలును జనులకును మూఁడు నీకును నాకున్
వాలి యవి సేయ వచ్చునె, జేలనె యే నంత యేల వెడఁబాయంగన్. 261

వ. అనిన విని శారిక యతనిమొగంబు దేఱికొనం జూచి. 262

క. విను చల్లనిమాటలలో, మునిఁగి యలుక [6]గుబ్బతిలు సముద్రజలములో

---

1 నమ్మి నిలువుమన్నఁ. 2 డాసిన యమ్మేలు. 3 శకుని. 4 ద్రోఁచికొనినను. 5 'బేలు' అని పెక్కుప్రతులు. 6 గుబ్బటిలు.

నన యుండి యాఁటి కెప్పుడు, గనగన మనుబాడబాగ్నికరణి నరేంద్రా. 263

క. అని పలికి యవిశ్వాసము, మనమున నెలకొల్పి రాజుమాటలకుం దే
లనివెరవుతోడ నాపూ, జని దన కిమ్మైనయెడకుఁ జనియెఁ గుమారా. 264

వ. అదియునుం గాక. 265

క. జననాథునకు నవిశ్వా, సనిరూఢత వలయు నెల్ల జనములయందుం
దనుఁ దనసిరిఁ గాచుటకై, యని నీతులు సెప్పుదురు బృహస్పతిముఖ్యుల్. 266

కణికుఁడు శత్రుంజయున కుపదేశించినహితవచనముల ప్రకారము.

వ. అవాక్యంబు లాదరింప వలయు నని పల్కి వెండియు భీష్ముండు పాండవాగ్రజు
తో సౌవీరపతి యగుశత్రుంజయునకు భారద్వాజవంశవర్యుం డైనకణికుం డుపదే
శించినహితవచనంబులు గలవు వానిం జెప్పెద నాకర్ణింపు మని యిట్లనియె.

క. వికచసుఖుఁ డగుచు శత్రవు,లకు హితు లగునట్టివారలం గని భూపా
లకుఁ డెడ్డ కత్తెరయు నా,లుక బెల్లము నై [1]మనంబులుం గన వలయున్.

ఉ. జ్ఞాతుల నమ్మి తోడుకొని శత్రుల నోర్చి యహీనరాజ్యముం
బ్రీతి యొలర్పఁ జేకొనినపిమ్మట సౌఖ్యసమృద్ధితోషిత
జ్ఞాతినికాయుఁ డై మది నజస్రము నమ్మక సర్వసంయుతం
బై తనరారురమ్యనిలయంబున నున్నటు లుండఁగాఁ దగున్. 269

వ. అని మఱియును. 270

క. వినుము తఱి వేచి రిపు మూఁ,పున మోవఁగ వలయు సమయముం గనికొనిగ్ర
క్కునఁ గడవశిలాస్థలి వై,చినచాడ్పున నేర్పు [2]మెఱయఁజెఱుచుట యొప్పున్.

క. పానము జూదము వేఁటయు, మానినియును భూపతులకు మధురవినోద
స్థానము లగు నైనను దగ, వైనవిధము దక్కఁదగుల మాపద దెచ్చున్. 272

క. విని విననివాఁడపోలెం, గని కాననివాఁడపోలెఁ గావలయు విభుం
డొనరింపఁ దలంచినపని, కను వగునంతకు నభేద్యుఁ డై జనులయెడన్. 273

క. ఒల్లనికార్యం బాసల, నల్లన కాలగతిఁ గడపునది కాలముచేఁ
బె ల్లొదవు విఘ్నములు భూ,వల్లభునకు [3]నెపము వెట్టవచ్చుం బిదపన్. 274

తే. బహుళ మగుగర్వమునఁ గార్యభంగియును న
కార్యసరణియు నెఱుఁగ కనార్యవృత్తిఁ
గానితెరువున నడచు చున్నేని గురుని
నైన శ్లాసింపఁగాఁ దగు నండ్రు బుధులు. 275

క. తెగఁ దీర్పక [4]తగ నార్పక, తెగటార్పక కడమకొంత ద్రిక్కఁగ నున్నన్
జగతీశ యప్పు నగ్నియుఁ, బగయును గడుఁ బెరుఁగుఁ గీడు వాటిల్లుఁ దుదిన్.

ఆ. మార్దవమున మృదువు మర్దింపఁగా వచ్చు, మార్దవమున ఖరవిమర్దనంబుఁ

---

1 మనంబులుం గొనవలయున్; కలయఁ బలుకఁ గా వలయున్. 2 వెలయఁ. 3 దప్పు. 4 తెగ.

జెల్లు మార్ద్రవమునఁ జెల్లనియది లేదు, గాన మృదువ తలఁప ఖరము సువ్వో.
వ. అనిన విని యజాతశత్రుండు ధర్మంబు నడవక యవగ్రహాదిదూరితంబులు దుస్త
రంబులయిన నాహారంబులు దొరకొననియట్టిచో ద్విజాతు లేమిభంగిం బ్రాణం
బులు రక్షించుకొనువా రనుటయు నాపగానందనుండు విశ్వామిత్రచండాలసం
వాదం బనునితిహాసంబు భవత్ప్రశ్నంబునకు నుత్తరం బై యుండు నాకర్ణింపు
మని యిట్లనియె. 278

విశ్వామిత్రచండాలసంవాదము.

క. ఏపారి తొల్లి త్రేతా, ద్వాపరములసంధి నొక్కవఱపు ధరిత్రీ
తాపంబుఁ జేసె జనముల, పాపంబున వత్సరములు పండ్రెం డధిపా. 279
సీ. పఱులుఁ జెఱువులు నివురఁ గర్ననము లెందునుజెడఁ దరులతాదులును గమర
భూమియుఁ బస [1]మూల గోమహిషాదిజీవధనంబు వొలియ భూవరులు మేర
దప్పి లోకములోనిధాన్యముల్ గొన నధర్మం బంత కంతకుఁ [2]బ్రబ్బ నధికు
లనదలఁ జెఱుపంగ యాగముల్ దేవతాపూజలు నెడలంగ భూసురప్ర
ఆ. ముఖము లైనవర్ణములచొప్పు దప్ప నా,హారరహితజనము లచట నచటఁ
బడఁగఁ జూడ ఘోరభంగిగాఁ దఱి చయ్యె,డొక్కలున్న వారికెక్క భయము.
వ. అట్టిసమయంబున. 281
క. మునిపతి విశ్వామిత్రుఁడు, దనయాఁకలి కెందు మెలఁగి ధైర్య మెడలి యో
దనమాంసమూలఫలములు, జనుల నడిగి యొందుఁ బడయఁ జాలక డప్పిన్.
వ. తూఁగాడుచుం జనువాఁడు. 283
చ. పసరపుఁజెంపప్రోవులును బందులడొక్కలుఁ గుక్క [3]గుట్టలుక
ముసుఁగు వడంగ భూమితలముం దఱి చారఁగఁ గప్పుచుక మదిం
బస యొకయింత లేక పెఱప్రాణులనుం బొరిగొంచు నెప్పు దు
ర్వ్యసనతఁ గూరియున్న వెలివాండ్రురపల్లియఁ జేరి యయ్యెడన్. 284
వ. ఆర్తినొంది యిట యట వోవంజాలక నేలం బడి యుండి ప్రాణంబులు వోవుట
యుపేక్షింపం దగదు ప్రాణరక్షణంబ పరమధర్మం బని వితర్కించి తగునుపా
యంబు చింతించువాఁ డప్పుడ చంపి [4]తి త్తొలిచి గాలిగొన వైచిన కుక్కకడి
మంబుఁ గనుంగొని. 285
క. ఇది దప్ప నిప్పు డియ్యెడ, నొదవదు ప్రాణంబు గావ నొం డొకఁ డిదియుక్
మది నూహింపఁగ మ్రుచ్చిమి, [5]నొదవించికొనంగ వలసి యున్నది నాకున్.
తే. ప్రాణములు వోవ కుండంగఁ బరిహరింప
నొం డుపాయ మెయ్యదియు లే కుండెనేని
మ్రుచ్చిమియు ధర్మమగు నధమునిధనంబు

1 మూల. 2 బ్రబల. 3 పుట్టెలుక. 4 తో లొలిచి. 5 నొదలించి.

గొనుట యొందును ముఖ్యమై చనుట గలదు. 287

వ. కావునఁ జండాలధనం బగుసారమేయమాంసం బపహరించి ప్రాణహాని పరిహరించికొందు నని నిశ్చయించియుండ నర్ధరాత్రం బగుటయుఁ జండాలు రెల్ల నిద్రింప నల్లన లేచి చని యమ్మాంసంబు వట్టి తిగిచిన నచ్చేరువ నిద్రించుచండాలుండు విధివశంబున మేలుకని నీ వెవ్వండవు మాంసంబు మ్రుచ్చిలించెదవు నిద్రవోవం జుమ్ము నిన్నుఁ బొరిగొనియెద ననుటయు భయంపడి గ్రక్కున నమ్ము నిపతి యేను విశ్వామిత్రుండ నని పలికిన వాఁడు వినయంబున శయ్య డిగ్గి కరుణంగన్నీ రొలుకం బ్రణమిల్లి కేలు మొగిడ్చి మహాత్మా నీతలం పేమి యని యడిగిన నతండు సాంత్వనవచనంబుల నిట్లనియె. 288

చ. దరికొనునాఁకలిం దనువిదాహము వుట్టినఁ బ్రాణహానికిం
బరిహరణంబు నేఁత కిది పాపమ యైనను గుక్కనంజు డే
భరపడి మ్రుచ్చిలించెద విభావసుఁ డెంతశుచిత్వసంపదం
బొరసియు సర్వభక్షకతఁ బొందును నన్నును జూడు మట్లుగన్. 289

వ. అనిన విని చండాలుండు. 290

తే. కుక్క మృగములలో నెల్లఁ గుత్సితంబు
దీనిఁ దిని ధర్మమున కేల హాని సేయ
నొం డుపాయంబు వెదకికొ మ్మజ్ఞలాత్మ
యనుడు వానికి ముని యిట్లు లనియె నధిప. 291

క. విను బ్రహ్మవహ్ని నాకుం, బెనుఁబ్రా పై యుండ నేను వెఱుతునె యెట్లై
నను బోవ నీక ప్రాణము, దనుపున నిల్పుటయ చూవె ధర్మం బరయన్. 292

ఆ. బ్రదికి యున్న నేఁ దపంబున విద్యను, బాచికొనఁగ నేర్తుఁ బాతకంబు
నట్టు లగుట జీవితార్థార మైనయీ, నంజు డిప్పు డెట్లు నమల కుడుగ. 293

చ. అనుటయు నంత్యజుండు నగి యట్టివిధం బధమంబు గాక నె
ట్టన యది ధర్మమే కటకటా మిముబోంట్లకు నిట్లు నేయఁగాఁ
జనునొకొ యన్న నమ్మని ప్రశస్తుఁ డగస్త్యుఁడు వైత్యమాంసముం
దినఁడె నశించెనే యతని తేజముఁ బెంపును నంతనుండియున్. 294

వ. అనవుడు వాఁ డిట్లనియె. 295

క. పరహితము నేయఁ బూనిన, పురుషుఁడు పాపంబు నేసి పొందఁడు కీడుం
బరమమునె యగునగస్త్యుఁడు, పరోపకారార్థకృతి నభవ్యం డగునే. 296

క. నావుడు మదాత్మ బ్రాహ్మణ, తావిద్వత్తాస్పదంబు దానికిఁ గా నే
నీవిధి యొనరించుట పా,పావేశము లేదు దీని కడ్డపడకువే. 297

క. అని ముని వల్కిన నంత్యజుఁ, డను మాంసము విడువ నోపకనుటగఁ దలఁపం
జనునె భవదీయతేజో, ధనహానికిఁ గరుణ వుట్టదా యెవ్వరికిన్. 298

వ. అనవుడు గాధినందనుండు. 299

తే. కరుణ గలవేనిఁ బ్రాణంబు గాచికొనఁగఁ
దలఁచునాకు నిష్కాంస మి మ్మలఘుచరిత
యట్టు లైన మ్రుచ్చిమియు లే దసృత మెడలి
పడయువస్తువు సేయదు పాతకంబు. 300

వ. అనిన విని చండాలుం డి ట్లనియె. 301

క. అతిశయితపుణ్యదీప్తులు, ప్రతిగ్రహము నీచనరునిపాలం జేయ
మతిఁ దలఁపఁ గూడునే వి,శ్రుతగుణ యే వెఱతు నింకఁ జూచుఁ బల్కన్.

వ. నీ వలచినయట్లు సేయు మని సారమేయమాంసం బిచ్చినఁ బుచ్చికొని దానం బ్రాణంబులు రక్షించుకొని విశ్వామిత్రుండు సనియె నింద్రుండు తదనంతరంబ లోకంబులవడ దేఱ వర్షించె నంత హర్షించి యత్తపస్విపర్యుండు దపోవిశేషం బున దోషంబునీఁగికొని మనీషిజనస్తుత్యంబగునిత్యవ్రతంబునవిలసిల్లెనాపత్సమ యసమాచారం బిట్టిద యని చెప్పిన భీష్మునితో భూవల్లభుండుధర్మసూక్ష్మప్రకా రం బింతదురవగాహం బగునే యీయితిహాసం బాకర్ణించుట నాడెందంబు వి షాదంబు నొందె ననవుడు నతండు ధర్మంబు బహుశాఖాసమన్వితంబై యుండు రాజులకు నెల్ల నేఱుంగులు నెఱుంగవలయువిషాదం బేలయనవుడునజ్జనవిభుండు.

భీష్ముఁడు ధర్మజునకు శరణాగతరక్షణసుకృతం బెఱిఁగించుట.

క. శరణాగతసంరక్షణ, పరులకు సమకూరు నెట్టిపాటిఫలము ని
ర్భరకరుణాకర పరమా,దరమున నెఱిఁగింపు నాకు దానితెఱుంగున్. 304

ఆ. అనిన భీష్ముఁ డిట్టు లను ముచుకుందుండు, నాఁగఁ బరఁగుధరణినాయకుండు
దనుజమంత్రి చేత వినినది యొకకథ, యఖిలపాపహరణ మాచరించు. 305

వ. అయ్యితిహాసంబు నెప్పెద గాన నీయడిగినయర్థంబు దెలియు నవహితుండ
వై యాకర్ణింపుము. 306

సీ. పాపాత్ముఁ డొకబోయ పక్షుల వధియించి తినియును బెక్కమ్మికొనియు నదియ
బ్రదుకుగా దానికి బహుసాధనంబులు సవరించుకొని మహాటవిఁ జరింప
నొకనాఁడు పెనువానయును గాలియును ముట్టి సకలజీవులకు నాశంబు వుట్టు
నట్టిది యై కాన యంతయు జలమయం బైన బెగ్గిలి యన్న రాధముండు

తే. [1]వేగ వట్రోడి యెల్లను వెడలి మిఱుత, నొకవనస్పతి జొంపమై యున్న దానిఁ
జెంది రాతిరి యగుటయు శిలయ నెజ్జు,గాఁగ శీతార్తుఁడై యుండెఁ గౌరవేంద్ర.

క. ఆలుబ్ధకుఁ డత్తరువర, మాలోకించి కడు భక్తి ననియె నిచటిభూ
తాలిం గొలిచెదఁ గరుణా, శీలత ననుఁ గాచుటకు విశిష్టవినీతిన్. 308

వ. అని యి ట్లప్పక్షీధ్వంసకుండు శయనంబు ప్రాపించియుండ నమ్మహీరుహంబుకోట

---

1 వెరవుతో నల్లనల్లన వెడలి మిఱుత; పెల్లు వట్రోడిఁ బడియంత నుల్లి మిఱుత.

రంబున వసియించి యుండునది యొక్కకపోతంబు దనవల్లభ యెటయేని మేఁ
తకుం బోయి రాక తడసిన శోకించి. 309

సీ. ఎచటనున్నదియొక్కొ యింతప్రొద్దొకచోట నుండునే ననుఁబాసి యుజ్జ్వలాంగి
యమ్మేను లేకున్న నిమ్మేనికలిమి నిరర్థకం బధికానురాగయుక్త
యగుసతిగుణముల యైహికాముష్మిక సుఖసాధనంబులు సువ్వె పతికి
నేకారణంబున నే మయ్యెనో వానయేపునఁ దెగియెఁ గానోపు నకట

తే. నేమి సేయుదు మందిరం బిపుడు పాడు, వాఁడుచున్నదియనఁగ నప్పలుకులెల్ల
బోయవలలోన నున్నకపోతి విని మ,నంబు సంతోషపూరమగ్నంబు గాఁగ.

క. పతిమదికి నింత యొక్కిన, యతివగదా పుణ్యవతి ప్రియాలాపము లీ
గతి వినఁ గాంచితి జన్మము, గృతకృత్యం బయ్యె నాకు గెలిచితి జమునిన్. 311

వ. అని యుల్లంబునన యుగ్గడించి పతికిం దనతెఱుం గెఱిఁగించి విధికృతంబునకు
వగవం బని లే దని మఱియు నిట్లనియె. 312

చ. శరణము సొచ్చినం దగఁ బ్రసన్నతఁ గైకొని రక్షణంబు సా
దరముగఁ జేయు టత్యధికధర్మముగా బుధకోటి నెప్పు నీ
వరసి మహార్తు వీని శరణాగతు నోపినభంగి నాపదం
బొరయక యుండఁ జేయుము ప్రభూతపుసీతునఁ గొంకు వోయెడున్. 313

క. అని యేర్పడ భాషించిన, విని శోకము డిగ్గవిడిచి విహగము గరుణం
దనజాతి నెప్పి తగ ని, ట్లనియె మనుజభాషణముల నాలుబ్ధకుతోన్. 314

క. ఓయన్న డస్సినాఁడవు, మాయింటికి నతిథి వైతి మసలక నీకుం
జేయవలయు నాతిథ్యం, బేయది భవదీప్సితార్థ [1]మెఱిఁగింపవనా. 315

చ. అనవుడు నుల్ల మెంతయుఁ బ్రియంబు వహింపఁగఁ బక్షివైరి సీ
తున సకలాంగకంబులుఁ [2]బ్రతున్నము లయ్యెడు దీనిఁ బాపవే
యనిన విహంగమంబు రయ మారఁగ నచ్చటిపుల్ల లెల్ల ము
కుఁనఁగొని తెచ్చి ప్రో విడి యకుంఠిత మైనదయాగుణంబునన్. 316

వ. ఆపొంతపల్లియకు రయంబునం జని పుల్లతల సంగతం బైనయింగలంబు. 317

క. కొనివచ్చి పుల్లప్రోవునఁ, దనుకంగా జేసి నెమ్మి దళుకొత్తఁగ ని
ట్లను బోయతోడ మే నీ, యనలంబునఁ గాఁచికొనుట కై లెమ్మనఘా. 318

చ. అనవుడు వాఁడు గువ్వహృదయం బలరం దనయంగకంబు ల
య్యనలశిఖాకలాపమున నల్లన యల్లన కాఁచి శీతబా
ధన ముడుగంగఁ జేయఁగఁ బదంపడి యాఁకలి సాలఁ దోఁచెఁ దోఁ
చిన నెఱిఁగించె గువ్వ కది సేయ నుపాయము లేక యాత్మలోన్. 319

వ. పగచి వెలువెలంబాఱి తలంచికొని వాని కి ట్లనియె. 320

---

1 మెఱిఁగింపుతగన్. 2 బ్రదూనము.

తే. ఖగములను జీవనం బనఁ గలదె సం గ్ర, హించినట్టిది యాఁకలి కేమి యైన
మాకు దొరకొన్నఁదిందుము గాకయైన, నీవు డస్సితి వాతిథ్య[1]నియతివలయు.

కపోతంబు దనశరీరమును బోయ కాహారంబుగా నిచ్చుట.

వ. నాశరీరం బాహారంబుగా నిచ్చెదఁ గొనుము. 322
క. అని పలికి యగ్ని వలగొని, తనదేహము దానిలోనఁ దడయక యిడినం
గని బోయ విస్మయంబున, మన మూనఁగఁ గొంతసేపు మ్రాన్పడి యుండెన్. 323
వ. పదంపడి. 324
మ. కలదే యిమ్మెయిపౌరుషంబు జగతిం గారుణ్య మేపార ని
ప్పులుఁ గిట్లిచ్చునె మేను నాదుచరితంబుల్ నిందకుం బట్టు లై
తలఁపఁ వచ్చిన నింతకీ డగునె యేతత్కా[2]రతాఘోరచే
ష్టలు హానం గలవాఁడఁ బక్షిగురు వై సంధించె సద్బోధమున్. 325
వ. అని యంతరంగంబున వైరాగ్యంబు నిరంతరం బగుటయు నంత నిలువక. 326
మ. ఇది యిట్లాలిని బంధులం దొఱఁగి తా నీయగ్నిలోఁ గూలె నొ
ప్పిదమై యుండఁగ నిట్టి[2]తెంప యెలయం బెంపారువైరాగ్యసం
పద పాపంబుల నెల్లఁ ద్రుంపఁగ మహాప్రస్థానపుణ్యత్వ మెం
దెద నే నిప్పుడ యంచు మానసము శాంతిం బొంద నిర్మోహుఁడై. 327
క. వలలోన నున్నపులుఁగుల, వెలువడఁగా విడిచి వలయు వెండియుఁ దనకుం
గలపక్షినిహతిసాధన,ములు నచటనె యుండఁ బోయె బోయ నియతుఁ డై.
ఆ. అక్కపోతి నాథుఁ డగ్నిలోఁ బడుటకు, శోకవహ్నిఁ జిత్త మాకులముగ
నెలుఁగు రాలుపడఁగ ని ట్లని పలవించె, నశ్రుజలతరంగితాస్య యగుచు. 329
క. నాయాఁకలి కోర్వ వెపుడు, వే యైనను నేఁ గొనంగ వెండి యనుభవిం
తాయాస పడుటఁ గనుఁగొని, నోయుదు ననుఁబాసి యిటు సనుట దగవగునే.
వ. అని వెండియు. 331
సీ. ఇరుగుజొంపంబుల నింపారువిరులను బలు పైనపాదలక్రేవలకుఁ దార్చి
నెలయేఱులందలితెలినీటఁ దనుపుసొం పెలసినగిరుల [3]తెప్పలకుఁ జేర్చి
మావిమ్రొక్కల నెలదీవలఁ జెన్నొందు తోఁటలకడ [4]నలితోడఁ జెంది
యలరునె త్తమ్ములకలిమిఁ జెల్వగుడిగ్గి యలతీరభూముల నల్లఁ బొంది
తే. నన్ను మననునఁ దేల్చి యానంద మొందఁ, గేలి సలిపెడునీ దగులీల మఱువ
నావశంబె ప్రాణేశ ప్రాణంబు లిపుడ, నిన్నకూర్చి యే తెంతు నీసన్నకడకు. 332
వ. అట్లుం గాక. 333
క. ఈనియనుమరణమునఁ దన, మేను విడిచినట్టికాంత మేలిపదవికిం
దాను నతండును సరిగి య, నూనస్థిరసుఖము లందు చుండుట విందున్. 334

---

1 నీతి. 2 తెంపు వెలయం. 3 తెంపలకుఁ. 4 నర్థితోడఁ.

క. అని పలికి యపుడ యనలము, ఘనముగ దరికొల్పి మది వికాసముఁ బొందం
దనవల్లభుఁ దలఁచుచు వల, గొని లీలం జొచ్చి యతనిఁ గూడం జనియెన్. 335

క. స్ఫురితవిమానముమీఁద న,మరతతి వేష్టింప రత్నమయభూషణసుం
దరదివ్యమూర్తి వెలిఁగెడు, వరునిఁ గలసి పరమసౌఖ్యవైభవ మెసఁగన్. 336

తే. లీల మూరిఁబోనచ్చర లేమపిండు, బలసి యభినందనముసేయఁ బొలిచె నిట్లు
సనినపక్షియుగ్మంబువర్తనము దోఁచెఁ, బుణ్యవర్తనుఁ డగుట నాబోయకపుడు. 337

వ. తోఁచిన నతండు. 338

క. ఏనును ని ట్లగుదు ననుచు, నూనినకౌతూహలమున నుల్లము వొదలఁ
మేనెల్ల ముండ్లు సింపఁగఁ, గానఁ దఱిసి గళితరక్తకలితాకృతి యై. 339

తే. అరుగుచుండువాఁ డొకచో దవానలంబు, గట్టిదిరి కాననం బెల్ల ముట్టిమండ
సంప్రమోదితచిత్తుఁడై చక్కఁజొచ్చి,యొడలుదొఱఁగిదేవత్వంబువడసి యొప్పె. 340

ఉ. ఈయితిహాస మర్థి మెయి నెజ్జనముల్ వినినం బఠించినం
బాయు నుదాత్తగోహనసపాతక మైనను భూరిసౌఖ్యముల్
వేయివిధంబులం బొరయు విస్ము తగఁ శరణార్థిఁ దోషితుం
జేయని [1]నాఁడు కల్మషముఁ జెందు నొకప్పుడుఁ బాయదేమిటన్. 341

వ. అని యిట్లు శరణాగతరక్షణఫలవిశేషప్రకటనం బగులుబ్ధకకపోతాఖ్యానంబు
సెప్పిన విని యప్పితామహునిమీఁదం బ్రీతివినయవిస్తారవిలోకనం బెలయ న
ప్పాండవాగ్రజుండు. 342

క. పాపంబు బుద్ధిపూర్వ, వ్యాపారము గాక తొడరినప్పుడు మనుజుం
డేపాటఁ దానినంతయుఁ, బాపికొనుం జాలు సుజనబాంధవ చెప్పుమా. 343

వ. అని యడిగిన న య్యార్యవర్యుం డాధరణీధరణధుర్యునకు నిట్లనియెఁ దొల్లి పరి
క్షిత్తనయుం డగుజనమేజయుం డనుమహారాజు దన కబుద్ధిపూర్వకబ్రహ్మహా
త్య వాటిల్లినం దత్కల్మషంబు వాపికొనియె నది పురాణకథయై మునులవలన
వినంబడు నత్తెఱం గెఱిఁగించెద నాకర్ణింపుము. 344

క. పాపంబు దొడరుటయు నా, భూపాలకుఁ బ్రజయు విడిచె భూసురులును నిం
దాపాత్రంబుఁగఁ జేసిరి, తాపము మదిఁ గదిరి యతఁడు తల్లడ మందెన్. 345

తే. అట్లు జనమేజయుఁడు వగ నారఁ గూరి
పురము వెడలి యొక్కరుఁడును బోయి కాన
నాంతరము సొచ్చి శౌనకుం డనుమునీంద్రు
నాశ్రమను రోసికొని చని యమ్మహాత్ము. 346

వ. కాంచి దండప్రణామం బాచరించి సవినయంబుగఁ గరంబులు మొగిచి నిల్చి
నం జూచి యతండు. 347

---

1 వాఁడు...బాయఁ డేమిటన్.

చ. పెనుఁబొల వల్చుచున్నయది పీనుఁగుఁ జూచినయట్టు లయ్యెడున్
నినుఁ గనుఁగొన్న నీయెడకు నీవిది యేటికి వచ్చె దెక్కడేఁ
జనుము శిరంబు క్రిందుగ నజస్రము వ్రేలఁ గలాఁడ వీభవం
బునతుదిఁ గ్రూరకాకచయముల్ దొలువఁ నరకాధివాసి వై. 348

చ. అనుటయు గర్వాకర్వాఁ డగునట్టిదు రాత్మునిఁ బూజితవ్రతుల్
గని యిటు లంటయు క్ష మటు గాన కదా భవదీయపాదపం
దన మొనరించి మీావలన దారుణపాపము వాచికొందు నే
ననుమది వచ్చినాఁడ సదయం బగుచూడ్కిఁ బరిగ్రహింపవే. 349

వ. అనిన విని కరుణాయత్తచిత్తుం డగున త్తపోధనస త్తముం డిట్లనియె. 350

క. వినుఁ కొంద అల్పబుద్ధులు, నను నెంతయు ధిక్కరింప నవ్వఁగ హారిం
గొనక బుధు లైనవిప్రులు, ననిమిషులును మెచ్చుచుండ ననియెద నీతోన్. 351

క. హీనప్రజ్ఞుఁ డకార్యము, లైనవి నేసి తుది వగచు నతులప్రజ్ఞా
సానుమదారూఢుఁడు వగ, నూనఁడు [1]దురిత మనువఱితి కోడక యునికిన్. 352

వ. ప్రజ్ఞాకార్యంబు లై యనుష్ఠింప వలయువానిం జెప్పెద నీకుం బాపంబునెడ
ననుతాపంబు గలిగి ధర్మప్రవణుండవై తే యనుటయు నమ్మనుజనాథుండు. 353

క. తాపసవర తీవ్రం బగు, పాపాగ్ని జ్వాలచయము పాలుపడి పరీ
తాపము నొందుచు ధర్మ, వ్యాపారజలాభిలాషి నై యున్నాఁడన్. 354

వ. భవదీయకృప నాశ్రయింప వచ్చితి నన్ను రక్షింపవే యనవుడు నమ్మునీంద్రుండు.

క. భీతి [2]యొకటి గోరుటయును, నీతలఁపులలోన దీని కిది గత మనఁగా
నే తెరువును గలుగదు మ, చ్చేతోగతి ధర్మవృత్తిఁ జిక్కుట దక్కన్. 356

క. ఆతురత నీవు నాకడ, కే తెంచినదానఁజేసి యెలసినధర్మ
జ్ఞ్యతనకౌతూహలమున, నీతోఁబడవలసె వినుము నిశ్చలమతివై. 357

క. భూవిబుధుల కెయ్యది హిత, మావిధమున నడచువాఁడ వగునది ద్రోహా
భావంబు ప్రతిజ్ఞాతం, బై వెలయఁగ వలయు నీకు నాజాతియెడన్. 358

చ. అనవుడు ధర్మవృత్తము మదాత్మకు నైజము దోషవృత్తికిఁ
మునివర యేను భీతుఁడ సముజ్జ్వలవిప్రకులంబు నాకు మ
న్ననలకుఁ బాత్ర మెవ్విధమునం దెగి ద్రోహము దానియందు నా
మనము దలంప దింతకును మాన్యభవచ్చరణంబు లంటెదన్. 359

వ. అనుచుఁ దదీయపాదస్పర్శనంబుసేసి యవ్విధంబునం గృతశపథుం డగుటయుఁ
గరుణాగోచరం బగుచిత్తంబుతో నత్త పోధనవర్యుం డాదరమేదురావలోకనం

---

1 దురితములవిరతి కోపకయుండున్. 2 నొకటి గోరుటయును, నీతలఁపునఁ దోడ దీనికేది గతము నా, నే తెరువునఁ గలుగదు.

బాభూపాలునిమీఁద నొలయ నిట్లను నట్లేనిం జెప్పెద నవహితుండ వయి
యాకర్ణింపుము. 360

సీ. శ్రీమంతుఁడును బలశ్రేష్ఠుండు నగురాజు భోగంబు దర్పంబుఁ బోవ విడిచి
ధర్మంబు గైకొని తపమును దానంబు నధ్యయనంబును యాగవిధులు
నాచరింపఁగఁ జూచి యచ్చెరువడి యనుగ్రహము సేయఁదె భూతరాజి యతని
కధిప యయాతివాక్యమునర్థ మెఱిఁగింతు వినుమ సరస్వతియును దృషద్వ
తే. తియును ననుపుణ్యనదులందుఁ దిరిగి తీర్థ, సేవ సేయుచు నధ్యయనావధాన
దాననిర్ధూతరాగత్వదయలు గలిగి, పరఁగఁ బాపకళంకలేపంబు వాయు. 361

వ. అదియునుం గాక యొక్కపరమస్మృతి నెప్పెద వినుము. 362

చ. దురితము నేసి తాపమునఁ దూలిన నిం కిటు నేయ నన్మతిం
బొరసిన ధర్మసంచరణ బుద్ధియ మే లని యూఁదినం గ్రియా
పరుఁ డయి మేలు నేసినను బాదము పాదముగాఁ గ్రమంబునఁ
విరియు సమస్తముం దదభివిష్టకళంకము నిర్భయంబుగన్. 363

చ. నరవర వాసవుం డడిగినఁ గురుఁ డిట్లని చెప్పె బుద్ధితోఁ
బొరయనిపాతకంబులు సబుద్ధికపుణ్యములఁ నశించు నం
బరమునఁ బట్టినట్టిమలపంకము గారములోన నద్దఁగా
విరిసినయట్లు నమ్ము మిది వేదము సెప్పిన నేనుఁ జెప్పితిన్. 364

వ. అని యిట్లు బహుప్రకారంబులం గారుణికోత్తముం డగునత్తాపసోత్తముం డా
భూవరు బోధించి తీర్థసేవాదిపునశ్చరణంబులం బరిపూతాత్ముం గావించి
యశ్వమేధంబు సేయించిన నుజ్జ్వలుం డయి యజ్జనమేజయుండు నిజరాజ్యంబు
పరిపాలనంబు సేసె నని చెప్పి వెండియు. 365

భీష్ముఁడు ధర్మజునకుఁ గృధ్రజంబుకోపాఖ్యానము సెప్పుట.

సీ. గాంగేయుఁ డిట్లనుఁ గౌంతేయపూర్వజునకు విదిశాపట్టణమున నొక్క
బాలుండు మృతుఁ డైన బంధులు ప్రేతభూమికిఁ గొనిపోయి యమేయశోక
వివశాత్ము లై పలవింపఁగా గ్రద్ద యొక్కటి వచ్చి మీఁద లిక్కడ భయంబు
దక్కియేడ్చుచునుండఁ దగ దిదెక్రుంకెడుఁబ్రొద్దు రాక్షసులును భూతములుఁ బి
తే. శాచములు వ్రచ్చి తిన నిపు డేచి వచ్చు,జననమరణముల్ వింతలె చన్నశిశువు
తోన యందఱుఁ జనుటకుఁ బూని యుండు, వార లేపొండుపీనుంగు వెచివేగ.
క. తెగి పోయినవా రేడ్చిన, మగుడుదురే వెట్టులార మానుఁడు మీరుం
దెగుదురు. దడసిన నాపుడు, నగు నట్టిద కర్జ మనుచు నందఱు భీతిన్. 367
వ. శవంబు విడిచిపోవం జూచిన నొక్కనక్క [1]బొక్కలోనుండి వెడలి వారలతోడ.
సీ. గ్రద్దమాటల కేల కడుభీతిఁ బొందితి రక్కటా బాలుని నబ్బవదను

1. బ్రొక్క.

నిటు వైచి పోవఁ గా లెట్లాడె నేడువ్వీఁడు శోకంబు వోవ నిచ్చోటఁ గొంత
బ్రా ద్ధంతలో విధి క్రూరుండు గాకున్నఁ బ్రాణంబు గ్రమ్మఱ రాక గల్గు
నో యెఱుంగుదు రే యినుండును నస్తాద్రిఁ [1]జేరఁడు వెఱవక మీరు నీలువుఁ
తే. డనిన వారును మనమున నాస పుట్టి, మగిడి వచ్చిన గ్రద్ద యిమ్మందబుద్ధి
యైననక్కమాటలు విన నగునె వికృత,మయ్యెఁబీనుంగు వచ్చునేయసువులింక.

క. కడు బెట్టిదుండు కాలుఁడు, మిడుక మిడుక నపహరించు మీ రీయాసల్
విడువుఁడు బాలునికి సుగతిఁ, బడయుఁడు దానాదు లైన బహుధర్మములన్.

వ. అని పలికిన నాగృధ్రంబువచనంబు లాక్షేపించి యజ్జంబుకంబు వారల
నుద్దేశించి. 371

క. క్రూరంబు గృధ్ర మిట్టిదు,మారకునిం జూచి చూచి మసలక పోవ
మీ రెట్లోర్చెదరో క,న్నీ రిటు ననుబోఁటులకును నిలువ కొలికెడున్. 372

క. దయ మాలి పోవ నేటికిఁ, బ్రయత్నమునఁ బొదువ దైవబలమున మీకుం
బ్రియమెసఁగ బ్రదుకు బ్రదుకఁ,డయినను మతిపోవరాదె యనిచెప్పుటయున్.

వ. గ్రద్ద యి ట్లనియె. 374

ఆ. ఏను బుట్టి వేయు నిన్నూఱు మున్నూఱుఁ, గలపు వత్సరములు గాన నెందు
బాలు యీవనస్థుఁ బ్రౌఢుని వృద్ధునిఁ, జచ్చిపోయి మగిడి వచ్చువాని. 375

క. ఒకటి గలదు వత్తురు వే,ఱొకగర్భంబునకు మృతులు [2]నుక్కఁట మాన
క్కకు నేటిబుద్ధి పీనుఁగు,నకు బ్రదు కఱు గలుగు నట్టినవ్వులు గలవే. 376

సీ. అనవుడు [3]నెగ వెక్కి యాబిడ్డ వైచి పోయెడువారలకు నడ్డపడుచు నక్క
వినుఁడు రాఘవుఁడు నేర్పున బ్రదికింపఁడే మృతుఁ డైనభూసురసుతుని మగుడ
సృంజయుకొడుకు సచ్చిన నారదుఁడు ప్రభావంబునఁ గ్రమ్మఱ వానిఁ దేఁడె
యట్టులయొకసిద్ధుఁడమరుండు మీయేడ్పు లాలించిదయ బాలునసువులొసఁగె
ఆ. నేని మేల కాదె యిది యేల పోయెద, రనిన వారు మగిడి యయగుదెంచి
శిశువుశవముచుట్టుఁ జేరి పెల్లేడ్చిరి, పనవి పనవి యంత నినుఁడు గ్రుంకె. 377

వ. ఆగృధ్రంబును జంబుకంబును నాఁకలిచేత పందురుచుండి తానతానబాలశవం
బు నాహారంబు గొనుటకై యివ్విధంబునం దమతమపల్కునేర్పున నజ్జనంబుఁ
గ్రమ్మఱించెఁ బ్రొద్దు గ్రుంకినం దా నచ్చోట నిలువ నేరదు గావున గ్రద్ద
యటమున్న వారు వోవునట్టి తెఱంగు మాట లాడె రాత్రియైనందనకు మేలు
గావున నక్క వారలు దడయుటకుం దగినచందంబుఁ జెప్పె నది వానితెఱం
గు ప్రేతవనవిహారనిరతుం డగుశంకరుండు కరుణాకింకరుండగుట నప్పుడు. 378

ఆ. అట్లు పనవి యేడ్చు నజ్జనంబునకుఁ బ్రత్యక్ష మై వరంబు లడుగుఁ డనిన
సంప్రమోదభ క్తి సంభ్రమభరితు లై, చక్క నవనిఁ జూఁగి మ్రొక్కి వారు.379

---

1. జేరదు. 2 యుక్తినిజమె న,క్కకు. 3 నెక వెక్కి; వెకి వెక్కి.

క. బాలమరణశోకంబునఁ, దేలక యుండంగఁ గావు దేవోత్తమ నీ
వాలించిన బ్రదికితిమి ద,యాళుహృదయ పార్వతీప్రియా చంద్రధరా. 380

వ. [1]అనుచు లేచి నిలుచుటయు శివుం డాశిశువుప్రాణంబు లొసంగి వీఁడు శతా
యుస్సంపన్నుం డగువాఁ డని యానతిచ్చి యాగృధ్రజంబుకంబులకు నాఁకలి
యెన్నండును లేక యుండఁ బ్రసాదించి యంతర్హితుం డయ్యె సంతోషంబున
నంతరంగంబులు నంగంబులుం బొదల నజ్జనంబులు బాలు నెత్తికొని పలుమఱుం
జూచుచుఁ గౌఁగిలించుచుం జనిరి గృధ్రంబును జంబుకంబును ముదంబునం
బొంగుచుం బోయి తమతమకులంబులలోఁ బ్రభూతంబులై ప్రవర్తిల్లె నార్తజన
బాష్పప్రమార్జనంబు ప్రభువునకుం గర్తవ్యం బగుటకును నిజకార్యార్థ లగు
కపటులనేర్పుమాటలతెరువు లెఱిఁగింకొనుటకును నుదాహరణం బైనయాగృ
ధ్రజంబుకోపాఖ్యానంబు. 381

క. వినినఁ బఠించిన వ్రాసినఁ, గొనియాడిన దురితపీడకుం దొలఁగి నరుం
డనుపమధర్మములకు భా,జన మగు నాయుఃప్రవృద్ధి సంపద నొందున్. 382

భీష్ముఁడు ధర్మజునకుఁ బవనశాల్మలీతరుసంవాదంబు సెప్పుట.

సీ. అని వినతుం డగునాధర్మసుతునకు ముదమునఁ జెప్పి భీష్ముండు మఱియు
నిట్లను నిది యొక్కయితిహాస మధిప యాకర్ణింపు హిమవన్నగంబునందుఁ
గల దొక్కబూరువు గడుఁబెద్దకాలంబు ముదురు శాఖాశోభిమూలదృఢము
నారదముని యొక్కనాఁ డత్తరువుపాంతఁ జని చని వేడ్కఁ నిట్లనియె నెమ్మి
తే. బూరువా యింతపఱవును బొడవుఁ గల్గి, నీవు మృగపక్షిసంశ్రయణీయ మగుచు
నునికిగని ప్రీతి నడిగెద ననిలుచేతఁ, బడు [2]నొకప్పుడు తరులు నీ పడమియెట్లు.

క. పవనునకును నీకును బాం,ధవము గలదొ యతఁడు నిన్ను దయ రక్షింపఁ
సవినయవృత్తిని బ్రదికితో, చెప్పులకు నిం పెసఁగ నిజము సెప్పుము నాకున్.

క. అనిన విని బూరు విట్లను, ననిలునిబల మస్మదీయ మైనబలముతో
నెన గా దేర్పడ విను పదు,నెనిమిది యగునంశమునకు నెనయ దరయఁగన్.

వ. అని పలుకుటయు నమ్మునీంద్రుండు. 386

ఆ. అమ్మచెల్ల యిట్టు లనకుము కొండలు
లోను గాఁగ బవనుచే నపాస
[3]మహిమ గలుగు టెఱుఁగుమా భూతములచేష్టి
తములు వాయువశగతములు గావె. 397

క. అనుటయుఁ బెలుచనియెలుఁగున, ఘనమూలప్రబలశాఖికాదుర్జయు న
న్నును దాఁకిన నతని ప్రభం,జనుఁ డనునామంబునకు నసత్యత వచ్చున్. 388

వ. అనిగర్వింపుమాట లాడినయాశాల్మలిం జూచి సురమునిప్రవరుండు. 389

---

1 అని యనేకవిధంబుల వేఁడుటయు శివుం. 2 మహీజము లెల్ల నీ. 3 మహిమము లగు టెఱుఁగు.

చ. మఱివక యుండు నీబిరుదుమాటలు నీ విటు లంట మారుతుం
డెఱిఁగెడు నెట్లు నంచు వెస నేఁగి సమ స్తముఁ జెప్ప నాతఁ డే
డ్తెఱఁ జనుదెంచి నీ వచ్చు కడిందిమగండవు నిన్నుఁ దాఁకినం
జెఱు తచ్చు పేరు బూరుగ నశించితి గా కిట పల్కఁ లేటికిన్. 390

మ. అని కోపంబునఁ బల్క నప్పవనుతో నాభూరుహం బింతపె
ల్చన నీ [1]వాడెడునంతతక్కఁవనె జేలా లోకసామాన్యవృ
క్షనికాయంబును నన్ను నొక్కటిగ నిచ్చుం జూచితే యన్న న
ల్లనిన వ్వొప్పఁగ నాసమీరణుఁడు హేలాస్ఫారఁ డై యిట్లనున్. 391

క. ఒకనాఁ డజుండు నీనీ,డకు డబ్బ టరుగుదెంచుటయు నమ్మే లా
త్మకు ప్రేఁగై మన్నించిన, మెకమెకపడి తిట్లు పలుకు మీ తగ రేపున్. 392

వ. అని పలికి పలుమొగంబుతోడం బోయిన నబ్బారు దలంకి. 393

చ. మనుగడ దప్పనొక్కొ- మునిమాటలు గైకొన నైతి నాబలం
బన నది యెంత యుగ్రత మహాబలురాకకు నోర్వఁజాల నా
తని నొకభంగి గెల్తు నని తాఁ దలపోసి హరించె నాకులుం
గొనలును జొంపముల్ నిడుదకొమ్మలు రే యడుగుఁ రయంబునన్. 394

వ. అట్లు తన్నుం దాన విఱుచుకొని యున్నంత వేగుటయు. 395

చ. ప్రతినకు నీడు గా భయదభంగిఁ బ్రభంజనుఁ డేఁగుదెంచి మా
తిరుహాముం గనుంగొని యిసీ యిది నాపని నీవ చేసి [2]తీ
ధృతి మతి సంతసింపు మిట తేజముఁ బొందుము నీదుబాంధవ
ప్రతతికి నివ్విధంబుసదుపాయము మే లెఱిఁగింపు పెంపునన్. 396

వ. అని యుల్లసం బాడి సముల్లసదతి నాసదాగతి ననియె నట్లు శాల్మలి పవను
చేత భంగంబు నొంది వగం గుండెఁ బ్రబలునితోడ దుర్బలుండు దొడరి మత్స
రగ్రస్తుం డయిన నపాస్తవిభవుం డగు నని తెల్పు నప్పవన శాల్మలీసంవాదంబు
పుణ్యప్రదం బయినయుపాఖ్యానం బని చెప్పిన. 397

ఆ. పాండవాగ్రజుండు పాపంబునకు నధిష్ఠాన మెద్ది భరతసత్తమాగ్ర
గణ్య దాని నెఱుఁగఁగాఁ జెప్పు మనుడు నా,తనికి భీష్మఁ డిట్టు లనియెఁ బ్రీతి.

సీ. వినుము పాపముల కెల్లను నధిష్ఠానంబు లోభంబ యది కామలోలతయును
గ్రోధంబు మత్సర ద్రోహంబులును బరధనదారవాంఛలు దైన్యపాటు
వ్రీడాక్షమాసత్యవిముఖభావంబును గలిగించి ధర్మంబు గలఁచి నరునిఁ
బ్రియ మాలి యేమిటి కయినను [3]గర్దించు వానిఁగా సమకట్టుఁ గాన లుబ్ధ

ఆ. జనులఁ దొఱఁగి లోభ మనుతిరిం బడనిస,త్యవ్రతులను బరమధార్మికులను

---

1 వాడెద వంతతక్కఁవనె. 2 తిమ్మతి నిఁక సంతసింపు మిటుమన్ననఁ బొందుము. 3 నర్థించు; బొంకించు.

బాపభీతమతులఁ బనిగొను లోభంబుఁ, జెంద నీకు నీదుచిత్తవృత్తి. 399
వ. అనిన విని యజాతశత్రుం డజ్ఞానం బాపదలకును దుర్గతికిని మూలం బని విందు
దానితెఱం గెఱిఁగింపు మనిన నాపగాతనయుం డమ్మనుజపతి కిట్లనియె. 400
క. రోషము శోకము రాగ,ద్వేషము లభిమానదర్పవేగాలస్యా
శ్లేషము లజ్ఞాన మని మ,నీషిజనము సెప్పు మానసీయచరిత్రా. 401
క. వినుఁ లోభము నజ్ఞానం,బును సదృశఫలప్రదముల పుట్టును లోభం
బున నజ్ఞానము గావున, జననాయక లోభ ముడుగ సౌఖ్యము లొందున్. 402
ఆ. అనిన ధర్మపుత్రుఁ డనఘు ధర్మంబు నా,నాప్రకారగతి వినంగఁ బడు మ
దీయచిత్తమునకుఁ దేటపడంగ వి,శిష్టధర్మ మెద్ది సెప్పు మనుడు. 403
వ. ప్రియం బంది భీష్మం డతని కిట్లనియె. 404

భీష్ముఁడు ధర్మజునకు దమంబుప్రభావం బెఱింగించుట.

క. తమతమ కలవడువిజ్ఞా,నముల తెరువు లాదరించి నానాగతులఁ
సుమతులు ధర్మము దెలిసిరి, దమము పరాయణము ధీరతమ యన్నిటికిన్. 405
తే. దమము నిశ్రేయసము పుణ్యతమము ధర్మ
సార మది వెలిగా ధర్మసంచయంబు
సిద్ధిఁ బొందునె దమముతో బుద్ధి పొందు
గనినఁ బొందదనియున్నతుల్ గలవె యధిప. 406
క. తమముం గడచినసద్ధ,ర్మము లేదని విందు నాశ్రమము లన్నిటికిఁ
దమవంతుఁడు గామముఁ గ్రోధము లోభము మత్సరంబు దర్పము గెల్చున్. 408
క. శీలంబు మైత్రి కరుణ య,లోలుపభావము తితిక్షలో నగుమునిలో
కాలంబనీయసద్గుణ,జాలంబు దమంబురూపసంపద యధిపా. 409
క. గుహయందు నిహిత మనియెడు, మహనీయబ్రహ్మపరము మహితదమతో
పహితుం డగువానికిఁ,న్నిహితం బని చెప్పుదురు మనీషిజనంబుల్. 410
వ. అని విశదంబుగా వివరించె.
ఆ. అట్లు దమముమహిమ యాదరంబున విని, యమృతసేవసేసి నట్లపోలె
హర్షమయమనస్కుఁ డై భీష్ము నడిగె నా,ధర్మనందనుండు దపమువిధము. 411
వ. అడిగిన నతం డతని కిట్లనియె. 412

భీష్ముఁడు ధర్మజునకుఁ దపంబువిధము సెప్పుట.

క. తపము నిదానము ధర్మ,ప్రపంచమున కెల్ల దానిఁ గ్రమమున వ్రతతం
త్రపరాయణు లొనరింతు రధిప ఫలమూలాంబువృత్తిఁ దృప్తిఁబొరయుచున్.
క. వినుఁ మశననిగ్రహము దప, మనునభిధానంబు గలమహాధర్మము త
ద్ధనవంతుచిత్తవశగతిఁ, జను నఖిలస్థావరమును జంగమతతులున్. 414
తే. పంచవిధవృత్తు లగుమహాపాతకములు,లోనుగాఁ గిల్బిషము లెల్ల లుంఠితంబు

లగుఁ దపంబున సత్యశౌచాదు లొలయు, నఖిలసిద్ధులు నఱచేత నావహిల్లు.
వ. అనిన విని దేవపితృభూదేవగణంబులు సత్యంబు ప్రశంసించుఁ దదీయస్వరూపం
బును నది దొరకొను తెఱంగును నెఱింగింపు మని యడిగిన నజాతశత్రునకు 416
శంతనుపుత్రుం డిట్లనియె.

భీష్ముఁడు ధర్మజునకు సత్యస్వరూపాదులు చెప్పుట.

క. సమతయు దమముఁ దితిక్షయు, నమత్సరము హ్రీయు ధృతియు ననసూయార్య
త్వములు నహింసాదాన, క్షమాత్యజనసూనృతములు సత్యముమూర్తుల్. 417
క. సత్కార్యకృతు లగుగుణములు, నిత్యానుష్ఠితసమగ్రనిర్మలయోగ
స్థిత్యభిముఖునకు సులభము, లత్యంతసుఖప్రదంబు లవికార్యంబుల్. 418
చ. కుదురు సమస్తధర్మములకుఁ బిను సత్యము యోగమోక్షస
త్పదములు సత్యకార్యములు పాప మసత్యముకంటె నొండు లే
దు దలఁప నశ్వమేధములు దొమ్మిదినూఱులు వెండి నూఱున్నై
యొదవిన నీడుగావు భరతోత్తమ సత్యముతోడ నారయన్. 419
వ. అనిన విని ధర్మతనయుం డరిషడ్వర్గం బేమిట నుదయించు నెట్లు సమయు నెఱిం
గింపవే యనుటయు ననిమిషనదీనందనుండు ధర్మనందనున కిట్లనియె. 420

భీష్ముఁడు ధర్మజున కరిషడ్వర్గాదులు దెలుపుట.

సీ. మనుజేంద్ర సంకల్పమునఁ బుట్టుఁ గామంబు రూపఱు దేహనిరూపణమునఁ
బరులదోషంబునఁ బ్రభవించుఁ గ్రోధ మత్యుల్బణక్షుమాయుక్తిఁ జేసి పొలియు
భూతాస్థిరత్వంబు బుద్ధిఁ గానమి లోభమనఘు జనించుఁ గాంచిన నడంగు
నజ్ఞానమున మోహ మావహిల్లు నధర్మ లేపవర్జనమున లేక తక్కుఁ
తే. గులమునను విద్య ధనమునఁ గలుగు మదము
మరలి వానిపెం పూహింప మ్రుంది పోవు
సాత్త్వికుఁడు గామిఁ బొడమ మాత్సర్య మిదియుఁ
జెడుఁ గురూత్తమ సాధుసంసేవనమున. 421
క. ఈయాఱింటను సకలా,పాయంబులు మానవులకుఁ బాటిలు వీనిం
బాయంగ జడియ నోపిన, ధీయుతునకు శుభము సద్గతియు సమకూరున్. 422
క. ఇవి దోఁడేళ్ళులభంగిం, గవియుఁ బురుషు ధైర్యహానిఁ గనికొని ధైర్యం
బవలంబించిననరుఁ జే,రవు వీనికి నిదియ తెఱఁగు రాజవరేణ్యా. 423
తే. అధిప యివి థార్తరాష్ట్రులయందుఁ జాల (ట్రు)
గలిగియుండు నీబుద్ధి నొక్కఁడుఁ జొరదు
సారధీరతాసంపదుదారమతివి
గాన యింకను నిర్జింతు వీని నెల్ల. 424
వ. అని వెండియు. 425

క. హింసావిహారి యైనన్, శంసుం డీయాఁబుఁ గలుగుజనుకంటెను గీ
డంసప్రదేశలలితో, త్తంసీకరణోపలాల్య ధరణీవలయా. 426

క. మే లనుభవించుఁ జుట్టము, లాలోకింపంగఁ గుజనుఁ డదియు నృశంసా
శీలమ పంచి కుడుచునతఁ, డేలోకంబునను జేర్మి యెసఁగ సుఖించున్. 427

వ. అనీ చెప్పి వెండియు. 428

ఆ. వినుకుటుంబభృత్యజనజీవనంబుఁ ద్రి, వర్షములకుఁ గల్గువాఁడు నధిక
మెదవినట్టియతఁడు నుర్వీశ యర్హ్యాలు, మాననీయసోమపానమునకు. 429

క. క్రతుపు లొనరించుభూసుర, తతికిఁ గ్రియాశేషయోగదానాదులు దు
ర్గతిఁ గొఱఁతవడిన ధరణీ, పతి నెఱపఁగవలయు వానిఁ బరికించి తగన్. 130

క. ధనధాన్యపశుసమగ్రం, డనఁ బరఁగెడునట్టివైశ్యుఁ డధ్వరముం జే
యనినాఁడు బ్రాహ్మణాధ్వర, మునకు నతనిసొమ్ము రాజు పుచ్చి యిడఁ దగున్.

క. కుడువక పెట్టక శూద్రుఁడు, కడునెక్కుఁడు గూర్చినట్టికనకముఁ గొలుచుం
బుడమిపతి ధర్మకృతులకు, నిడునది సగము గొని మేదినీశ్వరవర్య. 432

క. వినువిఱ్రులు పేద లగుట, మనుజేంద్రుని బుద్ధిలేమి మాతాపిత్రా
వన నతఁడు వారిఁ బ్రోచినఁ, గనుమేలున కెల్ల గలదె కౌరవనాథా. 433

క. ఆమద్రవ్యము మణియును, రామయు శుచు లగుటఁ గాదె రామారత్నా
రామత దగ వగు దుష్కృ-ల, మై మెచ్చుమి దోఁచెనేని ననిరి మునీంద్రుల్. 434

క. అమృతము విద్యయుఁ బరమహి, తము సేయుటఁ బుచ్చికొండ్రు దానినిదానిన్
సుమతులు విషమువలనన్నై, న మహీశ్వర నీచ మగుజనముచే నైనన్. 435

క. భూపాలక వినుఁ పంచమ, హాపాతకకరులుఁ బతితు లక్కృ-డులు ప్రా
ణాపాయాంతప్రతిక్రియఁ, బాపుదు రత్యధికపుణ్యపరతను బాయున్. 436

క. యానాసనాన్నపానవి, ధానాదులఁ బతితు బెరసి తాఁ బతితుఁ డగుచ్
మానవుఁడు దపోముఖధ, ర్మానుష్ఠానములఁ బాచు నక్కృ-ల్బిషమున్. 437

క. అనృతము పాతక మగు నై, నను వనితలయెడను బెండ్లి [1]నవ్వున మృతి వ
చ్చిన సర్వధనముఁ జెడుచో, వినుమది పాపంబు గాదు విమలచరిత్రా. 438

క. ఏపాపమేని లేనిది, కాపురుషత నొకనిమీఁదఁ గలిగించిన న
ప్పాపము నేసినవాఁ డగు, నాపాలువ యనఁగ విందు మార్యులచేతన్. 439

ఆ. తల్లిఁ దండ్రిఁ బాయఁ దగ దకారణమునఁ, బాసెనేనివాఁడు పతితుఁ డాస
నంబు సెజ్జ భోజనము చీర వటుకుమా, రులకుఁ బ్రీతి నొసఁగఁ బొలియుఁగీడు.

వ. అనియె నట్టియెడం గృపాణరణనిపుణుం డగునకులుండు సకలాస్త్రశస్త్రసార
విశారదుండైన యబ్భాగీరథీసుతునకు సవినయంబుగాఁ బ్రణమిల్లి ధనుర్వి
మాయుధం బని చెప్పుదు రది సర్వజనసమ్మతంబు ధనుర్వునకు బాణంబులకు

---

1 నాఁడును.

వైకల్యంబు వాటిల్లినయొడం బరవీరప్రహరణంబునకు నాత్మత్రాణంబునకుం
గృపాణంబు మే లని యుండుదు నాతలం పెట్టిదియో తెలిసికొనవలయుఁ దత్ప్ర
భవప్రభావంబులుం దదీయపూర్వాచార్యునిం జెప్పవే యని యడిగిన. 441

భీష్ముఁడు నకులునకు ఖడ్గప్రభావంబు తెఱం గెఱిఁగించుట

సీ. అతనికి నాతఁ డి ట్లను బ్రహ్మజగములు సృజియించి భూతసంసృష్టి సేయ
దివిజమర్త్యాదిజంతువు లమ్మహాత్ముఁ విధించిన తెరువులఁ దిరిగి బ్రదుకు
చుండ దైత్యులు సముద్దండత నన్యాయవర్తు లై సురమునివ్రాతములకు
బాధ లొనర్ప నప్పరమేష్ఠి హిమశైలతటమున వేయువత్సరము లధిక
తే. నియతిమెయిఁ దప మొనరించినిష్ఠఁ గ్రతువు, [1]నేసె నయ్యగ్నిఁబుట్టిన శేషలోక
భీతికర మగునుగ్రంపుభూత మొకటి, ప్రాంశుకృష్ణమై దంష్ట్రలు ప్రజ్వరిల్ల. 142
ఆ. అప్పు డినుఁడు మాసె ననిలుండు సుడివడి, వీచె నుల్క లురిలె వెఱఁదలంకు
సురల మునులఁ జూచి సరసిజభవుఁ డిది, నాదుమతమ యొండుగాదువినుఁడు.
వ. ఇది రాక్షసనాశంబునకుం దోఁచినయుత్పాతంబు [2]లోకంబులరక్షింపను రాక్ష
సుల వధియింపను సాధనంబుగా ఖడ్గంబుఁ గల్పించితి. ననిపలుక నాభూతం
బారూపంబువిడిచి ఖడ్గాకృతిగైకొనితనమెఱుంగులు దిక్కులదీటుకొనంబొల్చిన.
క. కమలాసనుండు నిజచిత్తము భక్తిమయంబు సేసి తలఁచె హరుని ఘా
లమునకంటిమంటతో న,న్యమరవరదుఁ డేఁగుదెంచె నచటికి నెమ్మిన్. 445
ఉ. వచ్చినఁ దత్పదాంబురుహవందనపూర్వము గాఁగఁ బద్మజుం
డిచ్చోఁ గృపాణ మవ్విభుఁ డహీనసముద్యమలీలఁ గ్రాలుచుం
బుచ్చికొనంగ నాసభ యపూర్వమనగ్రప్రమదంబు [3]తోడిపే
రచ్చెరువాటు నొందె నటు లయ్యసిఁ గైకొని మేను వెంచుచున్. 446
తే. హరుఁడు బెట్టుగ నవ్వి వెల్లార్చుటయును
విని సముద్ధతరయమున దనుజకోటి
మునుఁగఁ బఱతెంచి తాఁకిన మునుముకొని వ
ధించి యిల యెల్ల నెత్తుట ముంచె నతఁడు. 447
ఉ. దైత్యుల నిట్లు గీ టడఁచి ధర్మము నిల్పి ప్రసన్నమూర్తిసాం
గత్యము నొంది యప్పరమకారుణికుండు త్రిలోకరక్షణౌ
దాత్యమునఁ వెలుంగుహరిఁ దద్దయు వేడుకఁ బిల్వఁ బంచి సం
ప్రీత్యభిరాముఁ డై యొసఁగెఁ బెంపుగ నమ్మహనీయఖడ్గమున్. 448
వ. అట్లొసంగినం గైకొని దుష్టదమనం బాచరించుచునుండెడు నవ్విష్ణుండు మహా
స్త్రరూపం బగునయ్యాయుధంబు పదంపడి మరీచి కొసంగె మరీచి భార్గవునకు
భార్గవుం డనేకమునులకు మునులింద్రునకు నింద్రుండు లోకపాలురకు నొసంగెఁ

---

1 సేయ నయ్యగ్ని. 2 సురల రక్షింపను. 3 తోడఁ బే, రచ్చెరువాటు.

గ్రమంబున మనుప్రభృతు లైనమానవేంద్రులు వడసి నిజసంతతికి నిచ్చుచు వచ్చి రందు దుష్యంతుండు భరతున కిచ్చె నాభరతువంశంబునందు ఖడ్గ సంప్రదాయంబు గలిగి వచ్చె నొకమిని యనుగ్రహింప ద్రోణుం డధిగమించి కృపున కిచ్చె గృపునిచేత మీ రేపురం బడసితిరి విశేషించి యీవిద్యయం దత్యంతాదరణవంతుండ వగుటంజేసి దీనివలన వెలసితివి నిస్త్రింశంబునకు నక్ష త్రంబు గృత్తిక యగ్ని యధి దేవత గురుండు రుద్రుం డని చెప్పి వెండియు నిట్లను నసి విశేసనంబు ఖడ్గము [1]తీక్ష్ణధారంబు దురాసదంబు శ్రీగర్భంబు విజయంబు ధర్మపాలం బన నెనిమిదిపూజ్యనామంబులంబరఁగి కృపాణంబు ప్రహరణంబులలోనం బ్రధానం బై నెగడుచుండు. 449

క. సుమహిత మగునీఖడ్గా, గమ మగుపుణ్యకథ వినఁగఁ గాంచినపురుషుం
డమితయశంబును నధిక, ప్రమదంబును సద్గతియును బడయుఁ గుమారా. 450

క. అని యిట్లు నకులునకు భీ,ష్ముని చెప్పినకథ సుచిత్తమున విని కుంతీ
తనయాగ్రజుండు పురికిం, జనియెడుప్రొద్దగుడు వినయసంభృతుఁ డగుచున్.

వ. సముచితంబుగా నమ్మహాత్ముని వీడ్కొని చని యోగ్యవర్తనంబు లాచరించి వినోదగోష్ఠి నుండి విదురునిం దమ్ముల నుపలక్షించి ధర్మార్థకామంబులయం దుత్తమ మధ్యమాధమత్వనిరూపణంబు సేయుఁడు చూత మని పల్కిన నవ్వి భునకు విదురుం డి ట్లనియె. 452

ధర్మజునితో విదురాదులు ధర్మార్థకామంబులతారతమ్యంబు సెప్పుట.

క. వినుధర్మంబున ధన మగు, ధనమున సిద్ధించుఁ గామతంత్రం బటు గా
వున మధ్యమంబు నధమము, ధనకామము లుత్తమంబు ధర్మం బధిపా. 453

చ. అనవుడు బార్థుఁ డిట్టు లను నర్థము మూలము ధర్మకామవ
ర్తనముల కట్లు గాకయు విరక్తత నొంది జటాదిధారణం
బునఁ జరియించువారికిని భూవర యర్థము దేహకృత్యసా
ధన మసురేజ్యకణ్వులును దానిన మే లని పూని చెప్పరే. 454

వ. కావున నర్థంబు ప్రధానం బనుటయు నకులసహదేవు లేకవాక్యత నిట్లనిరి. 455

తే. అర్థధర్మంబు లిత రేతరాశ్రయములు, గాన వానిలో నొకఁడూఁదుమానవేంద్ర
జగము [2]వోకలఁ బుచ్చునసంభృతార్థుఁ, డైనవానికిఁ గామమప్రాప్య మరయ.

క. తమలో సరి ధర్మము న,ర్థము నర్థంబునకుఁ గామతంత్రము ఫలరూ
పము గావున నప్పురుషా,ర్థమునుం గొనియాడ వలయు ధరణీనాథా. 457

వ. అనిన విని పవననందనుం డి ట్లనియె. 458

క. దధిసారముచందంబున, నధిపా ధర్మార్థసార మగుకామరసం
బధమ మనుతలఁపు సుఖసం, విధానబాహ్య మని నీవివేకమ యెఱుఁగున్. 459

---

1 తీక్ష్ణవర్ష్మంబు. 2 'పోకులఁ' అని పెక్కు ప్రతులు.

క. విను మళి యలరునఁ దేనియఁ, గొనుగతి నత్యంతసుఖము గొన నగుఁ గామం
బున నధికసుఖము లొందని, జనుసిరి [1]దాఁ గొల్చు లేనిసస్యమ కాదే. 460
తే. అనఘ ధర్మార్థకామంబులందు నొకట, నర్థిఁ దగిలినమానవుం డధముఁ డొకటి
మాని వర్తించునాతఁడు మధ్యముండు, నడపు నన్నింటి నుత్తమనాయకుండు.
క. అని యి ట్లందఱుఁ జెప్పఁగ, విని చిఱునవ్వున ముఖారవిందముచెలువం
బినుమడిగా ధర్మజుఁ డి, ట్లను వారలఁ గలయఁ జూచి యాదర మెసఁగన్.
వ. ఏ నడిగిన తెఱంగునకు విదురునివాక్యంబు సిద్ధాంతంబు దక్కటివారివచనంబు
లు నొక్కొక్కటమెయి నాదరణీయంబు లది య ట్లుండె నామతంబు వినుండు.
క. భూతములు జరామరణో, పేతంబులు గాన మోక్ష మెదఁ గోరుట మే
లాతతవర్గత్రయసం, జాతమనోదుఃఖభారసహుఁ డగుకంటెన్. 464
వ. అది గోరిన దొరకొనునే యందు మేని. 465
క. మనమున ధర్మము నర్థం,బును గామముఁ గీలుకొనక పొరపొచ్చెము లై
చన సుఖదుఃఖంబుల మద,మును దైన్యముఁ బొందకునికి మోక్షకర మగున్.
వ. అనిన విని వార లందఱు నభినందించిరి మఱునాఁడు నదీనందనుం గొలిచి
యుండి ధర్మనందనుండు నరపతులకు వలయువారును వలవనివారును నెట్టిట్టి
వా రని యడిగిన నమ్మహీపతి కి ట్లనియె. 467
ఉ. తాలిమిఁ బేర్చువారలును ధర్మవిధిజ్ఞులు సత్యవంతులుఁ
లోలత లేనివారు మదలోభనిరర్థకకోపహీనులు
న్నీలసమేతులుం బలుక నేర్పుట కార్యము కాన్పు పెంపుమై
జాలుట గల్గుభృత్యులును సంపద సేయుదు రాత్మభర్తకున్. 468
ఉ. క్రూరుఁడు లోభియుఁ శఠుఁడుఁ గొండియుఁడుఁ జడుఁడుం గృతఘ్నుఁడుఁ
నేరనివాఁడు బొంకరియు నిందకు నోర్చునతండుఁ బందయుఁ
ధీరత లేమి దుర్నయమతివ్యసనత్వము గల్గువారలుం
జేరువ నున్కి భూపతికిఁ జెట్ట యొనర్చు నరేశ్వరోత్తమా. 469
క. ఒప్పనిగుణములఁ బరఁగెడు, నిప్పురుషాధములలోన నెల్లఁ గృతఘ్నుం
డొప్పఁడు గడు ని ట్లగుటం, జెప్పెదునితిహాస మొకటి నెప్పెద నధిపా. 470
వ. అది కాశ్యపగౌతమాఖ్యానం బనం బెద్దలగోష్ఠిం బ్రవర్తిల్లు. 471

భీష్ముఁడు ధర్మజునకు నాడీజంఘునిచరిత్రంబు సెప్పుట.

చ. విను మొకబ్రాహ్మణుండు కులవృత్తను [2]పెంపుఁ దొఱంగి బోయదా
ని నొకత గర్తిఁ జేసికొని నెమ్మిఁ గిరాతులఁ గూడి వేఁటకుం
జనుఁ దిను మాంస మద్దురితసక్తుఁడు భోగపరుండు గావునన్
ధనము ఘటింపఁగాఁ దగువిధం బని చూచి వణిగ్జనంబుతోన్. 472

---

1 యెనుకొలుచు లేని; యెనుకోలు లేని. 2 లెల్లఁ...గల్సి; గల్చి.

వ. చెలిమి నేసి కొందఱు గోమట్లు బేహారంబువెంట దేశాంతరంబునకుం జనఁ
దానును వారితోడం గూడి పోవం బోవ గిరిగహనదుర్గమస్థలంబున నొక్కవన
గజంబు. 473

ఆ. సాతులోని కుతికి జనముల నున్మద, లీల నేలఁ బెట్టి కాలఁ జమరఁ
జొచ్చుటయును భీతి విచ్చి నల్దిక్కులఁ, బఱచి రెల్ల వారుఁ బటురయమున.

క. ఆయనయుఁ గాండిశీకుం, డై యుత్తరదిక్కు వాఱె నతిదూరముగా
నాయెడ నొకమార్గము గని, పోయెను దాను నట పోవఁ బోవం గెలనన్.

తే. పొదలతఱచున జొంపమై పొడవుఁ బఱపు, గలిగివట్రువఁదనమునఁజెలువుమిగిలి
యున్నవటభూరుహముఁ గని యుల్లమచట, నిలువఁ గోరిన నామ్రానినీడఁ జేరి.

క. వనలతలకుసుమగంధము, గొనిసుడివడుగాడ్పు డప్పిఁ గొండొక చేర్పం
దను పాయనచటఁ గూర్చుం, డె నతం డ ట్లుండ నచ్చటికి లలితగతిన్. 477

వ. ఒక్కమహాబకంబు వచ్చె నది పద్మభవునకుం బ్రసాదపాత్రం బగుచు నాడీజం
ఘుండును రాజధర్ముండు ననుపేళ్లం బరఁగు నాకొక్కెరకు నమ్మఱి నివాసంబై
యుండు నప్పక్షి యచ్చెఱంచి యవిఘ్నప్రునింగాంచి ప్రియంబు దలకొను
చూడ్కి నాదరించి. 478

క. ఎం దుండి ఏమిపనికై, యెందుల కరిగెదవు భూసురేశ్వర ప్రీతిం
బొందితి నినుఁ గని తగియెడు, విందవయితి నాకు నీదువిధముం జెపుమా. 479

వ. అని యడిగిన నతం డేను మధ్యదేశీయుండ గౌతముండ నొక్కమహానీయచరి
త్రునిపుత్రుండనాలస్యంబున వేదాధ్యయనాదివిప్రకర్మవిరహితుండనయి కామ
లోలత్వంబున బోయత యిల్లాలుగా బోయలం గలసి యుండి వేదఱికంబునకు
నలసి [1]బేహారంబువెంట నొక్కసాతుం గూడి పరదేశంబున కరుగుచోట గిరి
గహనదుర్గమప్రదేశంబున. 480

క. వనకరి యొక్కటి యాసా, తునకుఁ గవిసి జనచయంబుఁ ద్రుంపఁ దొడఁగుడుఁ బా
విను మెల్ల వారసుం గను, కనిఁ బఱచిరి భీతి నేను గాననభూమిన్. 481

ఆ. పఱచి దిక్కు దప్పి భాగ్యంబుకల్లి నీ, డై ననిలయమునకు నరుగుదేరఁ
గంటి ననిన మేలు గాక నీదారిద్ర్య, మనయింతుఁ జింత యపనయింపు. 482

వ. అంతకు నియ్యతిథ్యంబుఁ గయికొను మని రుచిమంతంబు లగుమందాకినీ మీ
నంబులు సుపక్వంబులు సేసి మధురంబు లగువన్యఫలంబులు దెచ్చి తృప్తియగు
నట్లుగా నతనికి నాహారవిధి యొనర్చి రాత్రి యగుటయుం బల్లవపుష్పసాంద్రం
బగుశయనంబు గల్పించి యబ్బకపతి యద్ధరణీసురునితోడి సముచితసల్లాపంబు
లను సుఖనిద్రనునారాత్రిగడపి వేగుటయు నవిఘ్నప్రునాలోకించి. 483

క. వినుమిత్రుండును రజతముఁ, గనకను బుద్ధియును నాల్గు గారణములు మ

---

1 బేహారులవెంట.

ర్తృకనిదారిద్ర్యము వాయుట, కని దేవగురుండు నెప్పె నన్నిటిలోనన్. 484

క. మిత్రుం డెక్కుడు కాశ్యప, పుత్రుండ నగునేను నీకు భూసురవర స
న్మైత్రి యనుష్ఠించెద నటె, పాత్రము గాకుండుదే యపారశ్రీకిన్. 485

తే. నాసఖుండు విడూపాక్షనామధేయుఁడతనిపురము మధువ్రజమదియు మూఁడు
యోజనము లిచ్చటికి దాని [1]కుల్ల తెరువు, వట్టి వేచని యాద్వైత్యభర్తఁగనుము. 486

క. కాంచి యతనితో నేఁ బు, త్తెంచితి నని చెప్ప మతఁ డతిప్రీతుం డై
కాంచనమును రత్నంబులు, సంచితముగాఁ జేసి యిచ్చు నప్పుడ నీకున్. 487

క. అని యప్పరిదెస నెప్పిన, జని యాతం డతనిఁ గాంచి సముచితభంగిన్
వినిపించె రాజధర్మున, కనుగల మగుసఖుఁడ ననియు నతనిపనుపునన్. 488

తే. అరుగుదెంచితి ననియు ధర్మార్థి ననియు
నిట్లు వినిపించుటయె రాజనేశ్వరుండు
దేఱుకొనఁ జూచి యాత్మనిప్పాటుఁ డధముఁ
డగుట దోఁచుచు నున్నది యడుఁగ వలయు. 489

వ. అని తలంచి. 490

క. కులమును విద్యయ వృత్తముఁ, గలరూ పెఱిఁగింపు మవినఁ గలఁగక తన్నుం
దెలియంగఁజెప్పె విప్రుం, డలఘుం డగునసురపతియు నవిక్రతుఁ డగుచున్. 491

క. ఇతఁ డెట్టిఁ డైన నే మగు, నతనికి సఖుఁ డట్టి బక మహత్తరసఖ్యం
బితనిం బాత్రముఁ జేయదె, యితనికిఁ దృప్తి యగునట్టు లిత్తు ధనంబుల్. 492

వ. అని నిశ్చయించి యతనికినాహార [2]సంచాదనంబులు సమీచీనంబులుగానిర్వర్తిం
పఁ దగువారి నియోగించి మఱునాఁడు కార్తికపౌర్ణమాసియైనభూసురసహస్రం
బులు దనగృహంబునం బసిండిపళ్లెరంబుల భోజనంబులు సేయను బహుళదక్షి
ణలుప్రతిగ్రహింపనుం గలనై మిత్తికక్రియానుస్థానంబులు గలిగిననమ్మహాజనం
బులలోఁ గలపి యత్యంతాదరంబున. 493

క. మహనీయబహుళపూజా, సహితంబుగ భోజనంబు [3]సంతృప్తిగ న
మ్మహితాత్ముండు నడపి దు,ర్వహభారము గాఁగఁ గనకరాశియు మణులున్. 494

చ. కుడిచినపళ్లెరంబున నకుంఠితహర్షముతోడ నిచ్చినం
గడు ముద మంది యెత్తికొని గాఢభరంబున మార్చి మోవఁగా
మెడయును వీపు మూఁపులును మిక్కిలినొవ్వునఁ గొంకు వోవ నె
క్కుడువెస నేగుదెంచెఁ గని కొక్కెర సమ్మద మంద మట్టికిన్. 495

తే. అట్లుసంతోషమునఁ దేలి యతనిడప్పి, వోవ బకవల్లభుఁడు పటుపుటయుగమున
నల్ల వీచి యాహారసమర్పణంబు, సేసి నిసి యైన సుఖనిద్ర సేయు చుండ. 496

---

1 కున్న తెరువు. 2 సంభారంబులు. 3 సంప్రీతిగ.

నాడీజంఘుఁడు దుష్టబ్రాహ్మణుచే మృతుం డై మరల జీవించుట.

వ. ఆదుర్బ్రాహ్మణుండు దనరేపటిపయనంబునకు నాహారంబు చింతించి యిమ్మహా
బకంబు శరీరంబు గ్రొవ్వి యున్నది దీనియందు మాంసంబు సాలం గల దిది
యేమఱి నిద్రవోయెడుఁ జావ నడిచి చెండికొని పోయెదం గాక యని పాప
నిశ్చయుండై చీర సక్కం గట్టికొని యొక్కకాష్ఠంబు గరయుగంబునం జిక్క
నమర్చికొని. 497

క. అందంద మెడయుఁ దలయు న,మందాటోపమునఁ బెక్కుమాఱు లడిచి చా
వుం దెలియఁ జూచి యలరెడు, డెందముతో నీఁక లన్నిటిని వెస[1]నూడ్చెన్. 498

తే. [2]డూడ్చి బొండువు ద్రచ్చి పే వురివి నంజు
డంతయును బుచ్చి పొదుకగా నమరఁ గట్టి
కొనుచు వేగుఁ బో కగుటయుఁ జనియె నట్టి
సమయమున మేలుకని దనుజప్రభుండు. 499

క. పొల వలచె నేమిగీడొకొ, కలిగెడు నని తలఁచి మనసు గలఁగఁగఁ దనవా
రలతోడ సుగ్గడించుచుఁ, జలియించుచు నుండఁ బ్రొద్దు జా మెక్కుటయున్. 500

వ. రాజధర్మునిం దలంచి. 501

ఉ. నిచ్చలు వచ్చు రేపకడ నెయ్య మెలర్పఁగ మత్సఖుండు నే
డిచ్చటి కేల రాఁడు గుణహీనత విప్రునియందుఁ గల్మి నా
యిచ్చఁ దలంచితిం దలువ యేమి దలంచెనొ యక్కటా మదిం
బొచ్చెము లేదు నమ్ము బకపుంగవుఁ డె ట్లగునొకొ్క ద్దైవమా. 502

క. అని తూర వగచి యారయఁ, బనిచెం బని గఱపి భటులఁ బలుపుర వారుం
జని బకముడొక్క యేర్పడఁ, గని యతనికిఁ జెప్పి పుచ్చి కడువేగమునన్. 503

వ. అవ్విప్రునిచొప్పు వట్టి. 504

చ. పరిమెయిఁ బాఱి వానిఁ గనిపట్టి వడిం బెడగేలు గట్టి తె
చ్చి రసురభర్త సూచి యిటు సేరఁగఁ దే వల దీకృతఘ్ను నిం
బొరిగొని వే తినుం డనినఁ బోకడ మాలిన వారమయ్య యి
ద్దురితశరీరముం దినఁగ దోసము మా కని వార లొల్లమిన్. 505

వ. అతండు. 506

క: తినుఁడు తినకుఁ డొం డే మైనను జేయుఁడు వీని నేల నాముందటికిం
గొని వచ్చితి రని పలికిన, దనుజులు పురి వెడలఁ దెచ్చి తద్ధాత్రంబున్. 507

క. వెడగోఁతల నెత్తు రొలుకఁ, బడఁ ద్రోచిన వచ్చి కుక్కపదుపు వెనుకకుఁ
జడిసెఁ గబళింప నొల్లక, కడుపులు నకనకఁబడంగఁ గౌరవముఖ్యా. 508

వ. అని చెప్పి భీష్ముండు. 509

---

1 నూచెక్. 2 డూచి భొందువు...మే నురివి.

క. వినుమది యట్టిద కుక్కలుఁ, దినఁగా రోయుం గృతఘ్ను దేహాముమాంసం
బని చెప్పు నాగమంబులు, మనుజేశ్వర తెల్ల మయ్యె మన కిచ్చోటన్. 510

వ. అని పలికి వెండియు ని ట్లనియె. 511

క. పురపురఁ బొక్కుచు బకపతి, కరంకముం దేరఁ బనిచి గారవమున నె
య్యురుఁ దాను నగ్ని యిచ్చి య,సురపతి యున్నంత వచ్చె సురపతి నెమ్మిన్.

క. కని యతఁడు సంభ్రమంబును, వినయంబును బెరయ గారవించి యడిగె నా
తని రాజధర్మ నీవే, యని ద్వైన్యము దోఁప వగచి యశ్రులు దొరఁగన్. 513

వ. అడిగిన నమరవిభుండు నీసఖుండు చతుర్ముఖునకు సఖుం డగుట యెఱుంగవే
వానికి వగవ నేల యవ్వారిజాసనుండు దనపాలికి ననుదినంబువాఁడు వచ్చుటం
గోరుచుండుం గావున. 514

క. పలుమాఱును రామికి ను, త్తలపడియెను దాన నిట్టిదశ నతఁ డొందెం
జెలి యగుట నితనిడొక్కకు, నలఘువిధి వహ్ని యిచ్చి తది మేలకదా. 515

వ. అ ట్లగ్ని సంస్కారంబు సేసి నీవు వచ్చినయనంతరంబ తచ్చితాసమీపంబున.516

క. కడు నర్మిలిఁ గ్రేపుం జను, గుడుపఁ దొడఁగె నొక్కనురభి[1]గుఱుపా ల్బెరయం
బడువత్సవక్త్ర ఫేనము, సుడిగాలిం దూలి పడియె సొదపై ననఘా. 517

వ. దానంజేసి యన్నాడీజంఘుండు సంజీవితుం డయి యెప్పటియట్ల యొప్పెడు
నాకారంబుతో నరుగుదెంచు చున్నవాఁ డి ట్లగుటకుం గారణంబును నద్దేవుని
దివ్యచిత్తంబు మహానుభావంబ. 518

క. అని చెప్పె నంత బకపతి, సనుదెంచెను దనుజపతికి [2]సమ్మద మెసఁగన్
మును వాసవుఁ డజువాక్యము, నన పాశనిబద్ధుఁ జేసినాఁ డవ్విప్రున్. 519

క. ఆనాడీజంఘుండును, దాని నెఱిఁగి భూసురునకుఁ దనకతమున న
ద్దీనదశ యగుట కోర్వక, వానివిడుపు గోరి వేఁడె వరముగ నింద్రున్. 520

చ. అతఁడును దివ్యబోధమున నాసమయంబున బ్రహ్మసత్కృపా
న్వితుఁ డగు శేర్పడం గని వినీతతముం డగురాజధర్మవాం
ఛిత మెనరించె విప్రునకుఁ జేర్చిరి తెచ్చినవారు తద్ధన
ప్రతతియు దైత్యనాయకుఁడు వంప బకాధిపుఁ బ్రస్తుతించుచున్. 521

వ. అవ్విప్రుండు ధనసంచయంబు మోచికొని మరలి మరలి చూచుచు సంభ్రమం
బునం బోయెఁ దదనంతరంబ. 522

క. సురపతియుఁ ద్రివిష్టపమున, కరిగె బకాధీశుఁడును నిజాలయమునకున్
గరిమంబు మెఱయఁ జనియెం, బరితుష్టుం డగుచు దైత్యపాలుం డనుపన్. 523

క. అని చెప్పి తాత యి ట్లను, మనుమనితో నాదరమున మఱియును బ్రహ్మ
ఘ్ననకును నిష్కృతి గలుగును, వినుము కృతఘ్ననకు లేదు విమలచరిత్రా.

---

1 గురిపా ల్బెరయం ; గుచివా ల్బెరయం ; గురువా ల్బెరయం. 2 సంతస మెసఁగన్.

క. ఆరయ మిత్ర ద్రోహము, దారుణ మగుపాతకము గృతఘ్నతకంటెన్
వైరము గొని విడువవలయు, నా రెండుదెఱఁగులవారి నాప్తులనైనన్. 525
క. మిత్రుం డైహికములు నా, ముత్రికములు నైనభద్రములు దలకొలుపన్
మిత్రధనంబులలోనను, మిత్రుఁడ యెక్కు డనుమాట మెత్తురు ప్రాజ్ఞుల్. 256
క. ఉత్తమకులజుఁడు సుగుణా, యత్తుఁడు సస్నేహమతియు నగుమిత్రునకుం
జిత్త మెలర్చు తెఱంగునఁ, [1]బొత్తుమనఁగ వలయు శుభముఁ బొందఁ వలసినన్.
వ. అని యిట్లు కృతఘ్నతయు మిత్రద్రోహంబును నధికపాతకంబు లగుటయు
సన్మిత్రుం బాటించుట శుభంబుఁ జేయుటయు భీష్ముండు భీమాగ్రజునకుం
జెప్పె ననిన విని యయ్యుత్తమపురుషులయడుగుటలును నుత్తరం బిచ్చుటలును
నింత లెస్సలై చెల్లెడునే యటమీఁదఁ జెల్లిన తెఱంగు లెఱిఁగింపుమనుటయు.
చ. స్మయభయదర్పితక్షుభితసామజమర్దనరక్షణక్రియా
శ్రయణవిలాసభాసురభుజాచరణప్రణతామరవ్రజా
జయ [2]విభవప్రభుత్వధనసంపదుదాత్తచరిత్రకీర్త్యపా
నయనకృతార్థసేవకజనా మునిసంభృతయోగపూజనా. 529
క. తరణిశశినేత్ర జగదుప, [3]కరణచణచరిత్ర బోధగాత్ర తపస్సం
భరితశమమునిమనోజ్ఞా, భరణీయప్రాజ్ఞ విశ్వభారవిధిజ్ఞా. 530
మాలిని. వరదచరణలీలా వైకృతాగమ్యశీలా
విరతినిరతసేవ్యా వేదవిద్యావిభావ్యా
నిరవధికవిభూతీ నిశ్చయాతీతరీతీ
భరితకరుణదృష్టీ భక్తమాధ్వీకవృష్టీ. 531

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైనశ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందుఁ
తృతీయాశ్వాసము.

---

1 బొత్తున మనవలయు. 2 విజయ...ఘున. 3 కరణీయచరిత్ర

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము, చతుర్థాశ్వాసము.



శ్రితవసుస్థలగౌ
రీశ్రితవామాంగసుభగరేఖాసంప
త్తవిశ్రాంతతనూలలిత స
మాశ్రితజననిత్యఫలిత హరిహరనాథా. 1

భీష్ముఁడు ధర్మజునకు సరోత్తమం బగు ధర్మంబు సెప్పుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు బహుప్రకారంబుల శాం
తనవుండు వివరింప రాజధర్మంబులు విని ధర్మనందనుండు దమ్ములుం దానును
బ్రియంబందె నమ్మందాకినీనందనుం డతనితో నాయెఱింగినతెఱంగునం బ్రజ్ఞా
కరంబు లగువాక్యప్రకరంబు లుపన్యసించితి నింక నేమి విన [1]నిచ్చసేసెద వనిన
నాదేవవ్రతునకు నన్నరదేవోత్తముండు వినయం బెసఁగ వినతుం డై. 2

క. రాజోచితధర్మంబుల,మోజ .విశదభంగిఁ జెప్పి తుజ్జ్వలవిసర
త్తేజోధన నాకు సకల, భూజనపరమహితధర్మముం దెలుపు దయన్. 3

క. ఉత్తమ మెయ్యది నావుడు, నత్తటినీనందనుఁడు సమాదరసమ్య
క్చిత్తుఁ డగుచు నక్కురుభూ,పోత్తమునకు నిట్టు లనియె నుర్వీనాథా. 4

తే. వినుమనేకవిధంబుల విస్తరిల్లు, ధర్మములయం దొకండును దలఁప నిష్ప
లంబు లే దాత్మమోక్షావలంబి యైన, ధర్మ ముత్తమ మంద్రు తత్త్వజ్ఞు లధిప. 5

క. ప్రియములు నప్రియములును హృ
దయమునఁ బొరయమియ మోక్షదం బగుధర్మం
బయమహితా తద్బోధవి
షయ మగునితిహాసముం బ్రసన్నాకృతిగన్. 6

వ. చెప్పెద నాకర్ణింపుము [2]నేనజితుం డనురాజు పుత్రశోకార్తుం డయి యున్న
యెడఁ దదాప్తుం డగువిప్రుం డతని కిట్లనియె. 7

---

1 బృచ్చసేసెద. 2 నేనజిత్తనురాజు.

క. ఇది యేమి శోకమున వం,దెదు పుట్టినవారి కెల్లఁ దెరు వారయఁ గా
నిదియె భవత్సుతుఁ డొకనికె, వదలు వనట మూఢునట్లు వనరం దగునే. 8

వ. అనిన విని యజ్జనపతి నీ వేమిటంజేసి వగపు వారిం తనవుడు నతం డతని కి ట్లనియె. 9

క. కడియుం గాష్ఠముఁ గాష్ఠము, నదిలో మఱి కొంతసేపునకుఁ బాయును నె
మ్మది నట్లుగఁ దలఁపఁగ వల,వదె పితృపుత్రాదిబంధువర్గము నధిపా. 10

క. తనకుం దా నెర వనినను, విను బంధులు సతమె [1]యన్వీవేకంబున నే
జనులపయిఁ జేయ నర్మిలి, నను వగ వొంద దది కారణముగ నరేంద్రా. 11

క. నరనాథ సుఖము దుఃఖముఁ, బరువడిమెయిఁ బొరయుఁ గాక పన్నుగ నరునిం
బొరయునె యందొక్కటి యవి,పొరసిన వల దూఁద మోదమును ఖేదంబున్.

క. ఇది నాయది యనునూఁత, న్మది నెయ్యది పట్టుకొల్పినను వాసిత మై
తుదిఁ జేటు నొంది వానికి, నది శోకము నావహించు నత్యంతంబున్. 13

క. వినుము పురాతనజన్మం, బునఁ జేసినయట్టికర్మములఫలములు ప్రా
జ్ఞునినైనఁ బొందు వానికి, మనుజేశ్వర మందు ధైర్యమహిమయ చుమ్మీ. 14

క. పరమసుఖము దృష్ణ యుడుగు, టరయగఁ ని ట్లగుట పింగళాలాపములం
బరిబోధిత మగు ధరణీ,శ్వర చెప్పెదఁ దెలియ వినుము వానితెఱంగున్. 15

వ. పింగళ యనువేశ్య దనకూర్చువానిరాక వార్చి పెద్దయుంబ్రొద్దు వోవునంతకు నుండి వాఁడు రా కుండుటయును. 16

ఆ. ఏను వేఁడు అగుడు వాని నివ్వేఁదుఱు, [2]పట్టఁ జదురు గలదె భ్రాంతి దొఱఁగి
యొంటికంబ మొప్పునింటివాకిళ్లలు దొ, మ్మిడియు నెఱయమూసి నిదురవోదు.

క. పొంతకు వచ్చినవానిన, కాంతునిఁగాఁ గొనుచు నొరునిఁ గాంక్షింపక యే
నెంతయు నూఱడి మనమునఁ,జింత యొకఁడు లేక యున్నఁ జెందు సుఖంబుల్.

క. ఆశయ యింద్రియజయము వి,నాశముఁ బొందించుఁ గావునం దొఱఁగెద నే
నాశను సౌఖ్యము నిచ్చు [3]ని,రాశయ యని పలికి యట్టి దై నిద్రించెన్. 19

వ. అని విప్రుం డుపదేశించినవాక్యంబులం గలంక దేఱి నేనజిత్తు సుఖ యయ్యె నీ
వును నందలితాత్పర్యం బనుసంధించి శాంతి నొందు మని చెప్పినఁ గుంతీతన
యాగ్రజుండు శాంతనవుతో భూతక్షయావహం బగుకాలం బతిక్రాంతం బగు
చున్నయది యట్లుండ జనంబుల కెయ్యది కర్తవ్యంబు లుపదేశింపు మనిన నమ్మ
నుజపతిం బ్రీతిం గనుంగొని యమ్మహితాత్ముండు పితాపుత్రసంవాదం బను
నితిహాసంబు గల దాకర్ణింపుము దాన నీయడిగినయది దేటపడు నని పలికి
యి ట్లనియె. 20

---

1 యవ్వివేకంబున. 2 పట్టఁ జదువు గలదె; పట్టి చదుపఁ గలదె. 3 ని,రాశత.

మేధావి యనుబ్రాహ్మణకుమారుఁడు దనతండ్రితోఁ జేసిన సంవాదము.

సీ. వేదవిదుం డగువిప్రనందనుఁడు మేధావినామకుఁడు మేధావివరుఁడు
సత్సమయంబున జనకుతో నాయువు జనులకు వేగంబ చనుచు నుండు
దీనిపైఁ గను వెట్టి ధీరత దలకొల్పి మేలు వాటిల్ల నెమ్మెయిఁ జరించు
వారొక్కో యనవుడు వానికి నిట్లనుఁ దండ్రి యాలును నపత్యంబుఁ గలుగు

ఆ. తెఱఁగు నడపి యజ్ఞతృష్ణనిర్జరుఁ డయి, శమము నొంది కాననమున కేఁగి
సౌమ్యవృత్తి ముక్తి సాధించి మృత్యువు, నలఘునియతి గెలువవలయు ననఘు.

వ. అనిన విని మేధావి దండ్రి కిట్లనియె. 22

సీ. నిక్కమ కాలంబు నీకుఁ గొంత గలట్లు వలికెదు నీవు గర్భంబు సొచ్చి
నప్పటనుండియు ననన్వేషణము సేయుఁ గొనిపోవుటకు మృత్యువని యెఱుంగు
మివి రెడు [1]నీటిమీనవు గావె దారపుత్రాదిసక్తుం డగునతనిఁ గాన
నమున సుప్తుం డైననరుఁ బులి గొనుపోవునట్టులు సూ మృత్యు వపహరించుఁ

తే. జేసినది సేయుచున్నది సేయవలయు,నది యనం గలకార్యంబులఁదుఁ దగులు
వాని మృత్యువేపునఁ దనవశముఁజేయుఁ,గాన కాలంబు [2]నేమనఁగాదుతండ్రి.

క. భీరుఁడు శూరుఁడు జడుఁడు వి,చారదుఁ డబలాత్మకుండు సబలుం డన లే
దేరి నయిన మృత్యువు దు,ర్వారంబై యపహరించు వైదికవర్యా. 24

క. వినుసంసృతి మృత్యువుప, ట్టనఘా నిస్సంగవృత్తి యమరగృహము నె
ట్టన నిట్లగుటం గనికొని, తునుమును సంసారరజ్జు దురితవిదూరా. 25

క. అమృతము మృత్యువు నన స,త్యము మోహము గాన వినుమహాత్మా యే స
త్యమునన మృత్యువు గెల్చెద, సమసుఖదుఃఖుండ నగుచు శాంతిపరుఁడ నై.

తే. నాకుఁ బ్రజ గతి నిచ్చు ననంగ వలవ, దేన ప్రజనయి పొడమెదఁ గానఁయేను
నన్నుఁ గనుచున్ననదిమోక్షణంబుసేయు, నాశపడనట్టులగుటఁ బ్రజాభియుక్తి.

క. వినుపశుయజ్ఞము హింసన, మనంతఫలదంబు గా దహంకృతిసహితం
బనఘా వాఙ్మనస [3]నియమ, మనుయాగం బిచ్చు సవ్యయానందంబున్. 28

వ. కావున నీవును. 29

క. కామక్రోధాద్యము లగు, నీమానసవికృతు లుడిపి యేకాంతగుహా
రాముఁడ వై నిను వెదుకుట, సూ మే లొం డెల్ల నుడుగు సులభవివేకా.30

క. అని పుత్రుం డుపదేశిం,చిన జనకుం డట్ల చేసి చెండె సుఖంబున్
మనుజేంద్ర యవిధముఁ గని,కొని యూఁదుము సత్యధర్మకుశలత్వంబున్. 31

వ. అని చెప్పిన నజాతశత్రుండు శంతనుపుత్రునితో జగంబున ధనవంతులు నధను
లుం గలిగి యుండుదురు వారలలోన సుఖు లెవ్వరు దుఃఖు లెవ్వరని యడిగిన
నక్కురుపితామహుండు శమ్యాకుం డనునొక్క శాంతిపరాయణబ్రాహ్మణుండు

---

1 నిట్టమీనవు; నింటమీనవు. 2 నేమఱఁ. 3 యమం, బను.

సంసారంబు వదల విడిచి కూడు సీరకు నవసి యుండునట్టివాఁడు దొల్లి నాకడకు
వచ్చి గోష్ఠిప్రసంగంబున నుపదేశించినవచనంబులు గలవు వాని వినుము విభవ
ప్రశ్నంబునకు నుత్తరంబు లై యుండు నని పలికి యి ట్లనియె. 32

తే. ధనము కలిమియు లేమియుఁ ద్రాసునందు,నిలిపియె త్తంగ ములుసూపె నిర్ధనత్వ
మెక్కు డై దానిదిక్కు ననెట్టు లన్న, వినుము గుణదోషములభంగి వి స్తరింతు.

క. ధనము గలవాఁడు మృత్యువ, ధనమున నున్నట్లు భయము దనచి త్తమునం
దనుకఁగ నుల్లల నుడుకును, వినుశిఖిచోరాదిముఖ్యవిషయాపదకున్. 34

క. కోపంబును లోభంబును, నేపారి మనంబు గలఁప నెప్పుడుఁ జింతా
తాపంబు నొందు సధనుం, డాపద గా కవ్విధము సుఖావహ మగునే. 35

క. ఏచోట్ల నైన నధనుఁడు, విచ్చలవిడి నుండు లేదు వెఱి పించుకయుం
బొచ్చెపుఁజందం బొల్లఁడు, మెచ్చరె సుర లైనఁబలుకు మృదువై యుండున్.

క. లోకముచందము గనికొని, యీకానఁగ నగుధనాదు లెల్లను గాల
వ్యాకులతఁ బొందఁ గలయవి,గాకుండమి యెఱిఁగి విడుపు గడుఁజదు రెందున్.

క. ధనవత్త్వము దుఃఖకరం, బని కని తత్కాంక్ష విడుచు నతని కధనతా
జనితాత్మాధీనత్వం, బనుపమసౌఖ్యంబు నేయు నక్షీణముగన్. 38

భీష్ముఁడు ధర్మజునకు మంకి యను బ్రాహ్మణునిచరిత్రంబు సెప్పుట.

వ. అని చెప్పె ననిన విని ధర్మతనయుండు పితామహునితో ధనతృష్ణాభిభూతుం
డగు పురుషుం డేమిట సుఖి యగు ననుటయు నయ్యమరనదీనందనుండు ధనా
ర్జనంబుతోడివిసువుటం బుట్టినవిడుపున సుఖంబు గలుగు నయ్యర్థంబుఁ దెలిపె
డునది యొక్కయితిహాసంబు గలదు విను మని యి ట్లనియె. 39

సీ. మంకి నాఁ బరఁగుబ్రాహ్మణుఁడు ధనేచ్ఛవై వర్తించు శిక్షింప వలయునట్టి
గుజ్జుదోయిని జట్టిగొని ప్రీతి లంకించి యుండ లంకియతోన గండు మీఱి
పాఱె నకోకడియల్ పడి యున్న గనపలో ట్లైనుంగుపై నది యెగసి పఱవ
నుభయపార్శ్వంబుల నురిపోసిన ట్లవి వ్రేలి చచ్చినఁ జూచి విప్రుఁ డడలి

తే. రత్నములుఁబోనివత్సతరంబు లకట
వ్రేలు చున్నవి లోట్లైనువెంటఁ దవిలి
యనుచు నిర్వేద మొంది యి ట్లనియెఁ దన్నుఁ
గరుణతోడఁ గనుంగొనునరులతోడ. 40

తే. సారమతిఁ బరికింపంగఁ బౌరుషంబు, కంటె దైవంబు ముఖ్యంబు గార్యసిద్ధి
కెచటనేనియుఁ బౌరుష మెసక మెసఁగె,నేని యదీ దైవదత్తంబ యింతనిజము. 42

వ. కావున.

క. మనమునకు సుఖము గోరెడు, జనులకు నర్థక్రియావిచారదభంగుల్
పొనుపడ విడిచి భరము లే, కునికియ యూహించి చూడ నుర వెబ్బంగిన్.

వ. అని పలికి యుద్ధామం బైనకామంబు విడుపు వడ కున్నఁ జిత్తంబునకు నిర్వృ
గలుగునే యనువిచారంబు పుట్టి తదీయోత్సారణం బూహించి యాచి
ధర్మంబు నుద్దేశించి. 4

క. నీమూలం బే నెఱేఁగితిఁ, గామమ సంకల్పమునన కలిగెదు సంక
ల్పామర్శరహిత మగుచేఁ,తోముద్రం దాల్తు నేను దుది యది నీకున్. 4

వ. అని కామం బనునది గోర్కి గావునఁ గోర్కి యొప్పమి దేటపఱుపం దలంచి

తే. సొమ్ము గోరినయంతన సుఖముగలుగ,దది యుపార్జింపఁగా సిద్ధి యగుట నిజమె
కలిగెనేని యనేకచింతల నొనర్చుఁ, జెడుటచావుతోఁదుల్య[1]మయ్యెడుమయేల. 47

వ. ఇచ్ఛానిరసనంబు సుఖం బని వెండియు. 48

క. శోకశ్రమతృష్ణలకుఁ, నీకలిమియ యోల మగుట నీ కగపడువాఁ
డేకర్తవ్యము గానం, డోకామమ నిన్నుఁ దొఱఁగి యుండెద సుఖి నై. 49

క. నీ వాసపఱుప ధనములు, గావించెదఁబో [2]వినాశకముల నుడుపఁగా
నీవశమె [3]కాన నీచెడు, టేవగపుం దేదు పెనుప దే ధైర్యంబున్. 50

చ. సులభమొ దుర్లభంబొ యని చూడ నెఱుంగవు గన్నదానిపై
నలముదు కామమా యిడుమ లందఁగఁ జేయుదు నిండు మేమిటం
గలుగదు నీకు నీతెఱఁ గగాధరసాతలభంగి నీవు స
న్నొలమునఁ బోవ కుండి నినుఁ బుచ్చెద బచ్చెనరూపుపోకులన్. 51

తే. ధనముచేటున వినివి నామనము నిన్ను, నీడవిడిచె నోకామమ యేను శాంతి
దాంతిసత్యక్షమాభూతదయలఁ జెంది,నాఁడ లోభాదు లొందవు నన్ను నింక

తే. కామసుఖదివ్యసుఖములు కాంక్ష దొఱఁగు, మేలిపోడశాంశంబునఁబోల లేవు
గాన కామమ నిను శత్రుకరణిఁ జంపి, బ్రహ్మపురమున నుండెద రాజుఁబోలె.

అ జ గ ర చ రి త ప్ర త ము.

వ. అని పలికి మంకి యివ్విధంబునం గోడెలు సచ్చినం బుట్టినని ర్వేదనంబున సకల
కామంబులం బరిత్యజించి దేవసముండై యుండెనని చెప్పిన విని పాండవాగ్ర
జుం డేమివర్తనంబున నరుండు వీతశోకుం డగుచుఁ జరించు నెద్దానంజేసి పర
మగతి వడయు ననుటయు ననిమిషనదీనందనుం డజగరచరితంబనునితిహాసంబు
వినుము దాన నీయడిగినయర్థంబు దేటపడు దానింజెప్పెద నాజగరనామధేయుం
డగునొక్కబ్రాహ్మణునిఁ బ్రహ్లాదుండు శమప్రకారం బుపదేశింపు మని యభ్య
ర్థించిన నతం డతని కిట్లనియె. 54

క. అనిమిత్తము భూతంబుల, జననం బవి రూపు సెడుట సంపన్నము లై
యునికి విషాదము మోదం, బును జేయఁగ లే వనిత్యములుగ నెఱేఁగినన్. 55

---

1 మయ్యెడునటేల. 2 వినాశకత నుడుపంగా. 3 కామమా చెడ, పేతగవుక లేదు పెనుపవే ధైర్యంబుక.

తే. [1]వఱిదఁ గాష్ఠముల్ గూడిన వడువ బంధు, సంగముం బవి వాసినచాడ్ప తద్వి
యోగ మింత సూచిన వాని నుమ్మలికము, వొఱయ నేరదు దానవనరతనూజ.
వ. ఈతెఱంగు లే నెఱుంగుదు నాదెసఁ బ్రశాంతిం గని కాదె నీవు శమోపదేశం
బర్థించితివి వినుము. 57
క. మే లర్థింపను గీడును, జాలింబడి తోలఁగఁ ద్రోప సరిఁ దూష్ణింభా
వాలంబిమనస్కుఁడ నై, యాలంబుగఁ జేసి నడతు నయ్యురుదెఱఁగున్. 58
క. సరసాన్నముఁ బిణ్యాకము, సరిగాఁగ భుజింతు మృదులశయ్యాతలమున్
ధరణియు శయనరుచికి నా, కరయంగా నొక్కరూప యసురప్రవరా. 59
ఆ. నారచీరయేనిఁ జారుచీనాంబరం, బైనఁ గట్టికొనినయపుడు హృదయ
మొప్ప దొప్పు ననక యుండు రూపాదుల, నలమికొనవు చక్షురాదికములు.
వ. అని వెండియు. 61
ఆ. చలన మేది పుట్టుఁ జావునుం బిరువెట్టి, యామిషార్థిజనుల నపహసించు
చెలమితోడ లేమి కలిమి వాటింపని, రమణ నునికి యజగరవ్రతంబు. 62
ఆ. అనియతంబులైన యాహారవిహరణ, శయనముల విధాతృసంప్రయుక్త
భంగిఁ బరఁగు నంతరంగ [2]నిర్భరవ, ర్తనముకలిమి యజగరవ్రతంబు. 63
ఆ. నిత్యతృప్తి శౌచనిరతితాల్మి సమత్వ, మూరఁ గలిగి చిత్సుఖానుభవము
ప్రచుర మగుట యజగరవ్రత మది వినుఁ, యజ్ఞదుర్లభంబు ప్రాజ్ఞభూమి. 64
వ. ఇది శమప్రకారం బనియె నని చెప్పి భీష్ముండు. 65
క. అజగరచరితము దనకును, నిజముగ నలవఱుప నేర్చునిర్మలమతికిఁ
వృజినభయమన్యశోకము, లజేయములు గావు మోక్ష మాయత్త మగున్.
వ. అనిన విని యజాతశత్రుండు బంధుమత్త్వకర్మవిత్తప్రజ్ఞలయం దెయ్యది నరు
నకు సుప్రతిష్ఠం జేయునని యడిగిన నాపగాతనయుం డతని కిట్లనియె. 67
క. ప్రజ్ఞయ ప్రతిష్ఠ లాభము, ప్రజ్ఞయ నాకం బనంగఁ బ్రజ్ఞయ చువ్వో
ప్రజ్ఞయ [3]కైవల్యంబును, బ్రజ్ఞాసాధ్యములుగానిపనులుం గలవే. 68
వ. బలి ప్రహ్లాద మంకి ప్రభృతులు ప్రజ్ఞనకాదె సమాధానసంపన్నులయిరి కా
శ్యపనామధేయుం డగుధరణీసురోత్తముం డొక్కయుద్ధతపురుషునిరథంబు
దాఁకి పడి తదవమానమాయమానమానసుండై యసుపరిత్యాగపరవ్యవసా
యుండగుటయు నింద్రుండు సృగాలరూపంబున నమ్మహాద్విజునిపాలికి వచ్చిప్రజ్ఞా
[4]సంబోధకం బగుసంవాదంబునం జిత్తప్రసాదంబు గావించె నని విందు మెల్ల
భంగులఁ బ్రజ్ఞ యుత్తమాధికారం బనిన విని ధర్మతనయుండు. 69
క. నరవర దానముఁ దపమును, గురుశుశ్రూషయును యజ్ఞకోటియు నెల్లై

---

1 నఱుతఁ. 2 నిర్బాధవ. 3 కైవల్యదమును. 4 సంపాదకం.

పరిణతిఁ బొందం గలయవి, పురుషున కిత్తెఱఁగు దెల్లముగ విన వలతున్. 70

వ. అనుటయు దేవవ్రతుం డన్నరదేవోత్తమున కిట్లను మేలు లనుబంధించుమేలు లట్ల కీళ్లును ననుసూత్యతంబు లయి తోడరు నాకర్ణింపుము. 71

క. కఱవుపయిఁ గఱవు వొరయుచు, వెఱపుపయిఁ వెఱపుదోఁప విడువనియిడుమం
దొఱఁగమిఁ బైఁబురుషుఁడిడుమఁ,దొఱఁగమిఁ జేడ్పడుచు నడచుదుష్కర్మములన్ 73

వ. అని మఱియును.

ఆ. ఉత్సవంబుమీఁద నుత్సవ మందుచు, సుఖముమీఁద సుఖము సొప్పడంగఁ
బుణ్యపదముమీఁదఁ బుణ్యపదంబున, కరుగు నరుఁడు సుకృతి యైన నధిప. 74

క. పులుఁగులలోఁ బూత్యండక,ములు సారము లైనధాన్యములలోనం బొ
ల్లులుఁబోలెను జూవె మను,ష్యులలో ధర్మరహితాత్ము లుర్వీనాథా. 75

క. చనినఁ జను నున్న నుండు, న్మనుజుఁ డొకటి సేయఁ జేయు [1]నరనాయకతో
డన తగిలి నీడవోలెను, విను చేసినకీడు మేలు విడువవు వానిన్. 76

క. సమయం బైనను గుసుమష,లము లెట్టులు దోఁచుఁ దరువులం దతితోఁ గ
ర్మములం బొడమఁగ సుఖదుఃఖము లట్టుల నిష్ప్రయత్నకలితోద్భూతిన్. 77

క. తెలిసికొనఁ బడయ దొరు లా,ర్యులపోయెడితెరువు లరసియును జదలం బ
ఱులు నీళ్లలోన మీనం,బులు వోయెడుత్రోవ లెఱుఁగఁ బోలునె యధిపా.

క. ఐనను గాఢనిరూపణ, మానసుఁ డై యార్యజనుల మహితవచనముల్
వీనుల [2]నినుచుచు ధర్మము, లైనవి సేయంగఁ దప్ప కగుఁ దత్ఫలముల్. 79

వ. అనిన విని కౌంతేయాగ్రజుండు శాంతనవునితో భూతసృష్టి యెవ్వానివలన నెబ్బంగి నైనయది యెఱిఁగింపు మనవుడు నతం డిదియును మఱియుం గొన్ని యర్థంబులు భరద్వాజుం డడిగిన భృగుండు సెప్పె నప్పరిపాటి యుపన్యసించెద నాకర్ణింపు మని యతని కిట్లనియె. 80

భీష్ముఁడు ధర్మజునకుఁ బృథివ్యాదిభూతోత్పత్తిక్రమం బెఱిఁగించుట.

సీ. కైలాసశైలశిఖరమునఁ దేజోవిరాజితు భృగు భరద్వాజుఁ డధిక
వినయంబుమ్మఁ జేరి మునినాథ భూతసృష్టిప్రకారము నాకుఁ జెప్పు మనిన
నమ్మహితాత్ముఁ డి ట్లను విను నారాయణుం డవ్యయుం డనంతుండు భూత
సృజనంబు దలఁచి మూఁసృజియించెఁ దనదుసహస్రాంశకమున నవ్యక్తుఁడనఁగ

తే. మనసునన యజరామరు ననుపమాను
నతనివలన మహత్తత్వ మావహిల్లె
నతఁడు దివ్యతేజోమయం బైనపద్మ
మొకటి గలిగింపఁ బ్రహ్మాయం దుద్భవించె. 81

తే. అతనితలఁపునఁ బ్రభవించె నాకసంబు, దానియందు జలంబు లుద్భవమునొందె

1 మనుజాధిప. 2 నూనుచు ధర్మము.

సలిలమున నగ్ని మారుతజనన మొనలె, ననలభవన మోగమున మేదిని జనించె.

వ. ఆబ్రహ్మ యఖిలభూతాత్మకుం డె ట్లనిన నతనికి శైలంబు లస్థులు మేదిని మేదో మాంసంబులు సముద్రంబులు రుధిరం బాకాశం బుదరంబు పవనుండు నిశ్వా సం బగ్ని తేజంబు సరిత్తులు సిరలు రవిచంద్రులు నయనంబు లూర్ధ్వలోకంబు శిరంబు పాతాళంబు పాదంబులు దిశలు బాహువు లి ట్లనం తాత్మకుం డగు వాఁడు విష్ణుం డిత్తెఱంగున విశ్వంబు విష్ణునివలనం గలిగె ననిన విని భరద్వా జుం డాకాశాదిభూతంబు లేనింటి ప్రమాణంబులు నడిగిన భృగుం డవి యనం తంబులు దేవతలకుం గొలఁది వెట్ట రాకుండు నొక్కచోటు నిరూపించి యీ భూతంబింతసుండి యట లే దన రాదు పంచభూతంబులు నిరవధికంబు లది యె ట్లనం గనిన విష్ణునకు గౌణం బై యనంతుం డనునామంబు గలదు గాదె వి ష్ణుండు జగన్మూర్తి విష్ణుతనుభూతం బయినమహాభూతపంచకం బప్రమేయంబు గాక తక్కనే యని యెఱింగించిన. 83

సీ. విని భరద్వాజుండు మునినాథ పుష్కరంబునఁ బుట్టె నన్నప్డ పుష్కరంబు
బ్రహ్మకు నాది నాఁ బట్టయ్యె నెట్లొకో నావుడు విష్ణుమానసభవుండు
బ్రహ్మయాద్యుఁడు పుష్కరముదడాసనరూపముగఁగల్పితంబయ్యెమున్ను పిదప
ననునిశ్చయంబు లేకునికిఁ బద్మజుఁ డన వలసియు నుండు నయ్యలఘుతేజుఁ

తే. బద్మమదిభూతధాత్రి యప్పద్మమునకు, గగనమూర్ధిత మగుమేరునగముచిర
చారుకర్ణికయందుండిసకలజంతు,సృజనధుర్యత్వమహిమనయ్యజుఁడు వెలుఁగు.

వ. అని భృగుండు చెప్పిన విని భరద్వాజుండు భూతంబు లైదగుట యేమిట నని యడిగిన నతం డతని కి ట్లనియె. 85

క. వాయువు చేష్టారూపము, మ్రోయునెడ నభంబు ద్రవము మునివర జల మా
ప్తాయిత మనలము గాఁ, న్యాయితము ధరిత్రి యిట్టు లైదుఁ దెఱంగుల్. 86

వ. ఈయయిదింటనకాదె జంగమంబులు స్థావరంబులు నైనయవి యనుటయు భరద్వాజుండు స్థావరంబులయందు భూతగుణంబు లేమిటం గంటి మని యడి గిన భృగుం డి ట్లనియె. 87

సీ. అశనినిర్ఘోషంబు నాకర్ణనము లేక వికృతి నెట్టులు వొందు వృక్ష మాక
సము శక్తిసూవె శ్రోత్రము నిదాఘంబుచోఁకునవాడుఁజోఁకెఱుంగుటసమీర
శక్తి మార్గముఁ గని చాఁగెడుఁ గనుట తేజశ్శక్తి పాదపసంజ్ఞఁ బరఁగుఁ
బాదజిహ్వాలఁ గొని పానంబు సేయుట జలశక్తి జిహ్వ నైజంబు లైన

తే. కుసుమధూపాదిగంధముల్ గొనుట నెలమిఁ
దాల్చు నని చెప్పుఁ దరువు వేదంబు ఘ్రాణ
మర్విశక్తి యిట్లయిదును నుల్లసిలుట
ననఘ భూజంబు పంచభూతాత్మకంబు. 88

వ. శైలాదులయందు నిట్లు యూహింపఁ బెఱుభంగులం గలిగి యుండుఁ బంచభూతాత్మకంబు గానిభూతంబు లే దనుట వేదనిశ్చయం బనిన విని భరద్వాజుండు.

క. భూముఖ్యం బగుభూత, గ్రామంబుగుణంబు లైనగంధాదులఁ దే
జోమహిత యనుభవించుట, [1]యే మెయి నెద్దాని కావహిల్లుచు నుండున్. 90

తే. అనిన భృగుఁ డిట్టు లను విషయములు నింద్రి
యములు మనసును గ్రమసాధనములు గాఁగ
నంతరాత్మప్రదర్శి యై యనుభవించి
తత్కృతము లగుమోదఖేదములఁ బొందు. 91

వ. అప్పురుషుండు. 92

క. క్షేత్రజ్ఞుం డనఁగ నిఖిల, గాత్రవ్యాప్తత్వమహిమ గలిగి సమీరా
సూత్రణమున జీవుండును, గోత్రము నై [2]సర్వవర్తకుం డగుచుండున్. 93

క. అగు నీతత్త్వము సత్త్వ, దిగుణత్రయవికృతి [3]కత్యతీతం బై పూ
ర్వగురుతత్వంబునకుం జన, విగతత్వంబునకు నెలవు విమలవిచారా. 94

ఆ. బుధుఁడు సూక్ష్మవిమలబుద్ధి నప్పురుషుని, నరసి కాంచి యతనియందు మనసు
డిగ్గ విడిచి యెగ్గు లగ్గును బొందక, శుద్ధశాంతిఁ బరమసుఖముఁ బొందు. 95

వ. అని వెండియు. 96

భృగుమహాముని భరద్వాజునకుం జెప్పినవర్ణాశ్రమాచారక్రమము.

సీ. ఆగమసత్యధర్మాచారతపములు కునికిపట్టులు గాఁగ వనజభవుఁడు
గలిగించె మునుబ్రాహ్మణుల మఱి కల్పించె నృపవైశ్యశూద్రుల నిర్మలాత్మ
బ్రాహ్మణాదికముగఁ బరఁగునన్నాలుగు జాతుల యుజ్జ్వలచ్ఛాయ లోలి
సొంపారుఁ దెలుపును గెంపును బసపుచాయయుఁ గప్పు నయ్య నంద్రార్యవర్య

ఆ. లాత్మకర్మ మెడలి యనులోమవృత్తి నె,జ్జాతి సొచ్చు నన్యజాతిఁ నికి
దాని కట్టిబంగి దలకొనుఁ బెక్కులు,పనులఁజేసి జారతనము వచ్చు. 97

క. సితరక్తపీతనీలము, లతులమతీ మొదలు దొడఁగి యం తంతకు హీ
నతఁ దాల్చుఁ గాన యెఱిఁగిం, చితి నీపరిపాటిఁ గర్మశీలతకొఱకున్. 98

వ. అని మఱియును. 99

క. సత్యమ [4]బ్రహ్మను దపమును, సత్యమ ప్రజలను సృజించు సత్యమ లోక
[5]స్థిత్యాధానముఁ జేయును, సత్యం బన్నృతంబుచేత సంపిహిత మగున్. 100

వ. అట్లుం గాక ధర్మాధర్మంబు లనఁ బ్రకాశతమంబు లన బోధాజ్ఞానంబు లన స్వర్గనరకంబు లన సుఖదుఃఖంబు లనఁ బరఁగుబుధజనవ్యావహారికశబ్దంబులకు నర్థంబు లై సత్యాన్నృతంబులు ప్రవర్తిల్లుం గావున. 111

క. అనఘా దుఃఖాత్మక మగు, నన్నృతం బడఁగించుటకుఁ బ్రయత్నమున సుధీ

---

1 యేమిట. 2 సర్వవర్తకుం. 3 గత్యతీతం. 4 ధర్మము. 5 స్థిత్యాధారముఁ.

జను లాచరింతు రనిశం,బును మోహావిభూతినియమములు నిష్ఠమెయిన్. 102

క. ఒలయు జరావ్యాధిప్రభృ,తులు శారీరములు గాఢతోదకశోకా
దులు మానసములు దుఃఖం,బులు రెండువిధములు నిట్లు పురుషు నలంచున్.

క. శారీరమానసము లగు, నీ రెండువిధములు దన్ను నేఁపక యుండం
గోరికొని నియమములఁ బ్రతి,కారం బొనరింపఁగా సుఖం బొందు నరుఁ. 104

క. విను దుఃఖంబులఁ దెగఁ ద్రోచినపురుషుఁడు సౌఖ్యస క్తచిత్తుఁడు గా [1]కా
రిన్వై రాగ్యము జెందినఁ, ననుపము మగుపరమపదము నమ్మెయి నేర్చున్. 105

వ. అనిన విని భరద్వాజుం డాశ్రమధర్మప్రకారంబులు సువ్యక్తంబులుగా నెఱిం
గింపు మనుటయు భృగుం డిట్లనియె. 106

సీ. గురునకు భక్తుఁ డై పరమాదరమున వేదాభ్యాస మెప్పుడు నాచరించు
చును శౌచశీలత వినయంబు త్రిసవణస్నానంబు భాస్కరానలసపర్య
పాటించు చుండుట బ్రహ్మచారికవృత్తి ధనధాన్యములు గర్హితంబు గాని
తెరువునఁ బడసి యతిథిపూజ మున్నుగా నన్నపానాదిభోగానుభవముఁ

తే. బొందువాఁడు గృహస్థుండు గందమూల,శాకఫలములాహారంబుశయ్యభూమి
వననివాసికి నిస్సంగవర్తనమున, భిక్షుబ్రదుకు గ యతిశాంతిఁ బేర్చి యుండు. 107

క. ఫలకాంక్షి గాక నియతిం, జలిపిన నీయఖిలకర్మజాతంబును ని
ర్మలమోక్షపదముఁ జేర్చుట, గలుగు నవశ్యంబుఁ బుణ్యకరణప్రవణా. 108

వ. అనిన విని భరద్వాజుండు పరలోకం బన నొకండు గల దంద్రీలోకంబునకును
నాలోకంబునకును విశేషం బెట్టిది యెఱిఁగింపవే యని యడిగిన భృగుం డతని
కి ట్లనియె. 109

క. ఇది కర్మభూమి భోగా,స్పద మాలోకంబు ధర్మపరులకు సులభం
బది సత్యశౌచసౌజ,న్యద మాదులు లేనివారి కప్రాప్య మగున్. 110

క. ఈలోకము దుఃఖబహుళ, మాలోకము భూరిసుఖనిరంతర మం దే
జాలియును లేక యొండొరు,తో లెస్సగఁ బొంది యుండుదురు జను లనఘా. 111

తే. హస్తిమశకాంతరము గల దరసి చూడ, వాసగృహశయనాసనవసనగంధ
మాల్య[2]తౌర్యత్రికారామ మానినీజ, నాదిసుఖసాధనములకు నందు నిందు. 112

వ. అని వెండియు. 113

క. ఇవి పుణ్యలోకవిషయ,వ్యవసితవచనంబు లధమ మగులోకము ధ
ర్మవిదూరజనులు వొందుదు, రవిరతబహుదుఃఖనిలయ మది విప్రవరా. 114

క. విను మమకారవివర్జి త,మనస్కులకుఁ బుణ్యపాపమార్గంబులు లే
మిని లోకంబులఁ ద్రిస్మర, [3]రనఘా పొందుదురు శాశ్వతానందంబున్. 115

వ. అని చెప్పి భృగుండు బ్రహ్మవిహితంబు లగుధర్మంబులు సంక్షేపరూపంబున

---

1 కాదినవైరాగ్యము; కాదినవైకార్యము...నమ్మెయి నెర్చున్. 2 తూర్యత్రయా 3 కనఘా.

నెఱిఁగించితి ననిన భరద్వాజుండు ప్రముదితాత్ముం డగుచు నమ్మహాత్ముం బ్రశం
సించి వినతుం డై వీడ్కొనియె నతనిచేత విన్నంతవట్టును నీకుం జెప్పితి నీ వింక
నెయ్యది విన వల తనుటయు ననిమిషనదీనందనుతో ధర్మనందనుం డాచారవిధి
వినువాంఛ నామనంబునం బేర్చియుండు ననవుడు నతం డతని కి ట్లనియె. 116

భీష్ముఁడు ధర్మజునకు నాచారవిధి యెఱిఁగించుట.

సీ. సజ్జను [1]లందు రాచారవంతుల దురాచారంబు గష్టత్వకారి యట్లు
గావున నాచారగతి వింట గడు లెస్స రాజమార్గంబున రచ్చ మంద
మూత్రపురీషవిమోక్షంబు సేయమి శౌచి యై వార్చి నిష్ఠను జలంబు
సొచ్చుట సంధ్యల సూర్య సేవించుట యరో్కదయా స్తమయముల నిద్ర
తే. వోవకుండుట పంచార్ధ్రిభావమొంది,కుడుచుటన్నంబు దెగడమి దడిపదములు
గలుగ నిదురకుఁ జొరమి సత్కర్మవేది, నారదుఁడు వివరించె నాచారములుగ.

తే. ఉదయ మగుసూర్యుఁ గనుఁగొను టొప్ప దన్య
వనిత నగ్నయై యుండంగ వలదు చూడఁ
దనపురీషంబు సూచుట ధరణినాథ
కీడు నిజపాప గుప్తి యకృత్య మరయ. 118

క. సురతంబు గుప్తమగుటయు, గురుశుశ్రూషయును బ్రహ్మకులభజనము నా
యురవాప్తిఁ జేయు లక్ష్మీకరంబు లగు నూర్ధ్వలోకగతియు నొనర్చున్. 119

వ. అనిన విని యుధిష్ఠిరుం డథాత్మవిద్య విన వలతుం జెప్పవే యనిన నతనికి
దేవవ్రతుం డి ట్లనియె. 120

సీ. జలధితరంగలచాడ్పునఁ బొడమచు నడఁగుచు నుండు భూతాత్మునందు
భూమిప్రభృతిభూతనులు వానిగుణములు గంథాదు లింద్రియగ్రాహ్యకోటి
యనఘ శ్రోత్రం బాది యగునింద్రియశ్రేణి దర్వియుఁబోలె సాధనత నొందు
మనసింద్రియములకుఁ బెనుఁ బ్రాపు బుద్ధితన్ముఖమున నిశ్చయంబునకుఁ దేరఁ

తే. బురుషుఁ డవ్విషయంబులఁ బొందు నిట్లు
గాక యుండ నింద్రియములఁ గ్రమ్మఱించి
మనసుతోఁ గూర్చి బుద్ధిలోనన యడంప
బుద్ధి నిర్విషయస్థితిఁ బురుషు నొందు. 121

క. విను మాత్ముఁడు క్షేత్రజ్ఞుం, డన భూతాత్ముఁ డనఁ బురుషుఁ డనఁ బరమేశుం
డన బుద్ధిసాక్షి యన [2]నం, జనరహితుం డనఁగఁ బరఁగు శాంతిప్రవణా. 122

క. తనయంద తోఁచువిషయము, ననుభవగోచరము లగుట [3]యవిమాయాసం
జనితస్వప్నం బై యా,త్మునికిం దనుఁ గాన [4]లేని మోసము దెచ్చున్. 123

క. విను గుణములు మాయకు నొడ,లని యెఱిఁగి తమోరజస్సు లడఁచి సుసత్త్వం

---

1 లంద రాచార; లంద నాచార. 2 ఁగా, జననరహితుఁ డనఁగ. 3 నది. 4 లేమి.

బున నిలిచి సద్వివేకం,బున నదియుం ద్రోచి వినులబోథాత్ముఁ డగున్. 124
తే. అరసి చూడ సత్త్వంబు సుఖాత్మకంబు, సాంద్రదుఃఖమయంబు రజస్సు బోధ
మాంద్యమూర్తితమస్సుసమత్వమూఁది, యీయవస్థలఁబొరయమి మాయపోక.
వ. అని యథాశాస్త్రప్రకారంబు నిర్దేశించి భీష్ముండు వెండియు యోగంబు సెప్పెద
నాకర్ణింపు మని యమ్మనుజపతి కి ట్లనియె. 126

ధర్మజునకు భీష్ముఁడు యోగప్రకారంబు సెప్పుట.

సీ. తెలి వొంది మనసు నిశ్చలవృత్తి నేకాగ్ర మై యున్కి గోరి నిష్ప్రతిశయము
కలిమి కృత్యంబు మేఘుంబున మెఱుఁగును నలినపత్త్రంబున సలిలకణముఁ
బోలె మంతవ్యంబు పొంతఁ జరించుమనంబు దానికిఁ బవనంబుగతియ
గతి గాన హితము మారుతధారణము పవమానంబు గ్రమమునఁ గాని నిలువ
ఆ. దలయ విసువఁ గాదు తలకొని యమనియ, మాదు లెనిమిదియును సభ్యసింపఁ
గావిచార మొలయుఁ గలుగు వితర్కంబు, మఱివివేక మనిలు నెఱికిఁ దెచ్చు.
క. విను మంతర్నిడిం జనఁ, బనుపడి పవనంబు బ్రహ్మపద మొందఁగ శాం
తినిరూఢ మైనచిత్తము, గను నానందంబు నంద కలయుం బిదపన్. 128
వ. అనిన విని కురుపతి కురుపితామహునితో జపవిధిప్రకారంబును జపశీలు రగు
హార పోవుగతియును నెఱిఁగింపవే యనుటయు నమ్మహీవిభునకు నమ్మహాత్ముం
డిట్లనియె జప్యంబు విషయంబుగాయమకాలమృత్యుభూసురేశ్వాకులకు సంవా
దంబు ప్రవర్తించె నయ్యితిహాసంబునుం జెప్పెద మున్ను నాయెఱిఁగినతెఱం
గునుం జెప్పెద నాకర్ణింపుము. 129

యమకాలమృత్యుభూసురేశ్వాకులసంవాదము.

సీ. వేదాంతవిదు లనుమోదించునట్టిది జపకర్మ మత్యంతశౌచశాలి
యై కుశాస్తీర్ణసమావనతలమున గుశముష్టి సేకొని విశదచిత్త
వృత్తి నింద్రియములు విషయసక్తంబులు గాకుండ నిలిపి తదేకపరత
మత్సరాహంకారమానదంభాపగమంబును బ్రహ్మచర్యంబుఁ గలిగి
తే. జపము సెల్లించుపురుషుండు సర్వలోక, విజయి నిస్స్పృహ మగుజపవిధివిశోక
హర్ష రాగాదికంబును నవ్యయంబు, నైనపదముఁ బొందించు నృపాగ్రగణ్య.
క. శౌచాదిగుణము లెడలుట, నీచత్వము వాటిలంగ నిశ్చలమతి దు
ష్టాచరిత మైనజపవిధి, నాచెప్పినసుగతిఁ దేదు నరకము డెచ్చున్. 131
వ. అని చెప్పి వెండియు ని ట్లనియె. 132
సీ. వేదవేదాంగసంవేది గౌశికుఁ డను ధరణీసురుఁడు సంహితాజపంబు
విహితశీలతఁ జేయ వేయు వత్సరములు సనిన సావిత్రి యమ్మునివరునకుఁ
బొడసూపి తనుఁ జెప్పఁ గడు భక్తితో నతం డెఱిఁగిన నిచ్చెద నిష్ట మడుగు
మనిన నాతండు జపాతినిష్ఠయ కోర నది యిచ్చి దేవి నీ కర్తవ్యదాత్ర

తే. గతియు నగుధర్మ మర్థి నీకడకు వచ్చు
యముఁడుఁ గాలుండు మృత్యువు నరుగు డెంతు
రనఘ నీకును వారికి నావహిల్లు
వాద మని చెప్పి చనియె భూవరవరేణ్య. 133

క. ధరణీసురుఁడును జపత,త్పరుఁ డై దివ్యాబ్దములు శతంబు గడపె న
ప్పురుషవరుకడకు ధర్మము, పరమప్రీతిఁ జనుదెంచెఁ బౌరవముఖ్యా. 134

తే. అట్లు సాకార మై వచ్చి యతనితోడ, నీజపంబున సిద్ధించె నిరతిశయము
లైనపుణ్యలోకములునీవందుఁజనుము,తనువు[1]జిత్తంబువిడిచి యుత్సవమెలర్ప. 135

వ. అనిన విని యమ్మునిధర్మంబున కిట్లనియె. 136

క. తనువు దొఱఁగి సనులోకము, లనఘూ యే నొల్ల మేల యైనను దుస్సం
బున కోర్చి నాతలంపున, కనుగుణమై యుండ దీని నగునె తొఱంగన్. 137

వ. అనుటయు ధర్మంబు. 138

క. ఒడ లెట్లు విడువ వలదే, కడురమ్యము నాక మింత గానవొకో నా
వుడు మేను వెలిగ నట వో, నొడఁబడ నని పలికె బ్రాహ్మణోత్తముఁ డధిపా.

వ. అని పలికిన ధర్మం బతనితో నీ వొడలు విడువ నొల్లవు పో యమకాలమృత్యు
వులు వీరె వచ్చిరి చూడు మనియె నయ్యవసరంబున వారలు వచ్చి యమ్మహీ
సురవరుముందఁజనిలిచి తమ్ముం జేరొక్కాని రాతని నుద్దేశించి యముండునీజపంబు
ఫలంబు సిద్ధించె ననియుఁ గాలుండు నీకు నాకలోకారోహణంబునకుం గాలం
బైనం దోఁచితి ననియును మృత్యువు గాలచోదిత నై నిన్ను నేఁడు గొనిపో
వచ్చితి ననియుం బలుకుటయు నమ్మాటలు గీటునం బుచ్చుచు వారలవదనం
బులు విలోకించి సవినయవ్యాహృతస్వాగతుం డయి యవ్విప్రుం డేను మీకు
నెప్పని సేయువాఁడ నని పలికె నట్టియెడఁ దీర్థయాత్రాపరుం డైనయిక్ష్వాకుం
డచ్చటికి నేతెంచి వార లందఱకుం బ్రణతుం డయ్యె బ్రాహ్మణుం డతిథింగా
నిరూపించి యాదరభరితుం డై. 140

కౌశికునకు నిక్ష్వాకుమహారాజునకు నయినసంవాదము.

క. నాకలిమితోడ నిచ్చెద, నీ కెయ్యది యిష్ట మనిన నృపతి నృపులు దా
నైకపరులు గొనువారలె, యేకామ్యము లైన నిత్తు నీ వడుగు తగన్. 141

వ. అనిన విని విప్రుం డవ్విభున కిట్లనియె. 142

క. కొనువారు ప్రవృత్తులు గా,క నివృత్తులు గొందు రయ్య కామ్యంబులు నా
మనమున లే వే నేమియుఁ, గొన నిత్తున కాన యధిప కోరుము తగఁగన్. 143

వ. పూజారూపంబున నిచ్చినయది యతిథ్యైకొనుట యెగ్గుగా దనుటయు నమ్మనుజ
పతి నీ విచ్చువాఁడవయేని నీసకలజపంబుఫలంబును నిమ్మనిన నమ్మహీదేవుండు.

---

1. జింతయు.

క. జపఫలమునసగ మిచ్చెద, నృప యంతయు నైనఁ గొనుము నీ వనవుడు న
జ్జపము ఫలం బెయ్యది యని, నృపుఁ డడిగిన నాతఁ డేను నిరపేక్షుండన్. 145

క. కావున ఫల మిట్టిదియని, భావింప నెఱుంగ నొరులఁ బనివడ యడుగఁ
నీ వాఫలంబు గొను మది, దా వినఁబడుఁ బిదప ధర్మతత్త్వజ్ఞులచేన్. 146

వ. అనుటయు నయ్యినతనయుండు ఫలం బిట్టి దని యెఱుంగలేనిం గొన నొల్ల నన
వుడు నతం డతని కిట్లనియె. 147

క. నీ వడిగి తేను నిచ్చితి, భూవల్లభ యింక సత్యమున కూనము గా
డే వరియింపము నావుడు, నావసుధాధీశుఁ డద్ధరామరవరుతోన్. 148

వ. రాజులకు యుద్ధంబు సుకర్మంబు గావున నీతో వివాదయుద్ధంబు సేసితి ననిన
నతండు నీ వేమి సేసి తేమి యది య ట్లుండ నిమ్ము. 149

క. విను మిచ్చెద ననియీమియుఁ, గొనియెద ననిపలికి పిదపఁ గొన కునికియు న
త్యనృతంబులు సత్యవ్రత,మునకుం దొలఁగంగ మనకు భూవర తగునే. 150

క. సత్యమ తపమును యజ్ఞము, సత్యమ వేదంబు దాంతిశాంతులు నగుటఁ
సత్యము దొఱఁగుట నిశ్చల,నిత్యానుష్ఠానములును నిష్ఫలము లగున్. 151

వ. అనిన విని ధర్మంబు వారల నుద్దేశించి యమాదులు విన వీరికివివాదంబు వలదు
విప్రుండు దానఫలంబును రాజు సత్యఫలంబునుం బొందువా రనియె నట్టియెడ
నాకంబు నరాకృతి దాల్చి వచ్చి తన్నెఱింగించి యయ్యిరువుర నాలోకించి వా
దేల మీరిద్దఱుం దుల్యఫలప్రాప్తుల రయ్యెద రిట్లు సేయుం డని పలికె నవ్విభుం
డట్లేని నితండును నాయిచ్చునది గొనవలయు ననుటయు నమ్ముని యేను దప
స్స్వాధ్యాయనిరతుండం బరిగ్రహవిధియందు విరతుండ. 152

క. అనవుడు నరనాథుఁడు నా, కును నీకును సరియ కాఁగఁ గోరెద సత్క
ర్మనిరూఢి మత్సుకృతఫల, మనఘూ కొనవే యనుగ్రహంబు దలిర్పన్. 153

వ. అని ప్రార్థించె నప్పుడు వికృతవేషు లగుపురుషు లిరువురు దమలో వివాదంబు
సేయుచు వచ్చి యవ్విభుండు మనల శాసింపనొడయుండు వొమ్మనుచు నిశ్శ్వాకు
ముందఱ నిలిచిరి వారితెఱంగు వినుము. 154

తే. ఒకఁడు గోదాన మొనరింప నొక్కరుండు
తత్ఫలము వేఁడఁ బ్రీతి నాతండు నొసఁగఁ
గొనినవాఁ డిది దక్కువ దనకు నని త
లంచి యుత్తమగోయుగళంబు విలిచి. 155

వ. సత్పాత్రదానక్రియ నిర్వర్తించి తత్ఫలంబు మున్ను దనకు గోదానఫలంబిచ్చిన
యతని కిచ్చువాఁడయిన నతండును గొనువాఁ డయి యుండి కొనక యెడ నేసి
తిరుగం దిరుగ నప్పుడు ముట్టం బట్టినవాడు వుట్టిన వచ్చినవారై రత్తెఱంగెల్ల
నుక్తిప్రత్యుక్తుల నప్పుడమిఱేనికి నేర్పడం జెప్పి రట్లు సెప్ప వినిన యవ్విభుని

తోడఁ దొలుత నొసంగినవాఁడితం డడిగిన నెమ్మిం బ్రతిగ్రహింపఁగా నొసంగితిఁ బ్రతిగ్రహం బొల్లనినన్ను నితండు నిర్బంధింపం దగునే యని చెప్పినఁ బదపటియాతం డితండు గొనియెఁ బని యొడంబడి కొనమి పాతకం బగుట కర్మకాండవిదు లెల్ల నెఱుంగుదు రనవుడుఁ గౌశికుం డిక్ష్వాకు నుద్దేశించి వించె యప్పురుషునివచనంబు లని పలికి వెండియు. 156

క. నృప నీవు మదీయం బగు, జపముఫలం బడిగి తేను సమ్మతి నీఁగా
విపరీతఫణితు లాడిన, శపియింతుఁ జుమీ యెఱుంగఁ జాటితి నీకున్. 157

తే. అనిన నాతఁడు భయ మంది యాత్మలోన
నొరులయీఁగికి నకట చేయొడ్డి కుండు
నట్టినా కిది వలనెనే యనుచుఁ గరము
సాఁచె నవ్విప్రు,డెసకు నిశ్చయముతోడ. 158

వ. 1అతండు ననేకవర్షంబులు నేసినజపంబుఫలం బంతయు నీ కిచ్చితి ననుచు ధారవోసిన నమ్మహీసురవరునాననం బాలోకించి భూపాలుండు నాకరంబున జలంబులు వడియె మనకు నిద్దఱకును సత్కర్మసమత్వంబు గలుగవలదే నాయది యైన యాగఫలం బేనును నీకిచ్చెదఁ గైకొనుమని పలికె నట్టియొడ వికృతవేషు లగునప్పురుషు లిరువురు నన్నరనాథు నుద్దేశించియేము కామక్రోధులము ధర్మయమాదులచేతను మాచేతను మీరిద్దఱుం బరీక్షితుల కైతి రింతియ కాని యిచ్చుటయుఁ గొనుటయును నివి దైవాచరితంబులు మీకుం బని గా దని పలికిన వినయవిప్రుండు భూవిభునితో ని ట్లనినియె. 159

ఆ. శ్రద్ధయును బలంబు జపవిధియందు సా,మిత్రి నాకు నిచ్చె వేఱు జపము
నాచరింపఁ 2దగదు నైనను నిందఱు, యెదుర నీవు గోరి తివ్విధంబు. 160

క. కావునఁ బ్రార్థన సెఱుపం, గా వెఱిచెద 3నట్ల కాక గైకొంటి ధరి
త్రీవల్లభ నీసుకృతం, బేవెంటం దిగిచె నరుగు మీ వగ్గతికిన్. 161

వ. అనియె నయ్యిరువురసత్కర్మనిష్ఠావిశేషంబునం బ్రీతు లయి బ్రహ్మాదిదేవతలు వారలమీఁదం బుష్పవృష్టి గురియించుచు నయ్యోడకు నరుగుదెంచి యభినందించిరి. దేవతూర్యంబులు మొరయ నప్సరోగణంబు లాడుచుం బాడుచు నుల్లసిల్లె నయ్యవసరంబునం గౌశికు నిక్ష్వాకు నుద్దేశించి నాకంబు. 162

తే. అనఘులార సంసిద్ధుల కైతి రింక, దడయ నేటికి నిర్మలోదాత్తగతికి
నుత్సహింతురు గా కన్నమత్సరాది, బంధకంబులఁ బోఁ ద్రోచి బ్రాహ్మణుండు.

వ. ధర్మయమాదులను నాదిత్యసంఘంబును సవినయప్రణామసహితంబుగా నామంత్రితులం జేసి. 164

---

1 ఇట్లు సాఁచిన నాభూసురోత్తముండు ననేక. 2 దగునె యైనను. 3 నట్లు గాన...మీత దతికిఁ.

కాశికేక్ష్వాకులు బ్రహ్మపదప్రాప్తు లగుట.

క. వాయువుల నియతవృత్తిమ,నోయంత్రణ బొమలనడుమ నూలొక్కలిపి విచే
ష్టాయితశరీరుఁ డై మూ,ర్ధామోజితములుగఁ జేసి యత్తలఁ జేర్చెన్. 165

వ. అప్పుడు తదీయబ్రహ్మరంధ్రోద్గతుండును మహాజ్యోతిర్జ్వాలాకృతియుం బ్రాదేశ
మాత్రుండును నగుపురుషు నెదురొక్కని పరమేష్ఠి సమాధానంబున వచ్చితే యని
పలికి వెండియు. 166

తే. జాపకులకు యోగులకును సమమ పుణ్య,గతివిశేషంబు ప్రత్యక్షకలిత మందు
జాపకులు [1]నిర్భరోత్థాన శక్తినధికు, లనుచు వక్త్రంబు విచ్చి రవ్మనియె నధిప.

వ. అనుటయు. 168

తే. బ్రహ్మరంధ్రనిర్గతుఁ డైన బ్రాహ్మణుండు, బ్రహ్మవదనంబు సొచ్చె భూపతియునట్ల
వెడలి తద్వక్త్ర మెప్పటి[2]వికసనంబుఁ, బొంద నందుఁ బ్రవేశించె భూపవర్య.

క. దేవత లచ్చెరువడి య,ద్దేవుని నయ్యురవురను నుతించి రజుఁడు సం
భావించె ధర్మమును నవ,నీవర యప్పరమవిభుఁడు నిరుపమలీలన్. 170

వ. తదనంతరంబ యంతర్హితుం డయ్యెఁ దక్కినవారును నిజస్థానంబుల కరిగిరి జాప
కప్రకారంబును దదీయసుగతివిశేషంబు నెఱింగించితి నీవింక నెయ్యది వినవల
తనవుడు నాపగాసుతునితోడం గుంతీతనయాగ్రజుండు నిరతిశయజ్ఞానయో
గంబువిధంబు వినువాంఛ నాకుం గలదు సెప్పవే యనిన నప్పురుషుం డప్పా
రమోత్తమున కిట్లనియె మనుబృహస్పతీసంవాదం బనునితిహాసంబు గలదది యడి
గిన యర్థంబునకు బోధకం బయి యుండు నాకర్ణింపుము మను వాత్మీయగురుం
డగు దేవగురునకుం బ్రణమిల్లి. 171

మనుబృహస్పతి సంవాదము.

సీ. జ్ఞానయోగము కృపాసంపన్నబుద్ధి నా కెఱిఁగింపవే యన్న నెలమి నాతఁ
డతనికి ని ట్లను ననఘు సత్కర్మయోగశ్రద్ధ దానికిఁ గారణం బ
నిష్టంబు ద్రోవను నిష్టంబు దేరను నరుఁడు గర్హ్యాచరణం భొనర్చు
నెయ్యవి సుఖము లొక్కింతకాలమునకు నవియ దుఃఖంబు లై యాపహిల్లు

ఆ. నింత యెఱిఁగి ఫలమునెడ నిరపేక్షుఁ డై, [3]నతఁడు సౌఖ్యదుఃఖయమము ద్రోచి
కామముఖ్యవిపదకంపితజ్ఞానవి, శేషబుద్ధిఁ బరమసిద్ధిఁ బొందు. 172

వ. అని వెండియు. 173

క. అసమాలంబ మశబ్దము, రసగంధస్పర్శరూపరహితం బగుటం
బ్రసరించునింద్రియములకు, వసంబు గా దొందఁ బరమవస్తువు పుత్రా. 174

క. స్త్రీపున్నపుంసకత్వము, లాపరతత్త్వమున లేమి నది వినుతత్త
ద్వ్యాపారావేతం బయి, దీపించుచు నుండు బోధ దేహాత్వమునన్. 175

---

1 నిర్భరోదారశక్తి. 2 విలసనంబుఁ, 3 సమస్త సౌఖ్యదుఃఖచయముఁ.

తే. వెలుఁగు చుండెడిదీపంబు వేఱ వస్తు
ఫులఁ బ్రకాశింపఁ జేయున ట్లులఘునిత్య
బోధనజ్యోతి యింద్రియంబులను మాన
సమును దనప్రభ విగతజాడ్యములఁ జేయు. 176

క. విను పురుషున కింద్రియములు, మనంబు గలిగించుఁ గ్రియల మనుజేశునకుం
దనతన తెఱఁగునఁ గార్యము, లనేకములు సూపుసుచివు లట్టుల వత్సా. 177

వ. అని మఱియును. 178

చ. అనలము దోఁచునే తరువునందుఁ గుఠారముఖంబు లైనసా
ధనములఁ [1]బ్రవ్వ సజ్జనహితా తగఁ దర్చినఁ గాక యట్ల యి
త్తనువు నలంగఁ జేసి పరతత్త్వముఁ గాంతు మనంగ రాదు ని
న్ననుపున నాగమో క్తమథనం బొనరించినఁ గాని యూరయన్. 179

క. డెందమున కింద్రియములకు, నొందఁగ రాకున్న లేక యున్నే తత్త్వం
బెందు నుఱరభాగంబునఁ, బొందవు చూడ్కు లది లేక పోవునె సుమతీ. 180

క. పల యురి యోదము గాలము, గలిగి కదా మృగముఁ బట్టి గజము ఝషను ద
ఱులు వట్టుదు రట్టుల త, జ్జ్ఞులు విజ్ఞానంబుకలిమిఁ జూతురు పురుషున్. 181

క. పా మెఱుఁగుఁ బాముకాళ్ళులు, ధీమంతుం డెఱుఁగ నేర్చు ధీసాక్షిత్వ
శ్రీమంతుఁ బరమపురుషుని, ధీమలనిర్లోచనంబు తెఱఁగు నెఱిఁగినన్. 182

క. కలుగుం దోఁపమి యమవసఁ, గలుగునె యంతటన యమృతకరునకు నాశం
బలఘుపరవస్తువునకుం, గలదె యభావంబు మనసు గాననికలుచన్. 183

క. రవిబింబము రాహువు పయిఁ, గవిసినఁ బాసినను దోఁపకయుఁ దోఁచియు నుం
డువిధమ యజ్ఞానంబున, యవిరతివిరతులయధీనుఁ డగు [2]టాత్మునకున్. 184

క. విను మాసప్రసన్నతఁ, దనుఁ గనుపురుషుండు గలుషతం గానఁడు దే
హినినీట రూపు సూడఁగ, ననువై కలఁక నది లేని యట్టులపోలెన్. 185

తే. ఇంద్రియంబులు దమయిచ్ఛ నిట్టునట్టుఁ, దిరిగెనేనియుదుఃఖముల్ దెచ్చునవియ
కట్టువడిసుఖమొసరించుఁగానయాత్మఁ, గావవలయునింద్రియచోరగణమువలన.

క. పాపక్షయమున బోధం, బాపాదింపఁబడి మెఱుఁగుటద్దముకరణిం
జూపునకు వచ్చుఁ దనుఁ దా, నాపురుషుఁడు గాంచుపనికి నై తన్మయతన్. 187

తే. ధ్యానయోగనిశ్చల మగు నంతరంగ, మెడల విడుచు గుణంబుల నిర్ధశాంత
మైననిర్గుణవస్తువునందుఁ గలయుఁ, బరమపద మది దానికిఁ బరము లేదు. 188

వ అని పలికి సమ్యగ్జ్ఞానంబునకు మాయ మాటు గావున దాని మొఱుంగు తెఱుంగు
దేటపఱుపం దలంచి యి ట్లనియె. 189

---

1 బ్రవ్వ...ద్రచ్చినఁ గాక. 2 నాత్మునకున్.

బృహస్పతి మనువున కుపదేశించినమాయాప్రకారము.

క. వినుమాయావిధ మిట్టిది, యని యారయ వెరవు గలుగ దవనిం జరణం
బనఘా మోహనిజంతువు, సనుచొప్పరయంగ రానిచందం బొందున్. 190

క. గుణమూర్తి మాయ దానిని, గణుతించెద నన్నఁ దెగడు గ్రాహ్యత్వంబున్
గుణములఁ బెడఁబాపంగా, గణనాతీత మగువెలుఁగు గనుఁ [1]దాన తనన్. 191

తే. వినుము నృప సత్త్వమును రజస్సును దమస్సు
ననఁగ గుణములు ముప్పిరి గొనుచు నాత్మఁ
జుట్టుకొను నొండుమెయిఁ దెగ విట్టలముగ
నొలయువైరాగ్య మనుకొడవలినకాని. 192

వ. అని నిర్దేశించి వెండియు. 193

ఆ. మణిమయములుఁ గనకమయములు రజతమ
యములు మఱియు మృణ్మయాదికములు
నైనపెక్కుపూసలందుఁ ద్రాడున్నట్లు
భూతకోటియందుఁ బురుషుఁ డుండు. 194

క. ఏకరసమయక్షేత్ర మ,నేకౌషధిరసమయం బయినయట్లు సుమీ
యేకవిధ మైనబుద్ధి య,నేకము లగుకర్మముల మెయిం బోకే నృపా. 195

ఆ. జలము పృథ్వికంటె జలముకంటెను దేజ, మంతకంటె వాయు వాకసంబు
దానికంటెఁ బెద్దవాని కెల్లను బెద్ద, మనసు బుద్ధి పెద్ద మనసుకంటె. 196

తే. ధరణి మొదలైన పంచభూతములకంటె
మనసుకంటెను బుద్ధికంటెను మహత్త
రంబు గాలంబు గాలతత్త్వంబు మిగిలి
యుండు విభుఁ డిజ్జగంబుల కొడయుఁ డతఁడు. 197

క. ఆదియు మధ్యము నంతము, నాదేవేశునకు లేమి నవ్యయుఁ డతఁ డీ
వేదములకు నానావిధ,వాదములకుఁ [2]జేరుగడ భవచ్ఛేది నృపా. 198

క. అనుభవము మ్రింగు శాంతిం, గనునది నిర్బోధసత్త్వికాశం బది దా
వినుతలఁపునకును బలుకున,కు నగమ్యము గర్మముల కగోచర మనఘా. 199

క. మనసు గొని మనసు బుద్ధిం, గొని బుద్ధిని దర్శనంబు గొని దర్శనముల్
వినుక్రమమున నొదిఁగించిన, గను బుధుఁ డతీరుని ష్ణు ఘనబోధమయున్. 200

క. అమృతం బచ్యుత మమలం, బమేయ మవ్యయ మనంత మవ్వెలుఁగు యమా
ద్యముల నలవడినచిత్తము,శమాతిరేకమునఁ బొంద సంవేద్య మగున్. 201

క. అని గురుఁ డుపదేశించిన, విని మనువు గృతార్థుఁ డయ్యె విద్వన్నుత నీ
వును నలవరింపుమీ మన,మున నివ్వాక్యములయర్థముం దత్పరతన్. 202

1దాన తనున్. 5 జేఱుగడ.

వ. అనిన విని పరమహర్ష ంబునం బొండవాగ్రజుండు పితామహుం బ్రశంసించి మహోత్సా మహానీయుం డగుకృష్ణునిమాహాత్మ్య ంబు విన వలతుం జెప్పవే యని యడిగిన నతం డమ్మహీపతితో నారదజామదగ్న్యమార్క ండేయవ్యాసవాల్మీకి ప్రభృతిమునీంద్రులు సెప్ప వినినతెఱం గెఱింగించెద నాకర్ణింపు మని యి ట్లనియె. 203

క. కృష్ణు.డు బ్రభవిష్ణుం డగు, విష్ణుం డనిలాగ్నితోయ వియదిలలఁ గ్రియా
నిష్ణాతత్వవినోదన, తృష్ణం గల్పించెఁ దనదుదివ్యవిభూతిన్. 204

తే. అట్లు కల్పించి జలములయందు భవ్య,తల్పగతుఁ డైననాభిఁ బద్మంబుదోఁచె
నంచజుఁడు వుట్టి సృజియించె నందనుల మ,నంబునన స ప్తసంఖ్యుల నరవరేణ్య.

వ. మరీచియు నత్రియు నంగిరసుండును బులస్త్యుండును బులహుండును గ్రతువును వసుండు ననం బరఁగుహారలయందు మరీచికిం గశ్యపప్రజాపతి జన్మించె నత నివలన సురాసురగరుడనాగాదిజాతిసంభవంబును గలిగె నతనికి సూర్యుండును నత్రికిసోముండును నుదయించి రాజవంశంబులకుఁ గూటస్థులై రి సూర్యసోమా న్వయజాతు లైనన్నృపతులనేకు లనేకదేశంబు లేలిరి దేశకాలవిశేషంబులన్నృప కులంబులు బహుశాఖంబు లైవ ర్తిల్లు వానినెల్లం దనవలసినయప్పుడువిష్ణుండు పరస్పరవిరోధజనితసంగ్రామంబులు నిమి త్తమాత్రంబులుగాఁ గలవిశేషప్రకా రంబుల నుపసంహరించునద్దేవుండు వాసుదేవసంకర్షణప్రద్యుమ్నానిరుద్ధాత్మకం బులగుచతుర్వ్యూహదివ్యస్వరూపంబులు గలిగి జగద్భరణం బొచరించుచు నిట్లు లీలాజన్మంబులంబొంది క్రీడసలుపు నని కృష్ణునిం జూపి యీభూతేశ్వరుమా నుషసామాన్యదృష్టిం జూచుట యజ్ఞానంబు గృష్ణుండు భక్తపరతంత్రతంజేసి యుత్కృష్టచరితుల యారాధనంబునకు భాజనం బయి భోగమోక్షంబులు గరుణామయకటాక్షంబుల నొసంగుననినం బ్రీతుం డై భీష్మునకుం బ్రణమిల్లి యుధిష్ఠిరుండు. 206

క. ముని జనవినుతచరిత్రా, మనుజుం డెవ్వనిఁ దలంచి మహనీయనిరం
జనసిద్ధిఁబొందఁ గను నే, యనువు దలఁపు నలవరించు నని యడుగుటయున్.

భీష్ముఁడు ధర్మజునకు విష్ణుమంత్రప్రభావంబు తెఱం గెఱింగించుట.

వ. ఆధర్మతనయుతోడ నద్దేవవ్రతుం డి ట్లను నారదునిచేత వినిన తెఱంగు వివరం చెద నాకర్ణింపుము. 208

తే. పరను నటుపు విష్ణునిఁ బ్రస్తుతించి, నారదమునీంద్రుఁ డంజలి నమిత మైన
మ స్తకముఁ జేర్చి భ క్తిసమగ్రచి త్త,వృ త్తి నల్లన యి ట్లని విన్నవించె. 207

క. దేవా మోక్షార్థిజనము, లేవెరవున నిన్నుఁ దలఁతు రేజప్యము సం
భావింతురు నా కానతి, యీవే భ క్తపరతంత్ర యేర్పడఁ గరుణన్. 210

తే. అనిన నద్దేవమునిపలు కాదరించి, వరదుఁ డగువిష్ణుఁ డిట్లనుఁ బరమభ క్తి
నిర్మలశ్రద్ధ యింద్రియనిగ్రహంబు, మన్మయధ్యానమునకు నమాత్యకోటి.

క. వినుఁ వీతకల్మషున కవి, పనుపడుఁ గల్మషము లెల్లఁ బాపఁగ నామె
చ్చినయట్టిపరమసాధన, మనుస్మృతి జపించునది నియతి మెయి దానిన్. 212

తే. ప్రణవపూర్వక మగునమఃపదముపొంత, షడ్గుణైశ్వర్య వాచకసర్వపసన
నిర్వచనశబ్దములు గ్రమనిష్ఠ మెయిఁజ,తుర్థిఁగూర్పంగమంత్రంబుదోఁచు బెరసి.

క. తొలితొలి యిమ్మంత్రము ని,శ్చలమానసుఁ డై జపించి జపియింపంగా
వలయు ననుస్మృతి దానం, గలుగుఁ జతుర్వర్గసాధకత పురుషునకున్. 214

క. అని మఱియు దయ ననుస్మృతి, యనుపేరం గలుగుదాని నమ్మునిపతి కి
ట్లని చెప్పె నచ్యుతుఁడు నిజ,మనఁగ ప్రియం బై నయట్టిమహిత స్తవమున్. 215

సీ. అవ్యక్తు శాశ్వతు నఖిలప్రభవభూమి భక్తవత్సలు విష్ణుఁ బరమపురుషు
నఘయుఁ బ్రాంజలి యై యాశ్రయించెదఁ బుండరీకాక్షుని భువనసాక్షి
నిత్యుఁ బురాణువర్ణించెదఁ బరు సహస్రాక్షు నఘరుని లోకైకనాథు
భవ్యుఁ గొల్చెద [1]భూతభవ్యభవత్ప్రభు సర్వతోముఖు భూతసంప్రవర్తి

ఆ. నమృతు నచ్యుతుని ననంతు హృషీకేశు, రవిసహస్రనిభు హిరణ్యగర్భ
నబ్జనాభు సత్యు నాద్యంతరహితు భూ,గర్భుఁ బ్రభువు భక్తగమ్యుఁ దలఁతు.

తే. అచలు సూక్ష్ము [2]వరేణ్యు సహస్రశీర్షు, నభయకారి సశీర్షు నారాయణుని స
నాతనునియోగమూర్తిలోకాతిరిక్తు,ధ్రువునినీశ్వరు హరిభక్తితోడఁగొలుతు.

క. [3]ఎవ్వఁడుసచరాచరగురుఁ,డెవ్వనినాభీసరోజ మీనె విధాతల
నివ్వటిలు జగము లన్నియు, నెవ్వనిచేనమ్ముకుందు నెప్పుడుఁ గొలుతున్. 218

తే. స్థావరములుజంగమములుధాతలోను,గాఁగఁ బ్రళయంబు నొందినకాలమునను
నిలుచునెవ్వఁడొకండయానిత్యసత్య, లలితశార్ఙ్గి బ్రసన్నుఁగాఁగొలుతునియతి.

క. కాలముఁ బర్జన్యుండును, నేలయు సస్యంబుఁ గ్రియయు నిష్క్రియయును ధ
ర్మాలోకము నై మహిమ, న్లీల సలుపువాసుదేవునిం బ్రణుతింతున్. 220

క. అనలునకు రవికిని శశాం, కునకును గ్రహతారకములకును దేజం బె
వ్వనివలన నావహిల్లెడు, ననుపాధికతేజుఁ గొల్తు నవ్వి శ్వాత్మున్. 221

తే. నాలుగింటను వెండియు నాలుగింట, రెంట నైదింట మఱియును రెంట వేల్చి
యజ్ఞశీలు [4]రారాధించునట్టివిష్ణుఁ, డిష్టదాయి ప్రసన్నుఁ డయ్యెడును నాకు.

ఆ. యజ్ఞధరుఁడు పంచయజ్ఞుండు లక్ష్మికి, ననికిపట్టు యోగమునకు నెలవు
సర్వమునకు నిష్టసదనంబు గా నొప్పు, వానినాశ్రయింతు వరదుఁ బరము. 223

క. [5]అగమనునిం బొంథు నఖిల,జగద్భరణపరు నమూర్తి సాగరనిభబో
ధగరిష్ఠుఁ బంచకాల,జ్ఞు గుణాత్మకు నిర్గుణత్వశోభితుఁ గొలుతున్. 224

క. వ్యక్తమునకుఁ బ్రభవం బ,వ్యక్తం బాతత్త్వమునకు నవుల యనువచో

1భూతభవ్యజగత్ప్రభు. 2 శరణ్య. 3 ఎవ్వండు చరాచరగురు; ఎవ్వండు పరావరగురు.
4 రారాధింతు రట్టి. 5 అగమను నబోధ్యుని నఖిల.

యు క్తికిఁ బరాయణంబగు, భక్తపరాధీను భవ్యభావ్యనుతింతున్. 225

క. జ్ఞానధ్యానపరాయణు, లైనమహాత్ములు జితేంద్రియత్వమహితు లై
వ్వానిం బొందిన మరలరు, వాని శరణుఁ జొచ్చి బ్రదుకువాఁడ సుకృతి నై. 226

క. లోకం బంతయు నెవ్వం, డేకాంశంబునన నిర్వహించుచు నగ్రా
హ్యాకారుం డై వెలుఁగు ద, యాకరు నబ్జనాభు నభివర్ణింతున్. 227

తే. అయిదు దెఱఁగులఁ బ్రకృతిఁబంచాననముల, ననుభవించు క్షేత్రజ్ఞు సత్త్వాదిగుణచ
యంబులీల భుజించుమహత్త్వకలితు, సంశ్రయింతు [1]మదాత్మప్రసత్తిఁ గోరి. 228

క. మతిగలసాంఖ్యులు యోగా,న్వితులు నగుమహాత్ము లెవ్వనిం గని పునరా
గతి లేనిసుగతి వడయుదు, రతర్క్యవైభవునిఁ దలఁతు నప్పరమాత్మున్. 229

క. ఇనునడుము వెలుంగుచు సో,మునిమధ్యమునం జలత్వముం బొందనిని
ల్పున వెలయుదీప్తియగు వా,ని నిరంజను నంతరాత్మునిం బాటింతున్. 230

క. సోమర్కాగ్నిమయముఁ దా,రామయమును నిత్యసుస్థిరంబును నగుతే
జోమయతత్త్వము నాత్మా,రామత్వంబున నిరంతరంబును జూతున్. 231

క. గుణములకు నాదియై ని,ర్గుణమ్ములకు నాద్యుఁ డగు [2]నరూపుని లక్ష్మీ
ప్రణయపరము నజుసూక్ష్మునిఁ,బ్రణుతింతుఁ బ్రసన్నుఁగాఁ బరమసర్వగతున్. 232

క. కలయంగ నెల్లయెడలుం, దలలును లోచనములును వదనములు నగుని
ర్మలు నిర్వికారు నిన్నుం, గొలిచెద సర్వైకసాక్షి గోవింద హరీ. 233

క. నిను నెఱుఁగకున్న సంసా,రనిమగ్నత [3]వోదు గోచరము గావు మనం
బునకు నఖిలేంద్రియములకు, ననుఁ నే మనువాఁడ వింక నారాయణుఁడా. 234

క. రోషముఁ గామము రాగ,ద్వేషములును లేక భక్తి దిరమై యేకా
శ్లేషిణిగాఁ గొలుతు రవి,శ్లేషమనోనిలయవృత్తి సిద్ధులు నిన్నున్. 235

క ఫలములు గోరక కర్మం,బులు నడపుచు వాని విమలబోధాగ్ని [4]హతిం
బొలియించుచు నిర్ద్వంద్వత, నెలకొను నేకాంతిజనులు నినుఁ గంద్రు హరీ.236

క. దేహస్థు నదేహు నఖిల, దేహిసమూ నిన్ను భక్తిఁ దెలుతురు దురిత
వ్యూహమ్ముఁ బుణ్యచయము న,మోహత నిరసించుయోగిముఖ్యులు గృష్ణా.237

చ. ప్రకృతియు బుద్ధ్యహంకృతులు భూవము భూతచయంబు నింద్రియ
ప్రకరముఁ గేశవా భవదుపాశ్రయభావితవర్తనంబు లా
సకలమునందు నీవును బ్రసన్నత నిల్తది నీకు నీవు దా
నికి నిలువంగఁ బట్టగుట నిక్కముగా దిటు లై వెలుంగుదే. 238

క. ఏకత్వం [5]బన్యత్వ మ,నేకత్వము గలుగునీమహిమచందం బా
లోకింప నిపుణు లగుసు,శ్లోకులకుం బరమపదము సులభము శౌరీ. 239

---

1 మదాత్మ బ్రశాంతిఁగోరి. 2 స్వరూపుని...ప్రణయపరు నజుని...గాఁగఁ బరుసర్వగతున్.
3 పొందు. 4 పడిం. 5 బమలత్వ మనే.

తే. అచరములునుజరంబులునైనభూత, సముదయంబులుమణులుసూత్రముననున్న
కరణి నీయంద యున్నవి గాన సమత, నేకభక్తినే గోరెద నిమ్ము దేవ. 240

క. హేతురహితుఁడ వకర్తవు, భూతస్రష్టవు సమస్తభోక్త వతత్త్వం
బై తత్త్వము నగుదు జగ, న్నేతవు కూటస్థుఁడవును నీవ ముకుందా. 241

సీ. ద్వేష్యంబుఁ బ్రియ మనువేర్పాటు లేదుభూతములయందెల్లను సముఁడ[1]నాకు
భూతసంమోగంబు బుద్ధ్యహంకారయుక్తియు గుణత్రయసంగతియును లేవు
ప్రారంభణంబు ధర్మాధర్మములు నింద్రియములపొందును విషయాభిరతియుఁ
బరిహృతంబులు జరామరణమోహార్థినై శరణంబు వేఁడెదఁ గరుణ నాదు

తే. ఘ్రాణజిహ్వాలు మహి నుదకమున దృక్కు-
త్వక్కు దేజంబునందును వాయువునను
శ్రోత్ర మాకాశమునఁ గ్రమసూత్రితముగఁ
బొందఁ జేసి గోవింద యానంద మిమ్ము. 242

సీ. ఇల జలంబుల జలంబులు శిఖి శిఖివాయువున వాయు వంబరంబునను నంబ
రంబు చిత్తమునఁ జిత్తం బహంకృతి నహంకృతిబుద్ధిఁ దగ నొడిఁగించి యింత
వట్టును గూడ నవ్యక్తంబుఁ జేర్చి యవ్యక్తంబు నిజభంగి యైనఁ ద్రిగుణ
సామ్యవ్యవస్థితి సడిసన్నఁ గారణభూతతన్మాత్రలు పొదువ కుండఁ

తే. దొలఁగఁ బెట్టుట దొరకొనవలయు దానఁ,బరమమున కేవలమునగుపదనుగలిగి
యేన నీ వనున్నైక్యంపు టెఱుక వొడముఁ,గాత గమనాగమనములుగ్రాఁగిపోవ. 243

క. హరియం దేనును నాయం, దరయం గా హరియుఁ గలము హరి నాకును నా
హరి కేను [2]ననశ్వరులము, హరిప్రసాదోదయము మహత్తరమహిమన్. 244

తే. బుద్ధియును బ్రాణమును నిన్నుఁ బొరయఁ జేయఁ
జాలుభక్తి నా కొసఁగుము జలధిశయన
పూర్వకర్మఫలంబులు వొందుఁ గాక
యవి ఋణంబులు గడతేఱు టెట్లు సుఖింతు. 245

తే. నిన్ను నెప్పుడుఁ దలఁచెద నన్ను నీవు, వత్సలుఁడ వయి వీఁడు నావాఁ డనంగ
వలయుఁ జుమ్మయ్య మఱువక వాసుదేవ, దేవదేవ మునీశ్వరభావనీయ. 246

క. తనుఁ దనయంద నిలిపి పే, రనుపున బుద్ధికడ వెలుఁగునచ్యుతుని సనా
తను నగ్రాహ్యునిఁ జిన్మయు, ననుస్మరించునది యపునరావృత్తికి నై. 247

క. పరమాత్ముని నారాయణుఁ, జిరంతనుని భక్తశేముషీనిష్ఠాస్వీ
కరణైకాయనుని నమ,స్కరణంబునఁ దలఁతు నతులపద్మోద్భవభూతిన్. 248

తే. అని జపించి సర్వావస్థలందు ననువి, శిష్టభక్తి ననుస్మరించినయతండు
సకలపాపంబులను బాసి శాంతి నొంది, యవ్యయానందపదమున నతిశయిల్లు.

---

1 నాఁగ. 2 నధీశ్వరులము.

తే. వైష్ణవియుఁ గల్మషవ్రజధ్వంసినియును, నైనయీయనుస్మృతిప్రాజ్ఞుఁడైననజ్ఞుఁ
డైననెవ్వాఁడుపఠియించుయజ్ఞదాన, సమయములవాఁడు తత్ఫలశతమువడయు.
క. సురపితృపూజలఁ బావక, పరిచర్యలయందు నన్ను భక్తిఁ దలఁచుచుం
బరమనియతి నివ్వాక్కోక్యత్కరముఁ బఠించినయతండు గనుఁ బుణ్యగతిన్. 251
క. వినిపించునది యనుస్మృతి, నను భక్తిం గొలుచుబహుజనముల కమావా
స్యను బున్నమ బారసిని స, వినయంబుగ దాన నెల్లనిభవముఁ గలుగున్. 252
క. జనము లనుస్మృతిఁ జదువఁగ, విని మ్రొక్కినయంత్యజునకు విశ్రుతగతి గ
ల్గు ననిన సద్భక్తి జపిం, చినయుత్తమజాతిజునకుఁ జెప్పఁగ నేలా. 253
ఆ. అఖిలకర్మఫలము నంతవంతంబు మ, ద్భక్తులకు ననంతపదము గలుగు
నట్లు లగుటఁ దలఁపు మమరమునీంద్రని, న్నది మదీయపదమహార్థిఁ జేయు. 254
క. జ్ఞానము గేవలకృప న, జ్ఞానికి నుపదేశవిధిఁ బ్రజనితము సేయం
గా నది సకలధరిత్రీ, దానంబునకంటె నధికతరఫలద మగున్. 255
క. కావున నీ కేఁ జెప్పిన, యీవిధ మంతయును శుద్ధహృదయులకుఁ గృపా
శ్రీ వెలయఁ జెప్పుమీ పు, ణ్యావహశీలురకు సులభ మగు సర్వంబున్. 256
తే. అశ్వమేధసహస్రంబు లాచరించి, పడయ రానిమహోన్నతపదము నస్మ
దీయభక్తిరసైకపరాయణుండు, వడయ నేర్చు సుకరముగ బ్రహ్మపుత్ర. 257
సీ. అని చెప్పె నిట్లు లయ్యనిమిషమునిపతి యడుగంగ శంభుఁ డెయ్యది సమాధ
రంబున నెఱిఁగించె రాజవంశోత్తమ తెల్లంబుగా నదియెల్ల నీకుఁ
జెప్పితి నేకాగ్రచిత్తుండ వై పరమాత్మ నన్నారదునట్ల భక్తి
సంభృతశ్రద్ధానుషంగతాత్పర్యంబుతోఁ దలంపుము కృతార్థుండ వగుదు
తే. [1]పరమవరదరహస్యానుభావపూజ్య, మానమూర్తి యనుస్మృతి దీనిజపము [గు.
బుద్ధిఁ బెనుచు దుఃఖంబులఁ బోవఁద్రోచు, బంధములఁబాపునిత్యశుభంబు నొసఁ
క. అని భీష్ముం డుపదేశిం, చిన విని యానందభరితచిత్తుం డై పాం
డుసృపాత్మజు డప్పుణ్యా, త్మునకుం బ్రణమిల్లె వినయమునఁ దను వొప్పన్. 259
వ. ఇట్లుప్రణామంబు నేసి యాధరణీవరుండు గురుపితామహుతో మోక్షమార్గబో
ధనప్రపంచం బుపదేశింపవే యని యడిగిన నతండు వార్ష్ణేయాధ్యాత్మం బను
నితిహాసంబు గల తాతంత్రంబు నీయడిగినది యై యుండు నని పలికి వినుము
వార్ష్ణేయనామధేయుం డగువాఁడు. 260

భీష్ముఁడు ధర్మజున కధ్యాత్మవిద్యాప్రకారం బెఱిఁగించుట.

క. మానితమునియొకఁడు సుఖా, సీనుం డై యున్న నతనిశిష్యుఁడు వినయం
బూని నిలిచి మోక్షము తెరు, వానతి యీవే దయామయా నా కనుచున్. 261

---

1 పరమధర్మరహస్యానుభావ.

వ. పాదములకుం బ్రణమిల్లినఁ బ్రబోధమహితాత్ముం డగు నమ్మహాత్ముండు. 262
ఆ. భక్తి గలవు నాకుఁ బ్రజ్ఞానఘనుఁడ వ, ట్లగుట నీవు యోగ్యుఁడవు కుమార
సదుపదేశమునకు సమవధానుండ వై, వినుము నాదువాక్యవృత్తి తెఱఁగు.
వ. అని పలికి యి ట్లనియె. 264
తే. కాలచక్రంబు నిరవధికంబు దీని
సర్గములుఁ బ్రళయంబులుఁ జనుచు నుండుఁ
బ్రళయమునఁ బరమాత్ముండు ప్రకృతిఁ బొంది
యఖిలమును సృజియించుఁ గల్పాదియందు. 265
తే. భూతజాలంబుతో మునిగిపుంగవులును
దోఁచి మును ప్రళయంబునఁ దోఁ పడంగి
చనినసర్వవేదంబులు శాస్త్రములును
బడసి రద్దేవుదివ్యానుభావమునను. 266
క. న్యాయాద్యనేకతంత్రము, లాయంచితమతు లొనర్చి యఖిలజనానుఁ
ష్ఠేయాచారములుఁ బరి,జ్ఞేయములుగ విశదభంగిఁ జేసిరి పుత్రా. 267
క. అవి వినఁగ నెఱుఁగఁ జేయను, నవ్వుఁ బరమబ్రహ్మబోధ ముమరులకు ముని
ప్రవరులకును దుర్లభ మ,య్యవగతము జనార్దనునక యలవడి యుండున్. 268
ఆ. సకలదుఃఖభేషజం బగునత్తెరు, వప్పురాణపురుషు నగ్గలంపుఁ
గరుణ నతనివలనఁ గనిరి మునీంద్రులు, గ్రమముతోడ నర్హాగమ్య మయ్యె.
క. చైతన్యశక్తిఁ బురుషస, మేతత్వవిశేషమున వహించుఁ బ్రకృతి త
జ్జాతయగును బుద్ధి తదు,ద్భూత మహంకార మదియుఁ బొరయుం జిత్తున్.270
క. కలిగె వినుఁ మహంకారము, వలన నభము దానఁజేసి వాయువు గ్రమసం
కలితజననములఁ దేజము, జలము నిలయుఁ దత్తదాత్తజన్యత్వమునన్. 271
వ. బుద్ధికి మహత్తనుతత్త్వనిర్దేశంబునుం గలిగి యుండు. 272
క. వికృతులు మహదాదికస, ప్తక ముభయవిధేంద్రియములు పదియు విషయపం
చకమును మనసును గూడఁగ, వికారషోడశక మిది వివేకాభ్యర్థి. 273
క. ఈసర్వము దేహాత్మ,భాసిత మిది దేహి యైన పరమాత్మునివి
న్యాసమునకుఁ గా నొదవి యు,పాసించుం గరుణరూపమై యాకర్తన్. 274
తే. పుత్ర వినుము నవద్వారపుణ్యపురము, నం దచింత్యసంవ్యాపకుఁడై శయించు
నీసమస్తభావంబుల నెనసి యట్లు, లగుటఁ బురుషుండు నాఁ జను నవ్విభుండు.
క. అమరుం డవ్యయుఁ డజరుం, డమేయుఁ డమలస్వభావుఁ డప్పురుషుఁడు దే
హామున మహీజమునం దన,ల మున్నగతి నుండు మథనలక్ష్యం డగుచున్.
ఆ. వినుము యోగమథనమునఁ దోఁచు నత్తేజ, మది ప్రబోధసాంద్ర మఖిలభూత
గణసమాశ్రయంబు గావున శ్రవణద,ర్శనముఖక్రియాకరంబు దాన. 277

క. భూతము లవ్యక్తంబున, జాతము లగు నంద పెరుఁగు సమయుఁ దదీయ
స్థితత్వమునన పురుషుం, డేతద్విధసాక్షితాసమిద్ధుఁడు వత్సా. 278

భీష్ముఁడు ధర్మజునకుఁ గాలచక్రప్రభావం బెఱిఁగించుట.

ఆ. వ్యక్తసప్తధార మవ్యక్తనాభంబు, షోడశకవికార సుపరిమండ
లంబు ధ్రువ మధిష్ఠితం బాత్మచేతఁ జ, క్రంబు దిరుగుచుండుఁ గాలవశత. 279

క. ఈచక్రంబున సకలచ, రాచరమయ మైనలోక మవశానిష్ఠా
గోచరమై చరియించుట, సూచికొనక వలయుఁ దత్త్వశోధనదృష్టిన్. 280

తే. పొందుసత్త్వరజస్తమంబులు విశుద్ధు,నంతరాత్ముఁ బొంసువ్రాతమనిలుఁ జెందు
నట్లు సద్వివేకమునఁ దదంతరంబు, బుధుఁడుగాంచి యగ్గుణములఁబొరయకుండు

క. వేదాంతవిదుఁడు దుర్లభుఁ, డాదరము ప్రవృత్తిలక్షణాన్విత మగుధ
ర్మోదయమంద కలుగు నది, లే దరయ నివృత్తిసౌఖ్యలీనత్వమునన్. 282

క. ఆర్యులుఁ బ్రవృత్తిలక్షణ, కార్యంబులచేతఁ జేసి గ్రాహ్యము నగుత
ద్ధుర్యత్వమందు విడువ ర, నార్యము లగుమదనమదభయక్రోధాదుల్. 283

తే. వినుము దేహాభిమానికి వీనినెల్లఁ, దొఱఁగ దొరకొన దెంతశాంతునకునైనఁ
గాన యేమిట దేహాభిమాన మెడలు, నట్టిచూ పభ్యసించు వేదాంతవిదుఁడు.

ఆ. అడవి సొచ్చి యంతకంతకు నవులకు, నతికుతూహలమున నరిగి యరిగి
చూచుచుండునట్లు సూవె సంసారకా,ననమునందుఁ దిరుగుజనుల నడపు. 285

క. విను తెవు లుడుపఁగ భేషజ,మునకుం దలకొనినచందమున మది సత్యం
బును శౌచము శమమునుదమ,మును నెలకొలుపంగవలయు మోహచ్యుతికిన్.

తే. భూమి మొదలుగఁ గలభూతములకు నింద్రి
యముల కన్నింటికిని సత్త్వమూది యైన
గుణములకు నెల్ల జగములకును దదీశ్వ
రునకు నరయ నహంకార మునికిపట్టు. 287

తే. స్మృతియు సంప్రీతియును బ్రసన్నతయు మఱియు
[1]నీదృశములును సత్త్వగుణోదితములు
రాగలోభరోషాదులు రాజసములు
దర్పశోకప్రముఖములు తామసములు. 288

క. జ్ఞానమునకు నగ్గుణసం,తానం బడ్డంబు గాన తత్ప్రీతిహతిన్
పూని మును సాత్త్వికమునను, మానస[2]మాన్వంగవలయు మహనీయధృతిన్.

క. విను సాత్త్వికములు మది నెల,కొని రాజసతామసములకును వినతత్వం
బొనరించుఁ బదంపడి స,త్త్వనిరూఢత బోధసంపదకు హేతు వగున్. 290

తే. క్రియలహంకారమునఁగల్గుఁ గ్రియలవలన, దేహసంబంధ మెడలకతిరుగవలయు

---

1 నీదృశములను 1 మనుపంగ.

జన్మపర్యాయములయందు జన్మ మనఁగ, మిళితనవశుక్లశోణితకలితవృత్తి. 291

ఆ. మూత్రమునఁబురీషమున నూనుచును గర్భ,మునఁ బ్రవర్ధనమ్మునఁ బొంది వెడలి
సంతతానుబంధసంసారదుఃఖని,ర్మగ్నుఁ డగుచు నుండు మానవుండు. 292

క. ఇంతకు మూలము దృష్టా,తంతులతయ వత్స వినుము దానికి నడరం
గాంతాజనంబు దొలుప్రాఁ,కింత యెఱిఁగి తృష్ణ దొఱఁగు టిచ్చు వినుక్తిన్. 294

క. జ్ఞానాజ్ఞానంబులకుం, దాన యుపాశ్రయము బుద్ధి తత్త్వాహంకా
రానూనలక్షణాఢ్యం, బైనయెఱుక దాని జీవుఁ డని చెప్పు శ్రుతుల్. 294

ఆ. అతఁడు కాలకలిత మైనకర్మమున సం,సారవర్తనంబు సలుపు చుండు
స్వప్నసంప్రవృత్తి సలిపెడునరుమాడ్కి, నింద్రియములతోడ నెనయ బెరసి.

క. రాగపరిలిప్తమానస,యోగంబున నింద్రియంబు లుల్లసితము లై
భోగు లగుట యుడిపిన నప,రాగతసంసారదుర్వికారము సేయున్. 296

క. పురుషు లఖిలభూతములను, బురుషులలో భూమిసురులు భూమిసురులయం
దరయంగ మంత్రవేదులు, వరు లధికులు బోధయుతులు వారలకంటెన్. 297

క. జ్ఞానంబు దృష్టి నరునకుఁ, గాన నయనహీను నడపుకరణి యగుటఁ బ్ర
జ్ఞానవిహీనునినడవడి, దీని నెఱుఁగ వలయు నెఱుక దెచ్చికొనంగన్. 298

క. క్షమయును సత్యంబును శౌ,చమును సుధర్మములు బ్రహ్మచర్యం బత్యు
త్తమధర్మము వానికిఁ జి,త్తము నలవఱుపంగవలయు ధైర్యముపేర్మిన్. 299

క. పరిహాసము భాషణమును, నిరీక్షణములోను గాఁగ నింద్యంబులు సుం
దరులయెడ దీని [1]కేమని, చొరఁ దగ దల్లిన మనసు సొత్తురు సుదతుల్. 300

క. విను మాంసాస్థిమయం బని, వనితాంగము సద్వివేకవైభవమునఁ గాం
చిన నందు మది దగుల దా, పనికిని నాడీవిశుద్ధి ప్రాపగుఁ బుత్రా. 301

క. శారీరస్థితికిఁ బ్రథమ, కారణ మైయుండు నాడికాదశకము సం
చారిక లగు నింద్రియముల, కారయ నాడికలు మఱియు నై దమలమతీ.302

తే. స్థూలభంగులు పదియును సూక్ష్మభంగు
లైదు నివి వీనికంటె నత్యంతసూక్ష్మ
భంగి హృదయంబు నడుముగాఁ బరఁగి యున్న
నాడి యది సర్వగత యగుఁ జూడఁ జూడ. 303

క. ఆచూపు మరిగి చిత్తం, బేచవికిం [2]బోదు పోయె నేని మరలుపఁ
గోచర మగు వెలిచవులం, బాచిన లోచవిన నిలిచి పరమాత్మఁ గనున్. 304

క. ఆవిధము శుక్లగతి గను, భావమునకుఁ గాని పట్టు వడదు వినుము శు
క్లావేశము సంకల్పజ, మావాసము శుక్లమునకు నఖిలాంగకముల్. 305

---

1 కేమటి. 2 బొరదు చూచ్చెనేని.

క. అరయఁగ సంస్పర్శమునన, తిరుగుడువడు శుక్లమనుట తెఱఁగే సంక
[1]ల్పరతిం గలదే చోఁకెడఁ, జరింప కుండంగ వలయు సంకల్పంబుల్. 306

తే. అత్రిముని యింద్రదైవత్య మని, జనులకుఁ
దెలిపె నది కారణముగ నింద్రియ మనంగఁ
బరఁగుఁ జూవె నృబీజంబు పరమ మెల్ల
ధాతువుల కది వినుఁ పుత్ర దానివిధము. 307

ఆ. శుక్లమునకు మనసు సూక్ష్మరూపము మనో, బలము నిల్వరింపఁ బక్వబుద్ధి
యోపుఁ దరుణవృద్ధు లోప రజ్ఞానదౌ, ర్బల్యమూఢవికలభావు లగుట. 308

క. కావున శుక్లస్థితికిం, గావించినయట్టిపుణ్యకర్మము లగుస
త్సేవితయమనియమాదుల, [2]త్రోవసారఁగవలయు విషయదూరాత్మకుఁడై 309

క. అరయఁగ విషయము లెంతయు, దురంతములు వానియందుఁ దొడరినఁ జేటుం
బొరయుదురు దొడర కున్నం, బరమపదవి యమ్మహానుభావులకు నగున్. 310

క. జననము జరయును మరణం, బును మొదలుగఁ గలుగుదుఃఖములు లోకమునం
గనుఁగొని బుధుండు మోక్షం, బున కుద్యోగించు నియతిఁ బూతహృదయుఁడై.

తే. వాఙ్మనఃకాయములు శౌచవంతములుగఁ, జేసికొని యనహంకారశీలశాంత
బుద్ధియై నిరపేక్షతఁ బొంది యఖిల, భూతదయ గల్గి మెలఁగంగ బోధ మొందు. 313

క. మనసును వాక్కును గాయం, బు నియంత్రితములుగఁ జేసి పొందుదురు ధనం
బునకై మ్రుచ్చులు దానిం, గనుఁగొనఁగా వలదె మోక్షకాంక్షికి వత్సా. 314

ఆ. బుద్ధిఁగొని మనంబు వో నీక నిలిపి [3]మ, నోభియుక్తి నింద్రియముల నాఁగి
విషయసమితి వెడల విడిచిన వానికి, ననిమిషులు ప్రసన్ను లగుదు రనఘ. 315

క. వినుఁ దేవతాప్రసాదం, బున నిర్మలయోగతంత్రములు పనుపడున
య్యనువున నిశ్చలమతి ని, ల్చునదీ శిథిలాన్నపానసుఖతృష్ణుండై. 316

క. శాకకణమూలఫలపి, ణ్యాకాదుల భిక్షు వైనయన్నంబున ని
శ్శోకత నాఁకలి వుచ్చుచు, లోకాలోకంబున నచలుఁడు గావలయున్. 317

క. జ్ఞానము యింధనముగ వి, జ్ఞానాగ్నిం బ్రబలఁ జేయ జరయు మరణముల్
నానావిధదుఃఖంబులు, లేనియమృత మక్షరంబు లెయ్యెన్ తోఁచున్. 318

క. వినుఁ నిద్రాదోషంబున, గనుకలల రజస్తమోవికారంబులచే
మనసు దిరుగఁబడఁగా గఱి, చినవి మఱచి యపుడ దుష్టశీలుండ యగున్. 319

వ. అది యోగి కొప్పదు గావున.

క. వినుతజ్ఞానాభ్యాసం, బున సమధికజాగరత్వముం బడసి సకృ
జ్జనితం బగునిద్రాభర, మునఁ బొందును యోగి యదియుఁ బోఁద్రోచుఁ దుదిన్. 321

వ. అని వెండియు.

---

1 ల్పరతి గలదె సోకెడలం 2 త్రోరనువలయు. 3 మ, నముసక్తి.

భీష్ముఁడు ధర్మజునకు స్వప్నాద్యవస్థలతెఱం గెఱిఁగించుట.

క. విలయం బింద్రియములకుం, గలుగఁగ విషయానుభవము గలిగినభంగిన్
మెలఁగును స్వప్నంబునమెయి, గలయట్టుల దేహిభావగతి [1]యెయ్యదియో.

క. అని యి ట్లాలయవితర్కం,బునెడ హృషీకేశుఁ డైనపురుషోత్తముద
ర్శనమును గ్రమమున నెఱిఁగిన, మునివర్గము శిష్యవర్గముఁ బోధించున్. 323

క. [2]క్రమమున నింద్రియములు లీ,నము లగునది నిద్ర కల యనం దత్సంస్కా
రము మిథ్యావిషయప్రా,ప్త మగుట యప్పుడును దేహి దా సాక్షి యగున్.

తే. అనిలముఖదోషములను సత్త్వాదిగుణవి
కారముల జాగరంబునఁ గలుగునట్టి
తోఁపు బెరయంగఁ గల యయి తోఁచు నది శు
భాశుభములకు సూచక మనియుఁ గలదు. 325

క. స్వాపావస్థం బ్రకృతి క,దీపిత వాటిల్లునపుడుఁ దెలి వెడలక తా
దీపించుఁ బురుషుఁ డిమ్మెయి, చూపు ప్రబోధంబుపరమ[3]సూక్ష్మత పుత్రా. 326

తే. తెలియ మేల్కాని యుండుట గలలునిద్ర, యనునవస్థాత్రయంబును నవులఁబెట్టుఁ
జాలు [4]విజ్ఞాన నిర్మలసత్యబోధ, రూపనిర్భరానందస్వరూపుఁ డనఘు. 327

తే. వ్యక్త మవ్యక్తమును రెండు నవగతములు
గాక మోక్షంబుమార్గంబు గాన రాదు
వ్యక్త మది మృత్యు మవ్యక్త మమృత మనియె
నతులవిజ్ఞానఘనుఁడు నారాయణుండు. 328

క. అనఘూ వినుమవ్యక్తం, బనునది త్రైలోక్యమునకు నాధారము దా
ని నివృత్తిలక్షణం బగు, ననుపమధర్మ మని చాటు నాగమఘనితుల్. 329

తే. వినుము బ్రహ్మోదితంబు ప్రవృత్తిధర్మ, మది గతాగతవ్యాప్తుల నావహించు
బ్రహ్మమండ్రు నివృత్తిధర్మంబునమ్మ,హాశ్రయము మోక్షదం బను నాగమములు.

క. కట్టినచీరయునుం బై, బెట్టినచీరయును మాఱి బిగి యూరంగాఁ
జుట్టినచీరయుఁ బోలెను, నెట్టన పొడివినది దేహిని గుణత్రయమున్. 331

క. విను సత్త్వరజస్తమముల, పెనఁకువ కపుల వెలుఁగొందు పెంపు గలుగుతు
ర్యనిరంజనతత్త్వము పర, మనఘూ యది భావనీయ మను వేదంబుల్. 332

క. వాకును మనసును గాయము, నేకాయనవృత్తిశౌచ మెడలనితపముం
జేకొనునది యది బోధ, శ్రీకి ఘృతంబునకు వెన్న క్రియ జనక మగున్. 333

తే. బ్రహ్మచర్య మహింసనాఁబరఁగుపరమ,ధర్మములు రెండునువ్వాయు త్తమతపంబు
దానిఁ గలవాఁడు నిర్మలజ్ఞానయోగ,వంతుఁ డై చూడ నేర్చు సర్వంబు ననఘు.

క. ఆతతసంసారము తృ,ష్ణాతంతుసూత్రబంధనంబున దృఢ మై

---

1 యెట్టిదియో. 2 క్రమమున. 3 సూత్రత పుత్రా. 4 విజ్ఞాని నిర్మల.

చేతస్సంగతిఁ బాయమి, కాతెఱుఁగుతపంబు సుత్ర యాషధము సుమీ. 335
క. వికసితతృష్ణాలతికకు, నకుటిల మగుతపము దాత్ర మై నఱకంగా
వికృతులఁ బ్రకృతిని బురుషుని, నకలంకజ్ఞానదృష్టి నవలోకించున్. 336
క. అని యమ్ముని పలుదెఱఁగులఁ, దను బోధించినఁ గృతార్థతం బొందెఁ దపో
ధనుఁ డాశిష్యుఁడు నీవును, గనికొను మేతద్వచోనికాయార్థంబుల్. 337
తే. అనిన విని ప్రీతుఁ డై పాండవాగ్రజన్ముఁ, డాపగాసూనుతో మిథిలాధినాథుఁ
డైనజనకుండు మోక్షంబుననఘుయేమి, కృత్యమునఁగాంచె నది యెటేంగింపుమను
వ. అతం డతని కిట్లనియెఁ దత్సంబంధి యైనయితిహాసంబు సెప్పెద. [డు.
క. విను మాచార్యులు నూర్వురు, జనకనృపాలునకు వారు సతతంబును న
జ్జనపతి వినిపింతురు త, త్త్వనిరూపకశాస్త్రములు పృథగ్విధములుగన్. 340
క. ఏవాఁ డెమ్మెయిఁ జెప్పిన, నానసుధాధిపుఁడు దాని ననుమోదించున్
భావము సంతోషశ్రీ, భావిత మగు చుండఁ గురునృపాలప్రవరా. 341
వ. అట్టియెడఁ దత్త్వజ్ఞానఘనుండును నిర్ద్వంద్వుండును సంశయరహితుండును
నగు పంచశిఖుం డనుమునివరుండు మహిం దిరుగు చుండి మిథిలకుం జనుదెంచె
నతండు కపిలాభిధాన యగుగురుకుటుంబినిచన్ను గుడిచి పెరిఁగినవాఁ డగుటం
గాపిలేయుండు ననంబరఁగు నమ్మహాత్ముండు హేతుమదాఖ్యవిశేషంబుల
నయాచార్యులనూర్వుర నియుక్తుర్వీపతిసన్నిధిన నిరుత్తరులం జేసిన నాతండతని
విశేషజ్ఞతయెఱింగి వారలవిడిచి తన్నుం బ్రబోధించుటకై ప్రార్థించి యతనికిం
బ్రణతుండైన నమ్మానసీయుం డనూనదయాయత్తచిత్తుండు గావున నాభూవల్ల
భునకు మోక్షోపాధిబోధప్రదంబు లగువాక్యంబు లిట్లని యుపదేశించె. 342

పంచశిఖుం డనువిప్రుండు జనకునకుఁ దత్త్వోపదేశంబు సేయుట.

ఆ. వినుమవిద్య గామమునకుఁ గామము గర్మ,మునకుఁ బుట్టుఁ బట్టు లనఘ యింత
వట్టుఁ గారణముగ వచ్చుఁ బునర్జన్మ, మంద్ర తత్త్వవేదు లైనమునులు 343
ఆ. [1]ఒలసి లోభమోహాములు దోషసంనేవ,నం బొనర్వఁగా ఘనత్వగాఢ
యగునవిద్య భూమియై బహుకర్మబీ,జముల కంకురాదిశక్తి లొసఁగు. 344
క. ప్రియములు నప్రియములును హ్లా
[2]దయనును జిక్కువడఁ దివ్వఁ దత్తదనేక
క్రియలకుఁ జొచ్చు నరుఁడు మేఁ
వ్రయ మగు బొఱుఁగఁడు వితతజరావ్యాధులచేన్. 345
క. ధనములు బంధులు భోగము, లనియెడునస్థిరము లెల్ల నాత్మ కెరవు సే
సిన శాంతి యలవడును మన,మున శాంతిశ్రీసమృద్ధి మోక్షము నిచ్చున్. 346
వ. అనిన విని జనకజనవల్లభుం డమ్మునివల్లభునితోడ. 347

---

1 ఎలసి. 2 దయమునఁ...త్రిప్పఁ...వ్యయ...జరాదివ్యథలన్; జరాదివ్యాధిన్.

క. కేవలవైరాగ్యము మో,క్షావహ మగునేని యట్టు లైన విరక్తి
భావమున నరుఁడు దాల్చెడిఁ, బో వాఁ డవ్యయపదంబుఁ బొందునె యనుడున్.
వ. అవ్విప్రవరుం డతని కిట్లనియె. 349
క. విను నృప హర్షంబు ప్రియం, బనూనసుఖయుక్తి నిర్భరానందము శాం
తినిరూఢి యనఁగ మనమునఁ, బనుగొనునవి సాత్త్వికాఖ్యభావంబు లగున్. 350
క. పరితాప మనభితోషము, నశేశ్వరా శోచనము జనవ్యాపారా
దర మల్పమ యనియెడునివి, యరయంగా రాజసంబు లగుభావంబుల్. 351
క. తలఁపులు గ్రందుగఁబొడముట,గల గను మేమఱుట భ్రమము గదురుటజాడ్యం
బలసత యనునీభావం,బులు దామసకోటి యండ్రు బుధులు నరేంద్రా. 352
క. కారణము గలిగియును ని,ష్కారణకలితంబు లయ్య జనియించు ధరి
త్రీరమణ మూఁడుదెఱఁగులు, నారయ నివి యస్థిరంబు లై తిరుగఁబడున్. 353
చ. జనవర సౌఖ్యముం బొరసి సాత్త్వికభావసముద్గమంబు సు
మ్మనియును దుఃఖముల్ గదిరినప్పుడు రాజసభావభంగి సు
మ్మనియు జడత్వసంగసమయంబునఁ దామసభావవృత్తి సు
మ్మనియును ద్రోచి వానఁ బడ కాత్మరతిన్ నిలుపిచ్చు మోక్షమున్. 354
వ. ఇవ్వైరవునకు వైరాగ్యంబు మూలం బని చెప్పి వెండియు. 355
తే. వినుమసత్త్వాదిగుణములననఘయాత్మ,తత్త్వమునలీనములఁజేయఁదన్మయత్వ
దర్శనము దాన నవి మహోదధి నడంగు, నేఱులట్టుల రూపఱు వేఱులేక. 356
తే. నరుఁడుసుఖదుఃఖములవెంటఁబొరయనీక,మలఁచియాత్మునిఁజేర్చిన మానసంబు
లీన మగు నంద జలములలోన నిడిన, లవణకణముచందమ్మున నవనినాథ. 357
క. తోలు దిగవిడిచి నాగము, లీలఁ బొలుచుమాడ్కిఁ గర్మలేపముఁ దనతోఁ
గీలుకొన నీక వెలుఁగు ని,రాలంబనబోధఘనుఁడు రాజవరేణ్యా. 358
వ. అని బోధించె నిట్లు పంచశిఖునిచేత బోధితుం డై కాదె జనకుండు దనపురం
బైన మిథిల గాలునప్పుడు దుఃఖంబులం బొరయమిం జేసి తన కేమియుంగాల
దని పలికెం గాంతేయాగ్రజా యాకర్ణింపుము. 359
క. అమలం బగునీయితిహా,సము భక్తిఁ బఠించినం బ్రశాంతి యొలసి దుఃఖ
ములం దొఱఁగి మనుష్యుం,డమృతత్వావాప్తిహేతుఁ డై వెలుఁగొందున్.
వ. అనిన విని ధర్మతనయుండు దేవవ్రతుతో నెట్టివాఁడు సుఖియును మంగళవం
తుండును నిర్భయుండును నై వర్తించు నని యడిగిన నప్పుడమితేని కప్పురుష
వరుం డిట్లను దమసంపన్ను నకు నీచెప్పినచందంబు గలుగు నాకర్ణింపును. 361
తే. సర్వవర్ణాశ్రమములకు శమను దమముఁ, గలిగి యునికి విశిష్టప్రకార మగుట
బ్రాహ్మణునకు విశేషించి రాజవర్య, దమసమాహితవృత్తి పెద్దయును వలయు.
వ. దమంబు సద్గుణంబులరాశి యవి యెయ్యవి యంచేని. 363

సీ. శౌచ మక్రోధంబు సంతోష మార్జవ మనసూయ విగతదైన్యత్వపృత్తి
యప్రమాదంబు దురభిమానరాహిత్య మతివాదవర్జన మఖిలభూత
దయ గురుపూ·జ నిందాస్తుతిప్రవణతాత్యాగం బపైశునత్వంబు సాధు
జనసంగమం బమృషాభాషణంబు నిస్స్పృహత యహింస సుశీలభావ
తే. మింద్రియగ్రామజయ మివి యెల్ల దమము
నాకృతులు వీనిఁ గలపుణ్యుఁ డభయుఁ డైహి
కాముల వలనను నాముష్మికాముల వలన
శాంతిమంగళనిధి బోధసామ్యమూ ర్తి. 364

వ. అనినం బితామహునితోఁ బాండవేయాగ్రజుండు వ్రతస్థు లొక్కొక్క యెడ భోజనంబులు సేయుదురు వారలకు వ్రతహాని లే కుండునే యని యడిగిన నతనితో నతండు. 365

తే. వినుము విప్రకామార్థభోజనము లోను, గాఁగఁ గలుగు వేదోక్తప్రకారభోజ
నములు వ్రతహానిసేయవు నరవరేణ్య, యని నిరూపించిపలికియిట్లనియె మతీయు.

వ. సదోపవాసియు సదాబ్రహ్మచారియు నమాంసభోజియువిభుసాశనుండునునమృ
తాశియు నస్వప్నుండునుం గావలయుఁ దత్స్వరూపంబు లెట్టి వంటేని. 367

సీ. ఇరుప్రొద్దు గుడుచుచు నెడనెడఁ గుడువక యుండునాతండు సదోపవాసి
ఋతుకాలమున నాత్మసతియంద రతి సల్పు భవ్యశీలుఁడు సదాబ్రహ్మచారి
దేవపిత్రతిథిపూ·జావిధులం దిడి మతి నంజుపురుషుఁ డమాంసభోజి
దనయట్లు పం క్తివారును భుజింప భుజించు నంచితాత్ముఁడు విభుసాశనుండు
తే. భృత్యవర్గంబు గుడిచినపిదపఁగుడుచు, నాతఁ డమృతాశి దివసంబునందునిదుర
వోనిపుణ్యుఁడస్వప్నుఁడిప్పాలము లగుమ, హాధికవ్రతములు దేహబాధకములు.

ఇంద్రప్రహ్లాదసంవాదప్రకారము.

వ. అనిన విని కాంతేయాగ్రజుండు శాంతనవునితోడఁ గర్మంబులు సంస్కార యోగంబున శుభాశుభంబులం బురుషుం బొందించు వానికిం గర్త యప్పురుషుండ యగుట గాకుండుట నిశ్చయింప రా కుండు నా కేర్పడం జెప్పవేయనుట యు నప్పుణ్యుండక్కురవరేణ్యున కిట్లను నింద్రప్రహ్లాదసంవాదసమాకర్ణనంబున నవిదేటపడునాకర్ణింపుము సత్త్వస్థుండును సంయమనిరతుండును ననహంకారుండును నమర్షక్రోధదూరుండును దుల్యనిందాస్తుతియును సమలోష్టకాంచనుండును నారాయణధ్యానపరాయణుండును నగు ప్రహ్లాదుం డొక్కయెడ నొక్కరుండ యాసీనుం డై యుండ నింద్రుం డతనియంతరంగం బారయ వేఁడి చేరంబోయి. 369

క. సంపద లేమికి మది శో, కింపవు శత్రువులచేతికిని లో నగు టూ
హింపవు నిను నూర కునికి, పెం పని పాటించె దిట్టిబేలవు గదవే. 370

---

1 నీకూరకునికి...దిట్టిబేలయుఁ గలఁడే, దిట్టిబేలవుఁ గలవే.

వ. అనిన విని హిరణ్యకశిపునందనుం డప్పురందరున కి ట్లనియె. 371

ఆ. కలిమి లేమి యనఁగఁ గల వొకరెం డవి, యత్న గౌరవము వియత్న తయును
గలుగ వచ్చుననుట గాదది సూ బేల,తనము వినుము తెలియ ననిమిషేంద్ర.

క. తేరక యుండఁగ జేరుం, దేరంగాఁ బొలియు విధియధీనంబులు గా
కారయ విత్తంబులు పురు,షారంభాయత్తములె మహాబుద్ధినిధీ. 373

క. [1]శత్రుజనులు చెఱుచుటయును, మిత్రులు బ్రతికించుటయును మిన్నక యాప
త్పాత్రతయును సంపదయు వి,ధాత్రుఁడు సంధించుఁజూవె తఱితోఁ బురుషున్.

ఆ. భావములు నిజస్వభావంబునన తోఁచు, నడఁగు నట్లు గాన యస్థిరతకు
నెలవు లని యెఱుంగ నేర్చినభావంబు, లందుఁ దగులు నెట్లు డెంద మనఘ.

ఆ. ఏను గర్త ననుట యెఱుఁగమి దాఁ గర్త, యేని నేమిఫలము నెడల కుండ
నఖిలకర్మములును నాచరించుచు నున్న,వాఁడె కాన కర్త గాఁడు దాను. 376

వ. అని పలికి వెండియు. 377

క. అనఘా విధివిహితంబుం, దనచేతఁగఁ దలఁప ఫలను దగులు నహంకా
రనిరూఢున కనహం,కారున కది లేమి ఫలయుక్తిఁ ద్రోవంజాలున్. 378

క. విను [2]విధికృత్యము లూరక, కనుఁగొనుచును సిద్ధసిద్ధికల్పితసుఖదుగ
ఖనిరూఢిఁ బొందకుండఁగ, మనముం దొలఁగించువెరవు మహనీయ మగున్.

క. కావున భూతానిత్యత, భావించుట యెపుడుఁ గలిగి బంధచ్ఛేద
ప్రావీణ్యము సంపరితో,షావహముగ నున్న వాఁడ నమరప్రవరా. 380

క. దాంతుఁడుఁ బ్రజ్ఞావంతుఁడు, శాంతుఁడు నగువానిమానసం బాయాస
శ్రాంతముగా దెమ్మెయి ని,శ్చింతుఁడ నై యుండుదును విశిష్టవిచారా. 381

క. అనవుడు ననిమిషపతి యే, యనువున నీశాంతి నీకు నగపడియె మహా
జనపూజ్య చెప్పవే నా, కని యడిగిన నిట్టులనియె నతఁ డాతనితోన్. 382

తే. ఆర్జవంబు ప్రసన్నత [3]యాత్మవత్త్వ, మప్రమాదంబు వృద్ధసేవాభినిరతి
మేలు సేయుఁ బ్రజ్ఞాశాంతిశాలి యగుట, కాలపాకంబుతోఁ దాన కలుగు ననఘ.

క. అనిన విని విస్మయము నె,మ్మనమునఁ దళుకొత్తఁగా నమరపతి యభివం
దన మొనరించి పొగడుచుం, జనియె నిజావాసమునకు జగతీనాథా. 384

వ. అని చెప్పిన విని యప్పాండవాగ్రజుండు భూపాలునకు లక్ష్మీభ్రంశం బేమిటఁ
గలుగు ననుటయు నయ్యాపగానందనుం డతని కి ట్లనియె. 385

తే. వాసవునకును బలికి సంవాద మనఘ, కలిగె నయ్యితిహాసంబు గర్ణగోచ
రంబుసేయుము నీ దగు ప్రశ్నమునకు, నుత్తరం బది సెప్పెదఁ జిత్తమలర.

సీ. ఇంద్రుఁ డబ్బుజుకడ కేతెంచి వినతుఁ డై బలి మహాసంపద వెలుఁగుచుండె.

---

1 శత్రుజనులఁ జెఱు...మిత్రుల...తాత్రత సంపద యనఁగ వి, ధాత్రాజ్ఞం గలుగుఁ జూవె తఱిఁ బురుషనకున్. 2 విధికృతంబు. 3 యాత్మతత్త్వ.

నతని నిప్పుడు గాన మాతఁ డెచోఁ చెన్న వాఁడొకో యనుడు నవ్వారిజాస
నుండు నీతలఁ బొప్ప కుండుట యెఱిఁగితి నైనను జెప్పెద ననృతవాది
గా కుండుమీ యుష్ట్ర ఖరగోహయంబులయందులో నొక్కటిచంద మొంది
తే. యడఁగి యున్నాఁడు వధియించు టనుచితంబు
వాని నని పల్కి నటు సేయువాఁడఁ గాను
[1]మాట వెట్టుదుఁ గన్నచో మాననీయ
వాక్య యని వీడుకొనియె నవ్వాసవుండు. 387

వ. వీడ్కొని చని జగతిం జరియించి యొక్కచోట ఖరరూపంబున సంప్రీతుండయి
యున్న యబ్బలిం గని బలారాతి యిట్లనియె. 388

ఇంద్రబలిచక్రవర్తి సంవాదప్రకారంబు.

క. ఏనుఁగులు [2]సుట్టిరాఁ జే, రేనుఁగుపై మణిమయంపు టెల్లులు మెఱయం
గా నీవే తెంతువు మనుఁ, గానికిఁ గొన వప్పు డిపుడు గాడిదవై తే. 389

క. కనకమయయూప మొప్పఁగ, ననూనవిభవమున నీవు యాగం బొనరిం
చినయొప్పును నిప్పటినీ, యునికియునుం జూచి నాకు నుమ్మల మయ్యెన్. 390

ఆ. ఉముక దినుచు నిట్టులుండి నీతొల్లింటి, లీలఁ దలఁచి యుమ్మలింతో లేదో
యున్న రూపు సెప్ప వన్న గార్దభరూప, ధారణై కనిపుణ దానవేంద్ర. 391

సీ. అన విని బలిదేవతాధీశుతో నీకు నావిభవంబు గానంగ రాదు
గుప్త మై యున్నది గుహయందు నాకిచ్చు పుట్టిన నిప్పుడ పొలిచి తోఁచు
నది యటు లుండె నీ వధికుండ వల్పుల యెదుర రజ్జులు వల్క కేటి పెంపు
పొమ్ము దుశ్శ్వపన నీ పోయెడు తెరు వన్న నాతండు నవ్వుచు నతనిఁ జూచి
ఆ. మున్ను పలికినట్ల [3]కనొట లేక ప,ల్కుటయు నతఁడు భూతకోటి మంచు
వోలెఁ దోఁచు విరియు బుద్ధిమంతులు దాని, కిచ్చ వగవ రింత యెఱుఁగవెట్లు. 393

వ. అని వెండియు విరోచననందనుండు. 394

క. పొరి నర్థంబు ననర్థము, మరణము జీవితము సుఖసమాగమమును దు
స్తరదుఃఖసంగమంబును, దొరకొనునే నెపుడు సమతతోడన నిలుతున్.

చ. బలమును నొప్పు బుద్ధియును బ్రౌఢతయుం గలవార లేనివా
ర లనక యొక్కభంగిఁ దతి రాకయ చూచి హరించు చుండు వి
చ్చలవిడిఁ గాలుఁ డట్లగుట సారమతిం గని యున్నవాఁడ ను
మ్మలికయు సుబ్బ నాదుమది మందున కైనను లేదు వాసవా. 395

ఉ. గాడిదరూపు దాల్చి యుమకల్ దినుచుండఁగఁ జూచి యుల్లసం
బొడెదు శక్ర శాంతిసమయం బగుటఁ విను మింకఁ గొన్ని నీ
వాడిన నాదుచిత్తమున నల్క యొకింతయుఁ బుట్ట దిట్లు నీ

---

1 మాటు వెట్టుదు. 2 సుట్టు. 3 మో మోట.

వాడితె మున్ను ని [1]న్నెఱుఁగనా వలదా నను నీ వెఱుంగఁగన్. 396

క. ఎలమియు వాడుటయును దన, వలచినయట్టివె యెఱుంగవా విధిచరితం
బులు బలవంతంబు లగుట, వలదె వివేకంబు పెద్దవారికి నింద్రా. 397

క. ఇటు గర్వించుట నీచత, యెట వోయెవొ పొమ్ము మానుమీ వలవనిత్రు
ళ్లట వజ్రము నీవును బిడి, కిటికాఁకున నొఱగు దేను గినిసితినేనిన్. 398

క. ఇది మేలపుమాట సుమీ, మది సుద్ధతి లేదు నాకు మహితాశ్చర్యా
స్పద మగువిధాతృచెయ్దుం, దుది నీపును దుస్సువోదు త్రుళ్లటుడుగుమీ.399

వ. శాంతుఁడ వగు మనిషలికెనట్టియెడ నవ్విరోచననందనుశరీరంబుననుండి సురూ
పయు [2]సుగౌరయు నగునొక్కమగువ నిర్గమించినం గని కౌశికుండు విస్మయ
వికసితాస్యుం డగుచు నతనితో నివ్వనిత యెవ్వత యనిన నాతం డే నెఱుంగ
నీవ యీయమ నడుగు మనుటయు నయ్యనిమిషపతి యమ్ముద్దియ మొగంబు
గనుంగొని మాకు ని న్నెఱింగింపు మనపుడు నద్దేవి యతనితోఁడ. 400

క. శ్రీయను భూతియు లక్ష్మియు, నాయభిధానములు మీరు నన్నెఱుఁగమి [3]పె
ద్దే యింద్ర యెజ్జగంబుల, నేయుగములయందు నెఱుఁగ రెవ్వరు ననినన్. 401

క. అనవుడు నతండు నీవీ, దనుజేశ్వరుఁ బాయుటకుఁ గతం బేమియొకో
యనిన విని లక్ష్మి సత్యం, బును ధర్మము దమము దానమును నాయిక్కల్.402

క. అవి గలిగి పరాక్రమయుతుఁడవుపురుషునిపాల నిలుతు నమరాధిప యా
దివిజారి దొల్లి యట్టిఁడ,యవినీతత నిపుడు బ్రాహ్మణాసూయమెయిన్. 403

క. తొల్లిటిసచ్చారిత్రము, లెల్లను దిగ విడిచెఁ గాన యీతనికడ నే
నొల్ల నిలువ వచ్చెద సుర,వల్లభ నీపాల నెలమి వసియింపంగన్. 404

ఆ. ఆగుణములు మఱియు నాగమోదితసమా,చారములును గలిమిఁ గోరియింద్ర
నిన్నుఁ బొంది యేను నిల్చెద నేమిట,నేమఱింగ వలవ దెపుడు నీవు. 405

వ. అని పలికె నిట్లు లక్ష్మీచేతం బరిత్యక్తుం డైనబలి యాఖండలు నాలోకించి. 406

క. అయనవశంబునఁ దేజో,[4]వియుక్తుఁ డై రవి ప్రతాపవిరహితుఁ డగునా
క్రియఁ బొనుఁగుపడినఁ బొంగకు, జయింతు నిను దేవదనుజసంగర మగుడున్.
వ. అనుటయు మహేంద్రుండు. 408

క. అది యట్లు లుండె నీతోఁ, బదరం బని లేదు నాకుఁ బద్మభవునిమా
ట దలంప వలయు నీవై, భిదురం బిడ దనుజనాథ ప్రియ మందు మెదన్.409

క. అనిన విని యొండు వలుకక, దనుజాధీశ్వరుఁడు వోయె దక్షిణదిశకుం
[5]జనియెను బ్రాహ్మణుఁ డై దివి, కనిమిషనాథుండు గౌరవాన్వయముఖ్యా. 410

వ. అని చెప్పి యనిమిషనదీనందనుండు వెండియుఁ బాండవాగ్రజున కిట్లనునింద్ర

---

1 న్నెఱుఁగఁగా వలదో నను నీ వెఱుంగవో. 2 సగౌరవయు. 3 లేదే. 4 వియుక్తుం డై.
5 జనియెను బ్రాహ్మణుఁ డై.

నముచిసంవాదంబనునితిహాసంబుహృదయప్రసాదకరంబు దానినాకర్ణింపుము.

ఇంద్రనముచిసంవాదప్రకారము.

సీ. సిరిఁ బాసియును నొక్కచింతయు లేక వీచులక్రం దడంగినజలధివోలె
నముచి యేకాంతస్థలమున నుండఁగ నింద్రుఁ డచటికి నేతెంచి యతనిఁ జూచి
పేదవడ్డాఁడవు ప్రియజనంబును బరివారంబు లే దియ్యవస్థ కెంత
వగచెదవో దానవశ్రేష్ఠ నావుడు నాతండు వగపు నిరర్థకంబు
తే. వలయువస్తువు వగచిన వచ్చునయ్య, రామి యొక్కటియే శరీరంబు నెదయుఁ
దాపమునఁ[1]బొందు వగపున ధర్మ మేదు,నింతయెఱుఁగుదు వగవ నే నేమిటికిని.
తే. సకలభూతంబులకును శాసకుఁడు గలఁడు, గా దెయొక్కరుఁ డాతనికల్పనమునఁ
బ్రాప్త మైనది నీళ్లులు పల్లమునకు, వచ్చుక్రియఁ దాన వచ్చు గీర్వాణముఖ్య.
క. ఇది నా కయ్యెం గాఁ గల, యది యై యనుగాఢనిశ్చయం బెవ్వనినె
మ్మదిఁ గలుగు నుబ్బు వగ సం,పద యాపద గలుగ దట్టిభవ్యున కింద్రా. 414
క. ధైర్యంబున వీర్యంబున, శౌర్యంబునఁ బ్రజ్ఞ బడయఁ జాలునె నరుఁ డె
క్కార్యము న ప్రాప్య మయిన,నార్యుం డది యెఱుఁగుఁ గాన యడలఁడు శక్రా.
తే. మేలుఁగీడును నరుఁబొందుఁ గాలమున న,వశ్యమును వానిఁగోరినవచ్చుటయును
వినుమత్రోచినఁ బోవుటయును సురేంద్ర, కలదె వానికిఁగావున వలదు చింత.
క. అని యిట్లు నముచి వలికిన, విని మెచ్చుచు దివికి నమరవిభుఁ డరిగెం బా
వనచరిత యింక నెయ్యది, వినవల తనవుడును భరితవినయుం డగుచున్. 417
క. ఆనరపతి శాంతనవుని,తో నిట్లను నెద్దియేని దుర్లభ మైనఁ
బూనవుఁ డెట్టిఁ డగుట మే, లానతి యీవే దయామయా తేటపడన్. 418
వ. అని యడిగిన నయ్యధిష్ఠిరునకు బుధశ్రేష్ఠుం డి ట్లనియె. 419
క. ఏవిధమున దుర్లభులకు, భూవర ధైర్యంబ మందు భూరిధృతిమెయిం
జేవ గలుగు దృఢనిశ్చయ,భావము [2]నెవ్వగలఁ దొట్రువడ దెబ్బంగిన్. 420
క. ధృతి యారోగ్యము నొసఁగును, ధృతి యుజ్జ్వలలక్ష్మిఁ దెచ్చు ధృతిగీర్తిసము
న్నతిఁ జేయుఁ గాలగత్యవ,గతి గలిగినఁ గలుగు ధృతివికారవిదూరా. 421

ఇంద్రబలిసంవాదప్రకారము.

వ. ఏత ద్విషయం బైనయది యొక్కటి యింద్రబలిసంవాదం బనునితిహాసంబు గల
దాకర్ణింపుము దేవాసురులకు సమరంబు సెల్లిన నందు విష్ణునిమహానుభావంబున
దేవతలకు గెలుపై రుద్రాదిత్యమరుద్వసుగంధర్వసిద్ధాదులు పరివేష్టింప నింద్రుం
డై రావతారూఢుండై లీలం బ్రైలోక్యంబును జరించుచుండి యొకప్పుడు సము
ద్రోపాంతంబున నొక్క-గిరి [3]గహ్వరంబునయంగణంబున వైరోచనుండగుబలిం
గని చేరం జని యద్దనుజపతి దన్నుంజూచి నిస్సంభ్రముండును వైమనస్యరహి

---

1 గుందు. 2 నెవ్వగల; తొడఁబడ; ఁదొడరువడ. 3 గహ్వరాంగణంబున.

తుండును నై యునికి నిరూపించి యతనితో ని ట్లనియె. 422

క. హీనస్థానమున విభవ, హీనత ని ట్లుండి రిపులయెలమిఁ గనియు నీ
మానసమున శోకింపమి, దానవకులనాథ యెవ్విధంబునఁ గలిగెన్. 423

ఆ. శౌర్యమునఁనొ వృద్ధసంసేవవలననొ, తపమునఁనొ యుదాత్తతానిరూఢి
గలిగి మమ్ము సరకుగాఁ గొన కున్నాఁడ, వేమికతము దీని నెఱుఁగఁ జెపుమ.

వ. అనిన విని బలి యతని కి ట్లనియె. 425

ఆ. సరకు సేయ వను చసడ్డమాటలు గొన్ని, యాడినంత నేమియయ్యె నింద్ర
నీదుశక్తి వింతయే దైవవశమున, నెట్టిపాటివారు నెట్లుఁ గారె. 426

క. నీవు మును హీనుఁ డగుటయు, నావలనం గాదు నీకు నను హీనదశా
భావితునిఁ జేయ రా దివి, దైవకృతము లట్లు గాన ధైర్యము వలయున్. 427

క. విను పర్యాయంబున సుఖ,మును దుఃఖముఁజెందు జనులఁబురుషుఁడు ధైర్యం
బున గర్వంబు విషాదం,బు నడంగింపఁ దగు నంద్ర బుధు లది వినమే. 428

క. చెలులుం జుట్టలును సహా,యులు విభవము [1]పెం పకాలయుక్తి నవస్థం
బొలఁగించుట గలదె మఘిం, దెలిసి [2]మనుము మనికి యిట్టిదియకా దెపుడున్.

క. నిను నే గెలుచుట కాలము,నన నీవును గాలయుక్తి నను గెలిచితి గా
వున నశుభమునకు శుభమున,కును గాలము సూవె కర్త కుశికతనూజా. 430

ఆ. నాకు నీకు నేల నాకేశ శత్రుత్వ, మేరికైనఁ గలదె యెందుఁ బోక
మునకుఁ దెచ్చుచుండు జనులఁగాలము వృక్ష,ఫలవిధముగరజ్జుపలుకు లుడుగు.

వ. అని చెప్పియంత నిలువక. 432

క. కా దిది విక్రమకాలము, లే దిప్పుడు నాకు నలుక లీలాత్మక రో
షాదరము గలిగినను నిను, నీ దగుపరిజననుఁ గూల్పనే పెడనేతన్. 433

వ. అని పలికి వెండియు. 434

క. సిరిపెంపునఁ గడు నొప్పెదు, సురనాయక యిపుడు మీఁదఁ జూచెదు నీకుం
బరిభవము దెచ్చుటకునై, కరము వెసఁ వచ్చుచేటుకాలము తెఱఁగున్. 435

తే. ఇంద్ర లెందఱు వో రింద్ర లేల బ్రహ్మ
లుండుదురె తతితోఁ దెగుచున్న వారు
గాక దానవసంఘంబు గాలవశతఁ
బొందు చేటికి [3]సెగ్గింపఁ బొమ్ము నీవు. 436

క. క్రతువులు నేఁతయు దేవ,వ్రతములు సల్పుటయు వృత్తవంతుఁ డగుటయుం
గతమే కాలము ద్రోచుట, కతర్క్యవర్తనము గాల మదిగొనదు సుమీ. 437

క. అని యి ట్లాడినమాటలు, విని దనుజునిఁ జూచి యమరవిభుఁ డుల్లములో
నన సంరంభంబు నుడిపి,కొనుచు నతని కిట్టు లనియెఁ గురువంశవరా. 438

---

1 సేర్వ. 2 మనువు మనికి యిట్టిదియ కా నెపుడున్. 3 శంకింప.

క. అకట భవచ్చిత్తము నిర్వికార మై భరితధృతివివేకవినయశాం
తిక మగుచు వెలింగెడు దీనికిఁ గారణ మైననిష్ఠనెఱి యెట్టిదియో. 439
క అనిన నతఁడతని కిట్లను, విను మనిమిషనాథ యేను వే ఱొకచోటం
గొని వచ్చితినే చిత్తం,బున కవికృతిధృతివివేకముఖ్యగుణంబుల్. 440
వ. కాలప్రకారం బెఱుంగుదుం గావునఁ గలంగ కుండుదు. 441
తే. చెప్పు చున్నాఁడఁ గాలంబుచేత నెల్ల, విధముఁ జొప్పడు జనులకు వినుముకాల
మప్రమాదవర్తన మధికప్రమాద, సంగమత్తులు వా రెట్లు భంగపడరు. 442
క. కళలుం గాష్ఠలు లోనుగఁ, గలచిదురలఁ గూర్చుకొనుచుఁ గాలంబు జనం
బుల వడ్డి కిచ్చునాతని, [1]పల నలవడఁ బొదివి తనకు వశ్యులఁ జేయున్. 443
క. కాల మడఁగించు జనుఁ గ,ల్లోలిని గిరిఁ ద్రెంచుకరణి లోభక్రోధా
శీలత్వకామభయములఁ, దేలుజనుఁడు కాలవృత్తి తెఱఁగు నెఱుఁగునే. 444
క. ఇంతకు మును సూచితి నతఁ, డెంతయు నొప్పుగొని యుండె నిది గడుఁ జిత్రం
బెంతవెసఁ జచ్చె ననుఁ దనుఁ, జింతింపఁడు జనుఁడు మూఢచిత్తత్వమునన్. 445
క. విను భావాభావంబులు, గని యత్యుత్తమతపంబు గైకొనువిద్వ
జ్జనుఁడు గనుఁ గాలగతి యె,ల్లను గరతలశోభితామలకముంబోలెన్. 446
క. కాలగతి గనుట శాంతికి, మూలంబై యంతరంగమున కాత్మమయ
తాత్వాలంబనంబు నిచ్చుఁ ద,దాలీనుం డైనపురుషుఁ డఖిలోభ్యుఁ డగున్. 447
వ. అనిన విని పాకశాసనుం డతనివివేకపాకంబున కచ్చెరువొంది యభినందించి
యతని కిట్లనియె. 448
ఆ. దనుజనాథ యివ్విధంబునఁ గాలచా,రిత్ర వేది వై పవిత్రశీల
యుతుఁడ వైతి నీవు కృతకృత్యుఁడవు నీదు,వృత్తి గోర వలయు నుత్తములకు.
తే. లోక మెల్లను నఱచేతిలోన నున్న
యట్లు [2]గనికొని సత్త్వాఢ్యు లైనమూఁడు
గుణములను బాయఁ బెట్టి నిర్గుణత వెలుఁగు
నాత్మ గనుచున్న వాఁడ వే మందు నిన్ను. 450
క. కెలనికిఁ జూడఁగ దైన్య, కలనం బగుచున్న యిపుడు గదిరినదశయుం
దొలఁగుం గావుతఁ గడుమే, లెలసి పరమసుఖముఁ బొందు మిచ్ఛావృత్తిన్.
క. అని పలికి యుచితముగ వీ,డ్కొని [3]విభవం బెసఁగ నభ్రకుంజరముపయిఁ
బనుపీథిఁ జనియె సురలును, మునులును వేడ్కంప భూతములు వినుతింపన్. 452
తే. అమృతపానంబుఁ జేసినయంతకంటె
నద్దనుజపతిమధురవాక్యామృతమున
సంభృతానందుఁ డై సురేశ్వరుఁడు దనదు

---

1. వఱి నలవడ. 2 గనుఁగొని. 3 విభ్రమ మెసఁగ.

పురమునకు నేఁగి సుఖ ముండెఁ గురువరేణ్య. 453

వ. అని యిట్లు ధర్మతనయునకు భీష్ముండు పునరూఢతం బైనయింద్రబలిసంవా
దంబు నెప్పె నని చెప్పిన విని మఱియేమిసత్కథలు సెల్లెఁ జెప్పు మని యడు
గుటయు. 454

చ. పరమమునీంద్రసంయమనపక్వవివేకవిభూతిరమ్య వి
స్తరమహనీయతార్కికవచఃకలనాసభిగమ్య దేవతా
సురపరిరక్షణోన్మథనశోభికటాక్షవిహార నిత్యసుం
దరశుభకాంతిపూర దురితప్రవిదారణ వీతకారణా. 455

క. ఆదిత్యమరుద్వసురు,ద్రాది సకలదేవతామయాత్మక శ్రీసం
పాదనవిధావిచక్షణ,పాదసరోజా మహర్షి భక్తసమాజా. 456

మాలిని. అమలహృదయవేదాభ్యహవ్యకవ్యప్రసాదాభ్య
శమసుఖమయమూర్తి సర్వలోకప్రవర్తి
కమలభవనిషేవ్యా కామదూరానుభావ్యా
యమనియమవికాసీ వ్యాసచేతోనివాసీ. 457

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధననిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైనశ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందుఁ
జతుర్థాశ్వాసము.

శ్రీ

గణేశశారదాగురుభ్యోనమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము, పంచమాశ్వాసము.



కరణనిపుణచరణ
వ్యాకోచాంభోజనిత్యవాసముదితసు
శ్లోకమునిచిత్తభృంగ మ
హాకరుణామిళదపాంగ హరిహరనాథా. 1

శ్రీశక్రసంవాదప్రకారము.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లింద్రబలిసంవాదరూపం
బునఁ గాలప్రకారంబు విని యుధిష్ఠిరుండు దేవవ్రతునితోడ. 2

క. ఏమిట రూ పగుఁ బురుషుం, డేమెయి రూపు నెడు నాకు నెఱిఁగింపుము తే
జోమహిత యనిన నతఁ డా, భూమిపతికి నిట్టు లనియె భూపప్రవరా. 2

వ. ఇవ్విషయంబునకు నొక్కయితిహాసంబు శ్రీశక్రసంవాదం బనం గలదు దానిం
జెప్పెద నాకర్ణింపుము నారదమునీశ్వరుం డెందును నిజేచ్ఛం జరియించు చుండి
యొక్కనాఁడు మందాకినికిం జని కృతస్నానుం డై. 4

క. ఆనదియం దాచరిత,స్నానుం డై నియతి నున్నశక్రుం గని య
చ్చో నయ్యరుపురు సల్లా,పానందముఁ బొందు చుండ నాకాశమునన్. 5

తే. బాలభానుబింబంబు గీడ్పఱచునట్టి
దీప్తిమండలి దోఁచె నద్దేవపతియు
మునిపతియుఁ జూచు చుండ గ్రక్కున విమాన
మవతరించి యాసన్న మై యతివ యొ ర్తు. 6

క. పురుహూతుఁడు కభిముఖ మై, కరములు మోడ్చుటయు నతఁడు గారవమున నె
వ్వార వబ్జానన యెచటికి, నరిగెద వెం దుండి రాక యనియె నరేంద్రా. 7

సీ. అనవుడు నద్దేవి యాదరభరిత మై బాలార్కబోధిత పద్మజాత
మైనట్టిదాన శ్రీ యన లక్ష్మి నాభూతి యనఁగ వెలుంగుదు ననఘు యేను

స్వాహాస్వధా మతి శ్రద్ధా ధృతి స్మృతి మేధల దనుజుల మెచ్చి వారి
కడ నుండి మెచ్చు కిప్పుడు నీకడకు నేగుదెంచితి ననిన నద్దివిజనాథుఁ
తే. డేమి కారణమున మెచ్చి తేకతమున, మెచ్చువైతి దానవుల నీ మెచ్చుచొప్పు
మాకు నెఱిఁగింపు మనిన నమ్మానసీయ,వాక్య యిట్లని చెప్పె నవ్వాసవునకు.

క. దానాధ్యయనాతిథిస,మ్మానాదివిశిష్టగుణసమగ్రతకలిమిఁ
దానవుల నియ్యకొంటిని, వాని విడిచి గర్వ లగుట వారి విడిచితిన్. 9

వ. సత్యధర్మపరుండ వగుటంజేసి నీపాల వసియింప రుచి పుట్టి వచ్చితి ననీ చెప్పి
వెండియు. 10

సీ. గురుభక్తినిరతులు సురపితృపూజనపరులును సత్యసంభాషణులును
దానశీలురుఁ బరధనపరదారపరాఙ్ముఖచిత్తులు బ్రాహ్మణప్రి
యులు దివానిదాగ్వియుక్తులు వృద్ధదుర్బలదీనమోషితకృపారతులును
శౌచులు నతిథిభోజనశిష్టభోజులు నేను మెచ్చుజనంబు లిట్లు గాక
తే. ధర్మ మెడలికామంబుఁ గ్రోధంబుఁజాలఁ, గలిగి గర్వులై బలియుభైక్షుంబునిడక
పరుషవాక్కులఁ గ్రూరంపుఁజరితములను, మిగిలివర్తించువారునా మెచ్చుగారు.

క. బుద్ధియు ధృతియును నీతియు, శ్రద్ధయు సన్నతియు క్షమయు శాంతియుననఁగా
వృద్ధశ్రవ యేడ్వురు మ,ద్వల్లభప్రదదేవతలు శ్రుతిస్మృతికథితల్. 12

క. అష్టమి యగుదేవత నేఁ, గష్టాత్మత యసురులందుఁ గని విడిచితి మ
త్తుష్టికరచరితు లగుటఁ ద్రి,విష్టపసదులకడ నిలిచి వెలసెద ననినన్. 13

క. అభినందించిరి దేవ, ప్రభుఁడును నారదుఁడు నపుడు పవనంబును సౌ
రభసుఖసంస్పర్శంబుల, నభిరామం బగుచు వీచె నల్లన యచటన్. 14

ఆ. కురిసెఁ బుష్పవృష్టి మొరసె గీర్వాణదుం, దుభులు సిరి వరింప నభినవోజ్జ్వ
లత్వ మొంది దివిజులకు నేత్రపర్వమై, పొలిచి యింద్రుఁ డాత్మపురికి నరిగె. 15

క. శతమఖకమలాహాసా, ప్రతిమసమాగమవిశేషబహుమత మగునీ
యితిహాసము శ్రుతమైనఁ బఠిత మైనను నెఱయ సంఘటించును లక్ష్మిన్. 16

క. ఇందులతాత్పర్యను నీ, డెందము నొందించి యతిదృఢీకృతశీలా
స్పందితుఁడ వగుము తిర మై, యిందిర నీకడ వసించు నిభపురనాథా. 17

క. అనిన విని ధర్మజుఁడు శాం,తనవునితో జనుల కెవ్విధమునాచారం
బున నెట్టిపాటిశీలం, బున నేవిద్యను మహాత్మ ముక్తి దొరకొనున్. 18

క. అనవుడు నతనికి నతఁ డి, ట్లను విను మితిహాస మొకటి యది నీప్రశ్నం
బున కుత్తర మగు నేర్పడ, వినిపించెద గాఢతరవివేకనిరూఢా. 19

దేవలజైగీషవ్యసంవాదప్రకారము.

వ. అసితుం డగుదేవలుండు జైగీషవ్యుండనుసంయమితోడ నీవృత్తం బెఱింగికొన
వలయు నెఱిఁగింపవే యనిన నమ్మహాత్ముం డమ్మునివరున కిట్లనియె.

ఆ. శాంతిమంతు లైనసౌమ్యుల కెయ్యది, నిష్ఠదానియందు నిరతిశయస
మాదరంబు గలదు నాదుచి త్తంబున, వినుము తద్విధంబు వి స్తరింతు. 21
క. వినుతించిన నిందించిన, ననఘా మనమునఁ బ్రియంబు నప్రియమును లే
కునికియు వ్రేసిన నైనను, గనలు వొడమమియుఁ బ్రబుద్ధగణ్యగుణంబుల్. 22
ఆ. ఒకటి గోరి దాని కుల్లంబు [1]గందంగ, జాలఁబడమి యేమి సంభవించె
నేని దానఁ దృప్తి నూనుట దప్పిన, పనికి వగవ కునికి భవ్య[2]గుణము. 23
క. హర్షంబును మానంబు న, మర్షము నపరాధమును సమదభావము ను
త్కర్షాపకర్ష చింతలు, నార్ష సమాచారమున నిరస్తగుణంబుల్. 24
క. అవమానమునకుఁ దృప్తుం,డవు నమృతము దాగ్రివినట్లు యంచితసమ్మా
నవిధికి ముద్వేగముఁ బొం,దు విషంబునఁబోలె శమరతుఁడు మునినాథా. 25
క. చుట్టము పగ యనుభేదం, బెట్టిజనులవలనఁ దగుల దెల్లప్పుడు నె
ప్పట్టున నద్ధానను మదిఁ, బుట్టదు సంతోషహాని బుద్ధాత్మునకున్. 26
ఆ. ఇంద్రియముల గెల్చి హృదయంబు శాంతిసు,ఖంబుఁ బొంద నిర్వికారవృత్తి
యైనవానిఁ దందు మానితగతి దేవ,తలకుఁ బొందనరిది ధర్మనిరత. 27
క. అని చెప్పె ననుడుఁ గుంతీ, తనయాగ్రజుఁ డాత్మసమ్మదముఁ బొంద నదీ
తనయునితో నెవ్వఁ డఖిల, జనప్రియుఁడు సకలసత్త్వసమ్మతుఁ డనినన్. 28

ఉగ్రసేన శ్రీకృష్ణసంవాదప్రకారము.

వ. అమ్మహాత్ముం డమ్మహీపతి కిట్లను నారదునివిషయంబుగా నుగ్రసేనునకుఁ గేశ
వునకు సంవాదంబు గలిగె నది నీయడిగినయర్థంబుఁ దేటపఱుచు దాని నాక
ర్ణింపుము. 29
క. నరనాథ యుగ్రసేనుఁడు, హరితో నిట్లనియె జనము లభివర్ణనత
త్పరు లగుదురు నారదునెడ, నరయఁగ నతఁ డంతవాఁడె యంబుజనాభా. 30
వ. అనుటయు నాకృష్ణుఁ డగ్గురుమతి కిట్లనియె. 31
సీ. శ్రుతము నాచారంబు నతిశయవంతంబు లెడ నహంకార మొక్కింతయేని
లేదు శీలము గడు లెస్స వేషము నిర్వికారం బమత్సరగర్వమదుఁడు
[3]జననంబుఁ దపము దేజంబును బుద్ధియు వినయంబు నయమును విశ్రుతములు
ధైర్యంబు వచనమాధుర్యంబు శౌర్యద్వైన్యక్రోధలోభనిరాసకత్వ
ఆ. మోజ యతనియందు నైజంబు లీర్ష్యయు, నుద్ధతియు నసూయయును నవజ్ఞ
యును నెఱుంగఁ డట్టిమునివరు నారదు, నఖిలజనులుఁబొగడు టరుదె యధిప.
వ. అని చెప్పె నగ్గుణంబు లఖిలప్రియకరంబులు సకలసత్త్వసమ్మతంబు లనిన విని
ధర్మతనయుండు శంతనుతనయుతోఁ గాలావయవప్రకారంబులునుయుగప్రమా
ణంబులును భూతవిధంబులు నెఱిఁగింపవే యని యడుగుటయు నతండు శుకుం

---

1 గుందంగ. 2 విధము. 3 జ్ఞానంబుఁ.

డడుగ వేదవ్యాసమునీశ్వరుండు సెప్పినయర్థంబులు నీయడిగినవియును మఱి
యు ననేకంబులుఁ గలవు సెప్పెద వినుమని యజ్జనపతి కిట్లనియె. 33

క. అనఘుఁ బరాశరసూను స,వినయంబునఁ జేరి భక్తివినతుం డై త
త్తనయుండు బుద్ధిసంప,న్నుఁడు శుకుం డిట్టు లనియెఁ గౌరవనాథా. 34

ఆ. కాలవిధములు భూతసంఘప్రకార,ములునులోనుగ నెఱుఁగంగవలయువాని
బహులకారుణ్యసంపద పల్లవింప, నాకు నెఱిఁగింపవే మునినాథవర్య. 35

వ్యాసుఁడు శుకునకుఁ జెప్పినకాలావయవనిరూపణము.

వ. అనిన విని భరితాదరుం డై వేదవ్యాసమునీశ్వరుం డమ్మహానీయున కిట్లనియె.

క. కాలములకు భూతములకు, నాలంబనభూత మగుమహామహిమఁ గ్రియా
లీల వెలిఁగెడునప్పర, మాలోకం బెందు నిష్క్రియాత్మక మయ్యెన్. 37

వ. అది భావనీయంబు. 38

క. వినుము నిమేషంబులు పదు,నెనిమిది యగుఁగాష్ఠ గాష్ఠ లిరువదియుం దో
డనపదియుంగళయఱువది, యునుమునూఱ్ఱుఁ గళలై ముహూర్తమునడచున్.

తే. మూఁడుపదులు ముహూర్తముల్ మోహదూర
యగు నహోరాత్ర మట్టివి యన్ని గూడ
మాస మవి రెండు ఋతు వనుమహితసంజ్ఞఁ
బరఁగు ఋతువు లాఱైన వత్సరము వత్స.

తే. అందు మూఁడేసిఋతువుల కయననామ,కంబు లగునుత్తరాఖ్య మొకండు దక్షి
ణాభిధాన మొక్కటియుగుణాభిరామ,యవియహస్సునురాత్రియు ననఁగఁబరఁ
వ. అది మోగిజనంబుల నిర్దేశంబు. [గు

తే. అనఘుయుత్తరదక్షిణాయనములమ్మ,హాత్ములగ్నియు ధూమంబు నంద్రుమతియు
వినుము శుక్లంబుఁగృష్ణంబుననుటగలుగు, [1]సుగతికగతికిహేతువు లగుటఁజేసి.

క. నరులనెలలు నేఁడుఁబిత్ర,సురులకు దినము లగు నంద్రు సూరులు వరుసం
బరఁగుకృతత్రేతాద్వా,పరకలియుగవత్సరములభంగిఁ దెలిపెదన్. 44

వ. ఆకర్ణింపుము 45

చతుర్యుగసంవత్సరపరిమితిప్రకారము.

సీ. విబుధులపంద్రెండువే లేండ్లు సనునంత నాలుగుయుగములు నోలి నడచుఁ
గృతయుగమ్మున కందుఁజతురంశకనులుఁద్రేతకుమూఁడుపాళ్లునుద్వాపరంబు
భాగద్వయంబునఁ బర్యవసిత మగుఁగలియుగ మంశ మొక్కటన తీఱు
నిబ్భంగిపాళ్లగు నిన్నియుగముల కంబరయుగ్మవసువార్ధిపరిమితములు.

తే. ఖద్వయార్తగుణంబులు గగనయుగళ
వేదనేత్రంబులును నభోద్వితయకరసు

1 సుగతి మర్గతి హేతువు.

థాంశులును వచ్చు మున్నూట యఱువదింటఁ
బెంప మానుషాబ్దంబు లై వేర్చి యుండు. 46

వ. ఇట్లు కృతయుగంబునకుఁ బదివేయేడులక్షలు నిఱువదియెనిమిది వేలును త్రేతాయు
గంబునకుఁ బండ్రెండులక్షలుఁ దొంబదియారువేలును ద్వాపరంబునకు నెని
మిదిలక్షలు నఱునదినాలుగువేలును గలియుగంబునకు నాలుగులక్షలుముప్పది
రెండువేలును మనుష్యవత్సరంబు లయ్యె నిందులోన సంధ్యలును సంధ్యాం
శంబులు ననుపేళ్లఁ గొంతేసి కాలంబు సెల్లు. 47

క. క్రమమున సంధ్యలు సంధ్యాం,శములు ననంబరఁగు బుత్ర సకలయుగాద్యం
తములును యుగయుగమునకుం, దమలోన[1]వి సరియకాలతత్త్వం బరయన్

వ. అది యెట్లంచేని దేవసంఖ్యం జెప్పెద. 49

క. నన్నూఱులు మున్నూఱులు, నిన్నూఱులు నూఱులును మహితవర్ష ముల
య్యన్నియుగములకును గ్రమా,సన్నత సంధ్యలను వానిసంధ్యాంశములన్.

వ. ఇట్లు కృతయుగంబునకు సంధ్యలక్షయు నలువదినాలుగువేలు దానిసంధ్యాం
శంబు నంతియ త్రేతకు సంధ్య లక్షయు నెనిమిదివేలు దానిసంధ్యాంశంబు నం
తియ ద్వాపరంబునకు సంధ్య డెబ్బదిరెండువేలు దానిసంధ్యాంశంబు నంతియ
కలియుగంబునకుసంధ్య ముప్పదియాఱువేలు దానిసంధ్యాంశంబు నంతియ
యివి మానుషవత్సరంబులు. 51

క. వరుసఁ గృతత్రేతాద్వా,పరకలియుగములఁ దపంబు భవ్యజ్ఞాన
స్ఫురణము యజనము దోషా,దరమును మానవులకుం[2] బ్రథానతఁ గలుగున్.

క. న్యాయంబులు ధర్మంబులు, నాయువులుఁ దనూబలములు నంతంతకు వ
ర్తాయెంతయుఁదఱుఁగుండ్రే,తాయుగముఁదొడంగి మనుజతతి కరయంగన్.53

తే. ఆయుగంబులు నాల్గు మహాయుగంబు
నాఁగఁ జనుఁ దత్సహస్రంబు నలువ పగలు
దానికొలఁదియ రేయును దీని నెఱుఁగు
ప్రౌఢజనములు సుమ్మహోరాత్రవిదులు. 54

తే. అతఁడు రాత్రి నిద్రించు నిద్రావసరమ
ప్రళయ మగు లోకములకుఁ బ్రభాత మగుడు
మేలుకను దివమున భూతజాలసృష్టి
పరతఁ బొందుఁబర్యాయ మిప్పాటఁజెల్లు. 55

వ. అని వెండియు. 56

తే. అనఘ బ్రహ్మంబు దేజోమయంబు శుక్ల,మగ్ర భాసిత మెద్దానియతులసార
రసము విశ్వంబు నది యహర్ముహితకాల, బుద్ధమైచేయు బహువిధభూతసృష్టి.

---

1 విపర్యకాల. 2 బ్రథానగుణంబుల్.

వ. తత్ప్రకారం బెట్టి దనిన నమ్మహానీయతత్త్వంబువలన. 58
ఆ. వినుమహాన్మనోగగనపవనానల, సలిలభూము లనఁగ సంభవించు
మహితవిభవనులు క్రమంబున నేడు రూ,పములు జన్యజనకభావ మొంది. 59
క. క్రమయుక్తిని శబ్దస్ప,ర్శములును రూపరసగంధసద్భావములుం
దమగుణములుగా నాకా,శము మొదలగుభూతములు ప్రశస్తి వహించున్. 60
క. నరసుత వినుమీసప్త, స్వరూపములు పురుషు లంద్రు సంయమివరు లీ
పురుషులు గూడిన స్పష్టికి, [1]వెరవరు లది సంఘటిలదు వేర్వడి రేనిన్. 61
వ. ఇట్టిమహిమ గలిగి. 62
క. తేజోరూపము బ్రహ్మము, ప్రాజాపత్యం బనంగఁ బరఁగి పురుషుఁ డు
ద్భాజిష్ణుసత్యనిత్యా, వ్యాజమహిమ వెలుఁగు చుండు నకలంకమతిన్. 63
క. వ్యాపకుఁడు స్రష్ట బ్రహ్మ ప్ర,జాపతి నాఁ బరఁగి నిత్యసత్యాత్మతో
ద్దీపితుఁ డై పురుషుఁడు ని,ర్లేపుఁ డనిర్దేశముం గలిగి వెలుఁ గొందున్. 64
క. సురసంయమిగరుడోరగ, నరకిన్నరగిరిసరిద్వనప్రయోధులఁ ద
త్కరణీయములం జేయుం, బురుషుఁడు దివ్యాంతరంగమునఁ దలఁచి సుతా.65
వ. ఇట్లు గలిగి వర్తిలుచున్న లోకంబులందు. 66
ఆ. పౌరుషంబు సూవె ఫలద మందురు గొంద, అనఘ దైవ మిచ్చు నంద్రు కార్య
ఫలము గొంద తెల్లఫలము భూతస్వభా,వంబ యంద్రు గొంద అమితతేజ. 67
వ. ఇవి కర్మస్థుల తెఱంగులు సత్త్వస్థులు సమదర్శను లయి యుండుదురు విశేషంబు
వినుము. 68

క. శివకరము దపము మేథా, ధవ సకలజనంబులకును దానికి మూలం
బవిరళశమదమసంపద, లవుట నివి మనంబుతోడ నలవడ వలయున్. 69
వ. స్వాధ్యాయంబు దపంబునకు బలం బిచ్చి తత్ఫలంబు గావించు. 70
క. అరయంగా [2]శబ్దంబును, బరంబు నన రెండు సూవె బ్రహ్మాములు గుణో
త్తర శబ్దబ్రహ్మభజన, పరుఁడు పరబ్రహ్మమహితపదముం బొందున్. 71
క. పరమబ్రహ్మమ భూతో, త్కరమును గలిగించు మ్రింగుఁ దా నిష్క్రియతా
స్ఫురితం బయ్యును బ్రకృతి, స్ఫురణను శబలత్వ మొంది పురుషవరేణ్యా. 72
వ. సృష్టి తెఱంగు మున్నె తెంగించితి సంహారప్రకారంబు నెప్పెద నాకర్ణింపుము.
తే. స్థావరములు జంగమములుఁ దన్నుఁ గలయ
విలయ మొందిన ఘటఃపృష్ఠవిధము దాల్చు
భూమి నంబువుల్ మ్రింగు నంబువుల నగ్ని
యగ్ని ననిలుం డనిలుఁ బ్రాపు నాకసంబు. 74
ఆ. ఆకసమును మనసు హరియించు గంధాది, యగుగుణాళితోడ నఖిలభూత

---

1 వెర వగు నది. 2 శబ్దం బనఁ.

ములునునిట్లులయముఁబొందినగ్రసియించు, మనసునాత్మ గుణము నెనసివిధుఁడు
క. అతనిఁ బొదువు సంకల్పం, బతులజ్ఞానంబు దాని నడఁచును విజ్ఞా
నితఁ దద్బలముఁ బురుషదే,హి తనుం గాలంబు వరుస నెడలం జేయున్. 76
క. కాలం బెడలిన విద్యో,న్మీలిత మగుబోధ మన్యమిశ్రత్వంబుం
దూలించి వెలుఁగుచుండు వి,శాలమతీ బ్రహ్మ మది ప్రశస్తము శ్రుతులన్. 77
క. వినువీసంహరణంబును, దనవస మాతత్త్వ మవ్విధంబున దివసం
బును రాత్రియు భూతములకు, జననము విలయమును జేయుసంక్రీడ మెయిన్.
వ. అని చెప్పి పారాశర్యం డార్యవర్యం డగు శుకునితో వెండియు ని ట్లనియె.
సీ. జనియించి విప్రుండు జాతకర్మంబును జౌలంబు సుపనీతి సంస్కృతియును
బడసి యాచార్యునిపాల నధ్యయనంబు సేసి తా నాతనిచే ననుజ్ఞ
గాంచి తక్కటివి మూఁ డంచితాశ్రమములయందునొక్కటిపూననగుగృహస్థ
ధర్మమాశ్రయ మంద్రు తక్కినమూఁటికిఁ గావున నది పూని దైవపైత్ర
తే. కంబు లైనఋణంబులఁ [1]గ్రాఁచు వడుగు
నాఁటినడవడి ఋషులఋణమ్ము దీర్చి
వచ్చి కాన కాషాయపక్వతఁ బ్రశుద్ధి
బొంది మఱి యుత్తమాశ్రమ మొందు టొప్పు. 80
తే. క్రతువు సేత సేయించుట శ్రుతులు గాఢ
నియతిఁ జదువుట చదివించుటయును ధనము
లీగి కొనుట షట్కర్మంబు లింతవట్టు
నర్హాకృత్యంబు లంద్రు ధరామరులకు. 81

దానగుణంబు సర్వవర్ణసామాన్యంబుగా నిరూపించుట.

వ. దానానుష్ఠానంబు సర్వజాతిసామాన్యం బయినయుత్తమధర్మంబు పుణ్యపరు
లకు దాతవ్యంబు గానివస్తువు లేదు కాశ్యం డనురాజు దనప్రాణంబు లిచ్చి
బ్రాహ్మణప్రాణంబులు గాచె నౌశీనరుం డగుశిబి యాత్మాంగంబుల నొరస
పుత్రునిని బ్రాహ్మణార్థంబుగా నొసంగెఁ గాశీపతి యగుప్రతర్దనుండు బ్రాహ్మణు
నకై నిజనయనంబు లిచ్చె విదేహుండును జామదగ్న్యుండును గయుండును
నొక్కొక్కతఱిసకలవసుంధరయును బ్రాహ్మణులకిచ్చిరి పాంచాల్యుండగు బ్రహ్మ
దత్తుండు శంఖనిధి విప్రోత్తములకు దానంబు సేసె మఱియును బ్రాహ్మణులకుఁ
బ్రాణశరీరమణిహిరణ్యకన్యాగవాదిప్రశస్తవస్తువు లనేకు లర్థుల కొసంగిరి
వారలకెల్లను సమకూరినసద్గతులవిశేషంబులం జెప్పం బెద్ద యని వెండియు. 82
క. దానాధ్యయనయజనముల, నానావిధపాపములు వినాశముఁ బొందుం
గాన యవి మేలు హింసా, హీనత ధర్మవిధి లేనియెడఁ గడు వలయున్. 83

---

1 గ్రాఁచి...వచ్చెఁగాన; గ్రచ్చువడక...బ్రసిద్ధిఁ.

ఆ. ధూతపాపుఁ డైనధూతాత్మకుండు ల,ఘ్వాశి యగుచు నింద్రియములఁ గెల్చి
మనసులోనఁ గామమును గ్రోధమును జొర, నీక బ్రహ్మపదము నిచ్చుఁగోరు. 84
ఆ. ఇట్టివాఁడు వెడల నీఁదు నింద్రియజల, మన్యపంకలోభమయతటాది
ఘోరరూప యగునసారసంసారవి,శాలనదిఁ బ్రశాంతశాలిహృదయ. 85
తే. ఘనతరప్రజ్ఞ యను తెప్ప గలుగువాఁడు, సంసరణనది గడవంగఁ జాలుఁగాక
కామమును గ్రోధమును మదిఁగలిగి ప్రజ్ఞ, చించునేని నక్కడచుటచిక్కువడ దె. 86
క. గతహర్ష భయక్రోధుఁడు, ధృతిమంతుఁడు నప్రమత్తధీమహితుఁడు సం
శ్రితధర్ముఁడు దాంతుఁడు నగు, నతఁ డవసాదంబు నొందఁ డతులవివేకా. 87
క. ధర్మ మధర్మమవోలె న,ధర్మము దా ధర్మవిధివిధంబునఁ దోఁచుం
గర్మసమితి నొక్కొక్కయెడ, ధర్మగతి యెఱుంగవలయుఁ దచ్ఛాస్త్రములన్. 88
వ. అని యుపదేశించి మఱియును. 89
క. జ్ఞానంబు వడయుటకు వా,జ్ఞానసములు సునియతములు గావింతురు స
మ్మానితశాంతికొఱకు వి,జ్ఞానంబున నాత్మనియతి సల్పుదురు బుధుల్. 90
క. ఈ తెరువున వేదవిదుఁడు, వీతామ్నాయుండు ధర్మవేదియుఁ బాప
స్థితుఁడు సరి యై కడతు ర,నాతురత జరామరణమహాంభోరాశిన్. 91
వ. అచారనేమియుఁ బ్రాణయుగంబును నపానాక్షంబును [1]హ్రీవరూథంబును ను
పాయాపాయకూబరంబును ఘ్రాణశ్రవణవాహనంబును జ్ఞానసారథికంబును
సర్వతంత్రప్రతోదంబును ధ్యానగరశ్మియును నగుయోగరథంబు నెక్కి వెరవు
గలవాఁ డక్షరపదంబు సొరం జనఁ జాలు నారథికుం డాతంత్రంబు ప్రభా
వంబునం జేసి. 92
క. వరుసన ధరణీపవనా,బరజల తేజముల గెలుచుబల మెక్కి యహం
కరణంబు ద్రోచుబుద్ధిం, బరువడి నడఁగించుఁ బ్రకృతిపనిఁ బెడఁబాపున్. 93
ఆ. భూమిజయము దొడఁగి పురుషుఁ డంతంతకు, వృద్ధిఁబొంది యోగసిద్ధిఁ జొందుఁ
బొగయు మిడుఁగురులునుబోనుఁగు లేనిశిఖయు,బహులశిఖలున్నై నపగిది ననఘు. 94
తే. వినుమహంకారజయము పృథ్వీముఖంబు, లైనవానిని బుద్ధిప్రధానమును జ
యించునట్టిసంస్కారంబు నిచ్చుదాన, వగు మహానుభావంబుసంయమివరులకు. 95
వ. ఇది యోగప్రకారంబు. 96
తే. అనఘ యింద్రియముల విషయముల మీఁద
నిగుడ నీక మనంబుతో మగుడఁ దిగిచి
యాత్మఁ గూర్చుట సాంఖ్యులయనువు సాంఖ్య
యోగములు రెండు నారయ నొక్క తెరువ. 97
క. ఈ రెండుప్రకారంబుల, వారలకును మమత విడువ వలయుట సరి ని

---

1 హృత్కూబరంబును శ్రవణదర్శనవాహంబును...ధర్మప్రతోదంబును.

స్మారపుసంసారమునకుఁ, గారణము మమత్వ మగుటఁ గవిజనముఖ్యా. 98

వ. భూతతారతమ్యంబులుసెప్పెద నాకర్ణింపుము జంగమస్థావరంబులయందు జంగ మంబులు లెస్స యవి జరాయుపు నండంబును నుద్భిదంబును స్వేదంబును ననుజనకవిశేషంబుల జనియించి బహుపాదంబులును ద్విపాదంబులును నైయుండు నందు మనుష్యులు మేలు మనుష్యులయందు జాతిధర్మోపథారకు లెక్కుడు జాతిధర్మోపథారకులయందు విప్రులు త్తములు విప్రులయందు వేదజ్ఞులుదాత్తులు వేదజ్ఞులయందుం బ్రవచనశీలు రుత్కృష్టులు ప్రవచనశీలురయం దాత్మజ్ఞు లధికులు వారలు సర్వధర్మవిదులు సత్యసంకల్పులు నదిభూతాధిదైవవేదులు నగుదురు వారలంజూవె దేవతలు బ్రాహ్మణు లండ్రు వా రెల్లవారికి నమస్కారాద్యుపచారాదరణీయులు వారికి సరిలేరు వా రాథారంబుగాసమస్తజగంబులుఁ బ్రవర్తిల్లుచున్నవి యని చెప్పి యమ్మహాత్ముండు వెండియు. 99

తే. బ్రాహ్మణునకుఁ బ్రథానవర్తనము వినుము, నిర్మలజ్ఞానయుక్తుఁడై కర్మసమితి
నలఘునిష్ఠమైఁజలుపంగవలయుదాన,సంశయము లెల్లఁబాయుఁ బ్రసాదమొందు.

క. ఇయ్యఖిలము సృజియింపఁగ, నెయ్యది ప్రభు వమ్మహామహితభూతముపాం
దయ్యెడిశుభంబు దపమునఁ, జయ్యన సిద్ధించు నది విసంశయ మనఘా. 101

క. మైత్రిం బోలెడుధర్మము, ధాత్రీదివిజులకు లేదు దాని నడపినం
బుత్రా యేకర్మంబుఁ,విత్రతయును వలవ దది వివేకముఁ జేర్చున్. 102

వ. అనిన విని శుకుం డాసంయమివరున కిట్లనియె. 103

వ్యాసుఁడు శుకున కుపదేశించినపరబ్రహ్మప్రాప్తిసాధనప్రకారము.

క. పరమబ్రహ్మపదము న,ధ్వరముననో ప్రజ్ఞ పెంపువలననో యోగా
చరణముననో సాంఖ్యసమా, ధరణముననో పొంద వచ్చుఁ దత్త్వజ్ఞవరా. 104

చ. అనుటయు నమ్మునిప్రవరుఁ డాతని కిట్లను నీవు వేరు గ్రు
చ్చినయవి యెల్ల మేల సవిశేషతఁబును నింద్రియప్రవ
ర్తనముల నిగ్రహించుటయు రాగము లోభముఁ ద్రోవఁ జాలునే
ర్పును దృఢవిద్యయుం గలుగుపుణ్యుఁడు వొందఁగ నోపు బ్రహ్మమున్. 105

క. వినుమందు నొకవిశేషం, బనఘా బుద్ధీంద్రియంబు లైదును బరమున్
గనువెలుఁగున కడ్డము వా,ని నడంగింపంగ మనసునిపుణత యొప్పున్. 106

క. మనసు నియమింప భూత్రా,త్తుని యత్నం బోపు నియమమునకుఁ లోనై
మన సింద్రియములఁ గుదియిం,చిన శబ్దాదులు దొఱంగి సిద్ధి దొరకొనున్. 107

ఆ. కనుట వినుట యాదిగాఁ గలయింద్రియం,బుల కగోచరంబు బుద్ధి దీప
రూపుగాగఁ దోఁచు రూపశబ్దాదిగు,ణత్త్వరహిత మైనతత్త్వ మనఘ. 108

చ. వినయము విద్యయుం గలుగువిప్రునియందును గోవునందు నొ
ప్పు నెఱయుహస్తియందు నొకపోఁకకుఁ బోవనికుక్కయందు దా

ని నడిచి తెచ్చి వండి తినునీచపుమాలనియందుఁ దుల్యద
ర్శనులు దదంతరాత్మని నిరంజనునిం గనునట్టిపండితుల్. 109
క. స్థావరముల జంగమముల, నావిభుఁడు వసించు నతనియందు నవి నిస
ర్గావాసత నుండును ద,దాభవన మెఱుఁగుట తద్దైక్యపదముం జేర్చున్. 110
తే. క్షరము నక్షరమును ననం గలవు రెండు
మూర్తు లాత్మ కఖిలభూతములను బూర్వ
మెలయు మృత మన దివమున నుండు నమృత
మనఁగ నపరంబు రెంటిని గను బుధుండు. 111
క. ఈలోకంబుల నెల్లం, గాలము పక్వంబు సేయఁగా నెవ్వాఁ డ
క్కాలము పక్వము సేయం, జాలు నతం డమృతు నజరు సత్యుఁ గనుటకున్.
తే. విను నవద్వారపురమున వెలుఁగుచుండు
హంసుఁ డతనిన యక్షరుఁ డమృతుఁ డంద్రి
పరమయోగు లాతత్త్వంబుభంగిఁ గాంచు
యోగ్యసత్క్రియాభ్యాసవైరాగ్యపరుఁడు. 113
వ. అని చెప్పి యప్పారాశర్యుండు వెండియు. 114
తే. అనఘ విను కామమును గ్రోధమును భయంబు
నిద్రయును లోభమును జాల నిందితములు
యోగిజనులకుఁ గావున నుడుగ వలయు
వీని నైదింటి నచలావధానవృత్తి. 115
శా. కామంబుం బెడఁబాచుఁ బండితుఁడు సంకల్పంబు వర్జించి ని
ద్రామోహంబు నడంచు సత్త్వగుణచింత లోభముం బ్రాజ్ఞనే
వాముద్రం దొలఁగించుఁ గ్రోధము శమవ్యాప్తి మగుడ్చు మతి
శ్రీమాన్యా భయ మప్రమాదమున నిర్జించు దృఢసాంతుఁ డై. 116
తే. శిశ్నము నుదరమును ధృతిఁజేయుఁగాలుఁ,జూడ్కిఁజూడ్కిని వినికిని శుద్ధమాన
సమున మానసవాక్కుల విమలవిద్య, నవహితుండు రక్షించుఁ గులాగ్రగణ్య. 118
వ. మఱియు నొక్క తెఱంగు సెప్పెద.
తే. ఇంద్రియములలో నొక్కటియేనిఁ బట్టు,వడక వెడలిన నాగంటిఁ బ్రజ్ఞగాలు
నట్లుగావున మనసుమున్నాఁగివినికి,యాదియగునైదుఁ గ్రమముననాఁగవలయు
క. మనసున నింద్రియములనుం,దనయం దొదుఁగంగఁ[1]జేయుఁదానుఁదెలివి నొం
ది నిరంజనతత్త్వసిద్ధిం, గని [2]యపధూమానలంబుకరణి వెలుంగున్. 120
మ. మన నేకాగ్రతఁ బొందఁ జేయ జనసమ్మర్దంబు వర్జించి శూ
న్యని కేతాద్రిగుహావివిక్తపనదేవాగారముఖ్యంబు లై

---

1 జేయఁ దాను; జేయుఁ దానఁ. 2 గతధూమా.

ననివాసంబుల నుండఁగా వలయుఁ దన్మన్నించినం గీడు సే
సిన హర్షంబు నమర్షముఁ హృదయముం జెందింప కక్షోభ్యుఁ డై. 121

క. సమదృష్టిని తాయియుఁ గన,కముఁ జూచుచు సత్సమాధికలితం బగువృ
త్తము నడపిన శబ్దబ్ర,హ్మము షణ్మాసముల యోగి [1]యతివర్తించున్. 122

క. సుత వినుశబ్దబ్రహ్మము, నతివర్తించి భువనత్రయమునను యోగా
న్వితుఁ డగుమునిగను నజుశా,శ్వతు నచలుఁ బురాణతము నజరుఁ బరమాత్మున్.

వ. అనిన విని శుకుండు వేదవ్యాసమునీశ్వరునితో నిట్లను వేదంబు గర్మంబులనాచ
రించుటయుం బరిత్యజించుటయుం జెప్పు నివ్విధంబులు పరస్పరవిరుద్ధంబు లై
యున్నయవి యిం దెద్దాన నెట్టిగతి సిద్ధించు నేర్పడ నెఱిఁగింపవే యనుటయు
నతం డతని కిట్లనియె. 124

ఆ. వినుప్రవృత్తి కర్మ మనఘ నివృత్తి ని,ష్కర్మ మరయ బంధకంబు మోక్ష
ణంబు నగుట బోధనత్వసంపన్నులు, సొరరు కర్మతంత్రకరణమునకు. 125

క. కొందఱు కర్మకరణ మభి,నందింతురు వారలకు జననమరణములం
బొందక పోరాదు మహా,నందముఁ బొందుదురు నిత్యనైష్కర్మ్యపరుల్. 126

ఆ. చిత్తశుద్ధిమాత్రఁ జేసెనేనియు నవి,द్యాత్మకంబ చూవె యరయఁ గర్మ
మది దొఱఁగు టంచితాత్మవిద్యాత్మక, ధర్మ[2]మదియ మోక్షదంబు సుమ్ము. 127

ఉ. గుమ్మడిపువ్వుఁదేనియయుఁ గూపము నైందవరేఖకాంతియుం
జుమ్మరయంగఁ గర్మఫలశోభనసంపద జున్ను నేఱుఁ బూ
ర్ణిమ్మగుచంద్రబింబము ననం దగు నిర్మలవిద్య గాఢపా
కమ్ము ఫలోదయం బది యఖండసుఖాత్మపదంబు పుత్రకా. 128

వ. కర్మంబునం గానిది యై విద్య నయ్యెడునట్టితెఱం గెఱిఁగించెద. 129

క. వినురేఖామాత్రపుఁజం,द्రునియట్టులజీవుఁ డతనిదుష్పక్షముఁ బో
లినయజ్ఞానము నపగమ,మున బోధానందసాంద్రపూర్ణతఁ బొలుచున్. 130

ఆ బ్రహ్మచర్యంబు బ్రహ్మవిద్యాప్రాప్తికి ముఖ్యకారణం బని చెప్పుట.

వ. అని చెప్పిన విని విద్య యొట్టివారికి నలనడు నెఱిఁగింపవే యనిన నందనునితో
గంధవతీనందనుం డిట్లనియె. 131

తే. బ్రహ్మచర్యసమేతతపంబు విపుల, కాననమున వానప్రస్థగణముపొంత
నిలిచిచేయుచుఁ బర్ణశాలలకు నుచిత,కాలమునఁ జని యొత్తి భిక్షలు భుజించి.

క. నుతియు[3]నమస్కృతియును లే,క తిరిగి శుభ మశుభ మనువగం బొందక గో
ష్ఠితెఱవు సొర కుండుట సు,व्रత మది యథాత్మవిద్యఁ బ్రచురముఁ జేయున్.

ఆ. అనుపు నతఁడు కర్మ మఖిలంబు నీఁబో,విడుచు టొప్ప దండ్రి వేదవిదులు
దాని నాదరింపఁ దగదొకో సంయమి,प्रవర సందియంబు వాపవలయు. 134

---

1 మతివర్తించుక్. 2 మాత్మ మోక్షదంబు. 3 దిరస్కృతియును,

వ. అనినం గర్మంబు విడువమియు విడుచుటయుం గలిగి యుండుఁ దదీయయోగ్య తావిశేషంబు లెఱింగించెద. 135

సీ. వినుమని ముని యిట్టులను బ్రహ్మచారి గృహస్థవానప్రస్థయతులు విహిత
కర్మనిష్ఠత సిద్ధిఁ గాంతు రాశ్రమచతుష్కము జతుష్పట్టికాఘటిత మైన
నిఃశ్రేణి తుదిమొట్టునెల వెక్కుటకు నిట్టి క్రమవర్తనము సుకరంపుమార్గ
మాయువు మొదలినాలవుపాలు గురుసాల దాసునియట్ల సంతతముఁ బనులు

తే. ప్రీతిఁ జేయుచుఁ గుడిచినపిదపఁ గుడిచి,శయ్యఁ జెందిన నాతనిచరణయుగము
గరయుగంబున నొత్తుచుఁ గలితనిద్రుఁడైన నిద్రించు బ్రహ్మచర్యాన్వితుండు. 136

క. రసగంధప్రముఖంబుల, దెస వేడుక లేక గురుమతికి వచ్చినయ
ట్టిసమయములఁ దగ వేదా,భ్యసనంబులు సేయుచుండు నాతఁడు నియతిన్. 137

వ. ఇది బ్రహ్మచారిప్రకారం బాతం డాశ్రమాంతరగతుం డయి వర్తించువిధంబు నెఱ్ఱెద. 138

సీ. సవినయంబునఁ దనశక్తితో గురునకు దక్షిణ యిచ్చి యాతండు వనుపఁ
గా సమావర్తనకార్యంబు నడపి వివాహమై హవ్యకవ్యముల నతిథి
తోషణబాంధవపోషణంబుల సత్యభాషల నిజదారపరతఁ బుత్ర
సంశిక్షఁ గ్రతువిశేషంబుల నొకయాయురంశంబు గడపి గృహస్థధర్మ

తే. వృత్తిఁ గృతకృత్యఁ డగు నగ్ని విడువ కడవిఁ
బూరిపంటల ఫలమూలములను భిక్షు
పూజ సలుపుచుఁ బరిశిష్టములు భుజించి
తపము నేఁత వానప్రస్థధర్మసరణి. 139

క. వానప్రస్థప్రక్రియ, దా నొకపా లాయువునఁ బదంపడి తుదిపా
లైనను సన్నాస్యసాను,స్థానమునకుఁ జొచ్చువాఁడు శాంతాత్మకుఁడై. 140

వ. ఇట్లాయురంశంబులు నాలుగుం జెల్లుట యుత్తమధర్మస్వరూపం బంశత్రయ కాలాచరితం బైనయాశ్రమత్రితయంబు ప్రవర్తనంబులఁ గషాయపక్వం బగు టయుఁ జతుర్థాశ్రమంబుఁ జెందుట కృత్యంబు దాని తెఱుం గెఱింగించెద నవ హితుండవై యాకర్ణింపుము. 141

సీ. ఆత్మయం దగ్ని సమారోపణము సేసి యజన మాంతరముగ నకృతసంధి
విగ్రహుం డగుచుఁ బరిగ్రహవిముఖుఁ డై ముండుండు ననికేతనుండు వృక్ష
మూలవాసియును గపాలధారుండు నేకాకియు నక్రోధకామశోకుఁ
డును గాఁగవలయు భిక్షునకు నిందాస్తుతుల్ వనయందయడఁగంగఁ బానుబరుల

తే. దిక్కువలుకక దివియొల్లఁబిక్కటిలఁగఁ, దాన యున్నట్లు గనుచునేమేనిఁగుడిచి
యొడ్డియేనియుఁగట్టి యొండే శయించు, నతని దేవతల్ బ్రాహ్మణుఁడండ్రుపుత్ర.

---

1. వాయువు మొదల నాలవుపాలు.

క. జననికరములకుఁ దొలఁగును, ఘనభుజగంబులకుఁబోలె గనుఁ బీనుఁగుఁగా
వనితం దనుఁ బాటించిన, ననఘా నరకముగఁ దలఁచు నతఁడు మనమునన్. 143

తే. అతనివలన భూతములకు నభయ మగుట
భూతములదెస నభయంబ యాతనికిని
బుత్ర యీగు లెల్లవియును భూతములకు
నభయ మిచ్చుటఁ బోల వం ద్రారయ్యజనులు. 144

ఆ. జంతుపదము లెల్ల దంతిపదంబులో, నడఁగు క్రియ నహింసయందు సకల
ధర్మములు నడంగుఁ గర్మసంత్యాగికి, నైన భూతదయ సమ్మగుణము. 145

146

వ. కావున.

క. జగముల కెల్ల శరణ్యం, డగుచు నమృతసిక్త మైనయట్టిమనసుతో
విగతాఖిలలేపస్థితి, గగనమున ట్లుండు నతఁడు గణనాథికుఁ డై. 147

148

వ. అని చెప్పి యప్పరాశరనందనుండు వెండియు నిట్లనియె.

వ్యాసుఁడు శుకున కుపదేశించినయంతర్యాగప్రకారము.

తే. హృదయవేదికయందుసమిద్ధమూర్తి, వెలుఁగుచుండు తేజమునందు వేల్చుఁబ్రాణ
ములను యాజి యట్లంతరమున నొనర్చు,యాగమున వీతకల్మషుఁ డై వెలుంగు

క. వినుమాత్మతీర్థసంజే,వనము లెఱుఁగునట్టివానికిఁ దిరుగం
జన వలయునె పెఱచోటుల, కని చెప్పుదు రాశ్రితులకు నథార్థ్యవిదుల్. 150

తే. అవనిఁ బొందదు దివమున నప్రమేయ, మండజంబు హిరణ్మయమండమధ్య
మున వెలుంగు నుజ్జ్వలపక్షినతదాని, నెఱుఁగు సంతతయోగసమేతుఁడనఘ.

క. వినుమాఅంచులుఁ బండ్రెం, డనుపమథారలును నై నిజాస్యము విశ్వం
బును బొదువఁ దిరుగుకాలం, బనుచక్రము దురవబోధ మది యడఁగుగుహాన్.

ఆ. మనసు నింద్రియములఁ బనిగొని పురుషుండు, ప్రచురశిక్ష లేనిరథ్యసమితి
నడపురథికుమాడ్కి నడవడి నవి యీడ్చి, నట్టు లైన నశుభ మాపహిల్లు 153

క. తనకు మహితప్రసాదం, బొనరక యున్నేనిఁ గిల్బ్ల లొలయు నది దృఢ
త్వనిరూఢ మైనఁ జేకుఱు, ననంతపదసిద్ధి దాని కను వెతఁగింతున్. 154

తే. సర్వసంకల్పరహితుఁ డై సత్త్వమున వి,నిశ్చలంబుగఁ జిత్తంబు నిలుపవలయు
సత్త్వసక్తచిత్తంబు ప్రసాదమొసఁగు, దానఁ గాలంబు నడపు టుత్తమవిధంబు.

క. వినుము నివాసస్థానం, బునఁ గంపనరహితదీపము వెలిఁగెడుచా
డ్పున నంతరాత్మ వెలుఁగుచు, ననికి ప్రసాదంబుభంగి యుత్తమధిషణా. 156

క. వినుమతప్రసాదవంతుఁడు, దనయందు నిరంజనముగఁ దన్ననిశంబుం
గనుఁగొనుచు నియతి నియతా,శనుఁ డై యుండుటయొనర్చుశాశ్వతపదమున్.

తే. అతులవేదాంతశాస్త్రమహాంబురాశి,ద్రచ్చి పుచ్చినవనీత మిచ్చితిని స
మాదరంబునఁ గైకొను మనుసరించు, నిర్మలాత్మతపస్వికి నీవు నొసఁగు. 158

ఆ. సకలరత్నపూర్ణసర్వవసుంధరా, చక్రదానవిధియు సరి యనంగ
రాదు విశ్వవేదరాశిసారథ్యాత్మ, విద్య యిచ్చుటకు వివేకధుర్య. 159

వ. అని యుపదేశించి యింక నేమి విన వల తనిన శుకుండు దీనికంటె విన వలయు నది గలదె దీనిన సుదృఢంబుగా ననుగ్రహింపవే యనుటయు ననుకంపావిధేయుం డగుసాత్యవతేయుం డతని కిట్లనియె. 160

క. భూతంబులఁ బచరించుచు, భూతాత్ముఁడు వానిఁ దనవిభూతి నడంచుఁ
భూతాహరణంబు నిజ, దోషతనము దదీయవృత్తి దుర్దశ పుత్రా. 161

క. అవయవము లెట్లు కూర్మము, నివిడించును లోని కడఁచు నెఱి నట్లుల భూ
తవితతి భూతాత్ముండును, బ్రవర్తననివర్తనములపాల్పడఁ జేయున్. 162

క. మాయాశబలుం డై యటు, సేయక పోరామి భూతసృష్టి యొనర్చుఁ
మాయఁ బెడఁబాప భూతని, కాయాభావ మగు నదియ కవిజనముఖ్యా. 163

తే. గగనపవనతేజోజలక్షోగుణములు, సూవె శబ్దాదికంబును శ్రోత్రముఖ్య
కంబునై చెల్లువిషయచయంబునింద్రి, యవ్రజంబునుసర్వంబు నడఁచు శమము. 164

క. విను మైదింద్రియములకును, మనంబు షష్ఠంబు సప్తమత్వము బుద్ధిం
1బనుగొను భవ్యక్షేత్రజ్ఞునియందష్టమత గల్గు సుగుణాభరణా. 165

తే. తలఁచు మనమందు నిశ్చయదశ యొనర్చు
బుద్ధి సరై వికసాక్షిత్వమున వెలుంగు
నంతరాత్ముండు క్షేత్రజ్ఞుఁ డనఁగ వాని
మెఱపు సత్త్వాదిగుణము లై మెఱయు వత్స. 166

తే. స్వస్థతయు దుఃస్థతయు జడత్వమును గ్రమవి
గణన సత్వరజస్తమోగుణము లవి స
మీరితము లగు టడఁగుట యింద్రియంబు
లడరు టొదుఁగుట బుద్ధికృత్యములు పుత్ర. 167

తే. అనఘ యింద్రియములు విషయములు మనసు
బుద్ధియును నాత్మయును గ్రమంబునన యొక్కొ
డాత్మబుద్ధి యనంగ నల్పాంతరంపు
వస్తువులు బుద్ధి 2యిన్నింట విస్తరిలుట. 168

క కనుఁ గన్నె వినుఁ జెవి యై, కొనుఁ జవి జిహ్వాయయి మూరుకొను నాసికయై
తను వై స్పర్శము గైకొను, ననవద్యా బుద్ధి యాత్మయంద నిలుచుచున్. 169

క. ప్రీతిం గడుఁ బొదలు విషా, దాతురతక్ స్రుక్కుఁ దద్వ్యయము లేక సమ
తాన్వితిశయంబున నిలుచును, నేతృత్వంబునను బుద్ధి నెఱుపు గుణములన్. 170

ఆ. తత్స్వభావమెఱిఁగి తా నింద్రియాదిస, ప్తకము వెంటఁ బోక తన్నుఁ గనుచు

1 బనిగొను. 2 యిన్నింట.

నున్న వానిఁ బొంద నోపునె దుఃఖ్వై,న్యంబు సుఖమదంబు నప్రమ త్త. 171
ఆ. జలములందు నిలిచి జలపక్షి మునుఁగదు, మేడిపండు మశకపీడఁ బొరయ
దట్ల విషయసమితియందుఁ దా నది దన,యందు నుండు వికృతి నొంద దాత్మ.
వ. అని చెప్పి మఱియును. 173
క. విను మూర్ణనాభి తంతువు, జనియింపఁగఁ జేసినట్లు [1]స త్త్వము గుణసం
జనకం బగు నది పురుషుఁడు, గనుట యుదాసీనతన వికారము గలదే. 174
ఆ. ఆదినిధనరహితుఁ డగునిరంజనుఁ జెంది, గుణము లెడల విడిచి క్రోధలోభ
ములకుఁజొరవయీనిమునిహృదయగ్రంథి, విరియనడఁచిమోక్షవిభవమొందు.
క. శమసంపద బ్రాహ్మణజ,న్మమునకు సామగ్ర్య మవిన్వినయసారము చి
త్తమున కలవడ్డమునికి భ,యము శోకము మదము హర్ష మనునివి గలవే. 176
క. శమనిరతియు నాత్మజ్ఞా,నముఁ [2]జువ్వే బుద్ధలక్షణంబులు పర్యా
ప్తము లివి రెండు నరయ మో,క్షము సాధించుటకు వేఱు కల్పన లేలా. 177
వ. అనిన విని శుకుండు ధర్మంబులకెల్లఁబరమంబయినధర్మం బెఱింగింపవే యను
టయు వాత్సల్యపరాయణుం డగునబ్బాదరాయణుండు సనాతనంబును మునిస
త్తమసంస్తుత్యంబును నగును త్తమధర్మంబు సెప్పెద నేకాగ్రచిత్తుండ వయి
యాకర్ణింపు మని పలికి యిట్లనియె. 178

ఇంద్రియనిగ్రహం బుత్తమధర్మంబుగ నిరూపించుట.

తే. ఎల్లకడలకు వెలువడునింద్రియముల, బాలపుత్త్రులఁ దండ్రియుఁ బోలె నాఁగు
మవియు మనమును నిశ్చలైకాగ్రభావ, మొందు టుత్తమతపమదియుజ్ఞ్వలాత్మ.
క. అది ధర్మంబుల కెల్లం, దుది యగుధర్మంబు మనసుతో దానిఁ దగం
గుదియించి మేధతోడం, గదియింపుము నియతిఁ బుత్ర కడు గాఢముగన్.180
తే. ఇంద్రియంబుల నాటెంటి నిట్లు విషయ
ములకు నొలయక యుండంగ నిలువరించి
తలఁపు లుడిగి [3]తేనియఁ బ్రమదమున నాను
భంగిఁ దృప్తుఁడ వై యుందు పరముఁ గాంతు. 181
వ. అని వెండియు. 182
చ. తనకుసుమంబులఁ ఫలవితానము మూర్కొన నాన ఘ్రాను నే
రనిక్రియఁ గాన నేరదు పరం బగుతత్త్వము నైజభంగివి
న్నను వున నంతరాత్మగను నైష్ఠికతం గను మింతవట్టుఁ బొ
మెనసినతోలు వాయుక్రియ నీవు దొఱంగుదు పాపపుంజమున్. 183
వ. ఇవ్విధంబున శాంతినొందియవ్యక్తసంభవయు సంకల్పకూలయుఁ గ్రోధపంకయు

---

1 సత్త్వగుణము సం: 2 నుంజూవె బుధలక్షణం. 3 తే నాత్మ మోదమునఁనానుయుండు పదము.

నింద్రియగ్రాహయుఁ గామభుజంగయు మోహతృణచ్ఛన్నయు సంసారసాగర
గామినియు నై ఘోరప్రకార యగుచు నకృతాత్ములకుం గడవ రానియట్టి
లోభవాహిని సత్యతీర్థంబున నుత్తరించి. 184

క. సుత నీవు సుప్రసన్నా,త్మతఁ బొంది నగాగ్రగతుఁడు మహీవారలఁ జూ
చుతెఱంగున నీభూత,ప్రతతిం గనుఁగొనుచు నుండు పరితృప్తుఁడ వై. 185

క. శాంతము భర్మప్రచయం, బంతటికి విశిష్ట మిమ్మహావిద్య మదీ
యాంతర్గకరణము సాఱిగ, నెంతయు సంప్రీతి నీకు నిచ్చితిఁ బుత్రా. 186

వ. అని యిట్లుపదేశించి పరమసంవిదేకాయనుం డగుకృష్ణద్వైపాయనుండు గృ
తార్థీభూతచేతస్కుఁ డగునందనుప్రతిపత్తికి నభినందనవిశేషంబుగా నథార్థ్య
విద్యావిలాసవిషయంబులగువాక్యంబులు మఱియు ననుగ్రహించె వానిం జెప్పె

క. వేదములుఁ బదంగములు స,మాదరమునఁ జదివినను సుయజమానత్వా [ద.
పాదకుఁ డైనను బ్రాహ్మణ,తాదశ దక్కనె ప్రశాంతిఁ దక్కఁ గుమారా. 188

క. ఒరులకుఁ దా వెఱవక తన, కొరులు వెఱవ కుండునట్టియొప్పెడుసమతం
దిరమైన నడవడిం గల, పరిణతచిత్తుండు సూవె బ్రాహ్మణుఁ డనఘా. 189

తే. బంధనంబులలో నెల్లఁ బరమబంధ
నంబు గామంబు దద్వర్జనమున నాత్మ
యభ్రపటలంబు వాసినయమృతకిరణ
పూర్ణమండలమునుబోలెఁ బొలుచు ననఘ. 190

క. పరతత్త్వోపాసనత,త్పరుఁ డై సంకీర్ణకామభావత నున్నం
బురుషసుఖమొందు వృద్ధిం,బొరయుచు వపు వమృతకిరణుఁ బొందినమాడ్కిన్.

క. పొరిఁ బొరి భూతముల గుణో,త్కర మవిశేషాన్వితముగఁ గనుఁగొనుసంవి
త్పరుదుగిఖంబు సుఖముచే, విరియుఁ దరణిచేతఁ దమము విరిసినభంగిన్. 192

ఆ. తనది యనక యేమిధనమునఁ బ్రియ మందు, నెద్ది గుడువకుండ నెసఁగుఁదృప్తి
యిచ్చఁబొందు లేక యెయ్యదిబల మిచ్చు, దానిఁగనుట శ్రుతులతలఁపుగనుట.

క. పరిపాటిఁ గర్మ మెడలఁగ, వయస గుణము లడఁగ విషయవర్గముపొందుం
బొరయక యుండెడుబ్రాహ్మణు, జరయును మృత్యువును బొరయఁ జాలవువత్సా.

తే. అనఘ దేహంబుకంటె వేఱయిన దేహి
సూక్ష్మరూపము శాస్త్రోక్తసుకృతములఁ బ్ర
శాంతజనములు గాంతురు సాధనముల
నాదరింపరు దర్శనానంతరమున. 195

క. ఇనురూపము జలములఁ దోఁ,చినక్రియ బుద్ధిఁ బ్రతిబింబసిద్ధత వెలుఁ గొం
దినయాత్మను బరమార్థతఁ, గనుసత్త్వస్థులకు నిజము గానంగ నగున్. 196

క. అనఘ దివసంబు రాత్రియు, ననునివి భానునకు లేనియట్టులు సతతం

బును బరమయోగయుతుఁ డగు, మునికి వివేకావివేకములు లేకుండున్. 197

క. కరణంబులు దొడరిన ని,ష్కరణత నున్నను శమంబు గలయోగికి సు
స్థిర మగు సమాధి యని ముని, [1]వర శాండిల్యుండు శిష్యవరులకుఁ జెప్పెన్.

సీ. విను మోహబీజసంజనితంబు గామద్రుమంబు ప్రమాదజలంబు దనకుఁ
బరిషేచనంబుగఁ బెరుఁగు నజ్ఞానస్థిరాధారకలిత మై యం దసూయ
పత్త్రసంపద యది చిత్రతరంబు మానస్కంధదృఢత నున్నతి వహించు
శోకశాఖంబు ననేకచింతోపశాఖంబు బురాకృతకర్మసార

తే. ఘనముఁ దృష్ణాలతాపరిగతము నగుచుఁ
బొలుచుఁ దత్ఫలములకు లుబ్ధులు గడంగి
ప్రాఁకి పడుదురు విడువు శస్త్రముగ నది వి
ఖండితము నేసి బుధుఁడు దుగ్ధఖములఁ దొఱఁగు. 199

సీ. పురము శరీరంబు [2]బుద్ధి తత్స్వామిని సర్వార్థచింతన సచివపదవి
నడచుచు నుండు మనంబు శబ్దాద్యంబు లై చెల్లువిషయంబు లైదుఁ దగు పు
రోహితవర్గంబు శ్రోత్రాదు లగునింద్రియంబులు పౌరజనంబు లిట్లు
పరఁగెడురాజ్యంబు పరిభోగమునకు దూషకు లైనదొరలు రజస్తమములు

తే. [3]వారికలపులఁ బడు బుద్ధి నేర కుండి
మసుతోడ వేర్పడినఁ దానును మనంబు
నేకముఖతఁ గార్యము సూచునేని దుష్ట
లడఁగుదురు భోగ మవ్యయ మగుఁ గుమార. 200

వ. అని చెప్పె ననిన విని పాండవాగ్రజుండు భీష్మునితోఁ గార్యబలంబును వీర్య
బలంబును మనోబలంబునుం గలుగు నుత్తమఖ్యాతిపతు లనేకు లీకయ్యంబున
మృతులైరి నిజప్రాణంబునకు నొక్కరుండు నొడయుండు లేక తక్కి మృత్యు
వనునది యెయ్యది యేమిటం గలిగె నెట్లు ప్రజల సంహరించు నెఱింగింపవే
యసుటయు నతం డి ట్లనియె. 201

భీష్ముఁడు ధర్మరాజునకు మృత్యుదేవతతెఱం గెఱిఁగించుట.

సీ. [4]విను మకంపనుఁ డనుమనుజేంద్రుఁ డాత్మజుఁ డాహవంబున మృతుఁడైన వగపు
గదురంగ సుండి నారదు నలవోక వచ్చినవానిఁ గని సవిశేషభ
యుతముగా నాతిథ్య మొనరించి తనవగ పెఱిఁగించుటయు నమ్మునీశ్వరుండు
గరుణ శోకనిరాసకారణం బైనయాఖ్యాన మొక్కటి సెప్పె దానితెఱఁగు

తే. దేటపడునట్లుగాఁ బరిపాటితోడ, నఖిలమును నెఱిఁగించెద నవహితుండ
వై వినంగ నీయడిగినయర్థమునకు, బోధకం బగు నది నకురుభూపవర్య. 202

వ. అజుండు జగంబులు సృజియింప జంతుసంతానంబు వెరిఁగి సమ్మర్దం బధికం బై

---

1. వరుఁ డగు శాండిలుఁడు. 2 బుద్ధియ తత్స్వామి. 3 వారికఅపులఁ 4. అనుకంపకుండను.

యూర్వ వోవనీయ ట్లయిన నద్దేవుండు సంకటపడి సంహారప్రకారంబు విచారింపం దదీయచిత్తంబు కార్యదాహంబున మహాదహనుండు జనియించి జగంబులు దహింపం జొచ్చిన. 203

తే. త్రినయనుఁడువచ్చియాతనిఁ దేర్చెనాతఁ, డాతెఱం గెఱిఁగించియయ్యగ్ని నుడిపె
నపుడుపుట్టెఁ దదీయేంద్రియవ్రజమున, నొక్కయంగన రక్తాక్షి యుజ్జ్వలాంగి.

వ. పుట్టి దక్షిణాభిముఖయైపోవం గని కమలసంభవుండు పిలిచి మృత్యువ ప్రజలఁ
బ్రబలదుర్బలభేదంబు లేక సంహరింపు మనుటయు నవ్వనితవనటం గన్నీరొలుక
నీ కుద్భవించి క్రూరకర్మంబు నేయుదునే ధర్మకార్యంబునకుం బనుపు మని
పలికిన నయ్యశ్రుబిందువులు దోయిటం బట్టి యద్దేవుం డమ్ముద్ధియతో నిదియ
పనిగా నుదయించినదానవు నీవు ప్రజాసంహారంబు సేయ వలయు ననపుడు
నాబాల గాలిం దూలుతీవయుంబోలెఁ గంపంబు నొందుచు. 205

క. మనుజుల హరించి బొంధవ, జనమున శోకంబుఁ జూడఁ జాలుదునె తపం
బున కేఁగెద సదయంబుగ, ననుజ్ఞ నేయంగ వలయు ననిప్రణమిల్లెన్. 206

వ. దానికి నరవిందసంభవుండు మందస్మితంబుతో నిట్లు లగు జంతుసంహారంబు
నీ కవశ్యకర్తవ్యంబు దానిం జేయమి సువ్వె యధర్మం బని నిర్బంధించిన నూర
కుండి యన్నాతి పదంపడి యల్లన సురిఁగి ధేనుకాశ్రమంబున కరిగి యత్యంత
దీర్ఘకాలంబు ఘోరతపంబు నేసి కౌశికి గంగ నంద యనునదులకుం బోయి
వాయు వాహారంబుగా నతిదుష్కరవ్రతంబు లనేకవర్షంబు లాచరించి హిమ
శిఖరిశిఖరంబునకుం జని చతురాననప్రీతికరం బగునిష్ఠాతిశయంబున సంయ
మంబు దాల్చి యుండ నద్దేవుండు. 207

క. సన్నిధి నేసి తపము మెయి, నున్నఁ బ్రయోజనము గలదె యుడుగుము పుత్త్రీ
యన్న శరణంబు వేఁడెద, నన్ను దయం గావు మనియె నాతి యతనితోన్. 208

వ. అనిన విని యమ్మహాత్ముండు. 209

తే. ప్రజల హరియించు టిది నీకుఁ బరమధర్మ, మేను బొంకెదనే దీని నెల్లభంగి
నాచరింపన వలయు మత్ప్రార్థనంబు, భగ్న మొనరించు టొప్పదు పద్మనయన.

వ. మఱియు నొక్కవిశేషంబు సెప్పెద నీయశ్రుజలంబు లేనంజలిపుటంబునంబట్టు
కొనుంగుదు గాదె యవి నానావ్యాధిరూపంబుల మానవుల బాధించుఁ గామ
క్రోధంబులు వానికిం దోడుపడు వారు దానన తెగుదురు నీవునిమిత్తమాత్రం
బింతియ నీకు వరం బిచ్చెదను. 211

తే. పురుషుఁడును నంగనయును నపుంసకుండు, నగుము పుత్త్రిక పురుషుని నంగననున
పుంసకునిఁ జంపువేళలఁ బొంద కుండు, పాపమును నిది ధర్మమై పరఁగు నీకు.

వ. అని పలుకుటయు నప్పాలంతి శాపంబునకు వెఱచియు నది యట్టిద కాక యను
తలంపు దోఁచియుఁ బ్రజాసంహారంబు సేయునధికారంబు పూనె మృత్యుదేవత

ప్రాణాపహారిణి యగుఁ బ్రాణిజాలంబు దేహంబులం బాసి దేవాదిభావంబులం
బొందుచు మగుడ మనుష్యత్వంబు నొందు చుండు. 213

తే. భీమనాదుండు భీముఁ డుద్దామఁ డప్ర
తర్క్యతేజోమయుఁడు జగత్ప్రాణుఁ దొడలు
మనుపఁ జెఱుపంగ నొడయుండు సనుట మగుడ
నరుగు దెంచుట వింత గా దతని కెందు. 214

వ. అనిసం దొల్లియు నిది వింటి నాఁ డత్యంతశో కాక్రాంతుండ నగుట నవ్వినికి
రి త్తవోయె నేఁ డీయుపాఖ్యానంబునయర్థంబు పరిజ్ఞాతం బయ్యె. 215

క. అని పలికి యధిప కుంతీ, తనయాగ్రజుఁ డిట్టు లనుఁ బితామహుతో స
జ్జనకోటి ధర్మమునకును, మనమున వెఱచు నది యింతమాన్యం బగునే. 216

వ. ధర్మంబు తెఱం గిట్టి దని నిరూపించి యనుగ్రహింపుము. 217

సీ. అనుటయు నతఁ డిట్టులనియె వేదంబులమీఁదిభ క్తియు దృఢస్మృతియుసమ్య
గాచారమును రుచిరాకారములు ధర్మమునకుఁ గొందఱు బుధజనము లర్థ
మగుఁ జతుర్థాకారమం ద్రయినను బొడి దప్పియు బొంకియు ధనము గూర్చు
టెల్లపాపములకు నెక్కుడు బొంకమి పరులసొమ్ముల కాస పడమి సర్వ

ఆ. ధర్మములకు నధికతరములు విధివిహి,తంబు గానియట్టిధర్మ మనఘు
చవుట నిడినవిత్తు[1]చాడ్పున రూపించి, చేయ నిహపరములఁ జెందు సుఖము. 218

వ. ధర్మంబు తెఱంగు సూక్ష్మంబు ధర్మంబులు బహువిధంబు లట్లు గావున [2]ధర్మ
సర్వస్వనై జస్వరూపనిరూపణంబు నేసి కరతలామలకంబుగాఁ బలికెద నాక
ర్ణింపుము. 219

క. ఒరు లేమేమి యొనర్చిన, నరవర యప్రియము దనమనంబున కగుఁ దా
నొరులకు నవి సేయ కునికి, పరాయణము పరమధర్మపదముల కెల్లన్. 220

వ. అని చెప్పినం బ్రీతుం డైతాతకుం బ్రణమిల్లి పాండవాగ్రజుండు ధర్మస్వరూప
నిరూపణం బింత యొప్పునే యని యభివర్ణించి యాగ్రహంబున నేమేనియు
నడుగుచున్న వానింగా నన్నుం దలంపవలదు వలవనియట్టిది యడుగం దెలిసికొను
టకైవలయునది యడుగుదు నట్లుంగాక యడిగినదానిన యడుగుటయుం గలు
గుఁ గృప నాదరింపుము సమ్యగాచారంబు ధర్మాకారం బని నిర్దేశించితి వృత్త
మాచారప్రకారం బెఱిఁగింపవే యనుటయు నమ్మనుజపతికి నమ్మహితాత్ముం
డి ట్లనియె. 221

తే. వేద మాచారములఁ జెప్పువివిధగతుల, సకలహిత మగునట్టియాచార మరయ
ననఘు వేఱొండు గలదె మహాత్ము లెద్ది, యాచరించిరి దానిఁ జేయంగవలయు.

వ. అని పలికి తొల్లి జాజలి యనుమునికిఁ దులాధారుం డనువణిగ్వరునితో సంవా

---

1 చాడ్పు నిరూపించి. 2 ధర్మస్వరూపనిరూపణంబు గరతలా.

దంబు గలిగె నది యితిహాసరూపంబునఁ జెల్లు నేతద్విషయం బయి యుండు
దానిం జెప్పెద నాకర్ణింపుము. 223

జాజలితులాధారుల సంవాదప్రకారము.

చలనంబు లేక జాజలి తపోనిష్ఠ నాసీనుఁ డై యుండఁ బిచ్చికలు గూఁడు
సీ. గావించెఁ దన్మస్తకంబున నమ్మిథునము గారణముగ నండములు గలిగి
పిల లె వ రించి యెలెడ కెర గొన నరుగుచు మరలుచు నవియు నవియు
నగ్గూఁటఁ వసియింప నతఁడు దయాళుఁ డై వానిఁ జోపక యుండి వత్స తనదు
తే. నియతి కెద మెచ్చి యీధర్మనిష్ఠ యెందుఁ
గలదె యనుటయు మ్రోసె నాకాశవాణి
ధర్మపరుఁ డైనయత్తులాధారుఁ డింత
యూఁడఁ డి ట్లూఁడ నే లని యద్భుతముగ. 224

వ. అట్లు మ్రోసిన విని వెఱఁగుపడి యత్తులాధారుం గాన వలయు ననిఁ తలంచినం
దులాధారుండు వారాణసీపురంబున నున్న వాఁ డనువాక్యంబును నంబరంబున
వీతెంచె నమ్మునియును మత్సరభరితుఁ డగుచు నప్పురంబునకుం బోయి జనసం
పూజ్యవాణిజ్యంబునం బ్రవర్తిల్లు నతనిం గాంచిన నతండు సముచితసత్కారం
బాచరించి యి టనియె. 225

తే. పిచ్చికలు గూఁడు శిరమునఁ బెట్టి తారుఁ, బిల్లలును సుఖలీల వర్తిల్లుచుండఁ
జిత్తవికృతి లేకెట్టులు నేయు దయ్య, తపము సంభావనీయవర్తనుఁడ నీవు. 226

వ. అనినఁ దదీయబోధనంబునకు విస్మయం బందుచు విప్రోత్తముండు నీవు వణిగ్వ
ర్తనంబున నుండ నెవ్విధం బగుధర్మంబున నివ్వి శేషంబు గలిగె ననవుడు నతం
డతని కి ట్లనియె. 227

సీ. విలుచుట నమ్మట నొలయదు వంచన యర్థాలాభంబున యనుభవింతు
సరి సిద్ధ్యసిద్ధులు సమలోష్టకాంచన మై యుండు మనసు నిందాభినుతులు
హింసయు నాత్మప్రశంసయు లేవు భూతంబులయం దెల్ల దయ ఘటిల్లు
నభయదక్షిణ మగు నంచితసత్యయాగము సెల్లుఁ గోర భోగమును యశము
తే. నెవ్వరికి మేలు సేసిన నింత సేసి, నాఁడ ననుబుద్ధి మమత యెన్నండు నాకుఁ
గలుగ దేమిటనేనియు వలపు నొల్ల,మియును బుట్టదు నిక్కమింతయు మహోత్త.

క. లోకం బెల్లను నేఁ జి,త్రాకారము గాఁగఁ జూతు న ట్లగుట మనం
బేకార్యములం దగులదు, కోకనదదళాంబుబిందుగుణ మొనరంగన్. 229

230

వ. అనిన విని జాజలి తులాధారున కి ట్లనియె.

తే. తపములును యజ్ఞములు నీవు ధర్మములుగఁ,బలుకవైతివి యార్యసంభావనీయ
పదము లగుకర్మములలోనఁ బరిగణింపఁ, బడవొకో వేదశాస్త్రతత్పరులచేత.

చ. అనవుడు నాతఁ డిట్లను నహంకృతియుక్తముఁ గామసంశ్రితం

బును నగునేని నట్టితపముఁ ఫలకాంక్ష యొనర్చుయజ్ఞముఁ
ఘనతరలోభవృత్తి యనుకాన్పున మెచ్చదు దేవకోటి వా
న నగు [1]గతాగతంపుభ్రమణంబులు గీళ్లులు గాక మేలులే. 232

ఆ. నిత్యతృప్తుఁడైన సత్యయజ్ఞునియెడ, దేవతలును నధికతృప్తి లగుదు.
రమరతృప్తివలన నవ్యయానందంబు, సంఘటిల్లుఁ జూవె సంయమీంద్ర. 233

తే. అనిన జాజలి యట్లేని ననఘ నీవు, కర్మ ముడుగమి కెయ్యది కారణంబు
మాకునెఱిఁగింపుమనుటయు మహితబోధుఁ,డగుతులాధారుఁడిట్లనునతనితోడ.

క. ధర్మాత్ముఁడు సంతత, ధర్మసఖుఁడు నై యసంగతానిష్ఠ మతిఁ
నిర్మలుఁ డగువానికి ని,ష్కర్మత్వానందసిద్ధి గలుగు మునీంద్రా. 235

ఆ. నగము లెల్లఁ బుణ్యనగములు నదు లెల్లఁ, బుణ్యనదులు వినుము భూసురాగ్ర
గణ్య [2]యకలుషం బకర్దమ మనఁ జాలు, నాత్మతీర్థ మెఱుఁగు నకలుషునకు. 236

క. కారణములవలనఁ గృత, ప్రారంభం బైనకర్మ మంచితగతికిం
గారణమే కర్తవ్య,త్వారబ్ధక్రియలయట్టు లనఘుచరిత్రా. 237

వ. అని చెప్పి యంత నిలువక. 238

క. వినుమంచివారిచే నై,నను నితరులచేతనేని నాయెఱిఁగినయీ
యను వొప్పదో మేలో యను, ననుమానము వాపుదమె మహాధర్మనిధీ. 239

వ. అప్పని మనచేత నయ్యెడి నీవు దండ్రివోలెం బెనిచిన మగగి నీతోనరుగు దెంచి నీశిరంబు చక్కటిచదలం జేరువం బొలయునిప్పులుఁగులం బిలిచి కరంబుల ధరియించి యుపలాలింపుమా యనుటయు జాజలి వానిం బిలిచిన నది దివిన నిలిచి యతనితో ని ట్లనియె. 240

చ. మునివర ధర్మదేవత మమున్ బనుపఁ నిను నారయంగ వ
చ్చినభటసంఘు మేము వినుచెప్పెద మీసు గలంక పోరితం
బనునివి మత్సరంబు గలయట్టిమనంబునఁ బుట్టు హింస వీ
నన జనియించు సంయమిజనంబు విమత్సర మైన మే లగున్. 241

తే. స్పర్ధ సద్ధర్మమునకు నాశని సుధర్మ, నాశనముఁజేసి నరుఁడు వినష్టభావ
మొందుఁగావున సంస్పర్ధ యుడుగవలయు, నిర్మలశ్రద్ధగైకొని నీపుణుఁడనఘు.

క. శ్రద్ధ [3]రవితనయ సాత్త్వికి, బోద్ధవ్యావాప్తి శుభముఁ బొనరించు మన
శ్శుద్ధిస్వరూప దానిఁ బ్ర,బుద్ధుఁడు వాటించుఁ జూవె పురుషాత్మకఁగన్. 243

క. అమరులు విమలశ్రద్ధా, సమేతములు గానితాపసత్వముఁ గ్రతుమ
త్త్వముఁ గైకొన రాసువిశే,షము గలిగిన మెత్తు రది ప్రశస్తం బనఘా. 244

క. విను మునివర వాగ్వృత్తియు, మనఃప్రవర్తనముఁ [4]గాచు మహితశ్రద్ధా.
ధనసంపద శ్రద్ధ యనం, జనునది జీవాత్మసుప్రసన్నత సుమ్మీ. 245

---

1 గతాగతంబు భ్రమణంబులు. 2 యపరుషం. 3 ఋషితనయ. 4 గాంచు.

తులాధారుఁడు జాజలికిం జెప్పిన బ్రహ్మగీతలు.

వ. అని మఱియు నిట్లను బ్రహ్మగీత లనువాక్యంబు లాకర్ణింపును. 246

క. యాగంబునందు శ్రద్ధా,యోగము గలయశుచి శ్రద్ధ యొనరనిశుచి పు
ణ్యాగమసంపదఁ దుల్యులు, గా గణుతించిరి నిరూపకత నమరవరుల్. 247

క. వినుమజుఁడు శ్రద్ధ యతిపా,వని యది గలవాఁడు గౌరవశ్రేష్ఠుం డా
తనియన్నము భోజ్యతరం, బని నిర్దేశించె నెల్లయమరులు వినఁగన్. 248

ఉ. వారక వడ్డి కిచ్చి కుడువక వెర వారినదానశీలు నె
వ్వారికిఁ జేయుఁ జూపక ధ్రువంబుగ లోభగుణంబ పట్టి ని
స్సారత నుండు వేదవిదు సామ్యముఁ జేర్చి రమర్త్య లందు న
వ్వారిజసూతి దాని యగువాఁ డధికుం డనియెఁ హావిర్విధిన్. 249

ఆ. దానగుణము శ్రద్ధ లేనివానికి లేదు, గాన యివ్విధమునఁ గమలభవుఁడు
నిశ్చయించె నీవు నిర్మలశ్రద్ధాభి, పూతమతివి గమ్ము పుణ్యచరిత. 250

ఆ. వినుము శ్రద్ధ గలుగుమనుజుఁడు పాపంబుఁ, దొలఁగఁద్రోవనేర్చుఁ దోలు డిగ్గ
నూడ్వ వెరవు గలుగునురగంబుచాడ్పునఁ, గాన మేలు శ్రద్ధధానుఁ డగుట. 252

వ. అని వెండియు. 252

ఆ. మత్స్యరాదిచిత్తమాలిన్యములు శ్రద్ధ, గలమనంబునందు నిలువ నేర
వనిఁ దేఱి యిట్టు లనియె జాజలి తులా,ధాకతోడ [1]నిభృతిఁ గౌరవేంద్ర. 254

క. మునులవలనఁ దత్త్వం బే, విన కుండుటఁజేసి యిట్టివిధను గలిగె నా
కనఘా నీవాక్యంబుల, మనంబు దెలి యొందె శాంతి మరగెద నింకన్. 254

వ. అనిన నభినందించి తులాధారుండు. 255

క. తనతన తెరువునఁ గర్మం, బనుష్ఠితం బైన మేల యనఘ నివృత్తిం
గని శ్రద్ధఁ గూర్పఁగా నే, ర్పెనయంగా వలయు దాని [2]యెడయం దతఁడున్.

ఆ. అట్ల కాక యని ప్రియంబుమై వీడొక్కని, జాజలియును జనియె రాజవర్య
యిహపరముల నెసక మెసఁగసౌఖ్యముతులా,ధారుఁడునుసమున్న తత్త్వమొం దె.

క. ఆవణిజుఁడు ధర్మస్థితి, దేవతలును మెచ్చునట్లు దెలియఁగఁ బలికెఁ
నీ వీవాక్యము లన్నిట, భావం బలవతిచి కసటువాపుము వత్సా. 258

వ. అని చెప్పినం బ్రమదంబు నొంది. 259

క. సుఅసరిదాత్మజుతోఁ గురు, నరపాలోత్తముఁడు వినయనమ్రుం డగుచుం
జిరమో కార్యసమీక్ష య,చిరమో వలయునది కరుణఁ జెప్పు మనవుడున్. 261

వ. అతం డతని కిట్లనియె.

క. త్వరితము సేయఁ కార్యము, నిరంతనవిమర్శనముగఁ జేసి యొనర్చ్
ధరణీశ్వర యోటువడఁడు, పురుషుఁడు సిద్ధియునువానిఁ బొందు దృఢముగన్.

1బ్రీతి. 2 యెడ నను డతఁడుఁ.

క. తా లిమి లేనిజనంబులు మే లెఱుఁగక యట్టివానిమీఁదను జాడ్యం
బా లస్యం బిది యని దో,షాలోచన మాచరింతు రది మతి యగునే. 263
వ. అని చెప్పి వెండియు ని ట్లను నీయడిగినయర్థంబు మే థాతిథి యనుమునిసుతుం
డు చిరకారి యనువానివృ_త్తంబు వినినం దెలియు దానిం జెప్పెద. 264

చిరకారి యనుమునికుమారునిచరిత్రము.

క. అతఁడు చిరకాలసువిచా,రితంబుగాఁ జేసి యాచరించుం గురుభూ
పతివర్య యొద్దియును నది, గతముగఁ జిరకారినామకంబునఁ బరఁగున్. 265
సీ. విను మొక్క_కారణంబున ముని పత్నిపైఁ గోపించి చంప నొక్కొ_డుకుఁ బనిచి
యెటయేని వెడలి పోవుటయును బను లెల్లఁ జిరవిచారముతోడఁ జేయుఁగాన
యచ్చిరకారి యి ట్లని విచారించె జనకుపంపు సేఁత మానంగ రాదు
తల్లిఁ జంపుటయును దగదు తండ్రితలంపు దప్పింతుఁ గాకని తలఁతునేనిఁ
తే. గల్మషం బంద్రు దాని సత్క_ర్మవిదులు, మాతృరక్ష గ_ర్తవ్య మెమ్మాడి_క్కైనఁ
బు త్రభావమసా్వతంత్ర్య మునకు నెలవు, పాపమడఁగింప నెవ్వలనోపునొక్కొ_.
క. జననీవధంబు సేసిన, ననుమానమె నరక మగుట యని యుడిగితిఁ బో
జనకావమాన మొనరిం,చినవానికి నరకమున వసింపఁగ వలదే. 267
తే. తల్లి [1]భస్త్రిక బీజంబు తండ్రి వెట్టు, వంశధరణార్థముగ నిది వారిభంగి
యేను బొత్తులవాఁడ నయ్యెరువురకును, వీరలం దిప్పు డెవ్వరి విడుచువాఁడ. 269
వ. అని విచారించి తలంచుకొని. 269
క. జనకుఁడ యే నై జన్మిం,చినవాఁడను జనకుపంపు సేసినఁ బాయుం
దనయునిపాపము లనియును, విని యుండుదుఁ దలఁపు లింక వేయును నేలా.
క జనకుఁడు దపమును ధర్మం,బును విద్యయుఁ బరమదైవమును గావున నా
తనికిఁ బ్రియం బగుపని నే,సిన దేవత లెల్లఁ బ్రీతిఁ జెందుట గల్గున్. 271
వ. అని వితర్కించియుఁ దల్లి తెఱుంగుఁ దలంచి. 272
చ. కరచరణాదిసంఘటితకాయము సంజననంబు వహ్నిపు
ట్టరణికిఁబోలెఁ దల్లి దెస నైనది గాదొకొ యట్లుఁ గాక దు
ర్భర మగుగర్భఖేదమును బట్టికి నై నిజదేహచింతపై
భర మొకయింత లేక పడుపాటులు నక్కట యొక్కు[2]డింతకున్. 273
ఆ. వచ్చి పోయి చూచువాఁడు గా కిడుమలఁ, బడునె తల్లివోలెఁ బట్టితోడఁ
డండ్రి చెప్పు నిట్లు ధర్మశాస్త్రంబులు, నంబ గౌరవమున నధిక యగుట. 274
ఆ. బాలుఁ డైనఁగొడుకు ప్రౌఢుఁ డైనను వృద్ధుఁ,డైన నొక్క-విధమయర్మిలియును
నరయుభర్తయుఁ దల్లి కాపదార్థంబు జ,గంబుకలిమి కెల్లఁ గారణంబు. 275
ఆ. క్షుద్రజంతువులకు గురులకు నెమ్మెయిఁ, దలఁప నొక్క-రూప తల్లి వలయు

---

1 ధాత్రిగ; ధాత్రిక. 2 డొంతయ్యున్.

నూఱఁడిల్లఁగలదె యొండుసోటుల సువ,స్తువు నివాస మైనచోటఁ గాక. 276

క. అప్పుడ యసమర్థం డగు, నప్పుడ దుర్గిఖి యగు శూన్యమై తోఁచు జగం
బప్పుడ మాతృవియోగం, బెప్పుడు వాటిల్లె నపుడ యెంతయుఁ దూలున్. 277

క. కలవాఁడు లేనివాఁడు స,బలుఁ డబలుఁడు మూఢబుద్ధి ప్రౌఢుం డనఁగా
వలదెవ్వరి కైన జనని, కలిమియ యత్యంతసౌఖ్యకర మై యుండున్. 278

తే. ఇట్టిజనని వధించుట యెల్లభంగి, నధికపాపపయో రాశియందు ముంచు
దీని నెఱుఁగండె పసులవాఁడైన వధకు,నేల తెంపువాటిలుఁ జేతు లెట్లులాడు. 279

వ. అని యిట్లు పెక్కుభంగుల నూహించుచుఁ జిరకారి యగుట నతండు శీఘ్రకా
రి గాక యుండం దడ వెంతయేనియుం గలిగె నంతకుం దదీయజనకుండు. 280

క. వెడపనికి నాలిఁ జంపం, గొడుకుఁ బనిచి వచ్చినాఁడఁ గ్రూరత్వమునం
గడవంబడునొకో పని యని, కడువెసఁ జనుదెంచె నశ్రుకణములు దొరఁగన్. 281

వ. అట్లు సనుదెంచు నప్పుడు. 282

క. చిరకారి [1]యెట్లునుం దన, చిరకారితఁ జూపుఁ గాక శీఘ్రపుఁ జేతఁ
దురటిల్లఁ జేయునే నను, వెరవరి వాఁ డిట్టిపనికి వేగిరపడునే. 283

వ. అని పుత్రు నుద్దేశించి. 284

చ. చిరముగ గర్భవాసమునఁ జెందితి పుత్ర చిరంబు గాఁగ ని
న్నరసెఁ గదయ్య తల్లి యనయంబును నేఁ బనుపంగఁ బూనియుం
జిర మగునట్టి యిత్తెఱఁగు నేఁత దలంచితయేని సత్కృపా
పర చిరకారి నాఁ బరఁగు భాసితనామము సార్థకం బగున్. 285

ఆ. నాకు నాతపంబునకు నింద రా కుండ, దురితభయము నిన్నుఁ బొరయ కుండ
నెమ్మి జేసి తన్ను నీచిరకారిత, సకలభూతములును సంస్తుతింప. 286

వ. అనుచుం జనుదెంచి నివాసంబు ప్రవేశించినం గని చిరకారి నిజకరంబున నున్న
వధసాధనంబు డిగ్గ విడిచి యగ్గౌతమవంశవర్యచరణంబులు శిరంబు సోఁక
బ్రణామంబు సేసెం బత్నియుం జాఁగి మ్రొక్కె నయ్యిరువుర నెత్తి శోక
బాష్పంబు లానందాశ్రువులు గా నమ్మునివరుండు దనయుని గాఢాలింగనం
బును మూర్ధఘ్రాణంబునుంజేసి దీవనలం బొగడ్తల నభినందించి దానును
హారును సుఖాసీను లై యుండి యి ట్లనియె. 287

క. కార్యవిచారము చిరముగ, ధైర్యముతో నడప వలయుఁ దత్తత్క్రియలం
దార్యుఁడనార్యుఁడు వీఁడని,యార్యులు సేయుదురు నిశ్చయమును[2]జిరముగన్. 288

క. మిత్రత్వము శత్రుత్వనుఁ, బాత్రతయు నపాత్రతయును బరికించు సుచా
రిత్రుఁడు చిరతరగణనా, సూత్రితనుగ దాన నెల్లశుభములు నొందున్. 289

వ. అని నిర్దేశించె నట్లాచిరకారిచిరకారిత్వంబు సఫలత్వంబునొందివినుతింబొందె.

---

1 యెప్పుడుం. 2 దిరముగన్.

క. కావునఁ గురువంశో త్తమ, నీవును సదసత్ప్రకారనిశ్చయము చిరం
బై వఱిలఁ జేయుమీ యది, గావించుం జిరము లైన కార్యఫలములన్.291
క. వినుఁ మచిరవృ త్తిఁ జేసిన, పని కర్తకు నావహించుఁ బశ్చాత్తాపం
బనఘా చిరభావితశు,ద్ధినిరూపణకృతము శుభముఁ దేజముఁ దెచ్చున్. 292
వ. అనిన విని ధర్మపుత్రుండు ప్రజల శిక్షించువెర వెట్టి దని యడిగిన నాపగానం
దనుండు దొల్లి ద్యుమత్సేనుం డసురాజునకు నిజతనూజుం డగుసత్యవంతుతో
డ సంవాదంబు గలిగె నది నీయడిగినయర్థంబునకుం బ్రకాశకం బగుఁజెప్పెద
నాకర్ణింపును వా రిద్దఱుం బ్రజాశిక్షతెఱంగు మాట లాడుసమయంబున.293
సీ. వధము ధర్మంబుగా బుధులు సెప్పుదు రని యనుశాసనము సేయుజనకుతోడ
సత్యవంతుఁడు హింసకృత్యకర్మం బగునేని నకృత్య మిం కేది యనుడు
మ్రుచ్చులు ప్రల్లదుల్ సచ్చువారల యట్లు గా కున్న [1]బాధలు లోకమునకుఁ
బుట్టవె యనిన నబ్భూపతి యమ్మాట కతఁడు సంపుట దక్క నన్యదండ
తే. విధిన శిక్ష సెల్లించుట వెరవుగాదె, నావుడును బతి యట్లేలనడచు దృష్టి
దండవాగ్దండధనదండతనువికార, దండములు నేయునది తప్పు [2]దర మెఱింగి.
క. వినుఁ చంపఁ దగినతప్పున, కనఘా చంపుటయు వలయు నాఫ్తుఁడు బాధుం
డనుజుఁడు దనుజుఁడు ననుమ, న్ననయును దుష్టునెడ రాజునకుఁ బాప మగున్.
తే. తాను మున్ను వినీతుఁ డై తనదుమంత్రి
వరులఁ బుత్రుల భృత్యుల వరుసతోడ
వినయవంతులఁ జేసి భూవిభుఁడు ప్రజకు
రక్షణము సేయ నిహాముఁ బరంబుఁ గల్గు. 296
క. దోష మరసి కామంబును, రోషంబును లేక తగినరూపునఁ జేయం
బోషక మగు ధర్మమునకు, వైషమ్యవిహీన మైనవధము కుమారా. 297
క. చంపఁగఁ జూచియు లోభము, పెంపునఁ గ్రోధమునఁ గామపీడను మది శం
కింపక దుష్టులు గీ డొన,రింపఁగఁ జూడమె కలంక రేఁగు నహింసన్. 298
ఆ. వినుఁ మహింస విప్రజనులకు నెల్ల భం,గులను వలయుఁ బ్రజలవలనఁ గరుణ
గలిగి వారిఁ గీడు గదురక యుండంగఁ, గాపు పతి కహింసకత్వ మనఘ. 299

కపిలగోసంవాదప్రకారము.

వ. అనియె నని చెప్పిన విని యజాతశత్రుండు తాతతో నవశ్యకర్తవ్యంబు గృ
హస్థధర్మంబో పరిత్యాగంబో నిరూపించి చెప్పవే యనిన నతండు రెండును
సూననీయధర్మంబుల కపిలగోసంవాదం బనునితిహాసంబు వినుము దాన నీవి
తర్కంబు వినిశ్చయదశం బొందునని పలికి యి ట్లనుఁ గపిలుం డనుసంయమి
సత్తముం డుత్తమాకృతియు భీతిరహితయు నహుషసంభావితయు నగునొక్క

1 నాథులు 2 తల మెఱింగి; దల యెఱింగి.

గోవుం గాంచి నీవు వేదస్వరూపవు గావే యని పలికె నమ్మాట వేదంబులవలని
యాదరంబు లేమిం జేసి వెడలినదిగా నూహించి యప్పుడు గెలన నున్న సూర్య
మరశ్మి యనుమని సూక్ష్మరూపంబున నగ్గోవునందుఁ బ్రవేశించి. 300

క. వేదములు డాంభికత్వా, పాదనములు గాఁగ యతులు వలుకుదు రవి స
ర్వాదరణీయంబులు నీ, కాదరపాత్రములు గావొ యని పలుకుటయున్. 301

వ. అగ్గోవున కతం డిట్లనియె. 302

క. వేదములవలన నాకు న,నాదరమును నాదరమ్ము ననురెండును లే
వేది గతంబుగ నడిగితొ, నీదుతలం పెఱుఁగునట్టినేరిమి గలదే. 303

వ. అయినను నాయెఱింగినంత నెప్పెద నాకర్ణింపుము బ్రహ్మచర్య గృహస్థధర్మవా
నప్రస్థవృత్తి పరివ్రజనంబు లనునాలుగాశ్రమంబులును దేవయానంబుల యత్తె
రువుల నడచుట సంసారులకుం గర్తవ్యంబు గావున. 304

క. వారలకు వేదవిహితా, చారంబులు వలయునది ప్రశస్తము హింసా
ప్రారంభ మాచరించుట, యారయఁగా మేలొ కీడొ యంచితమూర్తీ. 305

వ. అనుటయు సూర్యమరశ్మి యతని కిట్లనియె. 306

క. అలఘుమతిని యజ్ఞార్థం,బులుగాఁ బశువులను ధాన్యములఁ గల్పించెఁ
జలజభవుం డదిగాకయుఁ, దలకొని యజ్ఞంబు లతఁడు దాఁ జేయఁ డొకో. 307

క. విను మజ్ఞునకును బ్రాజ్ఞున,కును గలయది దివ్యసుఖము గోరుట దివ్య
త్వనిరూఢి యాగకరణం,బునఁ దక్కఁగ నొంటఁ గలుగఁ బోలునె చెపుమా. 308

క. అమలినగృహస్థధర్మో, త్తమమున్ గల్మషహరంబు దైవతసంభా
వ్యము నైనయజ్ఞకర్తృ,త్వము మునివర హింస గాఁగఁ దలఁపం దగునే. 309

చ. అనుటయు నిట్లనుం గపిలుఁ డాత్మసుఖైకపరాయణుండు మె
చ్చునె పెఱసౌఖ్యకోటి గతశోకుఁ డకామముఁ డసంగశీలుఁ డా
తని కవి యెల్ల నేటికి మదప్రదలోకము లొల్లమిఁ జనా
తన మగుమోక్షమున్ [1]గొఱలి తా విడుచుఁ గృహధర్మవర్తమున్. 310

వ. అనిన విని సూర్యమరశ్మి యాసిద్ధప్రవరున కిట్లనియె. 311

ఆ. ప్రజలు దల్లిఁ జెందుపగిది గృహస్థధ,ర్మంబు నెల్లయాశ్రమములుఁ జేరి
కాదె జీవనంబు గావించుకొను గృహ,యుక్తుఁ డోషధులకు నొడయుఁ డగుట. 312

క. విను మోక్షము గార్హస్థ్యం,బునఁ గాదని యెన్నఁ డెచటఁ బురుషుం డెవ్వం
డు నిరూపించి పలికె స,ర్వనిధానము గృహము వేదవాక్యఫలజ్ఞా. 313

క. అలసులు ధనహీనులు నై, సొలసి క్రియలు విడుతు రది విసూత్రత దానం
గలదే సద్గతి వేదం,బులు విడిచి [2]యఘుంబుపరతఁ బోవరె తండ్రీ. 314

క. విదితము గర్భాధానము, మొదలుగ శ్రుతికలితమంత్రములు నిర్మలసం

---

1 గొరలి. 2 యఘుంబు ఘఱుత,

పద లెల్లను బ్రాహ్మణునకు, నొదవించుట దగునె శ్రుతుల నొల్లకయుండన్. 315

ఆ. అనినఁ గపిలుఁ డిట్టులని వివరించు నా, చారములను దేవసమితి నెల్ల
భూమిసురులు దృష్టిఁబొందింతు రమృత మా, నంగఁబ్రితినిచ్చుభంగి యొలయ.

వ. అది యట్లుండె వినుము చెప్పెద. 317

క. పాణి యుపస్థం బుదరము, వాణి యనఁగ మూయ రానివాకిల్లివి గీ
ర్వాణులకు వీని బుధుఁడు పు, రాణపురుషరక్షకై తిరంబుగ మూయున్. 318

తే. పుచ్చి కొనఁడు ముందటఁ బైఁడిప్రోక యున్న
నలుక వొడమియుఁ బొడువను నడువఁ బొడఁగఁ
డట్టియాన్షికునిచేత నడఁగ కున్నె
పాణి యనియెడువాకిలి బంధురముగ. 319

క. ఏవిధముకాంత నై నం, దా విహరణమునకు నెపుడుఁ దార్పఁడు తనయం
దావిష్టము భార్యావ్రత, మావెర వడ్డం బుపస్థ మనువాకిటికిన్. 320

క. తనుయాత్రకుఁ గా నశనము, గొనుఁ బూర్ణముగాఁ గొనండు గోరఁడు లౌల్యం
బున రానిదాని నమ్మెయి, మునియుదరద్వార మోపి మూసెనకాదే. 321

క. పలుకఁ డసత్యము దూఱఁ, బలుకఁడు చెట్టిదను గాఁగ బలుకఁడు వాదం
బులకుఁ జొరఁడు వాణి యనం, గలవాకిలి యట్టిబుధుఁడు గప్పం జాలున్. 322

తే. ద్వారములు నాల్గు మూయంగ వచ్చుఁ జిన్న
వాఁడ చూవె బ్రాహ్మణుఁ డట్టివాని కేల
తపములును యజనంబులు దానములును
వ్రతములును వేదకింకరత్వంబు [1]గొడఁకు. 323

తే. ద్వంద్వములులేక పేర్మికి వ్రస్సి పడక
ప్రకృతి వికృతులఁ గనుచుండు బ్రాహ్మణత్వ
శాలి యాసదాచారంబు సలుప లేని
వాఁడు ఫలకాంక్షి యై కర్మవశతఁ జొందు. 324

వ. అని నిర్దేశించిన గోవునం దడంగి యునికి దక్కి సన్నిహితుం డై సూర్యమరీచితన
పేరు సెప్పి యేను ధర్మనిర్ణయం బెఱింగికొనవలసి గోవిలీనుండనై పలుకుచుం
డితిఁ గాని యొండు గాదు మహాత్మా ని న్నాశ్రయించితి వేదంబులు ప్రమాణం
బు లగుట యూఁది వర్ణాశ్రమవిహితాచారంబులు నడపుటయుం బరిత్యాగంబు
నుం గల దెయ్యది యత్యంతవిధేయంబు సువ్యక్తంబుగా నెఱింగింపవేనీవుధర్మ
సూక్ష్మత్వదర్శి వేను శుశ్రూషకుండ న న్ననుశాసింపు మనవుడుఁ గపిలుండు
ప్రీతుం డై యతని కిట్లనియె. 325

క. జ్ఞానంబు నాశ్రయించిన, వానికి నేపనులఁ గీడు వాటిల్లదు ప్ర

---

1 తొడరు.

జ్ఞానరహితుండు గామా, ధీనత మెయిఁ గర్మసమితి త్రిప్పునఁ జిక్కున్. 326

క. అనహంకారుఁడు నక్రో,ధనుఁడు నతృష్ణుండు నై నతఁడు శుభ మశుభం
బను భేదముఁ బొరయఁడు విడు,పున సమతాసుఖమయత్వముం గనుచుండున్.

క. విను మెఱుక గలర మిాఱె,ల్లను నేకాత్మత్వసిద్ధిలాభం బెందే
ని నొకని కలవడు నాతం, డనుమానింపఁ డఖిలక్రియలుఁ బోఁ ద్రోచున్. 328

వ. అనిన విని సూర్యమరీచి యమ్మునివరున కి ట్లనియె. 329

ఆ. వేదశాస్త్రసరణి విడుచు టున్మార్గవ, ర్తనము మోక్షపదము రాదు దాన
ననఁగ విందు నంచితాత్మ వేదంబులఁ, గైకొనమియ కీడు నాకుఁ జూడ. 330

వ. నామనంబుసందియంబుఁ బాపవే యనినం గపిలుం డమ్మహాద్విజునితో వేదంబుల
నేల కైకొన కుండ వచ్చు నవియ చూవె లోకంబులకుం [1]బ్రమాణంబు లని
పలికి యి ట్లనియె. 331

కపిలుఁడు సూర్యమరీచికి వేదంబులు ముఖ్యప్రమాణంబులుగాఁ జెప్పుట.

క. అరయంగా శబ్దంబును, బరంబు నన రెండు సూవె బ్రహ్మములు గుఱో
త్తర శబ్దబ్రహ్మభజన,పరుఁడు పరబ్రహ్మమహితపదముం బొందున్. 332

క. మనమున నెద్దియుఁ గోరం, డనసూయయు శమము దమము నతులజ్ఞానం
బును గలగృహపతి ధర్మం, బని నడపును వేదచోదితాచారములన్. 333

క. భూతదయయు ననహంకా,రాతిశయముఁ గలుగువిమలుఁ డప్రాయశ్చి
త్తాతురుఁడు సూవె విధులు సు,నీతను లైనను దృఢాత్మనిష్ఠకతమునన్. 334

క. వినుఁ శాంతు లైనవిప్రులు, మనుజేంద్రులు గృహమునంద మహితవ్రతసం
జనితపరిజ్ఞాననిరం,జను లై పడయుదురు సూవె శాశ్వతపదమున్. 335

తే. బ్రహ్మచర్యాదు లగునాల్గుఁ బాదమహిమ
గాఁగఁ బరఁగెడు ధర్మ మొక్కటియ చూవె
యెవ్వఁ డెందు వర్తించిన నేమి సకల
కర్మఫలరూపకత్వ మొక్కటియ కాదె. 336

క. సంతోషామృతసుఖిత,స్వాంతుం డగు నేని నట్టివాఁడు గృహంబుం
గాంతారదేశమును నొ,క్కంతగ నిశ్చింతవృత్తి నఖిన్నుఁ డగున్. 337

క. వినుఁ తృష్ణారాహిత్యం,బున నాలవునాశ్రమంబుఁ బొందుదురు మహా
జను లది యుపనిషదుక్తం, బనక యవైదిక మనంగ నగునే నీకున్. 338

క. జ్ఞానము ధర్మమున కధి,ష్ఠానము మూలంబు పరమసంతోషము భ
వ్యానూనత్యాగము రూ,పానందము ప్రాఁకు దాని కను వేదంబుల్. 339

క. ఏదియుఁ దలఁప నసేవ్యము, గా దాశ్రమసమితిలోనఁ గావున శుచు లై
యేదాన నున్న సంసా, రోదధియాదరికిఁ బోవనోపుదురు బుధుల్. 340

---

1 బ్రామాణ్యం బని.

క. సంతోషంబున నేగతి, శాంతాత్మున కొదవు దాని సద్గతిగా వే
దాంతవిదులు గొనియాడుదు, రింత నిజము దీని నీవు నెఱుఁగు మనిందార్య.
తే. వేదతాత్పర్య మారసి వేదితవ్య, మెఱుఁగువారలు వేఱజ్ఞు లిట్లు గాని
వారు వేదపాఠకులు సర్వంబు నరయ, వేదపరినిష్ఠితము సూవె విప్రవర్య. 342
క. త్యాగ మొకనెలవు శమసం,యోగం బుత్తరము దాని కూర్ధ్వము సంతో
షాగమము మోక్షలాభో,ద్యోగికి నివి గమ్యభూము లుత్తమధిషణా. 343
వ. అని యి ట్లుపదేశించి. 344
సీ. వేదితవ్యం బన విదితంబు నా ఋతం బనఁగ సత్యం బన నతిశయిల్లి
సంభృతస్థావరజంగమం బనఁగ సర్వాత్మకం బన శుభం బనఁగ వెలసి
యవ్యక్త మనఁగ బ్రహ్మంబు నా నుత్తర మనఁగ శివం బన వినుతి కెక్కి
[1]ప్రభవం బనంగ నవ్యయ మన శాంతి నాఁ దేజంబు నా నెందుఁ దేజరిల్లి
తే. ఓమ యనఁగ నంబరం బనఁగా ధ్రువంబు,నా ననామయ మననొప్పిలీనరూప
బుద్ధిసంప్రాప్యమగుతత్త్వమునకు వేద, మానితబ్రాహ్మణులకు నమస్కరింతు.
వ. అని పలుకుటయు సూర్యమరీచి ప్రీతుం డగుచుఁ గపిలునిం బ్రశంసించె నియ్యతిహాసంబుతాత్పర్యంబు నీవుం గనికొను మని చెప్పినం దద్దయుఁ బ్రియం బంది ధర్మనందనుండు ధర్మార్థకామంబులు మూఁడును [2]వేదశంసితంబులు వీనిలోనె ద్దానిలాభంబున విశేషంబు గలిగియుండు నెఱింగింపవే యనిన గాంగేయుండు గుండధారుం డనువాఁడు నిజభక్తున కుపకారంబు సేసినప్రకారం బితిహాస రూపంబునం బ్రవర్తిల్లు నది భవత్ప్రశ్నంబునకు నుత్తరంబై యుండు వినుము చెప్పెద నని యప్పుడమి తేని కిట్లనియె. 346

కుండధారుం డనుదేవానుచరునివృత్తాంతము.

సీ. యజ్ఞార్థ మొక్కబ్రాహ్మణుఁడు ధనార్థియై తపము సేయఁ గఁగుండధారుఁడనఁగఁ
బరఁగెడుదేవానుచరుఁ డచ్చటికివచ్చి యభిలాష మేరూప మనుడు నర్థ
సిద్ధిఁ గోరెద నని చెప్పినఁ బ్రీతి నాతఁడు మాణిభద్రుని ధనదభృత్య
నియతి దలంప సన్నిధి సేసె నయ్యక్షుఁ డతఁడు మదాశ్రితుం డైనయితని
తే. ధనసమృద్ధునిఁ జేయవే యనిన నెంత, ధనము వలసిన నిచ్చెద ననియె మాణి
భద్రుఁ డమ్మహాత్ముఁడు మర్త్యభావ మస్థిరత్వదూషిత మనువిచారంబు పుట్టి.
క. ధన మేటికి నీవిప్రుని, మన మొలయఁగ వలయు ధర్మమార్గంబున చా
నన సర్వసంపదలు నగు, నని నిశ్చయ మొంది వినయ మతిశయమందన్. 348
ఆ. యక్షవరునితోడ నవ్విచారము మృదు, వచనరచనఁ జెప్ప వాఁడు దాని
కాత్మఁ బ్రీతిఁ బొంది యనునుతి సేయంగ, నధికభక్తినిరతుఁ డై యతండు. 349
క. దేవతలను బ్రార్థించిన, నావసుధామరునిచిత్త మాప్రార్థ తప

---

1 వైభవంబనఁగ నవ్యయమన. 2 వేదశాసితంబులు.

సేవనతత్పర మగుడు, న్దేవానుచరునకు నిట్లనియె నతఁ డధిపా. 350

క. అనఘా భవదీయదయ, న్మనంబు దెలి వొందె నిపుడు నాకే నొల్లక
ధనము తపంబ యొనర్పఁగ, ననుజ్ఞ సేయంగ వలయు నాదరణమునన్. 351

ఆ. అనిన నట్ల కాక యాచరింపుము ధర్మ, మనుచు నరిగె నిర్జరానుచరుఁడు
భూసురుండు మూలములును బత్త్రములు నా, హారములుగఁ జేసె నధికతపము.

క. క్రమమున జలపవనము లశ, నములు గఁ గొని తపము సేసినం గాయముఁ జి
త్తము మానుషంబు లగుచం, దములు విడిచి దివ్యమహిమధామములయ్యెన్. 354

వ. అట్లు సిద్ధుం డగుటయు. 354

క. నను నెవ్వ రాశ్రయించిన, ధన మొసఁగుదు రాజ్య మిత్తుఁ దద్దురితములం
దునుముదు ననునగ్గలికలు, మనమున జనియింపఁ జొచ్చె మనుజాధీశా. 355

వ. అవ్విధంబున మహానుభావుం డై. 356

తే. ఆతఁ డతిభక్తిఁదలఁచె దేవానుచరుని, నపుడయక్కుండ థారుఁడునరుగు దెంచె
నరుగు దెంచిన నతఁడు నిజానుభావ, జనితగంధపుష్పములఁ బూజ మొనర్చి.

ఉ చక్కఁగఁ జూఁగి మ్రొక్కుటయుఁ జయ్యన నెత్తి మనం బెలర్పఁ గా
నక్కునఁ జేర్చి యిట్లనియె నద్ధివిజానుచరుండు శంక దాఁ
దక్కి ధనంబుఁ గామమును ధర్మముతోఁ గలయంగ నెన్ను నే
యక్కట యిట్లు వేద మవి యప్పురుషార్థము [1]నోలి మే లగున్. 358

వ. అని ధర్మం బగ్గించి. 359

క. [2]ఆసుకృతము గడయొద్ది మ, హాసత్త్వాయోగ సేవనా రామత ను
ద్భాసితుఁడ వగుచు [3]నిష్ఠా, వ్యాసంగవిహారి వగు మనామయలీలన్. 360

క. అని యతఁడు నిజనివాసం, బున కరిగెను విప్రవరుఁడు మునిజనములు పూ
జనము లొనరింప ఖేచరు, లనుమోదింప విహరించె నప్రతిహతుఁ డై. 361

నారదప్రవర్తితం బగునితిహాసము.

వ. అని చెప్పి యప్పురుషవరుం డప్పాండవాగ్రజుతో వెండియు నిట్లను నొక్కథ
ర్మసూక్ష్మత నెప్పెద నాకర్ణింపు ముంచవృత్తి యగువిప్రుం డొక్కరుండు భా
ర్యాసహితుండై వనంబున నుండి యజ్ఞాచరణంబునకుం దొడంగి యహింసా
పరుండగుటం బశువిధి యుడిగి ఫలమూలంబుల హవిస్తంత్రంబు నడపం జూ
చె నది విహితాచారంబు గామి యెటేంగియు శాపభయంబునం దత్పత్ని య
మ్మహీసురవరునెదుర నిలిచియుం బలుకకుండెఁ బాకశాసనాదులు హవిర్భాగం
బులు గొనంగడంగమి నగ్నియుం బచనశక్తిం దొఱఁగె నట్టియెడ నాసమీపం
బునం దిరుగుహారిణంబు మనుష్యవచనంబులం దత్పత్ని దూఱి యమ్మహీసురవరు
నెదుర నిలిచి తన్ను హింసించి యూగంబు సెల్లింపు మనిన నతం డట్లు సేయం

1 నూఁద. 2 నాసుకృతము. 3 నిష్టవ్యాసంగ.

బొమ్మనవుడుఁ గొన్నియడుగులు వోయి మగిడి యాకృష్ణమృగంబు నాయిచ్చు దివ్యదృష్టిం గనుంగొను మేను జెప్పినట్లు నేసిన నిన్నభినందించువారై యప్సరఃకాంతలును గంధర్వులును వీరె విమానంబుల నేతెంచినవా రనుటయు నవ్విప్రుండు విలోకించిదివ్యత్వసిద్ధికై దానిహింసించువాఁడగుటయు దానందదీయతపంబునకు నుత్పాతంబులు పుట్టి నేణరూపంబున వర్తించునాధర్మదేవత యాభూదేవునకు సన్నిధిసేసి నీయజ్ఞశ్రద్ధకు సంతోషించి ధర్మసూక్ష్మత్వంబు దెలుపవచ్చితి నర్హంబగుహింసావిశేషం బహింసావ్రతహానిం జేయదు క్రతువు గదాయని యనర్హాహింసగర్హ్యంబు గాదని నిర్దేశించి తత్పత్నీసమాధానంబు నం దపశ్శక్తిప్రత్యాసత్తియుఁ జేసియాగవిశేషవిధానంబువరప్రదానంబుననిర్వహించె నయ్యతిహాసంబునారదప్రవర్తితంబనిచెప్పిన నప్పుడమి యేఁడుప్రీతుం డై.

భీష్ముఁడు ధర్మజునకు ముక్తిమార్గము దెల్పుట.

క. పురుషుం డేమిటఁ బాపా,చరణమునకుఁ జొచ్చు ధర్మచర్యకు మూలం
బరయఁగ నెయ్యది రెంటిం, బొరయం డెద్దాన నెట్లు వొందును ముక్తిన్.

వ. అని యడిగిన నతనికి భీష్ముం డిట్లనియె. 364

సీ. [1]గంధరసాదులకాంక్ష లోభము మోహమును దెచ్చు నద్దోషమునకు మనసు
లోనైన ధర్మవిలోపంబు వాటిల్లు దానఁ బాపము నేయుతలఁపు లొదవుఁ
బ్రజ్ఞ నక్కొడుములు భావించి సద్దోష్మిఁ బరఁగంగ విషయతత్పరత మానుఁ
నదిధర్మబుద్ధికి నాలవాలం బగు ధర్మాచరణములఁ దనివి సనక

తే. హృద్గతద్వంద్వముల నెల్ల నెడల [2]విడుచు
ననఘు యనపాయ మగునుపాయమున ముక్తి
వడయుఁ బదపడి యేను నీయడిగినంత
వట్టుఁ దెలిపితి ధర్మనిర్వాహి వగుము. 365

తే. అనుడు ననపాయ మగునుపాయం బనంగఁ
జెప్పి తొక్కటి మోక్షంబుఁ జెందుతెఱఁగు
దానిఁ దెలియంగనెఱిఁగింపవే నరేంద్ర
ముఖ్య యనియె నక్కురువంశముఖ్యుఁ డధిప. 366

వ. అనుటయు నమ్మహీకాంతునకు శాంతనవుం డిట్లనియె. 367

క. వినుము ఘటము సేయుట సా,ధనములు లేకున్న నగునె ధరణిప పూర్వాం
బునిధికిఁ జనుమార్గ మపర, వనరాశికిఁ జనునె [3]వెరవు వలయం దెలియన్. 368

వ. అడిగి మేలు నేసి తాకర్ణింపుము. 369

సీ. తమఁ గ్రోధ మకృతసంకల్పతఁ గామంబు చిరనిద్ర సత్త్వసంసేవనమున
గాఢధైర్యమున రాగద్వేషములుభయ మప్రమాదమున మోహంబుభ్రమము

---

1 గంధసారాదులకాంక్ష. 2 విడిచి యనఘు. 3 చెప్పవలసెం.

వినివర్తనాభ్యాసమున రోగములు సుప్రద్రవములు హితము మితంబుఁ గాల
యోజితంబును నగుభోజనంబున జీవసందర్శనమున నిశ్వాస మఖిల
తే. విషయములు నంతవిరసతావేక్షణమున, నిత్యసంతోషమున లోభనిరతి కృపన
ధర్మ ముచితకృతావేక్షధర్మమవులఁ, ద్రోవ నేర్చుట ముక్తికిఁ ద్రోవ యధిప.
తే. తాను గ్రోథాదులెడలించుఁ గాని ముక్తి, డెచ్చియాచొకభంగి ముక్తికిఁబథంబు
నగుట ననపాయ మగునుపాయం బనంగ, వలసె [1]నీనేర్పు పే రిందువంశవర్య.
చ. అనుడు నజాతశత్రుఁ డిటు లన్నలు దమ్ములు లోను గాఁగఁ దృ
ష్ణ నఖిలబంధుకోటులను జంపెడు తెం పొలసెఁ మహోత్త మే
యనువునఁ దృష్ణ త్రోపు వడు నట్టిసమంచితచిత్తధర్మముం
బనుపఱుపంగఁ జాలుకలభాషణపంక్తి ననుగ్రహింపవే. 372
క. అనుటయు దేవవ్రతుఁ డ,మ్మనుజపతికి నిట్టు లనియె మాండవ్యనితో
జనకుఁడు సెప్పినమాటలు, విను మవి తృష్ణ నడఁగించువెరవు నొనర్చున్. 373

జనకరాజమాండవ్యమహామునుల సంవాదప్రకారము.

వ. జనకునికడను మాండవ్యుఁడు వచ్చి వితృష్ణత్వశిక్షఁ గోరిన నమ్మేదినీశ్వరుం
డాదరభరితుం డై. 374
సీ. అర్థముల్ దుఃఖదోషాకరంబులు విను మేమిటిపై నాశ లేమిఁజేసి
పొరయవు ననుఁ దుఃఖములు మునినాయక మిథిల గాలంగ నేమియునునాకుఁ
గాలనియ ట్లుండెఁ గామసుఖంబును దివ్యసుఖంబును దృష్ణ విడుచు
సుఖముఁ బోలునె యర్థసులభతతోడన గోవ్రతోఁ బెరిఁగెడుకొమ్ములట్లు
తే. తృష్ణదానును పెరుఁగుఁ[2]దదీయసక్త, మమతగలుగుమాబంధులుమాధనములు
మానివాసంబు లనమి మమత్వమెదఁది,రంబు గాకున్న నింకుఁ దృష్ణాంబురాశి.
క దొరకొన్న ననుభవించుచు, దొరకొనమికిఁ జింత నొంది దురపిల్లక ని
ర్భరుఁ డై యున్నను దృష్ణకుఁ, జొర వచ్చునె యతనిమనసు సుప్రతశీలా. 376
తే. విడువరాదు దుర్మతులకు నొడలు ముడియఁ
దాను ముడియదు ప్రాణాంత మైనరోగ
మనఘ తృష్ణ వర్జితకాముఁ, డైనతండు
దానిఁ బోఁద్రోచి సౌఖనసాంద్రత్వ మొందు. 377
క. శోకప్రమదాదిద్వం, ద్వాకులుఁడవు గాక శాంతి నంతఃకరణ
శ్రీకిఁ బరిరక్ష సేయుముఁ, నీకు వితృష్ణత్వసౌఖ్య [3]నిత్యత గలుగున్. 378
క. అని చెప్పిన నమ్మును ని య,మ్మనుజపతిం బ్రస్తుతించి మనము ప్రశాంతిం
బనుపడఁగఁ బ్రీతి వీడ్కొ–వి, చని వర్తిల్లెను వితృష్ణసరణిఁ గుమారా. 379

---

1 సినేర్పు నెఱిఁ గువంశ. 2 దదీయశక్తి, మమత గలిగి మాబంధులు. 3 నిష్ఠత.

పితాపుత్రసంవాదము.

వ. అనిన విని ధర్మనందనుండు శంతనునందనుతో సర్వభూతభయావహం బగుచుం గాలం బతిక్రమించు చుండఁ బురుషుం డెద్ది యాచరించుట మేలు దీని మున్ను నడిగి విన్న వాఁడ నిదిపెద్దయు విన వలయునది గావున నడిగెదం జెప్పవే యనుటయు నమ్మహాత్ముం డీయర్థంబు దెలియుటకు ముంద రేను జెప్పినపితాపుత్రసంవాదం బనునితిహాసంబు లెస్స యందుఁ గొన్ని వాక్యంబు లప్పుడు సెప్పనియవియునుం గలవు చెప్పెద వినుమధ్యయనపరుండగునొక్కబ్రాహ్మణపుత్రుం డన్వర్థనామధేయుండు మేధావి యనువాఁడు దండ్రి కభిముఖుండై. 380

సీ. ఆయువు దఱుఁగు నంతంతకు ధీరుఁ డెయ్యది సేయువాఁ డన్న నతఁడు బ్రహ్మచర్యంబు వేదాభ్యసనమును సంతానసంపాదనంబు యజ్ఞప్రవర్తనంబును జేసి వానప్రస్థధర్మంబు నడపి యాచరితసన్యాసుఁ డగుట
కృత్యం బనుడు జరామృత్యువుల్ జనన మాదిగ వెనుతగులంగ దిగులు లేమి
తే. మీను వల దన్నుఁ బొదువుట గాన కిష్ట,వృత్తివిహారించుచుండెడువిధమకాదె యెల్లి నేనెద ననకమే లిపుడ చేయు, మనఘు వార్చునెమృత్యువు జనులపనుల. 381

వ. అని పలికి పుత్రుండు వెండియు. 382

క. కృత మిది యకృతం బిది యిది, కృతాకృతం బనుచు నరుఁడు గింకర్తవ్యత్వతిరోహితాత్మహితసం,స్మృతియైనఁ గృతాంతుఁ డతనిఁ జేర్చుఁ దనపురిన్. 383

క. అనఘా మృత్యువు నమృతం,బును దేహమునంద కలవు మోహము మృత్యుత్వనిరూఢ మున్న రూపుం, గను టమృతతోఁపహితము గాఁగ నెఱుఁగుమీ. 384

క. ననుఁబోటికిఁ బశుయజ్ఞం, బున హింసకుఁ డగుట దగునె భూసురవర హింసనరహిత మైనశాంతియ,జనమున బ్రహ్మోధ్వరంబు సలిపెద నియతిన్. 385

క. యోగంబుఁ దపంబుఁ బరి,త్యాగ్యంబును గాక యొండు లగునె హితంబుల్
రాగముసరిదుగిఖంబును, ద్యాగముఁ బోలెడిసుఖంబు నరయం గలవే. 386

క. ప్రజ యేన కాన నన్నుం, బ్రజ సుగతికిఁ బుచ్చు నని భరంపడి కోరం
బ్రజ విడిచెద నాయం దది, యజేయమును నవ్యయంబు నగుపద మిచ్చున్. 387

ఉ. కావున లోకసంక్షయము గన్గొని యెల్లెడ నిర్మముండ వై
నీవును శాంతియుక్త సమతనిష్ఠయుఁ బూని గుహాప్రవేశసం
భావన నాత్మదర్శనవిభాసివి గమ్మనినం దదీయవి
ద్యావచనంబులం జనకుఁ డట్టిఁడ యై వెలిఁగెం గృతార్థతన్. 388

క. నరనాథ యమృత మగును, న్నరూపు గను దీపు మరగు నా చెప్పినయి
ప్పరమేతిహాసవాక్యో,త్కరంబు నర్థంబు చిత్తగత మగు చుండన్. 389

వ. అనిన విని యుధిష్ఠిరుం డెవ్విధంబుశీలంబు గలవాఁడు బ్రహ్మపదంబు నొందునని యడిగిన భీష్ముం డతాఁడిరంబున. 390

తే. అధిప లఘ్వాశి యై యింద్రియప్రపంచ
జయము గలిగి మోక్షార్థోక్తసారధర్మ
నిరతి నుండెడివానికిఁ బరమ మగుప
దంబు తంగేటిజున్ను చందంబు నొందు. 391

వ. అని పలికి మఱియు నిట్లను హారీతగీతి యనువాక్యసంచయం బాకర్ణింపుము
దాన మోక్షధర్మంబులు దేటపడుం జెప్పెద హారీతుం డనుమునివరుండు విద్వ
జ్జనంబులు దనవలనం బ్రవ్రజనంబు సమీచీనప్రకారంబు గా నెఱుంగ నపే
క్షించిన. 392

హారీతుండు విద్వజ్జనుల కుపదేశించినతత్త్వప్రకారము.

సీ. [1]వారి కిట్లనియె నిష్టారంభమతి నిలువెడలి కోర్కుల కెల్ల విముఖుఁ డగుచు
జనములకీడు వాక్చక్షుర్మనోవర్తనములఁ గూర్పక మైత్రి సమత గరుణ
గలిగి నిందాప్రశంసల ఖేదమును నుబ్బ లేక పాడింటను నేకతంపు
గుడిమ్రానిపొంతను గుహలోన నుండుచు డంపకములకు వంటకములకును
తే. భోజనములకుఁ దటి యైనప్రొద్దు గడపి, భిక్షుగొనుఁ బ్రీతి మన్నన పెద్దవెట్టు
నట్టియెడఁ దక్కి క్రొత్తగానరుగు యతిని,రంతరంబు నాత్మారామముఁ డై చరించు.

తే. అనిన వారు కృతార్థు లై యతనిఁ బ్రస్తు
తించి రని చెప్పె విని నరదేవవరుఁడు
దేవతటినీతనూజుతో భావశుద్ధి
కలిమి యొప్పుఁగదే యని పలికి మఱియు. 394

తే. రాజభావంబు[2]తొడుసున గ్రచ్చుకొన్న
మనసుతో నుండ కెన్నఁడో మరలి యింద్రి
యముల నిర్జించి సత్త్వాదు లవులఁ ద్రోచి
యేను శాంతిసుఖంబున కెలయు టనఘ. 395

చ. అనుటయు నాతఁ డిట్టు లను నక్రూరభర్తకు వేగ మేటికిఁ
ఘనభుజ యెల్లచందములుఁ గాలముతోడిన చుమ్ము వర్ణధ
ర్మనిరతి చిత్తపాకము గ్రమంబునఁ దెచ్చుఁ గషాయపక్వతం
బనుపడ కర్మాఁ డే లగు నృపాలకుమారుఁడు సన్న్యసింపఁగన్. 396

వ. ఇవ్విషయంబున వృత్రగీత యనునితిహాసంబు గలదు వినుము వృత్రుండు భండ
నంబునం బడిన నెత్తికొని పోయి పెట్టుకొని యున్నయెడ నయ్యవస్థ నొందియు
విషాదంబు లేక యున్న యద్దనుజవిభునితో శుక్రుండు వైరిహృతవిభవుండవైన
నీకు మనోవ్యథ లేమికిఁ గతం బేమి యని యడిగిన నతం డతని కిట్లనియె. 397

---

1 హారీతుఁడనియె నిరాలంబమతి (నిరారంభమతి). 2 తొడకున గ్రందుకొన్న.

ఆ వృ త్ర గీ త.

తే. కలిమియును లేమియును విను కాలవశగ,తములు బోధవిహీనుల దర్పదైన్య
కలితసుఖదుఃఖములఁ బెట్టుఁగాక యర్థ,ములయనిత్యత యెఱిఁగినఁగలదె వికృతి.
వ. అర్థంబులయస్థిరత్వంబ కా దాకర్ణింపుము. 399
క. దైవతమానుషతిర్య,గ్భావంబులఁ బొందుచును వికారిణి యై భూ
తావలి దిరిగినవెంటన, వేవిధములఁ దిరుగుఁ గర్మవివశత్వమునన్. 400
క. ఏ నిది యంతయు నెఱుఁగుదుఁ, గాన వగపు నుబ్బు నాకుఁ గలుగ వనుడుని
మ్మానవిహీనపుమాటలు, దానవకులనాథ నీకుఁ దగునే యాడన్. 401
వ. అని యతనిమనశ్శుద్ధి యెఱుంగుటకు నై భార్గవుండు. 402
క. అనయము నీసు వొనర్చిన, విని యతనికి నిట్టు లనియె వృత్రుఁడు విజయం
బునకునయితపము నేయనె, మును తత్సుకృతమునఁ గొననె మూఁడుజగములున్.
క. ఆయైశ్వర్యము గ్రమ్మఱ, మాయుటకుం గారణంబు మాన్యచరిత లే
దే యొకదుష్కృత మది యిటు, నేయుం గా కేమి యేల చింతింపంగన్. 404
క. విను మనఘు యింక సుకృతం,బునకుం జొర దుష్కృతంబుపొంతకుఁ బో నే
ననుపము నచ్యుతు నవ్యయు, ననంతుఁ జెందెద ననామయత నవిష్ణున్. 405
చ. అనిమిషనాథతోడి యని యప్పుడు గంటి ననంతు నాద్యు వి
ష్ణుని నలవోకఁ దన్మహిమ సుప్రత నా కెఱిఁగింపు కర్మసం
జనితవిశేషతం గలుగుచాయలలోపల నెద్ది యవ్విభుం
గనుటకు నర్హ మయ్యెడుక గల్గఁగఁ జేయుము నాదుబుద్ధికిన్. 406
ఆ. అనిన నట్ల కాక వినుము చెప్పెద నని, యసురగురుఁడు పలుకునవసరమున
నచటి కరుగుదెంచె నఖిలమునీంద్రస,మ్మాన్యఁ డగుసనత్కుమారుఁ డధిప.407
వ. వచ్చి యభిపూజితుం డై సమున్న తాసనంబున నున్న యమ్మహాత్మునితో శుక్రుం
డు విష్ణునిమాహాత్మ్యంబును వర్ణవిశేషంబులు నిద్దానవేంద్రునకు నెఱిఁగింపవే
యనిన నతండు ప్రసన్నవదనుం డగుచు ని ట్లనియె. 408
ఆ. వినుము దనుజనాథ విష్ణునియం దఖి,లంబుఁ గలుగు నిలుచు లయముఁ బొందు
నతనిభ క్తి నింద్రియజయంబునను బోలె, దానధర్మవిధులఁ గాన రాదు. 409
వ. అవి ప్రయోజనపడుటయుం గలిగి యుండు నదియును జెప్పెద మున్ను విష్ణు
మహిమ యాకర్ణింపుము. 410
తే. ధరణి పాదంబు లతనికి శిరము దివము
దిశలు బాహు లతఁడు సర్వదేవమయుఁడు
భూతవిశేషసంహారములు దదీయ
మానసస్వైరలీలలు దానవేంద్ర. 411
వ. వినుముజీవావస్థలుచాయలై యుండుఁ గృష్ణంబును ధూమ్రంబును హరితంబును

హరిద్రంబును రక్తంబును శుక్లంబును నైనవి యాఱు గలవద్దశావిశేషంబులు.

తే. అనఘ విష్ణువిహారంబు లైనవిషమ, వివిధవిక్షేపసంహారవృత్తులందు
భ్రమణ మొందెడిజీవుని బహుళకర్మ,ములవశంబున నాతనిఁ బొందు చుండు.

తే. తన్ను నుత్తమమధ్యనూధమము లైన
ఛాయ లొందంగఁ బ్రచురపర్యాయవృత్తి
జీవుఁ డమరత్వముఖ్యనానావిధముల
నొంది యెక్కుచు డిగ్గుచు నుండుఁ జూవె. 414

క. మే లొనరింపఁగ దొరకొను, మేలిమి గలచాయ కీడు మెయికొని చేయక
లోలత్వరహిత చాయకుఁ, జాలం గీట్పాటు వొలయుచందము వచ్చున్. 415

వ. కావున. 416

క. రసకర్మజ్ఞుఁడు దారము, పసిండి నేఁతకుఁ బ్రయత్నపరుఁ డై శుద్ధ
త్వసమగ్రము నేయుక్రియ, న్విసువక పరిశుద్ధి జీవునికిఁ జేయు టురున్. 417

క. విను కుసుమంబుల వాసిం,చిన నొప్పనికంపు విడిచి చెందును సార
భ్యనిరూఢిం దిల లట్టుల, యనఘూ సుకృతముల జీవుఁ డకలంకుఁ డగున్. 418

క. అంతంతకు సత్కర్మము, లెంతయుఁ బెను పొంద జీవుఁ డెక్కుడుచాయం
జింతాకలుషము వాయఁగ, సంతోషామృతము నాని సంశుద్ధుఁ డగున్. 419

వ. ఎక్కుడుచాయ శుక్లత్వంబు. 420

క. జీవుఁడు శుక్లచ్ఛాయా, భావితుఁ డైనపుడు విష్ణు భావించుటకుం
దా వెరవరి యగుఁ దద్గత, భావ మొసఁగు గుణుమ లేనిపం డగునెలవున్. 421

వ. అనిన విని వృత్రుం డదీనంబులు నమృతస్వరూపంబులు నగుభవదీయవచనం బులు వినికిం జేసి విశుద్ధుండ నైతి నని పలికి ప్రాణంబులు విడిచి విష్ణునిం బొందె నని చెప్పుటయు నప్పాండవేయాగ్రజుండు వృత్రునివిజ్ఞానంబును విష్ణు భక్తియు నింత యొప్పునే యని యగ్గించి యతండును నాఖండలుండును భం డనంబు సేసినతెఱం గెఱిఁగింపవే యనుటయు ననిమిషనదీనందనుం డతని కిట్లనియె. 422

ఇంద్రవృత్రాసురుల యుద్ధప్రకారము.

సీ. ఇంద్రుఁ డుజ్జ్వలరథం బెక్కి దేవానీకసహితుఁ డై వృత్రుపైఁ జన నతండు
దనుజసైన్యముఁ గొని తాఁకెఁ దత్సంగర మవ్వాసవునకు భయం బొనర్చెఁ
బర్వతప్రతిమరూపమున నయ్యసురయుగ్రతఁ జూచి వడఁకుఁ దైవతకులేంద్ర
నద్దానవుండు మాయాబలంబున మోహితునిఁ జేయ సొగయుఁడు మునిసమాజ

తే. సంస్తుతముగ రథంతరసామశక్తిఁ
జేసి యమ్మూర్ఛ దేర్చి పసిఁడుఁ డతని
తోడ నజుఁడును హరియు రుద్రుండుఁ బోరు
గనుఁగొనంగ వచ్చినవారు గడఁగు మనుడు. 423

చ. అతఁడు గడంగ దేవగురుఁ డప్డు మునీంద్రులుఁ దాను నమ్మరు
త్పతివిజయంబు గోరి హరుఁ బ్రార్థన సేయఁబదీయ తేజ ము
ద్ధతచటులజ్వరం బగుచు డైత్యపతిం బొదివెఁ సురేశ్వరో
ద్యతకులిశంబుఁ బొందె హరి దత్సమయంబునఁ గౌరవేశ్వరా. 424

తే. ఇంద్రునకు రుద్రుఁ డత్తతి నిట్టులనియె,ననఘు యరువది వేలుదివ్యాబ్దములు మ
హాతపం బొనరించె నీయసుర వీని, కొసఁగెఁ బద్మజుఁ డధికమహోగ్రబలము.

క. అని చెప్పి యబ్బలము నా, ఘునతేజముచేత నడఁగు గడఁగు మనుడు న
య్యనిమిషనాథుఁడు వజ్రం,బున వైవ నతండు వడియె మునిగణ మలరన్.426

క. సుర లార్చిరి తూర్యంబులు, మొరసె ననేకంబు లప్పుడు మోదమున మునుల్
[1]హరిహరులం గీర్తించిరి, సురేంద్రు నగ్గించి రధికశుభవాక్యములన్. 427

క. విను విష్ణునిసంస్పర్శం,బున నప్పుడ చూవె కసటు వోయిన నతనిం
గనుటయు శాంతిం బొందుట, యును గురువర కలిగె వృత్రుసుల్లంబునకున్.

వ. అని పలికి భీష్ముండు వెండియు సవ్విభున కి ట్లను నట్లు వృత్రుని జయించి. 429

చ. హరునకు మ్రొక్కి మీాకరుణ నార్తి దొఱంగి యనూనసౌఖ్యముం
బొరసితి నంచు [2]వీడుకొని పోయె మహేంద్రుఁడు బ్రహ్మహత్య యా
సురపతి నప్డు వెనొక్కనియెఁ జొచ్చె బిసాంతర మాతఁ డందునుం
బరిగొని యుగ్రవృత్తి నది పట్టెఁ జలంబున నమ్మహాత్మునిన్. 430

ఆ. బ్రహ్మహత్య దన్నుఁ బట్టిన నమరేంద్రుఁ, డజునికడకు నేఁగి ప్రార్థనంబు
చేసి దీనిఁ బాయఁ జేయవే యన నతం, డది దొలంగఁ జేయుననుపు దలఁచి.

వ. అగ్నినోషధివృక్షతృణంబులను వనితాజనంబులను జలంబులను దలంపున
రావించి వృత్రునివలన వాసవునకుం బాటిల్లినబ్రహ్మహత్య చతుర్భాగంబులు
సేసితి మీర లొక్కొక్కపాలు గైకొనుం డని పనిచేఁ బనిచిన వారు దేవా
నీపంపు సేసెదము మాకు నిష్కృతి యెట్టిది దాని నీదివ్యచిత్తంబున నవధరింప
వలయు నని పలికిన నగ్నికిని నోషధివృక్షతృణంబులకును వనితాజనంబులకును
జలంబులకును వరంబులుగాఁ గ్రమంబున నీవు ప్రజ్వలింపక హవిర్గ్రదానంబు
సేయువానియందును మీాకుఁ బర్వకాలంబుల భేదనచ్ఛేదనంబు లాచరించువా
నియందును మీారు రజస్వల లై యుండ మీాతో సురతంబు సలుపువాని
యందును మీాలో మలమూత్రశ్లేష్మంబులు విడుచువానియందును మీామీాకడ
సున్నబ్రహ్మహత్య ప్రవేశింపంగలయది యని నిర్దేశించిన దానికిం బ్రియం బంది
యగ్నిప్రముఖంబులు శతమఖు బ్రహ్మహత్యపాళ్లు ధరియించి రిట్లు విరించిప్ర
సాదంబునం గల్మషంబు దొఱంగి యాఖండలుండు దదనుమతి నశ్వమేధంబు
సేసి నాకసామ్రాజ్యంబున సర్వలోకపూజ్యత్వంబు నొంది వెలింగె ని చెప్పి
వెండియు ని ట్లనియె. 432

---

1 హరుని హరిం. 2 వీడుకొని...సురపతి నంటి.

తే. ఒదవువృత్రుర క్తమునబుద్బుదము లెసఁగి, [1]పుట్టకొక్కు లై యవిజనభోజ్యభావ
మొంది విప్రాదికద్విజయోగ్యతాభి,పన్నములు గావు ధర్మసంపన్నచరిత. 433

క. ఆవాసవుచందంబున, నీవును శత్రుజయకీర్తనీయుఁడ వగుచుఁ
భూవిబుధుల కెపుడుఁ బ్రమో,దావహుఁడవు గమ్ము భారతాన్వయముఖ్య.

తే. పర్వములయందు విప్రసభను సభక్తి,కంబుగా నెవ్వఁ డీశక్రకథఁ బఠించు
వానిఁ బాపము లొందవు మాననీయ, ధర్మములయందు రతుఁడగు ధర్మతనయ.

వ. అనిన నతండు ప్రీతుండై వృత్రుండు జ్వరంబుచేతం బొదువంబడియె నని వింటి
దానిజననంబును దత్ప్రకారంబును నెఱిఁగింపవే యనుటయు భీష్ముం డాభూపతి
కి ట్లనియె. 436

దక్షమఖధ్వంసంబు నప్పుడు శివునివలన జ్వరం బుద్భవించిన ప్రకారము.

సీ. రజతాచలంబున రత్నతటంబున నంబికాసహితుఁ డై హరుఁడు పేర్మి
నమరమునీంద్రయక్షోదులు గొలువంగ నుండు న ట్లుండఁగ నొక్కనాఁడు
దేవర్షికోటు లతిప్రమదంబునం జనఁ జూచి వీ రేమి పనికి నెచటి
కరిగెద రని పతి నడిగె భవాని యాతఁడు దక్షుచేయునధ్వరమునందుఁ

తే. దమహావిర్భాగములు గొనుదాని కనినఁ, బొలఁతి నీవేల పో వనుపలుకు పలికె
నాకుమునుభాగపరికల్పనంబు లేమి, సతఁడుఁబిలువఁడేనునుబోవననియెభవుఁడు.

క. తనపతికి భాగకల్పన, మొనరింపఁడు దక్షుఁ డని మహోగ్రపుఁగోపం
బున బొమలు ముడివడఁగ న, వ్వనిత పలుకు మాని యుండె వసుధాధీశా.

సీ. దేవచిత్త మెఱిఁగి దేవుండు ప్రమథసంఘంబును దాను నాక్రతువు సెఱుప
నరిగె యజ్ఞాంగంబు లన్నింటఁ బ్రమథులు గాసి సేయుచును రక్తములు సల్లి
యార్పంగ మృగరూపమై గగనంబున కెగసె నధ్వరము ము న్నీశునుదుట
నలుకఁ బుట్టి సఘర్మజలకణ మిలఁ బడ్డఁ బెనుమంట లెగసిన జనితుఁ డయ్యె

ఆ. నందుఁ బురుషుఁ డొకరుఁ డరుణనేత్రకము నీ,లంబు నూర్ధ్వరోమకంబు ఘోర
భంగికంబు నైనయంగంబుతో స ప్త,తంతుదాహి యగుచు ధరణినాథ. 439

క. సురలుమునులు భయమునఁ బఱి,చిరి నలుగడ బ్రహ్మవచ్చి శివుఁ గని వినయో
త్తరముగ మ్రొక్కుచు నమరులు, పరికల్పించెదరు నీకు భాగము భక్తిన్. 446

వ. స్వామికోపం బుపసంహరింపుము. 441

క. నావుడు నల్ల నగుచు న, ద్దేవుఁడు గరుణించి మునుల దేవతలను సం
భావింప భాగకల్పన, గావించిరి వార లాజగత్ప్రభువునకున్. 442

వ. అప్పరమేశ్వరుండు సుప్రసన్నుం డై యనిమిషులకు మునిగణంబులకు నానందం
బొసంగె శతానందుం డయ్యందుశేఖరునితో దేవా నీనుదుటిచెమటం బుట్టిన
యప్పురుషుండు జ్వరం బనునామంబునం బ్రశస్తుండయి యొందునుంజరియించు

---

1 పుట్టకూకులై.

నీజ్వరం బేకముఖత్వంబునం బృథివికి దుర్భరంబగు బహువిధంబుగా సృజియిం
పనే యనుడు నగ్గిరీశుండు గరులకు శిరస్తాపనంబును భుజంగంబులకు నిర్లోకం
బును గోవులకు ఖురాంతర్వాధనంబును మృగంబులకు నైజస్వరూపదర్శనప్ర
త్యవరోధనంబును దురగంబులకుఁ బార్శ్వశోషణంబును మయూరంబులకుఁ
బత్త్రోద్భేదనంబును కోకిలంబులకు నేత్రరోగంబును శుకంబులకు హిక్కయు
నజంబులకుఁ జిత్తభ్రమణంబును శార్దూలంబులకు శ్రమంబును మనుష్యులకు
జననమరణాదులయెడ వేదనావేశంబునుంగా విభాగించె నివి జ్వరప్రకారంబు
జ్వరంబు మాహేశ్వరం బగుతేజంబు గావున సర్వజనంబులకు [1]నమస్కార్యం
బును మాననీయంబును నై యుండు. 443

క. జ్వరకథ వినినఁ బఠించినఁ, బురుషుం డారోగ్యసిద్ధిఁ బొందలుం దేజ
స్స్ఫురణముఁజిత్తసమాధియు,దొరకొనుఁగోర్కులుఫలించుదురితములడఁగున్.

క. అని చెప్పి యమరతటినీ,తనూభవుం డాదరమున ధర్మసుతునితో
ననఘా నీ విం కెయ్యది, వినవల తనవుడు నతండు వినయానతుఁ డై.

శాస్త్రతత్త్వం బెఱుంగనివాఁడు సేయవలసినవిధము.

తే. శాస్త్రతత్త్వ మెఱుంగకసంశయాత్ముఁ, డగుచుఁ బరమార్థమిట్టిదియనఁగ లేని
యట్టివాఁ డేమికర్మంబు నాచరించు, వాఁడు సెప్పవె ధర్మప్రవర్తనజ్ఞ. 446

వ. అని యడిగిన నమ్మహామతి యతని కిట్లను గురుపూజయు వృద్ధోపసేవనంబును
విద్యాశ్రవణంబును నవశ్యకర్తవ్యంబులు మఱియునుం జేయవలయు నవి నారద
గాలవసంవాదఁబు వినినం దెలియు వినుము చెప్పెద నారదు నాశ్రయించి
గాలవుండు. 447

క. నానాశాస్త్రంబుల నర్థానేకత్వంబు గనుచు నప్రాప్తసువి
జ్ఞానపరినిష్ఠ మగుమ, న్మానసముం దేర్పవే సమగ్రవివేకా. 448

వ. అని యభ్యర్థించిన నద్దేవమునిం యమ్మహాద్విజున కిట్లనియె. 449

క. చతురాశ్రమములవృత్త, స్థితులు పరీక్షించి యందుఁ జెంద [2]దలఁచి త
ద్గతి సూక్ష్మదృష్టిఁ గనుఁగొని, సతతంబుఁ ద్రివర్గచరిత [3]సౌమ్యం డగుచున్.

తే. పాపకర్మంబు లెల్లను బాయఁ బెట్టి, పుణ్యకృత్యంబు లగువానిఁ బురుషుఁ డోపి
నట్లు శుద్ధమనస్కుఁ డై యాచరించు, వాఁడు సజ్జనసంగతి వలయు నెపుడు.451

క. విను సర్వభూతములయం,దును మార్దవయుక్తుఁడై మధురవాగ్వృత్తిం
బనుపడఁగ వలయు నార్జవ, మనూనముగ దేవపిత్రర్చకుఁ డగుచున్. 452

క. అనహంకారము నప్రా,ర్థనమును విషయములఁ బెద్ద దగులమియును మే
లనఘా పరు నిందించుట, దను వర్ణించుకొను టనుచితము లెయ్యెడలన్. 453

క. విను మలసుండును గర్వియు, ననర్థభాషియును మత్సరాలీఢుఁడుఁ గ్రో

1 నమస్కారార్హం. 2 దలఁచె. 3 సామ్యం.

ధనుఁడునుగా వలవదు శ, క్ష్యనురూపతఁ జేయ వలయు నాతిథ్యంబున్. 454
క. వేదాధ్యయనంబుఁ దదం, గాదరణము యజ్ఞనిధిసమారంభము థా
త్రీదైవతసమ్మానము, నేదేశమునందుఁ గలుగు నిర వది నిలువన్. 455
క. ఇత్తెఱఁగునఁ బురుషుం డ,త్యుత్తమచరితముల నడచు చుండఁగఁ బొయముం
జిత్తంబుకలఁక బోధో,త్పత్తికి నది మూల మగు నధర్మవిదూరా. 456
క. అని చెప్పె ననుడుఁ గుంతీ,తనయాగ్రజుఁ డమరతటినితనయునితో ని
ట్లనుఁ [1]గాలపాశసంఛే,దనమును ననుబోఁటి యెవ్విధంబునఁ జేయున్. 457
వ. అని యడిగిన నతం డతని కిట్లనియె. 458

అరిష్టనేమి యనుముని సగరున కుపదేశించిన ధర్మప్రకారము.

ఆ. వినుఁ మరిష్టనేమి యనుముని నడిగె నీ, యడిగినట్ల సగరుఁ డమ్మహాత్ముఁ
డన్న రేంద్రునకుఁ బ్రియంబునఁ జెప్పిన, సౌమ్యవాక్యములు ప్రశాంతిఁజేయు.
వ. వానిం జెప్పెద నవహితుండ వై వినుము సగరుం బ్రబోధించుటకు నరిష్టనేమి
యి ట్లను ధనధాన్యపశుకళత్రపుత్రాదులసందడిం బడి డెందం బాకులం బగు
నేని ముక్తిమార్గంబు దుర్గమంబై యుండు. 460
సీ. వృద్ధకళత్రంబు బుద్ధిమత్పుత్రుల విడిచి నిర్భరత వివిక్తదేశ
మునకుఁ బోవలయు సపుత్రుం డపుత్రకుం డనువిశేషంబు లే దతులశాంతి
వైరాగ్యములు గలవానికి వినుఁ నృపవర్య బంధులఁ బ్రోవ వలదె యనుత
లంపున సంసారలంపటుం డగువాఁడు జేలదా మృత్యువుపాలు వడిన
ఆ. [2]యపుడ వారి నరయ నబ్బునే యద్దశఁ, దలఁచి ముక్తిగోరఁ దగదె యట్లుఁ
గాక తనకు వారు గలుగుదురే యప్పు, డదియుఁ దలఁప వలయునదియ కాదె.
తే. భూతములపుట్టుఁ జేష్టయుఁ బొలియుటయును
జూచునేర్పు గలుగు వాఁడు సూడ నేర్చు
మోక్షమార్గంబు చిత్తంబు మూఢ మైన
సక్తుఁ డగు లోకగతి నెట్లు ముక్తి గలుగు. 462
క. అనఘ దురన్నము శాల్యో,దనమును భూమియును మృదులతల్పము నజిన
మ్మును సురుచిరచీనాంబర,మును సరి యెవ్వనికి నతఁడు ముక్తిం బడయున్.
తే. నేల యెల్లను నేలిన నృపులపుట్టు, నీగిపోకయుఁ జూపాది గాఁగఁ గలుగు
శక్తు లెడలినఁ జెడు మేనిచందమును ద,లంప నేర్చునతఁడు మోక్షులక్ష్మిఁజెందు.
క. ధనయోగము దుర్లభ మని,యును గ్లేశము సులభ మనియు నూహించుచు నె
మ్మనమున మర్త్యత్వము గీ, డని యెఱుఁగునతఁడు గను మహానందంబున్. 465
క. కావున గృహస్థవృత్తిక, నీ వతిలోలుఁడవు గాక నెఱిఁ జేయుము ర
మావిధి ధరణీప్రజకుం, గైవల్యము దాన నీకుఁ గలుగుం జులుకన్. 466

---

1 సంగపాశ. 2 వారి నప్పు డరయ వచ్చునే.

క. అని బోధించిన సగరుం, డనయముఁ దెలివొంది నియతుఁ డై ప్రజ రక్షిం
చె నరేంద్ర నీవుఁ దదర్థ్, ర్తనమున నెగడుము జనాభిరంజన మెప్పన్. 467
తే. అనినఁ బ్రియ మంది పాండవేయా గ్రజుండు,ధర్మవిద్వేషపరు లగుదానవులకు
మంత్రియైయుండుశుక్రత్వమహిమయెట్లు, గలిగెభార్గవునకుఁబుణ్యగణ్యచరిత.

శుక్రనామంబు భార్గవునకుం గలిగినవిధము.

చ. అనవుడు భీష్ముఁ డి ట్లనియె నాతఁడు యోగబలంబు పెంపునఁ
ధనదుని మోసపుచ్చి తదుదా త్తధనం బవలీలఁ గొన్న నె
మ్మనమున నొచ్చి చెప్పెఁ బురమర్దనుతోడ నతండు దానికిం
గనలున నమ్మహేశ్వరుఁడు గన్నుల నిప్పులు రాలు చుండఁగన్. 469
తే. శూల ముగ్రత నె త్తి యెచ్చోట నున్న, వాఁడు భార్గవుఁ డనుచు దుర్వారకోప
వివశుఁడగుటయునాతఁడు వెఱచిచాలదూరముగఁబోయి[1]తుప్పలఁదూలియుండె
క. అమ్మైయి నిలుచుటకును జి, త్త మ్మోర్వమిఁ దల్లడంబు దనికినఁ గడు వే
గమ్మునఁ ద్రిపురహరునిహ, స్తమ్మునఁ [2]జొప్పడియెఁ గని యతఁడువెస మ్రింగెన్.
ఆ. కడుపులోన నుండి కలగొనఁ బాఱెడు, విబుధవైరిగురుఁడు వెడల కుండు
నట్లుగాఁగఁ దెరువు లన్నియు మూసి శి,శ్నంబు మూయ కంగజన్మరిపుఁడు. 472
క. వెడలు మని తెరువు సూపిన, వెడలెను భృగునందనుండు వెండియుఁ గోపం
బడరఁగ నాతనిఁ గనుఁగొని,యెడురుద్రునిఁ జూచి దేవి యిట్లనియె నృపా. 473
క. నీకడుపున జన్మించుట, నాకుం గొడు కయ్యె నితఁడు నాసుతునకు సు
శ్లోకా యలుగం దగునే, నీకు సుఖం జేయు మీతనిం గృపతోడన్. 474
తే. అనినఁ దేజస్వి జేసి చంద్రార్ధమౌళి, శిశ్నమున నిర్గమించుటఁజేసి యితఁడు
శుక్రుఁడనుపేర వర్తించు సుదతి నీకుఁ, బ్రియ మొనర్చితి ననియె సంప్రీతితోడ.
తే. అనఘ యిది భార్గవుఁడు శుక్రుఁ డై నతెఱుఁగు
నావుడును ధర్మజుఁడు శాంతనవునితోడ
నీదువాక్యామృతమున నానెమ్మనంబు
తృప్తి సనదు సద్ధర్మంబుఁ దెలుపు మనియె. 476
వ. అనవుడు నమ్మహానుభావుం డమ్మహీనాథుతోఁ బరాశరగీతాశ్రవణప్రవణుండ
వగు మది ధర్మప్రబోధకం బగు ననిపలికి యి ట్లనియె. 477

జనకునకుఁ బరాశరముని యుపదేశించినప్రకారము.

సీ. జనకభూపతి యడిగినఁ బరాశరముని ధర్మసంబోధనతానిరూఢి
ని ట్లని యెఱిఁగించె నిహపరసౌఖ్యముల్ ధర్మకార్యము లని తలఁచి నరుఁడు
ఫలము బీజంబునం బడయునట్టుల ధర్మమున సౌఖ్యసంసిద్ధిఁ బొందవలయు
సుకృతదుష్కృతములు సుఖమును దుఃఖంబుఁ గుడువఁ జేయక నరువిడువవధిప

---

1 తుప్పలఁ దూఱి యుండె; తుప్పలు దూలి నిలిచె. 2 బొదువంబడియె నతఁడు.

తే. వాఙ్మనోదృష్టికలితప్రవర్తనములఁ, గాయచేష్టితములను సన్యాయపథముఁ
బొరయ నీ కున్న సత్పథనిరతి గలుగు, సత్యశమదమాహింసలు సత్పథములు.
క. అనఘుం డింద్రియహయభృత, మనోరథరథంబు నాఁగు మహితజ్ఞాన
త్వనిరూఢరశ్మిశక్తిని, జననాయక దుష్పథమునఁ జన కుండంగన్. 479
ఆ. పడయ రానియాయు వొడలికిఁ గలిగినఁ, బాపకృతుల దానిఁ బదటఁ గలుప
నగునె పుణ్యవిధిసమాచరణములఁ గై,సేయ వలయుఁగాక చెలువు మిగుల.
క. [1]దురితంబులు దొడరుమహిత, కరణంబున మేలు వడయఁ గాఁ గోరుట భూ
వర దుస్సలిలస్నానా,దరము తెఱఁగు సూవె యెవ్విధంబునఁ దలఁపన్. 481
క. సమదర్శి యై యఖిలభూ,తములను దనయట్ల కాఁగఁ దలఁచుచు నెవ్వం
డమలన్యాయపరుం డగు, నమరు లతని వందనీయుఁ డంద్రు నరేంద్రా. 482
క. ధన మించుకేని ధర్మం,బునఁ బడసినయట్టి దైన భూవర పాత్రం
బున నిడిన నది మహాఫల, జనకం బగు నంద్రు వేదసంవేదిజనుల్. 483
తే. మునులబుణ మధ్యయనమున ననిమిషులబు
ణంబు క్రతువున నతిథిబుణంబు పూజఁ
దీర్చునది శ్రాద్ధమునఁ బితృదేవతలబు
ణంబు నరులబుణము [2]రంజనవ్రతమున. 484
క. నారదపర్వతదేవల, భారద్వాజాదు లైనపరమమునులు ధ
ర్మారంభంబునఁ బడసిరి, గారవ మట్లగుట ధర్మకరణము వలయున్. 485
క. వినుమర్వాఁ డగు ననర్వాం, డనఘా విష్ణుస్తుతిక్రియం దపమున ధ
ర్మనిరూఢి నివి మనంబున, ఘనపరిబోధంబుఁ గూర్చుఁ గావున నధిపా. 486
ఆ. ఆహితాగ్నిఁ బుణ్యుఁడను శ్రుతి జననియు, జనకుఁడును గురుండు సద్గతియును
దేజమును బలంబు ధృతియును బుద్ధియు, నగ్ని యగుటఁజేసి యమలచరిత.
తే. సుజనసంగతి [3]కర్తవ్య కుజనుఁ డైన, దాన నీర్ష్యలుఁ డయ్యెడుఁగాన వినుము
శూద్రజాతిభూదేవశుశ్రూషఁగాదె, యిహముఁబరమునుబడయుటమహితవృత్తి.
క. అనఘా మర్త్యలజీవన, మనిత్య మని యెఱిఁగి సుఖమునప్పుడు దుఃఖం
బున యపుడు ధర్మ మేమఱి, కునికియ యెజ్జాతి కైన నుర వూహింపన్. 489
తే. పాప మించుక దొడరినపనియు నెట్టి, ఫలముగలిగిన వల దల్పఫలవిధాయి
యైనపుణ్యమిశ్రితకార్య మాచరించు,నది శివం బగు దాన నిహమ్ముఁ బరము.
తే. యజ్ఞపరుఁడు రక్షకుఁడు సుపార్జకుండు, విప్రశుశ్రూషకుఁడు గాని విప్రరాజ
వైశ్యశూద్రులు దక్కటివాని నెట్టి, ధర్మములఁ జేసిరేని నధర్మపరుల. 491
ఆ. ధర్మలబ్ధ మైనధనము పాతిక యేని, బహుళఫలను నిచ్చుఁ బొప [4]వృత్త్యు

---

1 దురితంబునఁ దొడఁగుమహిత; దురితంబులు దొడరునహిత. 2 ను దానవ్రతమున. 3 గృ
త్యంబు కుజనుఁ. 4 మత్స్య, పార్జితంబు.

పార్జితంబు కోటి యైన నిష్ఫల మంద్రు, చానశాస్త్రవిదులు మానవేంద్ర. 492

క. నృపధర్మవైశ్యధర్మము, లపాపకర్మములు జీవనాభావముపా
లుపడినబ్రాహ్మణునకు నర,కపాత మగు శూద్రకర్మకర్తృత్వమునన్. 493

క. రాజునకును ధర్మము శ,స్త్రాజీవిక యొకఁడ వైశ్యుఁ డాపద యైనఁ
రాజవర మధువు మాంసముఁ, దా జట్టి యిడంగఁ బొందు దౌర్గత్యంబున్.494

క. జనవర కృషిఁ బశుపాలన,మున నేనియు బ్రదుకు ధర్మముగ నార్యులు శూ
ద్రునకు విధింతురు జీవన, వినాశమున వాన వృత్తి వినిహత గామిన్. 495

సీ. విను తొల్లి ధర్మవర్తనము లసహ్యంబు లైన దానవులు మహాగ్రహమున
నరులయం దెలసిన నరవర వారలు దర్పరోషముల నధర్మవృత్తిఁ
దగిలినఁ గలఁగె వేదములును గ్రతువులు సురలు విషణ్ణు లై పురహరునకు
నంతయు నెఱిఁగింప నతఁడు త్రిశూలంబుఁ బనుప దైత్యావిష్టభావ మడఁచె

తే. నది మహామునుల్ మృడునిఁ బ్రజాభిరక్ష
ణమున కై నిల్ప శ్రుతులు జన్నములుఁ దొంటి
చందమునఁ జెల్లె నమరులు సంతసింప
ననఘ నీవును బాలింపు మట్ల ప్రజల. 496

క. అని చెప్పి తపము పెంపును, వినుపించుట కిట్టు లనియె విద్యాధరసం
స్తుని దేవతాగణంబులు, వినుతతపంబునన మహితవిభవముఁ బొందెన్. 497

చ. కమలభవుండు దాఁ దపముకల్మినకాదె సృజించె నెల్లలో
కములను నాదిరాజు లధికం బగు పెంపు వహించు టెల్ల ను
త్తమతప మాచరించుటన తద్దయుసౌఖ్యకరంబు లైనభో
జ్యములును గంధమాల్యములు శయ్యలు భవ్యతపఃప్రభూతముల్. 498

తే. దారధనమిత్రపుత్రకాద్యంబు లగుప,దార్థములసంగమునఁ జిత్తములఁతఁబొంది
విసివినప్పుడు నిర్మలవిపులతపము, గారణం బగు నుపశాంతికలిమి కనఘ. 499

క. విను లోభము సంతోషం,బును దుఃఖసుఖప్రదములు పురుషున కవి సం
జనితము లగుట తపము లే, కునికిని గలుగుటను జూవె యుర్వీనాథా. 500

తే. అనఘ సుఖదుఃఖములు వచ్చినపుడు మదవి
పాదములు లేక సంప్రాప్తసముపభోగ
రతుఁడు నప్రాప్యవాంఛానిరాసకుండు
నగుట సారతపోరూప మంద్రు బుధులు. 501

క. వరధర్మము నర్థంబును, నరసం బగువిషయసుఖము సద్గతియుఁ దపసి
పరిపాకమునన కలుగుఁ, నరునకుఁ దత్తద్విధాత్త నైపుణుఁ డైనన్. 502

వ. అనిన విని జనకుండు వర్ణంబులయుత్కర్షాపకర్షత్వంబులకు మూలం బెయ్యది

దానిని దాన పుత్రుం డై జన్మించు నం ద్రదియు [1]విసంశయం బగుట నెఱిం
గింపవే యనుటయుం బ రాశరుం డతని కి ట్లనియె. 503

తే. పద్మభవముఖబాహూరుపాదసంభ,వములు గాన భూసుర రాజవైశ్యశూద్ర
భావములు తారతమ్యసంప్రాప్తినొందె, జనన దేశగుణంబుల మనుజనాథ. 504

క. తాన సుతుఁ డగుట దెలియం,గా నగు మును లాత్మవీర్యకలనం బెచ్చో
నైనం జేయఁగ మునిభా,వానూనత బుశ్యశృంగుఁ డాదిగఁ గనుటన్. 505

ఆ. అనిన జనకుఁ డిట్టు లను వినినవి యైన, వలయుఁ దెలియ వినఁగ వర్ణధర్మ
సమితిఁ గలవిశేషసాధారణత్వంబు, లేర్పరించి చెప్పవే మునీంద్ర. 506

వ. అనుటయుఁ బ రాశరుం డిట్టు లనియె. 507

సీ. వినుము ప్రతిగ్రహంబును యాజనంబును నధ్యాపనమును ధ రామరులకుఁ
బ్రజరక్షి నృపునకుఁ [2]బశుపాలనను గృషి వాణిజ్యమును నివి వణిజులకును
శూద్రజనులకు శుశ్రూషయు శ్రుతులు విశేషధర్మములుగఁ జెప్పు సత్య
శౌచంబులును నహింసయు ననసూయయు శ్రాద్ధంబు నతిథిపూజనము నాత్మ

తే. దారపరతయు సర్వసాధారణంబు, లనఘ వీనను నిజవృత్తులను సమస్త
జాతులును నిహపరసౌఖ్యసంపదలకు, నాస్పదము లగు నింద్యంబు లన్యవిధులు.

క. భూవర నాకుం జూడం,గా విష్ణుఁడు దైవ మట్లు గావున నతనిఁ
భావించు చుల్ల వారికిఁ, గావించును మోక్షమయసుఖము [3]పెన్నింటన్. 509

క. అనిన విని జనకభూవిభుఁ, డనఘు యహింసనము లైనయవి యెయ్యవి య
ప్పను లెఱుఁగఁ జెప్పవే నా, కనుడు నతని కిట్టు లనియె నమ్మని యధిపా. 510

జనకునకుఁ బ రాశరముని వివరించినహింసాహింసలప్రకారము.

ఆ. శమము దమము లేమిజనులకు హింస నొ,నర్చుఁ గాన ధరణినాథ విను మ
హింస శమదమములు హృదయంబునకు నెప్డు, నలవడంగఁజేఁత యండ్రుబుధులు.

వ. అని చెప్పి వెండియుం బ రాశరమునీశ్వరుం డి ట్లనియె. 512

క. దురమున జయము గొనుటకై ,నరపతులకు వలయు హింసనం బెట్లును ద
త్పరిహరణస్థానములును, ధరణీశ్వర కలవు నెప్పెదను విను వానిన్. 513

క. పడినం బాఱినఁ గైదువు, వడినను వాహనము వడినఁ బార్థివముఖ్యా
పొడువఁ దగదు శత్రుని నై,య్యెడల నహింసననుఁ బోల వేసుకృతనులున్.

క. న్యాయమున సంగరంబుం, జేయఁగ శస్త్రాగ్ని దన్నుఁ జెందిన దానం
గాయంబు విడుచుపురుషుఁడు, వే యేటికి మోక్షలక్ష్మివిభుఁ డగు నధిపా. 515

క. తనతోఁ దుల్యుం డైనను, మనుజాధిప యధికబలసమగ్రత్వము గ
ల్గిన నని శత్రుని వధియిం,చిన నరపతి పుణ్యలోకసిద్ధిం బొందున్. 516

వ. అని మఱియును. 517

---

1 నిస్సంశయంబుగా నెఱిం. 2 బాశుపాల్యమ. 3 లన్నింటన్ ; లెన్నింటన్.

క. భూతంబులు నింద్రియసం,ఘాతము సత్త్వాదిగుణనికాయముఁ గాయం
బై తోఁచు టెఱిఁగినను ధ,ర్మేతరకృత్యములు సేయునే నరుఁ డనఘా. 518

క. జాతుఁడు మృతుఁ డగుట ధ్రువము, భూతోల్లాసము లనిత్యములు విను సద్యో
పాతి యగుశరీరంబున, కై తో ఱఁగునె ధర్మపథను నార్యం డనఘా. 519

తే. ఉత్తరాయణమును సంగరోత్సవాది
కారణంబులుఁ గలుగు సత్కర్మపమని
మరణమునను దుష్కాలంబు గరళరజ్జు
జలముఖములుఁ బొటిలు దుష్టచరితుమృతికి. 520

క. మానవులకుఁ దలఁపఁగ న,జ్ఞానమునట్టిపగ లే దసంగతకృత్యా
ధీనుం డై రూపు సెడును, దానం గావున నుదాత్తధర్మవిధిజ్ఞా. 521

క. మానుషజన్మము మే లతి, హీనపుజాతిని జనించె నేనియు నన్యం
బై నజననంబుకం టెను, దాన సుగతి వడయ నగుటఁ దత్త్వప్రవణా. 522

క. దానములఁ బుణ్యతీర్థ,స్నానంబుల నతిథిపూజనంబులను ఫలా
దాననిరతుండు గా కీ, మానుష్యము గారవించు మతి నిత్యుఁ డగుఁ. 523

వ. అనిన విని జనకజనేశ్వరుండు పరాశరమునీశ్వరునితో మే లెయ్యది పరమగత యెయ్యది కృతం బైన నెద్దానికి నాశంబులే కుండు నెఱిఁగింపవే యనవుడు నమ్మహీపతి కమ్మహాత్ముం డి ట్లనియె. 524

ఆ. అరయ మే లసంగ మంచితజ్ఞానంబు, పరమగతి మహాతపంబు చేటు
లేనికృత్య మిట్లు గా నెఱుంగుట సర్వ, వేదవాక్యతత్త్వవిత్త్వ మనఘ. 525

వ. అని చెప్పి వెండియు. 526

క. వినుఁ డుమతి విషయముల నం, దునికి గలిగెనేనిఁ బొందఁ డుదకంబులఁ బొం
దనిబిసరుహపత్త్రముచా, డ్పున నది విజ్ఞానఫలము భూపవరేణ్యా. 527

తే. అనఘ మూఢాత్మచిత్తంబునందు విషయ,జాల మత్యంతగాఢసంసక్తి నొందు
లక్కరసను దండాదులఁ జిక్కఁబట్టు, చందమున దీనిఁ గనుట ప్రశాంతికరము. 528

క. ఇనరుచిఁ బాషాణము ర,శ్మినిరూఢం బైనయట్లు చిత్తము సదాభ్ర
వనమున సదాత్మకం బగు, ననామయస్థితికి మూల మది మనుజేంద్రా. 529

క. ఆరయఁ గదళీగర్భ, సారము సంసార మిట్టిచంద మెఱిఁగినం
జేరవు జననమరణములు, గారించ ను దీనిభంగిఁ గానక యున్నన్. 530

క. ఒరులపనికిఁగా నిజహిత, విరహితుఁ డగునట్లుగాదె వివిధేంద్రియకా
ర్యరతుం డై యాత్మసము,ద్ధరణంబును జేయ కునికి ధరణీనాథా. 531

క. తనగృహమున నభ్యాసం,బున మెలఁగెడునంధుచందమున సంసారం
బునఁ దిరుగుమూఢుఁ డెఱుఁగఁడు, వినుతం బగుమోక్షపదము విమలవివేకా.

క. వినుము మృణాళంబున నం,టినరొంపి జలంబులం గడిగినను బెడఁబా

సిన్క్రియ విమలజ్ఞానం,బున సంసారంబు వాయుఁ బురుషు నరేం ద్రా. 533
క. నరనాయక శిశ్నోదర, పరాయణుం డగుచు నొండు పరికింపనిదు
ర్నరుఁ డెలుకఁబిల్లి వొదివిన,పరుసున జర వొదువ ముక్తిఁ బడయక పాలియున్.
తే.వ్రేఁగు [1]పెడ్డైన నోడ వారిధిఁ దరింప, లేనిభంగి మనోభవాలీఢవృత్తి
యగుచు నుండుజీవుండు భవాబ్ధి యుత్తరింప లేఁ డిది నిజము గరిష్ఠచరిత.
క. పడియొడుదుగిఖము లరయం, గడుఁ బె క్కల్పములు గనుసుఖంబును వీనం
బడయఁగ నగుమే లెయ్యది, [2]విడుప యురవు శుభముపొందు విద్యాప్రవణా.
క. మిత్రులు భార్యలు భ్రాతలుఁ, బుత్రులు నిజకార్యపరులు బోధము సు మ్మా
త్మత్రాణమునకు మూలము, ధాత్రీపతివర్య యెవ్విధంబునఁ జూడన్. 537
ఆ. ధీరుఁడై యభేదదృష్టియ పాటించు, చుండు నట్టిపురుషు నొక్కమాటు
విడువ దక్కనంశువిభవంబు చాడ్పున, బోధలక్ష్మి పెంపు భూపవర్య. 538
క. అని యిట్లు పెక్కుభంగుల, మునివరుఁడు పరాశరుం డమోఘప్రజ్ఞా
ఘనత యొలయంగఁ జెప్పిన, జనకుఁడు ముద మంది భరతసంతతివర్యా. 539

హంసగీత.

సి. అనిన ధర్మసుతుండు హర్షమ్ము దనదుచిత్తమున నిండార శాంతనవుతోడ
దమమును సత్యంబు శుమయును నెల్లెడ వినుతింపఁబడు నార్యజనులచేత
నవి యంతలెస్సలే యనవుడు నతనికి నతఁ డిట్టు లను విను హంసగీత
యది యుత్తరం బగు నధిప నీప్రశ్నంబునకు దానిఁ జెప్పెద నలినభవుఁడు
తే. పసిఁడిరాయంచయై కేలిపరత నొంది, తిరుగ నొక్కెడ సాధ్య లద్దేవుఁ గాంచి
పక్షివర నీవు విద్యలఁబ్రోదుఁ డగుట,నెప్పుఁగా విందు మాశ్రయించెదమునిన్ను.
వ. ఏము సాధ్యుల మని పలికి సవినయంబుగా ని ట్లనిరి. 541
తే. ఉత్తమం బెద్ది నీచిత్తమొలయు నెందుఁ, బురుషుఁడెయ్యది గల్గినఁబొందునఖిల
కర్మబంధమోక్షము నట్టిధర్మ మెఱుఁగఁ, జెప్పవే కరుణాలత చిగురు లొత్త.542
వ. అని యడిగిన నాదరించి యయ్యంచ వారల కి ట్లనియె. 543
క శమయును దమమును సత్యము, నమేయమహిమాస్పదంబు లన విందుము ధ
ర్మములం దెల్లను నభి,వర్ణ్యము లవి హృద్గ్రంథిభేదనప్రౌఢంబుల్. 544
వ. అని చెప్పి వెండియు. 545
క. పరమర్మ [3]భేదులును నయ, విరహితములు ధర్మకార్యవిముఖంబులు ని
ష్ఠురములు నగుమాటలు స,త్పురుషుం డాడఁ డవి సత్యములు గా కునికిన్.
క. జనములు దను నవమానిం,చిన నిందించినను మాఱు చేయక సైరిం
చినశాంతాత్ముఁడు వారల, మునుచేసినయట్టిసుకృతముల నాఁచికొనున్. 547

---

1 పెల్లైన. 2 విడుపయుఱును భవముపొందు. 2 భిదంబులు నయ.

క. కీడాడిన మేలాడుచుఁ, దాడన మొనరించి రేని దరహాసముతో
నీడం బోదును గ్రోధో, త్పీడ వొరయ దెప్పుడును మదీయహృదయమునన్.
తే. వేదసారంబు సత్యంబు వినుఁడు సత్య, సారమూ ర్తి దమము దమసారమనఘు
లార మోక్ష మీపరిపాటి గారవమున, నాదరించుజనంబుల కందు ము క్తి. 549
క. దమమునఁ గర్తేం ద్రియముల, శమియింపఁగఁ జేత యది నిసర్గగుణం బై
రమియించు నెప్పురుషుచి, త్తము దాన నతండు సర్వధర్మకరుఁ డగున్. 550
క. ఆ తెఱఁ గఘములఁ బాచును, భూతకములు వాయ మొగులు వాసిన సంప్ర
ద్యోతితుఁ డగునమృతాంశుని, భాతి వెలుఁగు నాత్మ మోక్షపద మది సుండీ.
క. మనసును వాక్కు-ను రక్షిం, బనుపడు నెవ్వానికి శ్రుతితపస్త్యాగము లా
తనిచేతిలోని వగు నని, మునిజనములచేత విందుము నిరంతరమున్. 552
క. పలుకు వడినతనిఁ బాపం,బులు విడుచుం బలికినతనిఁ బొందును బాపం
బులు నొరుపాపము దనపై, నొలయింపఁగ నేల నింద యుడిగినఁ గాదే. 553
క. కుపితుఁ డగువానివ్రతమును, జపమును దేవార్చనంబు శ్రాద్ధక్రియయుం
దపమును దానము యజనము,నపగతములు గాఁగఁ జేయు నంతకుఁ డలుకన్.
చ. పలుకక యుండుకంటెఁ దగఁ బల్కుట మేలు వినుండు సత్యముం
బలుకుట ధర్మమార్గమునఁ బల్కుట సర్వజనప్రియంబుగాఁ
బలుకుట యోలి నెక్కు- డగుభంగులు వీని నెఱింగి యొండుమ్మో
బలుకక నాల్గుచందములఁ బల్కఁగ మెత్తురు వాని దేవతల్. 555
క. సత్యక్షమాదమంబులు, నిత్యపదంబునకు నెక్కు-నిచ్చెన యవి సం
గత్యనుగతములు సత్సాం,గత్యం బటు గాన ముఖ్యకార్యము సుండీ. 556
వ. అని సత్యక్షమాదమప్రకారవిషయంబు లైనవాక్యంబులు సెప్పిన విని కృతార్థు
లై సాధ్యులు సంతోషించి వెండియు హంసంబున కి ట్లనిరి. 557
క. ఏమిట లోకం బావృత, మేమిటఁ దా వెలుఁగ కుండు నేమిట మిత్ర
స్తోమంబు విడుచుఁ దనుఁ గా, దేమిట మోక్షంబు మాకు నెఱిఁగింపు దయన్.
559
వ. అనుటయు.
ఉ. ఆనతవైరి యిట్టు లను హంసము వారలతోడ లోక మ
జ్ఞానముచేత నావృతము సంభృతమత్సరుఁ డైన వే ఱగుం
దాను బ్రకాశసంపదకుఁ దగ విడుచుం దెగి మిత్రకోటి లో
భానుగతిఁ బ విమోక్షపద మందదు సంగముకల్మి నెమ్మెయిన్. 560
561
వ. అనిన వారు మరాళంబున కి ట్లనిరి.
క. ఎవ్వఁడు రమించు నొక్కఁడ, యెవ్వఁడు పెక్కండ్రఁ బ్రీతి నెసఁగఁగఁ జేయున్
నివ్వటిలు నెవ్వనికి బల, మెవ్వఁడు కలహంబు [1]వెంట కెంతయుఁ దొలఁగున్.

1 వెట్ట కెంతయు మెలఁగున్.

వ. అని యడిగిన హంస యి ట్లనియె. 563

క. ప్రాజ్ఞుఁడు రమించు నొక్కఁడ, ప్రాజ్ఞుఁడు పెక్కుండ్రఁ బ్రీతిఁబరఁగఁగఁ జేయుం
బ్రాజ్ఞుఁడు బలవంతుండగుఁ, బ్రాజ్ఞుఁడు [1]కలహమునఁ దొట్టుపడక తొలంగున్.

వ. అని చెప్పినరాయంచతో సాధ్య లి ట్లనిరి. 565

తే. విప్రుఁ డేమిట దేవత్వవిభవ మొందు, నేమికతమునసాధుత్వ మెసక మెసఁగు
నతని కెద్దియసాధుత్వమావహించు, మానుషుండగునెడ్డాన మహితమూ ర్తి.

చ. అనుటయు హంస మిట్లు లను నధ్యయనంబున దేవభావముం
గను వ్రతవృత్తిసాధు వనఁగాఁ జరియించు జనం బసాధు నాఁ
జనుఁ బరివాదశీలమున శౌచవిహీనత మృత్యుభీతి వొం
దిన మదిలోన నెక్కొనిన దీనత విప్రుఁడు మానుషుం డగున్. 567

క. అని పలికి సాధ్యులకుఁ దన, తనువిభవము సూపి సమ్మదంబున వారల్
దనుఁ గొలువ నిజనివాసం, బున కేఁగె నజుండు నగవు మొగమున నెఱయన్.

వ. అని చెప్పి భీష్ముండు. 569

ఉ. సాదరవృత్తిసాధ్యులఁ బ్రహర్షసమేతులఁ జేయఁ బూని సం
వాదము సేసె దేవమునివంద్యుఁ డజుం డిది సేయు నాయురు
త్పాదన మిచ్చు సంతతశుభంబులు గీర్తి యొనర్చుఁ బుత్రపౌ
త్రోదయ మావహించు భరతోత్తమతర్క వినినం బఠించినన్ 570

వ. అనిన విని ధర్మనందనుండు శంతనునందనుతో సాంఖ్యయోగంబుల తారత
మ్యంబులుం దత్స్వరూపంబులు నెఱింగింపవే యనుటయు నమ్మహీపతికి నమ్మ
హాత్ముం డి ట్లనియె. 571

భీష్ముఁడు ధర్మజునకు యోగతంత్రప్రకారము చెప్పుట.

క. తెలుపుదురు సాంఖ్యులును యో, గులుఁ దమతమ తెఱఁగు మేలగుటకారణసం
కలితముగ నాకుఁ జూడఁగ, నలఘుగుణాయొక్కరూప యయ్యరు దెఱఁగున్.

క. ప్రత్యక్షహేతువాదులు, సత్యపరా యోగపరులు సాంఖ్యులు శాస్త్ర
ర్థాత్యంతనైపుణులు స, ద్భక్త్యాకలనంబు సరియ తదుభయమునకున్. 573

క. ఆతెరువులు రెంటికి వే, ఱై తోఁచుట దర్శనంబునంద నరేంద్రా
భూతహితము సద్వ్రీతచ, ర్యాతిశయము శౌచమును నియతక్రియలంబుల్. 574

వ. అనిన విని యుధిష్ఠిరుండు భూతదయయును సద్వ్రీతచర్యాంబును శౌచంబును
దుల్యంబు లై సాంఖ్యయోగంబులకు దర్శనంబు వేఱుగుట యెట్లు వివరింపవే
యనుటయు నన్నరదేవునకు దేవవ్రతుం డి ట్లనియె. 575

క. యోగులకు యోగబలమున, రాగము మోహంబునుం జిరన్నిహమునఁ గా
మాగమముఁ గ్రోధము గుణా, యోగమువరుసఁ బెడఁబాఱ నున్నతియొలయున్

---

1 కలహంబుతోడ్డఁబడక; కలహంబుతోడిఁబడక

చ. ఘనరుషముఁ జనుద్ధతమృగంబును జాలము వ్రచ్చి వాగురా
వినిహతిఁ జేసి యిష్టపదవిం జనుచాడ్పున యోగతంత్రరో
ధన మగులోభజాతదురితవ్రజముం బెడఁబాచి సత్పథం
బునఁ జరియించు యోగి సుఖమూర్తి సుస్థితగా వహించుచున్. 577

ఆ. యోగబలము లేనియొకభంగియోగి బల్, ద్రోపు లేనిమీను నేపు లేని
మృగము వలయు నురియుఁదెగిపోవనుఱుకంగ, లేనియట్ల భవములోన నడఁగు. 578

ఆ. అల్పమైనయగ్ని యడఁగు నింధనములు, మీఁద వైవ బలము మిగుల లేని
యోగ మట్ల తనకు [1]నురనట్టిదానన, సాద మొందు సకలజనమనోజ్ఞ. 579

ఆ. ఇద్ధ మైనయగ్ని యింధనసంపద, నతిశయిల్లునట్లు లధికబలస
మగ్రసారయోగమహిమయు నంతంత, కగ్గలించు వ్రతము లగ్గలింప. 580

క. స్రోతోవేగము పటుగతి, వీతబలుం దిగుచునట్ల విషయము లీడ్చుం
జేతోబలసంభృతయో, గాతిశయుఁడు గానివాని నంచితచరితా. 581

క. నదిరయము వారణేంద్రుఁడు, గుదియించినయట్లపోలెఁ గురువర వైన్యా
స్పద మగువిషయోల్లాసముఁ, గుదియించును యోగసిద్ధిగురుహృద్బలుఁడున్. 582

తే. కుపితుఁ డగునంతకుండును గ్రోధఘోర
మృత్యువునునైన నియమసమృద్ధయోగ
బలునిదెస వోవఁ జాల రప్రతిహతముగ
నెందుఁ జరియించు నతఁడు నరేంద్రముఖ్య. 583

క. భోగంబుఁ దపముఁ బొరిఁబొరి, రాగవిరాగతల హృదయరంగమునకుఁ గే
లీగతులఁ [2]దెచ్చి యార్చుచు, యోగి యనుభవించుఁదగిలియుండఁ డెందున్. 584

క. జగతీవర యోగస్థూ,లగతులు సెప్పితి వినం గలదు సూక్ష్మవిధం
బగుమార్గప్రచయము ద,న్నిగదన మవధానమున వినిన మతి దేఱున్. 585

క. ఏమిగతి లక్ష్యభేదముఁ, దా మేలుగఁ జేయు ధన్వి దత్పరుఁ డైయో
గామలచిత్తుఁడు మోక్షం, బామెయి సాధించువాఁ డహంకృతిదూరా. 586

ఆ. నేతికుండమోచియే తెలివున సోబ,నాలు వ్రాఁకునైపుణంబు గలుగు
పురుషునట్ల యోగపరిణతుండును నాత్మ,నేమఱక విముక్తి కెక్కవలయు. 587

తే. రథికునకుఁ గలమరికి సారథియుఁ గర్ణ, ధారుఁడునుబోలె నాత్మకుఁదాను సుపథ
వర్తనైకవిధాయి గావలయు యోగ, ధారణానిశ్చలుం డగుధీరుఁ డధిప. 588

క. శిరమును నాభియుహృదయము,నురమునుగర్ణములుఁబార్శ్వయుగళమునాత్మా
దరణీయస్థానము ల, య్యిరవులఁ గను యోగి యాత్మ నిభపురనాథా. 589

వ. అనిన నజాతశత్రుం డాపగాపుత్రునితో ని ట్లనియె. 590

తే. యోగిమొట్టియాహారంబు లుడుగవలయు,నాతఁ డెబ్బంగిభోజ్యంబులనుభవించి

---

1 నురనట్టిదాన న,సాధ్యమొందు. 2 బేర్చి.

బలము వడయువాఁ డిది నాకుఁ దెలియఁ జెప్ప,వే జన స్తవనీయసమిద్ధబుద్ధి.

సీ. అనవుడు నతనితో నతఁడు సుస్నిగ్ధంబు లైనయాహారముల్ మానువాఁడు
యోగి నీరసముల నుదకంబులను జాల నాఁకలి పుచ్చుచు నవియు నుదర
మధికపూర్ణం బగునట్లుగాఁ గొనక వర్తించుట బలము వర్ధింపఁ జేయు
ననిచెప్పి వెండియుననుఁగామనుగ్రోధమునునిద్రయునుదృష్ణయునుభయంబు

తే. రతియు నరతియుఁ బవనంబుగతియునుడిపి,ధారణానిశ్చలుండయి తన్నుఁ దాన
కనుచు నుండెడు యోగి దుర్గంపుఁజోటు, వెడల నరిగి సుఖస్థానవిభవ మొందు.

క. జనవర యసిధారావ్రత, మనఁ దగియెడు ధారణానియతి పనుపడు నె
వ్వనిచిత్తంబున నాయో,గనిరూఢిన కరిది యైనకార్యముఁ గలదే. 593

క. యోగనిరూఢుఁడు సంగ,త్యాగానందైకరతుఁ డతనికి జననం
యోగము మృతిదైన్యంబును, భోగాభోగసుఖదుఃఖములు లే వధిపా. 594

క. అతనికి సరిత్సముద్ర, క్షితిభృద్ద్వీపములు గేలికిం బట్టులు దా
మతిఁ దలఁచెనేని బరిఖాం,తత నున్నను గుడియుగుహాయుఁ దగుమందిరముల్.

క. విముఖుం డగుటయుఁ గీళులు, దమయంతన చెందు జనులఁ దా వారలకున్
సుముఖుం డగుటయు శుభములు, సమకూరును శివునియట్ల చరితము లెల్లన్.

వ. అని చెప్పి వెండియు. 597

తే. యోగతంత్రంబు సకలశాస్త్రోదితంబు,నిను విశేషించి లోకైకవిభుఁడు నెప్పె
దీని నారాయణుఁడు మునిమాననీయ, మిది మనంబునఁ దెలిసికొ మిద్ధచరిత.

వ. అనిన విన ధర్మతనయుండు యోగతంత్రప్రకారంబు భవత్ప్రసాదంబునం
బ్రబుద్ధం బయ్యె సాంఖ్యస్వరూపం బెట్టిది యెఱింగింపవే యని యడిగిన నతనికి
దేవవ్రతుం డిట్లనుఁ గపిలాదిమహామునిదర్శితం బైనమార్గంబున వివరించెద.

భీష్ముఁడు ధర్మజునకు సాంఖ్యస్వరూపనిరూపణంబు సేయుట.

సీ. వినుము దృఢజ్ఞానమున విషయంబులభంగి లెస్సగ నారయంగ వలయు
నవియుఁ దిర్యగ్మనుష్యామరపితృసిద్ధగరుడగంధర్వకిన్నరులయందు
వేఱుచందంబు లై విలసిల్లు శ్రుతివాక్యదృష్టంబు లగు [1]దానఁ దెలియ నరయు
పరిచయంబున భేదపరబోధ మేమిటి కనరాదు తోఁచినయప్పు డవియు

తే. దురితకరముల యనివానిఁ దొడర కుండ,వల[2]దె లెస్సగనెఱిఁగినవచ్చుఁ దొలఁగ
నేమఱిమి దక్క నొం డొకండేల చోర,జనులఁ జిట్లంగ నడుచుట కనఘచరిత.

చ. తలఁపఁగ నాయు వింతియ కదా యని సౌఖ్యము దుఃఖముం బొరిం
గలుగవె కాలవృత్తి నని కర్మము లి ట్లని వేదచోదనం
బులబహుభంగు లిట్టి వని బుద్ధికి సత్త్వరజస్తమోగుణం
బులకుఁ బ్రవర్తనంబు లివి పొమ్మని కాంచుట చాల మే లగున్. 601

---

1 దానఁ; దానిఁ; దాను - దెలియు నరయ; దెలియు నవియు. 2 మేలుగ.

సీ. ఇం ద్రి యా ర్థం బుల నేనిం ట నై దిం ద్రి యము లును గో ష్ఠం బునం దు వహ్ని
పవ నుం డు బయ ల ను బా వ కునం దుఁ దో యము లును భూ మిదో యము ల బ ల ము
గౌ శి కునం దు ను గ్రాం తి యు పేం ద్రు ని యం దు ను న ర్థం బునం దు లో భ
ము ను ద మ స్సు న బు ద్ధి యు ను ర జ స్సు నఁ ద మ స్సు ను స త్త్వ ము న ర జ స్సు ను గ ర ం బు
ఆ. ద గు లు స త్త్వ మా త్మ ఁ ద గు లు నా త్ముం డు నా
రా య ణుఁ డు మ హే శుఁ డ న ఁ గ ఁ బ ర ఁ గు
ప ర ముఁ ద గు లు న త ఁ డు ప ర ము మో క్షం బు న ఁ
ద గు లు మో క్ష మెం దుఁ ద గు ల ద ధి ప. 602

క. ప్ర కృ తి ప దా ఱు వి కా ర ము, ల కు నా శ్ర య మా త్మ కది నె ల వు వి ను మా త్ముం
డ కు టి ల తే జో రూ ప త ఁ, బ్ర కృ తి యు వి కృ తి యు ను గా క ప్ర స్ఫు రి తుఁ డ గు న్.

తే. ఆ త్ము న కు రెం డు రూ పం బు ల న ఘు క ల వు, వి ష య సం గ తి నొ క్క ఁ టి వి స్ప రిల్లుఁ
ద దు ప భో గం బు లే క మ ధ్య స్థ భా వ, మొం ది యొ క్క ఁ డు వె లుఁ గు చు నుం డుఁ జూ వె.

క. ప వ నం బే క ము ప్రా ణా, ది వి భే ద ము లై దు వి ను త ది యం బు లు వా
ని వి ధం బు ల ర య ని శ్చ ల, మ వు న ది యా సు కృ త మం త రా త్ము ని ఁ జూ పు న్. 605

క. వి ను గ ర్భ వా స దు ఃఖం, బు ను జ న్మ వ్య థ యు బా ల్య ము వి మూ ఢ త్వం
బు ను రా గ క్లే శ జ రా, జ ని త కృ ప ణ త లు ను జూ పు సం గ ము ఁ బా పు న్. 606

ఉ. చెం దు చు నుం డుఁ బు ణ్య ము లు సే సి సు ర త్వ ము మ ధ్య కర్మ ఁ డై
యొం దు న ర త్వ మ్ము ఁ ద రి త యో గ ము నం బ శు కీ ట భా వ ము ం
బొం దు సు ఖం బు దు ఃఖ ము ను బొం ద ఁ గ జీ వు ఁ డు దీ ని భే ద శ
క్తిం దె లి యం గ నే ర్చి న మ తిం గ ల యా త ఁ డు గో రు మో క్ష ము న్. 607

క. ఋ ణ వృ ద్ధు ల ఁ జం ద్రు ఁ డు న, బ్ధి యు లో ను గ ఁ బొం దు చుం డ ఁ దె లి య ఁ డు బం ధు
ఋ ణ ము న కు వ గ చు న జ్జుం, డ య ము హి తా దీ ని నె ఱు ఁ గు ట మ ల త ఁ దె చ్చు న్.

క. త న దే హా ము దో ష ము ల ం, [1]గ ని వే వు ర లో నొ కం డు గ లు గు వి ము క్తిం
గ ను ప ని కు ద్యో గిం చు ట, క న ఘూ పె క్కం ద్రు లే ర హం కృ తి క త స న్. 609

వ. అ ని న వి ని యు ధి ష్ఠి రుం డు దే హ దో ష ం బు లె వ్వి యె ఱిం గిం ప వే య ను ట యు ని
మి ష న దీ నం ద ను ం డ త ని కి ట్లు ని యె. 610

క. వి ను కా మ ము ఁ గ్రో ధ ము భ య, ము ను ని ద్ర యు ని శ్వా స న ము భూ వ ర దే హం
బు ఁ గ ల దో ష ము లీ యై, దు ను బా పె ఁ డి తె ఱుఁ గు సె ప్పు దుం దె లి యం గ న్. 611

సీ. ఋ ష ము క్రో ధ ము న కు సం క ల్ప వ ర్జ న ము గా మ ము న కు న ప్ర మా ద ము భ య ం బు
న కు స త్య సం సే వ న ము ని ద్ర కు ను ల ఘు భో జి త ని శ్వా స ము న కు వై రు
ల ని చె ప్పి వెం డి యు ను న నే క ము ల గు దో ష ము ల్ దొ లఁ గం గ ఁ ద్రో చు వె ర వు
లు ను బె క్క ల వి గ ని కొ ను వి వే క ము గ ల పు రు షుం డు ద న్మా ర్గ ప రి చ య ము న

---

1 గనుఁగొన వేవురకు నొకఁడు గలుగు.

తే. విష్ణుమాయను దోఁచునీవిష్టపములు, భి_త్తిచిత్రంబువిధమున ఫేనభంగి
బుద్బుదాకృతిగాఁగను బుధుఁడు దీని, సరకు సేయక మోక్షంబు తెరువు వెదకు.

ఆత్మ పరమపదంబుఁ బ్రాపించెడు ప్రకారము.

వ. ఇది సాంఖ్యప్రకారంబు బహిస్స్పర్శంబులు దపోదండంబునం దొలంగఁ జడిసి యానపాత్రరూపంబుగా దీని నవలంబించినయార్యుండు ప్రజ్ఞాకర్ణధార సామర్థ్యంబున దుస్సహోదకంబును వ్యాధిమృత్యుమహాగ్రాహంబును భయోరగంబును హింసావేగంబును రాగపంకంబును దృష్ణా[1]వర్తంబును నానాప్రీతిరత్నంబును సత్యతీరంబును నగుసంసారసాగరంబు నుత్తరించు నాసుకృతి నటసూర్యుండు దనరశ్ములవహించి నడపుపద్మతంతుసన్నిభం బైనమార్గంబు ప్రవేశించి చనంజన సూక్ష్ముండును శీతలుండును సుగంధియు సుఖస్పర్శుండును సప్తమారుతశ్రేష్ఠుండును నగుపవనుం డెదురొక్కని నభగపరమగతిం జేర్చు నభంబు రజగపరమగతిని రజస్సు సత్త్వపరమగతిని సత్త్వంబు నారాయణుని నారాయణుండు పరమంబునం జేర్ప నందుం గలసి తన్మయుం డై యమృతత్వనిత్యుం డగు నని చెప్పిన విని పాండవాగ్రజుం డట్లమృతస్వరూపశాశ్వతుం డగు నమ్మహాత్ముండు దనపూర్వవృత్తంబు దలంచునో తలంప కుండునో దాని నిశ్చయం బతిగహనంబు మోక్షంబు దలంచి పరమజ్ఞానమగ్నుం డగుటం బురుషున కెద్ది దశయో యనువితర్కంబున నది ప్రవృత్తిధర్మంబునకంటె మే లన రాకున్నది యీ రెండు దెఱంగులుం దెలుప నీవకాక యీలోకంబున నొరులు గలరే యనుటయు నజ్జనపతికి జాహ్నవీనందనుం డిట్లనియె. 613

క. అడిగితి లెస్సగఁ బ్రశ్నము, గడుసంకట మెట్టియెఱుక గలవారలు నె
ప్పుడు సంశయించుచోటిది, దడయక యుత్తరము సెప్పెదం దేటపడన్. 614

వ. కపిలదర్శనవిదు లగుమునీంద్రులపరమమతం బిది యవహితుండ వై యాకర్ణింపుము. 615

సీ. పురుషుని నింద్రియంబు లెఱుంగ వవి మనస్థములుగావున మనస్సంగమమునఁ
గను వాని నతఁడు ముక్తత్వంబు లేనియప్పుడుఁ గల్గినను నది పురుషునందు
సమమ నిర్విషభుజంగము లట్ల నిశ్చేష్ట నున్నయింద్రియములఁ గన్నఁ గాన
కున్నను నేమి యయ్యదితవిజ్ఞానామృతస్వరూపునకు నాతండు దొఱఁగఁగఁ

తే. గాష్ఠకుడ్యకుసూలాదికములచంద, మొందు నట్లుగాకయు నింద్రియోత్కరంబు
శరధిఫేననిభం బయి విరియు నవ్విభూతి యీశ్వరులెఱఁ గాత్మఁ బొందకున్నె.

క. వినుమింద్రియసహితముగా, మనుజాధిప బోధపూరమగ్నత్వము గ
ల్గిననుం దత్సాక్షిగతులఁ, గనుఁ బురుషుఁడు గనియు నిర్వికారత నుండున్.

తే. భూతములను గుణంబుల బుద్ధి మనసు
నడఁచికొని జీవుఁ డొందు నారాయణునిఁ ద

---

1 తరంగంబును.

దీయమాహాత్మ్యమున మాననీయపరమ
పదము గనుఁ గాన నిష్పుణ్యపాపుఁ డతఁడు. 618

క పునరావ_ర్తనరహితుం, డనఘు పరమాత్ముఁ జెందినట్టిపురుషుఁ డ
విను తావస్థను మోక్షుం, బని చెప్పుదు రంతకంబె నధికము గలదే. 619

వ. అని చెప్పి వెండియు. 620

క. గురునివచనంబు తెఱఁగునఁ, బరమార్థనిరూపణంబు [1]పని నియతిం ద
త్పరుఁ డై నడపం జాలిన, పురుషునిఁ దడయక ప్రశాంతి వొందు నరేంద్రా. 621

చ. జనవర సాంఖ్య మిట్టిది ప్రజాపతిపూజ్యము బ్రహ్మభావభా
జనత ఘటింప దీనిసరి సమ్యగుపాయము లెందు లేవు నె
మ్మనమున సంశయింపక సమాహితచి_త్తత దీని నూఁదు ని
_స్తనుఁ డగు నమ్మహేశునకుఁ దాఁ దను వింకిట వేయు నేటికిన్. 622

తే. వేదశాస్త్రపురాణసంవేదితంబు, లైనబహువిధసంపరిజ్ఞానములకు
నెల్ల నిది నేరుగడసూవె యేఱులకు స,ముద్రమునుబోలె నుపశాంతిభద్రచి_త్త. 623

వ. యోగులును సాంఖ్యులును జూచువెరవు లాకర్ణించితికాదె యిది యిట్లగుటం
జేసి దర్శనభేదంబు గల దంటి నదియును నల్పాంతరం బదియునుం గాక. 624

ఆ. యోగిచూచుభంగినుర్వీశ సాంఖ్యుండుఁ,జూచుసాంఖ్యుఁ డరయుచొప్పుయోగి
వరుఁడు నరయుఁగానవారిద్దఱును నొక్క, తెరువు వారయండ్రు పరమమునులు. 625

క. వినుఁ సాంఖ్యమ్మును యోగము, ననుఁ[2]పేళ్లుల కాని దీనియం దదియును దా
న నిదియుఁ దోఁచుచు నుండుం, గనుఁ దత్త్వవిచారి యొకఁడ కా నీరెంటిన్. 626

క. ఈతెరువునఁ జరియించుచు, నేతెఱఁగున నైనఁ దప్పి నేనియుఁ బురుషుం
డాతతనాకసుఖము గనుఁ, దోఁతెంచును మగుడ సద్బుధులవంశమునన్. 627

ఆ. మఱియు నిత్తెఱంగు మనసున నెలసిన, వినుతమోక్షలక్ష్మివిభుతఁ గాంచు
నిట్టితెరువు సూప [3]నెవ్వరి కలవి నా,రాయణునక కాక యమలచరిత. 628

వ. నారాయణప్రణీతంబై యతిప్రదర్శకం బైనయిత్తెఱంగుఁ జిత్తంబున నలవ
రింపు మని దేవవ్రతుండు ధర్మనందనునకుం జెప్పి నని యిట్లు వైశంపాయ
నుండు జనమేజయునకుం జెప్పిన నటమీఁద వర్తించినవిశిష్టసల్లాపంబులు
నెప్పవే యని యడుగుటయు. 629

శా. లీలాస్వీకృతచక్రశూల వినతాళీరక్షణాలోల దు
ష్కీలసాంతవిదూర వేదజలదశ్రేణీమయూరా సమి
త్కోలీఖండితదైత్య నిర్జరగణక్షేమక్రియానిత్య ని
ష్కైలోక్యత్వనిరంజనాగ్రవిహృతీ సంస్థాపకవ్యాహృతీ. 630

---

1 భంగినియత్తిఁ. 2 పేళ్లవికాని. 3 నెవ్వరి కలవు.

క. సురమకుటఘటితరత్న,స్ఫురితచరణ పింఛదామ భుజగాభరణా
కరుణామయదివ్యాంతఃకరణ జరామరణనోదకపదస్మరణా. 631

మాలిని. జపయజననిషేవ్యాసంగనిర్ముక్తభావ్యా
విపులదురితభేదీ విశ్వలోకప్రమోదీ
యపరిమితవిభూతీ [1]యప్రమాణస్వగీతీ
యుపనిషదవగమ్యా [2]యోగభావ్యైకరమ్యా. 632

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి
తిక్కనసోమయాజిప్రణీతం బైనశ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందుఁ
బంచమాశ్వాసము.

1 యప్రమాణావ్యతీతీ; యప్రమాణాధ్యరీతీ. 2 యోగిభావ్యైకరమ్యా.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

శాంతిపర్వము, షష్ఠాశ్వాసము.



సంధానప్రౌఢద
యాసంభృతభక్తమోద యఖిలజగద్ర
క్షా [1]సక్తివినోద శమా
భ్యాస [2]నిరతనిర్విభేద హరిహరనాథా. 1

భీష్ముని ధర్మజుండు ప్రశంసించి యక్షరక్షరంబుల నడుగుట.

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు యోగసాంఖ్యవిదు లక్షరంబు నొంది యానందస్వరూపు లగుదు రని చెప్పిన విని ధర్మతనయుండు దేవవ్రతునితో నీవు పరమజ్ఞాననిధి వని వేదసంవేదు లగువిప్రులు నెప్ప నప్ప లుకులును నిన్ను సాంఖ్యయోగప్రవీణు లయినయతులును మునిపతులును వ ర్ణింప నవ్వచనంబులును నాకర్ణించుచుంబ్రమోదంబునం బొందుచుండుదును దక్షిణాయనశేషదినంబు లింక నల్పంబు లయ్యుండు మరలంబడినఁ బరమగతిం బ్రాపించెదవు మఱిమే మెవ్వరిచేత వినువారము కురువంశంబునకుం బ్రజ్ఞాప్రదీపితం బగుదీపంబుగావె భవత్తేజంబు నాశ్రయించెద మని తనవారలం గలపికొని పలికి నీవు నిర్దేశించినయక్షరం బనునదియెట్టిది క్షరం బెయ్యదియెఱిం గింపవే యనుటయు నతండు వసిష్ఠజనకసంవాదం బనం బరఁగువిశిష్టేతిహాసం బు గలదు దాన నీయడిగినయవియును మఱియు నేఱుంగవలయునట్టివి యనే కార్థంబులును దెలివిపడు విను మని సుప్రసాదభరితుం డై. 2

సీ. అనఘ సుఖాసీనుఁ డైనవసిష్ఠసంయమిఁ గాంచి భక్తిఁ బాదముల కెఱఁగి
జనకభూనాథుండు వినయంబుతోడ నుపాసించి మునివర యక్షరం బ
నాది శివం బన నపునరావృత్తిసిద్ధిద మగుచుండు నెయ్యది యొఱుంగఁ
జెప్పవే యనుడు నాశ్రితవత్సలుం డగునమ్మహాత్ముఁడు దెలియంగఁ జెప్పి

---

1 శక్తివినోద. 2 నిరతినిర్విభేద. 3 ప్రేరితం.

తే. నద్దయాళునిచెప్పిన యత్తెఱంగు, ప్రస్ఫుటంబుగఁ జెప్పెదఁ బాండవాగ్ర
జన్మ నీ కని పలికి యజ్ఞాహ్నవీత,నూఁజఁ డిట్లను నానానాంభోజ మలర. 3

వసిష్ఠజనకరాజసంవాదప్రకారము.

వ. జనకజనేశ్వర బోధించుట కై వసిష్ఠమునీశ్వరుం డి ట్లనియె. 4

క. నయనముఖపాణిపాదము, లయమహితా యెందుఁ గలిగి యాద్యంతపరి
ణ్మయవృద్ధిరహిత మై ని,ర్ద్వయ మగుతత్త్వంబు నక్షరం బండ్రు బుధుల్. 5

క. క్షర మండ్రు దానివలనను, క్షరియించినతత్త్వములను జనవత్సల యు
య్యిరువదినాల్గింటిని దర, తరమ విభాగించి చెప్పెదం దెలియంగన్. 6

తే. అక్షరముక్రియాశబలాత్మకత్వ, మొందు నవ్వికృయకును బేర్లొలసెఁ బ్రకృతి
యనఁ బ్రధానంబునాఁగ నవ్యక్తమవఁగ, తానఁ బుట్టుమహాన్మతత్త్వమనఘ.

తే. విను మహంకార మాతత్త్వమున జనించు,దాన భూతపంచకమునుదగ్గుణంబు
లైనశబ్దాదివిషయంబులైదు నింద్రి,యములుఁ బదియును మనసునునావహిల్లు.

క. క్షర మయ్యిరువదినాలుగు, నరనాథాయక్షరంబునకు నెయ్యెడలఁ
క్షరభావము లే దయ్య,క్షరము విలాసములు సూవె క్షరతత్త్వమ్ములో. 9

వ. ఈచతుర్వింశతితత్త్వంబులును విజ్ఞానగోచరంబులు పంచవింశతితమంబై యక్ష
రం బనం బరఁగునిప్పరమతత్త్వంబు విను మవిజ్ఞేయం బవ్యయనుం బకలంకం
బనామయం బమృతంబు. 10

క. జననాథ యక్షరం బెం,దును గ్రీడఁ జరించుఁ ద్రిగుణదోహాలపర మై
తనకుఁ బ్రబోధము లేకు,న్నను నానాయోనిగతజననములవెంటన్. 11

క. విను సత్త్వరజస్తమముల, యనుసరణమువలన వివిధ మగుయోనిగణం
బున నెలసినయాతత్త్వము, దనుఁ జూడఁగ లేక యవియ తా నని యుండున్.

ఉ. సత్త్వరజస్తమోగుణవశస్థితి నక్షర మర్థాధర్మసం
గిత్త్వము మధ్యకర్మతయుఁ గిల్బిషకృత్యము నొంది [1]యొంది ది
వ్యత్త్వనరత్వగోమృగఖగాదికతిర్యగనేకహీనజం
తుత్త్వములఁ సుఖంబులును దుఃఖములుఁ నరకంబులుం గనున్. 13

క. జనవర శుక్లము లోహిత,మును గృష్ణము నై నవర్ణముల నక్షర మొం
దును సత్త్వరజస్తమముల, యనుసారంబున నవర్ణ మయ్యు వికృత మై. 14

క. అగుణం బయ్యను నిమ్మెయిఁ, బ్రగుణతఁ బ్రాపించు నక్షర మహంకార
స్థగుణం బూఁదిన విడిచినఁ, దెగు నన్నియు నిర్వికార[2]దీప్తంబు నగున్. 15

వ. అని చెప్పి వెండియు. 16

చ. క్రతువులఁ దీర్థయాత్రలను రాత్ర్యశనంబుల భూమిశయ్యలఁ
వ్రతపరినిష్ఠలఁ జడలు వల్కలముల్ వివిధంపుదండముల్

---

1 యుండి. 2 దీపంబు.

సతతముఁ దాల్చుటఁ వపువు సంకటపాటునఁ బెట్టు నాద్య మ
చ్యుత మమలంబు దాను దనుఁ జూడక యక్షర మప్రబుద్ధ మై. 17

క. అమృతము నభవము నజరము, నమలము నగుతన్ను మృతము నాహితభవముఁ
సమధికజరమును మలసహి, తముఁగా నక్షరము మమతఁ దలఁచు నరేం ద్రా.

ఆ. తనకుఁ దాన బంధ మొనరించుకొనీయెడు, పొ త్తినూలికాయపురువుభంగి
నగుణమయ్యు సగుణతా వాప్తిబొందున,క్షరము ప్రకృతిగుణము సంక్రమించి.

ఆ. అమలవాయుసేవనము నిర్మలత్వంబు, గలుగఁగాఁ బదాఱుకళలఁ బూర్ణ
డగుసుధాంశుమాడ్కి నక్షర మమలినా, ఖండ శాంతిబోధఘనత వెలుఁగు. 20

వ. అనిన విని జనకుం డమ్మునీశ్వరున కి ట్లనియె. 21

క. వనితకుఁ బురుషునకుం దన, తనయంతన రూ పొకం డొదవఁ జేయఁగ వి
స్మనువు గలుగ దొండొరువుల, నెనయుటఁ గాని శ్రుతిమతమునిట్ల మహాత్మా.

క. వనితగుణంబులు చర్మ,బును మాంసము శోణితంబుఁ బురుషగుణతతిఁ
విను మజ్జాస్థిస్నాయువు, లనఘుతపోవిభవ యిట్ల యని శ్రుతి సెప్పున్. 23

వ. ఇది తిర్యఙ్మనుష్యాదు లైనసకలయోనులయందును జన్యంబు లావహిల్లెడి
తెఱంగు. 24

క. నరనారీసంబంధము, వరుసగదా పురుషునకును బ్రకృతికి ననో
న్యరమణ మది సర్వజనన, కర మిట్టుల శ్రుతులు సెప్పుఁ గారుణ్యనిధీ. 25

క. వినుము ప్రకృతిపురుషులభం,గి నిరూపింపంగ ముక్తికిని మార్గంబుం
గనువెరవు లేక యున్నది, మునినాయక యెఱుఁగఁ జెప్ప మోక్షపదంబున్.26

క. అనుపమ మజర మతీంద్రియ,మనామయ మనంత మమల మన వెలుఁగు నొకం
డని వేదశాస్త్రములచే, విని యుండుదు దానిఁ దెలుపవే కృప నాకున్. 27

వ. అని వేఁడిన నమ్మునివరుండు సాదరంబుగా నతని కి ట్లనియె. 28

వసిష్ఠుఁడు జనకున కక్షరక్షరతత్త్వంబులతెఱం గెఱిఁగించుట.

సీ. గ్రంథంబు [1]ధరియింతు గాని నీకర్థబోధంబు లే దర్థబోధవ్యపేత
మగుగ్రంథధారణ మప్రయోజన మర్థనిశ్చయ మెఱిఁగింతు నిపుణబుద్ధి
నవధరింపుము సాంఖ్యమనుసరించునయోగతంత్రంబు నదియును దానితెరువు
నొందుఁ గావునసాంఖ్యయోగంబు లేకంబ యని కండ్రు ప్రాజ్ఞులు మనుజనాథ
తే. సాంఖ్యమునకు యోగమునకు జనిన శ్రుతియ
పురుషవనితానపుంసకంబు లనఁ బ్రకృతి
లింగములు గల వాత్ముండలింగుఁ డతనిఁ
జెంద దది [2]యెద్దియును నని చెప్పు శ్రుతులు. 29

క. వినుబీజంబున బీజం,బును దేహమునందు దేహమును నింద్రియముల్

---

1 భరియింతు గాని. 2 యేమియును నని.

దనతనవలనం దానును, మనంబునకు మనసు పుట్టు మహితవిచారా. 30

తే. ఇతఁ డబీజుండ దేహుం డనింద్రియుండు,వీతమానసుఁడని యాత్మవిధముసెప్పు
వేదములు భవదుపిఖకర్మాదిగములు, నాతనికి లేవు నిర్గుణుం డగుటఁ జేసి. 31

చ ప్రకృతి యలింగత జ్జనితభంగులు లింగము లట్టు లయ్యె రం
జకగుణశీల లింగచయసంగతిఁ దాను సలింగ యయ్యె మూ
ర్తికలన లేక యుండియుఁ బరిస్ఫుటపుష్పఫలాదిసూచక
ప్రకరముచేత మూర్త మయి రంజిలఁ జేయు బుతువేళ సూడఁగన్. 32

క. కావున గుణములు ప్రకృతివ, యేవిధమునఁ జూచినను మహేశ్వరుని గుణ
శ్వావేశము పొరయ దస, ద్భావము సద్భావ మగునె భరితవివేకా. 33

వ. ఇది యక్షరక్షరవివేకం బేకం బనేకంబు దర్శనం బదర్శనంబు నిస్తత్వంబు
దత్త్వం బపవర్గంబు వర్గం బని యక్షరక్షరంబులపర్యాయనిర్దేశంబు లక్షరంబు
నప్రబుద్ధులుగానరు ప్రబుద్ధు లగుసాంఖ్యులును యోగులును బుద్ధికిం బరం బై
పంచవింశతితమం బయినయాతత్త్వంబు నాలోకింతు రని చెప్పిన వసిష్ఠుతో
నవ్వసుమతీవల్లభుండు. 34

సీ. కలదు నానాత్వ మేకత్వ మాత్మునకు నవిద్యయు విద్య నావిందు నదియు
నదియును నెఱిఁగింపు మక్షరక్షరభేద మీవు సెప్పితి బుద్ధి యెంతయేని
నస్థిన గాన యయ్యవబోధమును మానె సాంఖ్యయోగంబుల చందములును
దెలియంగఁ జెప్పఁగావలయు నా కనుడు నమ్ముని యిట్టు లనియె నమ్మనుజపతికి

తే. యోగ మనఁగను ధ్యానంబు రాగరహిత
యదియు వినుము ప్రాణాయామ మనఁగ నొకటి
మనసునేకాగ్రతావృత్తి యనఁగ నొకఁడు
పరఁగు సగుణత్వనిర్గుణభావగతుల. 35

వ. తదనుష్ఠానప్రకారంబు సెప్పెద. 36

క. మలమూత్రంబులకాలం, బుల భుక్తి కనంతరమున భూవర యోగం
[1]బలవఱుచు రెండుమార్గం, బులును నిషిద్ధంబు లండ్రు పూర్వాచార్యుల్. 37

సీ. కొంచెపుటశనంబు గొనుచు సంగంబులఁ బాసి యింద్రియములపజ్జఁ జనమి
శబ్దాది యెనవిషయజాత మంతరంగంబున సందడి గాక యుండ
సద్బుద్ధి దృఢ మగుసాధనంబుగఁ గొని మరలిచి యాత్మన మనసు నిలిపి
యపగతసంకల్పుఁ డై యుపలస్థాణు[2]భంగికస్థితిఁ బనుపడి దివంబు

తే. రాత్రియును యోగసేవానురతి నివాత
దీపమునుబోలె వెలుఁగునాత్మీయమూర్తిఁ
గనుచు నెడ నెడ [3]నుపరమకాలములు స

---

1 బలవడడు రెండు. 2 భంగికస్థితి పనుపడి. 3 నుపశమకాలములు.

నంగ వ_ర్తించి యోగి యానంద మొందు. 38

వ. ఇది యోగప్ర కారంబు సాంఖ్యంబు తెఱం గెఱిం గించెద. 39

తే. ప్రకృతివాదు లవ్య_క్తంబు ప్రకృతి యండ్రు
ప్రసవధర్మిణి యైనయా ప్రకృతి దన్ను
బుద్ధ్యహం కారములుఁ బంచభూతములును
విషయములు నింద్రియములుఁ గా వి_స్తరించు. 40

వ. పురుషునివలన నివి యెల్లను గలుగుఁ బురుషుం డింతకు నధిష్ఠాతయైయుండు.

క. అనులోమంబున సృష్టియు, జనవర ప్రతిలోమవృ_త్తి సంహారముఁ గ
ల్గును జనన ప్రళయంబులఁ, దనకు బహుత్వంబు నేకతయు శోభిల్లున్. 42

వ. క్షేత్రం బన నవ్య_క్తం బనం బ్రకృతి యనం బ్రధానం బనం బరఁగుతత్త్వం బొక్కటియ దానిన సత్త్వంబునం ద్రు జీవుం డా క్షేత్రంబు నెఱిం గెడివాఁడు గావున క్షేత్రజ్ఞుఁడును నవ్య_క్తపురంబున వసియించుటం జేసి పురుషుండు నన వెలుంగు క్షేత్ర క్షేత్రజ్ఞులు వేఱుగుట ప్రస్ఫుటం బవ్య_క్తంబు జ్ఞానంబు పురుషుండు జ్ఞేయుండు ప్రకృతి సగుణాత్మికపురుషుండు నిర్గుణుం డిది సాంఖ్య ప్రకారం బిట్లు పరిసంఖ్యానరూపంబునఁ జతుర్వింశతితత్త్వంబుల నేర్పరించి పురుషుండు దన్నుఁ దాన చూడం గైవల్యంబు సిద్ధించు నిట్టిది యపునరావృ_త్తి పదంబు తత్త్వసమూహంబ ప్రబుద్ధం బది క్షరంబు పంచవింశతితత్త్వవిశిష్టుం డగుపురుషుండు ప్రబుద్ధుం డక్షరం బనం బరఁగు నిత్తెఱం గెఱిం గించెద వా రెల్ల వలనను నిర్భయులు భూవర యోగంబును సాంఖ్యంబును నక్షరంబును క్షరం బును జెప్పితి విద్యావిద్యలు నెప్పెద నాకర్ణింపుము. 43

విద్యావిద్యల ప్రకారనిరూపణము.

ఆ. విద్య యనఁగఁ బంచవింశతితమతత్త్వ, మైనయక్షరంబు మానవేంద్ర
విను మవిద్య నాఁగఁ జనుఁ బ్రధానము దేట, పఱిచెదను విశేషభంగు లెల్ల. 44

వ. కర్మేంద్రియంబులకు బుద్ధీంద్రియంబు విద్య బుద్ధీంద్రియంబులకు మనస్సును మనస్సునకు భూతపంచకంబును భూతపంచకంబునకు నహంకారమును నహం కారంబునకు బుద్ధియు బుద్ధికి నవ్య_క్తంబును నవ్య_క్తంబునకుం బంచవింశతి తమతత్త్వంబును విద్య లని చెప్పి వెండియు నమ్మునివరుం డి ట్లనియె. 45

తే. క్షరము నక్షరమును ననఁగలుగు రెంటి, నేర్పఱించి మున్ను నెప్పితి నింకనొకటి
నెప్పఁగలదు సమగ్రవిశేషకలిత, మవహితుండ వై విను విదేహాధినాథ. 46

సీ. జీవుండుఁ బ్రకృతియు భూవర యక్షర క్షరము లీ రెంటిని క్షరము లనియు
నార్యులు నెప్పుదు రక్షరంబులు నందు రాద్యంతరహితంబు లగుట యీశ్వ
రత్త్వంబు గల్గుట తత్త్వాదికము లనఁ జనుట రెంటికి సదృశంబు సూవె
ప్రకృతిగుణంబు లై పరఁగెడుమహదహం కారాదికంబులఁ గలసినపుడు

ఆ. క్షర మనంగ వచ్చుఁబురుషునిబ్రకృతిఁదా,ననితలంచుఁగానయదియుఁబురుషుఁ
బొంద గుణవికారములు లేమి నిర్గుణ, మక్షరం బనంగ నగును దాని. 47

వ. ఎప్పుడు పురుషుండు ప్రబుద్ధుం డయ్యె నప్పు డతండు. 48

ఆ. ఇంతకాలమేని యెఱుఁగక సంగాభి,భూత యగుచు నప్రబోధకలిత
యైనయట్టిప్రకృతి యే నంటి నిస్సంగ, బోధమహిమ గానఁ బోలదయ్యె. 49

క. ప్రకృతికి నాకును నుదకము, నకు మత్స్యంబునకుఁబోలె నైసర్గిక మై
ప్రకటం బైనది వేర్వా, టకట యహంకారవశత నది యే నంటిన్. 50

క. ప్రకృతి గుణంబులఁ గొని బహు,వికృతపురూపముల నట్లు వెట్టిగొలిపె నే
నకలంకుండ నరూపుఁడఁ, బ్రకృతి దొఱఁగి నిలిచెదను నిరంజనమహిమన్. 51

తే. ప్రకృతి నేనెనె యీయపరాధ మరయ
నాయదియ కాక వేఱొకండే యసంగ
కలితుఁ డగునేను దానితోఁ గలయనేల
కలిగె బహురూపములు దానఁ గాదె నాకు. 52

క. మమతం గాదే బహుజ, న్మము లయ్యెడు దీని విడిచి నానాయోని
భ్రమణంబుం బాసెద న, త్యమలుఁడ నగునాకుఁ బ్రకృతి యాశ్రయ మేలా.

తే. ఎన్ని రూపులుగొనివచ్చియెట్లు పొడవు, సూపెనేనియు దాని నేఁజూడమమత
నా నహంకార మనఁ గల్గు వానిఁ జేర,నీక త్రోచినఁబ్రకృతి దానెట్లుదోఁచు.

క. నిశ్చేతనయును నెంతయు, దుశ్చేష్టయు నైనప్రకృతి దొఱఁగి సముద్య
న్నిశ్చయవృత్తి నిరామయ, నిశ్చలనిర్మలపదైకనిరతుఁడ నగుదున్. 55

వ. అని యిట్లు పరమసంబోధనంబునంజేసి క్షరం బగునవ్యక్తంబుదొఱంగినపంచ
వింశకుం డక్షరం బనం బరఁగు నక్షరంబునకుం బరం బైనదానిం బెక్కుం
డ్రెఱుంగరు సాంఖ్యసూక్ష్మత్వదర్శకులు గాంతురు క్షరాక్షరపరంబు లప్రబుద్ధ
బుధ్యమానబుద్ధంబు లనునిర్దేశంబులు గలిగి యుండుఁ బరతత్త్వనిర్దేశంబునం
బొల్చుషడ్వింశకంబు బుద్ధంబును విమలంబును నప్రమేయంబును సనాతనంబు
నునైపంచవింశంబును జతుర్వింశంబునుం గనుచు వెలుంగునని చెప్పివెండియు.

క. వినుఁ దృశ్యంబు నదృశ్యం, బును నగుజీవపరతత్త్వములు బ్రహ్మసమా
ఖ్యను నెగడుఁ బ్రకృతి కది లే, దనఘా యక్షరము తెఱఁగు నభవర్ణింతున్. 57

ఆ. ప్రకృతి దొఱఁగి తన్నుఁబరికించుజీవుండు,పరముగాంచు నపుడు ప్రకృతి సగుణ
తానిరూఢి యడఁగి తన్మయత్వమునొంది, జీవ కేవలత్వ సిద్ధి యొలయు. 58

క. వినుఁ కేవలుఁ డగుజీవుఁడు, దనుఁ బరమున్ గాఁగఁ జూచి తల్లీనత్వం
బున వెలుఁగు నది నిరామయ, మనంత మగుపదము సూవె యతులవివేకా.

క. ఈనెఱి పురుషునకుం గల, నానాత్వైకత్వములును నరనాయక శా
స్త్రానూనదృష్టిఁ గనుఁగొనఁ, గా నగుఁ దాత్పర్యశుద్ధికలితాత్మునకున్. 60

క. అనఘా మోక్షము తెఱఁగిది, విను మోక్షణ మిట్లు పంచవింశకునకుఁగాఁ
గనినది యతండు ప్రకృతిం, దనుఁగాఁ గొని తద్గుణములఁ దగులుటవలనన్. 61

తే. తగులు వాసిషడ్వింశకత్వమునఁ గలయఁ,దనకు మును లేని కేవలత్వమునునిర్మ
లత్వశుచితాస్వతంత్రత్వసత్త్వపరత,లొందుఁదద్ధర్మసమువాయ మొలసియధిప. 63

వ. అని యిట్లు ప్రబోధించి. 63

క. శివమును బరమ బ్రహ్మము, నవికృతియు సనాతనంబు నగుపదమును భూ
ధవ యెఱిఁగించితి నిర్భయుఁ,డవు గ మ్మలవఱుపు మిది దృఢంబుగ నాత్మన్. 64

తే. దీని నెఱిఁగించునపుడు భక్తియును శమము
దమము సంశ్రయమును వేదతత్పరతయుఁ
గలుగఁ జూచి యెఱింగింపు కానివాని
కీకు మీవిద్య పాత్రదానైకనిరత. 65

ఆ. అఖిలరత్నపూర్ణ యగువసుంధర యెల్ల, నొసఁగి తేని నొసఁగు యోగ్యతాభి
యుక్తి లేనివాని కొసఁగకు. మీవిద్య, తగినపాత్రమైనఁ దడయ కిమ్ము. 66

క. అని చెప్ప నియతుఁ డై విని, జనకనృపాలుఁడు గృతార్థజన్ముం డయ్యెన్
మనుజేంద్రవర్య నీ కే, వినిపించితిఁ దదితిహాసవిధ మేర్పడఁగన్. 67

వ. అని పలికి భీష్ముండు పాండవాగ్రజున కి ట్లనియె. 68

క. ఇది బ్రహ్మ వసిష్ఠునకు, న్నదయుం డై చెప్పె నతఁడు నారదునకు సం
విదితంబు నేసె నమ్మని, మదాత్మకుం దేటపఱిచె మహనీయకృపన్. 69

క. ఏను వసిష్ఠవచనముల, కా నెఱిఁగించితి మనంబు కలఁక విడిచి యీ
జ్ఞానం బలవఱుపుము పర, మానందప్రదము కౌరవాన్వయముఖ్యా. 70

క. క్షరమును నక్షరమును ద, త్పరమును నెఱిఁగితి విశోకభయమోహుఁడ వై
కురువర యానిశ్శ్రేయస,కరప్రబోధంబు నూఁదు గాఢాదరతన్. 71

వ. అని చెప్పి వెండియు. 72

సీ. వేఁట వేడుక నడవికిఁ జని వసుమంతుఁ డనువాఁడు జనకుని తనయుఁ డొక్క-
చో భృగువంశతేజోవర్ధనుం డగు నొకమునీశ్వరుఁ జూచి యుచితవృత్తిఁ
జేరి వినమ్రుఁ డై చిత్తానువృత్తిమై నిహపరంబుల కెద్ది హితము సెప్ప
వే యన్నఁ గృప నతం డి ట్లను భూతహి[1]తాహితాచరణంబు లధిప సౌఖ్య

ఆ. దుఃఖముల నొనర్చు దుర్వారతృష్ణత, న్నిరసనంబు మేలు నరులు జుంటి
చవియకాని నెగులుఁ జఱిచయంబున నెక్కు-, తారు విఱుగఁబడుటఁ దలఁపలేరు.

క. ధర్మంబుఁ బరిజ్ఞానము, నిర్మలమతి నభ్యసించి నృప యనిశంబుఁ
థార్మికసంగతి గలిగినఁ, బేర్మి యుభయలోకము ల నభీష్టత్య వఁగన్. 7

వ. అని మఱియును. 7

---

1 తాచరణం బెక్కు- డధిప.

తే. బ్రాహ్మణప్రార్థితము లైనపనులుసేయు, మిమ్ము ధనముపాత్రములకు నిచ్చి వగవ
కుండు మక్రోధకామత్వమొలయఁజేయు,మతికి ధృతిసాలఁగల్గుము మనుజనాథ.
వ. ధృతిలేమిం గాదె మహాభిషాఖ్యం డగునృపముఖ్యుండు త్రివిష్టపంబుననుండి
విభ్రష్టుం డయ్యె ధృత్యాలంబనంబునంగదా యయాతి యాపద నిస్తరించె. 77
క. అనిన విని యాన్నృపతి య, మ్మునివచనము లూఁది కామమునకుం గ్రోధం
బునకుం దొలఁగించి తనదు, మనము ధృతికి ధర్మమునకు మరుగం జెసెన్. 78
వ. అని చెప్పినం బ్రియం బంది మందాకినీనందనుతో ధర్మనందనుండు ధర్మాధ
ర్మవియుక్తంబును సర్వసంశయవిముక్తంబును జన్మమృత్యురహితంబును నిత్యం
బును శుచియును శివంబును నవ్యయంబును బరంబును[1]ననాయాసంబును నగు
నట్టిదాని నెఱిఁగింపవే యని ప్రార్థించిన నతండు యాజ్ఞవల్క్యజనకసంవాదం
బితిహాసరూపంబునం బ్రవర్తిల్లు నది వినిన భవదభ్యర్థితంబైనయర్థంబు ప్రతిభా
సించు మఱియు వలయునవి నెఱుంగ నగుం జెప్పెదనని పలికి యతని కిట్లనియె.

యాజ్ఞవల్క్యజనకరాజసంవాదప్రకారము.

ఆ. వినుము సకలలోక విశ్రుతవిజ్ఞాన, ఘనుని యాజ్ఞవల్క్యఁ డనుమునీంద్ర
వినయ మొప్పఁ గాంచి వినతుఁ డై మిథిలేశుఁ, డైనజనకనృపతి యతనితోడ.
వ. ఇంద్రియంబులు నవ్యక్తంబును బ్రహ్మంబును బరంబును భూతసర్గప్రళయంబు
లును దత్కాలసంఖ్యలును దేటపఱచి భవదీయదయాళుత్వంబు నెఱపవే
యనిన నమ్మునివరుం డమ్మహీవరున కిట్లనియె. 81
సీ. అధిప సర్గముఁ బ్రళయంబు నవ్యక్తంబు దా నొనరించుఁ దత్కాలసంఖ్య
విను కల్పములు పదిదినమున కంతియ రజనికాలంబు సర్గంబు పగలు
సేయు రే ప్రళయంబు సెల్లించుఁ దొలుతన శేషభూతములకు జీవనముగ
నోషధికల్పన మొనరించుదానికై హైరణ్య మైనమహాండమున వి
తే. ధాతఁ బుట్టించు నతఁడు భూతముల నెల్ల
జనన మొందించు భూమ్యాదిసారభూత
గంధముఖ్యగుణోత్కర్షగ్రాహకములు
శ్రోత్రముఖములు దత్సృష్టి సూవె మనసు. 82
83
వ. అది యెట్టిదనిన.
క. వినుటకును గనుటకును సా,ధనము లయినచెవియుఁ గన్నుఁ దనదనయంతఁ
వినునుం గానను నేర్చునె, మనఃప్రభావమునఁ గాక మనుజాధీశా. 84
తే. ఇంద్రియము లెల్ల నట్టివ యెలసి యొండు,వలన మనసున్నఁదమతమవర్తనముల
నిగుడ నేరమి దెల్లంబు నృపవరేణ్య, యిట్టులగు టజ్ఞులకునైన నెఱుఁగవచ్చు.
తే. మనసుచేతివ యింద్రియమహిమ లెల్ల

---

1 నసామయంబును.

నుపరతం బైన మనసుతో నుడిగి మడఁగు
నింద్రియము లుపరమ మొందె నేని దాన
మనసు మగుడదు విషయతృష్ణన చరించు. 86

క. కావున నింద్రియచేష్టల, నేవనికిం బోవ నీమి యింతకు ముఖ్యం
బై వడిగొనుమనసు దిగువఁ,గా వలయును మగుడ దీనిఁ గనుఁగొను మనఘా.

వ. ప్రళయప్రకారంబు వినుము రాత్రి యగుటయు నవ్యక్తం బహంకృతి పురుషు బోధించిన నతండు పండ్రెండుమూర్తులు గైకొని రశ్మిజాలంబుల జరాయుజ ప్రభృతిసర్వభూతంబులను రూపుమాపినం గూర్మపృష్ఠంబునుంబోని పృథివిజల మయం బగుజలంబు లోకంబు లెల్లం దనమయంబకాఁ జేర్చి తన్నుం గాలా గ్నిమడియింపం గుదియుఁ బ్రజ్వలజ్వలాభీలం బగునయ్యనలం బనిలంబుచేతం జెడు నెందునుం దాన యై పరఁగునమ్మహాబలు నాకసంబు మ్రింగు నతివితతం బగు నవ్వియత్తత్త్వంబు మనంబు గ్రసియించు మనంబు నయ్యహంకారాధి ష్ఠితపురుషుండు గబళించు నయ్యహంకృతి నవ్యక్తంబు లోఁగొను నిట్లు రేయివోయిన నెప్పటివిధంబు ప్రవర్తిల్లు. 88

క. ప్రీతిగ నధ్యాత్మము నధి, భూతంబు నధిదైవతంబు భూవర సంప్ర
ద్యోతితములుగాఁ జెప్పెద, నా తెఱఁగు ప్రబోధకారి యగు నూహింపన్. 89

అధ్యాత్మాధిభూతాధిదైవప్రకారము.

సీ. పాదపాయూపస్థపాణివాక్కులు విను మధ్యాత్మములు దత్కర్మానుయు క్తు
గంతవ్యమును నిసర్గంబు నానందంబుఁ గర్తవ్యవక్తవ్యక్తములు నయ్యె
నధిభూతములు వాని కధిదైవములు వరుసన విష్ణుమిత్రప్రజాపతులును
శక్రపావకులును జక్షువు జిహ్వయు ఘ్రాణంబుఁ ద్వక్కు శ్రోత్రంబుఁ జూవె
తే. యనఘ యధ్యాత్మములు రూపమును రసంబుఁ
జాలుపడ గంధసంస్పర్శశబ్దములును
దదధిభూతంబు లధిదైవతములు సూర్య.
జలమహీవాయుదిశ లంద్రు శాస్త్రవిదులు. 90

క. మన మధ్యాత్మము దానికి, ననఘా మంతవ్య మందు రధిభూతము చం
ద్రుని నధిదైవతముగ బుధ, జనములు సెప్పుదురు శ్రుతివచఃప్రతిపత్తిన్. 91

తే. బుద్ధి యధ్యాత్మ మనఁ జనుభూపవర్య, దాని కధిభూత మంద్రు బోద్ధవ్యమైన
దానిఁ బొల్చుతదీయాధిదైవతంబు, వినుము క్షేత్రజ్ఞుఁ డని చెప్పువేదచయము.

క. ఆరయ నధ్యాత్మ మహం, కారం బధిభూతనామకం బభిమానం
బారూఢయశఃపరమో, దారా 1రుద్రుఁ డధిదైవతం బన నెగడున్. 93

తే. ధరణివల్లభ చిత్త మధ్యాత్మమనఁగఁ, బరఁగుఁ జేతయితవ్యంబు భావితాత్ము

1 'బుద్ధియధిదైవతం' బని మూలము.

లైనమహానీయులధిభూతమండ్రు బ్రహ్మ, మంచితాధిదైవతమను నాగమములు.

వ. అని చెప్పి ప్రకృతిపురుషప్రకారంబులు వినుట మనోనిర్వికారత్వకారణం బగు ననుపలుకు వలికి యి ట్లనియె. 95

క. ప్రకృతి దనయిచ్చఁ గ్రీడా, ర్థకముగ సత్త్వాదిగుణవితానము నానా
వికృతులఁ బొందింప నసం, ఖ్యకవిధమై పరఁగు చుండునది మనుజేంద్రా. 96

క. దీపమున ననేకము లగు, దీపములు పరంపరానుదీప్తాకృతు లై
వ్యాపించుచందమున గుణ, రూపంబులఁబరఫు బ్రకృతి రోషవిదూరా. 97

సీ. సత్త్వగుణంబులు సంతోష మానంద మారోగ్య మక్రోధ మార్జవంబు
శుద్ధి ప్రకాశత సుస్థిరత్వ మహింస నిర్మలశ్రద్ధ వినీతి లజ్జ
సత్యంబు శౌచంబు సమత యాచారం బకార్పణ్యమై శున్యకామవృత్తి
విను రజోగుణములు,విగ్రహదర్పాభిమానకామక్రోధమత్సరములు

ఆ. కరుణ లేమి భోగకాంక్ష యహంకార, ముమ్మలిక తమోగుణమ్ము లప్ర
కాశ మోహబహుతరాశనవాదప్ర, మాద [1]మార్ఖ్యమరణఖేదనములు. 98

క. ప్రకృతికిని గుణములం గొని, యకలంకుం డైనయంతరాత్ముని వేవే
ల్వికృతులఁ బొందించుట వా, యక కలుగుం దత్స్వభావ మది యరయంగన్.

క. పురుషుఁడు చైతన్యాత్ముఁడు, నరనాయక ప్రకృతి చేతనారహిత జగ [గన్.
ద్ధురఁ బురుషునివెలుఁగునదా, ధరియించుం బురుషుఁ డిగుచుఁ దనమెయిఁ దిరు

ఉ. సత్త్వరజస్తమోగుణవశస్థితిఁ గేవలపుణ్యమిశ్రకా
రిత్త్వవిరుద్ధకర్మములఁ బ్రేరిత మై కను మూర్ధ్వలోకసే
వి త్త్వము మానుషత్త్వపదవీకలనంబును రౌరవంబు నా
తత్త్వము దన్నె నుంగమి ప్రథాననుచేఁతల నావహిల్లినన్. 101

క. తను నెఱిఁగిన నవ్యక్తము, [2]చనవునఁ బోఁ డాత్ముఁ డజరశాశ్వతవిగతాం
జనవిమలాచ్యుతపదమున్, గని యక్షరుఁ డగు నిజప్రకాశస్థిరతన్. 102

వ. అనిన విని జనకపతి యమ్మునిపతితో ననాదినిధనంబులునమూర్తంబులు నచలం బులు నగ్రాహ్యంబులు నగుపురుషప్రకృతితత్త్వంబులయం దొక్కటి సచేతనం బై యుండఁ దక్కినయది చేతనారహితం బగుటకుం గతం బేమి యెఱింగింపవే యనుటయు నతం డతని కిట్లనియె. 103

క. సగుణం బగుణంబగునే, యగుణము సగుణ మగు నెట్లు లవ్యక్తము ని
త్యగుణసమవేత మై జడ,త గలిగి యుండంగఁ బురుషధర్మము గలదే. 104

క. పురుషునికలరూ పెఱిఁగెడు, పరిబోధము లేక యుండుఁ బ్రకృతికిఁ బ్రకృతిం
బురుషుఁ డెఱుంగును దనకుం, బరంబు లేదనియుఁ గను శుభస్థిరదృష్టిన్. 105

క. కావునఁ బ్రకృతి యచేతన, భూవల్లభ చేతనుండు పురుషుఁడు సమ్య

---

1 మాంద్య 2 చనవులఁ.

గ్భావన యలవడినమునీం, ద్రావలి యిమ్మెయి సునిశ్చయంబుగఁ బలుకున్. 106
107
వ. అని వెండియు.
ఆ. తాను బ్రకృతిఁ బ్రకృతి దనయందు నిల్చుని, ల్చిననుదాన వికృతిఁజెంద కుండుఁ
బురుషుఁ డుభకమత్స్యముల యుదుంబరమశ, కములసంగమంబుకరణి గలుగ.
ఆ. జలముఁ గదిసి యుండ జలముచే నార్ద్రింబు, గాక యుండునట్టి కమలదళము
భంగి నంతరాత్మ ప్రకృతిఁ బొందియును ద, ద్వికృతిఁ బొంద కుండు వీతదోష.
110
వ. ఇది సాంఖ్యానుభవంబు యోగంబు తెఱుం గెఱిఁగించెద.
క. వినుఁ సాంఖ్యసమజ్ఞానం, బును యోగసనూనబలము భూవర లే వెం
దును నవి రెండును వేఱుగఁ, గను బాలిశుఁ డొక్క తెరువకా 1నేఁ గందున్.
క. జననాథ మనోధారణ, యును బ్రాణాయామవిధియు నుపయోగ్యము లై
చను నిర్గుణమును సగుణం, బును నఁగా రెండుతంత్రములు యోగమునన్.
క. ప్రాణాయామము గ్రమమునఁ, బ్రాణోత్పీడనము గానిభంగి నడుపుచుఁ
ఘ్రాణాగ్రస్థితి విషయ, శ్రేణి దొఱఁగి యుండి యోగసిద్ధతఁ బడయున్. 113
114
వ. ఎట్లంటేని.
తే. కరము నియతుఁడై కొంతేసికాలముల శ, రీరధర్మావిరోధిగా నేయుఁ బగలుఁ
బ్రాణసంయమనము నడపంగ వలయు, దాన చిత్తంబుఁ దనువు శుద్ధతవహించు.
వ. అది 2సిద్ధత్వసంపదకు మూలం బిది సగుణతంత్రంబు తెఱంగు నిర్గుణతంత్రప్ర
116
కారం బెఱిఁగించెద.
తే. ఇంద్రియంబులుమనమునందివురఁజేసి, మనసుఁదిగిచి యహంకారముననడంచి
బుద్ధిలోన నహంకృతిఁ బుచ్చి బుద్ధి, ప్రకృతిఁ గలపదధ్యానతత్పరతగలుగు. 117
క. ధ్యానైకతత్పరాత్ముఁడు, గానఁ బడయు నజరు నిర్వికల్పు విమలు ని
ధ్యానందసత్యశుద్ధ, జ్ఞానమయుం బరము నచలు శాశ్వతుని శివున్. 118
చ. ఉదితసమగ్రబోధుఁ డగుయోగికి నిశ్చలదీపరూపసం
పద సుఖసుప్తుభంగి ఘనపంక్తులు లేనివియత్తలంబు నొ
ప్పిద మొదవుం దరంగముల పెల్లునఁ దాఁ జలితంబు గానివా
రిధిశ నతం డకంపుఁ డగు ధీపరివృత్తులు గల్గె నేనియున్. 119
క. భేరీశంఖాదికనా, నారవములు వొడమెనేని నాతఁడు దానం
గారింపఁబడఁడు వీతవి, కారస్థితిఁ బొలిచి యుండు గగనముభంగిన్. 120
క. తేనియకుండఁ గొనుచు సో, పానము లేమఱుట లేక ప్రాఁకినక్రియ నా
త్మానందరసం బొకకణ, మైనఁ జిలుక నీక తుదికి నాతం డెక్కున్. 121
క. అనఘ యిది యోగపథ మిం, దనలసుఁ డై చనఁగఁ జాలునతఁడు కృతార్థుం
డనితరసులభపదప్రా, ప్తినిరూఢుఁ డనామయుం డభిష్టుతుఁ డెందున్. 122

---

1 నే మందున్. 2 శుద్ధత్వ.

వ. అని యుపదేశించి వెండియు. 123

సీ. నరనాథ యుత్క్రమణప్రదేశంబులు పాద జంఘూ జాను పాయు గుహ్య
ములు నూరు పార్శ్వనాభులు బాహువక్షో గళానన శ్రోత్రనాసాంబకములు
భూ్రఫాల మస్తకంబులు నోలి విష్ణుండు వసుసాధ్య మిత్రులు వసుధయును బ్ర
జాపతి మరు దిందు సంక్రందనస్థాణులును నరుం డనుమహాముని యు విశ్వ
తే. దేవదిగ్గంధవహులును బావకుండు, నశ్వి పితృ శతానందులు నందు వెలుఁగు
చుండ్రుహ్యాన్మ యాపవనక్రమోత్క్రమముల,నొందునద్దివతంబుల యోగివరుఁడు.

యాజ్ఞవల్క్యుఁడు జనకునితో మరణసూచకంబులఁ జెప్పుట.

వ. అని చెప్పి మఱియు నిట్లను నరిష్టంబులతెఱుం గెఱుంగవలయుం గావున నెఱిం
గించెద నాకర్ణింపుము. 125

సీ. ధ్రువమండలమున నరుంధతిఁ గనుశక్తి గంటికిఁ గలుగంగఁ గానకున్న
ముక్కనవలపటఁ జెక్కవాసినయట్లు దోఁచినఁ బూర్ణచంద్రుండు మలినుఁ
డై కాన వచ్చిన నాయువు సంవత్సరంబునఁ గడచను రాజముఖ్య
కాంతి దొల్లిటియట్లు గాక యంతకు నెక్కుడైనను గడుఁ జెడ్డ నట్లు ప్రజ్ఞ
తే. క్రొత్తగాఁ బెద్దయైనను గొంచమైన, నాఱునెలల మరణదశయగుట గలుగు
నిందుమండలమున రవియందు నడుమఁ,దెఱపిగాంచినఁ దెగునేడుదివసములకు.

క. విను గుడిలో నున్నసమయ,మున సురభిద్రవ్యములను బొల వల్చుట గ
ల్గిన నాఱుదివసములఁ గ,ల్గును మృత్యుసమాగమంబు గుణరత్ననిధీ. 127

తే. ముక్కువ్రాలుట కర్ణముల్ క్రొగ్గఁబడుట
రదనవైవర్ణ్య మక్షివిరాగభావ
మంగ మతికృష్ణ మగు టుల్ల మడరఁ జెడుట
సూచకములు సద్యోమృత్యుగోచరతకు. 128

తే. కారణము లేక దాపలికనుద్రవించు, నెత్తిచక్కటి ధూమంబు నెగయు నపుడ
మరణదశయావహిల్లెడుమానవునకు,జనకనృప యివి బ్రహ్మసెప్పిననిధములు.129

క. విను యోగివరుఁ డరిష్టము, కనుఁగొని యనిశమును యోగగతియుతసాంఖ్యం
బనపాయత నడపుచు నా,త్మునిఁ బరమున్ జేర్చి కాలమున్ గబళించున్. 130

వ. ఇవ్విధమున నతండు. 131

ఆ. కాలకబళనైకశీలుఁడై మృత్యువు, గెలిచి శాశ్వతము నచలము శివము
నచ్యుతము ననామయము నమృతము నవ్య,యంబు నగుపదంబునందు నిలుచు.

వ. అని పలికి యాజ్ఞవల్క్యమునీశ్వరుండు జనకజనేశ్వరుతోఁ బరంబు దేటపఱుపు
మని నీ వడిగి తాప్రశ్నంబు సూక్ష్మం బుత్తరం బవహితుండ వయి విను మని
యి ట్లనియె. 133

సీ. మహానీయతపమున మార్తాండు నాకుఁ బ్రసన్నుఁగాఁ జేసితి సదయదృష్టి
నను జూచి యద్దేవుఁ డనఘు వరంబునీ కిచ్చెద నీకోర్కి యెద్ది సెప్పు
మనవుడుఁ బ్రణతుండ నై యజుస్సంప్రాప్తి గోరెద ననిన నవ్వారిజాప్తుఁ
డట్లేని వాగ్దేవి నావహించెద వివృతంబుగాఁ జేయు మాస్యంబు విప్ర
తే. యనియె నవ్వచనము విని యాననమ్ము
సంతసమున విచ్చితి సరస్వతియు నాదు
తనువుఁ జొచ్చెఁ బదంపడి దాహ మొంది
తన్ను నెఱుఁగక వెగ డొందు నన్ను నినుఁడు. 134

క. కనుఁగొని యించుక సేపునఁ, దనువడు నని పలికెఁ బిదపఁ దనువడుటయునుం
[1]బనుపడియె నప్పుడద్దే,వునినదనాబ్జమున నాచెవుల కింపారన్. 135

క. భూసురవర వేదము ప్రతి, భాసిల్లుచు సంతతప్రపత్తి గలుగు సు
ల్లాసంబు బుద్ధి నొందు స,మాసన్నంబు లగు సాంఖ్యమతయోగంబుల్. 136

ఆ. యోగసాంఖ్యసిద్ధి నొందు నిష్టావాప్తి, ననుము సమ్మదమున ననుమృదూక్తి
లుద్భవించె మోద ముత్కటమయ్యె నా, కమృతవృష్టిఁ దోఁగినట్టులైతి. 137

వ. తదనంతరంబ యద్దేవుం డస్తాచలంబువలని కరిగె నేనుఁ బరమానందకందళిత
మనస్కుండ నగుచు మందిరంబున కేతెంచి సరస్వతిం దలంచు చున్నంత. 138

క. వినుము వినుతస్వరవ్యం,జనభూషిత యగ్రభాగసంస్ఫురదోంకా
రనితాంతహృద్యమధుగ,ర్భ నిజాకృతి విశదముగ సరస్వతి దోఁచెన్. 139

విశ్వావసునకు యాజ్ఞవల్క్యుఁ డుపదేశించినతత్త్వప్రకారము.

వ. తోఁచిన నత్యంతభక్తిం ప్రపత్తిసేసి సూర్యప్రసాదలబ్ధయుఁ బంచదశశాఖాస
మన్వితయు నిఖలోత్తరసంహితయు నగునయ్యజుర్వచోమూర్తిధరియించిశిష్య
లంబరిగ్రహించి వాచలనధ్యయనంబు సేయించుచు నివ్వాజ్మయబ్రహ్మంబునం
దు వేదితవ్యం బెయ్యదియో యని విచారింప విరోచనుమహానుభావంబునంజేసి
యోగసాంఖ్యదుఃపోపాయప్రకారంబు దోఁచెఁ బదంపడి తదుపేయంబగు వేద
వేద్యంబును నద్దేవునికరుణావిశేషంబునం బ్రతిభాసించెఁ గొండొకకాలంబునకు
విశ్వావసుండనుగంధర్వేశ్వరుండు నాకడకుంజను దెంచి తన్నెతెంగించి యేను
జేయుసతిథిపూజనం బత్యాదరంబునంగైకొని విశ్వావిశ్వంబులుమిత్రావరుణులు
జ్ఞానజ్ఞేయంబులుఁ దపోతపంబులు సూర్యాతిసూర్యులు విద్యావిద్యలువేద్య
వేద్యంబులుం జలాచలంబులు ననునవి వేదోదితంబులువానిం దేటపఱుపవేయ
నియడిగిన నవహితుండవై వినుమనిపలికి విశ్వంబు [2]భూతభవ్యభవత్కరంబగు
వ్యక్తం బవ్యక్తనామప్రకృతియ విశ్వంబు నిర్గుణుండగుపురుషుండుమిత్రావరుణు
లుపురుషప్రకృతులు జ్ఞానజ్ఞేయంబులుఁ తపోదపంబులు సూర్యాతిసూర్యులును

1 వినఁబడియె. 2 భూతభవ్యభయంకరం.

ప్రకృతిపురుషుల కా నెఱుంగుము విద్యావిద్యా వేద్యా వేద్యాచలచలంబు లను
శబ్దంబులు వరుసం బురుషునకుం ప్రకృతికిని వాచకంబు లని చెప్పి వెండియు
నిట్లంటిఁ. 140

ఆ. అజము లవ్రణంబు లక్షయంబు లతీంద్రి,యములు ప్రకృతిపురుషులనఁగఁబరఁగు
రెండుతత్త్వములు నఖండరూపతఁ బొందిఁ, నపుడు ప్రకృతి పురుషునట్ల కాన. 142

వ. అని తెలిపి మఱియును.

క. వినుఁ వేదవేద్యము నెఱుఁ, గనియాతనివేదపాఠకలనంబు సుధీ
ధన వేదభారవహనం, బనఁ జను నింతియ నిరర్థకాయాసం బై. 143

ఆ. క్షరము నక్షరంబుఁ గానంగఁ బోలు వే,దార్థచింతనమున నమ్మిథునము
నందుఁ బూర్వ మురివి యపరంబు నేపట్టి, నిలువ వలయు నధికనిష్ఠ గలిగి. 144

తే. అక్షరం బగుపంచవింశాఖ్యతత్త్వ, తత్పరత నున్నఁ గేవలత్వము ఘటిల్లు
వినుము కేవలత్వమున షడ్వింశదర్శ,నంబుపురుషున కొదవి తన్మయతగలుగు.

క. పురుషుని నవ్యక్తము రెం,డురూపులుగఁ జూచు టొప్పెడు తెఱం గతఁడుం
బురుషోత్తముండు నరయఁగ, నిరుపురుగా రతఁడ యాతఁ డిది నిజము సుమీ.

క. పురుషోత్తమషడ్వింశక, పరమేశ్వరనామకములు పరఁగును వినుఁ మా
పరమునకు నదియ నిష్కళ, నిరంజనానందబోధనిత్యం బనఘా. 147

వ. అని చెప్పిన విశ్వావసుండు పంచవింశకతత్త్వంబునకుం బరంబు గలుగుటయు
నది రూపింప నేకం బగుటయు నారద జైగీషవ్య దేవల కపిల శుక సుమంతు
పైలాద్యు లైనపరమమునులగోష్ఠివిశేషంబుల విందు వినినను నిస్సంశయం
బగుబోధం బుదితంబు గామి ని న్నాశ్రయించితి నీవు సంయమిలోక సురలోక
బ్రహ్మలోక ప్రఖ్యాత ప్రజ్ఞానసంభావనీయుండవు మదీయసందేహాపనయంబు
నేయవే యనుటయు నాదరాయత్తచిత్తుండ నై. 148

క. మునిగోష్ఠివలనికొఱంతయె, వినుఁ భవదీయాంతరంగవృత్తి కలుష యై
నిను సంశయాత్మునింగా, నొనరించుచు నున్న యది సముజ్జ్వలతేజా. 149

వ. ప్రసన్నైకాగ్రచిత్తుండ వై యాకర్ణింపు మని యి ట్లంటి. 150

క. పురుషున కవ్యక్తపరి, స్ఫురణ శబలవృత్తి గలుగఁ బోయిన నతనిం
బురుషోత్తముఁ డనరు జనన, మరణాదివికారయుక్తి మూ టయి యజ్ఞుల్. 151

వ. అని వెండియు. 152

తే. ప్రకృతి పురుషునిఁ గానదు ప్రకృతిఁ గనుచు
మునికిఁ బురుషుండు పరమునిఁ గనుట లేక
యుండుఁ గనుఁ దద్ద్వయముఁ బరముండు పరమ
[1]వీక్షణము పురుషున కగువెరవు వినుము. 153

---

1 వేక్షణము.

క. స్నేహసహా వాసములు స,మ్మోహము దలకొలుపఁ గాలమున మునుఁగుచు గా
ఢాహం కారమమత్వము, లీహఁ బెనుపఁ బ్రకృతిఁ బురుషుఁ డే నను చుండున్.
క. అది లెస్సగ విడిచి ప్రకృతి, కుదకనిభాకలనమును ఋషోపమ దనకుం
బదిలుఁ డయి చూడ నేర్చిన, విదితం బగు దానితోడి వేఱ్ఱా టనఘా. 155
ఆ. ప్రకృతి దొఱఁగి తన్నుఁ బన్నుఁ గాఁ జూచువి,వేకదృఢతఁ బంచవింశకుండు
సంగరహిత మైనషడ్వింశపదము ని, స్సంశయముగఁ గాంచు వంశవర్య. 156
క. జననజరామృత్యుభయం,బున యోగసమేతసాంఖ్యముం దిరముగ నూఁ
దినయతులు నిర్మమత్వం,బునఁ బడయుదు 1రప్పదంబుపొం దచలముగన్. 157
వ. అపున రావృత్తిపదం బగునప్పదంబు సూవె పరం బని చెప్పి వెండియు. 158
క. నెట్టన చూడమి నయ్యెడు, నట్టిడి యొకచూపునం బరానందంబున్
గట్టిగఁ జేయఁగ వికృతులు, పుట్టక పురుషుండు తత్వ బోధాత్ముఁ డగున్ 159
క. పురుషో త్తముండుఁ బురుషుఁడు, నిరువు రగుట గలదు గలిగెనేనియుఁ బురుషుం
బురుషో త్తమునందుఁ గలవు, వెరపున నేకత్వమహిమ విజ్ఞాత మగున్. 160
క. ఇది విజ్ఞానముకృత్యము, తుది విజ్ఞానాత్ముఁడు నగు దుర్లభము ప్రశాం
తిదశాహీనాత్ముల క,ప్పద మది మోక్షంబు మనుత వాసినఁ గల్గున్. 161
వ. అని యుపదేశించిన విని విశ్వావసుండు ప్రమోదంబు నొంది పథ్యంబును
హితంబును దథ్యంబును నగు తెఱం గనుగ్రహించితి భవదీయప్రసాదంబునం
గలంక డేఱి నిర్మలుండ నయితి నని పలికి సభక్తికంబుగాఁ బ్రదక్షిణంబును
ప్రణామంబునుం జేసి నిజస్థానంబున కరిగె నని చెప్పి యాజ్ఞవల్క్యమునినా
థుండు జనకజననాథుతో వెండియు ని ట్లనియె. 162
క. మానవపతిసత్తమ యీ,జ్ఞానము బ్రహ్మాదిదివిజసంయమిమత మె
వ్వానికి మోక్షంబునకుం, దాన తెరువు తెరువు లొండ్లు దలఁపం గలవే. 163
ఆ. జ్ఞానమునన కాని జన్మజరామృత్యు, వుల జయించునట్టియలఘుమోక్ష
పదము గల్గ నేర దది కారణముగ సు,జ్ఞాన మెల్లభంగి సాధ్యతమము. 164
క. గురుఁ డెవ్వఁ డైన నగు ని, వ్వేర వుపదేశించువాఁడ వేల్పుగ శ్రద్ధా
పరమతి గావలయు జనన,మరణంబులు శ్రద్ధ లేనిమనుజునిఁ బొదువున్. 165
క. వినుమజ్ఞానంబునఁ గ,ర్మనిరూఢత గలుగు దాన మలఁగవు జననం
బును మరణము సమ్యగ్జ్ఞా,ననిత్యఁ డగువాఁడు మోక్షణముఁ జూల్కఁగనున్.
క. ఈవెర వూదుము నృప నను, నీ వడిగినయంతయును వినిశ్చయకృతి సం
భావితముగాఁగఁ జెప్పితిఁ, బో విడువుము శోకమోహమును నిలుపు ధృతిన్.
క. అని చెప్పిన ముదితుం డై, జనకుఁడు శోకాదిభావసంగరవిహతం
బును బ్రహ్మథ్యానపరం,బును నగుచిత్తంబుతోడ ముదితుం డగుచున్. 168

1 రప్పరంబు.

వ. ఉండెం బాండవాగ్రజా యీయాజ్ఞవల్క్యమునివరు వాక్యప్రపంబునన యే నిమ్మహనీయజ్ఞానంబు నీ కుపదేశించితి నని చెప్పి భీష్ముఁ డతనితో నీ విందుల తాత్పర్యంబు గలిగి యీరాగర్హితంబు లగుశోకమోహాదిప్రాకృతభావంబులం దొఱంగి సుఖి వగు మనిన విని యక్కొంతేయాగ్రజుండు సంతుష్టాంతరంగుం డై యగ్గాంగేయునకుం బ్రణమిల్లి గృహస్థధర్మంబు పరిత్యజింపక మోక్షంబు వడయుట గలుగ నోపునే మదీయచిత్తంబు సంశయాయత్తం బగుచుండు నిక్రియుష్యంబు వాపవే యని యభ్యర్థించిన నతండు జనకసులభాసంవాదం బను నితిహాసంబు గలుగు దాన నేతత్సంశయంబు వాయు దానిం జెప్పెద వినుమని పలికి యతని కిట్లనియె. 169

భీష్ముఁడు ధర్మరాజునకు జనకసులభాసంవాదంబు సెప్పుట.

క. సులభాభిధాన యగునొక, లలన విమలయోగధర్మలంపటు జనకుం
గెలన విని యతనిబోధము, కొలఁది పరీక్షింపఁ దనకుఁ గోర్కి వొడమినన్.

వ. నియమాచరణకృశం బగుశరీరంబు యోగప్రభావంబున డాఁచి సుందరసుకుమారం బగునాకారంబు వహించి జనకుం గాంచి భిక్షావృత్తిత్వసూచకంబు లగువచనంబు లుపన్యసించిన నతం డాసనపాద్యార్చనంబు లాచరించి మహనీయం బగుభోజనం బొనర్చిన సంతృప్తిం బొంది యవ్విదేహపతికి నాసన్నం బగుసుచిరాసనంబున నాసీన యై యుండి యాతండు ముకుం [1]డగుగామి గనికొను తలంపున నిజానుభావంబున నతనిచిత్తంబు ప్రవేశించి మూరవికారంబు భావించి. 171

క. తనలోచనదీప్తుల న, మ్మనుజపతిమొగంబునందు మల్లడిగొనఁ జే
సిన నమ్మహాత్ముఁ డప్పు,డ్మనయనతలఁ పెఱిఁగి జనితమందస్మితుఁ డై. 172

ఆ. ఎచటనుండి యెచటి కేఁగెద వెవ్వారి, దాన వేమివెంటఁ దగిలి నడతు
సుదతి నాకుఁ జెప్పు మది యట్లు లుండె నా, మాట లీవు వినుసమాదరమున.

సీ. పంచశిఖుం డనుపరమమునీశ్వరుశిష్యుండ నతనిచే శిక్షితంబు
గమలాక్షి సాంఖ్యయోగక్షితిపాలనంబులఁ ద్రివిధం బగుమోక్షధర్మ
మట్లు గావున సంశయము లేక ముక్తకామస్థితి నమ్మూఁడు మార్గములను
నడచి పరంబున కెడపడ కుండుదు ముక్తి వైరాగ్యైకమూల సూవె

తే. వినుము విరక్తి దృఢజ్ఞానజనిత గాన, దీపితజ్ఞానమున విరక్తియు ధరింపఁ
బడిన బుద్ధి నిర్ద్వంద్వతఁ బరఁగు నింటి, యంద నిల్చి నిస్సంగుఁడ నై చరింతు.

క. వనితా చందనమునఁ బూ,సినఁ గత్తిని వ్రేసినను సుచిత్తత నా క
జ్జను లిరువురయందును సరి, కనకము లోష్టమును సమమకాఁ గనుఁగొందున్.

తే. జ్ఞానమును గర్మమును రెంటిసంగమంబు,నిష్ఠలుగమోక్షవిదులు వర్ణింతురాత్మ
శాస్త్రములుగని మద్గురుశాసనంబు, సుగమపథమువ్యతీయంబు సూవె యబల.

---

1 డగుటయుం గామియు.

ఆ. కీడు గని యొకండు గృహధర్మ ముడిగి స,మాశ్రయించునాశ్రమాంతరంబు
దాన సంగ ముడుగఁ గానేర దది యొల్ల, మియును వలపుగాన మానసయన.
క. దండముఁ గాషాయంబును, ముండితయుఁ గమండలువును మోక్ష మొసఁగ వె
ట్లుం డేని లింగములకు న,ఖండజ్ఞానప్రదత్వకలనము గలదే. 178
క. మగువా దుఃఖము శిథిలం, బగు నని లింగములు దాల్తు రమ్మెయిలే దె
[1]ట్లు గొడుగునందుం గావున, వగవఁగ మోక్షదముగాఁగవలయుఁ గొడుగున్.
ఆ. జ్ఞానమునన కాని మానిని లింగమా,త్రమున ముక్తి యగునె రాజ్యబంధ
రాగబంధనిఖలభోగబంధములఁ బ్ర,జ్ఞాసిఁ దునిమినాఁడ నది గతముగ. 180
వ. ఇట్లు ముక్తుండనై యున్న నాయెడ ముక్తత్వాముక్తత్వంబు లారయవేఁడివచ్చి
మచ్చిత్తంబున మెత్తన చొచ్చి తదియ ప్రయోజనం బట్లుం గాక. 181
తే. బ్రాహ్మణివి యోగినివి పరభార్య వబల, [2]భర్త ప్రోషితుఁ డేను నృపాలసుతుఁడ
విసుము గృహమేధి నాచారఘనుఁడ నిట్టి, నేను నీవు రమించుట నింద దేదె.
వ. స్వతంత్ర వై నీవు చేసినయీయవినయంబున నెయ్యది వాటిల్లిన నది నీయంద
నిలుచుం గాక యని పలికి వెండియు. 183
క. నావలనిరాగముననే, నీ వి ట్లైతి నను గెల్చునిపుణతకుం గా
కీవెడనూయల నిప్పుడుఁ, బోవిడువవు యోగశక్తిపాలుపుకలిమినే. 184
క. నిను డాఁచి కుటిలభావం,బున దుష్టచరిత్ర వైతి నుక్తులతెఱఁగే
వనిత యిది యే బయలుపఱి, చిన నైనను మానవలదె చెన్నఁటిచూపుల్. 185
క. అని తనవై రాగ్యంబును, ఘనబోధముమహిమయుం బ్రకాశింప మనం
బున సరకుగొనక యి ట్లన,వ్వనితఁ బలికి యన్న రేంద్రవర్యుఁడు మఱియున్. 186
క. తను వొప్పెడునది యీవన,మును నూతన మిట్టినీకుఁ బొలఁతీ యోగం
బున నింతయొరవ యొమ్మెయిఁ, బనుపడియెం జెపుమ దాఁపఁ బని లే దింకన్.
వ. అనుచు. 188
క. తను సరకుసేయ కి ట్లన, జ్జననాథుఁడు పలుక నవ్వచనములు దెలియ
విని సులభ చతురముగ ని, ట్లను నించుక గొంకు లేక యవ్విభుతోడన్. 189
క. శ్రోతకుఁ దనకుం బ్రియ మగు, నే తెరువున నట్టిమెయి సమీరిత మైనం
జూ తగువాక్యం బది నృప, సూతి వెఱపులకు బాలిశులచొ ప్పరయన్. 190
వ. భవదీయవాక్యవైదగ్ధ్యం బ ట్లుండె నీవు న న్నెవ్వరిదాన వెచ్చటనుండి
వచ్చి తని తొలుత నడిగి తవహితుండ వై వినుము చెప్పెద. 191

జనకునిప్రశ్నంబులకు సులభ ప్రత్యుత్తరంబు లిచ్చుట.

క. విను పాంసూదకములచా, డ్పున జతుకాష్ఠములభంగి భూతంబులకున్
మనుజేంద్ర కలుగుఁ బొం దా, పని నన్యోన్యసమధీనభావము గలదే. 192

---

1 ట్లుగఁ గోరఁ దగదుగావున, వగవను మోక్షదముగాఁగవలదేఁగోరన్. 2 భర్తపోషితవేను.

ఆ. ఒక్కమేనియంద యుర్వీశ పంచభూ,తములు దశమి తేంద్రియములు మనసు
బుద్ధియును బ్రధానమునుగలవివియొక్కఁ,డొక్కటియవియె యేలయొండు సెప్ప.
వ. నిక్కంబునకు నెవ్వరు నెవ్వరివారుం గామి దెలియవే యని పలికి వెండియు.
తే. సకలలోకములను సదశ్వంబుకరణి, ధావనము సేయుచుండుఁ బ్రధాన మింత
యెఱిఁగి జననాథ యెవ్వరినెచట నుండు,వారలను వారమమ్మాటవలను సెపుమ.
తే. నీవు నీయందు నిసుఁగను నెఱియయొరుల,యందుఁగానంగవలవ దేయధిపతన్ను
నొరుల నొక్కటిగాఁజూచుపురుషుఁడెచట,మీరలుండుదు రెవ్వరివారలనునె
తే. అరులు మిత్రు లుదాసీను లనుచు సంధి,విగ్రహాది షడ్గుణములవెరవు లొకరుఁ
డలవరించుచువిజయంబునాసపడుచు,నుండునెమి క్తి తెఱిఁగిటులున్నె యరయ.
ఉ. కావున నీవు ముక్తుఁడవు గా విటు గాకయు నిన్ను ముక్తుఁగా
భూవర చూచె దిక్కలఁకబుద్ధులు సెప్పి తగం దొలంగఁగాఁ
ద్రోవఁగ బాడి.[1]బంధులకు దుర్మతి పుట్టినయట్టిమర్త్య వా
రేవిధి నైన ముదు లిడి యెప్పటిబుద్ధి ఘటించుచాడ్పునన్. 198
వ. ఏ నెట్లు ముక్తుండఁ గానం జేని విను మింకనుం జెప్పెద. 199
సీ. వర్గత్రయంబునవలనను సప్తాంగములయందుఁ జిత్తంబు మెలఁగుచుండ
రాజులు మజ్జనభోజననిద్రావసరములు లోనుగా జనులు సేయు
విజ్ఞాపనము విని యాజ్ఞాపనం బొనరించుచు మంత్రులుఁ బ్రేమపాత్ర
తరుణులు నస్వతంత్రతఁ జేయ నర్థుల [2]కొసరితిండియు ధనగుప్తిమోఁది
తే. భరముఁ దమలో విరోధులై పట్టి మనసుఁ
జిక్కువఱుపంగఁ బెక్కండ్రు సిరికి నడువఁ
బరిహరించుచు బహుదుఃఖపరులు నల్ప
సౌఖ్యులును నగు చునికి రాజ్యంబు తెఱఁగు. 200
వ. వాకలు ముక్తులు గామి దెల్లం బది యట్లుండె నీకు విశేషించియు. 201
చ. సదయమనీషఁ బంచశిఖసంయమి మోక్షము దెల్పె నంటి నీ
హృదయము నాదుమొచ్చుటకు నెంతయు రోసితి ముక్తచందమే
యిది నిరపేక్షుఁడైనవిను మెయ్యది యెట్లయినం బ్రశాంతిసం
పద నొకయింతయుం గలఁగఁ బాఱక యుండఁడె నిర్వికారుఁడై. 202
క. విను శూన్యస్థానంబున, మునికి యతికిఁ గృత్య మగుట మునీశ్వర ము
క్తునిమానసంబు శూన్యం, బని మొచ్చితిముక్తి లేమి నది దప్పయ్యెన్. 203
వ అట్లుంగాక. 204
ఆ. కాలుఁ జేయు మొదలుగాఁ గలనాయంగ, కములలోన నిన్నుఁ గలయమొకటి
యేని రిత్త యిప్పు డేటికిఁ గటకటం, బడుచు నిట్లు దూరఁ బలికి తధిప. 205

---

1 బంధు లొకదుర్గతి...దా, కేవిధి. 2 కొసఁగి తిండియు; కొసి తిండియు.

వ. అని యమాత్యులదిక్కు సూచి. 206

ఆ. వీర యెద్దవారు వీరలు విన నిట్టి, తులువమాట లాడ దొరకుఁ దగునె
యెదిరిఁ దూలపుచ్చుఁ మంచివెరవు గాం,భీర్యహాని దలఁచు పెంపు లేదె. 207

క. వనితలపురుషులయెడఁ బు,ట్టినయది వెల్లి విరినేఁత డిమ్మరితన మె
ట్టినికృష్టుం డైన ను ని,ప్పనికిఁ జొరఁడు దగునె యిది నృపాలసుతునకున్. 208

చ. బిసరుహపత్త్రలగ్నజలబిందువుచాడ్పున సంగవర్జితో
ల్లసనమునఁ వసించితి నిలావర నీమది నిట్టిదానిఁగాఁ
బొసఁగ నెఱుంగనైతి ను బొంకగు టేర్పడిగొఱ విము క్తిచొ
ప్పు సదయవృత్తి నీకు మునిపుంగవుచెప్పుట మాట లేటికిన్. 209

క. నీవు గృహధర్మపరతయుఁ, బోవిడిచితి నీకు మోక్షమును విదితముగా
దేవలనికిఁ గా కిట్లు ధ,రావర మిథ్యాప్రబోధరతుఁ డై తరయన్. 210

క. ముక్తులు ముక్తులఁ గలయుట, యుక్తమయదినభమునభమునొందుతెఱఁగు నీ
ముక్తత బొంకని దీనిని, సక్తతగా నీవు గనుట సాలదె తెలుపన్. 211

వ. మనము ముక్తులము గాకున్నను మనకు సాంగత్యంబు గలుగుట నింద్యంబు
గా దెట్లంటేని. 212

సీ. నిఖిలజనశ్రోత్రసుఖకరం బగుచరిత్రమునఁ బెం పారెడుప్రథనృపతి
కులమునఁ బుట్టితి సులభ నాపేరు మత్పూర్వులు శతశృంగమునను ద్రోణ
మునను శక్రద్వారమున మహాధ్వరములు నేసిరి విను పాకశాసనుండు
దమపాలి కేతేరఁ దద్గోష్ఠిఁ బరమార్థచింత నేయుదురు భూకాంత యేను

తే. నాకు నెన యైనపురుషుండు లేకయునికి, మోక్షధర్మప్రవర్తనమునఁ జరింతుఁ
గాన నీచూచువర్ణసాంకర్యమస్మ,దీయసాంగత్యమున లేమి దెల్ల మరయ. 213

క. నను డాఁప నేల దానం,గనియెడునది గలదె ముక్తి గలదో లేదో
జనకున కరసెదఁ గాకని, చనుదెంచితిఁ దప్పె యది విచారింపంగన్. 214

క. అని యిట్లు వలుకుపలుకులు, విని పలుకక యున్న జనకవిభునాననముం
గనుఁగొని సులభ నగుచు ని,ట్లనియె నతనితోడఁ గౌరవాన్వయముఖ్యా. 215

తే. అగ్ని వెచ్చనొ చల్లనో యని మనమునఁ,గరముసందియ మందుటగాదె నిన్ను
నధిప ముక్తుండవో కావొ యనితలంచు,టది మదీయబాలిశభావమని తలంపు.

చ. జనవర నీసుభాషల నసత్య మొకండును లేదు నీవు స
స్మనిగణకీర్తనీయుఁడవు మోక్షము నీ కఱచేతిలోనిదై
యునికి దృఢంబుగాఁ గనియు నొండొకచందము మాటలాడితిన్
నిను [1]నగుపింపఁగా వలసి నీదగుమన్నన శంక వాసినన్. 217

క. అవియెల్ల నసత్యంబుల, యవనీశ్వర యరయ వచ్చు టది యొక్కఁడు ని

---

1 అ.ప్ర. నగియింపఁగా.

క్కువ మాయపరాధము భవ, దవిరళసౌజన్యమగ్న మగుఁ గాక తగన్. 218

క. సులభానామము సంపృతి, పొలమొల్లక తిరుగుటయును భూలోకవరా
కలరూప నేఁటి కిచ్చట, నిలిచెద నీవు మునిసేవనీయుఁడ వగుటన్. 219

తే. అనినఁదానుమంత్రులునవ్విభుండు,సులభఁగొనియాడెనాఁడెల్లనలఘుగోష్ఠిఁ
బ్రియము రెట్టింపనయ్యోగినియునుదారు, నెమ్మినొక్కఁడైయుండిరినృపవరేణ్య.

వ. మఱునాఁ డజ్జనపతి యనుమతినేయ నమ్మహాభావ .నిజేచ్ఛం జనియె ననిచెప్పిన నప్పారవోత్తముండు ప్రమోదాయత్తస్వాంతుం డయి శాంతనవునితో శుకుని కెవ్విధంబున వైరాగ్యంబు సొప్పడియెం జెప్పవే యనుటయు నతండా ధర్మసుతున కిట్లనియె. 221

వేదవ్యాసుఁడు శుకున కుపదేశించిన వైరాగ్యప్రకారము.

సీ. ప్రాకృతజనులవర్తనములవెంటఁ జిత్తమున జరామరణములకలిమి
దలఁపక యేమఱి మెలఁగెడుశుకుఁ జూచి విపులధర్మజ్ఞాననిపుణధిషణుఁ
డైనవేదవ్యాసుఁ డాతని కిట్లను మనసు నింద్రియములు మర్దితములు
గాఁ జేయు ముత్పథగాములు గా నీకు మక్రోధసత్యశమార్జవములుఁ

తే. దపము దమము నహింసయు ధర్మమునకు
నాకృతులు వీనిఁ బాలింపు మాఁకలియును
నీరువట్టును దగియెడునెఱి నడంచి
దేవతాతిథిశేషోపజీవి వగుము. 222

క. నురువున నొనరించినపం, జరంబులో నున్నపులుఁగుచాడ్పున మేనం
బురుషవర జీవ ముండుట, పరికింపక యేమఱంగఁ బాడియె నీకున్. 223

తే. ఎన్నికొనుచుండఁ జనుచుండనేండ్లు లివ్వి,ధనున నాయువుదోడ్తోడఁదఱిఁగి జీవ
హాని వాటిల్లఁగాఁ బుత్రయనవధాన, నిద్రమోహితుఁడై యునిఁకనీకుఁదగునె.

క. విను మాంసశోణితవివ,ర్ధన మగునైహికమునందుఁ దత్పరులు పరం
బని యొకటి కలిమి దలఁపరు, గొనరు బుధులమాట నాస్తికులు వినయనిధీ.225

తే. బుద్ధిమంతుల తెరవునఁ బోక యుత్ప
థప్రవర్తులనడచుపథంబునందుఁ
జనుట విను మప్పటికిఁ జూడఁ దనకుఁ జాల
నించి యుండు నాపద యొనరించుఁ బిదప. 226

చ. తనతనధర్మముఁ నడపి దానన సంతస మంది శాంతభా
[1]వనరతి నుండువారిఁ గని వారలచెప్పెడుధర్మవృత్తి ని
చ్చెనయుఁగ నూఁది సత్పదముఁ జెందుట కెక్కువ పొత్తినూలి [2]ప్రు
వ్వినెనయుఁ గాకు బంధకుఁ డవుం దన కజ్ఞుఁడు దాన [3]యమ్మెయిన్. 227

1 వనరతి. 2 పు, ర్వున కెన గాకు. 3 యెమ్మెయిన్.

తే. అస్థిరేం ద్రియసలిలమయంబుఁ గామ, రోషదారుణగ్రాహ ప్రదూషితంబు
నై నసంసారసాగర మతులధైర్య, పోతపాత్రిక ని స్తరింపుము కుమార. 228
క. కామాదిత్పృష్ఠుఁడై నరుఁ, డేమఱి యుండంగ గొఱియ నెత్తెడుపులియు
ద్దామత మృత్యువు గొని చను, నామూఢునియట్లు గాకు మతులవివేకా. 229
తే. బ్రాహ్మణత్వంబు గడు దుర్లభంబు దాని, నెట్ట కేలకుఁ గని1కడ యెయ్దుఁ జేయ
వలదె తపము దమంబు నిశ్చలవివేక, సంపదయునూఁది నరుఁడుదుస్సంగముడిగి.
క. విను విప్రశరీరము సుఖ,మునకే బహునియమదుఃఖముల నిహమునఁ జెం
దను నిత్యసౌఖ్యముం బర,మునఁ బొందను బుట్టుఁ గాక బోధప్రవణా. 231
క. బలితపుటురి గ్రామంబున, నిలుచుట యారజ్జు ద్రెవ్వ నీలిగి సుమతుల్
వెలుడి చని సుఖు లగుదు ర,వ్వల నెఱుఁగరు పడుదు రంద వత్స దురాత్ముల్.
తే. తాను దెగునేని బాంధవదారపుత్ర, మిత్ర్ర లనునజ్జనంబు లేమిటికి విగత
చింతుఁడై గుహసొచ్చి 2యశ్రాంతబుద్ధిఁ, దడవికానంగవలవదె తన్నుఁ దాన
తే. జరయు మరణంబుమర్త్యనిజన్మమాది, గాఁగఁ వెనువెంటఁదగులు3నగ్గంబువేచి
యెల్లి సేసెద ననక మే లిపుడ చేయు,తనయ వార్చునె మృత్యువుజనులపనులు.
ఆ. ఆశ్మశానగమను లంతియ చుట్టంబు, లగ్నిఁ గలపి మరలు నఖిల మైన
జ్ఞాతిజనము దీనిఁ జర్చింప కందఱు, యందు మమతఁ బెనుచు నజ్ఞుఁ డనఘు. 235
క. లోకము గాలముచే ని, ట్లాకులపడు చునికి గాంచి యధికధృతిని ధ
ర్మైకాంతతానిరూఢిం, గైకొని త్రోవంగ వలదె కాలవికృతులన్. 236
క. మానుషము దుర్లభము సో,పానం బగు నది వినుక్షిపదము గనుటకుఁ
దానిఁ గని తొంటిచందము, రా నీక సముద్యమమునఁ బ్రాఁకఁగవలదే. 237
క. అనఘా తపోవనమునన, జననంబును మరణదశయు సంప్రాప్తము ల
య్యెనయేని వాఁడు ముక్తుఁడె, మనంబు బహుకామవికృతి మగ్నం బైనన్.
తే. భోగములు సంపరిత్యక్తములుగఁ జేసి, కేవలాంగుఁ డై నిర్మలభావయుక్తిఁ
దపము గృహమున 4నేనియుఁదత్పరతఁజ,రించి సంసారజలధిఁ దరించునరుఁడు.
క. విను దారపుత్రమిత్రులు, సనిరి కొడుక మున్ను చనినజన్మంబుల నీ
కును వారు వారలకు నీ,వును మఱుపుట్టువులఁ గొఱ యవుట గల్గెనొకో 240
ఆ. ఏన కలను నాకు నెవ్వరివానిఁ గా, నాత్మఁ దలఁతు నన్ను నట్టివాని
నెందుఁ గానఁ గాన యెవ్వరివాఁడను, గా ననంగ వలదె మాననీయ. 241
క. దారాపేక్షం గష్ట, ప్రారంభముఁ బూని యిహమునందుఁ బరమునఁ
వారని సంక్లేశంబుల, గూరు నమఁడు దానిఁ జేయ గొనకొండ్రె బుధుల్. 242
చ. ధన మది యేల భోగమును దానము లే దగు నేని శత్రుమ
ర్దన మొనరింపఁ డేని బలదర్పము లేల సధర్మవృత్తికిఁ

---

1 కరఘేదఁజేయ. 2 నిశ్చింతబుద్ధి. 3 నంగంబు. 4 నేనిఁ దత్పరతనాచ.

గొనకొనఁ డేని విన్క మునికుంజర యేల జితేంద్రియుండు గాఁ
డనఁ జను నేని నాత్మవిధ మారయు [1]నాక్రమ మేల చెప్పుమా. 243

క. అని యి ట్లుపదేశించిన, విని శుకుఁడు విముక్తిమార్గవిదుఁ డై చనియెఁ
జనకుఁ దొఱఁగి నిశ్చలదీ,పనిభాత్ముం డగుచుఁ గురునృపాలవరేణ్యా. 244

క. అనిన విని దేవతటినీ,తనయునితోఁ బాండురాజతనయాగ్రజుఁ డి
ట్లనుఁ బ్రీతియు వినయను నా,ననమునఁ దళుకొత్త నరతనయవంశవరా. 245

భీష్ముఁడు ధర్మరాజునకు శుకునిజన్మప్రకారంబు సెప్పుట.

వ. కృష్ణద్వైపాయనపుత్రుం డనుమాత్రయకాని శుకునిజన్మంబు తెఱంగును నతని తల్లిని నతండు బాల్యంబున మహానుభావుండగుటకుం గతంబును నతండు సిద్ధి యొందినభంగియు నెఱుంగ నవి యెల్ల నెఱిఁగింపుము. 246

సీ. అనవద్యుఁ డతఁ డిట్టులను నాతనికిఁ గర్ణికారవనం బనఁ గలదు మేరు
తటమున నం దద్రితనయయుఁ దానును పశుపతి లీలమైఁ బ్రమథగణము
గొలువ నుండఁ దనూజుఁ గోరి వేదవ్యాససంయమి దత్పదేశమున యోగ
బల మార్జితముఁగఁ దపంబొనరించె యోగమునకు రాజసూయములు నశ్వ

ఆ. మేధములును నపరిమితములైనను సరి, గావు సూవె వినుము కారవేంద్ర
తత్తపోవిశిష్టతకు మెచ్చి శివుఁడు ప్ర,త్యక్షమై యభీష్ట మడుగుమనిన. 247

వ. అమ్మునీశ్వరుండు భక్తిసంభ్రమభరితుం డగుచు దండప్రణామంబు నేసి. 248

క. జలపవనాంబరవసుధా, నలసమవీర్యుఁ డగుపుత్రు నా కొసఁగంగా
వలయు ననుడు నిచ్చితి నని, పలికి చనియె నమ్మహాకృపామూర్తి నృపా. 249

వ. ఇట్లు లబ్ధవరుం డగుచు సత్యవతీసుతుం డగ్నికార్యపరుం డై యరణివుచ్చికొని మథింపం దొడంగిన ఘృతాచి యనునప్సరోవనిత లోచనగోచరం బగుటయుఁ దానునుంగామగోచరత్వంబు నొందిన నయ్యిందువదన యమ్మునితెఱంగెఱింగి వంచనం జిలుక యయియుండె నతండును ధైర్యం బవలంబించి యరణికార్య ప్రవణుండై యుండఁ బ్రబలుం డగునంగజుచెయ్యి నప్సరోరూపాతిశయసక్త చిత్తుండై నయాసంయమిశుక్లం బయ్యరణియందుఁ బడియె నవ్విప్రుండు [2]నిర్విశంకం బగునంతఃకరణంబుతో నరణిమథనం బొనరించిన. 250

తే. అయ్యరణిఁ బుట్టి జనకసమాకృతియును
భూరికాంతియు వెలుఁగంగఁ బొలిచె శుకుఁడు
యాగకాలసుసంభృతహవిరవాప్తి
మహితతేజస్కుఁ డగుహుతవహునిమాడ్కి. 251

సీ. అపుడు మందాకిని సాకారయై వచ్చి మంగళస్నానసమన్వితుఁడుగ
నొనరించె నాకసంబుననుండి పడియెఁ గృష్ణాజినదండంబు లతనియెదుర

---

1 నాగ్రహమేల. 2 నిర్వికారం బగు.

దివ్యదుందుభులుమ దేవాంగనాగానములును వీతెంచె నద్భుతము గాఁగఁ
గుసుమవర్షంబులు గురిసె నింద్రాదిదేవతలు గారవమున వచ్చి రంబి
తే. కాసమేతుఁడై యే తెంచికామవైరి,యతనినుపనీతుఁ గావించె నమరనాథుఁ
డుజ్జ్వలంపుఁగమండలువొసఁగె నిచ్చి,రమరు లెన్నండు మాయనియంబరములు.
క. మృగపక్షిసమూహాము లా,దిగఁ గల్గుచరాచరముల దివ్యప్రభవుం
డగుశుకునిపుట్టొనర్చెం,బ్రగాఢతమసంప్రమోదభరితంబులు గాన్. 255
క. జనియించినమాత్రన య,మ్మునిపకిశోరమును వేదములు వొందెను ద
జ్జపకుని మునుపొందినతెఱఁగున నబ్బాలుఁడు వరించె గురుఁడుగ ధిషణున్.
వ. ఆచారపరిపాటి యవలంబించి యి ట్లుపాధ్యాయవరణంబు నేసి. 255
తే. అతఁడు సదివింప వేదవేదాంగధర్మ
శాస్త్రరాజనీత్యాదికసకలవిద్య
లును గ్రమంబునఁ జదివి యమ్మునికుమారుఁ
డచ్చటన యుండె వ్రతచర్యలందుఁ దగిలి. 256
వ. దేవతలకు లోనుగా మంత్రణీయుండును మాననీయుండును నగుచు నట్లుండు
నమ్యారణేయుండు నిజాశ్రమంబున నున్నతండ్రిపాలికింజనుదెంచి తదనుసరణ
ప్రక్రియం బ్రవర్తించునెడ నచ్చేరువం జరియించుమునికుమారులతోడియాట
లు మరిగి లోకంబుతోడిపాటిద్యై యాత్మానుసంధానంబు నేయ లేక మెలంగు
చున్నంజూచి యాసత్యవతీసుతుండు సాంఖ్యయోగశాస్త్రంబు లతనికి నధిగతం
బులు గావించె మఱియు దేహంబునందలియహంకారంబంతయు బంధులవలని
మమతయుం బాయునట్టివాక్యంబు లుపదేశించె దానం బ్రబోధం బుదయిం
చుటం జేసి యమ్మహామతికి బ్రహ్మచర్యగార్హస్థ్యవానప్రస్థధర్మంబు లనునాశ్ర
మంబులు మూఁటను బుద్ధిరమింపదయ్యె నయ్యుపరమపరుం డప్పారాశర్యతో
మోక్షప్రదం బెయ్యది దాని నెఱిఁగింపవే యనుటయు. 257
ఆ. అతఁడు మోక్షధర్మియగుట నిరూపించి, యమ్మహామునీంద్రుఁ డతనితోడ
వత్స కానఁ బొమ్ము వై దేహుఁ డగుజన,కక్షితీశువినయగౌరవమున. 258
క. గగనంబునఁ జను టుడుగును,తగంగఁబాదప్రచారితన చను మిథిలా
నగరమునకు నమ్మునిమా,న్యగుణుం గను మోక్షధర్మ మతఁ డెఱిఁగించున్.
క. ఆరాజన్యునెడ నహం, [1]కారిత మమకారితయును గర్తవ్యముగా
దేరికి నైనను బూజ్యం, డారయ నాతఁడు వినీతియ తగుం జుమ్మా. 260
ఆ. అనిన నట్లకాక యని మేరుముఖనగం,బులు ననేకనదులుఁ బలుదెఱఁగుల
దేశములను వివిధతీర్థంబులును జుల్కఁ, గడచి వచ్చె భరతఖండమునకు. 261
వ. వచ్చునప్పు డెయ్యడ నేపదార్థంబులఁ జూచినం జూడనివాఁడపోలె వచ్చె నిట్లు

---

1 కారము మమకారరహితకర్తవ్య.

వచ్చి విదేహజనపదంబు సొచ్చి మిథిలాపురంబు నుపవనంబు దఱిసి చని తదీయ
ప్రాకారద్వారదేశంబు సేరిన సమయంబున. 262

ఆ. ద్వారపాలు రచట వారింప శాంతివై, నూర కున్నఁ జూచి వారు వెఱచి
లోని కెఱుకచేసి లోఁగుచు వార ద, న్ననుప నరిగె నృపగృహంబు సేర. 263

క. అచటఁ బ్రతిహారు లాఁగిన, నచలితశమవృత్తి నుండె నవ్వేత్రధరుల్
ప్రచలితమతులై యాతెఱఁ, గుచితంబుగఁ జెప్ప నృపతియుఁ బురోహితునిన్. 264

తే. అరయఁ బుత్తెంచె నాతఁడు నరసి పోయి
నిజ మెఱింగింప భక్తివినీతిసంభ్ర
మములు ముప్పిరిగొనఁగ నమ్మనుజనాథుఁ
డఖిలమంత్రులు బుధులుఁ దో నరుగుదేర. 265

చ. శిరమున నర్ఘ్యపాత్ర గొని చెచ్చెర వచ్చి ప్రియం బెలర్ప న
గ్గురుసుతుఁ గాంచి యంతిపురికోటకు లోనగునొక్కసౌమ్యమం
దిరమున కమ్మునిం గొనుచు దేవసమప్రతిపత్తి నేఁగి ర
త్నరుచిరకాంచనాసనమునం దగ నుంచి సునీతపాద్యుఁ డై. 266

క. లలితాక్షతములఁ గుసుమం,బులఁ బూజితుఁ జేసి యర్ఘ్యమును గోవును న
క్కులపతికి నిచ్చి విధిపరి, కలనజ్ఞుం డైనయతఁడుఁ గైకొనియెఁ దగన్. 267

వ. జనకుండు సవినయంబుగా నిలుచుండి యమ్మునిం యనుమతి సేసిన మఱి మహి
యంద సమాసీనుండై తానును మంత్రులు విద్వజ్జనంబులు గొలిచి యుండె
నట్టియెడ నన్నరపతిపరివారజాతం బెల్లను గౌతుకంబునం జనుదెంచి యంతంత
మ్రొక్కుచుం జూచు చుండ. 268

తే. రూపవిభ్రమముల సప్సరోజనంబుఁ, గ్రేణి సేయువారాంగనాశ్రేణి గీత
నృత్యనిరతి నారాధింప నిర్విశేష, యోజితేంద్రియుఁ డై యతఁ డుండె నధిప. 269

చ. అతనికి నన్నపానముల సంచితభక్తినొనర్పఁగాఁ బురో
హితు నియమించి యవ్వసుమతీశ్వరుఁ డద్దినశేష[1]యామినుల్
చతురము భక్తియుక్తమును సంప్రమదంబునుఁ గా నయించె స
స్మితమృదుసారభాషణసమీరణతం దదుపాంతవర్తి యై. 270

వ. మరునాఁ డమ్మహీపాలుండు గాలోచితకృత్యంబు లాచరించి కృతకరణీయుండు
ను సుఖాసీనుండును నై యున్న యమ్మునిపాలికి సూరిజనసమేతంబుగాఁ జని పరి
వేష్టించి యుండి కేలు మోడ్చి మీరిట విచ్చేయుటకుం గతం బేమి యని సవి
నయంబుగా నడిగిన నమ్మహాత్ముండు మాతండ్రిపంపున మోక్షమార్గబోధార్థి
నయి వచ్చితి విప్రునకుం గర్తవ్యం బెయ్యది మోక్షం బేమిటం బడయ వచ్చు
నెఱిఁగింపవే యనుటయు నతండు సవిశేషసమాదరుం డై.

---

1 యామము్.

జనకుఁడు శుకున కుపదేశించిన మోక్షధర్మప్రకారము.

సీ. విను ముపనీతుఁ డై విప్రుండు బ్రహ్మచర్యంబు [1]వేదాభ్యసనంబు నడపి
దారసంగ్రహము సంతానసంపాదనంబును నధ్వర క్రియయును నొనర్చి
దేవపిత్రతిథిపూజావిధిపరుఁ డగు చుండి వనమునకు హుతవహ ప్ర
యుతముగఁ జని యందు నతిథులఁగొనియాడి వ్రతము [2]గషాయపక్వతనొనర్ప

ఆ. నగ్ను లాత్మయంద యారోపితములుగఁ, జేసి వీతరాగచిత్తవృత్తిఁ
బరమశాంతిఁ బొంది బ్రహ్మాశ్రమపదంబుఁ, బొందువాఁడు లోకపూజ్యచరిత. 273

వ. అనిన విని యమ్మునివరుండు.

క. జ్ఞానోదయ మై యుండఁగ, మానక వెండియును నాశ్రమత్రయవాసుం
డై నిలిచి తత్క్రియానుష్ఠానము గ్రమవృత్తినడపుటయు వలయునొకో. 274

తే. జ్ఞానవిజ్ఞానదృష్టి శాశ్వతికతత్త్వఁ
డయ్యెనేనియు విడువ రాదాశ్రమములఁ
గ్రమసమారూఢి యనునె వేదములు దీనిఁ
దెలియఁ జెప్పవె మోక్షవిత్తిలకజన్మ. 275

వ. అనవుడు నతం డతని కి ట్లనియె. 276

తే. జ్ఞానవిజ్ఞానములు మోక్షసాధనములు, గురునియుపదేశమున నవిచారకొనంగ
వానమోక్షంబు గాంచినవాఁడు విడుచు, నయ్యుపాయద్వయంబును నతులబుద్ధి.

క. లోకోచ్ఛేదముఁ గర్మ, వ్యాకులతయుఁ గాక యుండ వలయుటకై సు
శ్లోకా చతురాశ్రమములుఁ, గైకొని నడపిరి దృఢంబుగాఁ బూర్వమునుల్.

తే. అందుఁ దుద మొట్ట నడచిన నందవచ్చు
ముక్తి బహుజన్మసంసిద్ధమోక్షకార
ణముల శుద్ధుఁ డై ప్రథమాశ్రమమునయంద
కాంచు మోక్ష మెందేని నొక్కరుఁడు మునిప. 279

క. వానికి మూఁడాశ్రమముల, లో నిలువఁ బ్రయోజనంబులుం గలవె తమో
ధీనతను రజఃపరత, న్మాన వలయుఁగాక సత్త్వనైష్ఠికమతియై. 280

తే. సత్త్వమార్గాభిరతి యాత్మతత్త్వదర్శ
నంబు గావింపఁ దనుఁ దాన నరుఁడు గాంచు
విశ్వమునఁ దాను దనయందు విశ్వమును వ
సించుటయుఁ జూచుచును ముక్తిఁ జెందియుండు. 281

వ. ఇవ్విషయంబున యయాతివాక్యంబులు గల వాకర్ణింపుము. 282

ఆ. జ్యోతి యాత్మయంద యున్నది గాన్పఁ శ,క్యము సమూహితాత్ముఁ డైనమునికి
నొరులవలనఁ దనకు నొరులకుఁ దనదెస, భయము లేక యున్నఁ బరముఁగాంచు.

---

1 వేదాధ్యయనంబు. 2 గాషాయపక్వత.

క. కోరికయు నొల్లమియు లే, కేరూపున భూతములకు నెగ్గగు తెఱఁగుం
జేరక యకామవృత్తిఁ ద,పోరతి నున్నతఁడు బ్రహ్మముం బ్రాపించున్. 284
క. వినఁ జూడఁ బడునందె,ల్లను సమతం బరముఁ గనుచు లౌల్యనిరసనం
బున సుఖదుఃఖాదిద్వం,ద్వనిరూఢుఁడు గాక యున్నతఁడు ముక్తిఁ గనున్.
క. ఇనుమును గనకము నిందయు,వినుతియుసమములుగఁగొనుచువివిధాంగకముల్
దనలోన నడఁచుకమఠము, ననువున నింద్రియము లడఁచునతఁడు గను శివున్.
వ. అని చెప్పి. 287
తే. అవ్విశేషంబు లెల్ల నీయందుఁ గలుగు, ననఘు భవదీయజనకదయాసమృద్ధి
సిద్ధదివ్యబోధంబునఁ జేసి తోఁచె, నవ్విధముకంటె నీచంద మధికతరము. 288
క. నీ వట్టిఁడ వగు టెఱుఁగవు, భావంబున సంశయమును భయమును బాల్యం
బావేశింపఁగఁ జేయ న, భావితనిశ్చయుఁడ వగుటఁ బరమమునీంద్రా. 289
క. జ్ఞానము విజ్ఞానము నీ, మానితగుణము లగు నవి సమగ్రము లైనం
గా నేరదు మోక్షపదము, గానుపు దృఢనిశ్చయుండు గా కున్నేనిన్. 290
తే. ఒక్కకొఱఁతయు లేదునీవుదితమోక్షు,బోధుఁడవు సంశయము లెల్లఁబోవవిడిచి
నిశ్చయింపుము నీ కన్న నెలవు శాశ్వ,తంపునెలవుగ విషయావికంపితాత్మ.291

శుకుఁడు హిమవంతంబున నున్న వ్యాసునియొద్దకు వచ్చుట.

క. అని బోధించిన జనకువ,చనములు విని శుకుఁడు విగతసంశయుఁ డై శాం
తినిరూఢిఁ బరమసౌఖ్యం,బు నొంది తనుఁ దాన కనుచుఁ బోవుచు నుండెన్.
తే. మారుతముతో సమానధర్మత్వ మొంది
యతఁ డుదగ్దుఖుఁ డై నిఖిలామరులును
మునులు గరుడగంధర్వాదులును గుతూహా
లమున వసియించుశిశిరశైలమున కరిగె. 293
సీ. కురువంశముఖ్య యగ్గిరి పుణ్యవిభవసమేతంబు వినుమహీధరమునఁ
బరమేశ్వరుండు దపం బేక పాదస్థుఁ డై బహువర్షంబు లాచరించెఁ
బుత్రలాభార్థిత్వమునఁ గృష్ణుఁ డుత్కృష్ట నియమాచరణములు నిష్ఠ సలిపె
షణ్ముఖుం డాత్మీయశక్తిప్రభావంబు దెలిపి దేవాధికతేజుఁ డయ్యె
తే. మఱియుఁ బెక్కండ్రు మునులు నమర్త్యులును సు
చరితములఁ బెంపు నొంది రా శై లమావృ
షాంకునకుఁ గూతు నిచ్చె యా గాంగయోని
యగుట నజుఁడు దదాత్మత్వ మర్థిఁ బొందె. 294
వ. అట్టిమహామహిమ గలుగునాహిమవంతంబునకు మున్న వచ్చి సుమంతువైశం
పాయనజైమినిపైలనామధేయు లగుశిష్యులం గరుణావిధేయుం డగుసాత్యవ
తేయుం డధ్యయనంబు సేయించుచుండం బుణ్యతమం బగుతదాశ్రమంబు భాను

ప్రభానిభం బగునిజకాంతివిసరంబునవెలుంగ నయ్యారణ్యేయుం డమ్మునిపాలికిం
జని తానుయోగబలంబున ననేకంబు లైనగిరిసరిదరణ్యంబులు గడచి యెందు
నుం దగులువడక కార్తకజ్యానిర్ముక్తశరంబుచందంబున నేతెంచుటకుం బ్రీతుం
డగు నప్పరాశరనందనుపాదంబుల కభివందనంబు నేసిన నతం డభినందింప
నాసన్నఋషీసీనుండై జనకజనాథసంవాదవిధంబు విన్నవించి విశేషసమ్మదం
బావహించె ని ట్లరణిసుతుసమాగమంబు నొంది. 295

క. అమ్మునియును శిష్యులతో, నమ్మహితాత్ము నునిచికొని యథ్యాపనశీ
లమ్మగుచిత్తముతోడ సు,ఖమ్ముండఁగ నొక్కనాఁడు గౌరవ మొప్పన్. 296

వ. కొలిచి యుండి సుమంతుప్రభృతులు నలువ రతనితో దేవాశుకుండుమొదలు
గాఁ గలయే మేపురమును వేదవిషయప్రఖ్యాతి నెల్లవారికంటె నెక్కుడుగా
వలయు మమ్ముంబోలె నొల్లనాదరాధిక్యంబున భరంపడి సవిశేషంబుగా నధ్వ
యనంబు సేయింప కుండుట మాకు వరం బని విన్నవించిన వీతపక్షపాతచిత్తుం
డగునత్తాపసోత్తముండు. 297

తే భక్తుఁ డగుబ్రాహ్మణునకు వాగ్బ్రహ్మ మఖిల
మును బ్రియంబున నిచ్చుసజ్జనునిచేతి
లోనియది బ్రహ్మలోకంబు దీని మీర
లేర్పడఁగ నెన్నఁడును విని యెఱుఁగ రెట్లు. 298

క. వినుఁ డెల్లవార దుర్గం,బును గడచి శుభంబు నొంది పురుషార్థములం
గనువార కాక యనియెడు, ననుగ్రహము వలదె యిట్టు లనఁ దగవగునే.299

చ. అనుటయు వార లొండొరులయాననముల్ గనుఁగొంచు నవ్వి యి
ట్లని రటు లేనిఁ బోదుమె దయాపర శైలము డిగ్గి భూమి నెం
దును జరియించి యధ్వయనదోహలులం జదివించి యాజనం
బు నడపి నీకృపారసముపొంగు నిగుడ్తుమె యెల్లచోటులన్. 300

చ. అనవుడు మున్న యిట్టు లన వైతిరి వోవఁగ నీను మిమ్ము నెం
దును గడు వెడ్డు వెట్టితిరి దోహల మిమ్మెయి నూడ జాణ లై
నను నిటు వేఱొకం డడిగి నావచనంబులు మీమనోరథం
బున కిటు సాధనంబులుగఁ [1]బోకలఁ బోయితి రంచు నవ్వుచున్. 301

తే. తమ్ము సంప్రీతిఁ గనుఁగొను నమ్మునీంద్రు
చరణకమలంబులకుఁ జక్కఁ జాఁగి మ్రొక్కి
రన్నలువురును వారల నతఁడు దివిచి
కరుణ సిగు రొత్త బిగి యూరఁ గౌఁగిలించి. 302

వ. దీవించి యెయ్యది నేసిన నప్రమాదాయత్తచిత్తులై చేయుండు త్రిలోకంబు

---

1 భోకుల బోయితి.

లందును మీకుం బ్రియం బైనచోటుల వర్తిల్లుం డని వీడుకొలిపిన జని వార
లథ్యాపనయాజనవిశేషంబుల నశేషదేశంబులు నలంకరించు చుండి రట్టియెడ.

క. నారదుఁడు వచ్చి ప్రీతిం, బారాశర్యమునిఁ గాంచి బ్రహ్మనినాదం
బీ రున్న చోట లేమికిఁ, గారణ మేమియొకో యనుడు గారవ మెసఁగన్. 304

క. అతఁ డతనితోడ శిష్య, ప్రతతి యిచట లేమి యనుడు బ్రహ్మర్షివరా
సుతుఁడును 1నీవైనను ద, ద్వ్రితంబు సెల్లించు చుండ వలదే యనినన్. 305

క. నారదునివచనములుఁ బెం, పారం గొనియాడి భువన మంతయు నాదా
పూరితముఁ జేసె నమ్ముని, సారాధ్యయనమునఁ బుత్రసంయుక్తుం డై. 306

వ. ఇట్లయ్యారువుర నధ్యయనంబు సేయ మహావాయువు బెట్టువీచిన నవ్విశేషజ్ఞుండు
పుత్రుతో ననధ్యయనసమయం బగుట సెప్పి తదధ్యయనంబు వారించి తాను
ను నూర కున్న నయ్యారణేయుండు నియ్యత్యధికమారుతం బెక్కఁడిది యని
యడిగిన నఖిలభూతవేది యగు వేదవ్యాసుండు దేవయానంబున విష్ణుండును బితృ
యానంబున భానుండును నూర్ధ్వాధోగమనపర్యాయరూపంబునం బ్రవర్తిల్లుదు
రది పవనాలంబనకలితం బై చెల్లుఁ బవనుల వినుము చెప్పెద సమానుండు వై వ
తసంఘసంభవుం డతనికి నుదానుండును నుదానునికి వ్యానుండును వ్యానునికి
నపానుండును నపానునికిఁ బ్రాణుండును జనియించిరి జగంబులు వీరిచేత సం
వ్యాప్తంబులై యుండుం బ్రవహుం డావహుం డుద్వహుండు సంవహుండు
వివహుండుపవహుండు పరావహుం డనం బవనులు సప్తసంఖ్యు లదితిపుత్ర
లఖిలభువనవ్యాప్తు లై చరియింతురు వారుసమానాదిపవనపంచకమహితాత్ములు
వారలవలన వర్షంబులకుం బ్రవర్తననివర్తనంబులు గలుగు చుండు వివిధదైవత
విమానంబులకును మహితయానం బావహిల్లు నొక్కొక్కనాఁడు విష్ణుని
నిశ్వాసవేగంబు. 307

క. అప్పవనములను గలఁచిన, నిప్పరు సగువిక్రతవాయు విది దీనిరయం
బిప్పుడు మహనీయం బగు, నిప్పర్వతమును జలింప నెపకం బెసఁగెన్. 308

తే. ఇట్టియప్పుడు సదివిన నెల్లభంగి, నెడరు వుట్టుఁ గావునఁ జదువుగ వలసె
ననినయొఁ బదపడి ప్రకృతిస్థమయ్యెఁ బవన, మఖిలభూతంబులకుసౌఖ్యమావహిల్లె. 309

వ. స్నానకాలం బయ్యె ననిపలికి పుత్రునకు నీవు సదువుచుండు మని చెప్పి యప్పా
కాశర్యం డాకాశగంగా2ప్రపాతప్రదేశంబునకుం జనియె నయ్యారణేయుండు
ను నారదుం డాకర్ణింపఁ గొంతసే పధ్యయనంబు సేసిన నద్దేవముని మెచ్చి యత
నితో నీకు మే లొనర్చెద నిష్టంబు సెప్పు మనిన నతం డీలోకంబునం బుట్టిన
వానికి హితం బెయ్యది దాని జెప్పవే యనుటయు నమ్మహాత్ముండు దొల్లి సం
యములకు సనత్కుమారుండు సెప్పినవాక్యంబు లేతత్ప్రయోజనంబు లయి
యుండు వాని జెప్పెద వినుమని యిట్లనియె. 310

---

1 నీవును నైనను, ప్రతమది సెల్లించు. 2 ప్రవాహప్రదే.

నారదుఁడు శుకున కుపదేశించిన తత్త్వప్రకారము.

తే. తపము సత్యంబ కన్ను విద్యయ సుఖంబు
విడువ దుఃఖంబు రాగంబ వినుఁడు నరుఁడు
ముక్తి కుత్సహింపక భవసక్తుఁ డైన
నొండుపుట్టువునం దది యొంద రాదు. 311

క. ఆరయఁ గామముఁ గ్రోధము, వైరులు ముక్తి కవి రెండు వారించిన సం
సార మనాకారం బగు, నేరిమి యొఁ డేల ముక్తి నెలవు గనుటకున్. 312

క. అపరిగ్రహసత్కారం, భపరిత్యాగములు గలుగుపండితునకు దుగ
ఖపుఁదెరువు వాటిలదు మో,క్షపదము [1]సొప్పడి తదాత్మకసుఖం బొందున్. 313

క. భూతంబుల దర్శింపమి, భూతస్పర్శనము భూతముల[2]యెడ సంభా
షాతరలత నొందమి సూ,రే తెరువు విమోక్షసుఖగరిష్ఠత వడయన్. 314

ఆ. హింస లేక యునికి యింద్రియజయము నై,రాశ్యమచపలత్వమనుగుణములు
నాల్గుఁ గలుగునట్టినరునకుఁ గరతలా,మలక మంతరాత్మమహిమ యెల్ల. 315

క. అమ్మునిపతివాక్యములవి,ధ మ్మిది దీనిం బ్రగాఢతత్పరతం జి
త్తమ్మున నిడి తెలిసి నడవు, నిమ్మెయి సమకూరు నీకు నిహపరసుఖముల్. 316

వ. అని చెప్పి వెండియు. 317

ఆ. పుత్రదారబంధుమిత్రసక్తుఁడు రొంపిఁ, బడినగజమునట్లు యెడరు నొందు
భోగజాలపరుఁడు వాగురాజాలసం, పతితమృగకుషములభంగిఁ దలరు. 318

వ. ధర్మాధర్మంబులును సత్యాసత్యంబులును దొఱంగ వలయుఁ దొఱంగు చెట్టు
సొప్పడునంటేని. 319

సీ. వినుమధర్మం బహింసనమున నెడలు ధర్మంబు సంకల్పవర్జనముచేత
నవ్యాప్తిఁ బొందు సత్యాసత్యములు బుద్ధిఁ గొని త్రోవ నగు ననిమునివరుండు
మతియును జెప్పు నాత్మవిభావనంబున బుద్ధి విలీనతఁ బొందు శోక
భయహేతువులు నిచ్చఁబదివేలు వాటిల్లుఁ బండితుం డందుఁ బొందండు భూత
తే.ములును నింద్రియములు నొక్కప్రోవుగట్టి,యున్నవీనికి వగఁబొందుటూరివారి
కొలయునెడరుల కెల్లఁ దా నుమ్మలికము, గట్టకొని కుందునట్టులుగాదె వత్స. 320

చ. అన విని సంశయం బురివి యమ్మునితో నరణీతనూజుఁ డి
ట్లను భవదీయదివ్యవచనామృత మూని యరోగచిత్తతం
గని కృతకృత్యతం బొరయఁ గాంచితిఁ బొందెద యోగసిద్ధి సూ
ర్యనిమహితప్రసారమున నూని సమస్తము డిగ్గఁ ద్రావెదన్. 321

క. అని పలికి యమ్మునీశ్వరు, ననుజ్ఞ గొని తండ్రికడకు నరిగి వినతుఁ డై
తననిశ్చయంబు సెప్పిన, విని యతఁ డలరెం దదీయవిజ్ఞానతకున్. 322

---

1 సొప్పడఁ దదాత్మసౌఖ్యం బొందున్. 2 గెడ. 3 చింతతం.

ఆ. సంప్రమోద మందు సాత్యవతేయునిఁ, గని ప్రదక్షిణంబుగాఁగ వచ్చి
నరుగ నుత్సహించె నారణ్యేయుఁడు దాని, గాంచి వత్సలత్వగౌరవమున. 323
వ. ఆబ్రహ్మర్షిసత్తముండు. 324
క. ప్రమద మొనర్చెదు నానయ,నములకు నంత కటు నిలుము నాఁగా నిన్నే
హామ నిస్సంశయమున్ దన,యమలమతిం బల్లవింప నాశుకుఁ డరిగెన్. 325
ఆ. జనకు విడిచి యిట్లు సని సిద్ధచారణ, సముదయోపసేవితమును యోగ
సేవనార్హవిధమునై వెలుఁగొందుకై, లాసశిఖరితట మలంకరించె. 326

సీ. వినుమందు సమము వివిక్తంబు నగుచోటఁ బ్రాఙ్ముఖాసీనుఁడై పరమయోగ
రతిఁబదప్రభృతిగాత్రములఁ గ్రమంబుగ నాత్మధారణము సేయంగ నంత
నినుఁ డుదయించినం గని పాణిపాదసంయమ మొప్ప నద్దేవు నాశ్రయించి
నిర్విషయం బగుసర్వాత్మతత్త్వంబు గాంచి విశిష్టయోగక్రమంబుఁ
తే. బొంది నారదమునియలవోక యచటి,కరుగుదెంచినవినతుఁడై యాత్మయోగ
సిద్ధి యెఱిఁగించి నీకృపఁజేసి తెరువు,గంటి నరిగెద విగతసంగత్వమొంది. 327
క. అని పలికి విమలయోగం,బున నాకసమునకు నెగసి పోయె గరుత్మం
తునిభంగినపుడు సాధ్యులు,మునులుంగనివిస్మయమున మునుఁగుచుఁదమలోన్.
తే. అచిరకాలంబున యవ్యాహత్తుఁ డిట్లు,యోగసిద్ధిఁ బ్రాపించునె యుల్ల మెంత
నిర్మలమొ పితృభక్తివినిశ్చలత్వ, [1]సంపదన చూవె యీతఁడీ పెంపు వడసె.

వ్యాసుఁడు వెనుకొన శుకుఁడు యోగమార్గంబున నదృశ్యుం డగుట.

వ. అని మఱియు ననేకభంగులం బ్రస్తుతించుచుండి రట్టియెడ శుకుండు మృగపతీ
శైలసరిత్సరసీతరుగుల్మలతలం గలయం గనుంగొని మాతండ్రి నావెనుకం జను
దెంచి నాదగుపేరం బిలిచెనేని మీరెల్ల నో యన వలయుం జుండీ యనిన నవి
యట్లచేసెద మనియె నాబ్రహ్మర్షివరుండు దమోరజస్సత్త్వంబులం గ్రమంబున
డిగ్గఁద్రావి యుత్తరాభిముఖుండయి పోవ నొక్కమహాపర్వతంబుశృంగంబులు
రెం డత్యంతపీతశ్వేతంబులై మేరుహిమవంతంబులం దెగడుచుం గదిసి యనేక
యోజనాయామనిస్తారంబులు గలిగి మార్గంబున కడ్డపడి యుండెనతండప్రతి
హతగమనంబునం జన నవి దుత్తుములై రాలె నద్భుతభంగి యగునాసిద్ధపుం
గవుపైఁ బుష్పవర్షంబు గురియుచు నమరగణంబు బహువిధంబునం బ్రణు
తించె నప్పారాశర్యపుత్రుం డయ్యెడం బ్రవహించుమందాకినిమీఁదం జదలఁ
జేరువం జనియె నట్లు సనుసమయంబున. 330
తే. నగ్నులై యప్సరస్త్రీజనములు సలిల, కేలి సలుపుచు నుండి శంకింప కమ్మ
హాత్ముఁ[2]గనుఁగొను చెప్పటియట్ల నిర్వి, కారవృత్తివర్తించిరి కారవేంద్ర. 331
వ. అయ్యవసరంబున సత్యవతీసుతుండు నిజసుతు వెనుక మహాయోగగమనంబు

---

1 సంపదనొ. 2 గనుఁగొని యెప్పటియట్ల.

గైకొని తగిలెనంతకు న[1]య్యారణేయుండు వాయుపథం బతిక్రమించి సర్వ
భూతాత్మకుం డయ్యె నప్పుడు. 332

తే. వెనుక నరుగుచు నున్నయవ్వేదమూర్తి,తోడ సిద్ధచారణులు వత్సుతుండుశై
ల శృంగవిధ్వంసియైపోక నెప్ప నెలుఁగు,పెంపు మిగులశుకాయని పిలిచెనతఁడు.

వ. పిలిచిన నాసర్వగతుండు [2]నిజప్రకారం బంతర్హితం బగుటఁ దేటపడ బయల
నో యనునాదంబు నిగుడునట్లు నేసెం దదనంతరంబ. 334

తే. సకలజంగమస్థావరసమితు లెల్ల
నో యనిన నద్భుతం బెడ్డ నుద్భవింప
సత్యవతికొడుకు కొడుకువిశాలమహిమ
దెలిసి యప్పర్వతముమీఁద నిలువఁబడియె. 335

వ. ఇట్లు నిలిచిన యవ్వేదవ్యాసమునీశ్వరుంగాంచి జలవిహారంబుసలుపునయ్యప్స
రోజనంబులు సిగ్గునగ్గలిక గ్రందుకొన నందఱు నంబరంబులుధరియించి రద్దివ్య
బోధమహానీయుండు నిజతనయు చనునప్పుడు వారు శంక లేక యునికి గని
యతనిముక్తయుఁ దనసక్తయు నిరూపించి ప్రియంబును లజ్జయు నొక్క
టఁ బొడమ నున్నంత. 336

క. సురమునిసిద్ధగణంబులు,పరివేష్టింపంగ నతనిపాలికి గంగా
ధరు డేఁగుదెంచి నెవ్వగఁ, బొరయునతనితోడఁ గరుణ వొంపిరివోవన్. 337

వ. అనునయపూర్వకంబుగా ని ట్లనియె. 338

క. జలపవనాంబరవసుధా, నలసమవీర్యుఁ డగుపుత్రు నాకొసఁగంగా
వలయు నని యడిగి తిచ్చితి, నలఘుతపోవిభవ యేను నట్టికుమారున్. 339

వ. వాఁడును మత్ప్రభావంబునను భవత్తపోవిశేషంబునను బ్రహ్మతేజోమయుండై
దేవతలకుంబొంద రానిపరమగతిం బ్రాపించె దీనఁ జేసి మోదంబు నందవలదే
విషాదంబునకుం బని యేమి యని పలికి వెండియు. 340

తే. ఇలయు గిరులును శరధులునెంతదాఁకఁ,గలుగునంతకాలంబును వెలయుచుండు
శుకునికీర్తియు నీదుయశోవిభూతి,యును జనంబులవీనుల కుత్సవనుగ. 341

వ. అని నిర్దేశించి వలయునేని బుత్రసదృశయైనచాయ నిన్నెప్పుడుననుగమింపదర్శిం
చువాఁడవుగా కనియె నిట్లనుగ్రహించి యాబ్రహ్మర్షిప్రవరుని సంప్రీతునిఁ జేసి
వీడుకొల్పి విశ్వేశ్వరుండు నిజేచ్ఛంజనియె నింతవట్టు నారదుండు నాకుంజెప్పె.

క. ఇది యితిహాసవరము దనుఁ, జదివినవారలకు వినిన జనముల కాయుఁ
ప్రదమగులక్ష్మీకీర్త్య,భ్యుదయంబుల నిచ్చు సుగతియును గావించున్. 343

వ. అనియె నద్దేవమునిచేత నావినినచొప్పున నీకుంజెప్పితి నీవింక నేమివినవలతను
టయు ధర్మతనయుండు శంతనుతనయుతో బ్రహ్మచర్యాదులగునాలుగాశ్రమం

---

1 సాత్యవతేయుండు. 2 నిజప్రచారం.

బులవారును దమకు నుత్తమపదసిద్ధిం గోరి యారాధించుదైవం బెయ్యది
దయ పల్లవింప నా కెఱిఁగింపుము. 344

క. అనియె నని చెప్పి గురుభ, క్తినిరూఢుఁడు లోకమాన్యతేజుఁడు విద్యా
ఘనుఁ డగునావైశంపా, యనమునివరుఁ డిట్టు లనియె నాతనితోడన్. 345

తే. వ్యాసమునినాథు షడ్గుణైశ్వర్యధుర్య, నాగమవ్యాసకర్తు నమితతేజుఁ
గొలిచి తత్ప్రసాదంబున వలనుఁ బెంపుఁ, గలిగియేను నారాయణకథ ఘటింతు.

వ. అని భక్తిపూర్వకంబుగాఁ బలికి జనమేజయున కిట్లనియె నట్లజాతశత్రుండడి
గిన నయ్యాపగాపుత్రుం డతనితో నారాయణనారదసంవాదం బనునితిహా
సంబు మాతండ్రి నాకుం జెప్పె దాన నీయడిగినయర్థంబు దేటపడుం జెప్పెద.

క. అని పలికి యాదరంబున, మనంబు మేదురము గాఁగ మనుజేశ్వర య
జ్ఞనపతివీను లమృతరస, మున నించినయట్టిచందమున ని ట్లనియెన్. 348

భీష్ముఁడు ధర్మజునకు నారదనారాయణసంవాదంబు సెప్పుట.

సీ. విను మవ్యయుఁడుసనాతనుఁడు విశ్వాత్ముఁడు నైననారాయణుండనుమునీంద్ర
బదరికాశ్రమముల భక్తిమెఁ గొలిచి నారదుఁ డెద్ది సిద్ధి కారాధనీయ
మానతి యిమ్మన్న నతఁడు ధ్రువం బచలం బింద్రియాగోచరంబు సూక్ష్మ
మనుపమ మన సర్వమున కంతరాత్మయై వెలుఁగుతత్త్వము దక్క వేఱొకలదె

తే. యరయ నారాధ్యమై యజుఁ డాది గాఁగ
సకలభూతంబులకును బూజ్యంబు దాన
యనియె ని ట్లన్న నరసఖుఁ డతికృపార్ద్ర
భావుఁ డై చెప్ప నప్పద్మభవసుతుండు. 349

వ. సంప్రీతుం డై సవిశేషవినయంబున నమ్మహాత్మున కి ట్లనియె. 350

క. లోకేశ నీవు ధర్మ, శ్రీకావలి గాఁగ నవతరించుట విద్వ
ల్లోకంబు సెప్పు నమ్మూ, లాకృతి యె ట్లుండునో[1] దయాత్మకమూర్తీ. 351

క. శ్రుతిపరతయు గురుభక్తియు, మతిఁ గల వొకకొంత కొంత మన్నింపఁగఁ బా
త్రత గలిగెనేని నా కొస, ఁగు తదీయాలోకనం బగు తెఱుంగు కృపన్. 352

వ. అని వేఁడిన భక్తపరాధీనుం డైనయమ్మహానుభావుం డద్దేవసంయమితోఁ బర
మై కాంతి వగుము నీ కట్టిపెంపు సంపాదించెదం బొమ్మని యత్యాదరంబున
వీడుకొలిపినం బ్రీతుం డై వియదీ్వథిం జని యమ్మని గనకనగంబునందు
నియతాత్ముం డయి యుండి దుగ్ధార్ణవంబునుత్తరంబుచేరువ నున్న శ్వేతద్వీపం
బునం దనాహారులు నింద్రియవృత్తిరహితులు నన్వేదులు సుగంధిశ్వేతాంగులు
నగుపురుషలం గాంచె ననిన విని ధర్మపుత్రుం డవిశేషంబులు ముక్తలక్ష
ణంబు లై యున్నయవి యప్పురుషులతెఱం గెఱిఁగింపవే యని యడిగిన
శంతనునందనుం డతని కిట్లనియె. 353

---

1 దయాపరమూర్తీ.

క. వారలకథ మాతండ్రికి, గారవమున బుధులు నెప్పఁగా నే వింటిం
గౌరవముఖ్య విశిష్టా,చారుఁడు నృపుఁ డొక్కఁ డుపరిచరవసు వనఁగన్. 354

ఆ. [1]కలిగెఁ దొల్లి భూమి గలయంతయును నేలు, సత్యమును దమంబు శమముఁ విష్ణు
భక్తియును సునయంబుబలిమియుఁ గ్రతుకుతూ,హలముబ్రాహ్మణప్రియంబుఁగలఁడు. 356

వ. అమ్మహాత్ముండు.

చ. అలఘుతపంబు గోరి వసుధాధిపతిత్వము డిగ్గఁ ద్రావి కా
నలఁ జరియించు చుండ సురనాయకుఁ డాతనిపాలి కేఁగి నై
చ్చెలి వయి నాకడం దగ వసింపుము వచ్చుచుఁ బోవుచున్న మే
లిలయును నేలు దివ్యతయు నిచ్చితి మెచ్చితి నీదునిష్ఠకున్. 357

తే. దేవభావంబునకుఁ దగ దీనినెక్కి, తిరుగు మెల్లెడ నని రత్నదీప్తమైన
యొకవిమానంబుసంప్రీతినొసఁగె నతఁడు,నతని[2]మాటకు మిగులక యట్లచేసె.

వ. దానంజేసి వసునామధేయుం డైనయతం డుపరిచరుం డనం బరఁగె నదియు
నుంగాక వేఱొక్కటి యవ్విభునివిశేషంబు వినుము కల్పాదియందు మరీచి
యత్రి యంగిరసుండు పులహుండు పులస్త్యుండు క్రతువు వసిష్ఠుం డనియెడు
మహామునులు చిత్రశిఖండినామధేయులు స్వాయంభువుం డనుమనువుం దారు
ననేకవర్షంబులు విష్ణు నుద్దేశించి తపంబు నేసిన నద్దేవుం డదృశ్యరూపంబున
వారలకట్టెదుర నిలిచి వారితో మీరు ధర్మశాస్త్రకరణప్రవణులై న
న్నాశ్రయించితిరి భారతి మీయందు నిలువ నియోగించితి మీచేతం బ్రణీతం
బై సకలజగంబులకు హితంబును మర్యాదాప్రవర్తకంబును నై శాస్త్రంబు
వెలుంగు నంగిరసువలన బృహస్పతి యనునొక్కమహామతి జన్మించు వానియం
దాసందర్భంబు ప్రతిష్ఠించునది యని యానతిచ్చి వెండియు. 359

తే ఉపరిచరవసు వనునొక్కనృపతి పుట్టు,నాతఁ డర్థ్యం డాశాస్త్రంబు నధిగమింప
నాబృహస్పతి నెప్పంగ నధిగమించి, తత్సమాచారనాయకత్వము వహించు.

వ. అమ్మహితాత్ముండు మద్భక్తుండు మీకు సంభావనీయుం డని పలికి చనియె
నత్తెఱంగునన యాపెంపు నొందినయట్టి యవ్వసువు హయమమేధంబునకుం
బ్రవర్తించిన నమ్మరీచ్యాదు లగుసప్తసంఖ్యులును మఱియునుం దత్సము లగు
మహానుభావులును బుత్విక్కరణంబు లాచరించిరి బృహస్పతి యుపదర్శనంబు
నడపెఁ బ్రజావతిపుత్రు లగునేకతుండును ద్వితుండు త్రితుండును ననుముని
సత్తములు సదస్యులై రిట్లు సెల్లునయ్యధ్వరంబునందు. 361

తే. అన్నరేంద్రుం డహింసకుం డగుటఁజేసిఁ, బశువిశసనంబు లే కుండఁ బరమనిష్ఠ
నాతఁ డారణ్యకోద్గీత మైనవాక్య, సంచయము విష్ణుగుఱిచి పఠించె నధిప. 362

క. కరుణావిధేయుఁ డగునా, హరి యతనికిఁ గాన వచ్చునట్టులుగాఁ జె

---

1 కలిగి తొల్లి. 2 మాటల మిగులక.

చ్చెర వచ్చి హవిర్భాగా,హరణం బొనరించి చనుఁడు నతికుపితుం డై. 363

వ. దివ్యధిషణుం డగుధిషణుండు గన్నీ రొలుక నన్నరపతితోఁ దనకై యెత్తినపురో డాశభాగంబు విష్ణుం డెల్ల వేలుపులుంబోలె నాకు దర్శనగోచరుండై కొనక యదృశ్యుం డై కొనియె నని యుగ్గడించిన నయ్యపరిచరుండు భరితవినయుం డై యతని ననునయించె సదస్యులు సంభ్రమంబు లేక యన్నా కేశమంత్రితో ని టనిరి. 364

ఏకతద్విత్రితులు బృహస్పతికి విష్ణుదేవుమహిమ సెప్పుట.

సీ. అలుక మానుము హరికై సముద్యత మైనభాగంబు హరి గొన్నఁ బదర నేల
యతని దర్శింప శక్యమె నీకు మాకును నజునిమానసపుత్రు లైనయేము
హరి దర్శనముగోరి యధికతపం బాచరించు చుండఁగ నశరీరవాణి
దుగ్ధార్ణవంబునందు విశాలరమణీయ మగునొక్కదీవి దెల్వారి యుండు

ఆ. నచటి కరుగుఁ డచట నతిసితవర్ణ ల,శ్వేదు లింద్రియప్రవృత్తివిముఖు
లధికసురభిదేహు లాహారరహితులు, హరిపరమాత్ము లైననరులు గలరు. 365

క. వారలకుఁ జూపు నిజతే,జోరూపను విష్ణుఁ డపుడు సూడఁగ నైనఁ
మీరును జూతు రనినఁ బ్రియ,మారినచిత్తములతోడ నందఱము వెసన్. 366

వ. శ్వేతద్వీపంబునకుం జని యశరీరవాణి సెప్పినచందంబు మానవులం గంటి మట్టి దీప్తివిశేషంబు లేలోకంబుల నెజ్జాతులకు లేవు వారలు మానసజపపరాయణు లై యున్న వా రేమయ్యెడ నేకాంతికజనుల కింత నంతనున్నంత భానుసహస్ర ప్రభాభాసితం బగునొక్కదివ్యతేజోరూపంబు వారియగ్రభాగంబునం దోఁచిన వారు గూడుకొని భక్తిమయప్రణామంబులు నేయుచుం జేరి జయ పుండరీకాక్ష జయ హృషీకేశ జయ విశ్వభావన నమస్తేనమస్తే యనునెలుంగులు నింగినుట్టం గొల్చి రట్టియెడ. 367

క. మానయనంబులు దత్తే,జోనిహతము లగుడుఁ దెలియఁ జూడ నశక్యం
బైనం జేడ్పడి యుండం,గా నొకభూతంబు వలికె గగనతలమునన్. 368

క. ఈదేవునిఁ గన్నట్టుల, కాదే యిప్పురుషవరులఁ గాంచుట మీకుఁ
ఖేదంబు వలదు నియమత,పోదానము లితనిఁ జూపఁ బూఁటు వడియెనే. 369

క. ఏకాంతికభక్తిరతి న,నేకము లగువత్సరముల కివ్విష్ణుని నా
లోకింపంగా దొరకొనుఁ,గా కిటు వేగపడ మీకుఁ గానఁగ వశమే. 370

క. అని పలికిన విని క్రమ్మఱఁ, జనుదెంచితి మేము విష్ణు చందం బిది నీ
కనఘా యలుగం బనిలే, దనూనములు గాఁగ నడపు మధ్వరవిధులన్. 371

వ. అని యి ట్లేకతద్విత్రితులు సెప్పినం బ్రశాంతుం డై పురుహూతపురోహితుం డయ్యాగంబు సుప్రయోగంబుగాఁ జెల్లించె నాభూవల్లభుం డట్లు పుణ్యపరుం డగుచుఁ బ్రజాపరిపాలనం బొనరించె నట్టియెడ నాకలోకంబున సురమునిగోష్ఠి

యందు సుర లధ్వరంబుల నజంబుల విశసింప వలయు ననిపలికిన మును లజంబు లన్నంతన యెల్లయుగంబులను ఛాగంబులఁ గాఁ గొనరాదు కృతయుగ విష యంబుగా వేదంబు లజంబు లోషధు లని చెప్పెం గాన యని రిట్లు వివాదం బైనసమయంబున నలవోకవోలె నుపరిచరవసు వయ్యెడకుం జనిన నా రెండు దెఱంగులవారును జయాపజయంబులకు నతనిమాటపాటిగా నూఁది యడిగిన నాతండు. 372

క. ఛాగము విశసనయోగ్యము, యాగంబుల నెల్లయుగములందును ననియెం
దా గీర్వాణులపక్షం, బై గెలు పది యపుడు వారి కగుటకు నధిపా. 373

వ. అనిన విని వేదార్థాపలాపంబునకుం గోపంబు నొందిన మునులశాపంబున నతం డు భూవివరపతిత్వుం డయి యుండ నమరు లేతెంచి యతనియంతరంగంబునకుం దెలివును నంగంబునకు డప్పి లే కునికియు నొసంగి విష్ణుప్రసాదంబునఁ బ్రత్యా పన్నుండ వగు దని యూఱడించి యరిగి రన్నరవరుండును విష్ణుధ్యానజపపరా యణుం డగుచుండ నచిరకాలంబునకు విష్ణుండు విహగపతింబు త్తెంచి యెత్తిం చికొని పోయి శరీరంబుతోడన బ్రహ్మలోకగతుం గావించి సంభావించిన నమ్మ హానుభావుండు బరమానందంబు నొంది వెలిం గె. 374

క. కురునాథ యుపరిచరవసు, చరితంబు ప్రసంగకలన సంప్రాప్తం బై
బెరసెను నీ వడిగినయ, ప్పురుషులదివ్యానుభావనుం జెప్పంగన్. 375

వ. అని పలికి భీష్ముండాభూపతితో నారదువృత్తాంతంబు వివరించెద నాకర్ణింపుము.

సీ. అని చెప్పి యి ట్లను నధిప నారదుఁ డట్టు లద్దీవియును నద్భుతాంగు లైన
యమ్మానవ్రులుఁ దనయంతరంగంబునఁ దోఁచినఁ బ్రీతి నందులకు నేఁగి
యమ్మహాత్ములు దన్ను నాత్మల నాదరింపంగఁ దా నత్యంతభక్తిఁ బ్రణతుఁ
డై పరమైకాంతు లగువారి కింతంత నిలిచి దుష్కరతపోనిష్ఠఁ బూని

తే. యూర్ధ్వబాహుతఁగదలకయుండి వివిధ, గూఢదివ్యనామోక్తిసంప్రార్థియచటి
సకలజీవుల నానందసంభృతములఁ, జేయు చుండ విష్ణుస్తుతి నేయు చుండె.377

వ. ఇవ్విధంబున నేకాంతియై సంస్తుతింప సితాసితపీతారుణపిశంగహరితవర్ణంబులను బహుశిరోబాహుపాదంబులను వేదికమండలుస్రుక్స్రువాగ్నిధారణంబున నో
కారసావిత్రీచతుశ్శ్వేదోచ్చారణంబులను మహాద్భుతం బయిననిజదివ్యరూపంబు నారదునకు దర్శనగోచరంబుగా నిలిచి విష్ణుండు వినయసంభ్రమోపేతభక్తి ప్రణతుం డగునప్పరమమునిని నాదరించి యి ట్లనియె. 378

శ్వేతద్వీపవాసి యగునారాయణుండు నారదున కుపదేశించినతత్త్వము.

క. ననుఁ గానఁ బడయ రెవ్వరు, ననఘా యేకాంతికులక యర్హాము మద్భ
క్తిన మీ వేకాంతికుఁడవు, ననహంకారుఁడవుఁగాన యబ్బెం జూడన్. 379

వ. అని పలికి వరంబు వేఁడు మనుటయు నతండు దేవా భవద్దర్శనంబుకంటె మిగుల

వరంబునుం గలదే యనుటయు నద్దేవుండు సవిశేషప్రసాదభరితుం డై. 380

సీ. ఇంద్రియంబుల కందఁ డెల్ల భూతంబులుఁ దెగినను దెగకుండుఁ ద్రిగుణరహితుఁ
డఖిలంబునకు నాత్మ యన సర్వసాక్షి నా నజుఁ డన నిష్కలుం డన వెలుంగు
క్షేత్రజ్ఞుఁ డాతండు జీవుండు వాసుదేవుండును సంకర్షణుండుఁ జూవె
వారు మనం బహంకారంబు వరుసఁ బ్రద్యుమ్నా నిరుద్ధనామోపహితము

తే. లింతయును మన్మయంబ యే నిరువదియును
నాల్గు నగుతత్త్వకోటికి నాథుఁ డైన
పంచవింశకాభిఖ్యుండఁ బరమపురుషుఁ
డనియు నావేరు మఱి పర మరయ లేదు. 381

క. వినుమేకాంతికుఁ డెవ్వనిఁ, గని నిత్యానందపదము గను నప్పరమా
త్మని వాసుదేవు నిష్కలు, ననుపమునుఁగా నను నెఱుంగు టాత్మహిత మగున్. 382

క. భూతాత్మక మైనయఖిల, ధాతుచయము వెలిగ లేదు తను వామొత్తం
బాతతజీవవ్యాప్తిస, మేతము గాకున్నఁ జేష్ట నెసఁగదు వత్సా. 383

క. జీవశరీరములు పృథ, గ్భావాకలితములు గాఁగఁ గనుటయు వలయున్
జీవునిఁ గంటి ననుట మా, యావిలసన మస్మదీయ మది మునివర్యా. 384

క. జీవుఁడు [1]మత్స్యవేత్తఁడు, గావు మెఱుఁగ వలయు దృఢముగా భక్తిమయం
బై వఱలునాశ్రయంబున, నేవాఁ డొందునను వాని కిత్తు విముక్తిన్. 385

క. ఆదిత్యమరుద్వసురు, ద్రాదిదివిజగణము నంబుజాసనుఁడుఁ జతు
ర్వేదములు దదాత్మకతం, గాదే తత్తద్విశేషగౌరవ మొందున్. 386

తే. కమలగర్భ సృజించి సకలజగద్ధు, రానియుక్తునిఁ గావించి యే నివృత్తి
పరత నేకాకినై విశ్వ భవ్య మగుస, హాయముగ సంచరింతు మధ్యస్థవృత్తి.

వ. ఒక్కొక్క కాలంబున జగద్ధితంబుగా జన్మకర్మంబులంబూనుదు వినుము వారా
హ రూపంబు దాల్చి హిరణ్యాక్షుని నారసింహమూర్తి ధరియించి హిరణ్యకశి
పుని భృగువంశంబున జామదగ్న్యుం డన జనియించి సర్వక్షత్రంబును దశ
రథుం డను రాజునకు రామనామంబునం బుట్టి రావణాసురుం బరిమార్చుం గల
వాఁడ భూభారంబు వాపుటకై యాదవకులంబునం బ్రభవించి పురందరనంద
నుండై యవతరించిననరుండు దోడ్పడ నక్కార్యంబు నిర్వహింతు నేను దొల్లి
నరనారాయణు లనియెడునామంబుల మూర్తిద్వయంబును ఋషిత్వంబును
వెలయ నొలసి లోకరక్షణం బాచరించు చున్న వాఁడ నమ్మూర్తులపదంపడి కేలీ
మానుషత్వంబు గైకొని యిట్లు సేయునయ్యవతారంబునఁ గంస కాలయవన
ముర నరక బాణప్రముఖులై నకంటకులం జెఱుతు నందు బాణాసురుం గాతు
నని పూని మహాదేవుండు మహాసేనాదిసహితుం డై యడ్డపడ నమ్మహాత్ముని

1 మత్స్యము వేతుఁడు.

జయించి బాణునిం బరాభవింతు నింతకు మున్ను మత్స్యకూర్మత్వంబుల నొంది నిఖిలచ్ఛందోబృందారకహితం బొనర్చితి మచ్చరితంబులు నీకుం గర్ణ గోచరంబులు గాకుండెడునే మఱియు ధర్మరక్షణార్థంబుగా నేమేమి సేయవల యు నవి యెల్లనుంజేయువాఁడఁ గృత్యంబులు గృతంబులైన మదీయప్రకృతిన పొందుదుఁ బరమేష్ఠినందనా నీ వేకాంతికుండ వగుట నీకు నాతెఱం గెల్ల నె ఱింగించితి నని చెప్పి యమ్మునిం గని యనాహారులు ననింద్రియులు నస్వేదులు సుగంధిశ్వేతదేహులు నగునమ్మానవులం జూపి వీ రేకాంతికులు మన్మయధ్యా నపరులు నై యున్న వారు వీరలకు సమ్మర్దంబుగా మెలంగం దగదు నీవింకఁ జొ మ్మని పరమాదరంబునం బలికి వీడ్కొలిపిన నద్దేవమునిసత్తముండు పరమా నందభరితుండై బదరికాశ్రమంబునకుం జనుదెంచి నరనారాయణులం గాంచి.

తే. భక్తి వీడ్కొని చని మునిప్రతతి కెందు
నచ్యుతాననోద్గతము వేదార్థమయము
యోగసాంఖ్యాత్మకను నైనవాగమృతము
గర్ణపుటపేయముగఁ జేయు గారవమున. 389

వ. నారదుం డట్లు విష్ణునిదివ్యవాక్యవితతి విద్వజ్జనంబులకు వినిపించుచు బ్రహ్మసభ కరిగి యందునుం బ్రకటించె ననుటయు నప్పద్మభవునకును నదివింతయే యనిన యక్కొంతేయాగ్రజుతో శాంతనవుం డాశతానందునకు నపరిజ్ఞాతంబునుం గలదే యతనిం గొలువ వచ్చినట్టి సిద్ధసాధ్యాదులకు వినిపించెదం గాక యని పలికి వెండియు ని ట్లనియె. 390

క. క్రమమున వాజ్మయ మగున, య్యమృతము లోకమునఁ బరఁగె నది మజ్జనకుం
డమితదయఁ జెప్పె నాకును, శమయుత యేఁ జెప్పితిని విశదముగ నీకున్. 391

క. మునులును సురలును దీనిని, విని కొనియాడుదురు విష్ణు వినుతింతురు భ
క్తినిరూఢు లై జపింతురు, మనమునఁ జర్చింతు రతిసమాహితు లగుచున్. 392

తే. నీవు నిట్టుల చేయు వినీతిపరుఁడు, విష్ణుభక్తుండు శమదమాన్వితుఁడు నైన
యట్టివానికిఁ జెప్పుమీ యచ్యుతాన, నోదితం బైన యిప్పురాణో త్తమంబు.

క. నీవినినయుపాఖ్యానము, లేవియు సరి గావు దీని కిది దీర్ఘాయు
శ్శ్రీవిభవారోగ్యములం, గావించుఁ బఠించినం దగం దను వినినన్. 394

క. అని శాంతనవుఁడు సెప్పిన, విని మోదము నొంది పాండవేయులు దీనిన్
వినుచుఁ బఠించుచు విష్ణుం, గొనియాడుదు రధికభక్తిఁ గురువంశవరా. 395

వ. అని చెప్పి వైశంపాయనుండు వెండియు. 396

ఉ. సాత్యవతేయుఁ డీపరమజప్యము భక్తిఁ బఠించుచున్ వియ
ద్గత్యభిరామ మై నియమతత్పరతం జను దుగ్ధవార్ధికిన్
నిత్యము విష్ణుఁ గాంచి మహనీయతరం బగుపూజనంబు సం

స్తుత్యము గాఁగఁ జేఁతకుఁ గుతూహలసంపద పల్లవింపఁగన్. 397

వ. అనిన విని జనమేజయుండు మోదంబునొంది యమ్మునిసత్తమునితోడ నీపు మోక్షం బత్యంతసుఖం బని చెప్పుదు సకలజనంబులు నభ్యుదయకరంబు లైన కర్మవిశేషంబులం దగిలి యుండుదు రొరుల నన నేల దేవతలును దద్ధర్మంబు వాటింపక హవ్యభోజనపరత్వం బూని యుండుదు రమ్మహాత్ము లట్లగుట యెట్లొకో యని యేను విచారించు చుండుదు నత్తెఱంగు దేటపడ నెఱిఁగింపవే యని యడిగిన నప్పారాశర్యశిష్యుం డాభూవరున కి ట్లనియె. 398

క. విమలాత్ముఁడు పారాశ,ర్యనునీంద్రుఁడు శిష్యులను మహాభారతపం
చమము లగువేదముల మే,రుమహీధరవాసి యై కరుణఁ జదివించెన్. 399

వ. అట్టియెడ నేనును సుమంతు పైల జైమినులు నీ విప్పుడు నన్నడిగినచందంబున నమ్మహాత్ము నడిగితిమి దానికి సుముఖుం డయి సర్వజ్ఞుండును సదయహృదయుం డును నగుసాత్యవతేయుండు మాకు ని ట్లని యానతిచ్చె. 400

తే. ఏ నతీతంబులును వర్తమానములు న,నాగతమ్ములు నగుజగదఖిలవర్త
నంబులును గనుదివ్యబోధంబు గోరి, పాలగడలితీరమునఁ దపంబు నేసి. 401

వ. నారాయణప్రసాదంబునఁ జేసి సిద్ధమనోరథుండ నై తిం గావునం గల్పాదియం దుఁ గమలసంభవప్రముఖబృందారకు లాచరించినకృత్యంబులు గాన వచ్చు వానిం జెప్పెద దాన వినాయడిగినయర్థంబు దేటపడు వినుండు. 402

క. ఆదిత్య మరు ద్వసు రు, ద్రాదిసురులు మునులు నంబుజాసనుఁ గని మా
కేది కరణీయ మీశ ద,యాదృష్టిని మమ్ముఁ జూచి యానతి యీవే. 403

వ. అని విన్నవించిన విని భరితాదరుం డగుచు నప్పరమేష్ఠి వారితో మీ కెయ్యది కర్తవ్యంబో యనుతలంపు మున్న నాచిత్తంబునంబొడమి యున్నయది మీరు నిమ్మాట సెప్పి మేలు నేసితిరి మీకును నాకును బ్రబలత్వం బెద్దానం గలుగు దాని నుపదేశించుటకుం బురుషోత్తము శరణు సొత్తము రం డని పలికి వారు నుం దానును దుగ్ధవారాశితీరంబునకుంబోయి ఘోరం బగుతపంబు బహుసహస్రసంఖ్యంబు లగుదివ్యవర్షంబు లాచరించిన వారలకు గంభీరమధురప్రకార యగువాణి యి ట్లని వీతెంచె. 404

విష్ణుఁడదృశ్యరూపంబుగ బ్రహ్మాదిదేవతల కుపదేశించిన హితప్రకారము.

క. మీవచ్చినపని యెఱుఁగుదు, నీవనజభవుండు జగము లిన్నిటికి గురుం
డేవిధిఁ బనిచిన నది శ్రుతి, భావితకర్మంబు దానఁ బరఁగుదు దగఁగన్. 405

వ. ఏనునుం జెప్పెద వినుండు వేదహితం బగునొక్కయాగంబు సేయుం డందు భాగంబు నాకుం గల్పింప వలయు ననిన వారుం బ్రీతిఁ బొందిరి. 406

క. కమలజుపంచినక్రియ యా,గమువైష్ణవముగఁ జేసి కల్పించిరి భా
గము విష్ణున కం దతఁ డ,య్యమరుల మునివరులపై దయను గగనమునన్. 407

వ. అదృశ్యుం డై నిలిచి వారలతో ని ట్లనియె. 468

క. నాపంపునను బ్రవృత్తి,వ్యాపక యైనట్టిసత్కి ్రియం జేసితి ది
ట్లీపుణ్యంబునకును ఫల,రూపం బగుదాని నే నిరూపింతుఁ దగన్. 409

వ. మరీచి యంగిరసుం డత్రి పులస్త్యుండు పులహుండు క్రతువు వసిష్ఠుఁ డనువీర
లవ్వారిజభవునకు మానసపుత్రు లిమ్మహాత్ములు నట్టివార వేదాచార్యులు య
జ్ఞ కార్యధుర్యులు వీరువిధింప సర్వయజ్ఞంబులును మానవులు మానసీయంబులు
గా నడప మీకెల్లను నయ్యాగంబుల భాగంబులుగలిగి తద్భాగంబుల నాప్యా
యితులై యుపబృంహణంబు నొందువారలు సనకసనసనందన సనాతన కపిల
సనత్కుమారులు పరమేష్ఠిమనోనిర్మితులు సహజజ్ఞానవిజ్ఞానులు నివృత్తిపరులు
నై సాంఖ్యయోగంబులకుం బ్రవర్తకు లగుచుండుదురు వీరలచేత మోక్ష
ధర్మంబులు సువ్యంజితంబు లగుమీకుం దల్లియుం దండ్రియుగురుండును నివ్వి
రించియ మదీయానుశాసనంబున నితండు సర్వానుశాసకుం డై వర్తిల్లువాఁడు
మత్ఫాలప్రభవుం డైనరుద్రుండు సర్వలోకారాధనీయుండును సకలవరప్రదుం
డునుం జుండీ మీరు వొండు వేదోదితకర్మంబు లిక్కమలభవుండును మరీచ్యాది
ప్రజాపతులునుం బంచినట్లు నడవం గలయవి యిది కృతయుగం బనుపేరింటి
యుత్తమకాలంబు దీనియందుఁ బశువులు హింస్యంబులు గావు సంశయంబు
వలవ దని నిర్దేశించిన. 410

క. మునులును సురలును విష్ణు,న్వినుతించి నమస్కరించి నిజపదములకుం
జనిరి పరమేష్ఠి[1]యొకరుఁడ,చన కచ్చట నిలిచె హరియు సన్నిహితుం డై. 411

తే. హయశిరోభాసితుండును హస్తకలిత, లలితదండకమండలూజ్జ్వలుఁడు సాంగ
వేదముఖరముఖుండు నై యాదరార్ద్ర,దృష్టి నిగుడంగ నిలిచి యద్దివిజముఖ్య.

వ. కాఁగలించుకొని నీవు సర్వంబునకును విధాతవు గురుండవు ప్రభువవునయి నడ
పును నీయందు సర్వభారంబునుం బెట్టి సుఖినై యుండెద నడపుట నీకెప్పుడేనిఁ
గడిందియై తోఁచె నప్పు డేను దోఁచి సమస్తంబును సునీతంబు సేయంగల
వాఁడ ననియెఁ దదనంతరం బావిష్ణుం డంతర్హితుం డయ్యె నిట్లు యజ్ఞంబులం
దగ్రభాగార్హుండును యజ్ఞధారియు నైనయప్పద్మనాభుండు ప్రవృత్తిధర్మంబు
బ్రహ్మాదులకుం గృత్యంబు సేసి నివృత్తిధర్మంబునందు నిష్ఠుండును విద్యా సహా
యుండును నై సర్వగతుం డగుచుఁ జరియించు నని చెప్పి యప్పారాశర్యుండు.

క. మొదలఁ గలిగించి జగములఁ, బదిలంబుగ నునిచి వానిఁ బదపడి తనయం
దొదిఁగించి మఱియు నెమ్మెయి, నుదారగతి నడపుచిన్మయుని గొలుతు హరిన్.

ఆ. అజుని విశ్వరూపు నమరుని సర్వమ,రాధినాథు నాద్యు సాంగవేద
వేదితవ్యు నాత్మవేద్యు నీశాను న,వ్యయుఁ దపగిఫలత్రు నాశ్రయింతు. 415

---

1 యొక్కఁడు.

వ. అని మఱియు ననేకప్రకారంబుల నప్పరమమునిఁ యప్పుడు భావంబున నెల
కొన్ననారాయణుం బ్రస్తుతించి మమ్ముం గలయ నవలోకించి పూర్వవృత్తాం
తంబు ప్రజ్ఞాదృష్టిని నాకన్నయది మీ కెఱిఁగించితి విష్ణునిదివ్యవచనంబుల
చొప్పున నడచునది యప్పరమేశ్వరుం గొలువుండు వేదవాక్యంబులం దత్పరి
కీర్తనంబు సేయుం డనియె నేము నట్ల కాక యని ఋగ్యజుస్సామంబుల
నాత్రిథాముం బ్రస్తుతించి మనంబుల నారాధించితి మని చెప్పి వైశంపాయ
నుండు వెండియు. 416

సీ. సర్వజ్ఞుఁ డగుపరాశరనందనునిచేత భాషితం బైనయుత్తరమపుణ్య
వృత్తంబు సదివిన విన్నను విప్రుండు వేదవేదియు రాజు విజయశాలి
యును వణిజుండు లాభోపేతుఁడును శూద్రుఁ డత్యంతసుఖయును నగునరేంద్ర
కన్య సద్వరకరగ్రహణంబు వడయ గర్భిణి యైనకాంత సద్గుణునిఁ బుత్రుఁ
ఆ. గాంచుఁ బ్రసవకాలకలయందు నెఱి దప్పి,యున్న బిడ్డ గలుగు నువిద సుఖక
రప్రసూతినిర్భరత నొందు వంధ్య సం,తానసిద్ధి సమ్మదంబు నొందు. 417

భగవన్నామసిర్వచనప్రకారము.

వ. మఱియు నెవ్విధంబునునోరథంబు లైనను సఫలంబు లగు ననిన విని జనమే
జయుండు గూఢంబు లగువిష్ణునామంబు లనిర్వచనంబులు వినవలతు వివరిం
పవే యనుటయు వైశంపాయనుం డమ్మహీనాయకునితో నర్జునుం డడుగం
గృష్ణుండు వివరించిన నిజనామంబుల నిరుక్తిఁ దెఱంగించెద నాకర్ణింపు
మప్పార్థుని బోధించుటకై యద్దేవుం డి ట్లనియె. 418

తే. నరుఁడు నారాయణుండు ననంగఁ బరఁగు, నిత్యపురుషులు నీవును నేనుఁ జూడ్ము
భువనహిత మాచరింపఁగాఁ బూని వేడ్క, వచ్చి [1]యిమ్మహిఁబుట్టినవార మనఘ.
వ. గూఢంబు లగుమదీయాభిధానంబులయర్థంబులు దేటపఱిచెద నాకర్ణింపుము.
క. నారము లనఁగా జలముల, పే రయనం బనఁగ నెలవు ప్రీతిగ నాకున్
నారము లయనం బగుటను, నారాయణుఁ డంద్రు జనులు నన్నుఁ గిరీటీ. 421
క. వసియింతు నే జగముల, న్వసియించుఁ జగము లెల్ల నాయం దిమ్మై
పాసఁగి వెలుంగుచు నుండుట, నసదృశగుణవాసుదేవుఁ [2]డనఁగఁ బరఁగుదున్.
క. వ్యాపించి రోదసీకుహ, రాపూర్ణత్వమున నునికి నధికక్రమణ
శ్రీపొలుపున విష్ణుం డను, దీపితనామంబునను [3]బ్రతీతుఁడ నగుదున్. 423
తే. దమమునాఁగలయుత్తమధర్మ మెడఁద,నలవఱిచిననున్నఁ గామించునార్యజనము
దివియు భువియు నానడుమన తేజరిల్లు, నట్టులగుట దామోదరుఁ డంద్రుననున్న.
ఆ. అన్నమును జలంబు నమృతంబు వేదంబుఁ, బృశ్ని యనఁగ నొప్పుపేరఁబరఁగు
నది మదీయగర్భ మగుట విదజ్ఞును, లనఘు పృశ్నిగర్భుఁ డంద్రు నన్ను. 425
క. ఖరరశ్మిలుఁ జంద్రాంశులు, ననలశిఖలుఁ గేశసంచయము నాకుం గా

---

1 యిమ్మొయిఁ. 2 డందురు నన్నున్. 3 బ్రదీప్తుఁడ నగుదున్.

వునఁ గేశవాభిధానం,బునఁ గొనియాడుదురు ననుఁ బ్రబుద్ధజనంబుల్. 426

క. ఋత్రము బ్రహ్మము నై లో,కత్రాణన మాచరింపఁ గావలసి పృథా
పుత్రా యగ్నిషోములు, చిత్రస్థితి వెలుఁగుదురు ప్రసిద్ధాకృతులన్. 427

వ. అని చెప్పి బ్రహ్మఋత్రపదంబులు విప్రరాజనిర్దేశంబు లగుట దేటపడం బలికి విప్రుల రాజుల మహానుభావంబులు విలసిల్లినయెడలు నిదర్శనంబులుగా నిరూపించి యుపన్యసించి యవియెల్ల నగ్నిషోమమాహాత్మ్యంబు గావు టెఱిఁగించి.

తే. బోధనస్థాపనంబులు బుధవరేణ్య,యగ్ని యును సోమఁడును జేసి యఖిలజగము
నఖిలహర్షముఁ బొందింతు రవ్యయప్ర,వర్తనత్వంబు దమయందు వఱలుచుండ.

క. అనఘా యగ్నిషోముల, ననుఁ గా భావింప జగమునకు నెపుడు హితం
బొనరింతుఁ దత్సంకృతములఁ, బొనరినమద్భవ్యనామముల వివరింతున్. 430

ఆ. పరమవరద లోకభావ నేశ్వర హృషీ
కేశ నామకము లహీనచిత్త
యనియు మఱియు నిట్టు లను యాగములభాగ
మాహరింతుఁ గాన హరియు నండ్రు. 431

సీ. గోవనమహి యది గుహలోనఁ బడకుండఁ జొండియొత్తుటను గోవిందుఁ డనియు,
[1]పీతంపురోమంబుచేత నొప్పార నావిష్టుం డగుట శిపివిష్టుఁ డనియుఁ
గర్షణక్రియ భూమిఁ గావింతుఁ జాయయుఁ గృష్ణంబు గావునఁ గృష్ణుఁడనియు
నలవడ సదసద్వ్యయంబును నాయందు సమవేతమై యున్కి సత్యుఁ డనియుఁ

తే. దాత్త్వికం బైన నాకు జాతత్వవికృతి, లేమి నజుఁ డనియును నది లేకపోయి
నపుడుతదనంతరక్షయ మంద కునికి,బుధు లధోక్షజుఁడనియుఁజెప్పుదురు నన్ను.

క. సత్త్వమునను నుండి తొలఁగమి, సత్త్వము నాచేతఁ జేసి సత్తఁ బొరయుటఁ
సత్త్వమయజన్ముఁ డగుటను, సాత్త్వతుఁ డనునామ మయ్యె జనవర నాకున్.

తే. చ్యుతము లేకున్కిఁజేసి యచ్యుతుఁడ వాత
ముఖ్యధాతుత్రయాకారమున శరీర
ధారకుఁడనై యున్కిఁ ద్రిధాతువును న
నంగఁ బరఁగుదు మునివచనంబులందు. 434

క. ఘృత మర్చిస్సంపద యయి, ఘృతార్చిరభిధాన మొందెఁ గ్రీడి వృషము వి
శ్రుతధర్మము ధర్మమయ, స్థితికతమున వృషుఁ డనం బ్రసిద్ధి వహింతున్. 435

తే. ఆదిమధ్యాంతములు నాకు నభయ లేమి,నై యనాదియమధ్యుఁడనంతుఁడనఁగఁ
జెల్లు పేళ్లులుశుచులు నాచెవులకింపు,లగుట మునులుశుచిశ్రవుఁ డండ్రు నన్ను.

ఆ. ఒక్కశృంగమునన యుర్వియొత్తితి వరా,హావతారలీల యతిశయిల్ల
నట్టు లగుటఁ జేసి యార్యజనప్రియ, నాకు నేకశృంగనామ మయ్యె. 437

---

1 పీతలోమంబులచేత.

క. వినుత మగులోకరేచన,మున నన్ను విరించుఁ డంద్రు బుధనుత [1]రవియం
దనుపాధికవిద్యాస్థితి, నునికిం గపిలాభిధాన ముల్లసిత మగున్. 438

క. విను యోగంబు హిరణ్యం, బనఁబరఁగును యోగగర్భఁ డగుటను విద్వ
జ్జనములు హిరణ్యగర్భం, డని ననుఁ గొనియాడుదురు మహాగుణశాలీ. 439

తే. నరుఁడు నారాయణుండు ననంగ లోక, రక్షణార్థంబు గాఁగ ధర్మమున కేను
బుట్టినాఁడఁ గావునఁ బొండుభూపతనయ,నాకుధర్మజుఁడనియెడునామమయ్యె. 440

వ. ఇట్లు వుట్టి గంధమాదనంబున నేను దపంబు సేయు చుండ నక్కాలంబునఁ
గాలాంతకుండు దక్షునియజ్ఞంబున కలిగిన నిది భీతిం బఱతెంచి నాయురస్థ్నా
లంబు నొందిన మదీయ కేశంబులు ముంజనిభంబు లగుటంజేసి ముంజకేశుం
డనుపేరు గలిగె నారుద్రుండు రౌద్రాకారంబున నయజ్ఞంబు వెనుకొని నాప
యింగవిసిన నొక్కయిషీక పరశురూపంబుగా నభిమంత్రించి యతనిపయిం బ్ర
యోగించిన నతండు దాని [2]ఖండితధారంబుసేయుటంజేసి ఖండపరశు వనునభి
ధానంబునుం గలిగె ననుటయు. 441

క. విని పార్థుఁ డిట్లు గలిగిన, యనియం దారుద్రునకొ జయము నీకొ క
ల్లైను దానితెఱుం గేర్పడ, వినఁ గౌతుక మొలసెఁ జెప్పవే విశ్వాత్మా. 442

శివకేశవులపరస్పరకోపప్రసాదములవిధము.

వ. అనిన విష్ణుం డర్జునున కిట్లనియె. 443

సీ. రుద్రనారాయణరూపప్రవర్తిత మూర్తిద్వయము రణమునకుఁ జొచ్చి
పరమసంరంభంబు వాటింప నుద్వేజితములయ్యె నఖిలభూతములు శ్రుతులు
మునులకుఁ దోఁపవయనలంబులాహుతుల్ గొనవయ్యెఁబగిలె దిక్కులనభంబు
ధరణి వడంకె భూధరములు దిర్దిరం దిరిగె దేవతలకు దిగులు సొచ్చె

తే. [3]నాననము పల్లటిల్లంగ నజుఁడు గలఁగె, నిట్టులెందునుసంక్షోభమెసక మెసఁగ
నావిధాత మునీంద్రులు దేవతలును, దన్ను వేష్టింప వచ్చె సత్వరము గాఁగ. 444

వ. వచ్చి రుద్రునకుం బ్రణమిల్లి సంప్రార్థనంబు దోఁప నిట్లనియె. 445

క. శివుఁడవు నీవు జగమునకు, శివ మొనరింపంగ వలదె చేయుము క్రోధ
ప్రవిహతి విష్ణుం డనఁగా, శివుఁ డన నొకఁ డాట దివ్యచిత్తము యెఱుఁగున్. 446

తే. నిగమవేద్య మద్వంద్వంబు నిర్గుణంబ,మూర్తమనియెడుతత్త్వంబుమూర్తిభేద
కలనమున లోకమున ద్విధాకారి యయ్యెఁ,గాక హరియన నీవనఁ గలదె వేఱు. 447

వ. అని బోధించి వెండియు. 448

క. నరనారాయణు లనఁగాఁ, బురహర జగదాది యైనపురుషులు మనముం
బరికింపఁ దన్మయత్వ,స్ఫురితులము ప్రసన్నదివ్యబుద్ధిం గనుమా. 449

ఆ. [4]తెలుపు మితని ననుడుఁ దేఱికోపంబువో, విడిచి నన్నుఁ దెలిచె మృడుఁడుపార్థ

---

1 కవియం. 2 ఖండీభూతంబు. 3 నానము. 4 తెలపు.....నన్నుఁ దెలిపె.

యేను నతనితోడ ని ట్లంటి మృదుసత్య, [1]పథ్యమునిమనోజ్ఞ భంగికముఁగ. 450

క. నిను నెవ్వఁ డెఱిఁగె నాతఁడు, నను నెఱిఁగినవాఁడ నిన్ను నమ్మిగ సేవిం
[2]చిన నటియ నన్నుఁ గొల్చుట, [3]యనువాదిత లేదు భేద మరయఁగ మనకున్.

క. శ్రీవత్సము శూలాంకిత, మై వెలయుం గాక యిప్పు డాదిగ నాకున్
నీవుచు మత్ప్రాణ్యంకో, ద్భావన శ్రీకంఠుఁ డనఁగఁ బరఁగుము శర్వా. 452

వ అని యివ్విధంబున. 453

క. ఇత రేతరమతిసంభా, నితలక్షణకలన మొంది వృషవాహనుతో
నతినిర్మలసఖ్యము నే, సితి బ్రహ్మాదులును సంతసిల్లిరి విజయా. 454

వ. మదీయనామనిర్వచనంబులును రుద్రునితోడిరణంబున నైనజయంబు తెఱంగు
ను నీ కెఱిఁగించితి. 455

క. నానారూపంబుల ని, ట్లేను బ్రవర్తింతు జగము లిన్నింటను నీ
శానుఁడు నభవుఁడు నమృతుఁడు, నైనళివుని నీవు గొలువు మర్జున యెపుడున్.

తే. ఏను రక్షింపజయము నీకెసక మెసఁగె, సమరమున శూలపాణి వై శత్రుకోటి
నీదుమునుమున వధియించునిపుడూన, తేజు రుద్రుఁగా నెఱుఁగుము ధీరచిత్త. 458

వ. అనియె నని చెప్పిన విని జనమేజయుండు. 458

క. అరుదే సర్వేశ్వరుఁ డగు, హరితోడుగ జయము గొనుట యర్జునునకు న
ప్పురుషోత్తముబాంధవు లై, పరఁగిరి పెఱవినుతు లేల పాండుసుతులకున్. 459

వ. అని పలికి యి ట్లనియె. 460

క. నారదుఁడు పరమపురుషుని, కారుణ్యము వడిసి వచ్చి క్రమ్మఱ నరునిన్
నారాయణునిం గాంచుట, సారమతిం జెప్పి తీవు సంయమివర్యా. 461

నరనారాయణనారదసల్లాపప్రకారము.

వ. తదీయసల్లాపనిశేషంబులు విన వలతుం జెప్ప మనిన నప్పుడమిఱేనికి వైశం
పాయనుం డి ట్లనియె. 462

క. నారదుఁడు వచ్చి నరునిన్, నారాయణుఁ గాంచి భక్తి నమ్రుం డైనన్
వా రతనికి నాతిథ్యము, గారవమున నడపి యడుగఁ గా వారలతోన్. 463

వ. అద్దేవమునిం యి ట్లనియె. 464

క. శ్వేతద్వీపంబున భవ, దాతతకృపఁ గాన బోలె నచ్యుతుఁ దద్రూ
పాతిశయము మీచందమ, యాతనికడఁ గంటి మిమ్ము నద్భుత మెసఁగన్. 465

క. శ్వేతులు నింద్రియవర్జిత, చేతస్కులు నైననరులఁ జెలువుగ [4]మానో
పేతులఁ గంటి నచట వా, రాతేజోమూర్తికిని దయాపాత్రంబుల్. 466

వ. అద్దేవుండు వత్సలుం డయి వారలతోడం గూడి విహరించు చుండు నామీఁదం
గృపసేసి క్షేత్రజ్ఞప్రకారంబు సకలంబును దేటపడ ననుగ్రహించి యాగామి

---

1 పదము నురుమనోజ్ఞ. 2 చినయతఁడు. 3 యనుపాధిత. యనువాసిగ. 4 మాని, వ్రాతులఁ.

నిజప్రాదుర్భావంబుల తెఱం గెల్ల నెఱిఁగించె శ్వేతద్వీపం బనునది శాంతిస్వరూపం బందు సూర్యసోమాంశువ్యాప్తియు వాయుసంచారంబును లే దాలోకనాథునకు నేకాంతికజనంబులం గడచినప్రియులు లేకునికి యెఱిఁగి యేకాంతినై యుండితి నవ్విభుండు వీడుకొలుప మీకడకు వచ్చితి నిచ్చట మీకుంగారుణ్యభాజనంబ నై యుండెద ననుటయు వార లతని కిట్లనిరి. 467

తే. పడసి తద్దేవుఁ గానఁ దదాభరణములు, వింటి నీవు ధన్యుండవు గంటి మేము
నచట నీయున్న తెఱఁ గెల్ల నిచట నునికి, మేలకాక యుండుము పరమేష్ఠితనయ.

క. దైవముఁ బిత్ర్యంబును ద, ద్దేవసమారాధనంబు దెల్లము శ్రుతిసం
భావిత మది తత్పరతన్, నీ వేకాంతి వయి నిలువు నిర్మలహృదయా. 469

ఆ. అనిన సంతసిల్లి యద్దేవమునిఁ వేయు, దివ్యవత్సరములు భవ్యతపము
నియతి నాచరించెఁ బ్రియమున వారు ద, న్నాదరింపఁగాఁ దదాశ్రమమున. 470

వ. అట్లేకాంతియై తపంబు నేసి యత్యంతశాంతి నొంది నారదుండు నరనారాయణుల వీడ్కొని హిమవన్నగంబునకుం జని తన[1]యాశ్రమంబునందు బృందారకాది విశిష్టపూజితుం డై యుండె ననిచెప్పిన విని సంప్రీతుం డైన జనమేజయుతో వెండియు వైశంపాయనుం డిట్లనియె 471

ఉ. పాండవవంశవర్య పటుపాపవినాశని యైనయిక్కథన్
నిండుమనంబుతో వినుట నీవు కృతార్థుఁడ వైతి శాశ్వతా
ఖండసుఖాత్మ విష్ణు నధికస్థిరభక్తి సమాశ్రయింపు నీ
కొండొకఁ డేల యిమ్మెయి మహోన్నతిఁ జేయు జగత్త్రయంబునన్. 472

క. లే వుభయలోకములు హరి, పై విద్వేషంబు గలుగు పాపాత్ములకున్
భూవర యట్టిజనులపిత్ర, దేవతలకు నరక మగుటఁ దెలుపును శ్రుతులన్. 473

క. హరి యాత్మ యెల్లవారికి, నరవర తనయాత్మపై మనంబున దృఢత
త్వరభావము లేనికుజనుఁ, బొరయవె యాపదలు వేఱ బోధన మేలా. 474

క. మునివరుఁడు గంధవతినం, దనుండు నాగురుఁడు గరుణ దళుకొత్తఁగఁ జె
ప్పినవాక్యంబులయర్థము, లనఘా యివి నీవు వీని నలవఱుపు మదిన్. 475

శా. విద్వన్మోదవిధాయి నిర్మలవచోవిస్ఫూర్తివిఖ్యాతుఁ గృ
ష్ణద్వైపాయను నీ వెఱుంగుము విభున్ నారాయణుం గా విప
శ్చిద్వంద్యం బగుభారతాధ్యయనముం జేయంగ శక్తుండు ధ
ర్మాద్వైతుండు సరోజలోచనుఁడ కా కన్యుండు తద్వాచ్యుఁడే. 476

క. బహువిధధర్మంబులు లో, కహితంబుగ నిట్లు సెప్పఁగా నిర్మలతా
మహనీయధిషణుఁ డగున, మ్మహాత్మునక [2]తీరుఁ గురుసమాజవరేణ్యా. 477

---

1 యోగాశ్రమంబు. 2 చెల్లు.

హయగ్రీవదేవమాహాత్మ్యాభివర్ణనము.

వ. అనిన విని సవిశేషసమ్మదుం డై జనమేజయుండు వైశంపాయనుతో హయశిరో భాసితుం డగువిష్ణుండు వేధకు సన్నిహితుం డయ్యె నని చెప్పితి వప్పురుషో త్త ముం డప్పు డేమిటికై యామూ ర్తివహించె నత్తెఱం గెఱిం గింపుమని యడిగిన నమ్మునిం యమ్మనుజపతి కి ట్లనియె. 458

సీ. ప్రళయకాలంబున జలముల విష్ణుండు యోగనిద్రారతి నొంది మేలు
కాంచి లోకంబులు గావింపఁ దలఁప నహంకార మెసఁగె బ్రహ్మాభిధాన
కలిత మై తన్నాభికమలంబునం దిట్లు జనియించి యా బ్రహ్మ సకలసృష్టి
కాదిభూతములుగ వేదముల్ నాలుగు గలిగించె నప్పు డక్కమలనాభు

ఆ. నందు మునులయించినట్టిగుణంబులు,మూఁటఁ దొలుత స త్త్వమునకుఁ దోఁపు
కలిమి [1]దాననుండెఁ గమలోద్భవుఁడు రజ, స్తమము లసుర లయ్యె ధరణినాథ.

క. [2]విను కైటభుండు నా మధు, వనఁ బేర్చినయద్భుతాత్ము లవ్వేదములం
గొని వేగ చని రసాతల,మున వైచిరి గాఢబంధములు నేసి నృపా. 480

వ. దాన నవ్వేధ విహ్వలించి. 481

క. లావును దృష్టియు గతియును, నావేదచయంబ నాకు నవి యడఁగిన నే
నేవిధి సృజింతు లోకను, లేవాఁ డీయెడఁ దలుఁగు నిం కెట్లొక్కో. 482

వ. అని పలవించి. 483

ఆ. విష్ణు బహువిధముల వినుతింప నజ్జల,శాయి హయశిరంబు సకలవర్ణ
భాసురంబు నైనపరమాద్భుతంపురూ,పంబు దాల్చి వేదపరత నొంది. 484

క. పాతాళమునకుఁ జని యం,దాతత మై ప్రణవరూప మగునాదం బు
ద్యోతితము సేసె నది యా, దైతేయులు విని పటుప్రతాపం బెసఁగన్. 485

క. ఆనాదము వెసకుం జన, దానవరిపుఁ డొండువలనఁ దా నరిగి తదీ
యానూనబంధపీడిత, లైనశ్రుతులు విడిచి తెచ్చి యజునకు నిచ్చెన్. 486

తే. ఇచ్చియెప్పటియట్ల యహీంద్రతల్ప,శయనుఁడై యుండె నట తమచనినచోట
నెవ్వరినిగానకాఁదైత్యు లెచటశ్రుతులు, దారు మునువెట్టి రందు సత్వరముగాఁగ.

ఆ. అరిగి యచట వాని నరసి కానక రభ,సమునఁ గలయఁ దిరిగి శార్ఙ్గి గాంచి
యుద్ధమునకుఁ బిల్వ నద్ధరణీధరం, డడరి సమయఁ జూచె నసురయుగము. 488

వ. ఇట్లు విష్వక్సేనుండు సృష్టికార్యంబు నిర్విఘ్నంబుఁ జేసిన విధాత యప్పని సు నీతంబుసేసె నాఁటనుండియు హయశిరోమహితయగునమ్మూర్తిదక్కి-నమూ ర్తు లకంటె నెక్కు డయ్యె నాజగత్కర్తను వేదంబులు నాశ్రయించి యుండు నని చెప్పి వెండియు. 439

క. హరిసత్త్వాదిగుణంబులఁ, బొరిఁబొరిఁ గలిగింపఁ బెంపఁ బొలియింపఁగ భూ

---

1 దాననుండి కమలో. 2 విను కైటభుండు మధువును, ననఁ బేర్చిన.

వరయవి యెక్కు–వఁదక్కు–వఁ,బొరయుచుఁ బరివ ర్తనంబుఁబొందుచు నుండున్.

క. గుణవంతుఁడు గుణరహితుఁడు, గుణకల్పనతత్పరుండు గుణనాశనచే
పుణశాలి గుణనిబద్ధుఁడు, గుణమోక్షణకరుఁడు శార్ఙ్గి కురుకులముఖ్యా. 491

క. విను నా రాయణపరములు, జననాయక వేదములును జన్నంబులుఁ ద
క్కినపుణ్యసమారంభము,లును రసముఖగోచరంబులును భూతములున్. 492

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనుతో నేకాంతికజనులు లోకోత్తరు
లని చెప్పి తయ్యేకాంతికత్వం బెట్టిది యెఱిఁగింపవే యనుటయు నతం డతని
కి ట్లనియె. 493

ఆ. సాంఖ్యయోగపరమసారభూతం బిది, మున్ను వింటి యుద్ధమునకుఁ జొరక
కరుణ నార్జు్నఁ డైనగాండీవి బోధింపఁ, గృష్ణుచెప్పినట్టి గీతలందు. 494

వైశంపాయనుఁడు జనమేజయున కేకాంతికధర్మ మెఱిఁగించుట.

క. నిర్మల మగునేకాంతిక, ధర్మము నారాయణోదితం బై క్రియలం
గర్మథఁ డగుబ్రహ్మమతిని, థార్మికవర యొలసె నతఁడు దయ సిగురొత్తన్.495

క. దక్షునకు నెఱిఁగించిన, దక్షుఁడు బోధించెఁ దనదుదౌహిత్రు జగ
చ్చక్షుని నాసవిత్రుండు మ,నుక్షితిపతి కిచ్చె నవ్వినుతధర్మంబున్. 496

క. మను విక్ష్వాకున కొసఁగె న,తనివలనఁ దదీయయోగ్యతాకలితులు స
జ్జనములు వడసి రనేకులు, విను నారాయణునిచేత విని నారదుఁడున్. 497

క. తగియెడుశిష్యుల కొసఁగెను, జగతీశ్వర యిట్టు లది ప్రశస్తం బై యి
జ్జగములఁను గలిగె విను మ, య్యగాధధర్మంబు దుష్కృతాప్రాప్య మగున్.

క. దాని కహింసయ మూలము, దానన హరి ప్రీతుఁ డగు నతం డన ధరణీ
జానీ క్షేత్రజ్ఞుం డనఁ, గా నొక్కఁడ యగుట దెలియఁగా వలయుఁ గడున్.

క. ఏకద్వ్యాత్రిచతుర్వ్యూహ, హాకారతఁ దోఁచు చుండు హరి భక్తజనా
లోకమున వాసుదేవా, ద్యోకగ్రిప్రాప్తముగఁ దత్తదుచితసూక్ష్మార్తిన్. 500

తే. వాసుదేవుండు ప్రథమంబు వసుమతీశ
యోలి సంకర్షణుండుఁ బ్రద్యుమ్నుఁడును ద్వి
తీయకంబుఁ దృతీయంబుఁ దెల్ల మచ్చ
తుర్థ మనిరుద్ధుఁ డిట్లు చతుర్వ్యూహములు. 501

క. ఈనెలవులఁ దోఁచును హరి, దా నొక్కఁడ యింద్రియప్రతతి కంధం డే
కానూనభక్తి కగపడు, దానికిఁ దపమును శమంబు దమమును వలయున్. 502

క. శాంతిపరినిష్ఠనకు నే,కాంతికధర్మంబు గరతలామలక మగుం
జింతాతంతుత్రుటనా, త్యంతవిదగ్ధంబు సూవె యది మనుజేంద్రా. 503

క. అనిన నతఁ డిట్టిధర్మము, గొనియాడక వ్రతము లొండు గోరి నడపఁగాఁ
బని యేమి యెఱిఁగింపుము, జననులచందంబు నాకు సంయమివర్యా. 504

క. అని యడిగిన వైశంపా,యనుఁ డతనికి నిట్టులనియె నది గల దధిపా
విను సా త్త్వికమును రాజస,మును దామసమును వికారములు మానసముల్.
తే. వికృతులందును సత్త్వస్థవిధము మేలు, దాన హరిఁ బొందవచ్చు నతండునడపుఁ
దత్ప్రకారులకుశలంపుఁదంత్ర మెల్ల, వార లేకాంతికులు పెఱవారి వినుము.
క. కలగొన రాజసతామస,ము లయినభావములు వికృతిఁ బొందింపఁగ మ
ర్త్యుల కేకాంతికవృత్తిని, నెలకొనఁగా నెట్లు వచ్చు నిర్మలధిషణా. 507
క. వానికిఁ బ్రవృత్తిలక్షణ, తారూఢం బైనధర్మ ములవడు హరికిం
గారుణ్యపాత్రములు గా, రారయ వా రన్యపథసమాశ్రితు లగుటన్. 508
క. ఏకాంతిజనంబులు సు,శ్లోకుం డగుహరిమనంబులో నుండుదు రా
లోకింప వారి కతనికి, నేకత్వము గలదు దెల్ల మిది వేదములన్. 509
క. ఈతెరువు మద్గురుఁడు సం,ప్రీతిని దయ నన్ను నాదరించుచుఁ జెప్పెం
జేతశ్శుద్ధికలనమెయి, వీతదురిత మైనభంగి విన్నది యధిపా. 510
క. చాలిన నీవును హరి ని, ట్లాలోకింపుము నిరంత రానందశ్రీ
శాలి వగు దనిన నాభూ, పాలోత్తముఁ డాతపస్వి పతి కిట్లనియెన్. 511
తే. వేదములు సాంఖ్యమును యోగవిధియుఁ బాశు
పతముఁ బాంచరాత్రంబు నా బహువిధములఁ
జెల్లుబోధసాధనముల కెల్ల నిష్ఠ
యొక్కటియె యివి భిన్ననిష్ఠోదితములొ. 512
వ. నా కెఱిఁగింపవే వీనికిం బ్రవర్తకు లెవ్వారు వారలం జెప్పుమని యడిగినజనమే
జయునకు వైశంపాయనుండు. 513
ఉ. ద్వీపమునం బ్రబోధపరిదీప్తుని వేదనిధానమున్ జగ
ద్వ్యాపకతేజు గంధవతియందుఁ బరాశరసంయమీశ్వరుం
డేపురుషోత్తనుం 1బడసి యీడ్వతమోన్నతి నొందె లోకశి
క్షాపరు భారతాధ్యయనకారకుఁ గొల్చెద నమ్మహాత్మునిన్. 514
వ. అనుచుం గృష్ణద్వైపాయనధ్యానపరాయణుం డగుచుం బలికి యాభూవిభున
కభిముఖుం డై. 515
క. విను మీతంత్రంబుల కె,ల్లను నరయఁ బరాయణం బలఘుతరసంవి
త్తనుఁ డగునారాయణుఁ 2 డ య,తనిఁ బొందఁగబుజువులగుపథములివియధిపా.
వ. వేదంబులకుం బ్రవర్తకుండు నారాయణనందనుం డపాంతరతముం డనుపేరం
బ్రసిద్ధుం డగువేదవ్యాసుండు సాంఖ్యంబునకుం గపిలుండును యోగంబునకు
హిరణ్యగర్భుండును బాశుపతంబునకు శివుండును బాంచరాత్రంబునకు విష్ణుం
డును బ్రవర్తకులు పాంచరాత్రంబు వైష్ణవంబనం బరఁగు ననిన విని యజ్జనపతి

1 బడసె సీద్యతమోన్నతి నొప్పులోక. 2 డా,తని బొందఁగ.

యమ్మునిపతితో వేదవ్యాసుండు పరాశరపుత్రుం డని చెప్పి తప్పరమాముని కి
నారాయణనందనత్వం బెట్లు వచ్చె ననుటయు నతం డతని కి ట్లనియె. 517

సీ. హిమవన్న గంబుపాదమున మహాభారతం బొనర్చి పరిశ్రమంబు దోఁప
భావించి శిష్యులు గావించుపరిచర్యఁ దద్వినోదనపరత్వమున నొంది
వారికి వేదార్థభారతార్థంబులు సాత్యవతేయుండు సదయబుద్ధి
నెఱిఁగించు చున్నట్టియెడ నేను లోనుగాఁ గొందఱు తత్పాదవందనంబు
తే. భక్తిఁజేసి నారాయణప్రభవుఁ డంద్రు, నిన్నుఁగృపఁజెప్పవేమాకు నిర్మలాత్మ
యత్తెఱం గని యడిగిన నమ్మహాను,భావుఁ డత్యంతకరుణార్ద్రభావుఁ డగుచు.
వ. మాతోడ ని ట్లనియె. 519

వేదవ్యాసునకు నారాయణనందన్వంబు గలిగిన ప్రకారము.

సీ. ఆదికాలమునఁ బ్రజాభిసర్గమునకు నారాయణుఁడు నిజనాభిపద్మ
మున బ్రహ్మఁ గల్పింప భూతసంఘమ్ముల నెల్ల నాతఁడు సృజియించె నతని
ముఖమున బహువేదములు ప్రసరింపఁగఁ జేసి వానికి మేలు సేఁత బుద్ధిఁ
దలఁచి యవిష్ణుండు నలఘుబోధుని నపాంతరతముం డనియెఁడుతనయుఁ జిత్త
తే. మునన కల్పించి యతిభక్తి మ్రొక్కి నిలిచి
యున్న యక్కుమారుని శ్రుతు లన్ని యును దృ
ఢావధానుండ వై విని నీవు వాని
నంచితవ్యాస మొందింపు మనియెఁ బ్రీతి. 520

ఆ. అనిన నట్లకాక యని యయ్యపాంతర, తముఁడు వేదభేదనము నొనర్చె
దాని కవిభుండు దద్దయుఁ బ్రీతుఁ డై, వత్సలత్వగౌరవం బెలర్ప. 521

క. వేదవ్యాసుఁడ రమ్మని, యాదరమునఁ బిలిచి నాకు నాత్మజుఁ డై సం
పాదించువాఁడ వధికా, హ్లాదము మన్వంతరంబు లన్నిటియందున్. 522

క. అని యానతిచ్చి మఱియును, జననంబులు నీకుఁ గల్గు సంయమిమాన్యా
యనియుఁ బలికి వెండియు ని, ట్లనియెను విష్ణుండు పేర్చునర్మితోడన్. 523

క. నాచరితంబులుఁ బ్రై లో,కాచరణంబులును ధర్మ మఖిలంబు మదిం
జూచి త్రికాలజ్ఞత్వస,మీచీనత వెలయు మునులు మేటి యనంగన్. 524

క. ఉత్తరకాలంబున లో,కోత్తరుఁడు వసిష్ఠపౌత్రుఁ డుదితజ్ఞానో
దాత్తుఁడు పరాశరుం డను, నుత్తమసంయమికిఁ బుట్టు దుజ్జ్వలతేజా. 525

క. నీవలనన కలిగి కురు, శ్రేష్ఠావలయం బేలునట్టిజనుతు లనోఘ్య
న్యవిష్టరోషు లై రణ, సేవనమునఁ గులము తఱచు సెఱుతురు వత్సా. 526

తే. కాలములకీడుకతమునఁ గలఁగఁబడిన, వేదముల నీవు నాఁడును విమలబుద్ధి
నంచితవ్యాస మొందించి యఖిలదివిజ,మునిగణముల కొనర్తుసమ్మోద మనఘ.
తే. ధర్మసందేహాములు నీవు నిర్మలంపు, వాక్యములఁ బాపి జగములవార లెల్ల

నఖిలసంశయచ్ఛేత్తపుణ్యాత్మకుండు, లోకహితవాణి యనఁగ సుశ్లోకుఁడగుదు.
క. రాగిత్వము విడువదు నిను, రాగవిదూరుఁ డగుసుతుఁడు ప్రభవించును నీ
కాగమవిధానబుద్ధియు, యోగము సాంఖ్యంబు మది సముదితంబు లగున్.529
వ. అని నిర్దేశించి నీవు నిజేచ్ఛం బ్రవర్తింపు మని పలికి యద్దేవుం డంతర్హితుం
డయ్యె నిది మదీయనారాయణసంభవత్వంబు తెఱం గేను యమనియమ
నిరూఢి నిర్మలతపఃకలనంబు చిరకాలం బాచరించి యప్పురుషోత్తముకారు
ణ్యంబు నామీఁద నంతకంతకు నెక్కు డగునట్లు సేసితి నని మద్గురుండును
ద్రికాలవేదియు నగువేదవ్యాసుండు సెప్పె నని చెప్పి వైశంపాయనుండు జన
మేజయునితో వెండియు ని ట్లనియె. 530
సీ. అట్లు ధర్మజుండు నారాయణనారదసంవాదకథ విన్న సమయమునను
నారదుఁ డచ్యుతుకారుణ్య మమ్మెయిఁ బడసి క్రమ్మఱి వచ్చి బదరికాశ్ర
మమున నారాయణు మన్ననతోడిసంభాషణంబును గాంచి పరమతపము
దాఁ జేత యెఱిఁగించి తదనంతరంబ యయ్యమరమునీంద్రుఁ డే మడిగినట్ల
ఆ. యడుగ ధర్మనందనాదులుఁ గృష్ణుండు, వినఁగ మద్గురుం డతనికిఁ జెప్పె
సురలు మోక్షధర్మపరులు గా కథ్వరా, యత్తచిత్తు లైనయత్తెఱంగు. 532
వ. ఇట్లు సెప్పి. 532
క. వేదవ్యాసుఁడు సుముఖత, నాద్వైపతమునికిఁ జెప్పె హయశిరుఁ డగుదా
మోదరునిదివ్యలీల స,మాదరమున ధర్మనందనాదులు వినఁగన్. 533
వ. అని చెప్పి వెండియు. 534
క. నిజనామనిర్వచనములు, విజయుం డడుగంగ నెల్ల వియు నెఱిఁగించెం
ద్రిజగద్భజనీయపదాం,బుజుఁ డగుకృష్ణుండు భరితపుణ్యచరిత్రా. 535
వ. ఇ ట్లగుట ము న్నెఱిఁగించితి. 536
క. వేదాదు లైనపథము ల,భేదస్రాప్యంబు లగుట ప్రియ మెసఁగఁగ న
వ్వేదవ్యాసుఁడు సెప్పె స,మాదరమునఁ బార్థుఁ డడుగ నందఱు వినఁగన్.537
క. ఏకాంతికధర్మము సు,శ్లోకుం డగునాతఁ డడుగ లోకోత్తర యా
లోకారాధ్యుఁడు సెప్పె ద,యాకరమతి కృష్ణధర్మజాదులు వినఁగన్. 538
క. దైవవశంబున నేఁడును, నీ వడుగఁగ నింతవట్టు నిస్సందేహం
బై వఱలఁగ నేఁ జెప్పితిఁ, బావన మిది యసదృశంబు పారవముఖ్యా. 539
వ. అని పలికి నారాయణనారద[2]సంవాదాదికం బైనయివ్వాఙ్మయం బంతయుం
జెరొక్కని. 540
క. నారాయణీయ మగునీ, సారాఖ్యానంబు వినినఁ జదివిన సంప
త్తారోగ్యాయుస్సద్గతు, లేరికి నైనం గురుతీశ్వర కలుగున్. 541

---

1 కరణంబు. 2 సంవాదం బైన; సంవాదితం బైన.

వ. అనిన విని యత్యంతాహ్లాదభరితాంతఃకరణుం డయినయక్కార వేంద్రుతో నమ్మునీంద్రుం డిట్లను నిట్లు సకలలోకసంభావనీయసత్కథ లాకర్ణించి సముదీర్ణసంప్రీతుం డగునప్పాండవాగ్రజుండు. 542

తే. అమరతటినీసుతున కిట్టులనియె రాజ,ధర్మ ముఖ్యంబు లగుసర్వధర్మముల నుదాత్తకృప నెఱిఁగించి తత్యుత్తమంపు,ధర్మ మెయ్యది సెప్పుము ధర్మనిత్య. 543

వ. అనుటయు నాదేవవ్రతుం డన్నరదేవోత్తమున కిట్లనియె. 544

చ. అరయఁగ ధర్మతంత్రములయందు నిరర్థము లే దొకండు నె
వ్వారిమది యెందు వ్రాలెఁ దగ వారలు డానిన పూని యాచరిం
తు రదియ వారి కిష్టఫల[1]దోహనకార్య మెనర్చు నెల్లెడం
బురుషులఁ జూడమే తమకుఁ బోలినధర్మములఁ వెలుంగఁగన్. 545

ఇంద్రునకు నారదుఁడు సెప్పినభృగునామకవిప్రుసిచరిత్రము.

వ. అది యట్లుండె నప్రతిహతగతియై చరించుచుండి యొక్కనాఁడు నారదుం డాఖండలుపాలికిం జనిన నతం డతనికి సముచితసత్కారంబు లాచరించి సుఖాసీనుండై యున్న యమ్మునివరునాననంబునం జూడ్కి నిలిపి నీవు మెలంగునెడ నెద్దియేనియు నాశ్చర్యంబు గన్నయది గలదే యని యడిగిన నమ్మహితాత్ముం డమ్మహేంద్రునకుం జెప్పినకథసెప్పెద నది భవత్ప్రశ్నంబునకుత్తరంబై యుండు దాని వినుము భాగీరథీదక్షిణతీరంబున మహాపద్మం బనియెడుపురవరంబునఁ గులశ్రేష్ఠుం డగుభృగుం డనువిప్రుండు గలం డప్పురుషవరుండు. 546

సీ. ధర్మనిత్యుండు సత్యవ్రతపరుఁ డహింసాశాలి యింద్రియజయవిభాసి
నిజకర్మతృప్తుండు నిష్కపటుఁ డంచిత న్యాయసంప్రాప్తధనముల దేవ
పితృతిథిజ్ఞాతి మిత్రకార్యములు నిర్వర్తించు సువినయవంతు లైన
తనయులఁ గన్నాఁడు ద న్నెల్లవారును వినుతింప మన్నాఁడు దనమనమున

తే. నెట్టికృత్యంబు మేలొ యే నెద్ది సేసి
కృతపరాయణధర్మతా స్థితి వహింతు
నొక్కొ యని చింతఁ బొందుచు నుండు నాత్మ
నిష్ఠ యలవాటు కాంక్షించి నృపవరేణ్య. 547

వ. ఇట్లుండ నొక్కనాఁడు. 548

తే. తనగృహంబున కతిథియుదాత్తుఁడొక్క,బ్రాహ్మణుఁడువచ్చెవచ్చినఁబరమభక్తి
యుక్తినాతిథ్య మెనరించియున్నయప్పు, డమ్మహాద్విజుతోడ నిట్లనియెభృగుఁడు.

సీ. అనఘ నీమధురవాక్యంబులఁ జేసి మిత్రత్వంబు వొంది మదాత్మవగతము
నీ కెఱిఁగించెద నీవు నెయ్య మెలర్ప హిత ముపదేశింపు నేను నియతి
నాత్మావలోకన మాచరించెద నని తోడఁగుదు నది యలవడదు నాకు

---

1 దోహలకార్య.

లోకసామాన్యగుణాకలనంబున బద్ధుండ నగుట నెబ్బంగి నాత్మ
ఆ. నాత్మయంద కని యనామయత్వముఁ బొంది
ఖండరహిత మగుసుఖమున మునిఁగి
యుండువాఁడ భూసురోత్తమ చెప్పవే
యనిన నతని కిట్టు లనియె నతఁడు. 550

క. ఏనును నిట్టుల మోహా, ధీనుఁడ నై యాత్మ గాంచు తెఱఁ గొలయుటకుం
బూని పడుదు నెయ్యదియో, కానం దెరు వాశుభ ప్రకలనంబునకున్. 551

ఉ. కొందలు బ్రహ్మచర్యమునఁ గొందలు భవ్యగృహస్థధర్మముం
బొందుటఁ గొంద ఆర్ద్రతపముఁ వనభూమిఁ దగం జరించుటం
గొందలు నిష్క్రియత్వమునఁ గొందలు యజ్ఞవిధానశాలితం
గొంద అనూనదానములఁ గోరి యొనర్తురు నిత్యసౌఖ్యమున్. 552

క. జననీజనకారాధన,మున గురుభక్తిని సువృత్తమున శాంతిని దాం
తిని సత్యమున నహింసను, విను కాంతురు మోక్షపదము వేర్వేఱ జనుల్.

వ. అట్లు బహువిధంబు లగుధర్మద్వారంబులు గలవు గలిగినకలుచ నెల్లవారికి
నాత్మానందం బలవడ నేర్చునే యొక్కటి యుపదేశించెద నాకర్ణింపుము. 554

తే. నైమిశారణ్యమునయందు గోమతి యనఁ
బరఁగు నుత్తమనది [1]మహాపద్మ మనఁగఁ
గలదు [2]పుణ్యహ్రదము దానియలఘు[3]తటత
లంబు నెలవుగా నుండు నాగం బొకండు. 555

క. ఆతీర్థోత్తమమున మాం,ధాతృఁడు లోనుగ విశిష్టతపముల నిహలో
కాతిశయముఁ బరలోక,ద్యోతనముం బడసినారు దొల్లి యనేకుల్. 556

వ. అప్పుణ్యక్షేత్రంబున.

తే. పద్మఁ డనువేరియన్నాగపతి యుదాత్తుఁ
డఖిలధర్మజ్ఞుఁ డతులదయాన్వితుండు
సుజనసంభావ్యమానుఁ డస్తోకపుణ్య
నియతనిత్యుఁ డాగంతుకప్రియతముండు. 558

ఉ. ఆతనిఁ గానఁ బొమ్ము ప్రచురాదరణంబున నీదుకోర్కి సం
ప్రీతిగఁ దీర్చు నాగుణగరిష్ఠుఁడు నాపలు కూఁదు మన్న మో
దాతిశయంబు నొంది భృగుఁ డాధరణీసురవర్యతో మహా
త్మా తెలి వొందె నామనము తావకపావనవాక్యసంపదన్. 559

క. అని పలికి యిట్లనియె ని, ద్దినశేషము రాత్రియును మదీయనివాసం

---

1 అ. మహాప్రథితి నసఘు. 2 పుణ్యపురము. 3 తరత,టంబుతలమున నాగాహ్వయం బొకండు.

బున నిలుపు నిలిచి మత్పా, వనుఁడవు గావలయు గౌరవశ్రీభరితా. 560
క. అనిన నతఁ డట్ల చేయ నత,నిఁ బూజించుటను మధురతరసల్లాపం
బున ధర్మసత్కథావ, ర్తనమున నక్కాలమతఁ డుదాత్తతఁ గడపెన్. 561
క. వేగిన నామంత్రితుఁ డై, యాగుణనిధి వీడుకొలిపి యతఁడు ప్రయాణో
ద్యోగంబు సమీచీనవి, ధాగరిమప్రౌఢవృత్తి దగ నొనరించెన్. 562

భృగుం డనువిప్రుండు పద్మం డనుసర్పరాజుం గనవచ్చుట.

వ. ఇవ్విధంబున నుద్యుక్తుం డై భృగుండు బంధుమిత్రజనసమ్మతం బగుతెఱంగునం
గదలి యెడనెడ బహుతీర్థసేవనంబు సేయుచుం జని పుణ్యం బగునైమిశా
ర్ణ్యంబుసొచ్చి గోమతీతీరంబుసేరి సుప్రసిద్ధం[1]బగుమహాపద్మహ్రదంబు తటంబు
నం బొలుచుభుజగేంద్రమందిరంబు గాంచి తగం బ్రవేశించె నట్టియెడ. 563
తే. భక్తితోడ నన్నా గేంద్రుపత్ని యెదురు,వచ్చి తోడ్కొనిచని యర్చలిచ్చి మీర
లిందు రాకకుఁ గారణ మేమి సెప్పుఁ, డెడ్డి పనిచినఁ జేసెద నిర్ధచరిత. 564
వ. అనుటయు నమ్మహీదేవుండు దేవీ భవదీయపతిం గాన వచ్చితి నెచోఁ నున్న
వాఁ డవ్విభుం గానిపింపు మనిన నతని కాభుజంగాంగన యి ట్లనియె. 565
క. తనకు నెలవరుస వచ్చిన, నినరథవహనమున కాతఁ డేఁగినవాఁ డే
డెనిమిదిదివసములకు నిట, నసుదెంచుం దథ్య మిది ప్రసాదప్రవణా. 566
క. అతని తెఱం గిట్టిది వాం,ఛిత మెయ్యది యిత్తు ననఘు చెప్పు మనుడు నా
సతి కిట్లను భృగుఁడు భవ, త్పతిఁ గనుటయ కాక వాంఛ దక్కునె గలదే.
వ. అయ్యురగవల్లభువచ్చునంతకు నుల్లవనంబున నిలిచెద నవ్విభుండు వచ్చినప్పుడ
మఱవక నాతెఱం గెఱిఁగింప వలయు నని పలికి పోయి భృగుండుగోమతీతట
పుణ్యారణ్యంబున జప్యపరుండును నిరాహారుండునునైయుండె నట్లుండ నాభు
జంగపతిబాంధవులు పదీయపత్నీపుత్రసహితంబుగా నమ్మహీసురవరుపాలికిం
జనుదెంచి మృదుమధురవాక్యంబుల ననునయించి నీ వాహారంబుగొనక నిలు
వం దొడంగిననాఁటికి నేఁ డాఱవదినం బయ్యె నే మతిథిపూజాపరులము మా
కు ధర్మవిరోధంబుగాకుండ మాచేయునాతిథ్యంబు నాదరింపు మస్మత్ప్రార్థనం
బున నన్నంబుఫలంబు మూలంబు మఱియు నెయ్యదియైనను భుజించి మమ్ము
రక్షింపవే యనిన వారలతో నాసుప్రతశీలుం డి ట్లనియె. 568
ఉ. ఇం తన నేల యేను భుజగేశ్వరరాకయ వార్చినాఁడ నా
[2]కం తవునంతకుం గుడవ నాఁకలి నీళ్లులు ద్రావఁ దృష్ణ యొ
క్కింతయు లేదు గా కలిగి యే యటవీస్థలి కేఁగుదెంచి యే
కాంతమ యున్న వాఁడ నియమాభిరతుఁ డను నేఁప నేటికిన్. 569
క. మీకును ధర్మవిరోధము, గాకుండుట కేన పూఁట గారవమున నా

---

1 అ. బగునాగాహ్వయపురంబునం బొలుచు. 2 కంతకు నన్నము గుడువ,

లోకింపుఁ డింక దివసయు, గాకలనముఁ గల్గ వ్రతసమా ప్తియుఁ గలుగున్.
క. వినుఁ డష్టమ మగుదివసం,బున ముద మారంగ నిందు భుజగేంద్రుఁడు రా
కునికి గలిగెనేనియుఁ బర, దినమునఁ గుడిచెద భవన్మతిం బ్రియ మెసఁగన్.
వ. మీర లిత్తెఱంగున కనుజ్ఞ నేయ వలయు నని సంప్రార్థనీయస్వరంబునం బలి
కిన వార లందఱు నొడంబడి నిజనివాసంబులకుం జని రయ్యష్టమదివసంబున.
క. వరుసదినంబులు [1]దీఱిన, నరవిందాప్తుండు దనకు ననుమతి నేయం
గురువంశముఖ్య తగ న,య్యురగాధీశుండు విభవ మొప్పఁగ వచ్చెన్. 573
ఉ. వచ్చిన [2]సంభ్రమంబుగరువంపుఁ జెలర్పున [3]నుల్లసిల్లి మే
నచ్చుపడంగ జేయఁ జెలు వాభుజగేశ్వరుపత్ని యాతనిం
జెచ్చెరఁ దా నెదురొక్కని విశిష్టసమాదర మ్మొ యుపాయనం
బిచ్చి తదీయచిత్తమున కిం పెసలారఁగఁ బాద్య మిచ్చినన్. 574
వ. సంప్రీతుం డై సముచితప్రకారంబున నుండె న ట్లున్న యన్నాగేంద్రుండు స
మీపాసీన మ్మైనయద్దేవి నాలోకించి. 575
తే. అతివ నేమమె తగ దేవతాతిథిప్ర, పూజనంబులు నడచునే పూర్వవృత్తి
యెడలి యేను లే కునికి నేమేని వికల,మయ్యెనో చెప్పుమనవుడు నామృగాక్షి.
ఉ. ఆతనితోడ నిట్లనియె నంతయొఱుంగమి రాదు నీదుశి
క్షాతిశయంబుకల్మి భుజగాధిప నాకుఁ దగ న్ సమస్తదే
వాతిథిపూజనంబులు సమగ్రము లై నడచెన్ సుహృజ్జన
ప్రీతియు మున్నపోలె నవిభేదత యొప్పఁగ నిర్వహించితిన్. 577
వ. అని వెండియు. 578
సీ. గురుభక్తి శిష్యులకును వేదపరత విప్రులకును జనరక్ష భూపతులకు
న్యాయార్జనంబు వైశ్యజనంబులకుఁ ద్రివర్ణారాధనంబు శూద్రావలికిని
బతివాక్యకరణంబు భటులకు సరోషపరాక్రమం బైనసారభూత
మసఁగఁ బెం పొందుగృహస్థాశ్రమంబుపై వారనిప్రియ మెల్లవారలకును
తే. లోకమేల యేనేల యిట్లేకతంబ,యింద్రియంబులఁ గుదియించి యిచ్ఛ నడఁచి
యుండువాఁడఁ గాకనుమతియోగికిని బ,తివ్రతాత్వంబు భార్యకుసుమ్ము వ్రతములు.
వ. కావున ధర్మసూక్ష్మసంవేది వగునీదుచిత్తంబునఖేదం బొక్కింతయేనియుందొడ
రునట్టివిధంబున వర్తింతునే యొకండు విన్నపంబు సేయం గల దవధరింపుము
పరమపావనమూర్తి యొక్కమహీసురోత్తముం డిచ్చటికి వచ్చి యభ్యర్చితుం
డై భవత్పతి దర్శింప వచ్చితి ననియెఁ గార్యం బేమి యని యడిగిన నాకుం జెప్ప
కుండెనేను నీ వట సనుటం జెప్పిన విని యట్లైననాభుజంగవిభుండు వచ్చునంతకు

1 దంగిన. 2 సంభ్రమంబు గరువంపుఁజెలర్పును. 3 నుల్లసిల్ల మే; నుల్లసిల్లు మై.

నుల్లవనంబున నుండెద నతండు వచ్చిన నా తెఱం గెఱింగింపు మని చని యేడెని
మిదినాఁ డేనియు జప్యపరుండును నిరాహారుండును నై యున్న వాఁడు నీవచ్చటి కరిగి
యతని సంభావింపవలయు నని చెప్పిన నాసర్పగ్రామణి గుపితచిత్తుం డై. 580

క. ఏనఁ బొయొక్కఁడ కొక్కరుఁ, గానఁగఁ బోదు నఁట దేవగణము నసురలుఁ
లోనుగ నన్నే చందము, మానుగ నడపుదురు తలఁపుమా చతురమతీ. 581

తే. అనిన నీరాక వార్చి మహాశతోడ, నున్నవిప్రునియభిలాష మొక్కభంగిఁ
దీర్ప కుండుట ధర్మవే ధీరశాంత, చిత్త నీయట్టియాచారవిత్తమునకు. 582

క. ధరణిసురనాస నెఱిచినఁ, బొరసినపాపాగ్నిఁ గాల్పఁ బూనెద వే నీ
పురుషార్థంబును సముచిత,పరత్వమును గృపయు ధర్మపాండిత్యంబున్. 583

క. విను మాశావిచ్ఛేదన,మునఁ బాటిలు బ్రహ్మహత్య భుజగోత్తమ ధ
ర్మనిరూఢుఁ డైనపురుషున,కును దద్ద్విజునాస దీర్పఁ గోరుట వలదే. 584

క. మానమున దృఢజ్ఞానము, దానంబున నభ్యుదయము ధర్మనిరత యా
శానిర్వహణంబున నర,కానీకనిహారణసౌఖ్య మగు నంద్రు బుధుల్. 585

తే. చాతకము వానఁ గోరెడుచంద మొంద,నెదురుచూచుచున్న వాఁ డిందునీవు
రాక కక్కటయడవిలో బ్రాహ్మణుండు, రోషముడుగుముధర్మనిరూఢహృదయ. 587

వ. అని పల్మి బోధించిన.

చ. అనయముఁ దేఱి నాగపతి యక్కమలాననమోము సూచి యి
ట్లను నొరుఁ గానఁ బొ మ్మనినయంతన రోషము వచ్చి యిట్టు లొ
ప్పనిపలుకుల్ సగర్వమునఁ బల్కితి దానికి శంక లేక చె
ప్పినజతనంపు[1] ధర్మమునఁ బేర్మియు నాకు నొనర్చి తుగ్మలీ. 588

ఆ. కార్తవీర్యదశముఖప్రముఖులు జమ,దగ్నితనయరాఘువాదు లైన
పురుషవరులచేతఁ బొలియరే సక్రోధ,వృత్తిఁ గాన యలుక విడుపు మేలు. 589

క. నీయట్టిభార్య గలుగుటఁ, దోయజదళనయన యిట్లు దొలఁగితి దురితా
పాయంబునఁ బొరయక యేఁ, బోయెద నవ్విప్రకోర్కి పూర్ణముసేయన్. 590

క. అని పలికి సత్వరంబుగఁ, జని భృగునిం గాంచె వినయసంభ్రమములతో
జనపాలోత్తమ యతఁడు న,తనిఁ గని యుల్లమునఁ బ్రియము దళుకొత్తంగన్.

పద్మఁ డనుసర్పరాజు భృగుఁ డనువిప్రుం గానవచ్చుట.

వ. అంగంబులు వొవల నెదురుకొనియె ని ట్లిరువురు సుసంగతులై సుసంగతపత్త్ర
ప్రకరతరుచ్ఛాయాశీతలసికతాతలంబున సుఖాసీనులై రయ్యహీంద్రుం డామ
హీసురవరునితో మధురస్వరంబున ని ట్లనియె. 592

తే. అనఘ నారాక వార్చి నీ వధికనిష్ట, నిట్టు లునికికిఁ గారణ మేమి గోర్కి
యెవ్విధంబైన దానినే నిపుడ నిర్వ,హించి పుచ్చెద నత్తెఱం గెఱుఁగఁజెపుమ.

---

1 ధర్మమును బేర్మియు నాకు నొనర్చె నుగ్మలీ.

వ. స్వజనంబులచేత నిచ్చట నీయునికి వినియభిగమ్యుండ వగునీకడకుం జనుదెంచితి
ననవుడు నద్ధరామరవరుండు ధర్మారణ్యంబుననుండి నిన్నుం గాన వచ్చుతి మాన
నీయమహీసురసూనుండ భాను నారాధింపనీచనుట భవదీయవల్లభవలననెఱింగి
వాడినచేనివాఁడు వాన కెదురుచూచునట్లు భవదాగమనంబు వార్చి నియత
వృత్తినున్న వాఁడ మదీయమనర్గక్లేశంబు నిరసింప నీవ యర్హుండ వనుటయు.

తే. నీవు కల్యాణమూర్తివి నీమనోరథంబు సఫలంబు నేసి కదా మదీయ
జనసఫలతఁగలిగింతు ననుభుజంగ, మాధిపతిమోమునఁజూచియిట్లనియె నతఁడు.

క. నాకోర్కి పిదపఁ జెప్పెద, లోకనుతా యొకటి యడుగ లోలత్వము చి
త్తాకలిత మయ్యెఁ బ్రార్థన, సేకొని యది నాకు మున్ను చెప్పఁగవలయున్. 596

వ. అనుటయు నయ్యురగవల్లభుం డది యెయ్యది యడుగు మనిన భృగుండు నీవు
రవిరథంబు వహింపం జనినయెడఁ గనినవినినయట్టియాశ్చర్యంబులు గలవేని
వాని నా కెఱింగింపవే యనిన నతం డతని కిట్లనియె. 597

సీ. ఆశ్చర్యముల కెల్ల నాస్పదం బాదిత్యుఁ డాతనివలనన భూతజాల
మఖిలంబుఁ [1]జరియించునది యచ్చెరువు గాదె యద్దేవునంశునులందుఁ బ్రీతి
నమరులు వాలఖిల్యాదిమునీంద్రులు సిద్ధులు శాఖలఁ జెంది యుండు
విహగకులంబులవిధమున వసియింతు రంతకంటెను [2]నెక్కు డద్భుతంబు

ఆ. గలదె యమ్మహాత్మువలనన వాయువు, వెడలి యతనినడిమివిపులరశ్మిఁ
బొంది వృష్టిగురియు నెందును నట్టిచో,ద్యములు గలవె భూసురాగ్రగణ్య. 598

క. రవి సృజియించును వర్షము, రవియ మగుడఁ గిరణతతులరస మంతయుఁ దాఁ
దివుచును విస్మయకారక, మవనీసురవర్య దాని కధికము గలదే. 599

క. ఇనువేఁడిమి శోషించిన, జనములయం దాత్మనిష్ఠశాశ్వతికత్వం
బున వెలుఁగు చుండు దానికి, ననఘా మిగులంగఁ జిత్రమైనది గలదే. 600

తే. సూర్యవలనన బీజంబు ధార్యమాణ, మగుఁ జరాచరధారిణి యైనధరణి
చేత నంతకు మిగులఁ జర్చింప నక్కు,జంబు లెందును గలవె నిష్ఠానిరూఢ. 601

క. పరముండు నిరంజనుఁ డ,క్షరుఁ డజరుం డవ్యయుండు శాశ్వతుఁ డగుస
పురుషుఁడు రవియంద వెలుఁగు, నరు దంతటికంటెఁ గలదె యగ్రమవర్ణా. 602

వ. అని వెండియు. 603

ఊంఛవృత్తిమహిమము.

క. వినుమత్యాశ్చర్య మొకటి, మనుజోత్తమ యొక్కనాఁడు మధ్యాహ్నమునం
దనవెలుఁగినునివెలుఁగుతో, నెనగా గగనమున నొక్కఁ డేతెంచె వడిన్. 604

క. [3]అంబరపాటనమునఁబో, లెం బెద్దయు మెఱయుతనదులీలాగతి క
య్యంబరమణి యధికప్రమ,దంబున నభిముఖుఁడుగా నుదగ్రస్ఫూర్తిన్. 605

---

1 జనియించునది. 2 నొక్కయద్భుతంబు. 3 అంబరపాటనమునుబో, లెం.

చ. కదియఁగఁ బాఱుతెంచిన వికాసవిభాసిముఖారవిందుఁ డై
యెదురుగఁ జేయి సాఁచె దివసేశుఁ డతండును [1]లీలఁ గేలు నొ
ప్పిదముగఁ బట్టి రూపము లభిన్నతఁ బొందఁగఁ జొచ్చె బింబమున్
సదనముఁ జొచ్చునట్ల విలసద్గతి నిం కిట యేమి సెప్పుదున్. 606

వ. అట్టియెడ. 607

చ. అరదముమీఁద ముక్త పొలుచు నాతఁడొ యిప్పటియాతఁడో దివా
కరుఁ డనుసందియంబు భుజగంబులచిత్తములందుఁ బుట్టి యొం
డొరువులతోడ వారు గడు నొయ్యన పల్కఁగ నే వినీతిసు
స్థిరమృదుభాషి నై యడిగితిం బ్రభువ్రత ధరణీసురోత్తమా. 608

క. ఇతఁ డెవ్వం డని యమ్మెయి, నతిచకితాత్ముండ నగుచు నడుగుటయు నహఃపతి నామీఁదఁ గృపాసం,గత మగుతనచూడ్కి వొలయఁ గా వత్సలుఁ డై.

సీ. సురయక్షగంధర్వగరుడోరగాదులలోన నెవ్వఁడు గాఁ డలోలుపాత్ముఁ
డుంఛవృత్తిమహీసురోత్తముం డస్ఖలనియముండు ఫలమూల నీరమాత్ర
తాహారుఁ డగుమునియాకాంక్ష నేయఁడు ప్రాప్తంబు గానిపదార్థములకు
సర్వభూతహితత్వశాలి యిమ్మెయి సిద్ధిఁ బ్రాపించె నని చెప్పెఁ బ్రకటఘణితి

తే. ననఘ యిట్టివిశేషంబు గనుఁగొనంగ, వినను గాంచితి ననిన నవ్విప్రవరుఁడు
ప్రమదమెద నిండిపొంగారఁ బాఁపఱేని,యాననముసూచియిట్లనుమానవేంద్ర. 611

క. ఇవి యన్నియు నాశ్చర్యము, లవ్వఁ దెరువును నాకుఁ జూపి తన్వ్యర్థత నొ
ప్పువివిధశబ్దంబుల బో,ధవరేణ్యా పోయి వచ్చెదం బ్రియ మొందన్. 611

క. నను మఱువక పనుపం దగు, పను లెల్లను బనుపు శిష్యభావశుభము నా
కనఘా కలిగెను నీదెస, ననూనభద్రములు నీకు నయ్యెడు మెపుడున్. 612

చ. అన విని నన్నుఁ గాంచితి ప్రయత్నమునఁ వినిపింపు మీవు వ
చ్చినపని నాకు నీ కొకటి సేసితినే యిటు వృక్షమూలవా
సునిక్రియ లేచి పోక తగుచొప్పగునే భవదీయవాంఛ సె
ప్పిన నది యేను దీర్తు మఱి పెం పెసఁగం జను భూసురోత్తమా. 613

వ. అని వెండియు. 614

తే. అనఘ నాయందు నీవు నీయందు నేనుఁ, గలము నీకు నీసర్వలోకంబుఁ గలదు
చింత కవకాశ మెద్ది నిశ్చింతభావ, మొందుమనియె నాదండశూకోత్తముండు.

వ. అనిన విని భృగుండు పద్మన కిట్లనియె. 616

తే. భోగివర యిది యిట్టిద భూతములను, నీవు నేనును సర్వగతావిశిష్ట
విధములము వేఱితవ్యంబు విదిత మయ్యె, నిట్టిసందర్శనము వ్రతమింక నాకు.

క. ఈవిధమునిశ్చయము నే, భావింపఁగఁ గంటి నీకృపారతివలనన్

---

1 గేలుగేల నొప్పి.

నీవు కృతార్థుఁడవు సుజన, సేవిత యామంత్రణంబు సేసినవాఁడన్. 618

వ. అని పలికి యివ్విధంబునఁ గృతనిశ్చయుండై భృగుండు భుజంగవిభు వీడ్కొని దీక్షావిశేషకాంక్షుఁజేసి భార్గవకులపవిత్రుం జ్యవనుం గాంచి నిజవృత్తాంతంబు నెప్పి తత్కృతసంస్కారంబునం గృతకృత్యుం డయ్యె నిష్పుణ్యకథ యబ్భర్గ వుండు జనకసదనంబున నారదునకువివరించె నద్దేవమునివరుండు దేవతావరునకు వినిపించె నమ్మహాత్ముండు వసువులకుం జెప్పె జామదగ్న్యతోడిసంగ్రామంబున నుద్ధామచిత్తుండ నైననన్నుం దేర్చుటకై వసువులు సకలభూతసమదర్శిత్వసం పాదకం బైనయీయితిహాసంబు నాకుం జెప్పిరి నీవు పరమధర్మం బెయ్యది యని యడిగిన నేను నీకుం జెప్పితి సర్వసమతాసముపహితం బైనయనా కాంక్షిత్వంబు ధర్మోత్తమంబు నిరతిశయానందంబునకు నిధానంబు. 619

క. అని యిట్లు ధర్మసుతునకు, ననిమిషతటినీతనూజుఁ డధికప్రేమం
బునఁ జెప్పుట వైశంపా,యనుఁడును జనమేజయునకు నర్థిం జెప్పెన్. 620

వ. చెప్పిన విని జనమేజయుండు వైశంపాయనుతో నిట్లనుఁగునఁ బితామహుండు హితోపదేశంబు నేసిన నమ్మహీశుం డెవ్విధంబు దశావిశేషంబు నొందె ము నీంద్రా చెప్పవే యనుటయు. 621

ఉ. ఆగమపుష్పసౌరభశుభాంగనివాసబుధాంతరంగ వి
ద్యాగృహమేధితాసుభగతామహనీయ సురార్చనీయ ని
ర్భోగసభోగసంపదనిరూప్య సుసంవిదవాప్య భక్తిల
క్ష్మీగురునిత్యయోగిజనసేవిత శాంతిసుఖైకభావితా. 622

క. అభిమతఫలసంపాదన, విభవమహీయద్ప్రసాదవిశ్రుతవేదా
బ్ధిభువిలోచనాంబుజ, శుభదరవిత్యాహరిత్వ సుభగహరత్వా. 623

మాలిని. వరబహునుతవేదవ్యాస విఖ్యాత్మభాసా
నిరుపమతనులీలానిత్య సత్యాధికృత్యా
నిరతిశయసమతోన్నిద్రకారుణ్యభద్రా
భరితభువనవర్గా భాస్వదానందమార్గా. 624

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున శాంతిపర్వంబునందు సర్వంబును షష్ఠాశ్వాసము.

శ్రీ మ దా ం ధ్ర మ హా భా ర త ము ను ం ద లి
శాంతిపర్వము సమా ప్తము.

చెన్నపురిః 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము—1929

ఆంధ్రగ్రంథములు.

పద్యకావ్యములు.

	ప్రతి 1-కి రూ. అ.
శ్రీమదాంధ్రభారతము-పద్యకావ్యము:-	
7 సంపుటములప్రతి 1-కి రూ.	14 0
3 సంపుటములప్రతి ...	13 0
శకుంతలాపరిణయము కృష్ణకవిది	0 12
తెనుఁగుసమస్యలు, చక్కనికూర్పు	0 2
భాస్కరరామాయణము, చక్కనికూర్పు అత్యుత్తమప్రతి ...	4 0
కృష్ణరాయవిజయము, కుమార ధూర్జటికృతము ...	0 8
లంకావిజయము (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలులక్ష్మణకవిది	1 8
నిర్వచనోత్తరరామాయణము	1 0
ఉత్తరరామాయణము, కంకంటి పాప రాజప్రణీతము, చక్కనిప్రతి	2 0
రంగనాథరామాయణము, ద్విపద	3 0
గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యము, కవనముమిక్కిలి సొంపు, వీరిక అతివిపులము	7 8
మొల్లరామాయణము, చిన్నసైజున పెద్దక్షరములతో ముద్రితము	0 10
అచ్చతెనుఁగురామాయణము	1 4
మార్కండేయపురాణము, మారన కృతము	1 12
ఆంధ్రభాగవతము, పోతనామాత్య ప్రణీతము, ఇదివఱకు ముద్రితమైనప్రతులక్న అన్నివిధముల బాగుగనున్నది ...	5 8
డిటో అత్యుత్తమప్రతి రెండువాల్యములు	7 8

	ప్రతి 1-కి రూ. అ.
తెనుఁగుసామెతలు, ఇంగ్లీషు తర్జుమాతో ...	1 0
ప్రభావతీప్రద్యుమ్నము ...	0 10
మనుచరిత్ర, సటీక, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజునమేలుకాకితములమీఁద స్ఫుటమైనఅక్షరములతో చక్కఁగ ముద్రించియున్నాము ...	2 0
వసుచరిత్రవిమర్శనము, శ్రీచినసీతారామస్వామిశాస్త్రికృతము, అత్యద్భుతములగు క్రొత్తవిషయము లనేకము లిందుఁగలవు. ...	1 0
వసుచరిత్ర సవ్యాఖ్యానము	4 0
ఆముక్తమాల్యద, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో మేలుకాగితములమీఁద చక్కఁగ మరలముద్రించియున్నారము...	3 8
హరిశ్చంద్రనలోపాఖ్యానము, సటీక, వీరిక అతివిపులము ...	2 8
కళాపూర్ణోదయము, దళసరికాగితములు ...	2 4
రాఘవపాండవీయము, సటీక	2 0
శృంగారనైషధము, శ్రీనాథకవిది	1 0
కాశీఖండము, చక్కనిప్రతి...	1 8
కవికర్ణరసాయనము, మాంధాతచరిత్ర ...	1 8
హరవిలాసము ...	0 12
సారంగధరచరిత్రము, చేమకూరవేంకటకవికృతము ...	0 8
విజయవిలాసము ,, ...	0 8

ప్రతి 1-కి రూ. అ.

రంగారాయచరిత్ర, దిట్టకవి
నారాయణకవి ప్రణీతము ... 0 8
నరసభూపాలీయము ... 0 10
రామాభ్యుదయము, అయ్యలరాజు
రామభద్రకవికృతము ... 1 4
నిరంకుశోపాఖ్యానము, రుద్రకవిది 0 6
నీలాసుందరీపరిణయము; కూచి
మంచి తిమ్మకవికృతము 0 4
శివలీలావిలాసము ,, ... 0 6
పారిజాతాపహరణము ... 0 8
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకర
కవిప్రణీతము ... 0 12
అనిరుద్ధచరిత్ర, కనుపర్తి అబ్బ
యామాత్యప్రణీతము ... 0 8
విక్రమార్కచరిత్ర, జక్కనకవిది 1 4
రామరాజీయము ... 0 12
భోజరాజీయము, అనంతామాత్య
కృతము ... 1 2
బసవపురాణము, పిడుపర్తి సోమ
నాథప్రణీతము ... 2 4
రాజయోగసారము, ద్విపద 0 4
వేంకటాచలమాహాత్మ్యము, తరి
కొండవెంకమ్మది, చక్కనికూర్పు 1 0
చెన్నబసవపురాణము, పాపకవిది 1 2
పంచతంత్రము, నారాయణకవిది 0 12
ఉత్తరహరివంశము, నాచన సోమ
నాథకృతము ... 1 8
నృసింహపురాణము, ఎఱ్ఱాప్రెగడ,
క్రొత్తకూర్పు ... 1 0
వైశ్యపురాణము ... 1 4

ప్రతి 1-కి రూ. అ.

జైమినిభారతము, అశ్వమేధపర్వము,
చక్కనికూర్పు ... 1 0
ఆంధ్రనామసంగ్రహము, ఆంధ్రనామ
శేషము సాంబనిఘంటువు—టీకా
సుక్రమణికాసహితము 0 12
డిటో కాలికోబైండు 1 0
అనంతునిచ్ఛందము, ఛందోదర్శ
ణము ... 0 14
రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి 0 8
రసికజనమనోభిరామము ... 0 12
రాజశేఖరవిలాసము ... 0 8
సహస్రకంఠరామాయణము 0 12
సులక్షణసారము, సటీక ... 0 8
ఆంధ్రభాషాభూషణము ... 0 2
ఆంధ్రచంద్రాలోకము, సటీక 0 8
ఆంధ్రభాషార్ణవము ... 0 12
దసరాపద్యములు ... 0 2
వేమనపద్యములు.చక్కనికూర్పు 0 6
డిటో చిన్నసైజు 1 12
డిటో బ్రౌనుదొరగారి
ఇంగ్లీషుతో ... 1 4
డిటో తాత్పర్యసహితము 3 8
భాగవత సప్తమస్కంధము... 0 6
సప్తమస్కంధము, సటీక, చిన్న
సైజు ... 1 4
మాతృశతకము ... 0 2
సుమతిశతకము, సటీక ... 0 3
కుమారీశతకము ,, ... 0 3
దాశరథీశతకము ,, ... 0 4
మానసబోధశతకము ... 0 3

ఇవిమొదలగు అనేకసంస్కృతాంధ్రగ్రంథములు మాయొద్ద దొరకును.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్‌సన్స్,
202, ఎస్‌ప్లనేడ్, చెన్నపురి. ఈ

BCi

NARLA MEMORIAL

AQUA 033111

ముద్రణ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనావర్తిక

పుస్తకం సంఖ్య	AOUA103B111
పుస్తకం పేరు	శ్రీమదాంధ్రమహాభారతము శాంతిపర్వము
తారీఖు	31 December 2025
ముందు అట్ట	YES
వెనుక అట్ట	YES
మొత్తం పేజీలు	301
పెద్ద పైజా పేజీలు	NIL
ఖాళీ పేజీలు	NO (BC)
లేని పేజీలు	NO
తయారు చేసినది	Bhargavi
పేజీలు విడదీసినది	Chaitanya
స్కాన్ చేసినది	Chandra Sekhar.
పరీక్ష చేసినది	SARANYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
వ్యాఖ్య	Good